టాగోర్, దేవేంద్రనాథ్, 1817-1905

బ్రాహ్మ్మధర్మ్మము

Madras, 1886

Record no. 128

Ṭāgōr, Dēvēndranāth, 1817-1905

Brāhmadharmamu

Madras, 1886

Record no. 128

Bibliographic Record Target

టాగోర్, దేవేంద్రనాథ్, 1817-1905.
బ్రాహ్మధర్మము లేక శ్రుతి స్మృతి సంగ్రహసారము / మహర్షి దేవేంద్రనథ్ టాగోర్.- 1. Edition. - Madras : M.Butchaiah Pantulu, 1886.
31, (1), 269, (2), 13 p. ;20 cm.
Record no. 128

Ṭāgōr, Dēvēndranāth, 1817-1905.
Brāhmadharmamu Lēka Śruti Smṛti saṅgrahasāramu / Maharṣi Dēvēndranath Ṭāgōr.- 1. edition. - Madras : M.Butchaiah Pantulu, 1886.
31, (1), 269, (2), 13 p. ;20 cm.
Record no. 128

బ్రాహ్మధర్మము.

లేక

శ్రుతిస్మృతి సంగ్రహసారము.

BRAHMA DHARMAM.

BY

MAHARISHI DÊVENDRA NÂTH TAGORE,

CHIEF MINISTER, BRAHMA SAMAJ.

PUBLISHED IN TELUGU

For the propagation of Brahmoism in Southern India.

BY

M. BUTCHIAH PANTULU.

Editor, Hindu Reformer, Madras.

First Edition 2,000.

Madras:

PRINTED AT THE EMPRESS OF INDIA PRESS.

1886.

నది. సర్వశక్తిమత్=సమస్తశక్తులుకలిగియుండునది. ధృవం=శాశ్వ
నది. పూర్ణం=నిండియుండునది. అప్రతిమమ్=సమానములేనిది.

తా॥ ఆబ్రహ్మము నిత్యము. జ్ఞానస్వరూపము. అంతములేనిది
గళస్వరూపము. స్వతంత్రముగలది. అవయవములులేనిది. రెండుగా
క్కటియైనది. సర్వవ్యాపి. సర్వనియన్త. అన్నిటికాశ్రయము
సర్వజ్ఞతయు సర్వశక్తియుఁగలది. ధ్రువమయినది. పూర్ణము. స
ములేనిది.

మూ॥ ఏకస్యతస్యైవోపాసనయా పారత్రికమైహి కఞ్చ
మ్భవతి.

ప॥ ఏకస్య - తస్య - ఏవ - ఉపాసనయా - పారత్రికం -
కం - చ - శుభం - భవతి.

ప్ర॥ ఏకస్య=అద్వితీయమైన, తస్యైవ=ఆబ్రహ్మముయొక్క
ఉపాసనయా=సేవచేత, పారత్రికం=పరలోకసంబంధమైనదియు
కంచ=ఈలోకసంబంధమైనదియు, శుభం=శుభమైనది, భవతి=అ
న్నది.

తా॥ బ్రహ్మమునొక్కటి నుపాసించుటచేతనే ఐహికాముష్మి
సుఖములు కలుగుచున్నవి.

మూ॥ తస్మిన్ప్రీతి స్తస్య ప్రియకార్యసాధనఞ్చ తదుపా
మేవ.

ప॥ తస్మిన్ - ప్రీతిః - తస్య - ప్రియకార్యసాధనం - చ -
పాసనం - ఏవ.

ప్ర॥ తస్మిన్=ఆబ్రహ్మమునందలి, ప్రీతిః=ప్రేమయున్ను, త
ఆబ్రహ్మముయొక్క, ప్రియకార్యసాధనఞ్చ=ఇష్టమైనకార్యమును
టయున్ను, తదుపాసనమేవ=ఆబ్రహ్మోపాసనచేయుటయే.

తా॥ ఆబ్రహ్మమునెడల ప్రీతినుంచుటయు దానికిప్రియమ
కార్యములనుచేయుటయు దానినిప్రార్థించుటయే యగును.

బ్రహ్మోపాసనా.

అర్చనా. (*Divine Service*=దేవపూజ.)

౧. ఉద్బోధనమ్. (*Invocation*=వేడుకోవడము.)

ఉపాసనాస్థలములో ఉపాసకులుచేరియుండగా, ఉపాసననుజరపు
నాతడు వేళకుసరిగా అందుప్రవేశించి, వెంటనే, భయభక్తులతో ఈశ్వ
రుని తమలోపలను వెలుపలను ఆవిర్భవింపఁజేసికొని, స్తోమముతోనమ్రుడై
నిలువఁబడి, అందఱునుగట్టిగా ఈక్రిందిమూడువాక్యములను తాత్పర్య
ముతోడ ఉద్బోధనరూపముగాచెప్పి కూర్చుండవలెను.

మూలమ్॥ ఓమ్ పితానోఽసి పితానో బోధి నమస్తేఽస్తుమా
మాహింసీః. ౧॥

పదవిభాగము॥ ఓమ్ - పితా - నః - అసి - పితా - నః - బోధి - నమః -
తే - అస్తు - మా - మా - హింసీః.

ప్రతిపదార్థము॥ ఓం=ప్రణవస్వరూపుఁడవగు ఓస్వామీ, (త్వం=
నీవు) నః=మాకు, పితా=తండ్రివి, అసి=అగుచున్నావు. నః=మాకు,
పితా=తండ్రివై, బోధి=జ్ఞానముతెలియఁజేయుచున్నావు. తే=నీకొఱకు,
నమః=నమస్కారము, అస్తు=ఆగునుగాక. మా=నన్ను, మాహింసీః=
హింసచేయకుము.

తాత్పర్యము॥ ప్రణవస్వరూపుడవగు ఓస్వామీ! నీవుమాకుతండ్రివై
తండ్రివలె శిక్షించుచుజ్ఞానమును బోధించుచున్నావు. నీకునమస్కార
ముచేయుచున్నాను. నన్నుఈసంసారమునందు బాధపెట్టక మోహ
పాశములనుండి వదిలించి రక్షించుము. నన్నునాశనముచేయకుము.

మూ॥ విశ్వానిదేవ సవితర్దురితాని పరాసువ। యద్భద్రంతన్న
ఆసువ. ౨॥

ప॥ విశ్వాని - దేవసవితః - దురితాని - పరాసువ - యత్ - భద్రం -
- నః - ఆసువ.

ప్ర॥ హే దేవ సవితః=సూర్యుడువలెనె ప్రకాశించెడి ఓస్వామీ! (నః=మాయొక్క) విశ్వాని=సమస్తమైన, దురితాని=పాపములను పరాసువ=పోఁగొట్టుమా. యత్=ఏది, భద్రం=మంగళమో, తత్=అది, నః=మాకు, ఆసువ=కలుగఁజేయుమా.

తా॥ ఓస్వామీ మాపాపములనన్నిటిని పోఁగొట్టి ఏదిశుభమో దానిని మాకుకలుగఁజేయుమా.

మూ॥ నమశ్శమ్భవేచ మయోభవేచ నమశ్శఙ్కరాయచ మయస్కరాయచ నమశ్శివాయచ శివతరాయచ. ౩॥

ప॥ నమః - శంభవే - చ - మయోభవే - చ - నమః - శఙ్కరాయ - చ - మయస్కరాయ - చ - నమః - శివాయ - చ - శివతరాయ - చ.

ప్ర॥ శమ్భవేచ=విషయసుఖమును పుట్టించుచున్న పరమేశ్వరుఁడవైననీకొఱకున్ను, మయోభవేచ=మోక్షసుఖమును పుట్టించుచున్న సర్వేశ్వరుడవైన నీకొఱకున్ను, నమః=నమస్కారము. శఙ్కరాయచ=పిత్రాదిరూపముచేత లోకసంబంధమగు సుఖమునుచేయుచున్న ఈశ్వరుడవైన నీకొఱకున్ను, మయస్కరాయచ=ఆచార్య శాస్త్రరూపములచేత మోక్షసుఖమునుచేయుచున్న పరమేశ్వరుడవైన నీకొఱకున్ను, నమః=నమస్కారము. శివాయచ=మంగళస్వరూపుడైన పరమేశ్వరుడవైన నీకొఱకున్ను, శివతరాయచ=మిక్కిలి మంగళస్వరూపుడయిన సర్వేశ్వరుడవైన నీకొఱకున్ను, నమః=నమస్కారము.

తా॥ ఓతండ్రీ! మాకుఇంద్రియసుఖములనున్ను మోక్షసుఖములనున్ను పుట్టించుచు పిత్రాదిరూపములచేత ఈలోకసంబంధములగు సుఖములనున్ను ఆచార్యశాస్త్రాదిరూపములచేత మోక్షసుఖమునున్ను చేయుచున్న పరమమంగళస్వరూపుడవైన పరమేశ్వరుడవగు నీకొఱకు నమస్కారము. నమస్కారము.

---

౨. సంగీతమ్. (*A Hymn.*)

ప్రణామః. (*Salutation*=నమస్కారము.)

మూ॥ ఓం యో దేవో ఽగ్నౌ యో ఽప్సు యో విశ్వం భువనమావివేశ । య ఓషధీషు యో వనస్పతిషు తస్మై దేవాయ నమో నమః॥

ప॥ యః - దేవః - అగ్నౌ - యః - అప్సు - యః - విశ్వం - భువనమ్ - ఆవివేశ - యః - ఓషధీషు - యః - వనస్పతిషు - తస్మై - దేవాయ - నమః - నమః.

ప్ర॥ యః=ఏ, దేవః=దేవుడు, అగ్నౌ=అగ్నియందును, యః=ఎవ్వడు, అప్సు=జలములందును, యః=ఎవ్వడు, ఓషధీషు=తరుగుల్మలతాదులయందును, యః=ఎవ్వడు, వనస్పతిషు=పుష్పింపక కాయలుకాయునట్టి వృక్షములయందును, యః=ఎవ్వడు, విశ్వంభువనం=భువనములయందెల్లెడలను, ఆవివేశ=ప్రవేశించియున్నాడో, తస్మై దేవాయ=అదేవునికొఱకు, నమోనమః=నమస్కారము. నమస్కారము.

భా॥ ఏదేవుడు అగ్నియందును జలమునందును తరుగుల్మలతాదులయందును పుష్పింపక కాయునట్టి మఱ్ఱిమొదలగు వృక్షములయందును లోకములందెల్లెడలను వ్యాపించియున్నాడో ఆదేవునికినమస్కారము. నమస్కారము.

తా॥ ఎవ్వడుఅగ్నిలోనుండి అగ్నిని నియమమునందుంచుచున్నాడో, హద్దులేని సముద్రముయొక్క భయంకరమైన తరంగములయందు విరాజమానుడై ఎవ్వడుఉంచున్నాడో, ఎవ్వనియొక్క కరుణ ఉష్ణకాలమునందును తృప్తికరమైన జలధారలచే జీవించియున్నతరుగుల్మలతాదులయందున్నదే దీప్యమానమైయున్నదో, ఎవ్వడు భూలోకద్యులోక అంతరిక్షములగు సకలస్థానములయందును స్వప్రకాశమైయుంచున్నాడో ఆదేవునిగూర్చి పలుమాఱు నమస్కరించుచున్నారము. నమస్కరించుచున్నారము.

---

౪. సమాధానమ్. (*Adoration*=పూజ.)

(మనస్సును సర్వేంద్రియవ్యాపారములనుండి మరలించి పరమాత్మయందు నిలుపుట.)

మూ॥ ఓంసత్యం జ్ఞాన మన న్తం బ్రహ్మ ఆనన్దరూప మమృతం
యద్విభాతి శా న్తం శివ మద్వైతమ్. ౧॥

ప॥ సత్యమ్ - జ్ఞానమ్ - అనన్తమ్ - బ్రహ్మ - ఆనందరూపమ్ - అమృతమ్ - యత్ - విభాతి - శాన్తమ్ - శివమ్ - అద్వైతమ్.

ప్ర॥ సత్యమ్=భూతభవిష్యద్వర్తమాన కాలత్రయమునందలి బాధయొక్క అభావముతోఁగూడుకొనిన బ్రహ్మము. (సత్యమ్ బ్రహ్మ). జ్ఞానమ్=స్వప్రకాశమయిన బ్రహ్మము. (జ్ఞానమ్ బ్రహ్మ). అనన్తమ్=దేశకాలవస్తువులవలనకలిగెడి విభాగముయొక్క అభావముతో కూడుకొనిన బ్రహ్మము. (అనన్తమ్ బ్రహ్మ). బ్రహ్మ=సర్వగతమై సర్వమునకు ఆత్మస్వరూపమై పరిపూర్ణమయినది. ఆనన్దరూపమ్=సమస్తమైన అనర్థరూపములగు దుఃఖాయాసములులేనిదిన్ని, అమృతమ్=స్పృశింపఁబడని సంసారగంధములుగలదిన్నై, యత్=ఏది, విభాతి=ప్రకాశించుచున్నదియో; (తత్=ఆబ్రహ్మము) శాన్తమ్=జరామరణశోక మోహక్షుత్పిపాసలనెడి ఊర్మిషట్కములేనిదిన్ని, శివమ్=సుఖదుఃఖములు లేకపోవుటవలన మంగళస్వరూపమైనదిన్ని, అద్వైతమ్=సమానజాతియైన రెండవదిలేనిదిన్ని, (స్యాత్=అగును.)

దం॥ భూతభవిష్యద్వర్తమానకాలత్రయమునందలి బాధయొక్క అభావముతోఁగూడుకొనిన సత్యము బ్రహ్మము. స్వప్రకాశమైన జ్ఞానము బ్రహ్మము. దేశకాలవస్తువులవలనకలిగెడి విభాగముయొక్క అభావముతోఁగూడుకొనిన అనంతము బ్రహ్మము. సర్వగతమై సర్వమునకుఆత్మస్వరూపమై పరిపూర్ణమైనది బ్రహ్మము. సమస్తమైన అనర్థరూపములగు దుఃఖాయాసములులేనిదిన్ని, స్పృశింపఁబడని సంసారగంధముగలదిన్నై ఏది ప్రకాశించుచున్నదో ఆబ్రహ్మము జరామరణ శోకమోహక్షుత్పిపాసలనెడి ఊర్మిషట్కములేనిదిన్ని సుఖదుఃఖములులేకపోవుటవలన మంగళస్వరూపమైనదిన్ని సమానజాతీయమైన రెండవదిలేనిదిన్ని అగుచున్నది.

తా॥ ఓపరబ్రహ్మమా! జ్ఞానదృక్కుచేత ఇట్టిదనిఏర్పఱచఁబడి జాగ్రదాది అవస్థలయందున్ను భూతాదికాలములయందున్ను చెడక ఏకరీతిగానున్న సత్యస్వరూపమే నీవైయున్నావు. ఓపరబ్రహ్మమా! ఇతరవస్తువుల అపేక్షలేక సర్వదా వెలుంగుచున్న జ్ఞానస్వరూపమే నీవైయున్నావు. ఓపరబ్రహ్మమా! తూర్పు మొదలగు దిగ్భేదములచేత నానావిధములగు దేశములచేతనున్ను దినఅహోరాత్ర పక్షమాసాయనవత్సరాదిభేదములచేత భిన్నములగు కాలములచేతనున్ను హ్రస్వదీర్ఘస్థూలాది భేదములచేత వేలువేలగు అన్నిపదార్థముల చేతనున్ను ఱుపఱచబడక అఖండమై అంతటనిండి విస్తారమైపరిపూర్ణమగు అనంతస్వరూపమే నీవైయున్నావు. ఈప్రకారము సత్యజ్ఞానానంతస్వరూపుడవైన నీకు, జీవునికిఉండెడి, పుట్టుక, ఉనికి, వృద్ధిపొందుట, మాఱుట, చిక్కిపోవుట, నశించుట. (జాయతే అస్తి వర్ధతే విపరిణమతే అపక్షీయతే నశ్యతీతి షడ్భావవికారస్సంసారః) అను ఈ ఆఱుధర్మములుగల సంసారములేదు. సర్వమునకువేరై సర్వదా వెలుంగుచున్న ఓపరబ్రహ్మమా! నీవు జరామరణశోక మోహక్షుత్పిపాసలనెడి షడూర్ములులేనివాడవై నిస్తరంగమహాసముద్రమువలెనే ప్రకాశించుచు పరమశాంతుడవై సజాతీయవిజాతీయ స్వగతభేదములులేనివాడవు. గనుకనే అద్వయరూపుడవై సుఖదుఃఖములులేని పరమమంగళ స్వరూపుడవుగానున్నావు.

మూ॥ ఓంసపర్యగాచ్ఛుక్ర మకాయమవ్రణమస్నావిరగ్ శుద్ధ
మపాపవిద్ధమ్ । కవిర్మనీషీపరిభూః స్వయంభూర్యాథా
తథ్యతోఽర్థాన్ వ్యదధాచ్ఛాశ్వతీభ్యః సమాభ్యః॥ ౨॥

ప॥ సః - పర్యగాత్ - శుక్రం - అకాయం - అవ్రణం - అస్నావిరం - శుద్ధం - అపాపవిద్ధం - కవిః - మనీషీ - పరిభూః - స్వయంభూః - యాథాతథ్యతః - అర్థాన్ - వ్యదధాత్ - శాశ్వతీభ్యః - సమాభ్యః.

ప్ర॥ సః=అపరమాత్ముడు, పర్యగాత్=సర్వవ్యాపి. శుక్రం=శుద్ధుడు. అకాయం=అశరీరి. అవ్రణం=గాయములేనివాడు. అస్నా

మూ॥ భయాదస్యాగ్ని స్తపతి భయా త్తపతిసూర్యః। భయా
దిన్ద్రశ్చవాయుశ్చ మృత్యుర్ధావతిపఞ్చమః. ౪॥

ప॥ భయాత్ - అస్య - అగ్నిః - తపతి - భయాత్ - తపతి - సూర్యః - భయాత్ - ఇన్ద్రః - చ - వాయుః - చ - మృత్యుః - ధావతి - పఞ్చమః.

ప్ర॥ అస్య=ఈపరమేశ్వరునియొక్క, భయాత్=భయమువలన, అగ్నిః=నిప్పు, తపతి=వేడిమినిచ్చుచున్నది. (అస్య=ఈపరమేశ్వరుని యొక్క), భయాత్=భీతివలన, సూర్యః=సూర్యుడు. తపతి=ఉష్ణము నిచ్చుచున్నాడు. (అస్య=ఈపరమేశ్వరునియొక్క), భయాత్=వెఱ పువలన, ఇన్ద్రశ్చ=మేఘమును, వాయుశ్చ=వాయువును, పఞ్చమః= అయిదవదియైన, మృత్యుః=మరణమును, ధావతి=నడుచుచున్నయది.

దం॥ ఈపరమేశ్వరుని భయమువలన అగ్నివేడిమిని ఇచ్చుచున్న యది. పరమేశ్వరునిభయమువలన సూర్యుడు ఉష్ణమునిచ్చుచున్నాడు. మేఘము, వాయువు, అయిదవదియైన మరణము, ఈపరమేశ్వరునిభయ మువలననే నడుచుచున్నది.

తా॥ సర్వమునుఏలువాడైన పరమేశ్వరునియొక్క యిచ్ఛానువ ర్తినై అగ్నిఉష్ణమునిచ్చుచున్నాడు. సూర్యుడుప్రకాశమును ఇచ్చుచు న్నాడు. మేఘము ఉదకమునువర్షించుచున్నయది. వాయువు చలనమగు చున్నయది. మృత్యువు పొందుచున్నయది. ఒకపదార్థమును అతనియిచ్ఛ నుగాని శాసనమునుగాని అతిక్రమించనేరదు. చంద్రసూర్యులు, గ్రహ నక్షత్రములు, జలవాయువులు, జడపదార్థములయ్యును, వారిభయముపొం దినవివలె తమకర్మములను జరుపుచున్నయవి.

౫. ధ్యానమ్. (*Silent Contemplation.*)

ప్రార్థనజరపునాతఁడు గాయత్ర్యర్థమునుమాత్రము స్తోమము ధ్యానమును ఆరంభించుటకుమును పు చెప్పవలెను. అర్థమునుగాని గాయ త్రినిగాని స్తోమము మననముచేయవలయును. గాయత్రీమూలమును పైటికి చెప్పఁగూడదు.

మూ॥ ఓంభూ ర్భువ స్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీ
మహి ధియో యోనః ప్రచోదయాత్.

ప॥ ఓమ్ - భూః - భువః - సువః - తత్ - సవితుః - వరేణ్యం- భర్గః - దేవస్య - ధీమహి - ధియః - యః - నః - ప్రచోదయాత్.

ప్ర॥ భూః=భూలోకము, భువః=భువర్లోకము, సువః=సువర్లో కము, (ఇవి) ఓమ్=బ్రహ్మాత్మకములైనవి. యః=ఎవ్వడు, నః=మనయొ క్క, ధియః=బుద్ధివృత్తులను (జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను), ప్రచో దయాత్=ప్రేరణచేయుచున్నాడో, దేవస్య=ప్రకాశమానుడగు, తత్స వితుః=ఆజగత్కారణునియొక్క, వరేణియం=ఉపాసింపఁదగిన, భర్గః= తేజస్సును (పరమాత్మస్వరూపమును=తేజజ్ఞానశక్తులను), ధీమహి=ధ్యా నముచేయుచున్నాము.

దం॥ భూలోకభువర్లోక సువర్లోకములు బ్రహ్మాత్మకములైనవి. ఎవ్వ డుమనయొక్క బుద్ధివృత్తులను ప్రేరణచేయుచున్నాడో ప్రకాశమాను డగు అజగత్కారణునియొక్క ఉపాసించఁదగినతేజస్సును ధ్యానించు చున్నాము.

తా॥ ఎవ్వడు ఈజగత్తును సృష్టించుచున్నాడో అతడుమాతృ పితృలవలె ఈప్రపంచమును పాలించుచున్నాడు. అతనిజ్ఞానము అచింత్య ము. అతనిదిమహాశక్తి. అతడువిశ్వనివాసి. అతడు అసంఖ్యాకములైన జీవులయొక్క సుఖసాధనాతత్పరుడై యున్నాడు. అతడుమనధర్మమా ర్గములకు సహాయముగా బుద్ధివృత్తులను పలుమాఱు ప్రేరణచేయుచు న్నాడు.

౬. స్వాధ్యాయః. (*Glorification*=శ్లాఘన.)

(బ్రహ్మస్వరూపమును పలుమాఱు అనేకవిధముల చెప్పుట.)

మూలమ్॥ ఓమ్బ్రహ్మవాదినోవదన్తి. ౧॥

పదవిభాగము॥ ఓమ్ - బ్రహ్మవాదినః - వదన్తి॥

ప్రతిపదార్థము॥ ఓమ్=ఓమ్, బ్రహ్మవాదినః=బ్రహ్మవాదులు, వదన్తి=చెప్పుచున్నారు.

దండాన్వయము॥ బ్రహ్మవాదులు (ఇట్లు) చెప్పుచున్నారు.

తాత్పర్యము॥ ఓం బ్రహ్మవాదులు స్పష్టముగ ఇట్లు చెప్పుచున్నారు. బ్రహ్మజ్ఞానస్వరూపమయిన స్వర్గీయాగ్ని అందఱిహృదయములయందును ఉంచఁబడియున్నయది. అందఱియొక్క ఆత్మలయందును బ్రహ్మముయొక్కయనంతమంగళభావము చెడుపఁగూడని యక్షరములచే లిఖితమయి యున్నది. విశ్వరూపకార్యాలోచనచే అజ్ఞానానలమును ప్రకాశింపఁజేసినేని అనంతమంగళస్వరూపుఁడయిన ఈశ్వరుని ఎఱుగనగును. అతఁడు తనవిశుద్ధమంగళస్వరూపమును ఈభౌతికపదార్థములయందును మనుష్యులమానసపటమునందును ముద్రితముచేసియుంచియున్నాడు. ఏభాగ్యవంతులు, సద్బుద్ధిసంపన్నులు, నిష్ప్రయత్నశీలురునయిన మహాత్ములు, అతనినిఎఱిఁగెడి సమర్థతగలవారో వారేబ్రహ్మవిదులు. అట్లు అతనినెఱిఁగి యితరులకుపదేశించెడివారే బ్రహ్మవాదులు. బ్రహ్మవిదులును బ్రహ్మవాదులును అగుటకు దేశవిశేషమేమి ? కాలవిశేషమేమి ? జాతివిశేషమేమి? ఒక్కటియును అక్కఱలేదు. అన్నిదేశములయందుండెడి బ్రహ్మవాదులకును బ్రహ్మముయొక్క విషయమయి యుపదేశముచేయుటకు అధికారముకలదు. భారతవర్షము (హిమవద్దక్షిణ సముద్రమధ్యభూమి) లోపల పూర్వమునందుండిన బ్రహ్మవాదులగు ఋషులు బ్రహ్మవిషయమయి యుపదేశించిపోయిన ఆత్మప్రత్యయసిద్ధమును సత్యమున్నయిన యథార్థతత్త్వములు ఇందుచెప్పఁబడుచున్నవి. అందువలననే బ్రహ్మవాదులు చెప్పుచున్నారుఅని చెప్పంబడెను.

మూ॥ యతోవాఇమాని భూతానిజాయన్తే యేనజాతాని
జీవన్తి యత్ప్రయన్త్యభి సంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ
తద్బ్రహ్మ. ౨॥

ప॥ యతః - వై - ఇమాని - భూతాని - జాయన్తే - యేన - జాతాని - జీవన్తి - యత్ - ప్రయన్తి - అభిసంవిశన్తి - తత్ - విజిజ్ఞాసస్వ - తత్ - బ్రహ్మ.

ప్ర॥ యతోవై=దేనివలననుండే, ఇమాని=ఈ, భూతాని=భూతములు, జాయన్తే=పుట్టుచున్నవో, జాతాని=పుట్టినవి, యేన=దేనిచేత, జీవన్తి=జీవించుచున్నయవో, (అన్తమున)యత్=దేన్నిగూర్చి, ప్రయన్తి=తిరిగిపోవుచున్నయవో, అభిసంవిశన్తి=పొందుచున్నయవో,తత్=దాన్ని విజిజ్ఞాసస్వ=చక్కగా తెలిసికొనుటకుకోరుడీ. తత్=అయ్యది, బ్రహ్మ=బ్రహ్మము.

ట॥ ఎద్దానివలన ఈభూతములు పుట్టుచున్నవి. ఎద్దానివలన పుట్టినవి జీవించుచున్నవి. అంత్యమున ఎద్దానినిగూర్చిపోయి పొందుచున్నవి. అయ్యది చక్కగాతెలిసికొనుటకు కోరుడీ. అది యేబ్రహ్మము.

తా॥ ఎవ్వానివలన ఈస్థావరజంగమవస్తుసముదాయము సృష్టియైనదో, ఎవ్వానిఆశ్రయించి అవియన్నియు రక్షితములయియున్నవో, మఱియుఎవ్వానికి యిచ్ఛయుండిన అవి క్షణమాత్రమయినను ఉండనేరవో అతఁడే బ్రహ్మము. అతడేసత్యము. అతడేమనప్రభువు. అతడు సర్వశక్తిమంతుడు. పరమేశ్వరుడు. సత్యకాముడు. సత్యసంకల్పుడు. అతడు యేదితలచుచున్నాడో అదియగును. ఆపూర్ణపురుషుని శక్తివలననే ఈసకలవస్తువులును ఉత్పన్నములయి తమతమశక్తులను పొందినవి. అతడు సంహారముచేయతలచినట్టాయెనా అప్పుడే యీవస్తుసముదాయము తమశక్తులతో అతనిశక్తియందులయమయి మఱియు అతనినిచేరిపోవును. వాటిగురుతుకూడ ఏచోటనున్న అగుపడదు. సృష్టిస్థితి ప్రళయకర్తయయిన పరమేశ్వరుడు ఒక్కడే. మనము కొన్నివస్తువులెత్తి, వాటగుణములనుతెలిసికొని, వాటినినొకటితోనొకటి నుపయుక్తముగాఁజేర్చి, ఒక్కయపూర్వమయినయంత్రమును నిర్మాణముచేయసమర్థులము నిశ్చయమే. అయితే వొక్క వాలుకారేణువునయినను క్రొత్తగాసృష్టించుటకుగాని, అథవా దాన్నినిశ్శేషము గాధ్వంసముచేయుటకుగాని మనకుశక్తిలేదు. సృష్టిస్థితిప్రళయశక్తి కేవలంఒక్కడును అద్వితీయుడునైనన పరమేశ్వరునియందేయున్నయది.

మూ॥ ఆనన్దాద్ధ్యేవఖల్విమాని భూతానిజాయన్తే ఆనన్దేన
జాతానిజీవన్తి ఆనందం ప్రయన్త్యభిసంవిశన్తి. ౩॥

ప॥ ఆనన్దాత్ - హి - ఏవ - ఖలు - ఇమాని - భూతాని - జాయన్తే - ఆనన్దేన - జాతాని - జీవన్తి - ఆనన్దమ్ - ప్రయన్తి - అభిసంవిశన్తి.

ప్ర॥ ఖలు=నిశ్చయముగా,అనన్దాద్ధ్యేవ=ఆనందరూపునివలననే, ఇమాని=ఈ,భూతాని=భూతములు, జాయన్తే=పుట్టుచున్నవి. జాతాని=

పుట్టినవి, ఆనన్దేన=ఆనందరూపునిచేతనే, జీవన్తి=జీవించుచున్నయవి (ప్రళయమునందు) ఆనన్దం=ఆనందస్వరూపునిగూర్చియే, ప్రయన్తి=తిరిగిపోవుచున్నయవి. (ఆనందరూపునియందే) అభిసంవిశన్తి=పొందుచున్నయవి.

దం॥ నిశ్చయముగా ఆనందరూపునివలననే ఈభూతములుపుట్టుచున్నయవి. ఆనందరూపునిచేతనే జీవించుచున్నయవి. అంత్యమున ఆనందరూపునిగూర్చియే పోయిపొందుచున్నయవి.

తా॥ సృష్టిస్థితిప్రళయకర్తయయి నిర్విశేషమయిన పరమేశ్వరునికి ఒక్కవిశేషనామమునులేదు. పూర్వులగు బ్రహ్మవాదులందఱును నిరతిశయుడయిసర్వవ్యాపియయి సర్వగతుడయి మంగళమయుడునయిన ఆమహాపురుషునితమలో ప్రత్యక్షముగా తెలిసికొన్నందుచేత వారు విమలానందమును పొందినందున అతనికి ఆనందస్వరూపుడనెడి నామమునుపెట్టిరి. మనమున్ను యెప్పుడువారిప్రేమయందు మగ్నులయి మనయందు ఆనందరసము ద్రవించునో అప్పుడుమనమున్ను అతనిని ఆనందస్వరూపుడని చెప్పుదుము.

మూ॥ యతోవాచోనివర్తన్తే అప్రాప్యమనసాసహ। ఆనన్దం

బ్రహ్మణోవిద్వాన్న బిభేతి కుతశ్చన. ౮॥

ప॥ యతః - వాచః - నివర్తన్తే - అప్రాప్య - మనసా - సహ-ఆనన్దమ్ - బ్రహ్మణః - విద్వాన్ - న - బిభేతి - కుతః - చ-న.

ప్ర॥ అప్రాప్య=పొందనేరక, వాచః=వాక్కులు, మనసాసహ=మనసుతోఁగూడా, యతః=ఏద్దానినుండి, నివర్తన్తే=మరలుచున్నవో, బ్రహ్మణః=ఆబ్రహ్మముయొక్క, ఆనన్దమ్=ఆనందరూపమును, విద్వాన్=తెలిసికొన్నవాడు, కుతశ్చన=ఎద్దానికిని, నబిభేతి=వెఱువడు.

దం॥ మనసుతోఁగూడ మాటలు యేబ్రహ్మస్వరూపమును పొందనేరక, యేబ్రహ్మస్వరూపమునుండి మనసుతోకూడమరలిపోవుచున్నవో, ఆబ్రహ్మముయొక్క ఆనందరూపమును తెలిసికొన్నవారు యెద్దానికిని వెఱువరు.

తా॥ ఆయనంతజ్ఞానస్వరూపుడయిన పరమేశ్వరుడు పరిమితవస్తువుకాడు. జడముకాదు. పరిమితస్వరూపుడుగాడు. అందువలననే మనస్సు అతనినిఎఱుగనేరదు. మనసునకు గ్రహణశక్తిలేకుండెనేని వాక్కు అతనినిచెప్పనేరదు. మనస్సు అతనినితలంచుటకయి పోయిమరలుచున్నయది వాక్కుఅతనిని వర్ణనచేయుటకయి పోయి నిరంతమగుచున్నయది. ఆయనంతపురుషుని కేవలముమనసునకు మనసనియు, వాక్కునకువాక్కనియు, అన్నిటికిని చేతనము, కారణము, ఆశ్రయమనియు, నిర్దేశముచేయఁగలరు. ఎవ్వరుఇట్టి నిర్విశేషమయి సర్వవ్యాపియయిన ఆనందస్వరూపుని ప్రతిక్షణమును తమలో ప్రత్యక్షముగాచూచుకొని మహదానందానుభవముచేసెదరో వారు తమసకలాభీష్టములును సిద్ధియయి తమప్రియతముని సహవాసము చేతృప్తులయి కోరికలీడేరినవారలయిరి. వారుఅతనికి శరణాగతులయి అతనినిచేరినదాసులయి అతనిప్రియకార్య సాధనాపరులయ్యెదరు. వారులోకాపవాదమేమి. దుస్సహమయిన అవమానమేమి. తగనితిరస్కారమేమి. నివారింపఁగూడని హింసయేమి. వీటిచేభీతినొంది వాక్పథమును అతనికి పరాఙ్ముఖులుకానేరరు. ఆప్రియతముని ఆజ్ఞాపాలనచేయునిమిత్తమయి ప్రాణమునయినను విడుచుటవారిపక్షమునందు సహజవ్యాపారము. ఇందువలనవారికి భయముఁజూపనెవరికిని శక్యముకాదు. వారు తమప్రాణదాతయొక్క హస్తమునందు తమప్రాణములను సమర్పించి నిర్భయులయిరి. సర్వసంహారకమయిన భయానకమృత్యువువలనను వారుభయముపొందరు.

మూ॥ రసోవైసః రసగ్ హ్యేవాయం లబ్ధ్వానన్దీభవతి. ౯॥

ప॥ రసః - వై - సః - రసం - హి - ఏవ - అయం . లబ్ధ్వా - ఆనన్దీ-భవతి.

ప్ర॥ సః=అతడు (ఆపరమాత్మ), రసోవై=ఆనందకారణుడే. అయం=ఇది (ఈజీవి), రసంహ్యేవ=ఆనందకారణునే, లబ్ధ్వా=పొంది, ఆనన్దీ=సుఖముఁగలవాడు, భవతి=అగుచున్నాడు.

దం॥ పరమాత్మ ఆనందకారణుడు. ఈజీవుడు ఆనందకారణునిపొందియే ఆనందమునుపొందవలయును.

తా॥ ఏజీవుడు ఆమంగళమయుని ప్రేమరసమునుపొంది పరమానందమునందు మగ్నుడాయెనో వానిపక్షమునుండి అతడు రసస్వరూపుడని యొడి వాక్యము బయలుపడెను.

మూ॥ కోహ్యేవాన్యాత్ కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనన్దో
నస్యాత్ । ఏష హ్యేవానన్దయాతి. ౬॥

ప॥ కః - హి - ఏవ - అన్యాత్ - కః - ప్రాణ్యాత్ - యత్ - ఏషః - ఆకాశే - ఆనన్దః - న - స్యాత్ . ఏషః - హి - ఏవ - ఆనన్దయాతి.

ప్ర॥ ఆనన్దః=ఆనందరూపుఁడు (పరమాత్మ), ఆకాశే=బయలునందు, యత్ నస్యాత్=లేనట్టయితే, కోహ్యేవ=ఎవఁడు, అన్యాత్=చలించును? కః=ఎవఁడు, ప్రాణ్యాత్=జీవించును? ఏషఏవ=ఇతఁడే, ఆనన్దయాతి=ఆనందమునిచ్చుచున్నాఁడు.

వా॥ ఆనందరూపుఁడయిన పరమాత్మ బయలున లేకున్న నెవఁడుచలించును. ఎవఁడుజీవించును. ఆనందమునిచ్చువాఁడు అతఁడే.

తా॥ పరమాత్మ ఉండుటచేతనే ఈఅనుపమమయిన జగత్తుత్పన్నమాయెను. మఱియు జీవులన్నియు జీవనోపాయములను పొందియున్నారు. అతఁడు లేకున్న ఇదివాక్కటిన్ని ఉండనేరదు. సర్వమునకు సృష్టికర్తయున్ను సర్వాశ్రయుఁడున్ను మంగళస్వరూపుఁడున్నయిన పరమేశ్వరుఁడు ఈజగత్సృష్టిసంహారమును సృజించి యిట్టిసునియమమయిన యేర్పాటునుస్థాపనచేయకఉండెనేని యీభూలోకమెక్కడిది? ద్యులోకమెక్కడిది? ఈసకలజంగమప్రాణులెక్కడ? వారిక్రియాకలాపములెచ్చోట? ఈసుఖసౌభాగ్యములెచ్చటఉండును? అతఁడే సకలలోకులకున్ను ఆనందమునిచ్చుచున్నాఁడు. మంగళస్వరూపుఁడయిన విశ్వపతుఁడు. మనసకలసుఖములను ఉద్దేశించి దేనియందుయేయేసుఖమును ఉంచెనో దానిదానియందు ఆయాసుఖమునుపొంది కృతార్థులమగుచున్నారము. జగత్తుయొక్క శోభాదర్శనము, చక్కని అన్నరసాస్వాదము, మాతృపితృలస్నేహము, బంధువులప్రేమ, జ్ఞానశిక్ష, మతానుష్ఠానము, ఇత్యాదికార్యములనుండి యేయేయుపాయములచే యేవిధముగ సుఖమునుపొందుచున్నారమో, అన్నియు వారిప్రసాదమువలననే. ఆహా! వారికెట్టికరుణ. అతఁడుమనకు విషయసుఖములనుమాత్రమిచ్చి పరాఙ్ముఖముచేయలేదు. ప్రార్థించితిమేని అతఁడేస్వయముగావచ్చి మనప్రాణములను చల్లజేసి మనసునుపూర్తిచేసి మనయిచ్ఛను తృప్తిసేయుచున్నాఁడు. విషయసుఖమునందు మదించినవారు

గాక ప్రతిక్షణమునందును అతనినిప్రార్థనచేసెడు శాంతప్రకృతిగల ధీమతెవ్వరో వారిహృదయధామమునందు అతడప్పుడే ఆవిర్భూతుడయి శోకముచే తపింపఁబడినవారి నయనయుగళమునందుండివచ్చెడి కన్నీరుతుడుచుచున్నాఁడు. మఱియువిశేషముగా అమృతవారివర్షించి శుష్కమయియుండెడివారి హృదయపుష్పమునువికసింపఁజేయుచున్నాఁడు. ఆహా! ఎవరు క్షణకాలమయినను ఆయమృతమయ పూర్ణపురుషుని తమలో సాక్షాత్కారముచేసికొని, విమలానందముపొందెదరో, వారే యతనిమహిమను ఎఱుగుచున్నారు.

మూ॥ యదాహ్యేవైష ఏతస్మిన్న దృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేని
లయనేఽ భయం ప్రతిష్ఠాంవిన్దతే । అథసోఽభయంగ
తోభవతి. ౭॥

ప॥ యదా - హి - ఏవ - ఏషః - ఏతస్మిన్ - అదృశ్యే - అనాత్మ్యే - అనిరుక్తే - అనిలయనే - అభయం - ప్రతిష్ఠాం - విన్దతే - అథ - సః - అభయం - గతః - భవతి.

ప్ర॥ ఏషః=ఈసాధకుడు, యదాహ్యేవ=ఎప్పుడైతే, అనిలయనే=ఆధారములేని, అనిరుక్తే=చెప్పశక్యముగాని, అనాత్మ్యే=దేహములేని, అదృశ్యే=కనుపడని, ఏతస్మిన్=ఈపరమాత్మయందు, అభయం=భయరహితముగా, ప్రతిష్ఠాం=ఉనికిని, విన్దతే=పొందుచున్నాఁడో, అథ=పిమ్మట, సః=ఆసాధకుడు, అభయం=భయములేకపోవుటను, గతః=పొందినవాడు, భవతి=అగుచున్నాఁడు.

వా॥ ఈసాధకుఁడు నిరాధారమైన స్వరూపములేని చెప్పనలవిగాని కనుపడని ఈపరమాత్మయందు భయరహితమైనస్థితిని ఎప్పుడైతే పొందునో అప్పుడు ఆసాధకుడు భయములేనివాడగుచున్నాఁడు.

తా॥ ఎట్లు శిశువులుభయముకలవారైనప్పుడుతల్లివక్షస్థలముచేరి నిర్భయులగుచున్నారో అదేతీరునమనము ఆయమృతమయపురుషుని సర్వత్రవిస్తీర్ణమయియుండెడి వక్షస్థలమును ఆశ్రయించి యీభయాకీర్ణమయిన సంసారముయొక్క భయమునుండిరక్షింపఁబడుదుము. అప్పుడుమనము నిర్భయులమయి, అదృశ్యుడయి దృష్టిగలవాడును, నిరాధారుడయి వి

శ్వాధారుడును, సర్వాశ్రయుడును అయిన పరమేశ్వరు డొక్కడే స్నేహితుడనియు, సహాయుడనియు, తెలిసికొని అతనియందు ఆత్మను సమర్పణము చేసి అతనియొక్కయే ఆజ్ఞానువర్తులమయియుండి వారిచే జూపబడిన సన్మార్గమునందు జడియని చిత్తముతో నడుచుచుందుము.

మూ॥ యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహా । ఆనన్దం
బ్రహ్మణో విద్వాన్న బిభేతి కదాచన. ౮॥

ప॥ యతః - వాచః - నివర్తన్తే - అప్రాప్య - మనసా - సహా - ఆనన్దమ్ - బ్రహ్మణః - విద్వాన్ - న - బిభేతి - కదాచన.

ప్ర॥ అప్రాప్య=పొందనేరక, యతః=ఎద్దానినుండి, వాచః=వాక్కులు, మనసాసహా=మనసుతోఁగూడా, నివర్తన్తే=మరలుచున్నవో, బ్రహ్మణః=ఆబ్రహ్మముయొక్క, ఆనన్దం=ఆనందస్వరూపమును, విద్వాన్=తెలిసికొన్నవాడు, కదాచన=ఒకప్పుడును, నబిభేతి=వెఱువడు.

దం॥ వాక్కులు మనసుతోఁగూడా యెద్దానిని పొందనేరక యెద్దానినుండి మరలుచున్నయవో ఆపరబ్రహ్మముయొక్క యానందరూపమును తెలిసికొన్నవాడు యొకప్పుడును వెఱువడు.

తా॥ ఎవరికి పరమేశ్వరుని మంగళస్వరూపమునందు విశ్వాసము లేదో, యెవరు అతని వాస్తవాభిప్రాయమును తెలిసికొని యుండలేదో, వారు అఖండనీయమయిన వరుసయునైన శృంఖలాబద్ధమగు జగముయొక్క మధ్యనుండియు అంధకారమయమయిన యింటియందుండెడి వారివలె నానాభయములచే భీతినొందుదురు. అయితే యెవరు పరమమంగళాకారుడయిన పరమేశ్వరుని మంగళజ్యోతి తమలోపలను వెలుపలను వ్యాపించియుండుటను చూచెదరో వారొకప్పుడును భయప్రాప్తులుగారు.

మూ॥ ఏషాస్య పరమాగతి రేషాస్య పరమాసమ్పదే షోస్య పరమోలోక ఏషోస్య పరమఆనన్దః । ఏతస్యైవానన్దస్యాన్యాని భూతాని మాత్రాముపజీవన్తి. ౯॥

ప॥ ఏషా - అస్య - పరమా - గతిః - ఏషా - అస్య - పరమా - సమ్పత్ - ఏషః - అస్య - పరమః - లోకః - ఏషః - అస్య - పరమః - ఆనన్దః - ఏతస్య-ఏవ-ఆనన్దస్య - అన్యాని - భూతాని - మాత్రాం - ఉపజీవన్తి

ప్ర॥ అస్య=దీనికి (ఈజీవునకు), ఏషా=ఇది (పరమాత్మ), పరమాగతిః=శ్రేష్ఠమయినగతి. అస్య=దీనికి (ఈజీవునకు), ఏషా=ఇది (పరమాత్మ), పరమాసమ్పత్=మహదయిశ్వర్యము. అస్య=దీనికి (ఈజీవునకు), ఏషః=ఇతడు (పరమాత్మ), పరమః=శ్రేష్ఠమయిన, లోకః=లోకము. ఏషః=ఇతఁడు (పరమాత్మ), అస్య=దీనికి (ఈజీవునకు), పరమః=శ్రేష్ఠమైన, ఆనన్దః=ఆనందము. ఏతస్య=ఈపరమాత్మయొక్క, ఆనన్దస్యైవ=ఆనందముయొక్కయే, మాత్రాం=అంశమును, అన్యాని భూతాని=ఇతర జీవులు, ఉపజీవన్తి=అనుభవించెదరు.

దం॥ పరమాత్మయే జీవులకు పరమగతి. పరమాత్మయే జీవులకు పరమసంపద. పరమాత్మయే జీవులకు పరమలోకము. పరమాత్మయే జీవులకు పరమానందము. పరమాత్మయొక్క ఆనందమునకు ఇతరమయిన జీవులు పొందెడి ఆనందము ఒక్కయంశము.

తా॥ ఎన్నివిధములయిన ఉన్నతపదవులుగలవో వాటిలో పరమేశ్వరుడే ఉత్కృష్టపదవి. అతనిని పొందుటయే పుణ్యముయొక్క కడపటిఫలము. ఎన్నివిధములయిన సంపదలుగలవో వాటిమధ్య పరమేశ్వరుడు పరమసంపద. ఈసంపదలభించినవారికి వేఱొక్కసంపదయు సంపదగానే తోచదు. ఎన్నిలోకములుగలవో వాటిమధ్య పరమేశ్వరుడు మన పరమాశ్రయ స్వరూపుడయిన పరమలోకము. వారియందు ఎవరువాసము చేసెదరో వారు వేఱొక్క అనిత్యపరిమితలోకములయందలి స్థిరములేని తక్కువసుఖములను ప్రార్థనచేయరు. ఎన్నిప్రకారములయిన యానందములుగలవో, వాటిమధ్య, పరమేశ్వరుని పొందుటయే మనపరమానందమునకు విషయము. బ్రహ్మమును పొందుటవలన కలిగెడి యాపరమానందముయొక్క ఉపమానందమునందు జీవులయొక్క వేలువేలు ఆనందసముదాయము ఒక్కఅంశమాత్రము. గనుకనే ఆయంశమాత్రమయిన యానందమును పొందుచు జీవులందఱును జీవించుచున్నారు.

౭. స్తోత్రమ్. (*Prayer*)

ఆచార్యులును ఉపాసకులును లేచినిలిచి, ప్రార్థనను, ఈగోష్ఠ్యస్య స్తోత్రమును ఉచ్చైస్స్వరముతో చెప్పవలయును.

ము॥ ఓమ్నమస్తే సతే తే జగత్కారణాయనమస్తేచితే సర్వ
లోకాశ్రయాయనమోఽద్వైత తత్త్వాయముక్తి ప్రదా
యనమో బ్రహ్మణేవ్యాపినే శాశ్వతాయ. ౧॥

ప॥ ఓం - నమః - తే - సతే - తే - జగత్కారణాయ - నమః - తే - చితే - సర్వలోకాశ్రయాయ - నమః - అద్వైతతత్త్వాయ - ముక్తి ప్రదాయ - నమః - బ్రహ్మణే - వ్యాపినే - శాశ్వతాయ.

ప్ర॥ సతే=సత్స్వరూపుడవైన, తే=నీకొఱకు, నమః=నమస్కారము. జగత్కారణాయ=లోకమునకుకారణుడవైన, తే=నీకొఱకు, నమః=నమస్కారము. సర్వలోకాశ్రయాయ=సమస్తలోకములకు స్థానమగు, చితే=జ్ఞానస్వరూపుడవైన, తే=నీకొఱకు, నమః=నమస్కారము. ముక్తిప్రదాయ=మోక్షమునుఇచ్చుచున్న, అద్వైతతత్త్వాయ=అద్వయమగు తత్త్వస్వరూపుడవైననీకొఱకు, నమః=నమస్కారము. శాశ్వతాయ=నిత్యుడవైన, వ్యాపినే=అంతటవ్యాపించియుండెడి, బ్రహ్మణే=బ్రహ్మస్వరూపమునకొఱకు, నమః=నమస్కారము.

తా॥ సత్స్వరూపుఁడును. జగత్తునకుకారణుఁడును, జ్ఞానస్వరూపుడును, సకలలోకములకును ఆశ్రయుడును, ఐననీకునమస్కారము. సమానాధికాద్వితీయుడును, ముక్తినిప్రసాదించువాడును, సర్వవ్యాపియును, నిత్యుడును, బ్రహ్మమునుఅగు నీకునమస్కారము.

ము॥ త్వమేకంశరణ్యం త్వమేకం వరేణ్యం త్వమేకం జగ
త్పాలకం స్వప్రకాశం। త్వమేకం జగత్కర్తృపాతృ
ప్రహర్తృత్వమేకం పరంనిశ్చలం నిర్వికల్పం. ౨॥

ప॥ త్వం - ఏకం - శరణ్యం - త్వం - ఏకం - వరేణ్యం - త్వం - ఏకం - జగత్పాలకం - స్వప్రకాశం - త్వం - ఏకం - జగత్కర్తృ - పాతృ - ప్రహర్తృ - త్వం - ఏకం - పరం - నిశ్చలం - నిర్వికల్పం.

ప్ర॥ త్వమేకం=నీవుఒక్కడవే, శరణ్యం=రక్షించఁదగినవాడవు. త్వమేకం=నీవుఒక్కడవే, వరేణ్యం=శ్రేష్ఠుడవు. త్వమేకం=నీవుఒక్కడవే. జగత్పాలకం=లోకమునుపరిపాలించువాడవు. స్వప్రకాశం=స్వతేజముగాప్రకాశించువాడవు. త్వమేకం=నీవుఒక్కడవే, జగత్కర్తృ=లోకమునుసృజించువాడవు. పాతృ=లోకమునురక్షించువాడవు. ప్రహర్తృ=లోకమునుసంహరించువాడవు. త్వమేకం=నీవుఒక్కడవే. పరం=అన్నిటికిపైనుండువాఁడవు. నిశ్చలం=స్థిరమైనవాడవు. నిర్వికల్పం=వికల్పములేనివాడవు.

తా॥ నీవుఒక్కడవే శరణ్యుడవు. నీవొక్కడవే శ్రేష్ఠుడవు. నీవొక్కడవే జగమునుకాపాడువాడవు. స్వప్రకాశుడవు. నీవొక్కడవేజగత్తును సృష్టించిరక్షించుచు ఇచ్ఛవచ్చినదానిని వినాశముచేయ శక్తిగలవాడవు. నీవొక్కఁడవేఅన్నిటికిపైనుండువాఁడవు. నిశ్చలుఁడవు. వికల్పములేనివాడవు.

ము॥ భయానాంభయంభీషణం భీషణానాంగతిః ప్రాణినాం
పావనంపావనానాం। మహోచ్చైః పదానాంనియన్తృ
త్వమేకంపరేషాంపరం రక్షణంరక్షణానాం॥ ౩॥

ప॥ భయానాం - భయం - భీషణం - భీషణానాం - గతిః - ప్రాణినాం - పావనం - పావనానాం - మహోచ్చైః - పదానాం - నియన్తృ - త్వం - ఏకం - పరేషాం - పరం - రక్షణం - రక్షణానాం.

ప్ర॥ భయానాం=భయములకు, భయం=భయస్వరూపుడవు. భీషణానాం=భయంకరములకు, భీషణం=భయంకరుడవు. ప్రాణినాం=జీవులకు, గతిః=ప్రాపకుడవు. పావనానాం=పవిత్రములకు, పావనం=పవిత్రుడవు. మహోచ్చైఃపదానాం=మిక్కిలియున్నతస్థానములకు, నియన్తృ=నియామకుడవు. త్వమేకం=నీవుఒక్కడవే, పరేషాం=శ్రేష్ఠములలో, పరం=శ్రేష్ఠుడవు. రక్షణానాం=రక్షణములకు, రక్షణం=రక్షకుడవు.

తా॥ నీవుసకలభయంకరవస్తువులకును భయంకరుడవు. సర్వభయానకములకునుభయానకుడవు. జీవులకుగతివి. పరమపావనుఁడవు. నీవొక్కఁడవేమిక్కిలియున్నతపదవులయొక్కయునియంతవు. సర్వశ్రేష్ఠుఁడవు. మహారక్షకుఁడవు.

మూ॥ వయన్త్వాంస్మరామో వయన్త్వాంభజామో వయన్త్వాం జగత్సాక్షిరూపంనమామః । సదేకంనిదానంనిరాలమ్బమీశం భవామ్భోధిపోతంశరణ్యంవ్రజామః॥౭॥

ప॥ వయం - త్వాం - స్మరామః - వయం - త్వాం - భజామః - వయం - త్వాం - జగత్సాక్షిరూపం - నమామః - సత్ - ఏకం - నిదానం - నిరాలమ్బం - ఈశం - భవామ్భోధిపోతం - శరణ్యం - వ్రజామః.

ప్ర॥ వయం=మేము, త్వాం=నిన్ను, స్మరామః=స్మరించుచున్నాము. వయం=మేము, త్వాం=నిన్ను, భజామః=సేవించుచున్నాము. వయం=మేము, జగత్సాక్షిరూపం=లోకమునకుసాక్షిరూపుండవైన, త్వాం=నిన్ను, నమామః=నమస్కరించుచున్నాము. సత్=శ్రేష్ఠమైన, ఏకం=రెండవదిలేని, నిదానం=సర్వమునకుమొదటికారణమైన, నిరాలమ్బం=ఆధారములేని, భవామ్భోధిపోతం=సంసారసముద్రమునకు ఓడవైన, ఈశం=ఈశ్వరుడవగునిన్ను, శరణ్యం=రక్షింపఁగలవానినిగా, వ్రజామః=పొందుచున్నాము.

తా॥ మేమునిన్నుస్మరించెదము. మేమునిన్నుభజించెదము. జగత్తునకుసాక్షిరూపుడవగునిన్నునమస్కరించెదము. నీవుసత్స్వరూపుండవును, ఆదికారణుడవును, అవలంబరహితుడవును, నేతవును, పాపసముద్రమునకు నావయును, అగునిన్నువొకనిసేశరణుచొచ్చెదము.

౮. ప్రార్థనా. (*Chief Prayer*)

మూ॥ అసతోమాసద్గమయ తమసోమాజ్యోతిర్గమయ మృత్యోర్మాఽమృతంగమయ। ఆవిరావీర్మఏధిరుద్రయత్తే దక్షిణంముఖంతేనమాంపాహినిత్యమ్॥ ॥౧॥

ప॥ అసతః- మా- సత్- గమయ- తమసః- మా- జ్యోతిః- గమయ- మృత్యోః- మా- అమృతం- గమయ- ఆవిః- ఆవీః- మే- ఏధి- రుద్ర- యత్- తే- దక్షిణం- ముఖం- తేన- మాం- పాహి- నిత్యమ్॥

ప్ర॥ మా=నన్ను, అసతః=అసత్తునుండి, సత్=సత్తును, గమయ=పొందింపుము. మా=నన్ను, తమసః=అంధకారమునుండి, జ్యోతిః=వెలుఁగును, గమయ=పొందింపుము. మా=నన్ను, మృత్యోః=మృత్యువునుండి, అమృతం=నిత్యపదవిని, గమయ=పొందింపుము. హే ఆవిః=స్వప్రకాశచైతన్యుడవగుఓపరమాత్మా! మే=నాకొఱకు, ఆవీః=నీస్వప్రకాశచైతన్యమును, ఏధి=ప్రకటింపుము. హే రుద్ర!=ఓపరమేశ్వరుఁడా! తే=నీయొక్క, యత్=యే, దక్షిణంముఖమ్=ఉత్సాహజనకమైనముఖమో, తేన=దానిచేత, మాం=నన్ను, నిత్యం=సర్వదా, పాహి=రక్షింపుము.

దం॥నన్నుఅసత్తునుండిసత్తునుపొందింపుము. నన్నుఅజ్ఞానాంధకారమునుండిజ్ఞానజ్యోతినిపొందింపుము. అనిత్యపదవినుండినిత్యపదవినిపొందింపుము. ఓస్వప్రకాశచైతన్యుడవగుఓపరమాత్మా! నీస్వప్రకాశచైతన్యమునునాకుతెలుపుము. ఓపరమేశ్వరుడా! నీయుత్సాహజనకమైనముఖముచే నన్ను సర్వదారక్షించుము.

తా॥ అసత్తైనసంసారమునుండినన్నుముక్తుడనుగావించి, నీయొక్క సన్మార్గమునందునన్నుప్రవర్తింపఁజేయుము. అజ్ఞానాంధకారమును నాశనముచేసి, నాయాత్మయందునీజ్ఞానజ్యోతినిప్రకాశింపఁజేయుము. మఱియు అమృతస్వరూపుడవగు నీవు నన్నునీవద్దికితీసికొనిపొమ్ము. ఓస్వప్రకాశుఁడా! నాసన్నిధియందుఎప్పుడునుప్రకాశించుచుండుము. నీవునాసమీపమున ప్రకాశింపనియెడల, ఏవిపత్తునందైననుపడి నీసంబంధమగురుద్రముఖమును చూడలేకపోవుదును. గనుక నాయొక్కసమీపమునందునిత్యముగా ప్రకాశించుచుండుము. ఏహేతువువలన ఎప్పుడు నేను నీప్రసన్నముఖమును చూడలేనో అప్పుడునలుప్రక్కలఅంధకారమును చూచుచున్నాను. నీవు నాకుఅంధకారమునందు దీపమువంటివాడవు. దప్పియందు జలమువంటివాడవు. మఱియు అలసటతీర్చుకొనుటయందు స్థలమువంటివాడవు.

౯. సంగీతమ్. (*A Hymn.*)

౧౦. బ్రాహ్మధర్మగ్రంథపఠనమ్.

(*Exposition of Texts from Brahma Dharma Grandham.*)

బ్రాహ్మధర్మగ్రంథమునందలి జ్ఞానకాండమునను కర్మకాండమునను కొంతభాగమును ఆచార్యుడుఅర్థముతోడ చదువవలయును.

౧౧. మతవిషయకప్రసంగమ్. (*Sermon*)

ఆచార్యుడు మహర్షి దేవేంద్రనాథఠాగురుగారి బ్రాహ్మధర్మవ్యాఖ్యానములోని ఉపదేశములలో నొకటినిగాని, మఱియితరుల ధర్మోపదేశములలో నొకటినిగాని, ఏర్పఱచుకొని చదువవలయును. అనుకూలించిన జ్ఞానోపదేశరూపప్రసంగమును చేయవచ్చును.

౧౨. ఆశీర్వాదః. (*Benediction*)

ఆచార్యుడు ప్రార్థనకు చేరియుండు స్తోమముతట్టు ఒరగినట్లునిలువంబడి చేతులుచాంచి ఆశీర్వాదమును చెప్పవలెను.

మూ॥ ఓం య ఏకోవర్ణో బహుధా శక్తియోగాత్ వర్ణాననేకాన్నిహితార్థోదధాతి। విచైతిచాన్తేవిశ్వమాదౌ స దేవః స నోబుధ్యా శుభయా సంయునక్తు॥

ప॥ యః-ఏకః - అవర్ణః - బహుధా - శక్తియోగాత్-వర్ణాన్-అనేకాన్- నిహితార్థః - దధాతి - వి - చ - ఏతి - చ - అన్తే - విశ్వమ్- ఆదౌ - సః - దేవః - సః - నః - బుధ్యా - శుభయా - సంయునక్తు.

ప్ర॥ యః=ఎవ్వడు, ఏకః=ఒక్కడో; అవర్ణః=వర్ణరహితుడో= నిహితార్థః=ప్రాణులకు ప్రయోజనమైన పదార్థములను తెలుసుకొని, బహుధాశక్తియోగాత్=అనేకశక్తులయొక్క కూడికవలన, అనేకాన్ వర్ణాన్= ప్రయోజనమగు అనేకపదార్థములను, దధాతి=ఇచ్చుచున్నాడో, విశ్వం= జగత్తు, ఆదౌ అన్తేచ=ఆద్యంతములయందు, (యస్మిన్=ఎవనియందు,) విచైతి=వ్యాపించియున్నదో, సః=అతడు, దేవః=దేవుడు. సః=అతడు, నః= మనలను, శుభయాబుధ్యా=మంచిబుద్ధితో, సంయునక్తు=చేర్చునుగాక.

దం॥ ఎవ్వడుఒక్కడో, నిర్విశేషుడో, ఎవ్వడుప్రాణులయొక్క ప్రయోజనములైన పదార్థములను తెలుసుకొని, ప్రయోజనమైనఅనేకపదార్థములను బహుశక్తులవలననిచ్చుచున్నాడో, బ్రహ్మాండముయొక్క ఆద్యంతములయందును ఎవడువ్యాప్తుడైయున్నాడో అతడుదేవుడు. అతడుమనలనువక్కనిబుద్ధులతో చేర్చునుగాక.

తా॥ ఒక్కడగు పరమేశ్వరుడు నానావర్ణములకుసృజనకర్త. స్వయముగా వర్ణవిహీనుడైయుండియు పరిశుద్ధమైనమనస్సుగల జ్ఞానమున జాజ్వల్యమానుడై ప్రకాశించుచున్నాడు. వారుఅసత్యపురుషముయొక్క అర్థముయొక్క సుఖసౌభాగ్యములయొక్క ప్రదాయ అతిసమీపస్థునిగా తెలిసికొని, సత్పురుషులునిష్కాములై మానసిక అతనిని ఉపాసనచేయుచున్నారు. కేవలము అతనినిపొందునిమిత్త నిక్కనిబుద్ధి కావలయుననుటతప్ప, అతనిసాన్నిధ్యమున వారికివేరే ప్రార్థనయున్నలేదు.

ఓమ్ ఏకమేవాద్వితీయమ్.

ప॥ ఓమ్ - ఏకమ్ - ఏవ-అద్వితీయమ్.

ప్ర॥ ఓమ్=ఓంకారస్వరూపమగు పరబ్రహ్మము, అద్వితీయమ్= రెండవదిలేనిదిన్ని, ఏకమేవ=ఒకటియై అఖండముగానుండునదియే.

దం॥ ఓంకారస్వరూపమగు పరబ్రహ్మము రెండవదిలేనిదిన్ని ఒక అఖండముగానుండునదియే.

తా॥ ప్రణవస్వరూపమై సర్వత్రపరిపూర్ణమైన పరబ్రహ్మముతాను తప్ప వేఱొకటియులేనిదై, ఒకదానిచేతనున్న వేఱుచేయఁబడక అఖండమై, ఒక్కటిగానే సర్వత్రవ్యాపించియుండునది.

ఓమ్ బ్రహ్మ కృపాహి కేవలమ్.

ప్ర॥ కేవలమ్=ముఖ్యముగా, బ్రహ్మకృపాహి=బ్రహ్మముయొక్క కరుణయే (ప్రార్థనీయా=కోరఁదగినది).

తా॥ బ్రహ్మముయొక్క కరుణయే ముఖ్యముగా కోరఁదగినదగును.

ఓమ్ శాన్తిః శాన్తిః శాన్తిః.

ప్ర॥ ఓం=ఓంకారవాచ్యుడవగు ఓపరబ్రహ్మమా, శాంతిః=దేహమువలనకలిగెడి జ్వరాదితాపముయొక్క శమమున్ను, శాంతిః=సర్పవృశ్చికవ్యాఘ్రాదిజంతువులవలన కలిగెడిసంతాపముయొక్క శమమున్ను, శాంతిః=సూర్యాగ్నిమొదలగువానివలన కలిగెడి సంతాపముయొక్క శమమున్ను, (నః=మాకు, భూయాత్=కలుగునుగాక).

తా॥ ఓపరబ్రహ్మనూ! ఈదేహామువలన కలిగెడి జ్వరాదిరూపమైన ఆధ్యాత్మికతాపముయొక్క శమమునున్ను, సర్పవృశ్చిక వ్యాఘ్రాదిజంతువులవలనకలిగెడి బాధారూపమైన ఆధిభౌతికతాపముయొక్క శమమునున్ను, సూర్యాగ్నులు మొదలగువానివలనకలిగెడి సంతాపరూపమైన ఆధిదైవికతాపముయొక్క శమమునున్ను మాకు కలుగఁజేయుము.

౧౩. సంగీతమ్. (*Hymns.*)

ఇప్పుడుసాధారణముగా నాలుగుకీర్తనలకుకా అవడకఆ క్తి ప్రదములైనవానిని, పాటకుడుపాడవలెను. కడను జయదేవ జయదే ను మంగళముఁ అందఱును లేచినిలిచి మిక్కిలివినయముతో గట్టిగా ప్పి, అర్చనను ముగింపవలెను.

ఓమ్ తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

ప్ర॥ ఓంతత్సత్=పరబ్రహ్మరూపమైన ఆవస్తువుకలదు. బ్ర ర్పణమ్=బ్రహ్మకుఅర్పించుట, అస్తు=అగునుగాక.

తా॥ ఓంకారవాచ్యమగు జగజ్జన్మాదికారణంబైన ఆప హ్మముకలదని నిశ్చయించి నాస్తికబుద్ధినివదిలి ఆస్తిక్యబుద్ధిచేతఁజేయ తిన జ్ఞానకర్మఫలము ఆపరబ్రహ్మమునకు ఒప్పుదలకలది యగునుగాక.

(ఆదిబ్రాహ్మసమాజమువారి బ్రహ్మోపాసనా మందిరములోని ఆచార్యస్థానము, చలవరాళ్లతో ఇద్దఱువిశాలముగ కూర్చుండ గల ట్టులుకట్టియున్నది. దేవతార్చనచేయునపుడు ఇద్దఱు ఆచార్యులుతత్థానమున కూర్చుండుచున్నారు. ఒకరు సంస్కృతమునుమాత్రమును, మఱియొకరు స్వభాషలో దానితాత్పర్యమునుమాత్రమును, చెప్పుచున్నారు.)

బ్రహ్మోపాసనా. సమాప్తా.

☞ ౧౮-వ పుటలోని కడపటి రెండుబంతులను ఇట్లుచదువవలెను:—ఆచార్యులును ఉపాసకులును లేచినిలిచి, ఈగోత్ర్యుఘ్నస్తోత్రమును, దానిక్రిందిప్రార్థనను, ఉచ్చైస్స్వరముతోచెప్పి, కూర్చుండవలయును.

బ్రాహ్మధర్మగ్రహణమ్.

బ్రాహ్మని ఒడంబడిక.

(*Brahmo Covenant.*)

౧ ఓం బ్రహ్మవాఏక మిదమగ్రఆసీత్ నాన్యత్ కిఞ్చనాసీత్ తదిదం సర్వమసృజత్.

౨. తదేవ నిత్యం జ్ఞాన మనన్తం శివం స్వతన్త్రం నిరవయవ మేకమేవాద్వితీయమ్ సర్వవ్యాపి సర్వనియన్తృ సర్వాశ్రయసర్వవిత్ సర్వశక్తిమత్ ధ్రువం పూర్ణమప్రతిమఃమితి.

౩. ఏకస్య తస్యైవోపాసనయా పారత్రిక మైహికఞ్చ శుభమ్భవతి.

౪. తస్మిన్ప్రీతిస్తస్య ప్రియకార్యసాధనఞ్చ తదుపాసనమేవ.

మూ॥ అస్మిన్ బ్రాహ్మధర్మబీజేవిశ్వస్యబ్రాహ్మధర్మమ్గృహ్ణామి.

ప॥ అస్మిన్ - బ్రాహ్మధర్మబీజే-విశ్వస్య - బ్రాహ్మధర్మం-గృహ్ణామి.

ప్ర॥ అస్మిన్=ఈ - బ్రాహ్మధర్మబీజే=బ్రాహ్మధర్మబీజమందు విశ్వస్య=ప్రపంచమునకు - బ్రాహ్మధర్మం=బ్రాహ్మధర్మమును - గృహ్ణామి= ంచుచున్నాను.

దం॥ ఈబ్రాహ్మధర్మబీజమందు ప్రపంచమునకు బ్రాహ్మధర్మమును గ్రహించుచున్నాను.

తా॥ ఈబ్రాహ్మసంబంధములగు ధర్మములకుకారణమైనపరబ్రహ్మమునందలిబ్రాహ్మధర్మమునుప్రపంచమునకుగాను తెలిసికొనుచున్నాను.

మూ॥ ఓంసృష్టిస్థితిప్రలయకర్తరి ముక్తికారణేసర్వజ్ఞే సర్వవ్యాపినిపూర్ణానన్దమఙ్గళేనిరవయవఏకమాత్రాద్వితీయే పరబ్రహ్మణి ప్రీత్యాతత్ప్రియకార్యసాధనేనచ తదుపాస్మహే. ౧॥

ప॥ ఓం - సృష్టిస్థితిప్రలయకర్తరి - ముక్తికారణే-సర్వజ్ఞే - సర్వ వ్యాపిని - పూర్ణానన్దమఙ్గళే - నిరవయవే-ఏకమాత్రాద్వితీయే - పరబ్రహ్మ ణి - ప్రీత్యా - తత్ప్రియకార్యసాధనేన - చ - తత్ - ఉపాస్యామి.

ప్ర॥ సృష్టిస్థితిప్రళయకర్తరి=ఉత్పత్తిస్థితిలయములను చేయుచున్న, ముక్తికారణే=ముక్తికి హేతువైన, సర్వజ్ఞే=సమస్తము తెలిసిన, సర్వవ్యా పిని=అంతట వ్యాపించియుండు, పూర్ణానన్దమఙ్గళే=పరిపూర్ణమైన ఆనన్ద ముచేత మంగళస్వరూపుడగు, నిరవయవే=అవయవములు లేని, ఏకమాత్రా ద్వితీయే=ఒక్కడేయై రెండవదిలేని, పరబ్రహ్మణి=పరబ్రహ్మమందు, ప్రీ త్యా=ప్రేమచేతను, తత్ప్రియకార్యసాధనేన=ఆ పరబ్రహ్మకు ఇష్టమగు పను లనిసాధించుట చేతను, తత్=ఆ బ్రహ్మమును, ఉపాస్యామి=సేవించుచు న్నాను.

దం॥ ఉత్పత్తిస్థితిలయములను చేయుచున్న ముక్తికి హేతువగు సమస్త ము తెలిసిన అంతట వ్యాపించియుండెడి పరిపూర్ణానన్దముచేత మంగళస్వరూ పుడగు అవయవములు లేని ఒక్కడేయై రెండవది లేని పరబ్రహ్మమునందు ప్రేమను ఉంచుట చేతను, ఆ పరబ్రహ్మమునకు ఇష్టమగు పనులను సాధించుట చేతను ఆ పరబ్రహ్మమును సేవించుచున్నాను.

తా॥ ఈ ప్రత్యక్షప్రత్యక్షముగా నుండెడి ఆకాశాది సర్వమును సృజించుచు రక్షించుచు లయమును చేయుచు అందరికిన్ని మాయాసంబం ధమువలన కలిగెడి సంసారబంధమును విడిపించి మోక్షమును పొందించుట కు కారణమై అంతట నిండి సంపూర్ణానందముచే పరమమంగళస్వరూపమై కరచరణాద్యవయవములు లేని అద్వితీయ పరబ్రహ్మమును ప్రేమించుచు ను వానికిష్ట కార్యముల నొనర్చుట చేతను, వాని సేవ చేయుచున్నాను.

మూ॥ సర్వస్రష్టృ పరబ్రహ్మేతి సృష్టం కించిన్నారాధయిష్యామి. ౨॥

ప॥ సర్వస్రష్టృ - పరబ్రహ్మ - ఇతి - సృష్టం - కించిత్ - న - ఆరా ధయిష్యామి.

ప్ర॥ సర్వస్రష్టృ=సమస్తమును సృజించునది - పరబ్రహ్మేతి=పర బ్రహ్మమేయని (నిశ్చయించుకొని), సృష్టం=సృజింపఁబడినదానిని - కిం చిత్=కొంచెమున్ను (ఒకదానినిన్ని), నారాధయిష్యామి=పూజించను.

దం॥ సమస్తమును సృజించినది పరబ్రహ్మమేయని నిశ్చయించుకొన్న వాడనై సృజింపఁబడినదానిని ఒకదానిని కొంచెమైనను పూజించను.

తా॥ చతుర్ముఖబ్రహ్మ మొదలుకొని తృణము వరకును న్న పదార్థములన్ని టిని సృష్టి చేసినది పరబ్రహ్మమే యని తలంచి నిశ్చయించుకొన్నవాడనై ఆ పరబ్రహ్మముచేత సృజింపఁబడిన బ్రహ్మాది స్తంబపర్యంతము ఉండెడి వస్తు వులలో నొకదానినిన్ని కొంచెమున్ను పరబ్రహ్మమునకు ఉపమానముగా పూజించను.

మూ॥ అరుగ్ణోఽవిపన్నశ్చేత్ ప్రతిదినం యదా చిత్తైకాగ్రతా తదా

శ్రద్ధయా ప్రీత్యా చ పరబ్రహ్మణి మనః సమాధాస్యామి॥ ౩॥

ప॥ అరుగ్ణః - అవిపన్నః - చేత్ - ప్రతిదినం - యదా - చిత్తై కాగ్రతా - తదా - శ్రద్ధయా - ప్రీత్యా - చ - పరబ్రహ్మణి-మనః-సమా ధాస్యామి.

ప్ర॥ అరుగ్ణశ్చేత్=రోగము లేకపోయెనేని - అవిపన్నశ్చేత్=ఆప దలేకపోయెనేని - ప్రతిదినం=ప్రతిరోజున్ను - యదా=ఎప్పుడు - చిత్తై కాగ్రతా=మనస్సునకు చలనము లేకపోవుట, (భవతి=అగుచున్నదో) త దా=అప్పుడు, శ్రద్ధయా=ఆస్తిక్యబుద్ధిచేతనున్ను, ప్రీత్యా చ=ప్రేమచేత నున్ను - మనః=మనస్సును - పరబ్రహ్మణి=పరబ్రహ్మమునందు-సమాధా స్యామి=ఉంచుచున్నాను.

దం॥ రోగము లేకపోయెనేని ఆపద లేకపోయెనేని ప్రతిరోజునను న్ను ఎప్పుడు నా మనస్సునకు చలనము లేకపోవుటకలుగుచున్నదో అప్పుడు, ఆస్తిక్యబుద్ధిచేతనున్ను, ప్రేమచేతనున్ను నా మనస్సును పరబ్రహ్మమునందు నిలుపుచున్నాను.

తా॥ నేను రోగాపత్తులు లేనివాడనై ప్రతిదినమందు నా మనస్సు ఎప్పుడు నిశ్చలముగా నుండునో అప్పుడంతా అత్యంత ప్రేమచేత దైవము ఉన్నాడనెడి సద్బు ద్ధితో నా మనస్సును పరబ్రహ్మమునందు అధికముగా చేర్చుచున్నాను.

మూ॥ సదనుష్ఠానాయ చ యతిష్యే. ౪॥

ప॥ సదనుష్ఠానాయ - చ - యతిష్యే.

ప్ర॥ సదనుష్ఠానాయ చ=మంచిని ఆచరించుటకొఱకున్ను, యతి ష్యే=యత్నము చేయుచున్నాను.

దం॥ మంచిని ఆచరించుటకొఱకున్ను యత్నము చేయుచున్నాను.

తా॥ నేను లోకమందు సత్పురుషులయొక్క శ్రేష్ఠమైన ఆచారము లెవో వానినంతయు అనుష్ఠానము చేయుటకొఱకు ప్రయత్నము చేయుచు న్నాను.

మూ॥ దుష్కృతిభ్యోనివృత్త్యైయత్నవాన్‌భవిష్యామి. ౫॥

ప॥ దుష్కృతిభ్యః - నివృత్త్యై - యత్నవాన్ - భవిష్యామి.

ప్ర॥ దుష్కృతిభ్యః=చెడుకార్యములనుండి, నివృత్త్యై=మఱల్లుటకొఱకు, యత్నవాన్=ప్రయత్నముగలవాఁడను, భవిష్యామి=కాఁగలను.

దం॥ చెడుకార్యములనుండి మఱల్లుటకొఱకు ప్రయత్నముచేయఁగలవాఁడనుకాఁగలను.

తా॥ నేనులోకమునందలిచెడుపనులనుండి(ఇచ్ఛాకర్షకవిషయములనుండి)మరలుటకుప్రయత్నముగలవాఁడనుకాఁబోవుచున్నాను.

మూ॥ యదిమోహాత్ కుకర్మకిఞ్చిత్ కృతంస్యాత్ తదైకాన్తతస్తస్మాన్ముక్తిమన్విచ్ఛన్నప్రమదిష్యామి. ౬॥

ప॥ యది - మోహాత్ - కుకర్మ-కిఞ్చిత్ - కృతం - స్యాత్ - తదైకాన్తతః - తస్మాత్ - ముక్తిం - అన్విచ్ఛన్ - న - ప్రమదిష్యామి.

ప్ర॥ మోహాత్=వలపువలన - కుకర్మ=చెడుపని - కిఞ్చిత్=కొంచెము - కృతం=చేయఁబడినది-స్యాద్యది=అగునేని - తస్మాత్=దానినుండి- ముక్తిం=విడుచుటను - అన్విచ్ఛన్=కోరువాఁడనై - తదైకాన్తతః=దానియందలిఆశవలన - నప్రమదిష్యామి=ఏమరుపాటునుపొందను

దం॥ వలపువలన చెడుపనికొంచెము నాచేచేయఁబడినది అగునేని దానినుండివిడువఁబడుట కోరువాఁడనై దానియందలిఆశవలన ఏమరుపాటునుపొందను.

తా॥ నాచేతమోహపాశములవలన ఏదైనను కొంచెముచెడుపని చేయఁబడెనేని దానినుండిత్యాగమును కోరెడినేనుఆపనియందలిఆసక్తిచేతపొచ్చరికను విడువను.

మూ॥ వర్షేవర్షేమదీయేచతావత్ సాంసారికశుభకర్మణిబ్రాహ్మసమాజాయదాస్యామి॥ ౭॥

ప॥ వర్షే - వర్షే - మదీయే - చ - తావత్ - సాంసారికశుభకర్మణి - బ్రాహ్మసమాజాయ - దాస్యామి.

ప్ర॥ తావత్=ఇప్పుడు, వర్షేవర్షే=ప్రతిసంవత్సరమునందు, మదీయే=నాసంబంధమగు, సాంసారికశుభకర్మణిచ=సంసారమునందలిశుభమైన కార్యములయందున్ను, బ్రాహ్మసమాజాయ=బ్రాహ్మసమాజముకొఱకు, దాస్యామి=ఏమైననుఇచ్చుచున్నాను.

దం॥ ఇప్పుడుప్రతిసంవత్సరమునందును నాసంబంధమగు సంసారమునందలి శుభమైనకార్యములయందు బ్రాహ్మసమాజముకొఱకు ఏమైనను ఇచ్చుచున్నాను.

తా॥ నేనుఇప్పుడు ప్రతిసంవత్సరమునందును నాసంసారమునందు జరిగెడిశుభకర్మ సమయములయందు బ్రాహ్మసమాజముకొఱకు కొంచెము ధనమును ఇచ్చుచున్నాను.

మూ॥ హేపరమాత్మన్ మాంప్రతిఏతత్ పరమధర్మప్రతిపాలనసామర్థ్యమర్పయ.

ప॥ హేపరమాత్మన్ - మాం - ప్రతి - ఏతత్ - పరమధర్మప్రతిపాలనసామర్థ్యం - అర్పయ.

ప్ర॥ హేపరమాత్మన్=ఓపరమాత్మా,మాంప్రతి=నన్నుగూర్చి-ఏతత్=ఈ, పరమధర్మప్రతిపాలనసామర్థ్యం=శ్రేష్ఠమగుబ్రాహ్మధర్మమును పరిపాలించుటకుశక్తిని, అర్పయ=అర్పించుమా.

దం॥ ఓపరమాత్మా ! నన్నుఁగూర్చి ఈశ్రేష్ఠమగుబ్రాహ్మధర్మమును పరిపాలించుటకు శక్తిని అనుగ్రహించుమా.

తా॥ ఓపరమాత్మా ! నాకుఈశ్రేష్ఠమగుబ్రాహ్మధర్మమునుపరిపాలించుటకు బుద్ధిశక్తులను దయచేయుమా.

బ్రాహ్మధర్మగ్రహణమ్. సమాప్తమ్.

శ్రీ బ్రహ్మోపాసనా పద్ధతి, భారతవర్ష బ్రాహ్మసమాజములకు ప్రధానాచార్యులగు మహర్షి దేవేంద్రనాథఠాకురుగారిచేత రచియింపఁబడి, కలకత్తాపట్టణములో జోడాసాంకోలో శ్రీరాజారామమోహనరాయలవారి చేతస్థాపింపఁబడిన ఆదిబ్రాహ్మసమాజమువారి బ్రహ్మోపాసనామందిరమున చేరు ఉపాసకులచేత, అనుష్ఠానముచేయఁబడునట్టిది. దక్షిణహిందూస్థానమునందలి పరబ్రహ్మోపాసకుల యుపయోగార్థము, మన్నవ - బుచ్చయ్యపంతులచేత తెలుగున సిద్ధముచేయఁబడి ప్రచురింపఁబడెను.

సర్వేజనాఃసుఖినోభవన్తు. ఓమ్ తత్సత్.

A *Hint*. ఒకసూచన.

పరమేశ్వరుని ప్రత్యక్షమున దర్శింపగోరువాడు మొదట సత్యమును, న్యాయమును, నీతిని, ధర్మమును, శమమును, దమమును, శౌచమును, వాడుకచేయవలెను. పాపకార్యములనుండియు పాపతలంపులనుండియు విడివడవలెను. మనోవాక్కర్మములశుద్ధిని అందవలెను. పరమేశ్వరుని ప్రభావము చరాచరములయందు ప్రకాశించువిధమును అంతర్దృష్టిచే గమనింపవలెను. శాశ్వతాశాశ్వతవిషయము లవిభజించి శాశ్వతమును తాను పొందకృషిచేయవలెను. తనయందు నిస్పృహత్వము, పరోపకారశీలత, పరిశుద్ధత్వము నెలకొనగలట్టులు జీవితకాలయాత్రను సవరింపవలెను. సర్వజీవసమత్వము, భూతదయ, కలవాడు కావలెను. ఇట్టి అనుష్ఠానమును జనుడు కలవాడు అయినపుడు తనశక్తులు చాలనట్టులు అగుపడును. ఆ దుర్బలహీనుడు బలవంతుని అండను కోరునట్లు ఈజీవుడు పరమేశ్వరుని తన తోడునీడై యుండి ఉత్తమపదవిని పొందింపుమని మొఱపెట్టి ప్రార్థనచేయక ఉండలేడు. ఈప్రార్థన స్వతఃగా, జీవాత్మకును పరమాత్మకును ఉండు సంబంధముచేత, వచ్చునది. అయినను, మనశ్శాంతినొందుటలో, అంతరింద్రియబాహ్యేంద్రియములపోరాటములో, పరమేశ్వరునిదయలేక జయమును పొందుట అసాధ్యము. ఈలాటిస్థితిలో మనప్రాచీనుల వాక్యములు మనకుసహాయముగనుండగలవుగనుక, ఈపుస్తకమును సిద్ధముచేసి ప్రచురింపబడెను. మానసికోపాసనయందు అలవడకోరువాడు మొదట ఇందలి మూలమ ప్రతిపదార్థ తాత్పర్యమును బాగా తెలిసికొని, విషయమును వేఱుచేసి యె[illegible] మననముచేయ మొదలుపెట్టవలెను. చలింపనిబుద్ధి, వెంబడి నికల్గును. సమాధిలోనికి జీవుడు దిగును. ఇట్టి అభ్యాసముకలవాడు ముక్తిమార్గపు మెట్లను ఎక్కుటకు ప్రారంభించినవాడగుచున్నాడు. శ్రవణమననధ్యానసమాధులను అందక ఊరక యెన్నిమాఱులు చదివినను కార్యము కలుగదు. ఒకవిషయము ఎఱుకపడువఱకు మఱొకవిషయమునకు పోగూడదు. కొన్నివిషయములు ఎన్నోరోజులు మననము చేసినగాని ఎఱుకపడవు. నిశ్చయింపబడువఱకు విషయమును జ్ఞాపకమునుండి తొలగనియ్యకూడదు. పరమేశ్వరుని గుణాదులు సృష్టియందగుపడుచొప్పున, తనయాత్మను నడచునట్లు చేయుటయే, మానవజన్మముయొక్క ముఖ్యధర్మము. ఇట్టి జీవయాత్రకలవాడే, ఉత్తముడనబడుచున్నాడు. జనుడు ప్రతిరోజునను కొంతసేపును పరమేశ్వరునిచింతయందు, గుణానుభవమునందు, తనపరీక్షయందు, ఉపయోగించుకొని, వానిఫలము చొప్పున పెరుగుటకు, ఏకాంతఉపాసనను, దృఢమైనభక్తి శ్రద్ధవిశ్వాసములతో చేయుచుగావలెను. హృదయగ్రంథులు తెగును. మనస్సు నిర్మలమగును. ప్రపంచాతీతుడు అగును. పరమేశ్వరుడు ప్రత్యక్షమగును. జాగరూకుడైనయెడల, జ్ఞానచక్షువుచే, తనలోపలను వెలుపలను ఆతనిని చూడగలడు.

విధేయుడు, మన్నవ బుచ్చయ్య పంతులు. ౧౯౦౮-సం॥ ఫిబ్రవరి ౧తా॥ చెన్నపురి.

ఓమ్.

ఏకమేవాద్వితీయమ్.

బ్రాహ్మధర్మము.

టీక

బ్రాహ్మస్మృతిసంగ్రహసారము.

బ్రాహ్మధర్మబీజము.

మూలము॥ బ్రహ్మావాఏకమిద మగ్రఆసీన్నాన్యత్ కిఞ్చనాసీత్త దిదం సర్వమసృజత్. ౧॥

పదవిభాగము॥ బ్రహ్మ - వా - ఏకం - ఇదం - అగ్రే - ఆసీత్ న - అన్యత్ - కిఞ్చన - ఆసీత్ - తత్ - ఇదం - సర్వం - అసృజత్.

ప్రతిపదార్థము॥ అగ్రే=సృష్టికిపూర్వము, ఏకం=అద్వితీయమైన, ఇదం=ఈ, బ్రహ్మవా=బ్రహ్మమే, ఆసీత్=ఉండెను. అన్యత్=ఇతరమైనది, కిఞ్చన=కొంచెమున్ను, నాసీత్=లేదు. తత్=ఆబ్రహ్మము, ఇదం=ఈ, సర్వం=సమస్తమునున్ను, అసృజత్=సృష్టించెను.

తాత్పర్యము॥ బ్రహ్మమొక్కటే యాదియందుండెనుగాని వేరేదియు లేదు. అదియే యీయన్నిటిని సృజించెను.

మూ॥ తదేవనిత్యంజ్ఞాన మనన్తం శివంస్వతన్త్రం నిరవయవ మేకమేవాద్వితీయమ్ సర్వవ్యాపి సర్వనియన్తృ సర్వా

శ్రయసర్వవిత్ సర్వశక్తిమత్ ధ్రువం పూర్ణమప్రతి
మమ్. ౧॥

ప॥ తత్ - ఏవ - నిత్యం - జ్ఞానం - అనన్తం - శివం - స్వతన్త్రం - నిరవయవం - ఏకం - ఏవ - అద్వితీయం - సర్వవ్యాపి - సర్వనియన్తృ - సర్వాశ్రయసర్వవిత్ - సర్వశక్తిమత్ - ధ్రువం - పూర్ణం - అప్రతిమమ్॥

ప్ర॥ తదేవ=ఆబ్రహ్మమే, నిత్యం=ఎల్లప్పుడుండునది. జ్ఞానం=జ్ఞానస్వరూపమైనది. అనన్తం=అన్తములేనిది శివం=మంగళరూపమైనది. స్వతన్త్రం=స్వచ్ఛందమయినది. నిరవయవం=అవయవములులే[illegible]. ఏకమేవ=ఒకటియైనదే. అద్వితీయం=రెండవదిలేనిది. సర్వవ్యాపి=[illegible]తట వ్యాపించియుండునది. సర్వనియన్తృ=సమస్తమునునియమించునది. సర్వాశ్రయసర్వవిత్=సమస్తమునకుఆధారమై సమస్తమును తెలిసికొని[illegible]ండునది. సర్వశక్తిమత్=సమస్తశక్తులుకలిగియుండునది. ధ్రువం=శాశ్వతమైనది. పూర్ణం=నిండియుండునది. అప్రతిమమ్=సమానములేనిది.

తా॥ అది నిత్యము. జ్ఞానస్వరూపము. అంతములేనిది. మంగళస్వరూపము. స్వతంత్రముగలది. అవయవములేనిది. రెండుగాక యొక్కటయినది. సర్వవ్యాపి. సర్వనియన్తృ. అన్నిటికాశ్రయమయినది. సర్వజ్ఞతయు సర్వశక్తియుగలది. ధ్రువమయినది. పూర్ణము. సమానములేనిది.

మూ॥ ఏకస్యతస్యైవోపాసనయా పారత్రికమైహికఞ్చశుభ
మ్భవతి. ౨॥

ప॥ ఏకస్య - తస్య - ఏవ - ఉపాసనయా - పారత్రికం - ఐహికం - చ - శుభం - భవతి.

ప్ర॥ ఏకస్య=అద్వితీయమైన, తస్యైవ=ఆబ్రహ్మముయొక్కయే, ఉపాసనయా=సేవచేత, పారత్రికం=పరలోకసంబంధమైనదియు, ఐహికంచ=ఈలోకసంబంధమైనదియు, శుభం=శుభమైనది, భవతి=అగుచు

తా॥ దానినొకటి నుపాసించుటచేతనే ఐహికాముష్మికశుభములు కలుగుచున్నవి.

మూ॥ తస్మిన్ప్రీతిస్తస్య ప్రియకార్యసాధనఞ్చ తదుపాసన
మేవ. ౩॥

ప॥ తస్మిన్ - ప్రీతిః - తస్య - ప్రియకార్యసాధనం - చ - తదుపాసనం - ఏవ.

ప్ర॥ తస్మిన్=ఆబ్రహ్మమునందలి, ప్రీతిః=ప్రేమయున్ను, తస్య=ఆబ్రహ్మముయొక్క, ప్రియకార్యసాధనంచ=ఇష్టమైనకార్యమును చేయుటయున్ను, తదుపాసనమేవ=ఆబ్రహ్మోపాసనచేయుటయే.

తా॥ ఆబ్రహ్మముయెడలప్రీతియు దానికిప్రియమయిన కార్యములనుచేయుటయు దానినిప్రార్థించుటయే యగును.

సమాప్తము.

ఓం బ్రహ్మణేనమః.

బ్రాహ్మధర్మము.

శ్రీ

శ్రుతిస్మృతిసంగ్రహసారము.

ప్రథమఖణ్డమ్.

ప్రథమోధ్యాయమ్.

మూలమ్॥ ఓంబ్రహ్మవాదినోవదన్తి. ౧

పదవిభాగము॥ ఓం - బ్రహ్మవాదినః - వదన్తి॥

ప్రతిపదార్థము॥ ఓమ్=ఓమ్, బ్రహ్మవాదినః=బ్రహ్మవాదులు వదన్తి=చెప్పుచున్నారు.

దండాన్వయము॥ బ్రహ్మవాదులు చెప్పుచున్నారు.

తాత్పర్యము॥ ఓంబ్రహ్మవాదులు స్పష్టముగ చెప్పుచున్నారు. బ్రహ్మజ్ఞానస్వరూపమయిన స్వర్గీయాగ్ని అందఱిహృదయములయందును ఉంచఁబడియున్నయది. అందఱియొక్క ఆత్మలయందును బ్రహ్మముయొక్కయనంతమంగళభావము చెడుపఁగూడని యక్షరములచే లిఖితమయియున్నది. విశ్వరూపకార్యాలోచనచే అజ్ఞానానలమును ప్రకాశింపఁజేసినేని అనంతమంగళస్వరూపుడయిన ఈశ్వరుని ఎఱుగనగును. అతఁడు తనవిశుద్ధమంగళస్వరూపమును ఈభౌతికపదార్థములయందును మనుష్యులమానసపటమునందును ముద్రితముచేసియుంచియున్నాడు. ఏభాగ్యవంతులు, సద్బుద్ధిసంపన్నులు, నిష్పాపయత్నశీలురునయిన మహాత్ములు, అతని నిఎఱిఁగెడి సమర్థతగలవారో వారేబ్రహ్మవిదులు. అట్లు అతనినెఱిఁగి ఇతరులకుపదేశించెడివారే బ్రహ్మవాదులు. బ్రహ్మవిదులును బ్రహ్మవాదులును

అగుటకు దేశవిశేషమేమి; కాలవిశేషమేమి; జాతివిశేషమేమి; ఒక్కటియును అక్కఱలేదు. అన్నిదేశములయందుండెడి బ్రహ్మవాదులకును బ్రహ్మముయొక్క విషయమయి యుపదేశముచేయుటకు అధికారముకలదు. భారతవర్షమునందు పూర్వమునందుండిన బ్రహ్మవాదులగు ఋషులు బ్రహ్మవిషయమయి యుపదేశించిపోయిన ఆత్మప్రత్యయసిద్ధమును సత్యమున్నయిన. సకలయథార్థతత్త్వములు ఈబ్రాహ్మధర్మముయొక్క ప్రథమఖండమునందు చేర్పఁబడియున్నవి. అందువలననే బ్రహ్మవాదులు చెప్పుచున్నారుఅని చెప్పంబడెను.

మూ॥ యతోవాఇమాని భూతానిజాయన్తే యేనజాతాని
జీవన్తి యత్ప్రయన్త్యభి సంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ
తద్బ్రహ్మ. ౨

ప॥ యతః - వై - ఇమాని - భూతాని - జాయన్తే - యేన - జాతాని - జీవన్తి - యత్ - ప్రయన్తి - అభిసంవిశన్తి - తత్ - విజిజ్ఞాసస్వ - తత్ - బ్రహ్మ.

ప్ర॥ యతోవై=దేనివలననుండే, ఇమాని=ఈ, భూతాని=భూతములు, జాయన్తే=పుట్టుచున్నవో, జాతాని=పుట్టినవి, యేన=దేనిచేత, జీవన్తి=జీవించుచున్నయవో, (అన్తమున) యత్=దేన్నిగూర్చి, ప్రయన్తి=తిరిగిపోవుచున్నయవో, అభిసంవిశన్తి=పొందుచున్నయవో, తత్=దాన్ని, విజిజ్ఞాసస్వ=చక్కగా తెలిసికొనుటకుకోరుడీ. తత్=అయ్యది, బ్రహ్మ=బ్రహ్మము.

ద॥ ఎద్దానివలన ఈభూతములు పుట్టుచున్నవి. ఎద్దానివలన పుట్టినవి జీవించుచున్నవి. అంత్యమున ఎద్దానినిగూర్చిపోయి పొందుచున్నవి. అయ్యది చక్కగా తెలిసికొనుటకు కోరుడీ. అది యేబ్రహ్మము.

తా॥ ఎవ్వానివలన ఈస్థావరజంగమ వస్తుసముదాయము సృష్టమైనవో, ఎవ్వానిఆశ్రయించి అవియన్నియు రక్షితములయియున్నవో, మఱియు ఎవ్వానికి యిచ్ఛయుండిన అవి క్షణమాత్రమయినను ఉండనేరవో

అతడే బ్రహ్మము. అతడేసత్యము. అతడేమనప్రభువు. అతడు సర్వశక్తిమంతుడు. పరమేశ్వరుడు. సత్యకాముడు. సత్యసంకల్పుడు. అతడు యేదితలచుచున్నాడో అదియగును. ఆపూర్ణపురుషుని శక్తివలననే ఈసకలవస్తువులును ఉత్పన్నములయి తమతమశక్తులను పొందినవి. అతడు సంహారముచేయతలచినట్లాయెనా అప్పుడె యీవస్తుసముదాయము తమశక్తులతో అతనిశక్తియందులయమయి మఱియు అతనినిచేరిపోవును. వాటిగురుతుకూడ ఏచోటనున్న అగుపడదు. సృష్టిస్థితి ప్రళయకర్తయయిన పరమేశ్వరుడు ఒక్కడే. మనము కొన్నివస్తువులెత్తి, వాటిగుణములను తెలిసికొని, వాటినినొకటితోనొకటి నుపయుక్తముగాంజేర్చి, ఒక్కయపూర్వమయినయంత్రమును నిర్మాణముచేయసమర్థులము నిశ్చయమే. అయితే యొక్క వాలుకారేణువునయినను క్రొత్తగాసృష్టించుటకుగాని, అథవా దాన్నినిశ్శేషము గాధ్వంసముచేయుటకుగాని మనకుశక్తిలేదు. సృష్టిస్థితిప్రళయశక్తి కేవలంఒక్కడును అద్వితీయుడునైనన పరమేశ్వరునియందేయున్నయది.

మూ॥ ఆనన్దాద్ధ్యేవఖల్విమాని భూతానిజాయన్తే ఆనన్దేన జాతానిజీవన్తి ఆనందం ప్రయన్త్యభిసంవిశన్తి. ౩॥

ప॥ ఆనన్దాత్ - హి - ఏవ - ఖలు - ఇమాని - భూతాని - జాయన్తే ఆనన్దేన - జాతాని - జీవన్తి - ఆనన్దమ్ - ప్రయన్తి - అభిసంవిశన్తి.

ప్ర॥ ఖలు=నిశ్చయముగా, అనన్దాద్ధ్యేవ=ఆనందరూపునివలననే, ఇమాని=ఈ, భూతాని=భూతములు, జాయన్తే=పుట్టుచున్నవి. జాతాని=పుట్టినవి, ఆనన్దేన=ఆనందరూపునిచేతనే, జీవన్తి=జీవించుచున్నయవి. (ప్రళయమునందు) ఆనన్దం=ఆనందస్వరూపునిగూర్చియే, ప్రయన్తి=తిరిగిపోవుచున్నయవి. (ఆనందరూపునియందే) అభిసంవిశన్తి=పొందుచున్నయవి.

భా॥ నిశ్చయముగా ఆనందరూపునివలననే ఈభూతములుపుట్టుచున్నయవి. ఆనందరూపునిచేతనే జీవించుచున్నయవి. అంత్యమున ఆనందరూపునిగూర్చియే పోయిపొందుచున్నయవి.

తా॥ సృష్టిస్థితిప్రళయకర్తయయి నిర్విశేషుడయిన పరమేశ్వరునికి యొక్క విశేషనామమునులేదు. పూర్వులగు బ్రహ్మవాదులందఱును నిరతిశయుడయి సర్వవ్యాపియయి సర్వగతుడయి మంగళమయుడునయిన ఆమహాపురుషునితమలో ప్రత్యక్షముగా తెలిసికొన్నందుచేత వారు విమలానందమును పొందినందున అతనికి ఆనందస్వరూపుడనెడి నామమునుపెట్టిరి. మనమున్ను యెప్పుడువారిప్రేమయందు మగ్నులయి మనయందు ఆనందరసముద్రపించునో అప్పుడుమనమున్ను అతనిని ఆనందస్వరూపుడని చెప్పుదుము.

మూ॥ యతోవాచోనివర్తన్తే అప్రాప్యమనసాసహ। ఆనన్దం బ్రహ్మణోవిద్వాన్న బిభేతి కుతశ్చన. ౪॥

ప॥ యతః - వాచః - నివర్తన్తే - అప్రాప్య - మనసా - సహ - ఆనన్దమ్ - బ్రహ్మణః - విద్వాన్ - న - బిభేతి - కుతః - చ - న.

ప్ర॥ అప్రాప్య=పొందనేరక, వాచః=వాక్కులు, మనసాసహ=మనసుతోంగూడా, యతః=ఏద్దానినుండి, నివర్తన్తే=మరలుచున్నవో, బ్రహ్మణః=ఆబ్రహ్మముయొక్క, ఆనన్దమ్=ఆనందరూపమును, విద్వాన్=తెలిసికొన్నవాడు, కుతశ్చన=ఎద్దానికిని, నబిభేతి=వెఱువడు.

భా॥ మనసుతోంగూడ మాటలు యేబ్రహ్మస్వరూపమును పొందనేరక, యేబ్రహ్మస్వరూపమునుండి మనసుతోకూడ మరలిపోవుచున్నవో, ఆబ్రహ్మముయొక్క ఆనందరూపమును తెలిసికొన్నవారు యెద్దానికిని వెఱువరు.

తా॥ ఆయనంతజ్ఞానస్వరూపుడయిన పరమేశ్వరుడు పరిమితవస్తువుకాడు. జడముకాడు. పరిమితస్వరూపుడుగాడు. అందువలననే మనస్సు అతనినిఎఱుగనేరదు. మనసునకు గ్రహణశక్తిలేకుండనేని వాక్కు అతనినిచెప్పనేరదు. మనస్సు అతనినితలంచుటకయి పోయిమరలుచున్నయవి. వాక్కుఅతనిని వర్ణనచేయుటకయి పోయి నిరంతమగుచున్నయవి. ఆయనంతపురుషుని కేవలముమనసునకు మనసగనియు, వాక్కునకువాక్కనియు,

అన్నిటికిని చేతనము, కారణము, ఆశ్రయమనియు, నిర్దేశముచేయఁగలరు. ఎవ్వరుతనిర్విశేషమయి సర్వవ్యాపియయిన ఆనందస్వరూపుని ప్రతిక్షణమును తమలో ప్రత్యక్షముగా చూచుచు, ఆనందానుభవముచేసెదరో వారు తమసకలాభీష్టములును సిద్ధియగు తమప్రియతముని సహవాసము చేతకృతార్థులయి కోరికలీడేరినవారలయిరి. వారుఅతనికి శరణాగతులయి అతనినిచేరినదాసులయి అతనిప్రియకార్య సాధనాపరులయ్యెదరు. వారులోకాపవాదమేమి, దుస్సహమయిన అవమానమేమి, తగనితిరస్కారమేమి. నివారింపఁగూడని హింసయేమి. వీటిచేభీతినొంది యొకప్పుడును అతనికి పరాఙ్ముఖులుకానేరరు. అప్రియతముని ఆజ్ఞాపాలనచేయు నిమిత్తమయి ప్రాణమునయినను విడుచుటవారిపక్షమునందు సహజవ్యాపారము. ఇందువలనవారికి భయముఁజూపనెవరికిని శక్యముకాదు. వారు తమప్రాణదాతయొక్క హస్తమునందు తమప్రాణములను సమర్పించి నిర్భయులయిరి. సర్వసంహారకమయిన భయానకమృత్యువువలనను వారుభయముపొందరు.

మూ॥ రసోవైసః రసగ్ హ్యేవాయం లబ్ధ్వానన్దీభవతి. ౫॥

ప॥ రసః - వై - సః - రసం - హి - ఏవ - అయం . లబ్ధ్వా - ఆనన్దీ-భవతి.

ప్ర॥ సః=అతడు (ఆపరమాత్మ), రసోవై=ఆనందకారణుడే. అయం=ఇది (ఈజీవి), రసంహ్యేవ=ఆనందకారణునే, లబ్ధ్వా=పొంది, ఆనన్దీ=సుఖముఁగలవాఁడు, భవతి=అగుచున్నాడు.

ద॥ పరమాత్మ ఆనందకారణుడు. ఈజీవుడు ఆనందకారణునిపొందియే ఆనందమునుపొందవలయును.

తా॥ ఏజీవుడు ఆమంగళమయుని ప్రేమరసమునుపొంది పరమానందమునందు మగ్నుడాయెనో వానివద్దనుండి అతడు రసస్వరూపుడనెడి వాక్యము బయలుపడెను.

మూ॥ కోహ్యేవాన్యాత్ కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనన్దో
నస్యాత్ । ఏష హ్యేవానన్దయాతి. ౬॥

ప॥ కః - హి - ఏవ - అన్యాత్ - కః - ప్రాణ్యాత్ - యత్ - ఏషః - ఆకాశే - ఆనన్దః - న - స్యాత్ . ఏషః - హి - ఏవ - ఆనన్దయాతి.

ప్ర॥ ఆనన్దః=ఆనందరూపుడు (పరమాత్మ), ఆకాశే=బయలునను, యత్ నస్యాత్=లేకుండినట్లయితే, కోహ్యేవ=ఎవడు, అన్యాత్=చలించును? కః=ఎవడు, ప్రాణ్యాత్=జీవించును? ఏషఃఏవ=ఇతడే, ఆనన్దయాతి=ఆనందమునిచ్చుచున్నాడు.

దం॥ ఆనందరూపుఁడయిన పరమాత్మ బయలునలేకున్న యెవఁడుచలించును. ఎవఁడుజీవించును. ఆనందమునిచ్చువాఁడు అతఁడే.

తా॥ పరమాత్మఉండుటచేతనే ఈఅనుపమమయిన జగత్తుఉత్పన్నమాయెను. మఱియు జీవులన్నియు జీవనోపాయములను పొందియున్నారు. అతడులేకున్న ఇదివొక్కటిన్ని ఉండనేరదు. సర్వమునకు సృష్టికర్తయున్ను సర్వాశ్రయుడున్ను మంగళస్వరూపుడున్నయిన పరమేశ్వరుడు ఈజగత్సృష్టిసంహారమును సృజించి యిట్టిసునియమమయిన యేర్పాటునుస్థాపనచేయకఉండెనేని యీభూలోకమెక్కడిది? ద్యులోకమెక్కడిది! ఈసకలజంగమప్రాణులెక్కడ ? వారిక్రియాకలాపములెచ్చోట ఈసుఖసౌభాగ్యము లెచ్చటఉండును? అతడే సకలలోకులకున్ను ఆనందమునిచ్చుచున్నాడు. మంగళస్వరూపుడయిన విశ్వరక్షకుడు. మనసకలసుఖములను ఉద్దేశించి దేనియందుయేయేసుఖమును ఉంచెనో దానిదానియందు ఆయాసుఖమునుపొంది కృతార్థులమగుచున్నారము. జగత్తుయొక్క శోభాదర్శనము, చక్కని అన్నరసాస్వాదము, మాతృపితృలస్నేహము, బంధువులప్రేమ, జ్ఞానశిక్ష, ఋతానుష్ఠానము, ఇత్యాదికార్యములనుండి యేయుపాయముచే యేవిధముగ. సుఖమునుపొందుచున్నారమో, అన్నియు వారిప్రసాదమువలననే. ఆహా! వారికివెట్టికరుణ. అతడుమనకు విషయసుఖములనుమాత్రముఇచ్చి పరాఙ్ముఖముచేయలేదు. ప్రార్థించితిమేని అతడేస్వయముగావచ్చి మనప్రాణమును చల్లజేసి మనసునుపూర్తిచేసి మనయిచ్ఛను తృప్తిచేయుచున్నాడు. విషయసుఖమునందు మదించినవారుగాక ప్రతిక్షణమునందును అతనినిప్రార్థనచేసెదు శాంతప్రకృతిగల ధీరులెవ్వరో వారిహృదయధామమునందు అతడప్పుడే ఆవిర్భూతుడయి శోకముచే తపింపఁబడినవారి నయనయుగళమునందుండివచ్చెడి కన్నీరుతుడుచు

చుచున్నాడు. మఱియు విశేషముగా అమృతధారవర్షించి తుష్టులయి యుండెడివారి హృదయపుష్పమును వికసింపఁజేయుచున్నాడు. అహా! బహుక్షణకాలమయినను ఆయమృతమయు పూర్ణపురుషుని తమలో సాక్షాత్కరించి, విమలానందముపొందెదరో, వారే యాతనిమహిమను ఎఱుగుచున్నారు.

మూ॥ యదాహ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽని లయనేఽభయం ప్రతిష్ఠాంవిన్దతే। అథసోఽభయంగతోభవతి.

ప॥ యదా - హి - ఏవ - ఏషః - ఏతస్మిన్ - అదృశ్యే - అనాత్మ్యే - అనిరుక్తే - అనిలయనే - అభయం - ప్రతిష్ఠాం - విన్దతే - అథ - సః - అభయం - గతః - భవతి.

ప్ర॥ ఏషః=ఈసాధకుడు, యదాహ్యేవ=ఎప్పుడైతే, అనిలయనే=ఆధారములేని, అనిరుక్తే=చెప్పశక్యముగాని, అనాత్మ్యే=దేహము లేని, అదృశ్యే=కనుపడని, ఏతస్మిన్=ఈపరమాత్మయందు, అభయం=భయరహితముగా, ప్రతిష్ఠాం=ఉనికిని, విన్దతే=పొందుచున్నాడో, అథ=పిమ్మట, సః=ఆసాధకుడు, అభయం=భయములేకపోవుటను, గతః=పొందినవాడు, భవతి=అగుచున్నాడు.

చం॥ ఈసాధకుఁడు నిరాధారమైన స్వరూపములేని చెప్పనలవిగానికనుపడని ఈపరమాత్మయందు భయరహితమైనస్థితిని ఎప్పుడైతే పొందునో అప్పుడు ఆసాధకుడు భయములేనివాడగుచున్నాడు.

తా॥ ఎట్లు శిశువులకు భయముకలిగినప్పుడు తల్లివక్షస్థలముచేరినిర్భయులగుచున్నారో అదేరీతినమనము ఆయమృతమయపురుషుని సర్వత్ర విస్తీర్ణమయియుండెడి వక్షస్థలమును ఆశ్రయించి యీభయాకీర్ణమయిన సంసారముయొక్క భయమునందుండిరక్షింపఁబడుదుము. అప్పుడుమేనము నిర్భయులమయి, అదృశ్యుడయి దృష్టిగలవాడును, నిరాధారుడయి విశ్వాధారుడును, సర్వాశ్రయుడునుఅయిన పరమేశ్వరుడొక్కడే స్నేహితుడనియు, సహాయుడనియు, తెలిసికొనినతనియందు ఆత్మను సమర్పణముచే

జేసి ఆతనియొక్కయే ఆజ్ఞానువర్తులమయియుండి వారిచేఁజూపఁబడిన మార్గమునందు జడియని చిత్తముతో నడుచుచుందుము.

మూ॥ యతోవాచోనివర్తన్తే అప్రాప్యమనసాసహ। ఆనన్దం బ్రహ్మణోవిద్వాన్న బిభేతికదాచన. తై॥

ప॥ యతః - వాచః - నివర్తన్తే - అప్రాప్య - మనసా - సహ - ఆనన్దమ్ - బ్రహ్మణః - విద్వాన్ - న - బిభేతి - కదాచన.

ప్ర॥ అప్రాప్య=పొందనేరక, యతః=ఎద్దానినుండి, వాచః=వాక్కులు, మనసాసహ=మనసుతోఁగూడా, నివర్తన్తే=మరలుచున్న [illegible]ణః=ఆబ్రహ్మముయొక్క, ఆనన్దం=ఆనందస్వరూపమును, వి[illegible]=తెలిసికొన్నవాడు, కదాచన=ఒకప్పుడును, నబిభేతి=వెఱువడు.

చం॥ వాక్కులుమనసుతోఁగూడా యెద్దానినిపొందనేరక యెద్దానినుండి మరలుచున్నయవో ఆపరబ్రహ్మముయొక్క యానందరూపమును తెలిసికొన్నవాడు వొకప్పుడును వెఱువడు.

తా॥ ఎవరికిపరమేశ్వరుని మంగళస్వరూపమునందు విశ్వాసము లేదో, యెవరుఆతని వాస్తవాభిప్రాయమును తెలిసికొని యుండలేదో, వారుఅఖండనీయమయిన వరుసయైన శృంఖలాబద్ధమగు జగముయొక్క మధ్యనుండియు అంధకారమయమయిన యింటియందుండెడి వారివలె నానాభయములచే భీతినొందుదురు. అయితే యెవరు పరమమంగళాకారుడయిన పరమేశ్వరుని మంగళజ్యోతి వ్యాపించి యుండుటను చూచెదరో వారొకప్పుడును భయప్రాప్తులుగారు.

మూ॥ ఏషాస్యపరమాగతి రేషాస్య పరమాసమ్పదే [illegible] పరమోలోక ఏషోఽస్య పరమఆనన్దః। ఏత[illegible]స్యా న్యానిభూతాని మాత్రాముపజీవన్తి. బృ॥

ప॥ ఏషా - అస్య - పరమా - గతిః - ఏషా - అస్య - పరమా - సమ్పత్ - ఏషః - అస్య - పరమః - లోకః - ఏషః - అస్య - పరమః - ఆనన్దః - ఏతస్య - ఏవ - ఆనన్దస్య - అన్యాని - భూతాని - మాత్రాం - ఉపజీవన్తి.

ప్ర॥ అస్య=దీనికి (ఈజీవునకు), ఏషా=ఇది (పరమాత్మ), పరమాగతిః=శ్రేష్ఠమయినగతి. అస్య=దీనికి (జీవునకు), ఏషా=ఇది పరమాత్మ), పరమాసమ్పత్=మహదయిశ్వర్యము. అస్య=దీనికి (జీవునకు), ఏషః=ఇతడు (పరమాత్మ), పరమః=శ్రేష్ఠమయిన, లోకః=లోకము. ఏషః=ఇతఁడు (పరమాత్మ), అస్య=దీనికి (జీవునకు), పరమః=శ్రేష్ఠమైన, ఆనన్దః=ఆనందము. ఏతస్య=ఈపరమాత్మయొక్క, ఆనన్దస్య ఏవ=ఆనందముయొక్కయే, మాత్రాం=అంశమును, అన్యానిభూతాని=ఇతరజీవులు, ఉపజీవన్తి=అనుభవించెదరు.

దం॥ పరమాత్మయేజీవులకుపరమగతి, పరమాత్మయేజీవులకు పరమసంపద. పరమాత్మయేజీవులకు పరమలోకము. పరమాత్మయేజీవులకు పరమానందము. పరమాత్మయొక్క ఆనందమునకు ఇతరమయిన జీవులు పొందెడి ఆనందము ఒక్కయంశము.

తా॥ ఎన్నివిధములయిన ఉన్నతపదవులుగలవో వాటిలో పరమేశ్వరుడే ఉత్కృష్టపదవి. అతనిని పొందుటయే పుణ్యముయొక్క కడపటిఫలము. ఎన్నివిధములయిన సంపదలుగలవో వాటిమధ్య పరమేశ్వరుడు పరమసంపద. ఈసంపదలభించినవానికి వేరొక్కసంపదయు సంపదగానేతోచదు. ఎన్నిలోకములుగలవో వాటిమధ్య పరమేశ్వరుడు మన పరమాశ్రయ స్వరూపుడయిన పరమలోకము. వారియందు ఎవరువాసముచేసెదరో వారు వేరొక్క అనిత్యపరిమితలోకములయందలి స్థిరములేని తక్కువసుఖములను ప్రార్థనచేయరు. ఎన్నిప్రకారములయిన యానందములుగలవో, వాటిమధ్య, పరమేశ్వరునిపొందుటయే మనపరమానందమునకు విషయము. బ్రహ్మమునుపొందుటవలన కలిగెడి యాపరమానందముయొక్క ఉపమానందమునందు జీవులయొక్క వేరువేరు ఆనందసముదాయము ఒక్కఅంశమాత్రము. గనుకనే ఆయంశమాత్రమయిన యానందమునుపొందుచు జీవులందఱును జీవించుచున్నారు.

ప్రథమోధ్యాయము. సమాప్తము.

ద్వితీయోధ్యాయము.

మూ॥ ఇదంవాఅగ్రేనైవకిఞ్చిదాసీత్ । సదేవసౌమ్యేదమగ్ర
ఆసీదేకమేవాద్వితీయమ్ । సవాఏషమహానజ ఆత్మా
ఽజరోఽమరోఽమృతోఽభయః. ౧౦॥

ప॥ ఇదమ్ - వై - అగ్రే - న - ఏవ - కిఞ్చిత్ - ఆసీత్ - సత్ - ఏవ - సౌమ్య - ఇదమ్ - అగ్రే . ఆసీత్ - ఏకం . ఏవ - అద్వితీయమ్ - సః- వై - ఏషః - మహాన్ - అజః - ఆత్మా - అజరః - అమరః - అమృతః అభయః.

ప్ర॥ ఇదంవై=ఈజగత్తు, అగ్రే=సృష్టికిపూర్వమునందు, నైవకిఞ్చిదాసీత్=ఒక్కటిన్నిఉండలేదు. హేసౌమ్య=ఓప్రియదర్శనుడా, ఇదమగ్రే=ఈజగత్సృష్టికిపూర్వమందు, ఏకమేవ=ఒక్కడేయైన, అద్వితీయమ్=రెండవదిలేని, సదేవ=సత్తామాత్రుడగు పరమాత్మయే, ఆసీత్=ఉండెను. సః=అతడు, ఏషః=ఈ, మహాన్=గొప్పవాడును, అజః=పుట్టుకలేనివాడును, అజరః=ముసలితనములేనివాడును, అమరః=మరణములేనివాడును, అమృతః=నిత్యుడును, అభయః=భయరహితుడునగు ఆత్మా=పరమాత్మ.

దం॥ ఈజగదుత్పత్తికిముందు ఒకటియున్నలేదు. ఓప్రియరూపా! జగదుత్పత్తికిముందు సత్తామాత్రుడును రెండవదిలేనివాడున్నయిన అతడొక్కడేఉండెను. అతడుమహాత్ముడు, జన్మములేనివాడు, పరమాత్ముడు, జరామరణములులేనివాడు, నిత్యుడు, భయరహితుడు.

తా॥ సృష్టికి పూర్వముసత్స్వరూపుడయిన బ్రహ్మమేయుండెను. దానికిఅన్యమయిన రెండవవస్తువుఉండలేదు. సృష్టికిపిమ్మట చేతనాచేతనవస్తుసముదాయము కేవలముఒక్కడయిన అతని ఆశ్రయమునందే ఉంచున్నది. ఈనిమిత్తముచేతనే అతడుఒక్కడనియు, అద్వితీయుడనియు, చెప్పడమయినది. ఎవ్వడుసత్స్వరూపుడో, ఒక్కడో, అద్వితీయుడో, అతడు చేతనపదార్థము. అతడు తన్నుతానెఱుగుచున్నా

డు. ఈహేతువువలన ఆత్మశబ్దముచేఁ జెప్పబడుచున్నాడు. అయినను ఆయాత్మ మనయాత్మలవలె క్షుద్రముకాదు. దీని తెలియఁజేయు నిమిత్తమయి యతడు జన్మవిహీనుడు. మహాత్ముడు. పరమాత్ముడు. అజరుడు. అమరుడు. నిత్యుడు. అభయుడు. అని పిమ్మట చెప్పబడియెను. జీవాత్మ యెట్లు పరమాత్మునియొక్కయిచ్ఛచే పరిమితశక్తినిపొంది యతనివలన జన్మించెనో, మఱియు అతనియిచ్ఛానుసారముగా అతన్నిని ఆశ్రయించి జీవించుచున్నయదో ఆతీరుననే యే వరలో ఆత్మ అతనియిచ్ఛయందుండునో ఆ వరలో ఆత్మవసించును. పరమాత్మయొక్కస్వరూపము అట్టిది కాదు. అతడుస్వయంభువు. స్వతంత్రుడు. నిత్యుడు. పరిపూర్ణుడు.

మూ॥ సతపోఽతప్యత సతపస్తప్త్వా ఇదగ్ సర్వమసృజత యదిదంకిఞ్చ. ౧౧॥

ప॥ సః - తపః - అతప్యత - సః - తపః - తప్త్వా - ఇదమ్ - సర్వమ్ - అసృజత - యత్ - ఇదమ్ - కిఞ్చ.

ప్ర॥ సః=అతడు, తపః=జగత్సృష్టివిషయమయిన ఆలోచనను, అతప్యత=ఆలోచించెను. సః=అతడు, తపః=జగత్సృష్టివిషయమయినఆలోచనను, తప్త్వా=ఆలోచించి, యదిదంకిఞ్చ=ఏదియిదుగోయున్నదో, ఇదంసర్వం=ఈసమస్తమునున్న, అసృజత=సృష్టించెను.

తా॥ సృష్టికిముందు పరబ్రహ్మమునకు భిన్నమయిన వేరొక్కపదార్థమును ఉండలేదు. అతడు ఈలోకమునందు వస్తువులనుచేసెడివారివలె వేరొక్కపదార్థముయొక్క సహాయముపుచ్చుకొని సృష్టిచేయలేదు. అతడు సృష్టిక్రియవిషయమయి ఆలోచనచేసెను. ఇట్లు ఆలోచనచేయుచు ఈజగత్సృష్టి చేసెను. మనము హృత్పాషాణాలో హాదులచే ద్రవ్యవిశేషములను నిర్మాణముచేయగలము. అయితే దానిని సృష్టియనిచెప్పఁజనదు. వేరొక్కవస్తువుయొక్క సహాయము లేక స్వేచ్ఛచే ఒకవస్తువునుత్పత్తి చేయుటకునామము సృష్టి. అందువలన ఒక్కపదార్థమునైనను సృష్టిచేయుశక్తి మనకులేదు. సృష్టిచేయుశక్తి కేవలమొక్కడయిన పరమాత్మునియందే యున్నది. అతడేకాకియయి కేవలము తనస్వాభావిక జ్ఞానశక్తిక్రియలచే చేతనాచేతనములయిన సర్వ

స్తవస్తువులను సృష్టిచేసి యీయాశ్చర్యమయిన విశ్వయంత్ర నిర్మాణముచేసెను.

మూ॥ ఏతస్మాజ్జాయతే ప్రాణోమనః సర్వేన్ద్రియాణిచ ।
ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీవిశ్వస్యధారిణీ. ౧౨॥

ప॥ ఏతస్మాత్ - జాయతే - ప్రాణః - మనః - సర్వేన్ద్రియాణి - చ - ఖం - వాయుః - జ్యోతిః - ఆపః - పృథివీ - విశ్వస్య - ధారిణీ.

ప్ర॥ ఏతస్మాత్=ఇతనివలన, ప్రాణః=ప్రాణము, మనః=మనస్సు, సర్వేన్ద్రియాణిచ=సమస్తయింద్రియములు, ఖం=ఆకాశము, వాయుః=వాయువు, జ్యోతిః=అగ్ని, ఆపః=ఉదకము, విశ్వస్య=సర్వమునకు, ధారిణీ=ఆధారమైయుండెడి, పృథివీ=భూమియు, జాయతే=ఉత్పన్నమగుచున్నది.

తా॥ జలము, వాయువు, అగ్నిమొదలైన సకలవిశ్వనిర్మాణోపకరణములును, మఱియును ప్రాణము, మనసు, ఇంద్రియసముదాయము, కేవలము సర్వశక్తిమంతుడైన ఆపూర్ణపురుషుడు తనయిచ్ఛచే సృష్టిచేసెను.

మూ॥ భయాదస్యాగ్నిస్తపతి భయాత్తపతిసూర్యః । భయాదిన్ద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పఞ్చమః. ౧౩॥

ప॥ భయాత్ - అస్య - అగ్నిః - తపతి - భయాత్ - తపతి - సూర్యః - భయాత్ - ఇన్ద్రః - చ - వాయుః - చ - మృత్యుః - ధావతి - పఞ్చమః.

ప్ర॥ అస్య=ఈపరమేశ్వరునియొక్క, భయాత్=భయమువలన, అగ్నిః=నిప్పు, తపతి=వేడిమినిచ్చుచున్నది. అస్య=ఈపరమేశ్వరునియొక్క, భయాత్=భయమువలన, సూర్యః=సూర్యుఁడు, తపతి=ఉష్ణమునిచ్చుచున్నాడు. అస్య=ఈపరమేశ్వరునియొక్క, భయాత్=వెఱపువలన, ఇన్ద్రశ్చ=మేఘమును, వాయుశ్చ=వాయువును, పఞ్చమః=ఐదవదియైన, మృత్యుః=మరణమును, ధావతి=నడుచుచున్నది.

తా॥ ఈపరమేశ్వరుని భయమువలన అగ్నివేడిమినిచ్చుచున్నది.

ఇతనిభయమువలన సూర్యుఁడుఉష్ణమునిచ్చుచున్నాడు. మేఘము, వాయువు, అయిదవదియైన మరణము, ఆయనభీతివలన నడుచుచున్నవి.

తా॥ సర్వమును ఏలువాఁడైన పరమేశ్వరునిచ్ఛానువర్తియై అగ్ని ఉష్ణమునిచ్చుచున్నాఁడు. సూర్యుఁడు ప్రకాశము నిచ్చుచున్నాడు. మేఘము జలమును వర్షించుచున్నది. వాయువు చలనమగుచున్నది. మృత్యువుజరుగుచున్నయది. ఒకపదార్థమును అతనియిచ్ఛను, శాసనమును, అతిక్రమించనేరదు. చంద్రసూర్యులు, గ్రహనక్షత్రములు, జలవాయువులు, జడపదార్థములయ్యును ఆతని భయముపొందినవివలె తమకర్మములను జరుపుచున్నవి.

ద్వితీయోధ్యాయము సమాప్తము.

తృతీయోధ్యాయః.

మూ॥ తద్విజ్ఞానార్థం సగురుమేవాభిగచ్ఛేత్ । తస్మైస విద్వానుపసన్నాయ సమ్యక్ప్రశాన్తచిత్తాయ శమాన్వితాయ యేనాక్షరం పురుషంవేదసత్యం ప్రోవాచతాం తత్త్వతో బ్రహ్మవిద్యామ్. ౧౪॥

ప॥ తత్ - విజ్ఞానార్థమ్ - సః - గురుమ్ - ఏవ - అభిగచ్ఛేత్ - తస్మై - సః - విద్వాన్ - ఉపసన్నాయ - సమ్యక్ - ప్రశాన్తచిత్తాయ - శమాన్వితాయ - యేన - అక్షరం - పురుషం - వేద - సత్యమ్ - ప్రోవాచ - తామ్ - తత్త్వతః - బ్రహ్మవిద్యామ్.

ప్ర॥ సః=అతడు (బ్రహ్మజిజ్ఞాసువు), తత్=దాన్ని (బ్రహ్మమును), విజ్ఞానార్థమ్=చక్కగా తెలిసికొనుటకై, గురుమేవ=బ్రహ్మనిష్ఠుడైన యాచార్యునిఁగూర్చియే, అభిగచ్ఛేత్=పోవలయునది. సః=అతడు, (ఆ), విద్వాన్=బ్రహ్మస్వరూపము తెలిసిన విద్వాంసుడు, సమ్యక్=చక్కని (బొత్తిగ), ప్రశాన్తచిత్తాయ=చాంచల్యరహితమైన మనస్సుగలవాడై (కామక్రోధాది దోషదూరుడై), శమాన్వితాయ=అంతరింద్రియుని గ్రహముతోఁగూడినవాడై (ఇంద్రియచాంచల్యరహితుడై), ఉపసన్నాయ=వచ్చిన, తస్మై=వానికొఱకు (ఆబ్రహ్మజిజ్ఞాసునికొఱకు), యేన=దేనిచేత (ఏవిద్యచేత), అక్షరం=క్షయరహితుడును,పురుషం=పూర్ణుడును, సత్యం=సత్స్వరూపుడును (అయినవాని), వేద=తెలసికొనుచున్నాడో, తాం=ఆ, బ్రహ్మవిద్యామ్=బ్రహ్మవిద్యను, తత్త్వతః=యథార్థముగా, ప్రోవాచ=చెప్పవలయును. ,

దం॥ బ్రహ్మజిజ్ఞాసువు బ్రహ్మమును తెలిసికొనుటకు బ్రహ్మనిష్ఠుడైన ఆచార్యునిఁగూర్చి పోవలయును. ఆబ్రహ్మస్వరూపము తెలిసిన బ్రహ్మనిష్ఠుఁడు వచ్చిన బ్రహ్మజిజ్ఞాసునికి క్షయరహితుడును పూర్ణుడునుఅయిన పరబ్రహ్మమును ఏవిద్యచేత తెలిసికొనుచున్నాడో ఆబ్రహ్మవిద్యను యథాయోగ్యముగా చెప్పవలయును.

తా॥ అందఱును మనోజయముచేసి ప్రశాంతులై పరబ్రహ్మముయొక్క ఉపదేశమును పొందునిమిత్తమయి బ్రహ్మవిదులైన ఆచార్యునిసన్నిధానమునకు పోవలయును. ఏజాతిగలవాడైనను బ్రహ్మజిజ్ఞాసుడై తనసమీపమునకువచ్చిన శాంతునికి, ఆచార్యుడుబ్రహ్మవిషయమైన యుపదేశమును చేయవలయును. శిష్యునియందు అలక్ష్యముచేయకూడదు.

మూ॥ అపరాఋగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వవేదః శిక్షాకల్పోవ్యాకరణం నిరుక్తం ఛన్దోజ్యోతిషమితి । అథపరా యయా తదక్షరమధిగమ్యతే. ౧౫॥

ప॥ అపరా - ఋగ్వేదః - యజుర్వేదః - సామవేదః - అథర్వవేదః - శిక్షా - కల్పః - వ్యాకరణం - నిరుక్తం - ఛన్దః - జ్యోతిషం - ఇతి- అథ - పరా - యయా - తత్ - అక్షరం-అధిగమ్యతే.

ప్ర॥ ఋగ్వేదః=ఋగ్వేదము, యజుర్వేదః=యజుర్వేదము, సామవేదః=సామవేదము, అథర్వవేదః=అథర్వణవేదము, శిక్షా=ఉచ్చారణశాస్త్రము, కల్పః=మతవిషయక క్రియాగ్రంథము, వ్యాకరణం=శబ్దశాస్త్రము, నిరుక్తమ్=కాఠిన్యశబ్దార్థ ప్రతిపాదకగ్రంథము, ఛన్దః=ఛందస్సు, జ్యోతిషం=జ్యోతిషము, ఇతి=ఇవి, అపరా=శ్రేష్ఠముకాని అజ్ఞాన

విద్య. అథ=పిమ్మట, యయా=దేనిచేత, (ఏజ్ఞానముచేత) తత్=ఆ, అక్షరం=నాశనరహితమైన పరబ్రహ్మము, అధిగమ్యతే=ఎఱుఁగఁబడుచున్నదో, (సా=ఆవిద్య), పరా=శ్రేష్ఠమయినది.

దం॥ ఋగ్యజుస్సామాథర్వణములనెడు నాలుగువేదములును, శిక్షాకల్పవ్యాకరణనిరుక్త ఛందోజ్యోతిషములనెడు షడంగములును, శ్రేష్ఠవిద్యలుకావు. దేనిచేత క్షయరహితమైన పరబ్రహ్మము ఎఱుఁగఁబడుచున్నదో అదియే శ్రేష్ఠవిద్య.

తా॥ పరమేశ్వరుని స్వరూపాభిప్రాయక జ్ఞానమును పొందుట మనుష్యునికి పరమపురుషార్థము. ఏయేవిద్యలు అధ్యయనముచేసినను అపరమప్రార్థనీయమైన జ్ఞానరత్నమును పొందుటకై చేయవలయును. అదియేవాస్తవవిద్య. అదియే శ్రేష్ఠవిద్య. ఈకారణముచేతనే ఋక్ యజుస్సామాథర్వణములు, శిక్షాకల్పవ్యాకరణ నిరుక్తఛందో జ్యోతిషములు, ఇవియన్నియు అశ్రేష్ఠవిద్యలని చెప్పఁబడియెను. ఋక్ యజుస్సామాథర్వణములయొక్క యేయేభాగములున్ను, మఱియు యేయేశాస్త్రములున్ను బ్రహ్మవిషయమైన యదార్థతత్త్వమును ఉపదేశముచేయుచున్నవో అవియే శ్రేష్ఠవిద్యలు. ఆబ్రహ్మవిద్య బ్రహ్మజ్ఞులచేత సర్వసాధారణముగా అందఱకును నేర్పఁదగినది.

మూ॥ యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణమచక్షుః శ్రోత్రంతదపాణిపాదం। నిత్యంవిభుంసర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యన్తిధీరాః. ౧౬॥

ప॥ యత్ - తత్ - అద్రేశ్యం-అగ్రాహ్యం - అగోత్రం - అవర్ణం - అచక్షుఃశ్రోత్రం - తత్ - అపాణిపాదం - నిత్యం - విభుం - సర్వగతం - సుసూక్ష్మం - తత్ - అవ్యయం - యత్ - భూతయోనిం - పరిపశ్యన్తి- ధీరాః.

ప్ర॥ తత్=ఆఅక్షరస్వరూపము, యత్=ఏదియో, తత్=అది, అద్రేశ్యం=చక్షుస్సుమొదలైన జ్ఞానేంద్రియములచేత నెఱుఁగఁగూడనిది. అగ్రాహ్యం=కరములుమొదలైన కర్మేంద్రియములచే గ్రహింపఁగూడనిది.

అగోత్రం=నామములేనిది. అవర్ణం=శుక్లాదివర్ణములులేనిది. అచక్షుశ్రోత్రం=కన్నులుచెవులులేనిది. అపాణిపాదం=కరచరణములులేనిది. నిత్యం=శాశ్వతమైనది. విభుం=వ్యాపకమైనది. సర్వగతం=సర్వాంతర్యామియైనది. సుసూక్ష్మం=అతిసూక్ష్మమైనది. ధీరాః=జ్ఞానులు, యత్=ఈపూర్వోక్తలక్షణములుగల ఏఅక్షరస్వరూపమును, భూతయోనిం=జీవులకు జన్మస్థానమైనదిగా, పరిపశ్యన్తి=అంతటసర్వమునకు ఆత్మస్వరూపమైన అక్షరస్వరూపమునుగా చూచుచున్నారో, తత్=అది, అవ్యయం=నాశనరహితమైనది.

దం॥ జ్ఞానేంద్రియములకు అవిషయమై, కర్మేంద్రియములకతీతమై. నామగోత్రరహితమై, నేత్రశ్రోత్రకర పాదవిహీనమై, నిత్యమై, వ్యాపకమై, సర్వాంతర్యామియై, అతిసూక్ష్మమై, వ్యయరహితమై, భూతములజన్మస్థానమైన బ్రహ్మమును బుద్ధిమంతులు సర్వతోభావముగా చూచెదరు.

తా॥ అతడు సృష్టికి అతీతపదార్థము. నేత్రములచే చూడబడడు. హస్తములకు గ్రాహ్యుడుకాడు. అతడు ఏయింద్రియములకును గోచరుడుగాడు. అందువలన బ్రహ్మపరాయణులైన బుద్ధిమంతులు సర్వభూతములకు కారణమైన యతనిని ఈసృష్టిమధ్య సర్వతోభావముగా యెఱుఁగెదరు.

మూ॥ ఏతద్వైతదక్షరం గార్గిబ్రాహ్మణా అభివదన్త్యస్థూలమనణ్వహ్రస్వమదీర్ఘమలోహిత మస్నేహమచ్ఛాయమతమోఽవాయ్వనాకాశమసఙ్గమరసమగన్ధమచక్షుష్కమశ్రోత్రమ వాగమనోఽతేజస్క మప్రాణమముఖమమాత్రమ్. ౧౭॥

ప॥ ఏతత్ - వై -తత్ - అక్షరం - గార్గి - బ్రాహ్మణాః - అభివదన్తి - అస్థూలం - అనణు - అహ్రస్వం - అదీర్ఘం - అలోహితమ్ - అస్నేహం - అచ్ఛాయం - అతమః - అవాయు - అనాకాశం - అసఙ్గం - అ

రసం - అగన్ధం - అచక్షుష్కం - అశ్రోత్రం - అవాక్ - అమనః - అతేజస్కం - అప్రాణం - అముఖం - అమాత్రమ్.

ప్ర॥ హే గార్గి=ఓ గార్గీ, (యేన్మై) బ్రాహ్మణాః=బ్రహ్మజ్ఞానులు, అభివదన్తి=నమస్కరించెదరో (అయ్యది), ఏతత్ అక్షరం=ఈక్షయరహితమైనపరబ్రహ్మమే. తత్=అయ్యది, అస్థూలం=స్థూలవస్తువుగాదు. అనణు=అణువుగాదు. అహ్రస్వం=పొట్టిదికాదు. అదీర్ఘం=పొడుగైనదికాదు. అలోహితం=వర్ణరహితము. అస్నేహం=ద్రవపదార్థముగాదు. అచ్ఛాయం=నీడకాదు. అతమః=చీకటికాదు. అవాయు=గాలికాదు. అనాకాశం=బయలుకాదు. అసఙ్గం=సుఖదుఃఖములులేనిది. అరసం=రసేంద్రియముకలదికాదు. అగన్ధం=పరిమళముకాదు. అచక్షుష్కం=నేత్రముకాదు. అశ్రోత్రం=చెవికాదు. అవాక్=వాక్కుకాదు. అమనః=మనస్సుకాదు. అతేజస్కం=ఉష్ణముకాదు. అప్రాణం=శారీరక ప్రాణముకలదికాదు. అముఖం=నోరుకాదు. అమాత్రం=ఉపమారహితము.

ద॥ ఓగార్గీ ! ఏవస్తువును బ్రహ్మజ్ఞానులు పూజించెదరో అక్షయరహితమైన పరబ్రహ్మము స్థూలాణువుకాదు. హ్రస్వదీర్ఘమునుగాదు. వర్ణరహితము. ద్రవముకాదు. ఛాయాతమోవాయురాకాశములుగావు. సుఖదుఃఖములులేనిది. రసగంధేంద్రియముకలదికాదు. చక్షుశ్రోత్ర వాఙ్మనోవిహీనము. శారీరకప్రాణముకలదికాదు. ముఖవిహీనము. ఉపమానరహితము.

తా॥ అతడు స్థూలవస్తువుకాదు. అతడుఅణువుకాదు. పొట్టికాదు. పొడుగుకాదు. అతనియందు ఒక్కపరిమాణమునులేదు. అతడు అలోహితుడు. అతనియందు రక్తాదివర్ణములొక్కటియున్నిలేవు. అతడు ద్రవపదార్థముకాదు. అతడుజలమువంటి వస్తువుకాదు. అతడువాయువుకాదు. వాయువువంటిపదార్థమునుకాదు. అతడురసవస్తువుకాదు. గంధవస్తువుకాదు. ఇవియన్నియు బాహ్యములైన జడవస్తువులస్వభావములు. ఒకప్పుడున్ను అతడు జడవస్తువుగాకాదు. అందువలననే ఈసమస్తము కించిత్తైననుఅతనియందులేవు. అతడట్లు జడవస్తువుకాదో అటేతీరున మనవంటిజడశరీరావిష్టుడుకాడు. అతనియందు శారీరకప్రాణములేదు: మఱియు అతనికి ముఖాదియంగములులేవు. మనశరీరమునకును మనసునకును ఏట్టిసంబంధము కలిగియున్నదో మఱియుమనమేతీరున చూచెదమో, వినెదమో, మాటలాడెదమో, ఆతీరున పరమేశ్వరుఁడు శరీరమునుచేరియుండెడి లోకజీవుడుకాడు. అందువలన అతడు మనవలె నేత్రములచే చూచుటలేదు. నోటిచేమాటలాడుటలేదు. అతడు వాక్కు, నేత్రము, శ్రోత్రము, ఇవిలేనివాడు. అతడు మనోవిహీనుఁడు. దేహశూన్యుఁడు. అతనియందు మానసికకార్యము కించిత్తైననులేదు. అతడు అసంగుడు. సాంసారిక సుఖదుఃఖసంబంధముకలవాడుకాడు. అతడు శారీరక మానసికలక్షణములు గలవాడుకాడు. అయితే అతడేమిఛాయనా ? అంధకారమా ? ఆకాశమువలె ఏఅవస్థఅయినను కలవాడా ? కాదు. అతడుఛాయయేమి ? అంధకారమేమి ? ఆకాశమువంటి అవస్థయేమి ? ఒక్కటియునుగలవాడుకాడు. అతడునిత్యుడు. సత్యవస్తువు. అతడు అనంతస్వరూపుడు. జ్ఞానస్వరూపుడు. అతనికిఒకరున్ను సమతగారు. శరీరమునకంటె మనసెట్లుశ్రేష్ఠమో, అదేతీరున మనసుకంటె అజ్ఞానస్వరూపుడైన పరమాత్మ అనేకపాళ్లు శ్రేష్ఠము. అతనిజ్ఞానము సృష్టింపబడిన మానసికజ్ఞానమువంటిదికాదు. జ్ఞానక్రియ అతనికి స్వభావసిద్ధము. ఏవస్తువుగాని తెలిసికొనుటకు ఆసర్వజ్ఞుడైన పరమపురుషునికి ఇంద్రియములుఆవశ్యకములుగావు. భూతకాలవృత్తాంతము తెలిసికొనుటకై యతనికి జ్ఞాపకశక్తి ఆవశ్యకముగాదు. అతడుయేకకాలమునందే అన్నికార్యములను తెలిసికొనుచున్నాడు. మనకున్న రాగద్వేషశోకగుణములు అతనియందులేవు దయాస్నేహప్రేమహర్షములులేవు. అతడుమంగళస్వరూపి. అతనిమంగళభావమునందు అంతర్భూతమైయుండెడి స్నేహకరుణాప్రీత్యాదిగుణములు జగత్తును అభిషిక్తముచేయుచున్నవి. అతడుమనమానసికవృత్తివంటి దయాస్నేహప్రేమగుణములను అనేకవిధముల అతిక్రమించియున్నాడు. మనయొక్కప్రేమ అతనిప్రేమకు కరుణామాత్రము.

మూ॥ ఏతస్యవాఅక్షరస్య ప్రశాసనే గార్గిసూర్యాచన్ద్రమసౌవిధృతౌతిష్ఠతః. ౧౮॥

ప॥ ఏతస్య - వై - అక్షరస్య - ప్రశాసనే - గార్గి - సూర్యాచన్ద్రమసౌ - విధృతౌ - తిష్ఠతః.

ప్ర॥ హేగార్గి=ఓగార్గీ, ఏతస్యవై=ఈ, అక్షరస్య=క్షయరహితునియొక్క, ప్రశాసనే=ఆజ్ఞయందు, సూర్యాచంద్రమసౌ=సూర్యచంద్రులు, విధృతౌ=నిలుపఁబడినవారై, తిష్ఠతః=ఉంచున్నారు.

దం॥ ఓగార్గీ ఈయక్షయునిఆజ్ఞచేత సూర్యచంద్రులు నిలుపఁబడియుంచున్నారు.

తా॥ అతనిశాసనముచే సూర్యుడు జ్యోతిర్మండలమునకు మధ్యవర్తియై దానిలో నణగియుండెడి భూలోకమువంటి గ్రహాదులకు, అన్యోన్యలోకములకు, దీపమువలె తనజ్యోతిచే ప్రకాశించుచున్నాఁడు. తనశక్తిచే వాటిని తమతమమార్గములయందు ఆకర్షణచేసి యుంచుచున్నాడు. . మఱియు ప్రకాశము నిచ్చుటచే పశుపక్ష్యాది జంతువులకును, వృక్షలతాది ఉద్భిజ్జములకును, జీవధారణమును చేయుచున్నాడు. అందఱికిన్ని రమణీయమయిన అమృతమువంటి కిరణములుగల చంద్రుఁడు అతనినియమమునందుబద్ధుడై గగనమార్గమునందు నడుచుచున్నాడు. మఱియు ప్రతిరాత్రియందును నూతననూతన వేషధారియై, అందఱియొక్క మనసులను వికసింపఁజేయుచున్నాడు. తనమనోహరమైన ప్రకాశము నిచ్చుటచే వృక్షలతాదులను శుష్కింపఁజేయక జీవింపఁజేయుచున్నాడు.

మూ॥ ఏతస్యవా అక్షరస్య ప్రశాసనేగార్గిద్యావాపృథివ్యౌ
విధృతేతిష్ఠతః. ౧౯॥

ప॥ ఏతస్య - వై - అక్షరస్య - ప్రశాసనే-గార్గి - ద్యావాపృథివ్యౌ - విధృతే - తిష్ఠతః.

ప్ర॥ హేగార్గీ=ఓగార్గి, ఏతస్యవై=ఈ, అక్షరస్య=క్షయరహితునియొక్క, ప్రశాసనే=ఆజ్ఞయందు, ద్యావాపృథివ్యౌ=భూమ్యంతరిక్షములు, విధృతే=నిలుపబడినవై, తిష్ఠతః=ఉంచున్నవి.

దం॥ ఓగార్గీ ఈఅక్షయుని ఆజ్ఞచేత ద్యులోకభూలోకములు నిలుపఁబడి ఉంచున్నవి.

తా॥ భూలోకమునకు భిన్నమైన సూర్యచంద్ర గ్రహనక్షత్రాది జ్యోతిర్విశిష్ట లోకసముదాయమునకు సాధారణనామము ద్యులోకము. మనపదతలమునందలిది భూలోకము. మనశిరస్సునకు పైగా నుండునది ద్యులోకమని చెప్పఁబడును. ఆమంగళస్వరూపుడైన విశ్వరక్షకుని శాసనముచే నివి నియతములై ఉంచున్నవి. అవి వొక్కఅణుమాత్రమైనను అతని నియమనమును దాటనేరవు.

మూ॥ ఏతస్యవా అక్షరస్య ప్రశాసనేగార్గి నిమేషాముహూర్తా అహోరాత్రాణ్యర్థమాసా మాసా ఋతవః సంవత్సరా ఇతివిధృతాస్తిష్ఠన్తి. ౨౦॥

ప॥ ఏతస్య - వై - అక్షరస్య - ప్రశాసనే - గార్గి - నిమేషాః - ముహూర్తాః - అహోరాత్రాణి - అర్థమాసాః - మాసాః - ఋతవః - సంవత్సరాః - ఇతి - విధృతాః - తిష్ఠన్తి.

ప్ర॥ హేగార్గి=ఓగార్గీ, ఏతస్యవై=ఈ, అక్షరస్య=అక్షయునియొక్క, ప్రశాసనే=ఆజ్ఞయందు, నిమేషాః=నిమిషములు, ముహూర్తాః=ముహూర్తములు, అహోరాత్రాణి=రాత్రిపగళ్లు, అర్థమాసాః=పక్షములు, మాసాః=మాసములు, ఋతవః=ఋతువులు, సంవత్సరాః=సంవత్సరములు, ఇతి=ఈకాలావయవములు, విధృతాః=నిష్కర్షింపబడినవై, తిష్ఠన్తి=ఉంచున్నవి.

దం॥ ఓగార్గీ ఈ అవినాశియొక్క నియమముచేత నిమిషములు, ముహూర్తములు, దినములు, పక్షములు, మాసములు, ఋతువులు, సంవత్సరములు ఇవి నిష్కర్షింపబడినవియై యున్నవి.

తా॥ అప్పుడప్పుడు ఏయేఘటనలు ఘటించుచున్నయవో అవిఅతని నియమములను అతిక్రమించి స్వల్పఘటనలుఅయినను ఘటించనేరవు.

మూ॥ ఏతస్యవా అక్షరస్య ప్రశాసనేగార్గి ప్రాచ్యోన్యానద్యః స్యన్దన్తేశ్వేతేభ్యః పర్వతేభ్యః ప్రతీచ్యోన్యాః. ౨౧॥

ప॥ ఏతస్య - వై - అక్షరస్య - ప్రశాసనే - గార్గి - ప్రాచ్యః - అన్యాః - నద్యః - స్యన్దన్తే - శ్వేతేభ్యః - పర్వతేభ్యః - ప్రతీచ్యః - అన్యాః.

ప్ర॥ హేగార్గి=ఓగార్గీ, ఏతస్యై=ఈ, అక్షరస్య=క్షయరహితునియొక్క, ప్రశాసనే=ఆజ్ఞయందు, శ్వేతేభ్యః=హిమవంతము మొదలగు, పర్వతేభ్యః=కొండలనుండి, ప్రాచ్యః=తూర్పుగాపోవునటువంటి, అన్యాః=కొన్ని, నద్యః=నదులున్ను, ప్రతీచ్యః=పడమరదిక్కుగాఁబోవునట్టి, అన్యాః=ఇతరములగు నదములున్ను, స్యన్దన్తే=ప్రవహించుచున్నవి.

దం॥ ఈనాశనరహితుని శాసనముచేత ఓగార్గీ పూర్వపశ్చిమ వాహినులగు నదీనదములు శ్వేతాచలమునుండి ప్రవహించుచున్నయవి.

తా॥ దివ్యమంగళస్వరూపియైన పరమేశ్వరుని నియమముచేత ఝరీకలిగిన అనేకనదులు పర్వతోచ్చములనుండి స్రవించుప్రవాహములై అసంఖ్యాకములైన జీవజంతువులకు అత్యుపకారములై మంచిచేయుచున్నయవి. దృష్టికి అగుపడక అజ్ఞాతములైన కొన్నిపర్వతములయొక్క కొంత అనిర్దిష్టస్థానములయందు జలరాశిచేరుచున్నయది. దానివిడిచి మనము శతశతయోజన దూరమునందుండియే దానిని అనాయాసముగానే పొందుచున్నారము.

మూ॥ యోవాఏతదక్షరంగార్గ్య విదిత్వాఽస్మిన్లోకే జుహోతియజతే తపస్తప్యతే బహూనివర్షసహస్రాణ్యన్తవ దేవాస్య తద్భవతి. ౨౨॥

ప॥ యః - వై - ఏతత్ - అక్షరం - గార్గి - అవిదిత్వా - అస్మిన్ - లోకే - జుహోతి - యజతే - తపః - తప్యతే - బహూని - వర్షసహస్రాణి - అన్తవత్ - ఏవ - అస్య - తత్ - భవతి.

ప్ర॥ హేగార్గి=ఓగార్గీ, యః=ఎవరు, ఏతదక్షరం=ఈక్షయములేనిపరమేశ్వరుని, అవిదిత్వా=ఎఱుగక, బహూనివర్షసహస్రాణి=అనేకవేలసంవత్సరములు, అస్మిన్లోకే=ఈలోకమునందు, జుహోతి=హోమముచేసెదరో, యజతే=యజ్ఞముచేసెదరో, తపస్తప్యతే=తపస్సుచేసెదరో, అస్య=వీనికి, తత్=ఆఫలము, అన్తవదేవ=నాశముగలదిగానే, భవతి=అగుచున్నది.

తం॥ ఓగార్గీ ఈక్షయములేనిపరమేశ్వరుని యెఱుఁగక యీలోకమునందు అనేకసంవత్సర సహస్రములు, హోమములు, యజ్ఞములు, తపస్సులు, చేసెడువారికి స్థాయియైన ఫలముకలుగదు.

తా॥ మంగళస్వరూపుఁడైన పరమేశ్వరుని హృదయముచే సాక్షాత్కారమెఱిఁగి, యతనితో ప్రీతిభావముచే కట్టుబడియుండవలయును; అతని ప్రియమైయెఱిఁగియు, వినియు, అతనికార్యములయందు ప్రవర్తకుడుగా వలయును. అప్పుడు అతనిసహవాసమువల్ల కలిగెడి యనంతఫలమును పొందనగును. అతనినిఎఱుఁగక అన్యమనస్కుఁడును, విషయవ్యాసక్తుడునై బాహ్యాడంబరముల తో దివారాత్రములు అతనిని ఉపాసనచేసినను, లేక, లోకరంజకమైన వృథాయాగయజ్ఞ క్రియాకలాపములయందు శరీరమును మనసునుపడవేసినను, మానము, మర్యాద, యశము, కీర్తి వీటిని పొందఁగోరి తనసర్వమునుఉపయోగించినను, ఈశ్వరునితోవానికి, కించిత్తైనను సంబంధము నిబద్ధముగాని, అందువలన వారికిస్థాయియైన ఫలప్రాప్తిగాని, కలుగదు. ఎవ్వరు, పరమేశ్వరునిజ్ఞానముపొంది ప్రీతిపూర్వకముగ అతనిప్రియకార్యములను జేయుచు, సదుద్దేశములతోనతనిచే ప్రతిష్ఠితంబైన ధర్మములనాచరించెదరో, వారికి ధర్మముయొక్క యావత్ఫలమున్ను ప్రాప్తియగును. మఱియువారు అనంతకాలపర్యంతము అతిప్రార్థనీయమైన అక్షయబ్రహ్మానందమును అనుభవించుచుందురు.

మూ॥ యోవాఏతదక్షరంగార్గ్య విదిత్వాస్మాల్లోకాత్ప్రైతిస కృపణః। అథఏతదక్షరంగార్గి విదిత్వాస్మాల్లోకాత్ప్రైతి సబ్రాహ్మణః॥ ౨౩॥

ప॥ యః - వై - ఏతత్ - అక్షరం - గార్గి - అవిదిత్వా - అస్మాత్ - లోకాత్ - ప్రైతి - సః - కృపణః - అథ - యః - ఏతత్ - అక్షరం - గార్గి - విదిత్వా - అస్మాత్ - లోకాత్ - ప్రైతి - సః - బ్రాహ్మణః.

ప్ర॥ యః=ఎవ్వఁడు, ఏతత్=ఈ, అక్షరం=అక్షయుఁడగు (దేవుని), అవిదిత్వా=ఎఱుఁగక, అస్మాత్లోకాత్=ఈలోకమునందుండి, ప్రైతి=తర్లిపోవుచున్నాడో, హేగార్గి=ఓగార్గీ, సః=వాఁడు, కృపణః=దీనుఁ

డు. అథ=అనంతరము, యః=ఎవ్వడు, ఏతదక్షరం=ఈక్షయరహితుని, అవిదిత్వా=తెలిసికొనక, హేగార్గి=ఓగార్గీ, అస్మాత్=ఈ, లోకాత్=లోకమునుండి, ప్రైతి=విడిచిపోవునో, సః=వాడు, బ్రాహ్మణః=బ్రహ్మజ్ఞాని.

దం॥ ఓగార్గీ ఎవడుఈఅక్షయుని తెలియక యీలోకమునుండితర్లి పోవుచున్నాడో వాడుదీనుడు. ఎవ్వడుఆనాశరహితుని తెలిసికొని, యీలోకమునువిడిచిపోవుచున్నాడో వాడుబ్రహ్మజ్ఞాని.

మూ॥ తద్వాఏతదక్షరంగార్గ్యదృష్టం ద్రష్ట్రశ్రుతంశ్రోతృమతంమన్తృవిజ్ఞాతంవిజ్ఞాత్రేతస్మిన్నుఖ ల్వక్షరేగార్గ్యాకాశఓతశ్చప్రోతశ్చ॥ ౨౮॥

ప॥ తత్ - వై - ఏతత - అక్షరం - గార్గి-అదృష్టం - ద్రష్ట్ర-అశ్రుతం - శ్రోతృ - అమతం - మన్తృ - అవిజ్ఞాతం - విజ్ఞాతృ - ఏతస్మిన్ - ఉ - ఖలు - అక్షరే - గార్గి - ఆకాశః - ఓతః - చ - ప్రోతః-చ.

ప్ర॥ హేగార్గీ=ఓగార్గీ, ఏతదక్షరం=ఈనాశవిహీనుఁడు, అదృష్టం=దృష్టికివిషయముకాడు. ద్రష్ట్ర=(తాను) చూడగలవాఁడు. అశ్రుతం=శ్రోత్రమునకువిషయముకాడు. శ్రోతృ=తానువినగలవాఁడు. అమతం=మనసునకుపట్టుపడడు. మన్తృ=తానుమనోకార్యమును సలుపగలవాఁడు. అవిజ్ఞాతం=బుద్ధివిషయముకాడు. విజ్ఞాతృ=తానుబుద్ధికృత్యమునుచేయగలవాడు. ఏతస్మిన్ అక్షరే=ఈక్షయరహితునియందు. ఆకాశః=ఆకసము, ఓతశ్చప్రోతశ్చ=ఓతప్రోతభావముగా ఉన్నయది. (ఓతప్రోతము=వస్త్రమునందు ఒకదారముపడుగుపేకగానుండి, ఎట్లుఆధారాధేయమై కలిసియున్నదో అట్లు, ఆకాశముపరమాత్మయందుఆధారాధేయముగా కలిసియున్నది.)

దం॥ ఓగార్గీ అక్షయరహితుఁడైనయీశుడుచూడబడడు. తానుచూచును. వినబడడు. తానువినును. మననముచేయబడడు. తానుమననముచేయును. ఎఱుఁగఁబడడు. తానెఱుఁగును. అట్టినాశవిహీనునియందు, ఆకసము ఓతప్రోతభావముగావ్యాపించియున్నది.

తా॥ మనముదర్శనము, శ్రవణము, మననము, మొదలైన యావద్వ్యాపారములచేత, ఏమితెలిసికొనసమర్థులమో దానిని అతడుతెలిసికొనుచున్నాడు. మఱియుదేనినిమనముతెలిసికోలేమో దానినిఅతడుతెలిసికొనుచు

న్నాడు. అయితేఅతడు ఎవ్వరియొక్కయు దర్శనశ్రవణమననవిజ్ఞానములకువిషయుడుకాడు. అతడుతన్నుతానెట్లుతెలిసికొనుచున్నాడో యట్లు అతనిని వేరొక్కరున్నుతెలిసికోలేరు. అనంతస్వరూపుని బుద్ధితెలిసికొనగ నేరదు. ఆయంత్యరహితుడైన అక్షయపురుషునిచే నాకసమువ్యాప్తమైయున్నది. సర్వవ్యాపియైన పరమేశ్వరుఁడులేని స్థానములేనేలేదు.

మూ॥ భీషాఽస్మాద్వాతఃపవతేభీషోదేతిసూర్యః । భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ మృత్యుర్ధావతిపఞ్చమః॥ ౨౯

ప॥ భీషా - అస్మాత్ - వాతః - పవతే - భీషా - ఉదేతి - సూర్యః - భీషా - అస్మాత్ - అగ్నిః - చ - ఇన్ద్రః - చ - మృత్యుః - చ-ధావతి - పఞ్చమః॥

ప్ర॥ అస్మాత్=ఈఅక్షరస్వరూపునివలననైన, భీషా=భయముచేత, వాతః=గాలి, పవతే=కొట్టుచున్నది. భీషా=భయముచేత, సూర్యః=సూర్యుఁడు, ఉదేతి=ఉదయించుచున్నాడు. అస్మాత్=ఈబ్రహ్మమువలననైన, భీషా=భయముచేత, అగ్నిశ్చ=అగ్నియును, ఇన్ద్రశ్చ=మేఘమును, పఞ్చమః=ఐదవదియైన, మృత్యుః=మరణమును, ధావతి=నడుచుచున్నది.

దం॥ మంగళాకరుడైనఆయక్షయపురుషునినియమముచేత, సూర్యాగ్నిమేఘమృత్యుప్రభృతులు అన్నియుచేరి, యీజగత్తుయొక్కయుపకారార్థము నియతముగాప్రవర్తించుచున్నవి.

మూ॥ యదిదంకిఞ్చజగత్సర్వంప్రాణఏజతినిస్సృతం । మహద్భయంవజ్రముద్యతంయఏతద్విదురమృతాస్తేభవన్తి॥ ౩౦॥

ప॥ యత్ - ఇదం - కిఞ్చ - జగత్ - సర్వం - ప్రాణే - ఏజతి - నిస్సృతం - మహద్భయం - వ్రజం - ఉద్యతం - యే-ఏతత్ - విదుః-అమృతాః - తే - భవన్తి.

ప్ర॥ యదిదంకిఞ్చ=ఇదుగోయుండెడి, జగత్సర్వం=జగత్తుఅంతయున్ను, నిస్సృతం=పరమాత్మునియందుండివచ్చినదై, ప్రాణే=ప్రాణస్వరూపుడైనయాతనియందే, ఏజతి=చలించుచున్నయది. ఉద్యతం=సిద్ధముచేయబడ్డ, వజ్రం=వజ్రాయుధమువంటిదై, మహద్భయం=అతిభయానకమైన, ఏతత్=దీన్ని (బ్రహ్మమును), యే=ఎవరు, విదుః=తెలిసినవారో, తే=వారు, అమృతాః=నిత్యులు, భవన్తి=అయ్యెదరు.

దం॥ ఈజగత్తుఅంతయున్ను ప్రాణస్వరూపుఁడైనపరమాత్ముని యందు రిగిబుతనియందే చలించుచున్నయది. అతడుసిద్ధము చేయఁబడిన వజ్రాయుధమువలె అతిభయానకుడు. ఎవరుఅతనినిఎఱిఁగెదరో వారు అమృతులయ్యెదరు.

తా॥ పరమేశ్వరుడు ఈజగత్తునకుప్రాణము. అతనియందుండి సకలమును ఉత్పన్నమైనది. మఱియు ఒక్కఁడుమాత్రమేయైన అతనినిఅన్నియునఅవలంబించి జీవించుచున్నయవి. ఒకటిన్ని అతనియిచ్ఛను అతిక్రమించ నేరదు. అన్నియు అతనిశాసనముచే, తమ తమ కార్యములయందు నియుక్తములైయున్నయవి. ఎవ్వరుపాపమునందాసక్తిగలవారై యతనిచే ప్రతిష్ఠితంబైనధర్మసేతువు నుల్లంఘనముచేయప్రవర్తించుచున్నారో వారియెడల సిద్ధముచేయబడ్డ వజ్రాయుధము చందంబున మహాభయానకుడైయుండును. ఎవ్వరు యీపరమేశ్వరుని తెలిసికొన్నారో వారునిత్యపదవినిపొంది శాశ్వతబ్రహ్మానందమును అనుభవించుచున్నారు.

చతుర్థోధ్యాయః.

మూ॥ శ్రోత్రస్యశ్రోత్రంమనసోమనోయద్వాచోహవాచం। సఉ ప్రాణస్యప్రాణశ్చక్షుషశ్చక్షుః॥ ౨౭॥

ప॥ శ్రోత్రస్య - శ్రోత్రం - మనసః - మనః - యత్ - వాచః - హ - వాచం - సః - ఉ - ప్రాణస్య - ప్రాణః - చక్షుషః - చక్షుః.

ప్ర॥ యత్=ఎది(ఎవ్వడు), శ్రోత్రస్య=చెవికి, శ్రోత్రం=చెవియో, మనసః=మనస్సునకు, మనః=మనస్సో, వాచః=వాక్కునకు, వాచంహ=వాక్కో, సఉ=అతడే (బ్రహ్మము), ప్రాణస్య=ప్రాణమునకు, ప్రాణః=ప్రాణము. చక్షుషః=నేత్రమునకు, చక్షుః=నేత్రము.

దం॥ ఎవ్వడుశ్రోత్రమునకుశ్రోత్రమో, మనసునకుమనసో, వాక్కునకు వాక్కో, అతడేప్రాణమునకుప్రాణము. నేత్రమునకు నేత్రము.

తా॥ పరమేశ్వరునివద్దనుండి, చక్షుశ్రోత్రవాగింద్రియములుమనస్సు ప్రాణములతమతమశక్తులనుపొందుచున్నవి. మఱియుఅవిఅతనినిఆశ్రయించియుంతివో, అతనిసర్వశక్తినితమతమకార్యములకు, నియోగముచేయుచున్నవి. అందువలననేఅతడు శ్రోత్రమునకుశ్రోత్రము. మనసునకుమనసు. వాక్కునకువాక్కు. ప్రాణమునకుప్రాణము. నేత్రమునకునేత్రము. అనియుచెప్పబడియెను. అతడుఎట్లు నేత్రమునకు నేత్రమయ్యును స్వయముగా నేత్రములేనివాడో, శ్రోత్రమునకుశ్రోత్రమయ్యును స్వయముగాశ్రోత్రములేనివాడో, ఆరీతిగనె మనసునకుమనసయ్యును స్వయముగామనసులేనివాడు. అతడు అపరిమితజ్ఞానస్వరూపి. అతడుఅన్నిటికిని కారణుడు. మఱియు ఆశ్రయుఁడు.

మూ॥ నతత్రచక్షుర్గచ్ఛతినవాగ్గచ్ఛతినోమనోనవిద్మోనవిజానీమోయథైతదనుశిష్యాదన్య దేవతద్విదితాదథోఅవిదితాదధి। ఇతిశుశ్రుమపూర్వేషాంయేనస్తద్వ్యాచచక్షిరే॥ ౨౮॥

ప॥ న - తత్ర - చక్షుః - గచ్ఛతి - న - వాక్ - గచ్ఛతి - నో - మనః - న-విద్మః - న-విజానీమః - యథా-ఏతత్ - అనుశిష్యాత్ - అన్యాత్ - ఏవ - తత్ - విదితాత్-అథో - అవిదితాత్ - అధి - ఇతి - శుశ్రుమః - పూర్వేషాం - యే-నః - తత్ - వ్యాచచక్షిరే.

ప్ర॥ తత్ర=అచ్చటికి (బ్రహ్మవద్దికి), చక్షుః=నేత్రము (చూపు), నగచ్ఛతి=పోనేరదు. వాక్=వాక్కు, నగచ్ఛతి=పోనేరదు. నోమనః=మనసు పేతను కాము. నవిద్మః=(బ్రహ్మమును) ఎఱిఁగినవారము కాము. ఏతత్=దీన్ని (బ్రహ్మమును), యథా=ఎవ్విధముగ, అనుశిష్యాత్=శిష్యులకుఉపదేశించవలయునో, నవిజానీమః=ఎఱుఁగము. తత్=అయ్యది (బహ్మము), విదితాత్=తెలిసినదానికంటె, అన్యదేవ=వేరే. అథో=అనంతరము, అవిదితాత్=తెలియనిదానికన్న, అధి=వేరుఅని, యే=ఏఆచార్యులు, నః=మాకు, తత్=దాన్ని (బ్రహ్మవిషయమును), వ్యాచచక్షిరే=చెప్పిరో, పూర్వేషాం=పూర్వులయిన ఆచార్యులయొక్క, (వచనం=వాక్యమును), ఇతి=ఇట్లని, శుశ్రుమః=వింటిమి.

దం॥ చూపు, వాక్కు, మనసు, బహ్మమునుపొందనేరదు. మేముబ్రహ్మమునుఎఱిఁగినవారము కాము. బహ్మ విద్య ఉపదేశించెడిమార్గమున్ను

మాకు తెలియదు. అయ్యది ఎఱిఁగినవియు నెఱుఁగనివియు నగు వానికన్నయము. బ్రహ్మవిషయముగా మాకుఁజెప్పినపూర్వీకులయిన బ్రహ్మని ష్ఠులసాన్నిధ్యమున నిట్లువింటిమి.

తా॥ అతడు నేత్రమునకు నేత్రమయ్యు నేత్రాగోచరుడు. వాక్కున కువాక్కయ్యు వాగగోచరుడు. మనస్సునకు మనస్సయ్యు మనస్సునకు అందని వాడు. అతడు తెలిసినవాటికిన్ని తెలియనివాటికిన్ని అన్యుడు. ఇంతే అతనివిష యమైన ఉపదేశము. మనసమీపమున మన కేవస్తువులు చక్కగా తెలిసియున్న యవో వాటిలో నాకటియైనను అతడుగాడు. మఱియు సృష్టిలో మనకు తెలి యక యెన్ని పరిమితవస్తువులు ఉన్నయవో వాటిలో అతడు ఒక్కటియును కాడు. మనకు తెలిసి లేక తెలియకయుండెడి పరిమితవస్తుసముదాయమునకు అతడు సృష్టికర్త. ఆశ్రయమునిచ్చి నిర్వహించెడివాడు. అన్నిటికిని యంతర్గతుఁ డు. మఱియు అన్నిటికంటె అన్యుడు. స్వతంత్రుడు. ఇది పూర్వులయిన ఆచా ర్యులయొక్క యుపదేశము.

మూ॥ యద్వాచానభ్యుదితం యేనవాగభ్యుద్యతే । తదేవ బ్రహ్మ
త్వం విద్ధి నేదం యదిదముపాసతే॥ ౪॥

ప॥ యత్ - వాచా - అనభ్యుదితం - యేన - వాక్ - అభ్యుద్యతే- తత్ - ఏవ - బ్రహ్మ - త్వం - విద్ధి - న - ఇదం - యత్ - ఇదం - ఉ పాసతే.

ప్ర॥ యత్=ఏది, వాచా=వాక్కుచేత, అనభ్యుదితం=ప్రకాశింప చేయఁబడదో, యేన=దేనిచేత, వాక్=వాక్కు, అభ్యుద్యతే=ప్రకాశిం పచేయఁబడునో, తదేవ=దానినే, బ్రహ్మ=బ్రహ్మము (అని), త్వం= నీవు, విద్ధి=తెలిసికొనుము. యత్=దేన్ని, ఇదం=ఇది (యని), ఉపాస తే=పూజించుచున్నారో, ఇదం=ఇది, తన్న=అదికాదు.

ద॥ ఏయ్యది వాక్కుచే ప్రకాశింపచేయఁబడదో దేనిచే వాక్కు ప్ర కాశింపచేయబడుచున్నదో అయ్యదియే బ్రహ్మము అని నీవు తెలుసుకొనుము. ఏది ఇదియని యుపాసించెదరో అది బ్రహ్మము కాదు.

తా॥ వాక్కు ఎవ్వరియందుండి వచించెడిశక్తిని పొందుచున్నదో అతడు బ్రహ్మము. అతనియొక్క నియమముచే వాక్కు ప్రకాశించుచున్న

యది. అయితే వాక్కుచే అతడు ప్రకాశము చేయబడడు. లోకమునందు ఇది యని చెప్పి, నిర్దేశించి ఉపాసనచేయబడెడి పరిమిత పదార్థములన్నియు అతడు కాదు. కొందఱు కొందఱు జలవాయ్వగ్ని పశుపక్షివృక్షలతాదులను ఉపాసనచేసెదరు. కొందఱు చంద్రసూర్యగ్రహనక్షత్రాదులనుపాసిం చెదరు. కొందఱు మనోకల్పితములైన దేవతలయొక్క బింబములను ఉపా సించెదరు. మఱికొందఱు, అసామాన్యమైన జ్ఞానగరిమ విశేషజ్ఞులైన మ నుష్యులను ఈశ్వరావతారములుగ నెంచి యుపాసింతురు. అయితే వీ టిలో నెద్దియు అతడు కాదు. వీటిని యుపాసించుట బ్రహ్మోపాసన కానేరదు.

మూ॥ యన్మనసా న మనుతే యేనాహుర్మనో మతం తదేవ బ్రహ్మ
త్వం విద్ధి నేదం యదిదముపాసతే॥ ౫॥

ప॥ యత్ - మనసా - న - మనుతే - యేన - ఆహుః - మనః - మతం - తత్ - ఏవ - బ్రహ్మ - త్వం - విద్ధి - న - ఇదం - యత్ - ఇదం - ఉపాసతే.

ప్ర॥ యత్=ఏది, మనసా=మనసుచేత, న మనుతే=చింతనచేయ బడదో, యేన=దేనిచేత, మనః=మనసు, మతం=చింతనచేయబడుచున్న దియని, ఆహుః=చెప్పుదురో, తదేవ=అదియే, బ్రహ్మ=బ్రహ్మము (అని), త్వం=నీవు, విద్ధి=తెలుసుకొనుము. యత్=దేన్ని, ఇదం=ఇది (యని), ఉపాసతే=ఉపాసించెదరో, (తత్=అది) నేదం=ఇది కాదు.

ద॥ ఏది మనసుచే చింతనచేయబడదో, దేనిచే మనసు చింతింపఁబ డుచున్నదని చెప్పెదరో, అదియే బ్రహ్మమని నీవు తెలిసికొనుము. ఏది యిది యని యుపాసించెదరో అది కాదు.

తా॥ పరిమితపదార్థములను మనసు చింతనచేయగలదు. అయితే ఆనందజ్ఞానస్వరూపుడైన బ్రహ్మమును, మనసు, ఏవిధంబుననైనను చింతన చేయగలదా? అతడు మనస్సునకు విషయము కాడు, అపూర్ణస్వరూపుని నొ క్కరికిన్ని చింతనచేయనలవిగాదు. అయినను అతడు అన్నిటినిన్ని తెలిసి కొనగలడు. అతడు మనతలంపులన్నిటికిని, ఇచ్ఛలకును, సకలధర్మములకు ను, సాక్షిస్వరూపుడు. అతనిసమీపమున అంధకారము దుష్కృతమును న్యూన అపవాదము, మనస్సు, కర్మలనున్ను మఱుఁగుచేయనేరవు.

మూ॥ యదిమన్యసేసువేదేతిదభ్రమేవాపినూనంత్వంవేత్థబ్రహ్మ
ణోరూపమ్॥ 3౮॥

ప॥ యది - మన్యసే - సువేద - ఇతి - దభ్రం - ఏవ - అపి-నూనం - త్వం - వేత్థ - బ్రహ్మణః - రూపమ్.

ప్ర॥ సువేదఇతి=చక్కగా తెలిసికొంటినని, యదిమన్యసే=తలంచితివాయెనా, బ్రహ్మణః=బ్రహ్మముయొక్క, రూపమ్=స్వరూపమును, నూనం=నిశ్చయముగా, దభ్రమేవాపి=స్వల్పమునుగానే, త్వంవేత్థ=నీవు తెలిసికొనుచున్నావు.

దం॥ బ్రహ్మమునుచక్కగాతెలిసికొంటిననితలచితివేని, నీవుబ్రహ్మముయొక్క స్వరూపమునునిశ్చయముగా అల్పమే తెలిసికొనుచున్నావు.

తా॥ ఎవ్వడుబ్రహ్మమును చక్కగా తెలిసికొంటినని తలచుచున్నాడో వాడు, బ్రహ్మముయొక్కవిషయమై, అత్యల్పమే యెఱింగినవాడు. దానికి కారణము కనుపడకపోలేదు. ఎట్టియనగా, అనంతస్వరూపుడైన బ్రహ్మమును చక్కగా తెలిసికొనుటకు ఎవనికెని శక్తివిగాదు. వారు బ్రహ్మమునే రూపముగల ఒక్కపదార్థతుల్యముగా తలంచి తృప్తినొందియుంటవలయును; లేక, దానికంటె మాత్మముగా నెఱింగియుండిరేని దేహశూన్యము అయిన పరిమితమైన మనసువంటి మఱియొక పదార్థముగాఁదలంచి యుండవలెను. అతడుశారీరకుడును, మానసికుడును కానేకాడనివారు తెలిసికొనకయుంటవలయును. అతడుశారీరకుడై యుండెనేని మనప్రత్యక్షమునకు విషయమగును. మఱియు మానసికుడైనయెడలమనమనస్సునకు గ్రాహ్యమగును. లోకులలోననేకులు బ్రహ్మముశారీరకుడుకాడని మాత్రము తెలిసికొనియున్నారు. అయితేయు తడు మానసికుడుసగాడని స్పష్టముగా తెలిసికొనియుండలేదు. వారలు ఆ శుద్ధముక్తఆనందజ్ఞానస్వరూపునియందు పరిమితమైనమనోవృత్తులు యారోపణచేసెదరు. వారలతనికిక్రోధము, ద్వేషము, స్నేహము, కరుణా, పక్షపాతములుకలవనితలంచెదరు. అతనియందుఈమానసికధర్మంబు లన్నియునుండెనేని యతనినిచక్కగా తెలిసికొనవచ్చును. అందువలననే అతనినిచక్కగా తెలిసికొంటిమని యెవ్వరుతలచెదివారో, వారలు, అతనియందు ఈమనోధర్మములన్నియును, మఱియువారలలో స్థూలమైన

చూపుగలవారు అతనియందు శరీరధర్మములను, ఆరోపించెదరు. ఏది మానసికమైనవస్తువో అదిప్రత్యక్షమునకు అగోచరము. అతిసూక్ష్మవస్తువు: దీనికంటె సూక్ష్మవస్తువుఎవరో, ఎవ్వరియందు, మానసికమైనధర్మము కొంచెమైన్ని లేదో, అతనినిమనమేప్రకారముచక్కగా తెలిసికొన సమర్థులము? ఈజగత్తుయొక్క సకలకౌశలమునకును కారణమెవరో అతనికిజ్ఞానముండుటనిశ్చయమే. అయితే అది మనమానసికజ్ఞానమునకుతుల్యముగా పరిమితజ్ఞానమగునా; ఆఆనందజ్ఞానస్వరూపుని మనక్షుద్రబుద్ధిలోపల బెట్టుటకు మనముశక్తులమా? అతడు ఈజగత్తును సృష్టిచేసెను. మఱియు అట్టి వ్యాపిరక్షణచేయుచున్నాడు. దానిచే అతని సృజనరక్షణాశక్తులు, నిదర్శనమగుచున్నవి. అయినను అతనిశక్తి మనశక్తివలెపరిమితశక్తియా? అతనియొక్కఅచింత్యశక్తినిమనమనస్సునందు ధారణముచేయగలమా? ఎవ్వడు ఈసృష్టియొక్కశుభమును గోరిస్నేహప్రేమాదిగుణములనుసృష్టిచేసెనో అతనిప్రేమమనయొక్కక్షుద్రమైన మానసికప్రేమకుసమానమగునా? ఆసత్యసుందరమంగళస్వరూపునియొక్క మరవగాహ్యమగు నగంభీరమైనప్రేమ, ఏమనుజుని బుద్ధియందమగునా?

మూ॥ నాహంమన్యేసువేదేతినోనవేదేతివేదచ। యోనస్తద్వేదతద్వేదనోనవేదేతివేదచ॥ 3౯॥

ప॥ న - అహం - మన్యే - సువేద - ఇతి - నో - న - వేద - ఇతి - వేద - చ - యః - నః - తత్ - వేద - తత్ - వేద - నో - న - వేద - ఇతి - వేద - చ.

ప్ర॥ సువేదఇతి=(బ్రహ్మమును) చక్కగా తెలిసికొంటినని, అహం=నేను, నమన్యే=తలచలేదు. (అయ్యది) నవేదఇతి=తెలియనిదనిన్ని, వేదచ=తెలిసినదనిన్ని, నో=తలవను, నః=మనలో, యః=ఎవ్వరు, నోనవేదఇతివేదచ=తెలిసినదిన్ని తెలియనిదిన్ని కాదు అనెడి, తత్=దాన్ని (ఆవాక్యమును), వేదచ=తెలిసికొనియుండెనో, సః=వాడు, తత్=దాన్ని (బ్రహ్మమును), వేద=తెలిసికొనుచున్నాడు.

దం॥ బ్రహ్మమును చక్కగా తెలిసికొంటినని నేనుతలంచలేను. అయ్యది తెలియనిదిన్ని కాదు, తెలిసినదిన్ని కాదు, తెలిసినదిన్ని తెలియనిదిన్ని

కాదు. అనువాక్యముయొక్క తత్త్వమును మనలో నెవ్వరు తెలిసికొనిరో వారో వారు బ్రహ్మమును తెలుసుకొనుచున్నారు.

తా॥ బ్రహ్మముయొక్క పూర్ణభావమును విశేషించి చక్కగా తెలిసికొనశక్యము కాదని చెప్పుటచే బ్రహ్మముయొక్క విషయమై కించిత్తైనను తెలిసికొనకూడదనుట కాదు. అతనియొక్క యథార్థపూర్ణస్వరూపము ఏవిధంబునను మన క్షుద్రబుద్ధికి పట్టుపడకపోయినను అతని అస్తిత్వము, పూర్ణత్వము, మంగళభావము, ఇవి మన జ్ఞాననేత్రములకు స్పష్టములై యున్నయవి. మఱియు అతని యపారజ్ఞానము, అపారశక్తి, అపారప్రేమ, వీటికి నిదర్శనములు సర్వత్ర తోచుచున్నయవి. ఈ కారణముచేతనే, తెలియనిదిన్ని కాదు. తెలిసినదిన్ని కాదు అను వాక్యము చెప్పబడెను. అనగా, అతనియొక్క అనాద్యనంత పూర్ణభావము, అతని సత్యసుందరమంగళస్వభావము, స్పష్టముగా తెలిసికొనుచున్నాడను. అయితే పరిమితపదార్థవత్తుగా విశేషించి తెలిసికొనుటకు శక్యము కాదు. ఎవ్వరు విశుద్ధజ్ఞాననేత్రముచే అతనిని సాక్షాత్తుగా దర్శనము చేసి యతనియొక్క పూర్ణభావమును తెలిసికొనిరో వారు ఈ వచనముయొక్క మర్మమును చక్కగా తెలుసుకొనుచున్నారు.

మూ॥ యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః । అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతామ్. ౩౩॥

ప॥ యస్య - అమతం - తస్య - మతం - మతం - యస్య - న - వేద - సః - అవిజ్ఞాతం - విజానతాం - విజ్ఞాతం - అవిజానతామ్.

ప్ర॥ యస్య=ఎవరికి, అమతం=(బ్రహ్మము) తెలియనిది (అని యున్నదో), తస్య=వారికి, (బ్రహ్మస్వరూపము) మతం=తెలిసినది. యస్య=ఎవరికి, మతం=(బ్రహ్మస్వరూపము) తెలిసికొనఁబడినది (యని యున్నదో), సః=వాడు, న వేద=తెలిసికొనలేడు. విజానతాం=విశేషముగా తెలిసినవారికి, అవిజ్ఞాతం=బ్రహ్మము విశేషముగా తెలియఁబడనిదే. అవిజానతాం=విశేషముగ తెలియనివారలకు, విజ్ఞాతం=విశేషముగాఁ దెలియఁబడినదే.

దం॥ బ్రహ్మము తెలియనిదియని యుండువారికి తెలియును. తెలుసును అని యుండువారికి తెలియదు. విశేషముగా తెలిసినవారికి, బ్రహ్మము విశేషముగా తెలియఁబడనిదే యని యున్నది. బ్రహ్మమును విశేషముగా తెలియనివారికి బ్రహ్మము విశేషముగా తెలిసినదని యున్నది.

తా॥ బ్రహ్మముయొక్క స్వరూపమును మనము మన పరిమిత క్షుద్రబుద్ధిచే విశేషించి తెలుసుకొనశక్యము గాదు అని యెఱిఁగినవారిలో, అతనియొక్క అనాద్యనంత పూర్ణస్వభావమును, తమ విశుద్ధమైన జ్ఞాననేత్రముచే జ్ఞానులైన యే పురుషులు ప్రత్యక్షముగా తెలిసికొనియెదరో, వారు, అతని స్వరూపమునకు అంతము లేదని తెలిసికొనుచున్నారు.

మూ॥ ఇహ చేదవేదీదథ సత్యమస్తి న చేదిహావేదీన్మహతీ వినష్టిః। భూతేషు భూతేషు విచిన్త్య ధీరాః ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవన్తి॥ ౩౪॥

ప॥ ఇహ - చేత్ - అవేదీత్ - అథ - సత్యం - అస్తి - న - చేత్ - ఇహ - అవేదీత్ - మహతీ - వినష్టిః - భూతేషు - భూతేషు - విచిన్త్య - ధీరాః - ప్రేత్య - అస్మాత్ - లోకాత్ - అమృతాః - భవన్తి.

ప్ర॥ ఇహ=ఇచ్చట (ఈ లోకమునందు), అవేదీచ్చేత్=(బ్రహ్మమును) ఎఱిఁగినట్టయితే, అథ=పిమ్మట, సత్యం=పరమార్థము, అస్తి=కలుగుచున్నది. ఇహ=ఇచ్చట, నావేదీచ్చేత్=తెలియక పోయిన యెడల, మహతీ=విశేషమైన, వినష్టిః=అనర్థము కలుగుచున్నది. ధీరాః=బుద్ధిమంతులు, భూతేషు భూతేషు=(సకల) జీవులయందును (బ్రహ్మమును), విచిన్త్య=చూచి, అస్మాత్ లోకాత్=ఈ లోకమునుండి, ప్రేత్య=తర్లి, అమృతాః=నిత్యులు, భవన్తి=అగుచున్నారు.

దం॥ ఐహికమునందు పరబ్రహ్మస్వరూపమును తెలుసుకొన్నట్టయితే పిమ్మట పరమార్థము కలుగును. తెలుసుకొనకుంటే విశేష అనర్థము కలుగును. ధీమంతులు సర్వభూతములయందును బ్రహ్మమును చూచి యీ లోకమునుండి తర్లిపోయి నిత్యులగుచున్నారు.

తా॥ బ్రహ్మముయొక్క స్వరూపమును పరిమితపదార్థమువలె చక్కగా తెలుసుకొనుటకు, మన క్షుద్రబుద్ధికి శక్యము గాకున్నను, సకల కారణములకును కారణుడును, సర్వాధారములకును మూలాధారుడును, సకలమంగళములకును నిదానభూతుడును అయిన యతని పూర్ణమంగళభావమును మన బుద్ధి మూలమైన సహజజ్ఞానముచే నిస్సంశయముగా నెఱిఁగియున్నారము. పాపములు క్షయించినంతట జీవాత్మ అద్యనంతజ్ఞానస్వరూపమైన మంగళస్వరూపునియందు సర్వమును ఆశ్రయించియుండుట సాక్షాత్తుగా చూచుచున్నది. ఈ ప్రకారముగ నీ పృథివియందుండగానే యతనిని యెఱిఁగినట్లాయెనా జన్మము సార్థకమగును. అతనిని ఎఱుఁగుటకంటె మఱి దేనిచే మన జన్మము సార్థకంబు కాఁగలదు! అతనిని యెఱిఁగెడి యధికారమును మనకిచ్చి

నదియేయుతనియన్నికృపలలో ప్రధానకృప. మనము తిమిరావృతమైనయీ పృథివియొక్క క్షుద్రజంతువులైయుండియు అన్నిటికిని అతీతమైనసత్యసుందర మంగళపురుషునితెలిసికొనుచున్నారము. దీనికంటె మనకు సౌభాగ్యమైన విషయమువేరేదియున్నది? జగత్తుయొక్క కౌశలముగ చూడగా కౌశలకర్తయొక్క యనంతజ్ఞానము తెలియనచ్చుచున్నది. శుభోద్దేశ్యమైనసకలనియమములనుజూచి నియంతయొక్క మంగళాభిప్రాయము తెలియనగుచున్నయది. మఱియునతనిచేప్రతిష్ఠితంబైనధర్మమును నాచరించిఆత్మోన్నతిచేయుచున్నారము. మనయందతియందునతనికియుండెడిదయాప్రేమలనుచూచియతనిప్రేమయందు మగ్నులమగుచున్నారము ఇచ్చటనుండిఅతనిదెలియంగకున్నను, అతనిప్రేమయందుమగ్నులుకాకున్నను, అతనిచేప్రతిష్ఠితంబైనధర్మములను ఆచరించకున్నను, మనమేమైతిమి? కొంతసువర్ణముద్రలనుసంగ్రహించుటేమి? విశేషమైనయశోమానములులభించుటేమి? అధమానికృష్టమైనయింద్రియసుఖములననుభవించుటేమి? ఇవిమనుష్యులయాత్మలనుతృప్తిచేయగలవా? నశ్వరములైనజడపదార్థములయందును, లేక,దోషగుణవిశిష్టమైనఆత్మీయ స్వభావములయందు ప్రేమనుజనింపఁజేసితిమేని ప్రేమకేమిసార్థకముకాగలదు? అతనిసహవాసజనితమైన పరమానందమును వంచించిపృథివిలోనుండెడి కొన్నిమలినసుఖములయందుఁ జేరుటచేవారికివిశేషఅనర్థముకలుగును. వారుపుణ్యలోకమును విడిచిబహుదూరమునందు సంచరించుదురు. స్థావరజంగమవస్తు సముదాయముయొక్క కౌశలమును, ఉద్దేశ్యమును, ఆలోచనచేసి, బ్రహ్మజ్ఞానోద్దీపనముఁజేయవలయును. ఇట్లుకాత్మప్రత్యయమునుపోషించవలయును. స్థావరజంగమవస్తుసముదాయము అతనియొక్కసృష్టియే. అతనియొక్కకౌశలమే. అదిఅతనియొక్కమంగళభావమునేప్రకాశముచేయుచున్నది. అతనియొక్కమహిమనే ప్రచారముచేయుచున్నది అతనియొక్కనామమునేఘోషించుచున్నయది. జ్యోతిశ్శాస్త్రమేమి? భూతత్త్వశాస్త్రమేమి? చికిత్సాశాస్త్రమేమి? మనోజ్ఞానశాస్త్రమేమి? ఆత్మతత్త్వశాస్త్రమేమి? ధర్మనీతిశాస్త్రమేమి? ఈసకలవిద్యలున్నుఅతనియనంతజ్ఞానస్వరూపమైన మంగళభావమునుఉపదేశముచేయుచున్నవి. ఈయన్నివిద్యలకంటె సర్వోత్కృష్టమైన బ్రహ్మవిద్యనుకైకొని బ్రహ్మజ్ఞులైలోకాంతరగమనముచేసి, నిత్యునినాశ్రయించి, నిత్యపదవినొందుదురుగాక!

పఞ్చమోఽధ్యాయము.

మూ॥ ఈశావాస్యమిదంసర్వంయత్కిఞ్చజగత్యాంజగత్।
తేనత్యక్తేనభుఞ్జీథామాగృధః కస్యస్విద్ధనమ్ ॥౩౫॥

ప॥ ఈశా - ఆవాస్యం - ఇదం - సర్వం - యత్ - కిఞ్చ - జగత్యాం - జగత్ - తేన - త్యక్తేన - భుంజీథాః - మాగృధః - కస్య-స్విత్ - ధనమ్.

ప్ర॥ జగత్యాం = బ్రహ్మాండమునందుండెడి, యత్కిఞ్చ =స్వల్పమైన, ఇదంసర్వంజగత్=ఈజగత్సర్వమును, ఈశా=పరబ్రహ్మముచేత, ఆవాస్యం= వ్యాపింపబడియున్నది. తేనత్యక్తేన = పాపేషణాది త్యాగముచేత, భుఞ్జీథాః=పరమాత్మునిపొందుము. (త్వం=నీవు) కస్యస్విద్ధనం = ఒక్కరియొక్కధనమును, మాగృధః=కోరకుము.

దం॥ ఈబ్రహ్మాండాంతర్గతమైన సకలపదార్థములు పరమేశునిచేవ్యాపింపబడియున్నది. పాపేషణములనువిడిచి బ్రహ్మానందమునొందుము. నీవు పరులవిత్తమును కోరకుము.

తా॥ ఎట్లు పక్షులు తమపిల్లలను తమరెక్కలచే కప్పియుంచుకొనుచున్నవో, మఱియు నెట్లువానిని అనేకవిపత్తులనుండి రక్షించుచున్నయవో, ఆప్రకారము, పరమేశ్వరునిచే ఈజగత్సర్వమును ఆచ్ఛాదితమును వ్యాపితమున్నైయున్నయది. మఱియు నియతముగా రక్షణముపొందుచున్నయది. అతడు ఈజగత్తులకు, రాజాధిరాజు. అతడుమనతండ్రి.రక్షకుడు. బంధువు. అతనిశాసనము సర్వత్రవ్యాప్తమైయున్నయది. అతనిప్రేమ సర్వత్రప్రకాశించుచున్నయది. పాపచింతను, విషయాసక్తిని, పరిత్యాగముచేసి, ఆప్రేమాస్పదునిపొంది పరమానందమునొందుడు. రోగము ఎట్లు శరీరముయొక్కవికారమో అట్లు పాపము మనోవికారము. రోగముండెనేని యేతీరున అన్నాహారములయందు బుద్ధికలుగదో అదేతీరున పాపాచరణచేసితిమేని, బ్రహ్మానందానుభవమునందు ఇచ్ఛకలుగదు. గనుకనే పాపచింత, పాపాచరణల, పరిత్యాగముచేమనసును స్వస్తమున్ను పవిత్రమున్నుచేసి, బ్రహ్మా

నందమును అనుభవించవలయును. అపరాధియగు అసత్పురుషుడు, తన తండ్రియందు ఒకప్పుడున్ను ప్రేమయుంచడు. మఱియతనియందైనను తనతండ్రి ప్రేమయుంచేటట్టు చేసికోలేడు. అతనిదండనచే, సర్వదావ్యాకులుఁడై యుంచున్నాడు. ఆలాగే పాపచారియగు మనుజుడు, తనయొక్క పరమపితచే ప్రతిష్ఠితంబైన ధర్మసేతువును ప్రతిదినమున్ను లంఘనముచేసియుపయుక్తమైన దండనను పొంది వ్యాకులచిత్తుడైయున్నాడు. శాంతమంగళ పవిత్ర స్వరూపమును తెలిసికొని, క్షుద్రమున్ను చంచలమున్ను అపవిత్రమున్నైన యీచిత్తమును, అతని ప్రేమరసముచే ఎట్లు అభిషేకము చేయనగును ? గనుక ఎవ్వరికి బ్రహ్మమును పొందవలయుననెడి ఆసక్తియున్నదో, వారలు విషయాసక్తిని పరిత్యాగము చేయవలయును. వారు సర్వదా పాపచింత, పాపాలాపము, పాపాచరణము, వీటిని విడిచియుండవలయును. వారు అన్యులతో అన్యాయమైన వ్యవహారములను చేయకూడదు. అన్యుల స్త్రీలయందు చెడ్డదృష్టియుంచకూడదు. అన్యులధనమును అపహరించకూడదు.

మూ॥ అనేజదేకంమనసోజవీయోనైనద్దేవాఆప్నువన్ పూర్వ
మరత్ । తద్ధావతోన్యానత్యేత తిష్ఠత్తస్మిన్నపోమాతరి
శ్వాదధాతి. ॥౩౬॥

ప॥ అనేజత్ - ఏకం - మనసః - జవీయః - న - ఏనత్ - దేవాః - అప్నువన్ - పూర్వం - అర్షత్ - తత్ - ధావతః - అన్యాన్ - అత్యేతి - తిష్ఠత్ - తస్మిన్ - అపః - మాతరిశ్వా - దధాతి.

ప్ర॥ అనేజత్=చలనములేనిది. (బ్రహ్మము) ఏకం = అద్వితీయము. మనసః=మనసుకంటె, జవీయః=అతివేగముకలది. పూర్వం=ముందే, అర్షత్=పోవునది. ఏనత్=దీన్ని (బ్రహ్మమును) దేవాః=చక్షురాది యింద్రియములు, నాప్నువన్ = పొందనేరవు. తత్ = అది (బ్రహ్మము), తిష్ఠత్=స్థిరమయ్యును, ధావతః=శీఘ్రముగానడచుచున్నట్టి, అన్యాన్= ఇతరములను (వాగింద్రియాదులను), అత్యేతి=అతిక్రమించుచున్నయది. తస్మిన్= అతనియందుండి, మాతరిశ్వా=వాయువు, అపః=ప్రాణులకు దేహచేష్టాదిక్రియలను, దధాతి=విభజించియిచ్చుచున్నయది.

దం॥ పరబ్రహ్మము చలించడు. ఏకము. మనసుకంటే వేగముగలది. మనసుకంటె అగ్రగామియగుటచే చక్షురాదియింద్రియములు అతనిని పొందనేరవు. అతడు స్థిరుడైయున్నను శీఘ్రగామి. మనోవాగింద్రియాదులను అతిక్రమించుచున్నాడు. వాయువు అతనియందుండి యే ప్రాణులకు సకలదేహచేష్టలను ఇచ్చుచున్నయది.

తా॥ ఒకస్థానమువిడిచి మరియొకచోటుకుపోవుట చలనము. ఆయేకమాత్రుడైన పరబ్రహ్మము సర్వత్రసమానముగా నిండియున్నాడు. అతడులేని చోటులేదు. గనుక వొక్కస్థానమువిడిచి మఱొకస్థానాంతర గమనములేదు సంభవముగాదు. అందువలననే అతడు అచలుడు. అతడు చలించలేడు. అతడు అచలుడయ్యును మనమునసుకంటె వేగముగలవాడు. మనసు అతనినిధరించనేరదు. సకలఇంద్రియములు అతనిని గ్రహించుటకు సమర్థములుకావు. శీఘ్రగాములైన మనసు మొదలగు ఇంద్రియములు అతనినిధరించడమునకు ఎంత ప్రయత్నముచేయుచున్నయవి ? అతడు స్థిరుడయ్యుండియు వాటిని నతిక్రమించి పోవుచున్నాడు. వాయువు ప్రాణులకు సకలదేహచేష్టలను ఇచ్చుచున్నది. వాయువు అభావమాయెనేని అత్యల్పకాలముననే శరీరము వికలమైపడిపోవును. గనుక వాయువుఇట్టిశక్తిని ఎవరియందుండి పొందుచున్నయదో, అతడులేకున్న అదివేరెవ్వరియందుండి, యీశక్తినిపొంది దానిచే ప్రాణిగణముల శరీరరక్షణము చేయుగలదు? గనుకనే వాయువు అతనియందుండియే సకలదేహచేష్టలనున్ను ఇచ్చుచున్నదియని చెప్పబడియెను.

మూ॥ తదేజతి తన్నైజతి తద్దూరే తద్వదన్తికే తదన్తరస్య
సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః. ॥౩౭॥

ప॥ తత్ - ఏజతి - తత్ - న - ఏజతి - తత్ - దూరే - తద్వత్ - అన్తికే - తత్ - అన్తః - అస్య - సర్వస్య - తత్ - ఉ - సర్వస్య - అస్య - బాహ్యతః.

ప్ర॥ తత్ =అది (బ్రహ్మము), ఏజతి=చలించుచున్నయది. తత్= అది, నైజతి=చలించలేదు. తత్ =అది, దూరే=దూరమునందున్నయది.

తద్వత్=అదివలెనే, అన్తికే=సమీపమందున్నయది. తత్=అది, అస్యసర్వస్య=ఈసర్వముయొక్క (జగత్తుయొక్క), అంతః=అంతరమందును, తదు=ఆబ్రహ్మమే. అస్యసర్వస్య=ఈసర్వముయొక్క, బాహ్యతః=బాహ్యమందును ఉన్నది.

దం॥ బ్రహ్మముచలించుచున్నాడు. చలించలేదు. దూరమునందున్నది. సమీపమునందున్నది. ఈసర్వమునందును అంతర్వ్యాప్తియైయున్నది. బహిర్వ్యాపియైయున్నది.

తా॥ లోకమునందు స్థానాంతరమునుపొందుటకై గమనముచేయుచున్నారు. అతడో అన్నిస్థానములయందును నిండియుండుటంజేసి, గమనప్రయోజనము ఏకకాలమునందే సిద్ధమైయున్నయది. అందువలన నతనికి చలనముకలదుయని చెప్పఁబడియె. అర్థాత్, అతడు చలనవ్యాపారసంపన్నుడైయున్నాడు. అయినను లోకులు ఎట్లు ఒకస్థానమునువిడిచి మఱియొకస్థానమునకుపోయెదరో అట్లు అతడుచలనము కాలేదు. దీనికికారణము పూర్ణరూపుడైఅతడు సర్వత్రనిండియున్నాడు. నక్షత్రములు ఎంతదూరమునందున్నవియో చూడుడు. అచ్చటనున్న అతడున్నాడు. అతడు కేవలముదూరమునందేయుండలేదు. అతడు మనసమీపమునందున్నాడు. ఇంతసమీపమున, మనలోగాయున్నాడు. మనయందఱిలోగానున్నాడు. అలాగే బయిటనున్నాడు. రాజుసింహాసనమునందుండి రాచకార్యములను సలిపేలాగున అతడును ఏకకాలమునందే అన్నిస్థానములయందును సమానరూపుడై శాశ్వతుడైయుండి, విశ్వమను సంసారమును పాలనచేయుచున్నాడు.

మూ॥ యస్తుసర్వాణి భూతాన్యాత్మన్యేవానుపశ్యతి । సర్వభూ
తేషుచాత్మానన్తతోనవిజుగుప్సతే. ॥౩౮॥

ప॥ యః - తు - సర్వాణి - భూతాని - ఆత్మని - ఏవ - అనుపశ్యతి - భూతేషు - చ - ఆత్మానం - తతః - న - విజుగుప్సతే.

ప్ర॥ యస్తు=ఎవడు, ఆత్మని=బ్రహ్మమునందు, సర్వాణిభూతాని=అన్నిభూతములను, సర్వభూతేషుచ=అన్నిభూతములయందును, ఆత్మానం=

బ్రహ్మమును, అనుపశ్యతి=చూచుచున్నాడో, (వాడు), తతః=అందువలన నవిజుగుప్సతే=నిందను చేయఁడు.

దం॥ పరబ్రహ్మమునందు సకలవస్తువులనున్ను సకలవస్తువులయందును పరబ్రహ్మమునున్ను చూచెడివాడు ఒకనియందునునిందచేయఁడు.

తా॥ పరమాత్మునియందు సకలవస్తువులునుఉన్నయవి. అతడు యావద్వస్తువులకు ఆశ్రయస్వరూపుడు. అతనినే అవలంబనముచేసి అన్నివస్తువులున్నయవి. ఎవ్వరుపరమేశ్వరుని సకల మునకును ఆశ్రయ స్వరూపుడని తెలుసుకొనియెదరో, మఱి అన్నిభూతములయందును అతడు నిండియుండుటచూచెదరో, వారు, వేఱెవరియందును, జుగుప్సయుంచరు. అతడుమనలనందఱను ఆయమృతమయపురుషుని పుత్రులనుచూచుచున్నాడు. ఒక్కరునుసర్వనియంతయైన విశ్వరక్షకునికి అవజ్ఞేయమును, త్యాజ్యమునైనవారులేరు. గనుకనే, వారెవరియందును అవజ్ఞతలేకనిందించరు. ఉత్తమాధమగుణానుసారముగా నెవరియెడల యేప్రకారముగానలుపవలయునో అట్లు అతడుచేయుచున్నాడు.

మూ॥ సపర్యగాచ్ఛుక్రమకాయమవ్రణమస్నావిరగ్ం శుద్ధమ
పాపవిద్ధమ్ । కవిర్మనీషీపరిభూఃస్వయంభూర్యాథాతథ్య
తోర్థాన్ వ్యదధాచ్ఛాశ్వతీభ్యస్సమాభ్యః. ॥౩౯॥

ప॥ సః - పర్యగాత్ - శుక్రం - అకాయం - అవ్రణం - అస్నావిరం - శుద్ధం - అపాపవిద్ధం - కవిః - మనీషీ - పరిభూః - స్వయంభూః - యథాతథ్యతః - అర్థాన్ - వ్యదధాత్ - శాశ్వతీభ్యః - సమాభ్యః.

ప్ర॥ సః=పరమాత్ముడు, పర్యగాత్=సర్వవ్యాపి. శుక్రం=శుద్ధుడు. అకాయం=అశరీరి. అవ్రణం=గాయములేనివాడు. అస్నావిరం=నరములులేనివాడు. శుద్ధం=నిర్మలుడు. అపాపవిద్ధం=పాపరహితుడు. కవిః=సర్వదర్శి. మనీషీ=మనోనాయకుడు. పరిభూః=మేలైనవాడు. స్వయంభూః=తానైయుండెడివాడు. యథాతథ్యతః=(జీవుల) సాధనానుగుణ్యముగా, అర్థాన్=ఫలమును, శాశ్వతీభ్యః=శాశ్వతములైన, సమాభ్యః=సంవత్సరములను పేరుగల ప్రజలకొఱకు, వ్యదధాత్=విభజించియిచ్చుచున్నాఁడు.

దం॥ పరమాత్ముడు సర్వవ్యాపి. శుద్ధుడు. అశరీరి. వ్రణరహితుడు. నరములులేనివాడు. నిర్మలుడు. పాపరహితుడు. సర్వదర్శి. మనోనాయకుడు. మేలైనవాడు. స్వయంభువు. జీవులకు యథోపయుక్తములైనవి యిచ్చువాడు.

తా॥ పరమాత్మ సర్వవ్యాపి. అతడు అన్నిస్థానములయందును ఉన్నాడు. అతడు నిర్మలుడు. నిష్కళంకుడు. నిర్లిప్తుడు. అతనిని ఒక్క కళంకమైనను, పీడయైనను అంటశక్యము కాదు. అతడు నిరవయవుడు. అతనికి ఒక్క అవయవమున్ను లేదు. గనుక అతడు నరములు లేనివాడు. అతనికి నరములు లేవు. అతడు వ్రణరహితుడు. అతనికి ఒక్క శారీరక పీడయును, వేదనయును లేదు. అతడు ఎట్లు శరీరవిహీనుడో తద్వత్తుగా మనోవిహీనుడు గనుక, మనోపీడలు, పాపశోకములు, ఇవియతనికి లేవు. మనమెట్లు రోగాతురులమై శోకముచే వ్యాకులితులమై పాపముచేత తపింపబడినవారలమైయున్నామో, అతడట్లు లేదు. అతనికి రోగములేదు. శోకములేదు. పాపములేదు. అతడు అవ్రణుడు. శుద్ధుడు. అపాపవిద్ధుడు. అతడు సర్వదర్శి. కవీశ్వరుడు. సౌరమండలముయొక్క పరిపాటియు గుశృంఖలయేమి? సుధాకరుడగు పూర్ణచంద్రుని రమణీయమైన శోభయేమి! జ్ఞానధర్మరూపమైన రత్నములయొక్క అపూర్వమైన మనోరమభావమేమి! సకలమున్ను, అతని ఆశ్చర్యమైన నిర్మాణము. అతడు మనోనాయకుడు. ఈమనోనాయకుడగు పరమపురుషుడు వేర్వేరుజాతి వస్తువులయొక్క మనసులయందు, భిన్నభిన్ననియమములను, సంస్థాపనచేసియున్నాడు. మఱియు అవియన్నియు సుఖముగానుండవలయునను ఉద్దేశ్యమొక్కటిచేతనే మనుజులయొక్క మనస్సు ఈసకలనియమములనున్ను స్వాధీనముగావించెను. ఈనియమములు ఆశ్చర్యము తెలుపుటచే మనుష్యుల జ్ఞానధర్మములయొక్కయున్నతితో ఆత్మోన్నతికలుగుటకొఱకు అర్హమగుచున్నది. మనుష్యుల ఆత్మ అతనియతియత్నముచేత పాలింపఁదగినధనము. అతినైపుణ్యముచేత రక్షణచేయఁబడుచున్నది. దేనిచే ఆమోహాతరంగములను, దుఃఖశోకములను, పాపతాపములను, మృత్యువువాతనుండియును దాటి, బ్రహ్మజ్ఞానమును, బ్రహ్మానందమును, పొందవచ్చునో, అట్టిధర్మనియమములన్నియు, ప్రతిష్ఠఁజేసియు

న్నాడు. అన్నిటికిని మీఁదనుండువాడు. అన్నిటికిని శ్రేష్ఠుడు. అతడు స్వయంభువు. స్వప్రకాశి. అన్నిజంతువులును అతనిచే సృష్టింపబడి వెలిఁగెడివి. అతడు చిరకాలముగా స్వయమై వెలుఁగుచున్నాడు. అతడు సర్వదాజనులకు యథోపయుక్తమైన యన్నివస్తువులనున్ను ఇచ్చుచున్నాడు. అతడు సకలకీటపతంగపిపీలికలయందును, మత్స్యకచ్ఛపకుంభీరములయందును, పశుపక్షిమనుష్యులయందును, అనంతకోటి అదృశ్యమైన సూక్ష్మజీవులయందును, జలస్థలాకాశవివరగహ్వరములయందును పరిపూర్ణుడు. అతడు వానికన్నిటికిని తాముతాము గోరెడి అన్నపానాదులైన వివిధభోగసామగ్రిలను యథోపయుక్తముగా న్యాయముగా బహుకాలమునకు విధించి యున్నాడు. అవివానిని పొందియిచ్చటికి నచ్చటికి సుఖముగా సంచారము చేయుచున్నయవి.

షష్ఠోధ్యాయము.

మూ॥ తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ। బ్రహ్మ విదాప్నోతి పరం ॥౪౧॥

ప॥ తపసా - బ్రహ్మ - విజిజ్ఞాసస్వ - బ్రహ్మవిత్ - ఆప్నోతి - పరమ్

ప్ర॥ తపసా = మనోతపముచేత, బ్రహ్మ = బ్రహ్మమును, విజిజ్ఞాసస్వ = విశేషముగా తెలిసికొనుటకు కోరుమా. బ్రహ్మవిత్ = బ్రహ్మమును తెలిసికొన్నవాడు, పరం = బ్రహ్మమును, ఆప్నోతి = పొందుచున్నాడు.

దం॥ మనోతపముచేత బ్రహ్మమును తెలిసికొనుటకు కోరుమా! బ్రహ్మమును తెలిసికొన్నవాడు బ్రహ్మమును పొందుచున్నాడు.

తా॥ మనసును ఇతర విషయములయందు ప్రవర్తింపఁజేయక బ్రహ్మజ్ఞానలాభార్థమై మరల మరల బ్రహ్మవిషయమై ఆలోచన చేయవలయును. మఱియు శాంతసమాహితులై లోచూపుచే అతని సత్యసుందర మంగళభావమును ఎఱుఁగవలయును. అట్లు అతడు లభించెనేని మన యభీష్టము సిద్ధియాయెను. లోపలనున్ను బైటనున్ను సర్వత్రసమానరూపముగా నిండియుండెడి పరబ్రహ్మమును పొందునిమిత్తమై స్థానాంతరగమనము చేయవలసినది లేదు. అతనిని పొందుట అనగా అతనిని సాక్షాత్తుగా ఎఱుఁగుట. మను

ష్యలోకమునందే అతనిని ఎఱుగ నారంభించవలసినది. అయినను, అతనిని ఎఱుగుట అనంతకాలమునందును అశక్యము గాదు. ఈలోకమువిడిచిలోకాంతరమునందును అతనిసెంతమాత్రము ఎఱిఁగెదమో అంతను ఉత్కృష్టమైన పవిత్ర బ్రహ్మానందమునుపొంది కృతార్థులమగుదుము.

మూ॥ సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మాయో వేదనిహితంగుహాయాం
పరమేవ్యోమన్ । సోశ్నుతేసర్వాన్కామాన్సహ బ్రహ్మ
ణావిపశ్చితా. ॥౪౧॥

ప॥ సత్యం - జ్ఞానం-అనన్తమ్ - బ్రహ్మ-యః-వేద - నిహితం - గుహాయాం - పరమే - వ్యోమన్ - సః - అశ్నుతే - సర్వాన్ - కామాన్ - సహ - బ్రహ్మణా- విపశ్చితా.

ప్ర॥ సత్యం = సత్యస్వరూపుడును, జ్ఞానం = జ్ఞానస్వరూపుడును, అనన్తం=అంతములేనివాడునైన, బ్రహ్మ = బ్రహ్మమును, యః = ఎవ్వడు, పరమేవ్యోమన్=శ్రేష్ఠమైన దేహాకాశమునందలి, గుహాయాం=బుద్ధియందు, నిహితం=ఉండునట్టు, వేద=తెలిసికొనుచున్నాడో, సః=వాడు, విపశ్చితా=సర్వజ్ఞుడయిన, బ్రహ్మణాసహ=బ్రహ్మముతోకూడా, సర్వాన్కామాన్=సమస్తభోగములను, అశ్నుతే=అనుభవించుచున్నాడు.

దం॥ సత్యజ్ఞానస్వరూపుడైన అంతములేని బ్రహ్మమును శ్రేష్ఠమయిన తన దేహాకాశములో బుద్ధియందుండునట్లు ఎవడు తెలిసికొనునో వాడు సమస్తభోగములనుసర్వజ్ఞుడయిన బ్రహ్మముతోఁగూడఅనుభవించుచున్నాడు.

తా॥ పరమేశ్వరుడే సత్యమునకు మూలము. తక్కిన అన్నిసత్యములును అతనియందుండే వచ్చినవి. అతనియొక్క ఆధారమునందే యుంచున్నవి. అతడు ఆదిసత్యము. అనాదిసత్యము. అతడు సత్యమునకు సత్యము పరమ సత్యము. నిశ్చయసత్యము. సనాతనుడు. ఎవ్వాడుతన్నుతానెఱుగడో వాడే జడపదార్థము. మఱియేది తన్నుతానెఱుగునో అదే జ్ఞానపదార్థము. మృత్తికా ప్రస్తర ధాతు వృక్ష ప్రభృతులు ఎందుచేత తమ్ముతామెఱుగవో ఈ హేతువువలననే అవియన్నియు జడపదార్థములు. తక్కిన జీవాత్మ పరమా

త్మలు తమ్మును అన్యములను ఎఱుఁగఁగలవు. ఈ హేతువుచేత ఇవి జ్ఞానపదార్థములు. అయినను వీటిమధ్య స్వప్రకాశమగు పరమాత్మయొక్క యపరిమేయ స్వాభావికజ్ఞానముతో జీవాత్మయొక్క పరిమిత క్షుద్రమానసికజ్ఞానము సమానము కానేరదు. పరిమిత జీవాత్మకు జ్ఞానమున్నయది. అజ్ఞానమున్నయది. భ్రమప్రమాద మోహములున్నయవి. అయితే మహాత్ముడగు పరమాత్మయందు భ్రమాది మోహములులేవు. అజ్ఞానమున్ను లేదు. అతడు శుద్ధబుద్ధ ముక్త స్వభావుడు. అతడు జ్ఞానమునందు పరిపూర్ణుడు. అతడు యథోపయుక్తముగ అన్నివస్తువులయందును వాటివాటికి తమ తమ గుణభావములను నియోజనము చేయుచున్నాడు. మఱియు వాటియొక్క నిగూఢ తత్త్వముల న్నియు చక్కగా ఎఱిఁగియున్నాడు. గనుక ఒక్కడే అయిన అతఁడే కేవలజ్ఞానస్వరూపుడు. జీవాత్మలయొక్క జ్ఞానముఅతని జ్ఞానముయొక్క కాంతి మాత్రమే. అతడు అనంతస్వరూపుడు. జ్ఞానము నందంత్యరహితుడు. శక్తియందును అంత్యములేదు. మంగళభావము అనంతము. కాలదేశములయందును అనంతుడు. ఎవ్వడు ఈ సత్యజ్ఞానానంత స్వరూపుడయిన బ్రహ్మమును అతిసమీపమున తనఆత్మయందు సాక్షాత్తుగా నెఱుఁగునో, మఱియు నతనియిచ్ఛతో తన యిచ్ఛను చేర్చునో, వాడు, అతనితో సకలభోగములను అనుభవించును. గనుకనే ఆప్తకాముడు అని చెప్పఁబడుచున్నాడు. పరమపితయగు పరమేశ్వరుడు ఏప్రకారము ఉదారదృష్టిచే జగత్తును చూచుచున్నాడో, మఱియు క్షుద్రతమమైన కీటక పర్యంతము అన్నియునుచక్కగా నుండవలయునని తలఁచుచున్నాడో, అదేప్రకారము వాడున్ను చూచునున్న ఇచ్ఛనున్ను అనుసరించి చేయుచున్నాడు. ఏది యేదిపరమేశ్వరుని ఇచ్ఛయో దానిదానినే వాడు కోరుచున్నాడు. అదియే వానికార్యము. పరమేశ్వరుని యిచ్ఛ అవశ్యము జరుగుచున్నయది. అందువలన వానికోరికయు సిద్ధమగును. గనుక వాడుపరమేశ్వరునితో సకలభోగములను అనుభవించుచున్నాడు. మఱియువాడు కామిత ఫలప్రాప్తుడై ఈశ్వరునికి సహచరానుచరుడై అతని విశుద్ధ సహవాసముచే తృప్తినొందిన వాడఁగుచున్నాఁడు.

మూ॥ యఃసర్వజ్ఞః సర్వవిత్ యస్యైషమహిమాభువిదివ్యే।
తద్విజ్ఞానేన పరిపశ్యన్తిధీరా ఆనన్దరూపమమృతం య
ద్విభాతి. ॥౪౨॥

ప॥ యః - సర్వజ్ఞః - సర్వవిత్ - యస్య - ఏషః - మహిమా - భువి - దివ్యే - తత్ - విజ్ఞానేన - పరిపశ్యన్తి - ధీరాః - ఆనన్దరూపమ్ - అమృతం - యత్ - విభాతి.

ప్ర॥ యః=ఎవ్వడు, సర్వజ్ఞః=సర్వజ్ఞుడో, సర్వవిత్=సర్వవిదుడో, భువి=భూలోకమందును, దివ్యే=జ్యోతిర్మండలమునందును ఉండెడి, ఏషః మహిమా=ఈసామర్థ్యము, యస్య=ఎవ్వనిదో, యత్=ఏది, ఆనందరూపం=ఆనందస్వరూపమో, అమృతం=అమృతస్వరూపమో, యత్=ఏది, విభాతి=సర్వత్ర ప్రకాశించుచున్నయదో, తత్=దాన్ని(బ్రహ్మమును), విజ్ఞానేన=విశిష్టమైన జ్ఞానముచేత, ధీరాః=వివేకులు, పరిపశ్యన్తి=సర్వత్ర దర్శనము చేయుచున్నారు.

దం॥ ఎవడుసర్వజ్ఞుడో, సర్వవిదుడో, ద్యులోక భూలోకములయం దుండెడి యీమహిమ యెవ్వనిదో, ఎవ్వడు ఆనందామృతస్వరూపుడో, ఎవ్వడు సర్వత్ర ప్రకాశించువాడో, ఆబ్రహ్మమును, ధీరులువిశిష్టమైన జ్ఞానము చే సర్వత్రదర్శనము చేసెదరు.

తా॥ అతడుసర్వజ్ఞుడు.సర్వవిదుడు. అన్నిటియొక్క యథార్థతత్వము ను వాస్తవముగా తెలిసికొనుచున్నాడు. మఱియు మనమే పదార్థమును ఏవిధముగ ప్రత్యక్షము చేసికొనుచున్నామో దానినిన్ని అతడు తెలిసికొను చున్నాడు. పైనఉండెడి అనంతకోటి నక్షత్రలోకములున్ను ఇచ్చట ఉం డెడి ఈ ఆశ్చర్యకరమైన భూలోకమున్ను; ఈలోకమందును ద్యులోక మందును అతనిమహిమే. అతడు సర్వత్ర ఆనందరూపుడు. అమృతరూపు డునై ప్రకాశించుచున్నాడు. ధీరులు, అతనిని సముద్రతరంగములయందును, నదీ ప్రవాహములయందును, సూర్యప్రకాశమునందును, చంద్రుని సౌందర్య మునందును, మనుష్యుని ముఖవర్చస్సునందును, పతివ్రతలైనసతులయొక్క

పవిత్రమైన ప్రేమయందును, అంతర్బాహ్యములయందును, జ్ఞానచక్షువుచే సర్వత్ర దర్శనము చేయుచున్నారు.

మూ॥ హిరణ్మయేపరేకోశేవిరజం బ్రహ్మనిష్కళం । తచ్ఛు
భ్రంజ్యోతిషాం జ్యోతిస్తద్యదాత్మవిదోవిదుః. ॥౪౩॥

ప॥ హిరణ్మయే - పరే - కోశే - విరజం - బ్రహ్మ - నిష్కళం - తత్ - శుభ్రం - జ్యోతిషాం - జ్యోతిః - తత్ - యత్ - ఆత్మవిదః - విదుః.

ప్ర॥ ఆత్మవిదః=బ్రహ్మవేత్తలు, యత్=ఏది, విరజం=నిర్మలమైన దో, బ్రహ్మ=మహత్తైనదో, నిష్కళం=అవయవములులేని, తత్=ఆ, శుభ్రం=శుద్ధమును, జ్యోతిషాం=జ్యోతులకు, జ్యోతిః=జ్యోతియైన, తత్=దాన్ని (బ్రహ్మమును), హిరణ్మయే=జ్ఞానమయమైన, పరే=శ్రేష్ఠమైన, కోశే=తమ ఆత్మయందు, విదుః=ఎఱిగెదరు.

దం॥ నిర్మలుడును నిరవయవుడును శుద్ధుడును జ్యోతులకుజ్యోతి యునైన పరబ్రహ్మమును బ్రహ్మవిదులు శ్రేష్ఠమైన జ్ఞానమయమైన ఆత్మ యందు తెలిసికొనియెదరు.

తా॥ జ్ఞానజ్యోతిచే ఉజ్జ్వలమైన ధర్మభూషణముచే భూషితమై యుండెడి ఆత్మలయందు అతడు చక్కగా ప్రకాశించుచున్నాడు. ఈనిమి త్తముచేతనే మనఆత్మ పరమాత్మకు శ్రేష్ఠకోశము. అతడునిర్మలుడు. శుద్ధుడు. అతడు జ్యోతులకుజ్యోతి. ఆత్మజ్యోతి. అతడు జ్ఞానజ్యోతి. పరబ్రహ్మము. ఆజ్యోతికి రూపములేదు. అవయవములు లేవు. బ్రహ్మజ్ఞానులు జ్ఞానదృష్టిచే తమ ఆత్మలయందు ఆసత్యజ్యోతిని తెలిసికొనుచున్నారు.

మూ॥ నతత్రసూర్యోభాతిన చన్ద్రతారకంనేమా విద్యుతో
భాన్తి కుతోయమగ్నిః। తమేవభాన్తమనుభాతి సర్వం
తస్యభాసా సర్వమిదంవిభాతి. ॥౪౪॥

ప॥ న - తత్ర - సూర్యః - భాతి - న - చన్ద్రతారకం - న - ఇమాః - విద్యుతః - భాన్తి - కుతః - అయం - అగ్నిః - తం - ఏవ - భాన్తం - అనుభాతి - సర్వం - తస్య - భాసా - సర్వం - ఇదం - విభాతి.

ప్ర॥ తత్ర=అచ్చట, (బ్రహ్మమునందు), సూర్యః = సూర్యుడు, నభాతి=ప్రకాశించ నేరడు. నచన్ద్రతారకం=చందురుడును నక్షత్రములు (వల్ల నున్న) కాదు. ఇమాః=ఈ,విద్యుతః=మెఱుపులు=నభాన్తి, ప్రకాశించవు. అయం=ఈ, అగ్నిః=అగ్ని, కుతః=ఎక్కడ! సర్వం=అన్నియు (జగత్తు), భాన్తం=దీప్యమానుడైన, తమేవ=ఆ ఈశ్వరునిగూర్చియే, అనుభాతి=అను సరించి ప్రకాశించుచున్నయది. తస్య=అతనియొక్క, భాసా=కాంతిచేత, సర్వమిదం = ఇదియంతయు, విభాతి—ప్రకాశించుచున్నయది.

తా॥ సూర్యుడు బ్రహ్మమును ప్రకాశింపచేయ నేరడు. చంద్రతారల వలన కాదు. ఈ మెఱుపులు ప్రకాశింపచేయనేరవు. ఈఅగ్నియెక్కడ? దీప్యమానుడైన యతనికి వెనుక నీజగత్సర్వము ప్రకాశించుచున్నది. అతని ప్రకాశముచే ఇవియన్నియుప్రకాశించుచున్నయవి. సూర్యచందురులయొక్క కాంతి పరమాత్ముని ప్రకాశింపచేయనేరదు. మనయొక్క ఆత్మజ్యోతియందు లోచూపుచే అతడు ప్రకాశితమగుచున్నాడు. ఈ జగత్సర్వమును దీప్యమా నుడైన పరమేశ్వరుని ప్రకాశముచే ప్రకాశితమై వెలుగుచున్నయది. ఇది యతనినివిడిచి ప్రత్యేకమాయె నేని నాశమగును.

మూ॥ ప్రాణోహ్యేషయః సర్వభూతైర్విభాతి విజానన్ విద్వా
న్భవతేనాతివాదీ। ఆత్మక్రీడఆత్మరతిః క్రియావానేష బ్రహ్మా
విదాంవరిష్ఠః. ॥౪౫॥

ప॥ ప్రాణః - హి - ఏషః - యః - సర్వభూతైః- విభాతి - విజా నన్ - విద్వాన్ - భవతే - న-అతివాదీ - ఆత్మక్రీడః - ఆత్మరతిః - క్రియా వాన్ - ఏషః - బ్రహ్మావిదాం - వరిష్ఠః.

ప్ర॥ యః = ఎవ్వడు, సర్వభూతైః = సర్వభూతములలో సమస్త వస్తువులయందునున్నవాడై, విభాతి=ప్రకాశించుచున్నాడో, ఏషః=ఇతడు (పరమేశ్వరుడు), ప్రాణః=జీవమనియు, విజానన్=తెలిసికొన్న, విద్వాన్ =విద్వాంసుడు, అతివాదీ = (బ్రహ్మమును) అతిక్రమించిమాటలాడువాడు, నభవతే=కా నేరడు. ఆత్మక్రీడః=పరమాత్మయందే క్రీడగలవాడుగానున్న, ఆత్మరతిః=పరమాత్మయందే భోగముగలవాడుగానున్న, క్రియావాన్=సుకర్మ శీలుడున్నఅగు, ఏషః=ఈ బ్రహ్మవిదుడు, బ్రహ్మావిదాం = బ్రహ్మవిదులలో, వరిష్ఠః=శ్రేష్ఠుడు.

దం॥ సర్వభూతములయందును ప్రకాశించెడిప్రాణస్వరూపుడగు పర మేశ్వరుని తెలిసికొన్న బ్రహ్మవిదులు బ్రహ్మమును అతిక్రమించినవాదములు చేయరు. పరమాత్మనే క్రీడారతునిగాభావించి సుకర్మశీలురునైననవారు బ్రహ్మవిదులలో అతిశ్రేష్ఠులు.

తా॥ సర్వమునకున్ను సృష్టికర్తయై సర్వాశ్రయుడైన పరబ్రహ్మము. లేకున్న ఒకటిన్నికలుగదు. ఒక్కటిన్నిఉండదు. ఇతడు అన్నిటికిన్ని ప్రాణస్వరూపి. చలించెడి చంద్రసూర్యులేమి? తేజోయుక్తములైన వృక్షలత లేమి? బలముగలపశుపక్షులేమి? అన్నిటికిని కారణస్వరూపుడును, అన్నిటికిని ఆశ్రయస్వరూపుడును అగును. అన్నిటికిన్ని ప్రాణస్వరూపుడుగా సర్వ భూతములయందును అతడు ప్రకాశించుచున్నాడు. బ్రహ్మజ్ఞుడైనవాడు పర మేశ్వరుడే తనపరమబంధువని తెలిసికొనుచున్నాడు ; వాడు ప్రియుడైన ఆమి త్రునిగుణకీర్తనము చేసికదా, ఎడతెగని ఆనందమును పొందుచున్నాడు. కేవల ము అతనివిషయమైమాటలాడుటనందే వానికి అత్యంతప్రీతికలుగుచున్న యది. కేవలము అతనివిషయమై ప్రసంగము చేయుటయందే సదా వానిమ నసును ప్రవర్తింపజేయుచు, అతని స్వరూపచింతనము చేయునెడల వానికి ఎట్టి ఆనందము కలుగుచున్నయదో, అది వేరొక్కటియందున్ను కలుగదు బ్రహ్మజ్ఞులైనవారలు పరమేశ్వరుడు తమకు శ్రేష్ఠమైనతండ్రియనియు, పరమ పూజనీయుడనియు, తెలిసికొనియున్నారు. వారి యాజ్ఞాపాలన చేయుటయే కర్తవ్యము. దానికన్యమైన వేరొక్కటియు కర్తవ్యముగాదు. గనుకనే అతని మంగళాభిప్రాయమును అవగాహము చేసికొనుటకై సదా యత్నము చేయు చున్నారు. ఏమాటలచే అతనిమంగళస్వరూపము ప్రకాశమగునో, అతని శుభాభిప్రాయముబోధపడునో, అట్టిచర్చ చేయుచున్నారు. అట్టిశిక్షనుపొందు చున్నారు. మఱియు అట్టిఉపదేశములనిచ్చుచున్నారు. వారు అతనినినతి క్రమించిన వొక్కమాటనున్ను మాట్లాడరు. పరమేశ్వరునియందు వారికి సం పూర్ణానురాగము. మఱియు అతనియందేవారికి నిత్యానందము. అందువలననే జ్ఞానియగువాడు పరమాత్మయందుక్రీడించుచున్నాడు. పరమాత్మయందు రమిం చుచున్నాడుఅని చెప్పబడినది. మఱియునెవ్వరు కేవలం అతనియందుప్రీతిచేయు

చు. వీరిమధ్య, యెవ్వరు అతనియభిప్రాయావగతులై యూరకయుండక అతనియభిప్రాయానుసారముగా నతనిప్రియకార్యములను సాధనచేయుటయందు ప్రవర్తించుచు, సుకర్మయత్నశీలురయ్యెదరో, వారే సర్వశ్రేష్ఠులు. మనలో అతని విషయమైయెవరికిఎంత అనురాగముకలుగునో, మఱియు అతనిఅభిప్రాయములో ఒప్పినకార్యములనుచేయుటకు యెవరు యెంతయత్నముచేసెదరో, అంతకువారికి శ్రేష్ఠతకలుగుచున్నయది. అంతకువారిమనుష్యజన్మము సార్థకమగుచున్నయది. ఇదియే మనకార్యము. ఇదియేమనలక్ష్యము.

మూ॥ బృహచ్చతద్దివ్యమచిన్త్యరూపం సూక్ష్మాచ్చతత్సూక్ష్మ
తరంవిభాతి। దూరాత్సుదూరేతదిహాన్తికేచపశ్యత్స్వి
హైవనిహితంగుహాయామ్. ॥౪౬॥

ప॥ బృహత్ - చ - తత్ - దివ్యం - అచిన్త్యరూపం - సూక్ష్మాత్ - చ - తత్ - సూక్ష్మతరం - విభాతి - దూరాత్ - సుదూరే - తత్ - ఇహ - అన్తికేచ - పశ్యత్సు - ఇహ - ఏవ - నిహితం - గుహాయామ్.

ప్ర॥ తత్=అది (బ్రహ్మము), బృహత్=మహత్తైనది. దివ్యం=స్వప్రకాశమైనది. అచిన్త్యరూపం = చింతించగూడని రూపముగలది. తత్ = అది (బ్రహ్మము,) సూక్ష్మాత్ చ=సూక్ష్మమునకంటె, సూక్ష్మతరం=అతిసూక్ష్మముగా, విభాతి=ప్రకాశించుచున్నయది. తత్=అది (బ్రహ్మము), దూరాత్=దూరమునకంటె, సుదూరే =అతిదూరమునందును, ఇహ=ఇచ్చట, అన్తికేచ = సమీపమునందును, పశ్యత్సు = చేతనవస్తువులయందును, గుహాయాం=ఆత్మయందును, ఇహఏవ=ఇచ్చటనే, నిహితం=ఉన్నయది.

దం॥ అతడుమహత్తు. స్వప్రకాశి. ఇంద్రియాగోచరస్వరూపి. సూక్ష్మమునకంటె నతిసూక్ష్మముగా ప్రవర్తించువాడు. దూరముకంటె దూరముగానుండువాడు. సమీపముగా నుండువాడు. ఇచ్చటనే చేతనవస్తువులయొక్క ఆత్మలయందుండువాడు.

తా॥ అతడుబృహత్తు. అతడుమహత్తు. అతనివద్ద వేఱు బృహత్తైనది కించిత్తైనను లేదు. మహత్తైనది యొక్కటియును లేదు. ఆదివ్యమానుడైన పరమేశ్వ

రుడు సర్వత్రప్రకాశించుచున్నాడు. అతనిస్వరూపము అచింతనీయము. అతడు సూక్ష్మమునకంటెనున్న సూక్ష్మము. అతడు అతిదూరముననుండెడి నక్షత్రములకంటె దూరమునందున్నాడు. మఱియు నతడు సమీపమునందున్నాడు. అతడు మన అందఱియొక్క యాత్మలలోపలనున్న స్థితుడైయున్నాడు. అతడు సాక్షిరూపముగా సర్వత్ర ప్రకాశించుచున్నాడు.

మూ॥ నచక్షుషాగృహ్యతే నాపివాచానాన్యైర్దేవైస్తపసాక
ర్మణావా। జ్ఞానప్రసాదేన విశుద్ధసత్వస్తతస్తుతంపశ్య
తే నిష్కళంధ్యాయమానః. ॥౪౭॥

ప॥ న-చక్షుషా-గృహ్యతే - న-అపి-వాచా - న-అన్యైః - దేవైః - తపసా - కర్మణా - వా - జ్ఞాన ప్రసాదేన - విశుద్ధసత్వః - తతః - తు - తం - పశ్యతే - నిష్కలం - ధ్యాయమానః.

ప్ర॥ (పరమేశ్వరుఁడు) చక్షుషా=నేత్రముచేత, నగృహ్యతే=గ్రహింపఁబడడు. నాపివాచా = వాక్కుచేతనయినను లేదు. అన్యైః=అన్యములైన, దేవైః=ఇంద్రియములచేతగాని, తపసా=తపసుచేతగాని, కర్మణా వా=యజ్ఞాదికర్మములచేతగాని, న=లేదు. తతః=దానివలన, నిష్కలం=అవయవవర్జితుడైన, తంతు=వానిని (ఈశ్వరుని), జ్ఞానప్రసాదేన=జ్ఞానముయొక్క అనుగ్రహముచేత, విశుద్ధసత్వః=పరిశుద్ధాంతఃకరణకలిగినవాడు, ధ్యాయమానః=ధ్యానముచేయుచు, పశ్యతే=దర్శనము చేయుచున్నాడు.

దం॥ పరమేశ్వరుఁడు నేత్రములు, వాక్కు, ఇతరయింద్రియములు మొదలయినవాటిచే గ్రహింపఁబడడు. అతడు తపోయాగాదులచేతనున్న పొందనలవికానివాడు. పరిశుద్ధమైన మనస్సుగలవాడు, జ్ఞానప్రసాదముచే ధ్యానించుచుఅతనిని దర్శనముచేయుచున్నాడు.

తా॥ జ్ఞానాలోచనచేతను ధర్మానుష్ఠానముచేతను చిత్తము శుద్ధమయ్యేనేని, అతనిని తమతమ మనస్సులయందే సాక్షాత్తుగా పొందనగును. యాగయజ్ఞవ్రతానుష్ఠానములచే, అనగా, అశనములేకుండుట, అగ్ని మొదలయినవాటిని పూజించుట మొదలయిన తపస్సులుచేయుటచే అతనిని పొందఁగూడ

డు. ఈమార్గములన్నియు అతనిని పొందెడి మార్గములు కావు. జ్ఞానరూపమైనమార్గమే యతనిమార్గము.

సప్తమోధ్యాయము.

మూ॥ తమీశ్వరాణాంపరమం మహేశ్వరం తందేవతానాంపరమఞ్చదైవతం । పతింపతీనామ్పరమ మ్పరస్తాత్ విదామదేవం భువనేశమీడ్యం. ॥౪౮॥

ప॥ తం - ఈశ్వరాణాం - పరమం - మహేశ్వరం - తం - దేవతానాం - పరమం - చ - దైవతం - పతిం - పతీనాం - పరమం - పరస్తాత్ - విదామ - దేవం - భువనేశం - ఈడ్యమ్.

ప్ర॥ ఈశ్వరాణాం=ఈశ్వరులలో, పరమం=శ్రేష్ఠమగు, మహేశ్వరం=మహేశ్వరుడగు, తం=అతనిని (బ్రహ్మమును), దేవతానాం = దేవతలలో, పరమఞ్చ=శ్రేష్ఠమగు, దైవతం=దేవతను, పతీనాం = ప్రజాపతులకు, పతిం=పతిని, పరస్తాత్పరమం=పరాత్పరుని, దేవం=దీప్యమానుని, భువనేశం=లోకేశుని, ఈడ్యం=స్తవనియ్యుని, విదామ=మేమెఱుగుదుము.

దం॥ ఈశ్వరులలో శ్రేష్ఠమైన మహేశ్వరుడును, దేవతలలో శ్రేష్ఠమయిన దేవతయును, ప్రజాపతులకు పతియును, పరాత్పరుఁడును దీప్యమానుడును, స్తవనీయుడునైన, లోకేశుని మేమెఱుఁగుదుము.

తా॥ అతడు బ్రహ్మాండమునకు అధిపతి. రాజాధిరాజు. అన్నిటికిని ఈశ్వరుడు. అతనియైశ్వర్యమునకుహద్దులేదు. జగత్తునందెవరెవరికి ఎంతెంతయైశ్వర్యమున్నదో, అంతయు నతనియైశ్వర్యమే. ఐశ్వర్యములుపొందినప్రభువులెందరున్నారో, వారలందరికిని అతడుప్రభువు. అందరికిని అతడుమహేశ్వరుడు. అతడు ఈపృథివియొక్కరాజ్యేశ్వరులకును ఈశ్వరుడు. మఱియు నీభూలోకమునకంటె శ్రేష్ఠమైన వేఱులోకములయందు నివాసులగు దేవతలకును ఈశ్వరుడు. జగత్తుయొక్క యేభాగమునందు ఏలోకమునఁదు మ

నుష్యులకంటె జ్ఞానధర్మప్రీతులయందున్నతమును ఉత్కృష్టతరమునైనట్టి జీవులెందఱుకలరో వారు అందఱు దేవశబ్దవాచ్యులు. అట్టిదేవతలకును అతడు శ్రేష్ఠమైనదేవత. విశేషమైనపూజనీయుడు. మఱియునియంత. అతడు సమస్తప్రతిపాలకులకును ప్రతిపాలకుడు, అతడుశ్రేష్ఠులకు శ్రేష్ఠుడు. అతనికంటె శ్రేష్ఠులు వేరొకరున్నలేరు. అతడుమనకుసేవనీయుడు. అతడుమనకు స్తవనీయుడు. అతడుమనకు అతిశ్రద్ధచేయఁదగినవాడు. పరమపూజనీయుడునైయున్నాడు.

మూ॥ నతస్యకార్యంకరణఞ్చ విద్యతే నతత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే । పరాస్యశక్తిర్వివిధైవశ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియాచ. ॥౪౯॥

ప॥ న - తస్య - కార్యం - కరణం - చ - విద్యతే - న - తత్సమః - చ - అభ్యధికః - చ - దృశ్యతే - పరా - అస్య - శక్తిః - వివిధా - ఏవ - శ్రూయతే - స్వాభావికీ - జ్ఞానబలక్రియా - చ.

ప్ర॥ తస్య=అతనికి, కార్యం=శరీరమును, కరణఞ్చ=చక్షురాది యింద్రియములును, నవిద్యతే=లేవు. తత్సమః=తత్=అతనికి, సమశ్చ=తుల్యుడును, అభ్యధికశ్చ=శ్రేష్ఠుడును, నదృశ్యతే=కనఁబడడు. అస్య=అతనియొక్క, పరా=శ్రేష్ఠమయిన, శక్తిః=శక్తి, వివిధైవ=అనేకవిధముగానే, శ్రూయతే=వినఁబడుచున్నది. తస్య=అతనియొక్క, జ్ఞానబలక్రియాచ = జ్ఞానబలములయొక్కక్రియయును, స్వాభావికీ=స్వభావసిద్ధమయినది.

తా॥ అతనికిశరీరమును చక్షురాదియింద్రియములును లేవు. అతనికి సమానుడును శ్రేష్ఠుడును కనుపడలేదు. అతనియొక్క శ్రేష్ఠమయిన శక్తియేవిచిత్రముగా వినఁబడుచున్నది. అతనిజ్ఞానబలక్రియలు స్వభావసిద్ధమయినది. శరీరము ఒక్కయంత్రవిశేషము. ఒక్కకార్యవిశేషము. పరమేశ్వరునికి శరీరరూపమైనయంత్రములేదు. అతడు ఏశరీరరూపమైనయంత్రమునకును అధీనుఁడుకాడు. అతడు ఎవనియొక్కకార్యమున్ను కాడు. సమస్తమును అతనికార్యమే. అతడుఒక్కడే కారణస్వరూపుడు. అతనికిశరీరములేదు. ఇంద్రియములులేవు. అట్లుండియు అతడుఅన్నిటినిన్ని చూచుచున్నాడు. అన్నిటి

నియోజింపుచున్నాడు. అతడొక్కడే అన్నిటికంటె శ్రేష్ఠుడు. అతనికి యొక్కటియైనను సమానము కాదు. అతనికంటె యొక్కటియైనను శ్రేష్ఠము కాదు. అతడు ఈ సకలమునకును సృష్టికర్త. ఈవస్తువులన్నియు అతనిచే సృష్టింపబడెను. అతడు ఈవిశ్వరూపమగు మహారాజ్యమునకు రాజు. అందఱును అతని ప్రజలు. అతడు మనయొక్క పరమపిత. మనమందఱును అతని సంతానములు. అతడు మనయొక్క ప్రభువు. మనమందఱము నతనియొక్క ఆజ్ఞాధీనులమైన భృత్యులము. అన్నియు నతని నియమాధీనములు. అతని నియమానుసారముగానే ఉత్పన్నములగుచున్నవి. అతని నియమానుసారముగానే భగ్నములగుచున్నవి. నభోమండలపర్యవేక్షణకారియగు జ్యోతిర్వేత్తయేమి. శారీరకనియమనిరూపకుడగు శారీరవిధానవేత్తయేమి. భౌతికపదార్థతత్వనిర్ణయకులగు పదార్థవిద్యావిశారదులైన పండితులేమి. ఆత్మవిషయమై సూక్ష్మదృష్టిగలసుధీగణములేమి. అందఱును ఆశ్చర్యమైన అతని అచింత్యశక్తినే కీర్తనము చేసెదరు. వారందఱి వద్దనుండియే వారిమహీయమైన శక్తియొక్క వర్ణనవిస్తృతమై సర్వత్ర వినఁబడుచున్నది. మనమెటు ఇంద్రియములమూలముగా ప్రత్యక్షము చేసికొని అల్పాల్పముగా బుద్ధియుక్తులపరంపరాక్రమమున ఒకొక్కవిషయముగా వివేచన చేసెదమో అతని జ్ఞానక్రియ అట్టిది కాదు. మనమెట్లు యీశరీరము యొక్క మాంసపేశీమూలకముగా బలమును చూపెదమో అతని బలక్రియ యట్టిది కాదు. అతడు స్వభావముగానే ఆత్మయొక్క ప్రభావముచేత సమస్తమును తెలిసికొనుచున్నాడు. మఱియు కేవలము తనయొక్క ఒక్కయిచ్ఛాబలముచేతనే తనమంగళాభిప్రాయమును జరుగునట్టు చేయుచున్నాడు. ఒక్కవిషయమును తెలిసికొనుటకు నతనికి ఇంద్రియాదులు అపేక్షలేదు. అతని స్వశక్తిని నలుపుటకు వేరొక్కయుపకరణములును యతనికావశ్యము కాదు. అతని జ్ఞానబలక్రియలు స్వభావసిద్ధములు. అసంఖ్యాకములైన యీజీవులన్నిటికి నెవరివల్ల యీవిశిష్టజ్ఞానము కలుగుచున్నయది ? వారిజ్ఞానము ఏమాశ్చర్యము ! మరియు ఎవరివలన యీసకలవస్తువులును సృష్టియై తమతమశక్తులను పొందుచున్నవి? అతని శక్తియెంత గొప్పది!

మూ॥ నతస్యకశ్చిత్పతిరస్తిలోకేనచేశితా నైవచతస్యలిఙ్గం ।
సకారణంకరణాధిపాధిపోనచాస్యకశ్చిజ్జనితానచాధిపః॥

ప॥ న - తస్య - కశ్చిత్ - పతిః - అస్తి - లోకే - న - చ - ఈశితా - న - ఏవ - చ - తస్య - లిఙ్గం - సః - కారణం - కరణాధిపాధిపః - న - చ - అస్య - కః - చిత్ - జనితా - న - చ - అధిపః. ॥౫౦॥

ప్ర॥ లోకే=లోకమునందు, తస్య=అతనికి, కశ్చిత్=ఒక, పతిః=పతి, నాస్తి=లేడు. ఈశితా=నియన్త, నచ=లేడు. తస్య=అతనికి, లిఙ్గమేవచ=అవయవమును, న=లేదు. సః=అతడు, కారణం=సకలమునకును కారణుఁడు. కరణాధిపాధిపః=మనసునకు అధిపుడు. అస్య=ఇతనికి, కశ్చిత్=ఒకానొక, జనితా=జనకుడును, అధిపశ్చ=అధిపుడును, న=లేడు.

తా॥ అతనికీలోకమునందు యజమానుడుగాని, ఏలువాడుగాని, ఒక్కరును లేరు. అతనికి అవయవములు లేవు. అతడు సకలకారణుడు. మనోనాయకుడు. అతనికి ఒక్కడును జనకుడుగాని అధిపుడుగాని లేడు. అతడు నిత్యుడు. నిరవయవుడు. స్వతంత్రుడు. జన్మరహితుడు. మహాత్మ.

మూ॥ ఏషదేవోవిశ్వకర్మాసదా జనానాంహృదయేసన్నివిష్టః ।
హృదామనీషా మనసాభిక్లృప్తోయ ఏతద్విదురమృతా
స్తేభవన్తి. ॥౫౧॥

ప॥ ఏషః - దేవః - విశ్వకర్మా - మహాత్మా - సదా - జనానాం - హృదయే - సన్నివిష్టః - హృదా - మనీషా - మనసా - అభిక్లృప్తః - యే - ఏతత్ - విదుః - అమృతాః - తే - భవన్తి.

ప్ర॥ ఏషః=ఈ, దేవః=దేవుడు, విశ్వకర్మా=జగన్నిర్మాణకర్త, మహాత్మా=మహాత్ముడు. సదా=సర్వదా, జనానాం=జనులయొక్క, హృదయే=హృదయమునందు, సన్నివిష్టః=చక్కగానుండెడివాడు. హృదా=హృదయమునందలి, మనీషా=సంశయములేని, మనసా=మనసుచేత, అభిక్లృప్తః=తెలిసికొనతగ్గవాడు. యే=ఎవరు, ఏతత్=వీన్ని (బ్రహ్మమును), విదుః=తెలిసికొనియెదరో, తే=వారు, అమృతాః=నిత్యపదవిగలవారు, భవన్తి=అగుచున్నారు.

దం॥ ఈదేవుడు విశ్వకర్మ. మహాత్ముడు. సర్వదాజనులయొక్క హృదయమునందుండెడివాడు. హృదయమునందలి సంశయములేనిమనసుచేత తెలియతగ్గవాడు. బ్రహ్మమును తెలుసుకొన్నవారు నిత్యపదవిగలవారయ్యెదరు.

తా॥ ఈపరమేశ్వరుడు విశ్వమును సృజించెను. మరియురచనచేసెను. గనుక ఇతడు విశ్వకర్మ. ఇతడుమహాత్మ. జీవాత్మవలెక్షుద్రుడుకాడు. ఇతడు అందరిహృదయములందును ప్రాణమునకు ప్రాణరూపియై సదాయుంచున్నాడు. ఇతడు సంశయరహితుడు. నిర్మలుడు. జ్ఞానముచేతెలియఁబడెడువాడు. ఎవరు ఇతనిని వెతకితెలుసుకొనగలరోవారు ఇతనియొక్కచేరికచే కలిగెడు మహదానందమును నిత్యముగా ననుభవించుచున్నారు.

మూ॥ తందుర్దర్శంగూఢమనుప్రవిష్టంగుహాహితంగహ్వరేష్ఠం
పురాణం । అధ్యాత్మయోగాధిగమేనదేవం మత్వాధీ
రోహర్షశోకౌజహాతి॥ ॥౫౨॥

ప॥ తం - దుర్దర్శం - గూఢం - అనుప్రవిష్టం - గుహాహితం - గహ్వరేష్ఠం - పురాణం - అధ్యాత్మయోగాధిగమేన - దేవం- మత్వా-ధీరః - హర్షశోకౌ- జహాతి.

ప్ర॥ దుర్దర్శం=దుర్జ్ఞేయుడును, గూఢం=సూక్ష్మరూపియును, అనుప్రవిష్టం=సకలమునందు ప్రవేశించియుండెడి వాడును, గుహాహితం=ఆత్మలయందుండెడివాడును, గహ్వరేష్ఠం=సంకటస్థానముల యందుండెడివాడును, పురాణం=పురాతనుడైన, తం=ఆ, దేవం=దేవుని, ధీరః=ధీరుడు, అధ్యాత్మయోగాధిగమేన = మనస్సును విషయములనుండి మరలించి పరమాత్మయందుంచెడుయోగాభ్యాసముచేత, మత్వా= తెలిసికొని, హర్షశోకౌ=సంతసమును వ్యసనమును, జహాతి=విడుచుచున్నాడు.

దం॥ దుర్జ్ఞేయుడును గూఢముగా నన్నిటియందును ప్రవేశించియుండెడువాడును ఆత్మలయందును సంకటస్థానములయందునుండెడివాడును పురాతనుడైనవాడగు దేవుని ధీరుడు అధ్యాత్మయోగముచే తెలిసికొని హర్షశోకములను విడిచిపెట్టుచున్నాడు.

తా॥ అతడు దుర్జ్ఞేయుడు. విషయమోహముచే నశింపబడినజ్ఞానముగలవారు అతనిని యేకవిధముగనున్న తెలిసికొనలేరు. వారు దర్శనశాస్త్రము చదివినను, మరి తర్కశాస్త్రము చదివినను, వారి మనోసంశయములు ఒకప్పుడును తెగవు;వారి యొక్క యేకప్పుడును తృప్తికాదు. సత్యముయొక్క సత్యమువారి సమీపమున ఛాయారూపముగా ప్రకాశించుచుండును. కాష్టములయందు అగ్నియెట్లు గూఢరూపముగా నున్నయదో ఆరీతిననే అతడు సమస్తపదార్థములయందును గూఢరూపముగా ప్రవేశించి మరుగైయున్నాడు. పరిశుద్ధమైన మనస్సుగల బ్రహ్మనిష్ఠాపరులయొక్క నిర్మలజ్ఞానముచే ఆపరమదేవుడు దగ్ధదారువునందుండి వెడలెడి యగ్నిచందంబున సాధారణముగా ప్రకాశింపఁబడుచున్నాడు. అతడు ఆత్మయొక్క అంతరాత్మ. అతడు మనఆత్మలయందు సదాసీనుడైయున్నాడు. అతడు ఆకసమునందు ఓతప్రోతభావముగానున్నాడు. అతడు పర్వతములయొక్క గుహాగహ్వరములయందును, హిమవత్కైలాసాది పర్వతశిఖరములయందును, విస్తీర్ణదావానలమునందును, భయంకరమైన సముద్రతరంగములయందును, నిర్జనదుర్గమ సంకటస్థానములయందును, ఆసీనుడై నిత్యుడైయున్నాడు. అతడు మనకు సాక్షాత్తండ్రి. అతడు మనపూర్వీకుడైన పితామహుడు. ధీరులు అధ్యాత్మయోగముచే దుర్జ్ఞేయుడైన యాపరమాత్ముని తెలిసికొని హర్షశోకములనుండి ముక్తులయ్యెదరు. పరమాత్మయందుజీవాత్మయొక్క సంయోగముఅధ్యాత్మయోగమనఁబడును. అధ్యాత్మయోగమునందు మనకెప్పుడు ఇచ్ఛకలుగుచున్నదో అప్పుడు ఆయిచ్ఛతో సహితము ముక్తులయ్యెదము. ఎప్పుడు జ్ఞానము కలుగుచున్నయదో అప్పుడు యాసత్యసుందర మంగళమూర్తిని దర్శనముచేసి తృప్తులగుదుము అప్పుడు హృదయమును అతనికి ప్రీతియను కానుకగాఁగట్టి యానందసాగరమునందు లీనమై వివయేచ్ఛవల్ల కలిగెడు హర్షశోకములనుండి విడువబడుచున్నాము. ఎంతవరకు అతని యిచ్ఛతోటి మనయిచ్ఛకుసంబంధము కాఁగలదో, యెంతకతని జ్ఞానముతో మనజ్ఞానము చేరుచున్నయదో, యెంతకతని ప్రీతితో మనప్రీతికలిసికొనుచున్నదో, అంతకతనిపవిత్రమైనసన్నికర్షముసుపొంది, ప

త్రులయ్యెదము. ఇట్టియోగముచేతనే అతనిచేఁబ్రతిష్ఠితంబైన ధర్మానుష్ఠానమునకు వలయుఫలమును పొందెదము. ఇట్టియోగమువలననే పరమపదముకలుగును. ఇట్టియోగముచేతనే ముక్తికలుగును.

మూ॥ ప్రాణస్య ప్రాణముతచక్షుషశ్చక్షురుతశ్రోత్రస్య శ్రోత్రం
మనసో యేమనోవిదుః । తేనిచిక్యుర్బ్రహ్మపురాణ
మగ్ర్యమ్. ౫౩॥

ప॥ ప్రాణస్య - ప్రాణమ్ - ఉత - చక్షుషః - చక్షుః - ఉత - శ్రోత్రస్య - శ్రోత్రం - మనసః - యే - మనః - విదుః - తే - నిచిక్యుః - బ్రహ్మ - పురాణం - అగ్ర్యమ్.

ప్ర॥ (బ్రహ్మము) ప్రాణస్య=ప్రాణమునకు, ప్రాణం=ప్రాణమని, ఉత=అట్లే, చక్షుషః=నేత్రమునకు, చక్షుః=నేత్రమని, ఉత=అట్లే, శ్రోత్రస్య=శ్రోత్రమునకు, శ్రోత్రం=శ్రోత్రమని, మనసః=మనస్సునకు, మనః=మనసని, యే=ఎవ్వరు, విదుః=తెలిసికొనియెదరో, తే=వారు, పురాణం=చిరంతనుడును, అగ్ర్యమ్=శ్రేష్ఠుడునైనన, బ్రహ్మ=బ్రహ్మమును నిచిక్యుః=నిశ్చయముగా తెలిసికొనియెదరు.

దం॥ ఎవ్వరు బ్రహ్మమును ప్రాణమునకు ప్రాణమనియు నేత్రమునకు నేత్రమనియు శ్రోత్రమునకు శ్రోత్రమనియు మనసునకు మనసనియు తెలిసికొనియెదరో వారు చిరంతనుడును శ్రేష్ఠుడునైనన అతనిని నిశ్చయముగా తెలిసికొనియెదరు.

తా॥ ఇతఁడు అందరికిని చేతనత్వము నిచ్చెడివాడనియు, కారణుడనియు, ఆశ్రయుడనియు, ఎవ్వరుఎఱిగెదరో వారు ఇతనిని నిశ్చయముగా ఎఱిగెదరు.

మూ॥ ఏకధైవానుద్రష్టవ్యమేతదప్రమేయంధ్రువమ్ । విరజఃపర
ఆకాశాదజ ఆత్మామహాన్ధ్రువః. ॥౫౪॥

ప॥ ఏకధా - ఏవ - అనుద్రష్టవ్యం - ఏతత్ - అప్రమేయం - ధ్రువం - విరజః - పరః - ఆకాశాత్ - అజః - ఆత్మా - మహాన్ - ధ్రువః.

ప్ర॥ అప్రమేయం=ఉపమారహితమును, ధ్రువం=నిత్యమునైనన, ఏతత్=ఇది (బ్రహ్మము), ఏకధాఏవ=ఒక్కటియనియే, అనుద్రష్టవ్యం=

ఎఱుఁగతగ్గది. ఆత్మా=పరమాత్ముడు, విరజః=నిర్మలుడు. ఆకాశాత్=ఆకాశమునకంటె, పరః=సూక్ష్మరూపి. అజః=జన్మరహితుడు. మహాన్=మహత్తరుడు. ధ్రువః=నాశములేనివాడు.

దం॥ ఉపమానరహితమున్ను నిత్యమునైనన బ్రహ్మ ఒక్కడేయని తెలిసికోవలయును. పరమాత్మనిర్మలుడు. ఆకసమునకంటె సూక్ష్మరూపి. జన్మరహితుడు. మహత్తరుడు. నాశములేనివాడు.

తా॥ అతడుఒక్కడే. అతడు ఉపమారహితుడు. అతనితోనుపమానము చేయుటకు అతనివంటివస్తువు వేఱొక్కటెన్నిలేదు. అతడు అన్నివస్తువులకంటెను అన్యుడు. అతడు ఆకసమునకు అతీతుడు. మరియు ఆకసముయొక్క మధ్యనుండియే సమస్తఘటనలనున్ను నియమించుచున్నాడు.

మూ॥ యస్మాదర్వాక్ సంవత్సరోఽహోభిః పరివర్తతే। తద్దే
వాజ్యోతిషాంజ్యోతిరాయుర్హోపాసతేఽమృతం. ౫౫॥

ప॥ యస్మాత్ - అర్వాక్ - సంవత్సరః - అహోభిః - పరివర్తతే - తత్ - దేవాః - జ్యోతిషాం - జ్యోతిః - ఆయుః - హ - ఉపాసతే - అమృతం.

ప్ర॥ యస్మాత్=ఎవ్వారివలన, (ఏ ఈశ్వరునివలన), అర్వాక్ సంవత్సరః=సంవత్సరమునవచ్చిన కాలము, అహోభిః = అహోరాత్రులచే, పరివర్తతే=పరివర్తమైవచ్చుచున్నయదో, తత్=ఆ, జ్యోతిషాం=జ్యోతులకు, జ్యోతిః=జ్యోతియున్ను, ఆయుః=ఆయుష్కారణుడునైనన, అమృతం=నిత్యునే (బ్రహ్మమును), దేవాః=దేవతలు, ఉపాసతే=పూజించెదరు.

దం॥ ఎవ్వారివలన సంవత్సరమునవచ్చిన కాలము అహోరాత్రులచే పరివర్తనమగుచున్నయదో ఆజ్యోతులకు జ్యోతియును ఆయుష్కారణుడునైనన పరబ్రహ్మమును దేవతలు ఉపాసించెదరు.

తా॥ వేర్వేరులోకములయందు మనుష్యులకంటె జ్ఞానధర్మప్రీతులయందున్నతత్వమును పొందియుండెడి యుత్కృష్టజీవులందఱు పరబ్రహ్మమును ఉపాసనచేసెదరు. ఎట్లుదేవతలు బ్రహ్మమును ఉపాసించెదరో ఆప్రకారముగా ఉపాసనచేయునధికారము మనుష్యులకునుకలదు. ఇదిమనకు సామాన్యగౌరవముగాదు. మన విశేషభాగ్యము.

మూ ॥ సర్వస్యవశీసర్వస్యేశానః సర్వస్యాధిపతిః సనసాధునా
కర్మణాభూయాన్నో ఏవ అసాధునాకనీయాన్ ॥౫౬॥

ప॥ సర్వస్య - వశీ - సర్వస్య - ఈశానః - సర్వస్య - అధిపతిః - సః - న - సాధునా - కర్మణా - భూయాన్ - నో - ఏవ - అసాధునా - కనీయాన్.

ప్ర॥ సర్వస్యవశీ = సర్వమునువశీభూతముగాగలవాడు. సర్వస్య= అన్నిటికిని, ఈశానః=నియమనకర్త. సర్వస్య=అన్నిటియొక్క, అధిపతిః= ప్రభువు. సః=అతడు, సాధునాకర్మణా=సుకృత్యములచేత. నోభూయాన్ =ఉత్కృష్టుడు కావలసినదిలేదు. అసాధునాఏవ= అసత్కర్మములచేతను, నకనీయాన్=నికృష్టుడుకావలసినదిలేదు.

దం॥ అతనికి అన్నియువశీభూతము. అతడు అన్నిటికిని నియామకుడు. అన్నిటికిని అధిపతి. సత్కర్మములచేతను ఉత్కృష్టత్వముగాని అసత్కర్మములచేత నికృష్టత్వముగాని కలుగవలసినదిలేదు.

తా॥ పరమేశ్వరుడు దేనిదేని యేయే నియమాధీనము చేసియుంచెనో అది అది ఆయానియమమునందే యున్నది. ఒక్కటిన్ని అతనిశాసనమును అతిక్రమించనేరదు. అతడు సర్వేశ్వరుడు. సర్వనియంత. సర్వాధిపతి. ఎట్లు మనుష్యులు సదసత్కర్మానుసారముగా నుత్కృష్ట నికృష్ట దశలనుపొందెదరో యట్లు అతనిదశపరివర్తనముగుట సంభావనకాదు. అతని స్వరూపము యెంత నుత్కృష్టమైయున్నదో దానికంటెమిగుల నుత్కృష్టముకానేరదు. ఒకప్పుడును పరివర్తనమై నికృష్టముకానటువంటి అపరివర్తనీయుడు.

మూ ॥ ఏషసర్వేశ్వర ఏషభూతాధిపతిరేషభూతపాలః ఏష
సేతుర్విధరణ ఏషాంలోకానామసంభేదాయ. ॥౫౭॥

ప॥ ఏషః - సర్వేశ్వరః - ఏషః - భూతాధిపతిః - ఏషః - భూతపాలః - ఏషః - సేతుః - విధరణః - ఏషాం - లోకానాం - అసంభేదాయ.

ప్ర॥ ఏషః=ఇతడు, సర్వేశ్వరః=సమస్తవస్తువులకునధిపతి. ఏషః= ఇతడు, భూతాధిపతిః=భూతములకు అధిపతి. ఏషః=ఇతడు, భూతపాలః =సమస్తపదార్థములకును రక్షకుడు. ఏషః=ఇతడు, ఏషాంలోకానాం= ఈ

లోకములయొక్క, అసంభేదాయ=భంగనివారణార్థమైన, సేతుః = సేతుస్వరూపి. విధరణః=ధారణముచేయువాడు.

దం॥ ఇతడు సర్వేశ్వరుడు. ఇతడు సమస్తవస్తువులకును అధిపతి. ఇతడు సర్వభూతప్రతిపాలకుడు. ఇతడు ఈ లోకములభంగనివారణార్థము సేతుస్వరూపియై సర్వమును ధారణముచేయుచున్నాడు.

తా॥ అతని నియమములశ్రేణికి అన్యథాయెద్దియైనను ఘటించి యీ విశ్వసంసారము నాశముపొందెడి సంభావ్యములేక, దృఢబద్ధమైన, నియమశ్రేణిని, సంస్థాపనచేసి, ప్రజాపాలకుడగు పరమేశ్వరుడు, ఈవిశ్వరాజ్యమును పాలనచేయుచున్నాడు. పరమేశ్వరుడు లోక భంగనివారణార్థము సేతుస్వరూపుడై సమస్తమునున్ను ధారణము చేయుచున్నాడు.

మూ ॥ అస్మిన్ద్యౌః పృథివీచాన్తరిక్షమోతంమనః సహప్రాణైశ్చ
సర్వైఃతమేవైకంజానథఆత్మానమన్యావాచోవిముఞ్చథ
అమృతస్యైషసేతుః. ॥౫౮॥

ప॥ అస్మిన్ - ద్యౌః - పృథివీ - చ - అన్తరిక్షం - ఓతం - మనః- సహ - ప్రాణైః -చ-సర్వైః - తం - ఏవ - ఏకం - జానథ - ఆత్మానం - అన్యాః - వాచః - విముఞ్చథ - అమృతస్య - ఏషః - సేతుః.

ప్ర॥ అస్మిన్=ఇతనియందు, ద్యౌః=ద్యులోకమును, పృథివీచ=భూలోకమున్ను, అన్తరిక్షం=ఆకసమును, సర్వైఃప్రాణైస్సహ = సమస్తయింద్రియములతోఁగూడిన, మనశ్చ=మనస్సును, ఓతం= ఆశ్రయించియున్నవి. ఏకమేవ=ఒక్కడేయయిన, తమాత్మానం=ఆపరమాత్మని, జానథ=ఎఱుగుడీ! అన్యాఃవాచః=ఇతరవాక్యములను, విముఞ్చథ=పరిత్యజించుడీ! అమృతస్య= మోక్షమునకు, ఏషః=ఇతడు, సేతుః=కట్టవంటివాడు.

దం॥ ఇతనియందు ద్యులోక భూలోకములును అంతరిక్షమును సకల ఇన్ద్రియములతోఁ గూడినమనసును, ఆశ్రయించియున్నయవి. అద్వితీయుడైన పరమాత్మను తెలిసికొనుడు. ఇతరవాక్యములను త్యజించుడు. అతడు మోక్షపదవికి సేతువు.

తా॥ అతడు అన్నిటికిని రక్షకుడు. అన్నిటికిని ఆశ్రయుడు. ఇతనిని తెలిసికొనుడీ! మఱిఅన్యవాక్యములను విడిచిపెట్టుడీ. అతనికి అన్యమైన యొక్క వచనమైనను పలుకవద్దు. ఒక్కతలపైనను తలచవద్దు. ఒక్క కార్యమైనను చేయవద్దు. చక్కఁగా ఇతనికి శరణాపన్నులయియుండినప్పుడు పాపతాప మోహములనువిడిచి ముక్తిపొందుదురు. మోక్షము లభించును. ఇతడు మోక్షమునకు సేతుస్వరూపి.

మూ॥ నజాయతేమ్రియతేవా విపశ్చిన్నాయం కుతశ్చిన్న
బభూవకశ్చిత్. ॥౫౯॥

ప॥ న-జాయతే-మ్రియతే -వా-విపశ్చిత్-న-అయం - కుతః-చిత్-న-బభూవ - కః - చిత్.

ప్ర॥ (ఏషః=ఈపరమాత్మ) నజాయతే=పుట్టడములేదు. నమ్రియతే వా=మృతిపొందడములేదు. విపశ్చిత్=సర్వజ్ఞుడైన, అయం=ఈపరమాత్మ (బ్రహ్మము) కుతశ్చిత్=మరియొక ఏకారణమునుండియు, నబభూవ=కాలేదు. కశ్చిత్=మరియొక అర్థాంతరముగానున్ను, నబభూవ=అగుటలేదు.

దం॥ పరమాత్ముడు పుట్టడమునులేదు. మృతిపొందడమునులేదు. ఇతడు సర్వజ్ఞుడు. ఎచ్చటనుండియు కలిగినవాడుకాడు. ఎవడుగానున్ను అయ్యేవాడును కాడు.

తా॥ అతడు జన్మమృత్యు వికారహీనుడు. భ్రమప్రమాద శూన్యుడు. శుద్ధుడును అపాపవిద్ధుడునైన పరమాత్మవలన ఇవిఅన్నియునుత్పన్నములాయెను. అతడు తానొక్కటిన్ని కావడములేదు. దుగ్ధముపరిణమించి యెట్లు దధియగుచున్నదో, మృత్తిక రూపాంతరముజెంది యెట్లు ఘటమగుచున్నయదో, అతడట్లు యొక్కవస్తువుగా పరిణమించుటలేదు. రజ్జువునందు సర్పభ్రాంతివలెనున్ను మరీచికయందు జలభ్రమముచొప్పుననున్ను, శుక్తికయందు రజతభ్రాంతివలెనున్ను యొక్కభ్రాంతి రూపముగా ఈజగత్తు ప్రకాశించనేలేదు. అతడు ఈజగత్తంతయు సృష్టిచేసెను. జగత్తుఅతనికంటె పృథక్పదార్థము. అతడు జడమున్ను కాలేదు. జీవుడున్ను కాడు. అతడు సేవ్యుడు. ఉపాస్యుడు. మఱియు మనమందఱు నతని సేవకులము. ఉపాసకులము.

మూ॥ యదర్చిమద్యదణుభ్యోఽణుయస్మిన్లోకానిహితాలోకినశ్చ।
తదేతత్సత్యం తదమృతం తద్వేద్ధవ్యం సౌమ్యవిద్ధి. ॥౬౦॥

ప॥ యత్ - అర్చిమత్ - యత్ - అణుభ్యః - అణు - యస్మిన్ - లోకాః - నిహితాః - లోకినః - చ - తత్ - ఏతత్ - సత్యం - తత్ - అమృతం - తత్ - వేద్ధవ్యం - సౌమ్య - విద్ధి.

ప్ర॥ యత్=ఏది, అర్చిమత్=జ్యోతిర్మయమో, యత్=యేది, అణుభ్యః=అణువులకంటె, అణు=అణువో, యస్మిన్=దేనియందు, లోకాః=లోకములు, లోకినశ్చ=లోకులును, నిహితాః=ఉన్నారో, తదేతత్=ఆ ఇది. (బ్రహ్మము), సత్యం=సత్యస్వరూపము. తత్=అది, అమృతం=నిత్యము. తత్=అది, వేద్ధవ్యమ్=ఎఱుఁగతగ్గదియని, సౌమ్య=ప్రియదర్శనుడా, విద్ధి=తెలిసికొనుము.

దం॥ ఏదిజ్యోతిర్మయమో అణువులకణువో దేనియందు లోకములును లోకులును ఉన్నారో ఆయీబ్రహ్మము సత్యస్వరూపము. అది నిత్యము. అదిమనసుచే ఎఱుఁగతగ్గది. ప్రియదర్శనుడా! దాన్ని మనసుచేత, తెలిసికొనుము.

తా॥ ఓప్రియుడా! నీమనసును పరమాత్మయందుండి ప్రత్యేకముచేయవద్దు. అతనియందుండి దాన్నివిచ్ఛిన్నముచేసి కష్టదశలో మునిగిపోవద్దు. మఱియేమనగా, మనసును పరిశుద్ధముచేయుము. దాని నతని సామీప్యమును పొందింపుము. ఏకాగ్రచిత్తుడవై దానిచేపరమాత్ముని తెలిసికొని అధ్యాత్మయోగమువలనకలిగెడు పరమానందమును అనుభవించుము.

మూ॥ ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే।అప్ర
మత్తేనవేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్. ॥౬౧॥

ప॥ ప్రణవః - ధనుః - శరః - హి - ఆత్మా - బ్రహ్మ - తత్ - లక్ష్యమ్ - ఉచ్యతే - అప్రమత్తేన - వేద్ధవ్యం - శరవత్ - తన్మయః - భవేత్.

ప్ర॥ ప్రణవః=ఓంకారము, ధనుః=ధనుస్సు. ఆత్మా=జీవాత్మ, శరః=బాణము. బ్రహ్మ=బ్రహ్మము, తల్లక్ష్యమ్=దానికిలక్ష్యమని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది. అప్రమత్తేన=గుఱితప్పని యేకాగ్రచిత్తముచేత, వేద్ధవ్యం=

యుగతగ్గది. శరవత్ = బాణమువలె, (ఒకసాధకునిఆత్మ) తన్మయః = ఆమయము (బ్రహ్మమయము), భవేత్ = అగుచున్నయది.

దం॥ ప్రణవముధనుస్సు. జీవాత్మబాణము. బ్రహ్మము దానికిలక్ష్యమని చెప్పఁబడుచున్నయది. దీనినిప్రమత్తములేక యెయ్యఁగతగ్గది. బాణమువలె జీవాత్మ పరబ్రహ్మమయమగును.

తా॥ ఓంకారము ప్రణవము. ఓంకారముయొక్క అర్థము సృష్టిస్థితి ప్రళయకర్త. ఇదిపరబ్రహ్మ ప్రతిపాదకశబ్దము. జీవాత్మను శరముగాకల్పనచేసి, ఓంకారశబ్దమును ధనుస్సుగాకల్పనచేయుట చేతనెట్లు పైకక్ష్యమును పెట్టి బాణమును విక్షేపముచేయుటకై ధనుస్సునుపట్టుట ఆవశ్యకమో ఆరీతిగను బ్రహ్మమునందు లక్ష్యమునుంచి జీవాత్మను దాన్ని పొందించునిమిత్తమై తత్ప్రతిపాదక శబ్దమైన బాణము ఉపకారియగుచున్నయది యని తెలియుచున్నయది. ఎవరి ఆత్మబ్రహ్మస్వరూపమునందు లక్ష్యముంచి దానిమధ్యప్రవేశించుచున్నయదో, వారు తమ ఆత్మ బ్రహ్మముచే ఆవృతమైయుండునట్లు, యీజగత్తు బ్రహ్మముచే ఆవృతమైయున్నదని, తెలిసికొనుచున్నారు.

మూ॥ సమేశుచౌశర్కరవహ్నివాలుకా వివర్జితేశబ్దజలాశ్ర
యాదిభిః। మనోనుకూలే నతుచక్షుపీడనే గుహానివా
తాశ్రయణేప్రయోజయేత్. ॥౬౨॥

ప॥ సమే - శుచౌ - శర్కరవహ్నివాలుకావివర్జితే - శబ్దజలాశ్రయాదిభిః - మనోనుకూలే - న - తు - చక్షుపీడనే - గుహానివాతాశ్రయణే - ప్రయోజయేత్.

ప్ర॥ సమే = సమమయ్యు, శుచౌ = శుద్ధమయ్యు, శర్కరవహ్నివాలుకావివర్జితే = గులకరాళ్లచేతనున్ను తప్తవాలుకములచేతనున్ను విడువఁబడిన, శబ్దజలాశ్రయాదిభిః = ఉత్తమశబ్ద జలాశ్రయాదులచే, మనోనుకూలే = మనసునకురమణీయమై, నతుచక్షుపీడనే = నేత్రపీడనమయిన వస్తువులులేనిదై, గుహానివాతాశ్రయణే = గుహా = ఏకాంతమయిన, నివాత = ప్రచండవాయువులేని, ఆశ్రయణే = స్థానమునందు, ప్రయోజయేత్ = చిత్తమునుబ్రహ్మమునందు చేర్చవలయును.

దం॥ సమమై శుద్ధమై శర్కరతప్తవాలుకా శూన్యమై ఉత్తమశబ్ద జలాశ్రయాదులచే మనోరమ్యమై దృష్టికి అసహ్యమైన వస్తువులులేనిదై ప్రచండవాయువులేని యేకాంతస్థలమునందు చిత్తమును బ్రహ్మమునందు చేర్చవలెను.

తా॥ ఏస్థానమునందుండినట్టయితే అంతఃకరణము ప్రశస్తముగానుండునో మఱియు పవిత్రపురుషునితో నాత్మను అనాయాసముగా చేర్చవచ్చునో అట్టిస్థానమునందు కూర్చుండి ఉపాసనచేయునది యుచితము. దుర్గంధమున్ను ఉత్తప్తమున్ను అపరిష్కృతమున్ను అశుచియునైనస్థలములయందు కూర్చుండినట్టయితే, మనసునందు మాలిన్యము కలుగును. తద్గట్టు యీశ్వరునియందు బుద్ధి ప్రవేశించదు. గనుక యేస్థానము అతివిరళముగానున్ను పవిత్రముగానున్ను పరిష్కృతమయి పరిచ్ఛిన్నమయి స్నిగ్ధమయి సమమయియున్నయదో, ఎచ్చట పుత్తమజలముగలదో, ఎచ్చట వాయువు వుపద్రవములేవో, ఎచ్చట పక్షులయొక్క సుశ్రావ్యమైన శబ్దములు వినుచున్నయవో, మఱియు విరోధులు మొదలయిన చక్షుపీడకమైన వస్తువులు ఎచ్చటలేదో, ఆస్థానమునకంటె మరియేస్థానమునందు విశేషముగా మనసు పరిశుద్ధముగాఁగలదు? కాబట్టి ఇంతగా పవిత్రమునుకరమునైనస్థానమునందు కూర్చుండి ఉపాసన చేయువలసినదని బ్రహ్మవాదులయభిమతము. ఏస్థానమునందు మనసుప్రశస్తమయి పవిత్రమయి [illegible]యుండగలదో అట్టిస్థానమున ఉపాసనచేయవలసినది. కారణమేమనగా, మనసు కలతపడి మలినమయ్యేనేని పవిత్రస్వరూపుడైన యీశ్వరునియొక్క యుపాసన చక్కగా జరుగనేరదు.

మూ॥ త్రిరున్నతంస్థాప్యసమంశరీరం హృదీన్ద్రియాణిమనసా
సన్నివేశ్య। బ్రహ్మోడుపేన ప్రతరేతవిద్వాన్ స్రో
తాంసిసర్వాణి భయావహాని. ॥౬౩॥

ప॥ త్రిరున్నతం - స్థాప్య - సమం - శరీరం - హృది - ఇంద్రియాణి - మనసా - సన్నివేశ్య - బ్రహ్మోడుపేన - ప్రతరేత - విద్వాన్ - స్రోతాంసి - సర్వాణి - భయావహాని.

ప్ర॥ త్రియన్నతం=ఉరోగ్రీవ మస్తకములు మూడును ఉన్నతముగాగల, శరీరం=శరీరమును, సమం=సమముగా, స్థాప్య=ఉంచుకొని, ఇన్ద్రియాణి=చక్షురాది యింద్రియములను, మనసా=మనసుతో, హృది=హృదయమునందు, సన్నివేశ్య=ప్రవేశింపజేసి, విద్వాన్=జ్ఞాని, బ్రహ్మోడుపేన=బ్రహ్మమనియెడి తెప్పచేత, భయావహాని=భయావహమైన, స్రోతాంసిసర్వాణి=సంసారార్ణవముయొక్క సకలప్రవాహములు, ప్రతరేత=దాటును.

టీ॥ ఉరోగ్రీవమస్తకములు మూడును ఉన్నతముగాగల శరీరమును సమముగానుంచుకొనిజ్ఞానులు బ్రహ్మమనియెడి తెప్పచేత సంసారార్ణవముయొక్క భయావహమైన ప్రవాహములనన్నిటిని దాటును.

తా॥ ముందుఉపాసనకు తగ్గస్థానవిషయమై యెట్లు చెప్పబడ్డదో అదేతీరున ఉపాసనాకాలమునందు కూర్చుండెడి విధమును గూర్చియిచ్చట చెప్పడమగుచున్నయది. వక్షగ్రీవ శిరోదేశములను ఉన్నతముగానిలిపి సాధారణముగా కూర్చుండితిమేని మనోశరీరములు వ్రక్కవికారమున్ను చెందవు. గనుకనే, వుపాసనాకాలమందు ఈప్రకారము కూర్చుండి యింద్రియ ప్రవృత్తినిన్ని మనోవృత్తినిన్ని హృదయమునందు ప్రవేశింపజేసియుండి వాటినిబహువిధమైన బాహ్యవిషయ వ్యాపారమునందు పోనివ్వక మనసుతో సంయతము ఆత్మను పరమాత్మయందు నిలిపి హృదయప్రీతి నతనియందు సర్పణచేసి కృతార్థులరగుడీ!

అష్టమోధ్యాయము.

మూ॥ విశ్వతశ్చక్షురుతవిశ్వతోముఖో విశ్వతోబాహురుతవిశ్వతస్పాత్ । సంబాహుభ్యాంధమతి సంపతత్రైర్ద్యావాభూమీజనయన్దేవఏకః. ॥౬౮॥

ప॥ విశ్వతశ్చక్షుః - ఉత - విశ్వతోముఖః - విశ్వతోబాహుః - ఉత - విశ్వతస్పాత్ - సం - బాహుభ్యాం - ధమతి - సం - పతత్రైః - ద్యావాభూమీ - జనయన్ - దేవః - ఏకః.

ప్ర॥ విశ్వతశ్చక్షుః=(అతడు) సర్వత్ర నేత్రములుగలవాడు. ఉత=అట్లనే, విశ్వతోముఖః=సర్వత్రముఖముగలవాడు. విశ్వతోబాహుః=సర్వత్రబాహువులుగలవాడు. ఉత=అట్లనే, విశ్వతస్పాత్=సర్వత్ర పాదములుగలవాడు. సః=అతడు, బాహుభ్యాం=బాహువులతో (మనుజులనున్ను) పతత్రైః=రెక్కలతో (పక్షులనున్ను), సంధమతి=చేర్చుచున్నాడు. ద్యావాభూమీ=ద్యులోకభూలోకములను, జనయన్=సృష్టించినవాడు, దేవః=దేవుడు, ఏకః=ఒక్కడే అగును.

తా॥ అతడు నేత్రములు సర్వత్రగలవాడు. ముఖముసర్వత్రగలవాడు. బాహుపాదములు సర్వత్రగలవాడు. అతడు మనుష్యులను బాహువులతోను, పక్షులను రెక్కలతోను, చేర్చుచున్నాడు. ద్యులోకభూలోకములనుసృజించిన దేవుడు ఒక్కడే.

తా। సర్వత్ర అతనికినేత్రము. అతడుసర్వసాక్షి. అందరియొక్క అంతర్బాహ్యములయందును అతడుసమముగా చూచుచున్నాడు. తమసావృతమైననిశియొక్క ఘోరాంధకారమున్ను అతనిదృష్టిని మఱుగుచేయజాలదు. సర్వత్రఅతనిముఖమున్నది. పాపులచేతఅతనిముఖమురౌద్రాకారముగా చూడబడుచున్నది. పుణ్యాత్ములు అతనిముఖము నుత్సాహజనకమై ప్రసన్నమైయుండగా దర్శనముచేసెదరు. అతనికిసర్వత్ర బాహువులు. విశ్వమనియెడి యీసంసారమునందలిసకల కార్యములయందును, అతనిబలమున్ను నేర్పున్ను ప్రకాశమగుచున్నయది. సర్వత్రఅతని పదములున్నయవి. అతడుసర్వత్ర పూర్ణస్వరూపుడైయున్నాడు. అతడు మనుష్యులదేహములతో బాహువులను, పక్షిశరీరములతోడ పక్షములను, సంగయోగము చేసియున్నాడు. కార్యనిర్వాహకమునకును సుఖసాధనార్థమునకును, దేనికిదేనికి యేయేవిధమైన అంగముప్రయోజనమో దానిదానికి ఆయావిధమైన అంగము నిచ్చియున్నాడు. అద్వితీయుడైన పరమేశ్వరుడే ద్యులోకభూలోకములను సృష్టిచేసెను.

మూ॥ సర్వతః పాణిపాదన్తత్సర్వతోఽక్షిశిరోముఖం।సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్యతిష్ఠతి. ॥౬౯॥

ప॥ సర్వతః - పాణిపాదం - తత్ - సర్వతోక్షిశిరోముఖం - సర్వతః - శ్రుతిమత్ - లోకే - సర్వం - ఆవృత్య - తిష్ఠతి.

ప్ర॥ సర్వతఃపాణిపాదంతత్=అతడు సర్వత్ర హస్తపదములు గలవాడు. సర్వతోక్షిశిరోముఖం=నేత్రశిరోముఖములు సర్వత్రగలవాడు. లోకే=

లోకమునందు, సర్వతఃశ్రుతిమత్=సర్వతః, అంతట=శ్రుతిమత్, చెవిగల వాడు. సర్వమావృత్య=సమస్తమున్ను వ్యాపించి, తిష్ఠతి=ఉన్నాడు.

దం॥ అతడుసర్వత్ర హస్తపదములుగలవాడు. నేత్ర శిరోముఖములు సర్వత్రగలవాడు. లోకమునందు సర్వత్రచెవిగలవాడు. అతడుసర్వమున్ను వ్యాపించియున్నాడు.

తా॥ ఓమానవులారా! అతడుసర్వత్ర వున్నాడని తెలుసుకొని వుత్సాహముతో సుకర్మములుచేయుడీ! పాపాచరణముచేయుటకు భియముజెందుడీ!

మూ॥ సర్వాననశిరోగ్రీవః సర్వభూతగుహాశయః । సర్వవ్యాపీ
సభగవాన్ తస్మాత్ సర్వగతఃశివః. ॥౧౬॥

ప॥ సర్వాననశిరోగ్రీవః - సర్వభూతగుహాశయః - సర్వవ్యాపీ - సః- భగవాన్ - తస్మాత్ - సర్వగతః -. శివః.

ప్ర॥ సర్వాననశిరోగ్రీవః=(అతడు) ముఖశిరోగ్రీవములను సర్వత్రగలవాడు. సర్వభూతగుహాశయః=అన్నిభూతములబుద్ధి యందుండెడివాడు. తస్మాత్=అందువలన, సః=ఆ, భగవాన్=భగవంతుడు, సర్వవ్యాపీ=సమస్తమునందును వ్యాపించి యుండెడివాడు. సర్వగతః=సర్వగతుడు, శివః= మంగళస్వరూపి,

దం॥ అతడు యెల్లెడల ముఖశిరోగ్రీవములుకలవాడు. అతడు సమస్తజీవుల హృదయనివాసి గనుక, ఆభగవంతుడు సర్వవ్యాపి. సర్వగతుడు. మంగళస్వరూపి.

తా॥ సర్వవ్యాపియును సర్వసాక్షియునైనన పరమేశ్వరుడు అందఱి హృదయములయందును సర్వదా కూర్చుండియున్నాడు. అతడు సకలజీవులు సుఖముగా నుండవలయునను ఉద్దేశముతో నీవిచిత్రసృష్టిని రచనచేసెను. ఎవ్వరు యేయేసౌఖ్యమును పొందెదరో అది సుఖస్వరూపుడైన పరమేశ్వరునివద్దనుండి పొందునది. అతడు మనకు జ్ఞానదాత. సుఖదాత. ముక్తిదాత. అతడు మన సకలమునకును నిదానభూతుడు.

మూ॥ అపాణిపాదోజవనోగృహీతా పశ్యత్యచక్షుః సశృణో
త్యకర్ణః । సవేత్తివేద్యంనచతస్యాస్తి వేత్తాతమాహు
రగ్ర్యం పురుషంమహాన్తం. ॥౧౭॥

ప॥ అపాణిపాదః - జవనః-గృహీతా - పశ్యతి - అచక్షుః- సః-శ్రుణోతి - అకర్ణః - సః-వేత్తి - వేద్యం - న - చ - తస్య - అస్తి - వేత్తా- తం - ఆహుః - అగ్ర్యం - పురుషం - మహాన్తమ్.

ప్ర॥ అపాణిపాదః = (అతడు) హస్తపదములు లేనివాడయ్యును, జవనోగృహీతా=గమనగ్రహణ శక్తులుగలవాడు. అచక్షుః=నేత్రరహితుడయ్యు, పశ్యతి=చూచుచున్నాడు. అకర్ణః=వీనులులేనివాడయ్యు, సః= అతడు, శృణోతి=వినుచున్నాడు. సః=అతడు, వేద్యం=ఎఱుఁగఁదగ్గవాటిని, వేత్తి=ఎఱుఁగుచున్నాడు. తస్యవేత్తా= అతనినిఎఱిగినవాడు, నాస్తిచ = లేడు. తం=అతనిని, అగ్ర్యం=ప్రాథమికుడని, పురుషం=పూర్ణుడని, మహాన్తం=గొప్పవాడని, ఆహుః=చెప్పెదరు.

దం॥ అతడు హస్తపదములులేనివాడయ్యు గ్రహణశక్తులు గలవాడు. నేత్రములులేనివాడయ్యు చూచుచుండువాడు. వీనులు లేనివాడయ్యువినుచుండువాడు. ఎఱుఁగవలసిన వాటిని తాను యెఱుఁగుచున్నాడు. అతనిని యెఱిగినవారులేరు. అతనిని ప్రాథమికుడని పూర్ణుడని గొప్పవాడని చెప్పెదరు.

తా॥ పరిమితమయిన క్షుద్రజీవులవలె నతనికి హస్తపదాదులైన యే యవయవమును లేదు.అయినను హస్తపదాదుల కార్యములు అతని అచింత్యమయినశక్తిచే జరుగుచున్నయవి.

మూ॥యఏషసుప్తేషుజాగర్తికామంకామంపురుషోనిర్మిమాణః।
తదేవశుక్రంతద్బ్రహ్మ తదేవామృతముచ్యతే ।తస్మిన్లో
కాః శ్రితాఃసర్వే తదునాత్యేతికశ్చన. ॥౧౮॥

ప॥ యః - ఏషః - సుప్తేషు - జాగర్తి - కామంకామం - పురుషః- నిర్మిమాణః - తత్ - ఏవ - శుక్రం - తత్ - బ్రహ్మ - తత్ - ఏవ - అమృతం- ఉచ్యతే - తస్మిన్ - లోకాః - శ్రితాః - సర్వే - తత్ - ఉ - న-అత్యేతి-కశ్చన.

ప్ర॥ యఃఏషఃపురుషః=ఏయీపురుషుడు, సుప్తేషు=(జీవుల) నిద్రాసమయములందును, కామంకామం=(జీవులకు) కావలసినవాటిని, నిర్మిమాణః=నిర్మించుచు, జాగర్తి = జాగరూకుడైయున్నాడో, తదేవ=అదియే,

(అతడే) శుక్రం = శుద్ధుడు. తత్ = అది, (అతడు) బ్రహ్మ=బ్రహ్మము. తదేవ=అదియే (అతడే), అమృతం=నిత్యమని,ఉచ్యతే=చెప్పబడుచున్నది. తస్మిన్=(అతనియందు), సర్వేలోకాః=సమస్తలోకములు, శ్రితాః=ఆశ్రితములైయున్నవి. తదు=దాన్ని (అతనిని), కశ్చన=ఎద్దియును, నాత్యేతి=అతిక్రమించలేదు.

దం॥ ఏపురుషుడు జీవులు నిద్రించుచుండగా వాటివాటికి కావలసిన వాటిని సృష్టించుచు, తాను జాగరూకుడై యున్నాడో, అతడేశుద్ధుడు. అతడే బ్రహ్మము అతడే నిత్యుడు అని చెప్పబడుచున్నయది. అతనియందు సకలలోకములును ఆశ్రితములైయున్నయవి. అతనిని యెద్దియు నతిక్రమించనేరదు.

తా॥ మనము జాగ్రతావస్థలోనుండగానే నిద్రించుచున్నాము. అతడు ప్రతిక్షణమునందును జాగ్రతయందుండి మనకు ప్రయోజనమైన నానావిధ పదార్థములనన్నిటిని నిర్మాణము చేయుచున్నాడు. మనము మనస్వకీయ సుఖసాధనార్థమైన శ్రమయందుండి చాలించుకొను నప్పుడును అతడు చాలించుకోవడములేదు. అతడు ఎల్లప్పుడు మనకుహితసాధనములను చేయుచున్నాడు.

మూ॥ అణోరణీయాన్మహతో మహీయా నాత్మాగుహాయాం
నిహితోఽస్యజన్తోః । తమక్రతుంపశ్యతివీతశోకో ధాతు
ప్రసాదాన్మహిమానమీశం. ॥౫౯॥

ప॥ అణోః - అణీయాన్ - మహతః - మహీయాన్ - ఆత్మా - గుహాయాం - నిహితః - అస్య - జన్తోః - తమ్ - అక్రతుమ్ - పశ్యతి - వీతశోకః - ధాతుః - ప్రసాదాత్ - మహిమానం - ఈశం.

ప్ర॥ అణోః=అణువునకంటె,అణీయాన్=మిక్కిలి అణువు అయినటువంటిన్ని,మహతః=గొప్పవస్తువుకంటె,మహీయాన్=మిక్కిలి గొప్పవస్తువుఅయినటువంటిన్ని ఆత్మా=పరమాత్ముడు,అస్యజంతోః=ఈజంతువుయొక్క, గుహాయాం=హృదయమునందు,నిహితః=ఉన్నాడు, అక్రతుం=విషయభోగసంకల్పరహితుడైన, తమీశం=ఆఈశ్వరునిన్ని, (అస్య=ఈపరమేశ్వరుని యొక్క) మహిమానం = సామర్థ్యమునున్ను, (యః = ఎవడు) పశ్యతి=

చూచుచున్నాడో, (సః=వాడు),ధాతుః=ఈశ్వరుని యొక్క, ప్రసాదాత్= అనుగ్రహమువలన, వీతశోకః=పోయినదుఃఖముగలవాడు, (భవతి=అగుచున్నాడు).

దం॥ అణువునకంటె మిక్కిలి అణువు అయినటువంటిన్ని, గొప్పవస్తువుకంటె మిక్కిలిగొప్పవస్తువు అయినటువంటిన్ని,పరమాత్ముడు, ఈజంతువుయొక్క హృదయమునందున్నాడు. విషయభోగ సంకల్ప రహితుడైనటువంటి ఆఈశ్వరునిన్ని ఈ ఈశ్వరునియొక్క సామర్థ్యమునున్ను ఎవడుచూచుచున్నాడో వాడు ఈశ్వరునియొక్క అనుగ్రహమువలన పోయినదుఃఖము గలవాడు అగుచున్నాడు.

తా॥ మనఆత్మకంటెను పరమాత్ముడు అతి సూక్ష్మము. హద్దులేని ఆకసమునకంటె నతడు గొప్పవాడు. అతని దర్శనమునకై దూరముతిరగివలసినదిలేదు. అతడు మనమనసు, హృదయము, ఆత్మ,వీటియందు వాసము చేయుచున్నాడు. అతడు భోగాభిలాష వర్జితుడు. నిత్యుడు. పరిపూర్ణుడు. ఆనందమయుడు. ఏసాధకులు అతనిని దర్శించెదరోవారికి ఇకశోకముండదు. అతని ప్రేమయందు మగ్నులయ్యెరేనివారికివెనుక నొకఅభావమున్ను ఉండదు.

మూ॥ ఏకోవశీసర్వభూతాన్తరాత్మా ఏకం రూపంబహుధా
యఃకరోతి।తమాత్మస్థంయేఽనుపశ్యన్తి ధీరాస్తేషాంసు
ఖంశాశ్వతంనేతరేషాం. ॥౬౦॥

ప॥ ఏకః - వశీ - సర్వభూతాన్తరాత్మా - ఏకం - రూపం - బహుధా - యః - కరోతి - తం - ఆత్మస్థం - యే - అనుపశ్యన్తి - ధీరాః - తేషాం - సుఖం - శాశ్వతం - న - ఇతరేషాం.

ప్ర॥ యః=ఎవ్వడు, ఏకః=ఒక్కడో, వశీ=సర్వమున్ను వశీభూతముగాగలవాడో, సర్వభూతాన్తరాత్మా = సమస్తభూతములకు అంతరాత్మనో, తం=అతనిని, ఆత్మస్థం = హృదయము నందుండునట్లు, యేధీరాః= ఏధీరులు,అనుపశ్యన్తి= దర్శించెదరో, తేషాం=వారికి, శాశ్వతంసుఖం = నిత్యానందము. నేతరేషాం=ఇతరులది కాదు,

దం॥ ఎవ్వఁడొక్కఁడో, సర్వమును వశీభూతముగాఁగలవాఁడో, సర్వభూతముల కంతరాత్మయో, ఒక్కఁడో, ఇతరులసహాయమును పొందకయే పలువిధములుగల యీసృష్టిని చేయుచున్నాఁడో, ఆయీశ్వరుని తమహృదయమునందుండునట్లు దర్శించెడివారిది నిత్యానందము. ఇతరులది కాదు.

తా॥ అన్నియును అతనికి వశీభూతములైయున్నయవి. మఱియుఅన్నిటికినిఅతఁడునియంత. అతఁడు మనయందఱియొక్క ఆత్మలలోపలనున్నాఁడు. అతఁడుఏకాకి. ఒకరియొక్క సహాయమునుపొందకయే యీవిచిత్రమైన జగత్తునుసృష్టిచేసెను. అతఁడునిత్యుఁడు. స్వకీయస్వరూపమును అవికృతముగానుంచుకొనితనయేకరూపమును బహుప్రకారములుగ చేయుచున్నాఁడు. తానుఅన్యమైనయొక్క వస్తువుగానున్న కావడములేదు. ఈయేకమాత్రుఁడును అందఱికిని నియంతయును మఱియు సర్వభూతములకును అంతరాత్మయునైన వానితమయాత్మలయందు సాక్షాత్తుగా నతనియొక్క సహవాసము లభించేటట్లు చేసికొనెడివారికి విషయాతీతమైన శాశ్వత సుఖానుభవము కలుగునట్లు అన్యులకెప్పుడును కలుగదు.

మూ॥ నిత్యోఽనిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం
యోవిదధాతికామాన్ । తమాత్మస్థంయేను పశ్యన్తి
ధీరాస్తేషాం శాన్తిశ్శాశ్వతీ నేతరేషాం ॥౭౧॥

ప॥ నిత్యః - అనిత్యానాం - చేతనః - చేతనానాం - ఏకః - బహూనాం .. యః - విదధాతి - కామాన్ - తమ్ - ఆత్మస్థం - యే - అనుపశ్యన్తి - ధీరాః - తేషాం - శాన్తిః - శాశ్వతీ - న - ఇతరేషాం.

ప్ర॥ యః=ఎవ్వఁడు, అనిత్యానాం=అనిత్య వస్తువులలోపల, నిత్యః=నిత్యుఁడుగాను, చేతనానాం=చేతనవస్తువులకు, చేతనః=చేతనస్వరూపుఁడుగాను,బహూనాం=అనేకములలో,ఏకః=ఒక్కఁడుగాను(ఉండుకొని కామాన్=కావలసినవాటిని, విదధాతి=ఇచ్చుచున్నాఁడో, తం=అతనిని, ఆత్మస్థం=హృదయమున నుండునట్లు, యేధీరాః=ఏధీరులు, అనుపశ్యన్తి=దర్శించెదరో, తేషాం=వారికి, శాశ్వతీశాన్తిః=నిత్యశాంతి, నేతరేషాం=ఇతరులకులేదు.

దం॥ ఎవఁడు ఈయ నిత్యవస్తువులలో నిత్యుఁడును చేతనవస్తువులకు చేతనుఁడును, అనేకములలో నొక్కఁడునైయుండి జీవులకు కావలసినవాటిని యిచ్చుచున్నాఁడో అతనిని ఏ ధీరులు ఆత్మయందుండునట్లు దర్శించెదరో వారికి నిత్యశాంతి. ఇతరులకు లేదు.

తా॥ ఈజగత్తుయొక్క వస్తువులన్నియు అనిత్యములు. కేవలము అతఁడుఒక్కఁడేనిత్యుఁడు. అతఁడు జీవులకందఱికిని చేతనత్వమునుఇచ్చి సృష్టిచేసెను. అతఁడు వారికన్నమునిచ్చి పాలించుచున్నాఁడు. అతఁడుఅసంఖ్యేయమైన యీప్రజలయొక్క సకలకోరికలను ఏకాకియై పూర్తిచేయుచున్నాఁడు. ఈభూలోకమునందు నతనికెందఱుప్రజలు ? మరియువీరలలో నొక్కొక్క మనుష్యునకెన్నెన్ని కార్యములు. అతఁడుయీఅందఱి ప్రయోజనములను యథోపయుక్తముగానేకాకియై చేయుచున్నాఁడు. అతఁడుఅత్యల్పమైన యొక్క కీటకముయొక్క ప్రయోజనమును కూడమఱవడములేదు. ఎవ్వరు అందరికిని మిత్రుఁడును కల్యాణరూపుఁడునుఅయిన పరమదేవతను తమహృదయ మందిరమందును సాక్షాత్తుగా దర్శనముచేసెదరో, వారియొక్క తృప్తియనెడి సరోవరము ఎప్పుడునుశుష్కము కానేరదు. సదాపూర్ణమైయుండును. వారికి నిత్యశాంతి లభించును.

మూ॥ యదాసర్వేప్రభిద్యన్తే హృదయస్యేహగ్రన్థయః । అథ
మర్త్యోఽమృతోభవ త్యేతావదనుశాసనం. ॥౭౨॥

ప॥ యదా - సర్వే - ప్రభిద్యన్తే-హృదయస్య - ఇహ-గ్రంథయః - అథ - మర్త్యః - అమృతః - భవతి - ఏతావత్ - అనుశాసనమ్.

ప్ర॥ ఇహ = ఇచ్చట, యదా = ఎప్పుడు, హృదయస్యగ్రంథయః=హృదయముయొక్క యజ్ఞానబంధములు, సర్వే=సమస్తములును, ప్రభిద్యన్తే=భేదింపఁబడుచున్నయవో, అథ=పిమ్మట, మర్త్యః=జనుఁడు, అమృతః=నిత్యుఁడు, భవతి=అగుచున్నాఁడు. ఏతావత్=ఇంతమాత్రము, అనుశాసనమితి=ఉపదేశమని తెలిసికోవలసినది.

దం॥ హృదయమునందలి యజ్ఞానబంధములు నశించునప్పుడు మనుజుఁడు నిత్యుఁడగుచున్నాఁడు. ఇంతమాత్ర ముపదేశమని తెలుసుకొనవలసినది.

తా॥ అజ్ఞానమును మోహజాలమును మనయొక్క హృదయగ్రంథి. పాపాసక్తి సంసారరూపమయిన హృదయగ్రంథి. వీనినన్నిటిని నాశనముచేయ కున్న పవిత్రుడైన పరమపురుషుని పొందు హేతువులేదు. ఎప్పుడు ఈదు ర్భేద్యమైన హృదయగ్రంథిని భేదించుటయందు సమర్థుడగునో అప్పుడే యేమార్గమును అవలంబించినట్టయితే ఆపరమపితయొక్క సమీపస్థుడై నిర్భ యముగా పరమానందమును నిత్యసహవాసము చేయవచ్చునో ఆమార్గస్థులై యున్నామనియు, మృత్యువు నతిక్రమించి పరమపురుషుని పొందెదమని యు, తెలుసుకొనెదరు. ఇది అనుశాసనము. ఇది ఉపదేశము.

నవమోధ్యాయము.

మూ॥ ద్వాసుపర్ణాసయుజాసఖాయాసమానం వృక్షంపరిషస్వ
జాతే। తయోరన్యఃపిప్పలంస్వాద్వత్త్యనశ్నన్నన్యోఽ
భిచాకశీతి. ॥౨౩॥

ప॥ ద్వా - సుపర్ణా-సయుజా - సఖాయా - సమానం - వృక్షమ్ - పరిషస్వజాతే - తయోః - అన్యః - పిప్పలం - స్వాదు - అత్తి-అన శ్నన్ - అన్యః - అభిచాకశీతి.

ప్ర॥ ద్వాసుపర్ణా=సుందరమయిన పక్షములుగల రెండుపక్షులు (జీ వాత్మపరమాత్మలు), సయుజా=జంటగాను, సఖాయా=మిత్రత్వముగాను, స మానంవృక్షం=శరీరమగు ఒకవృక్షమును, పరిషస్వజాతే=ఆశ్రయించియున్న యవి. తయోః=వాటిలో, అన్యః= ఒక్కటియగుజీవాత్మ, పిప్పలం=కర్మ నిష్పన్నమైనఫలమును, స్వాదు =రుచికలుగునట్లుల, అత్తి= భక్షించుచున్న ది. అనశ్నన్=భక్షింపని, అన్యః=వేఱొకటి (యగుపరమాత్మ), అభిచాకశీ తి=కేవలము చూచుచున్నయది.

దం॥ సుందరములయినజీవాత్మ పరమాత్మయను రెండుపక్షులు, జంట గాను స్నేహముగాను ఒక్క వృక్షమును ఆశ్రయించియున్నయవి. వాటి లోనొకటి కర్మనిష్పన్నమయిన ఫలమును అనుభవించుచున్నది. మఱియొ క్కటి కేవలము చూచుచున్నది.

తా॥ సుందరములయిన పక్షులురెండును జీవాత్మ, పరమాత్మ. పరమా త్మయొక్క సౌందర్య తేజమునోకి జీవాత్మ సౌందర్యమును పొందుచున్నయ ది. జీవాత్మ దాని అంతర తమ పరమాత్మతో సర్వదా నొక్కటిగాచేరి యున్నయది. వాటికి మధ్యవెలితిలేదు. అవి రెండును యీశరీరమున నున్న యవి. అవి రెండును పరస్పరసఖులు. పరమాత్మ జీవాత్మయందు సాక్షిరూ పముగానుండి దానికర్మము లన్నిటికిన్ని ఫలముల నిచ్చుచున్నయది. జీవా త్మ వాటినిపొంది అనుభవించుచున్నయది. పరమాత్మకు ప్రేమమునుంచి జీ వాత్మని పాలనచేయుచున్నాడు. జీవాత్మ సంసారమునందుండు కొని పరమా త్మకు ప్రీతిపూర్వకముగా దానికి ప్రియమయిన కార్యములను చేయుచున్నయ ది. పరమాత్మ సృష్టికర్త. జీవాత్మసృష్టి. పరమాత్మనియంత. జీవాత్మ దానియ ధీనము. పరమాత్మఇచ్చునది. జీవాత్మ అనుభవించునది. పరమాత్ముడొక్క డే మనకు సహాయము. మనము అతని ప్రసాదమువలన విషయసుఖములను ఆ త్మప్రసాదమును బ్రహ్మానందమును పొందుచున్నారము. జీవాత్మ ఈశరీరమ గు పంజరమున నుండుకొని నఖిలమాతయగు పరమాత్మునియొక్క రొమ్మునపె రుగుచున్నయది. ఉపయుక్తమయినదగుచుండగా, ఈశరీరమునుండివిడిచి పరమాత్మకు అనుచరమైనదై పరమాత్మతో నిత్యకాలము సంచారము చేయు చుండును.

మూ॥ సమానేవృక్షేపురుషో నిమగ్నోఽనీశయాశోచతిముహ్యా
మానః। జుష్టంయదాపశ్యత్యన్యమీశమస్యమహిమాన
మితివీతశోకః. ॥౨౪॥

ప॥ సమానే-వృక్షే - పురుషః - నిమగ్నః - అనీశయా- శోచతి-ము హ్యమానః-జుష్టం - యదా-పశ్యతి - అన్యం- ఈశం - అస్య -మహిమానం- ఇతి - వీతశోకః.

ప్ర॥ సమానేవృక్షే=ఒక్కవృక్షమగు శరీరమునందు, పురుషః=జీవు డు, నిమగ్నః=మునిఁగి, అనీశయా=దీనభావము చేత, ముహ్యమానః=మో హయుక్తుడై, శోచతి=దుఃఖించుచున్నాడు. జుష్టం = సేవితుడైన, అన్యం ఈశం=అన్యుడైన యీశునిన్ని, అస్యమహిమానం = ఇతనిమహిమనున్ను,

యదా=ఎప్పుడు, పశ్యతి=చూచుచున్నాడో, ఇతివీతశోకః = అప్పుడు శోకరహితుడగుచున్నాడు.

దం॥ జీవుడు దేహమనెడి వృక్షమునందు మగ్నుడై దీనభావముచేత మోహాయుక్తుడై దుఃఖించుచున్నాడు. అన్యమైన సేవితుడగు యీశునిన్ని అతని మహిమనున్ను చూచునప్పుడు శోకరహితుడగుచున్నాడు.

తా॥ ఎప్పుడు పరమేశ్వరుని మఱచి విషయ సుఖసాధనార్థమై సంసారమునందు మునిగిపోయెదమో, అప్పుడు మనకు అడుగు అడుగునకు శోకము కలుగును. అయితే యెప్పుడు ప్రీతిపూర్వకముగా సర్వసేవ్యుడైన పరమేశుని అతని మహిమను దర్శించెదమో మఱియు నతనిచే ప్రతిష్ఠితంబైన ధర్మమును శ్రద్ధతో సాధించుచున్నారమో అప్పుడు, శోకముండదు. పరమానందము కలుగును.

మూ॥ యదాపశ్యఃపశ్యతేరుక్మవర్ణం కర్తారమీశంపురుషంబ్రహ్మ
యోనిం । తదావిద్వాన్పుణ్యపాపేవిధూయనిరంజనః
పరమంసామ్యముపైతి । మహాన్తంవిభుమాత్మానం మ
త్వాధీరోనశోచతి. ॥౧౫॥

ప॥ యదా - పశ్యః - పశ్యతే - రుక్మవర్ణం - కర్తారం - ఈశం - పురుషం - బ్రహ్మయోనిం - తదా - విద్వాన్ - పుణ్యపాపే - విధూయ - నిరంజనః - పరమం - సామ్యం - ఉపైతి - మహాన్తం - విభుం - ఆత్మానం - మత్వా - ధీరః - న - శోచతి.

ప్ర॥ పశ్యః=చూపుగలవాడు, (జ్ఞానాపన్నుడగు సాధకుడు) రుక్మవర్ణం=జ్యోతిస్స్వరూపియును, కర్తారం=విశ్వకర్తయును, ఈశం=నాయకుడును, పురుషం=పూర్ణుడునైన, బ్రహ్మయోనిం=కారణస్వరూపుడగు బ్రహ్మమును, యదా=ఎప్పుడు, పశ్యతే=చూచుచున్నాడో, తదా=అప్పుడు, విద్వాన్=విద్వాంసుడు, పుణ్యపాపే=పుణ్యపాపములను, విధూయ=తిరస్కరించి, నిరంజనః=నిర్దోషియై, పరమం=శ్రేష్ఠమైనటువంటి, సామ్యమ్=పరమేశ్వరునితోటి సాటిని, ఉపైతి=పొందుచున్నాడు. మహాన్తం=గొప్పవాడును, విభుం=సర్వవ్యాపియునైనన, ఆత్మానం=పరమాత్ముని, మత్వా=తెలిసికొని, ధీరః=ధీమంతుడు, న శోచతి=దుఃఖించడు.

తా॥ ఏకాలమునందు జ్ఞానసంపన్నుడైన ధర్మనిష్ఠుడగు బ్రహ్మోపాసకుడు తనజ్ఞాననేత్రమువలన అతనిని ప్రత్యక్షముగా దర్శనముచేసి కొనుచున్నాడో వాడు అప్పుడు ఆపరమాత్మనుపొంది పాపమునుండి. ముక్తుడై పుణ్యఫలాకాంక్షుడై వేఱుకర్మములను చేయడు. వాడు లోకులహితము కొఱకును అతని ప్రీతినిమిత్తమును అతని ప్రియకార్యములను సాధించును. ఎప్పుడు ప్రభువు, హృదయమునందాసీనుడగుచున్నాడో అప్పుడుమనోవృత్తులన్నియు జయింపబడినవగుచున్నవి. అప్పుడు చిత్తము సామ్యభావము నొంది పరిశుద్ధమగుచున్నది. ధీరుడు అతని తెలిసికొని దీనభావముచేత మోహితుడై శోకించడు.

మూ॥ పరమేవాక్షరంప్రతిపద్యతే సయోహవైతదచ్ఛాయమ
శరీరమలోహితం శుభ్రమక్షరంవేదయతే. ॥౧౬॥

ప॥ పరం - ఏవ - అక్షరం - ప్రతిపద్యతే - సః - యః - హ - వై - తత్ - అచ్ఛాయం - అశరీరం - అలోహితం - శుభ్రం - అక్షరం - వేదయతే.

ప్ర॥ అచ్ఛాయం=తమోవర్జితుడును, అశరీరం=శరీరములేనివాడును, అలోహితం=లోహితాది గుణరహితుడును, శుభ్రం=పరిశుద్ధుడును, అక్షరం=అవినాశియునైన, తత్=దాన్ని (బ్రహ్మమును), యః=ఎవ్వడు, వేదయతే=తెలిసికొనుచున్నాడో, సః=వాడు, పరం=శ్రేష్ఠుడైన, అక్షరమేవ=క్షయములేనివానినే, ప్రతిపద్యతే=పొందుచున్నాడు.

దం॥ తమోశరీర లోహితాది రూపవర్జితుడై శుద్ధుడును అక్షయుడునైన, ఆబ్రహ్మమును ఎవడు తెలుసుకొనుచున్నాడో వాడు, నిత్యుడును శ్రేష్ఠుడునైన వాని పొందుచున్నాడు.

తా॥ పరమేశ్వరుడు సర్వదా సర్వత్రనిండియున్నాడు. పరిశుద్ధచిత్తమువలన అతనిని తెలిసికొనుటయె అతనిని పొందుట అగును.

మూ॥ అదృష్టమవ్యవహార్య మగ్రాహ్యమలక్షణ మచిన్త్యమ
వ్యపదేశ్య మేకాత్మ ప్రత్యయసారం ప్రపఞ్చోపశమశా
న్తం శివమద్వైతం. ॥౭౭॥

ప॥ అదృష్టం - అవ్యవహార్యం - అగ్రాహ్యం - అలక్షణం - అచిన్త్యం - అవ్యపదేశ్యం - ఏకాత్మప్రత్యయసారం - ప్రపఞ్చోపశమం - శాన్తం - శివం - అద్వైతం.

ప్ర॥ అదృష్టం=అతడు అదృశ్యుడు. అవ్యవహార్యం = జడవస్తువవలె ఉపయోగింపఁ బడకూడనివాడు. అగ్రాహ్యం= కర్మేంద్రియములచేత గ్రహింపఁ బడఁగూడనివాడు. అలక్షణం=చిహ్నరహితుడు. అచిన్త్యం=చింతింపఁ బడఁగూడనివాడు. అవ్యపదేశ్యం=వర్ణన చేయ నలవికానివాడు. ఏకాత్మప్రత్యయసారం=అద్వితీయమైన ఆత్మజ్ఞానమే ప్రమాణముగాగలవాడు. ప్రపఞ్చోపశమం=ప్రపంచధర్మాతీతి. శాంతం=శాంతరూపి. శివం=మంగళస్వరూపి. అద్వైతం=ఒక్కడే అయినవాఁడు.

దం॥ అతడుఅదృశ్యుడు. అవ్యవహార్యుడు. అగ్రాహ్యుడు. చిహ్నరహితుడు. అచింత్యుడు. అవర్ణనీయుడు. బ్రహ్మమొక్కటి యున్నదియను ఆత్మయొక్కజ్ఞానము ప్రమాణముగాఁగలవాడు. ప్రపంచధర్మాతీతి. శాంతరూపి. మంగళస్వరూపి. రెండుగాక ఒక్కడైనవాడు.

తా॥ ఆయనంతజ్ఞానస్వరూపుడైన యీశ్వరుడు చక్షుగోచరుడు కాడు. అతనినిహస్తములచే గ్రహింపకూడదు. అతనిని మనసుచేచింతించకూడదు. ఒకపరిమితపదార్థమువలె బుద్ధిచేవిశేషముగా నెఱుగకూడదు. అతడుకేవలం నిర్మలమైనసహజజ్ఞానముచే తెలియతగ్గవాడు. ఒక్కఆత్మ ప్రత్యయముయొక్కబలముచేతనే అజ్ఞానగోచరుడగు సత్యసుందర మంగళపురుషుని అస్తిత్వమునందువిశ్వాసము చేయుచున్నారము. జ్ఞానముయే అక్షర అహృతఅనంతపురుషుని తెలుపుచున్నయదో ఆత్మఆపూర్ణపురుషుని అస్తిత్వమును నమ్ముచున్నయది. జ్ఞానముచేయథార్థము తెలియుచున్నయది. ఆయథార్థమునందు ఆత్మకునమ్మిక కలుగుచున్నయది. గనుకనే ఇది స్వభావసిద్ధము. ఆత్మప్రత్యయమే, అతనిఅస్తిత్వ ప్రామాణ్యస్థాపనకు ఒక్కహేతువు. ఎప్పుడుఆత్మప్రత్యయసిద్ధమైన అనంతపురుషుడు స్వచ్ఛజ్ఞానముచే ప్రకాశించుచున్నాడో అప్పుడుబుద్ధి అతనిజగద్రచనయొక్క కౌశలమునుచూపి అతనిజ్ఞానముయొక్క ఆభ్యాసమును పొందుచున్నది. మఱియుజగత్తుయొక్క మంగళోద్దేశ్య నియమమునుచూపి ఆనియామకుని మంగళభావమును స్ఫుటపఱచుచున్నది. పరిమితబుద్ధి అంత్యరహితుడయిన పురుషునిఅంతము తెలిసికొనచాలనిదియైనను స్వచ్ఛజ్ఞానమును అధికముగా పోషణచేయుచున్నది. గనుకనే బ్రహ్మజిజ్ఞాసులైన ముముక్షువులు జగత్తుయొక్క అంతర్బాహ్య విషయములను వాలోచించుటచే బుద్ధినిశుద్ధిచేయుట యందలక్ష్యముంచరు. బుద్ధిపరిశుద్ధమయ్యేనేని అమలజ్ఞానమును ఆత్మజ్ఞానముయొక్క అధికారోద్దేశ్యమును మనము విశేషముగా స్పష్టముగాపొందుచున్నాము. ఎవనివలన ఈజగత్తు సృష్టింపబడి సంసారమునందు నియమింపబడియున్నదో, అతడు సర్వసంసారధర్మాతీతి. అతనికిరాగద్వేషములు మొదలగు ఒక్క మానసీకవృత్తియులేదు. గనుకనే అతడుశాంతుడు. అతడుమంగళస్వరూపి. అతడుఅందఱికిని మంగళమును ఉద్దేశించి యీసంసారమునునియతముగా పాలనచేయుచున్నాడు. అతనికిసమానుడునుఅధికుడును అయిన రెండవవాడొకడునులేదు. అతడు అద్వితీయుడు.

మూ॥ తదేతత్ ప్రేయఃపుత్రాత్ ప్రేయోవిత్తాత్ ప్రేయోఽ
న్యస్మాత్ సర్వస్మాత్ అన్తరతరం యదయమాత్మా. ॥౭౮॥

ప॥ తత్ - ఏతత్ - ప్రేయః - పుత్రాత్ - ప్రేయః - విత్తాత్ - ప్రేయః -అన్యస్మాత్ - సర్వస్మాత్ - అన్తరతరం - యత్-అయం - ఆత్మా.

ప్ర॥ యత్ అయంఆత్మా = ఏయీపరమాత్మ, సర్వస్మాత్ = అన్నిటికంటె, అన్తరతరమ్ = మిక్కిలి ఆన్తరమయినదో, తత్ ఏతత్ = అదియగు ఇది (అదియగు యీబ్రహ్మము), ప్రేయః=ప్రియతరమైనది. పుత్రాత్= పుత్రునికంటె, ప్రేయః=ప్రియతరమయినది. విత్తాత్ =ధనముకంటె, ప్రేయః=ప్రియతరమయినది. అన్యస్మాత్ = అన్యములయిన ప్రియాస్పదవిషయములకంటె, ప్రేయః=ప్రియతరమైనది.

దం॥ ఎవ్వడు అన్నిటికంటె అంతరమయిన పరమాత్ముడో అతడగునితడు, పుత్రునికంటె నధికప్రియుఁడు. విత్తమునకంటె అధికప్రియుడు. ప్రియకరమైన వేరుపదార్థములన్నిటికంటెను అధికప్రియుడు.

తా॥ అతనికంటె అంతరికమైన ప్రియతరుడగు మిత్రుడు మనకు వేఱొక్కరుడు లేరు.

మూ॥ సయోన్యమాత్మనః ప్రియంబ్రువాణంబ్రూయాత్ । ప్రియగ్ రోత్స్యతీతి ఈశ్వరోహ తథైవస్యాత్. ॥౭౯॥

ప॥ సః - యః - అన్యమ్ - ఆత్మనః - ప్రియం - బ్రువాణం- బ్రూయాత్ - ప్రియం-రోత్స్యతి - ఇతి-ఈశ్వరః - హ-తథా - ఏవ-స్యాత్.

ప్ర॥ సయః=ఇట్లు తెలిసికొనిన ఒకానొకడగు విద్వాంసుడు, ఆత్మనః=పరమాత్మకంటె, అన్యమ్=ఇతరమయిన, ప్రియం=ప్రియవస్తువు, (అస్తీతి=ఉన్నదని) బ్రువాణం =పలుకుచున్నవానిని(గూర్చి, ఈశ్వరోహ = ఈశ్వరుడే, ప్రియమ్=ప్రియమయినదానిని, రోత్స్యతీతి =నశింపఁజేయుచున్నాడని, బ్రూయాత్=పలుకును. తథైవ = ఆప్రకారముగానే, స్యాత్= అగును.

దం॥ బ్రహ్మమునకంటె నన్యమైన పుత్రాదికమును ప్రియముగ తలంచువానికి బ్రహ్మవాదినీ ప్రియమయినదానిని ఈశ్వరుడు నశింపఁజేయుచున్నాడని పలుకును. అట్లు చెప్పుటకు అతడు సమర్థుడు. అలాగే యగుచున్నది.

తా॥ పుత్రదారాధన జనాదికము సమస్తముఅనిత్యము. ఈసంసారము, ఈసకల ప్రియవస్తువులు, వీటితో నెప్పుడైనను ఒకప్పుడు విచ్ఛేదము కాఁదగినది. అయితే అంతరతముడైన పరమాత్మునితో నొకప్పుడును విచ్ఛేదము కలుగదు. ఈశ్వరునికంటె అన్యములను ప్రియమని యెవ్వరెవ్వరు చెప్పెదరో వారి ప్రియవస్తువులు ఆవశ్యము వినాశము పొందును. ఈవాక్యము నిస్సంశయము. విషయాసక్తియును దురభిమానమునుగల మనుజులకు ఇట్లు ఉపదేశించుటకు బ్రహ్మోపాసకులయిన జ్ఞానుల కధికారముకలదు, మరియు వారి యుపదేశమును ఎవరు పరిహసించెదరో వారికి దుఃఖము కలుగును. అన్నిటికంటెనంతరమును మంగళమున్నైన పరమాత్ముడే యన్నిటికంటె ప్రియతముఁడు. అతనిని ప్రీతిచేసినట్టయితే, అతని ప్రేమాస్పదములైన అన్నిటిని ప్రీతిచేసినట్టు. మరియు ఈ జగత్సంసారముయొక్క మంగళమునకై అతడు దేనియందు విశేషస్నేహప్రీతులు ఉంచవలయునని ఆజ్ఞచేసియున్నాడో వాటియొక్క విషయమై సమానాధికమైన ప్రీతిస్నేహములను చేయవలెను. అయినను పరమాత్మునికంటె అన్యవస్తువులయందు సమానాధికప్రీతియుంచి దానియందుమునిగిపోవుట పరిశుద్ధమును న్యాయమున్నైన ప్రీతికిరీతిగాదు.

మూ॥ ఆత్మానమేవప్రియముపాసీత।సయఆత్మానమేవ ప్రియముపాస్తేనహాస్య ప్రియంప్రమాయుకంభవతి. ॥౮౦॥

ప॥ ఆత్మానం - ఏవ - ప్రియం - ఉపాసీత - సః - యః - ఆత్మానం - ఏవ - ప్రియం - ఉపాస్తే - న - హ - అస్య - ప్రియం - ప్రమాయుకం - భవతి.

ప్ర॥ ఆత్మానమేవ=పరమాత్మునినే, ప్రియం=ప్రీతికివిషయముగా, ఉపాసీత=ఉపాసించుడీ. సయః=ఒకానొకడగుఎవడు, ఆత్మానమేవ=పరమాత్మునినే, ప్రియం=ప్రియమైనవానినిగా, ఉపాస్తే=ఉపాసనచేయుచున్నాడో, అస్య=ఇతనియొక్క, ప్రియమ్=ప్రియము (వీరు ప్రీతియుంచిన వస్తువు) ప్రమాయుకం=మరణశీలము, న భవతి=కాదు.

దం॥ పరమాత్మునినే ప్రీతికివిషయముగా ఉపాసనచేయుడీ. ఎవ్వడు పరమాత్మునినే ప్రియమైనవానినిగా ఉపాసనచేయుచున్నాడో ఇతనియొక్కప్రియము మరణశీలమైనదికాదు.

తా॥ ఎవ్వడు మన మానసక్షేత్రమునందు ప్రేమయనెడి పుష్పముయొక్క లేతమొగ్గను ప్రయత్నముచేత నుంచెనో ఆమొగ్గనువృద్ధిఁ బొందింపఁజేసిదానిచేత ఆపరమేశ్వరునికి పూజచేయవలయును. నాశనరహితుడైన పరమేశ్వరుడు ఎవనికిప్రియుడో వానియొక్కప్రియము ఎప్పటికిని నశింపదు. దానికి ఆప్రియముతోడ వియోగము ఏనాటికిని కలుగదు.

మూ॥ ఆత్మావాఅరేద్రష్టవ్యః శ్రోతవ్యోమన్తవ్యో నిదిధ్యాసితవ్యః. ॥౮౧॥

ప॥ ఆత్మా - వై - అరే - ద్రష్టవ్యః - శ్రోతవ్యః - మన్తవ్యః - నిదిధ్యాసితవ్యః.

ప్ర॥ అరే=ఓమైత్రేయీ! ఆత్మావై=పరమాత్మయే, ద్రష్టవ్యః=చూడఁదగినది. శ్రోతవ్యః=వినఁదగినది. మన్తవ్యః=మననము చేయఁదగినది. నిదిధ్యాసితవ్యః=నిశ్చయముగా ధ్యానింపఁదగినది,

డం॥ పరమాత్మయే దర్శింపఁదగినది వినఁదగినది. మననముచేయఁదగినది. నిస్సందేహముగా తెలిసికొనఁ దగినది.

తా॥ పరమాత్మునియొక్క దర్శనము చేయవలయును. అనగా, నతనియొక్క యీవిశ్వసృష్టియందు నతనిజ్ఞానశక్తి మహిమలను తెలుసుకోవలయును. అతడుఅన్నిటికిని ప్రాణస్వరూపుడై సర్వత్ర ఉన్నాడని అతనిని యెఱుగవలయును. మరియు ఆచార్యునిసన్నిధానమున అతనిమహిమయొక్క ప్రతిపాదక ఉపదేశవాక్యములన్నియు నతిశ్రద్ధతో శ్రవణము చేయవలయును. జగత్తునందు అతనిమహిమను దర్శనముచేసిమఱియు ఆచార్యసన్నిధానమున అతనిమహాత్మ్య శ్రవణముచేసి వాటినన్నిటిని మరలమరల నాలోచనపూర్వకముగా మననముచేయవలయును. మరియుఅతనిని నిశ్చయముగా తెలుసుకొనవలయును. అతని అస్తిత్వమునందు సంశయములేనివారలై అతనియందుఆత్మను ఉంచవలయును.

మూ॥ సవాఅయమాత్మా సర్వేషాంభూతానా మధిపతిః । స
ర్వేషాం భూతానాగ్ రాజా. ॥౮-౨॥

ప॥ సః - వై - అయం - ఆత్మా - సర్వేషాం - భూతానాం - అధిపతిః - సర్వేషాం - భూతానాం - రాజా.

ప్ర॥ సోయం=అట్టియీ, ఆత్మావై = పరమాత్మే, సర్వేషాం భూతానాం=సమస్తభూతములకును, అధిపతిః=అధిపతి. సర్వేషాం భూతానాం =సమస్తభూతములకును, రాజా=రాజు.

తా॥ పరమాత్మ సమస్తభూతములయొక్క యధిపతి. సర్వభూతములకురాజు. ఇతడు అన్నిటిని నియమమునం దుంచియున్నాడు. మఱియు నుపయుక్తమైన దండపురస్కారములను చిరకాలముగా ఇచ్చుచున్నాడు.

మూ॥ తద్యథారథనాభౌచరథనేమౌచారాః సర్వేసమర్పితాః।
ఏవమేవాస్మిన్నాత్మని సర్వాణిభూతానిసర్వే దేవాఃస
ర్వేలోకాః సర్వేప్రాణాః సర్వఏతఆత్మానః సమర్పితాః॥

ప॥ తత - యథా - రథనాభౌ - చ - రథనేమౌ-చ-అరాః - సర్వే - సమర్పితాః - ఏవం - ఏవ - అస్మిన్ - ఆత్మని - సర్వాణి - భూతా

ని - సర్వే - దేవాః - సర్వే - లోకాః - సర్వే-ప్రాణాః - సర్వే - ఏతే-ఆత్మానః-సమర్పితాః ॥ ౮-౩ ॥

ప్ర॥ తత్ యథా=అదియెట్లనగా, అరాఃసర్వే=చక్రము మధ్యనుండు కోయ్యలు (ఆకులు) అన్నియు, రథానాభౌచ=చక్రముయొక్క నాభియందును, రథనేమౌచ = చక్రముయొక్క చుట్టునందును, సమర్పితాః=ఉంచఁబడియున్నవి; ఏవంమేవ=ఈవిధముగానే, అస్మిన్నాత్మని = ఈపరమాత్మయందు, సర్వాణిభూతాని=సకలభూతములు, సర్వేదేవాః =సమస్తదేవతలు, సర్వేలోకాః=సమస్తలోకములు, సర్వేప్రాణాః=అన్నిప్రాణములు, సర్వేఏతేఆత్మానః=ఈ సకలజీవులు, సమర్పితాః=ఉంచబడియున్నవి.

డం॥ చక్రముయొక్క మధ్యనుండు కఱ్ఱలు (ఆకులు) దాని నాభియందును చుట్టునందును యెట్లు ఉంచబడియున్నవో, ఆప్రకారముగ ఈపరమాత్మయందు సకలభూతములు సమస్తదేవతలు సకలలోకములు అన్నిప్రాణములు, ఈ సకలజీవులు, సమర్పితములయి యున్నవి.

తా॥ జలము వాయువు అగ్నిమొదలగు భూతములున్ను మనుష్యులకంటె మిక్కిలి శ్రేష్ఠములై అన్యలోకమందు నివసించియున్న పుణ్యజీవులయొక్క జీవములున్ను సూర్యచంద్రులు మొదలుగాగల గ్రహములున్ను పృథివ్యాది లోకములున్ను జీవులయొక్క ప్రాణవ్యాపారము లన్నియున్ను సమస్తలోకముల యందుండెడి అనంత జీవులయొక్క ఆత్మసమూహములున్ను ఈసమస్తమున్ను పరమాత్మను అవలంబించి యున్నవి.

మూ॥ యుజేవాంబ్రహ్మపూర్వ్యంనమోభిః । అనాదిమత్త్వం
విభుత్వేనవర్తసేయతో జాతానిభువనానివిశ్వా. ॥౮-౪॥

ప॥ యుజే - వాం-బ్రహ్మ - పూర్వ్యం - నమోభిః-అనాదిమత్ - త్వం - విభుత్వేన - వర్తసే - యతః - జాతాని - భువనాని - విశ్వా.

ప్ర॥ వామ్=మీయొక్క, పూర్వ్యం=చిరంతనుడైన, బ్రహ్మ=బ్రహ్మమును, నమోభిః = నమస్కారములచేత, యుజే = ధ్యానించుచున్నాను. అనాదిమత్=ఓ ఆద్యంతశూన్యుడవగు ఓపరమాత్మా, త్వం=నీవు, విభుత్వే=వ్యాపకత్వముచేత, వర్తసే = ఉన్నావు. యతః=నీవల్ల, విశ్వానిభువనాని = అన్నిలోకములు, జాతాని=కలిగినవి.

దం॥ నేను మీయొక్క చిరంతనుడైన బ్రహ్మమును నమస్కారముల చేత ధ్యానించుచున్నాను. ఆద్యంతశూన్యుడవగు ఓపరమాత్మా! నీవు సర్వవ్యాపివైయున్నావు. నీవల్ల అన్నిలోకములు కలిగినవి.

తా॥ బ్రహ్మవాదులగు ఆచార్యులు శిష్యులకుఁ జెప్పెదరు. నేను నమస్కార పూర్వకముగ మీయొక్కయు నాయొక్కయు చిరంతనుడైన పరబ్రహ్మమును ధ్యానమును చేసెదను. మీరునునాతో అతనిని ధ్యానించుడు.

మూ॥ ఇహైవసన్తోఽథవిద్మస్తద్వయంనచేదవేదిర్మహతీవినష్టిః।
యఏతద్విదురమృతాస్తే భవన్త్యథేతరే దుఃఖమేవాపియన్తి. ॥౬౫॥

ప॥ ఇహ - ఏవ - సన్తః - అథ - విద్మః-తత్ - వయం-న - చేత్ - అవేదిః - మహతీ - వినష్టిః - యే - ఏతత్ - విదుః - అమృతాః - తే - భవన్తి - అథ-ఇతరే - దుఃఖం-ఏవ - అపియన్తి.

ప్ర॥ అథ= తర్వాత, ఇహఏవసన్తః = ఐహికమునందుండగానే, వయం=మనము, తత్=దాన్ని (బ్రహ్మమును), విద్మః = తెలిసికొనుచున్నారము. నచేత్ అవేదిః= తెలిసినవారలుగామేని, మహతీవినష్టిః =విస్తారమయిన వినాశనమున్నయది. యే=ఎవ్వరు, ఏతత్=దీన్ని (బ్రహ్మమును), విదుః= తెలిసికొనియెదరో. తే=వారు, అమృతాః=నిత్యపదవిగలవారు, భవన్తి= అగుచున్నారు. అథ=పిమ్మట, ఇతరే = (బ్రహ్మవిదులు) అన్యులు, దుఃఖమేవ=దుఃఖమునే, అపియన్తి=పొందుచున్నారు.

దం॥ ఐహికమునందుండగానే మనము బ్రహ్మమును తెలిసికొనుచున్నాము. తెలిసినవారలుగామేని మనకు మహద్వినాశము కలుగును. ఎవరు ఈబ్రహ్మమును తెలిసికొనియెదరో వారు నిత్యపదవి గలవారగుచున్నారు. పిమ్మట వారికన్యులు దుఃఖమునే పొందుచున్నారు.

తా॥ ఏమిఆశ్చర్యము! మనమిచ్చటనుండియే అతనిని ఎఱిగెదము. ఈ అంధకారమయమైన సంసారమునందు మునిగి దానిచే కప్పఁబడియుండియు, మనయొక్క జ్ఞానచక్షువు ఆసత్యజ్ఞానజ్యోతిని గ్రహించగలదైయున్నయది. మఱియు మనహృదయములు పరమేశ్వరునికొఱకు పరిశుద్ధప్రీతిని

సమర్పించి, పాపములనెడి తాపములనుండి రక్షింపబడుచున్నయవి. దీనికంటె ఆశ్చర్యమేమియున్నది. ఈ విషయమునందు మనము ధన్యులమైతిమి. అతడు ఈభూలోకమునందు ఎన్నివిధములయిన జంతువులను సృష్టిచేసెనో, వాటికన్నిటికిని ఇట్టిశక్తియు, అధికారమునివ్వలేదు. మిగులకృపఁజేసి మనకివి అన్నియునిచ్చెను. వీటిచేత మనము కృతార్థులమగుచున్నారము. వీటిచే మనము సకలసంపదలు పొందెదము. మనము అతనిని ఇచ్చట ఎఱుగలేమేని, మఱియు అతనితో అఖండమయిన నిత్యసంబంధమును నిబద్ధము చేయమేని, మనమప్పుడు, అంత్యములేని దుర్గతిని పొందుదుము. అట్లాయెనేని యీ సంసారమనెడి విపత్సాగరమునందుపడి వేఱెచ్చట ఆశ్రయమును పొందుదుము. లోకులవద్ద నిష్ఠురఘాతనుపొంది, మఱి యెచ్చటచల్లగా అగుదుము? మృత్యుభయమునుండి మనలను ఎవ్వడు రక్షణచేయును?

మూ॥ తతోయదుత్తరతరం తదరూపమనామయం।యఏతద్వి
దురమృతాస్తే భవన్త్యథేతరే దుఃఖమేవాపియన్తి॥౬౬॥

ప॥ తతః - యత్ - ఉత్తరతరం - తత్ - అరూపం - అనామయం-యే - ఏతత్ - విదుః - అమృతాః - తే - భవన్తి - అథ - ఇతరే - దుఃఖం - ఏవ - అపియన్తి.

ప్ర॥ తతః=ఆకార్యమునకంటె, యత్=ఏది, ఉత్తరతరం=కారణమునకు కారణమో, తత్ = అది,(బ్రహ్మము), అరూపం = రూపరహితము. అనామయం=రోగశోకరహితము. యే=ఎవరు, ఏతత్=(దీనిని), బ్రహ్మమును, విదుః=తెలిసికొనియెదరో, తే=వారు, అమృతాః=మరణధర్మములేనివారు, భవన్తి=అయ్యెదరు. అథ=పిమ్మట, ఇతరే=అన్యులు, దుఃఖమేవ=దుఃఖమునే, అపియన్తి=పొందెదరు.

దం॥ ఎవడుకారణమునకు కారణమో ఆబ్రహ్మము అరూపము. నిరామయము. ఎవరు ఇతనిని తెలిసికొనియెదరో వారు అమృతులయ్యెదరు. వారికన్యులు దుఃఖమునుపొందెదరు.

తా॥ ఈసంసారమునందు యేకారణమువల్ల సకలకార్యములు కలుగుచున్నయవో, ఆసకలకారణములకును కారణుడు పరబ్రహ్మము. అతడుదూ

పరహితుడు. నిరామయుడు. ఎవరుఅతనిని జ్ఞాన నేత్రముచే ప్రత్యక్షముచేసికొని యితనితో అభేద్యమైనసంబంధమును నిబద్ధము చేసికొనియెదరోవారు, నిత్యపదవిగల వారయ్యెదరు. వారికన్యులు సాంసారిక శోకాదులను అతిక్రమించలేరు.

మూ॥ తతఃపరంబ్రహ్మ పరంబృహన్తంయథానికాయంసర్వభూ
తేషుగూఢం। విశ్వస్యైకంపరివేష్టితారమీశం తంజ్ఞా
త్వాఽమృతాభవన్తి. ॥౨౭॥

ప॥ తతః-పరం - బ్రహ్మ-పరం - బృహన్తం-యథానికాయం - సర్వభూతేషు-గూఢం - విశ్వస్య-ఏకం - పరివేష్టితారం-ఈశం - తం-జ్ఞాత్వా - అమృతాః - భవన్తి.

ప్ర॥ తతఃపరం=విశ్వకార్యమునకు కారణమును, బ్రహ్మపరం=బ్రహ్మమును, బృహన్తం=గొప్పదియను, యథానికాయం=శరీరమును అతిక్రమించకుండ, సర్వభూతేషు=సమస్తభూతములయందును, గూఢం = అంతరమైయున్న, విశ్వస్య=ప్రపంచమునకు, ఏకం=ఒక్కడైనటువంటి, పరివేష్టితారం=చుట్టుకొనఁబడిన, తం ఈశం=ఆయీశ్వరుని, జ్ఞాత్వా = తెలిసికొని, అమృతాః=చావులేనివారుగా, భవన్తి=అగుచున్నారు.

దం॥ జగత్కారణుడును, పరబ్రహ్మమును, గొప్పవాడును, సర్వభూతముల కాయమునందు గూఢరూపియును, జగత్తునందు ఏకవ్యాపియునైన యీశుని తెలిసికొని అమృతులయ్యెదరు.

తా॥ అతనివలన ఈజగత్తంతయు సృష్టింపఁబడెను. గనుకనే అతడు విశ్వకార్యమునకు కారణుడు. మఱియు గొప్పవాడు. అతడు అంతర్బాహ్యములయందంతట స్థితుడైయున్నాడు. అయినను, అతనిని చక్షువులచే చూడఁగూడదు. కారణమేమనగా, అతడు జ్ఞానస్వరూపుడు. జ్ఞానస్వరూపుని జ్ఞానముచే నెఱుఁగవచ్చును. ఎవరు ఇతనిని తెలిసికొనియెదరో వారికి ఇతనితో నిత్యసహవాసము కలుగుచున్నది.

మూ॥ సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితం। సర్వ
స్యప్రభుమీశానం సర్వస్యశరణంసుహృత్. ॥౨౮॥

ప॥ సర్వేన్ద్రియ గుణాభాసం - సర్వేన్ద్రియ వివర్జితం - సర్వస్య ప్రభుం - ఈశానం - సర్వస్య - శరణం - సుహృత్.

ప్ర॥ సర్వేన్ద్రియ గుణాభాసం=అతడు సకలేంద్రియగుణములను ప్రకాశింపఁజేసెడివాడు. సర్వేన్ద్రియ వివర్జితం=సకలేంద్రియ రహితుడు. సర్వస్య=అన్నిటికి, ప్రభుం=ప్రభువు. ఈశానం=ఈశ్వరుడు. సర్వస్య=అన్నిటికిని, శరణం=రక్షకుడు. సుహృత్=మిత్రుడు.

దం॥ అతడు సర్వేంద్రియములను ప్రకాశింపఁజేసెడివాడు. సకలేంద్రియరహితుడు. అన్నిటికిని ప్రభువు. ఈశ్వరుడు. అన్నిటియొక్క రక్షకుడు. మిత్రుడు.

తా॥ అతడు మనకు జ్ఞానసుఖసామర్థ్యములను ఇవ్వఁగోరి, యింద్రియములన్ను, దానికి ఉపయోగములైన, వివిధగుణములచే నలంకరించెను. చక్షువు విశ్వాధిపతియొక్క విశ్వరాజ్యమునందలి అత్యాశ్చర్యమైన శోభను అవలోకించి తృప్తియగుచున్నయది. కర్ణము మనోహరమైనది; మఱియువిహంగరవము, సుమధుర సంగీత స్వరము, బ్రహ్మగుణాను కీర్తనము, వీటిని శ్రవణముచేసి అమృతాభిషిక్తమగుచున్నయది. నాలుక నానావిధ రసమిళితమైన చర్వ్యచోష్యలేహ్య పేయములగు వివిధప్రకారములైన మంచిరుచిగల వస్తువులయొక్కరుచిని గ్రహించి, తృప్తియగుచున్నయది. ఘ్రాణేంద్రియముగల నాసిక అశేషముగా సుగంధపుష్పములయొక్క మనోహరములైన సౌరభమును గ్రహించుచున్నది. మఱియు సర్వాంగ వ్యాపియగు స్పర్శేంద్రియము సుస్నిగ్ధసుందర మారుతమునందు స్నిగ్ధమై మనుష్య సుఖసరోవరమును పూర్ణముచేయుచున్నయది. వీటికన్నిటికిని సకలమంగళాకరుడైన పరమేశ్వరు డొక్కడే కారణము. అతడు ఈ యింద్రియ సముదాయమునకు ఎట్టిశక్తిని ఇచ్చెనో అట్టి విషయములన్నిటియందును అవిశపయోగమగునట్లు సృష్టించినందుచేతనే, మనముఅతనిచే నివ్వఁబడిన విశేషసౌఖ్యములయందు సుఖమునొందియున్నారము. అతడుమనకు హస్తద్వయములిచ్చెను. మనము సకలవస్తువులనున్ను గ్రహించగలవారమై యున్నారము. అతడు పదయందు గమనేంద్రియమును చేర్చినందుచేతనే, మనముసర్వత్ర గమనాగమనములు చేయసమర్థులము అయియున్నారము. అతడుమనకు వా

గింద్రియము నిచ్చినందుచేతనే, మనము మనమనో భావములన్నియు ప్రకాశింపఁజేసి సుఖము నొందెదము. అతడు మనయొక్క వేర్వేఱు యింద్రియమును సుఖమనియెడిమందిరమునకు వేర్వేఱు గడపగావించెను. మనయొక్క ప్రత్యేక ప్రత్యేక జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు వేర్వేఱు కల్యాణమయమైన చెలమవంటిదై యెడతెగక కల్యాణవారి బయలు వెడలు నట్లు చేయుచున్నయది. దానిచే సకల కల్యాణములకును ఆకర స్వరూపుఁడైన అద్వితీయుఁడగు విశ్వవిధాతయొక్క అద్భుతమహిమ ప్రకాశించుచున్నయది. అతడు జీవులయొక్క యుపకారార్థమైయాశ్చర్యమైన యీ యింద్రియములనన్నిటిని సృజన చేసెను. మరియతనియొక్క అధిష్ఠానమునందే యీయింద్రియములయొక్క సమూహము ప్రకాశించుచున్నయది. అయినను అతడు స్వయముగా సకలేంద్రియ వివర్జితుడు. అతనికి జ్ఞానముకొఱకు ఇంద్రియాపేక్ష లేదు. అతనికికర్మనిమిత్తమై యే యింద్రియమున్ను ప్రయోజనము లేదు. అతడు చక్షుఃకర్ణవిహీనుఁడయ్యును అన్నిటిని చూచుచున్నాడు. అన్నిటిని వినుచున్నాడు. మరియు పాణిపాదములు లేనివాడయ్యు సర్వత్ర గమనము చేయుచున్నాడు. సకలమును గ్రహణము చేయుచున్నాడు. ఇతడు అన్నిటికిని ప్రభువు. అన్నిటికిని ఈశ్వరుడు. అన్నిటికిని ఆశ్రయుడు. అన్నిటికిని మిత్రుడు.

మూ॥ మహాన్ప్రభుర్వైపురుషః సత్వస్యైషప్రవర్తకః।సునిర్మ
లమిమాంశాన్తిం ఈశానోజ్యోతిరవ్యయః. ॥౭౯॥

ప॥ మహాన్ - ప్రభుః - వై - పురుషః - సత్వస్య - ఏషః - ప్రవర్తకః - సునిర్మలం - ఇమాం - శాన్తిం - ఈశానః - జ్యోతిః-అవ్యయః.

ప్ర॥ మహాన్ = (అతడు) గొప్పవాడు, ప్రభుః = ప్రభువు, పురుషః = పూర్ణుడు, జ్యోతిః = జ్యోతిస్వరూపుడు, అవ్యయః = నాశనరహితుడున్నైన, ఏషః = ఈ, ఈశానః = ఈశ్వరుడు, ఇమాంసు నిర్మలంశాన్తిం = ఈ అతినిర్మలమైనశాంతినియుద్దేశించి, సత్వస్యప్రవర్తకః = ధర్మమునందు ప్రవర్తింపఁజేయువాడు.

దం॥ అతడు గొప్పవాడు, ప్రభువు, పూర్ణుడు, జ్ఞానజ్యోతిస్వరూపుడు, అవ్యయుడున్నైన ఈశ్వరుడు ఈ అతినిర్మలశాంతిని యుద్దేశించి ధర్మమునందు ప్రవర్తింపఁజేయుచున్నాడు.

తా॥ ఈయన మంగళమయుడయిన మహాపురుషుడు. మనకొఱకు కేవల ఇంద్రియ సుఖములను మాత్రమిచ్చి పశువులవలె సంసారమునందు బద్ధము చేసి యుండలేదు. మఱియు మనకు అమూల్యమైన ధర్మమునిచ్చి మనలను స్వాధీనులఁగావించెను. అతడు విషయసుఖములకంటె వెయ్యిపాళ్లు ఉత్కృష్టమయిన ఆత్మప్రసాదమును ఉద్దేశించి తానే ధర్మమునందు, ప్రవర్తకుఁడగుచున్నాడు. అతడు మనఆత్మయందు శుభబుద్ధిని, ధర్మబలమును నియతముగా ప్రేరణచేయుచున్నాడు. మనము అతనియొక్క ప్రసాదమువలన ధర్మబలములచే స్వాధీనులమయి ముక్తికి అధికారులమగుచున్నారము.

దశమోధ్యాయము.

మూ॥ ఓమితిబ్రహ్మసర్వేఽస్మై దేవాబలిమాహరన్తి మధ్యేవా
మనమాసీనం విశ్వేదేవాఉపాసతే. ॥౮౦॥

ప॥ ఓం - ఇతి - బ్రహ్మ - సర్వే - అస్మై - దేవాః - బలిం - ఆహరన్తి - మధ్యే - వామనం - ఆసీనం - విశ్వే - దేవాః - ఉపాసతే.

ప్ర॥ ఓమితి = ఓం అనునది బ్రహ్మము. అస్మై = ఈబ్రహ్మము కొఱకు, సర్వేదేవాః = దేవతలందఱు, బలిం = పూజను, ఆహరన్తి = పొందించుచున్నారు. మధ్యే = (జగతికి) మధ్యయందు, ఆసీనం = ఉండెడి, వామనం = పూజనీయుని, విశ్వేదేవాః = సమస్తదేవతలు, ఉపాసతే = ఉపాసించుచున్నారు.

దం॥ ఓంకారము బ్రహ్మము. ఈబ్రహ్మముకొఱకు సమస్తదేవతలు పూజను పొందించుచున్నారు. జగతికి మధ్యముననుండెడి పూజనీయుని దేవతలందఱు ఉపాసించుచున్నారు.

తా॥ అద్వితీయుడగు ఈజగత్కర్త ఈశ్వరుడు. మహేశ్వరుడు. పరమేశ్వరుడు. పరమాత్మ. పరబ్రహ్మము. మొదలగుశబ్దములకు ఎట్లువాచ్య

డో అట్లుఓంకారమునకును వాచ్యుడు. ఎవ్వడుసృష్టిస్థితి ప్రళయకర్తయో అతడేయీశ్వరుడు. అతడేబ్రహ్మము. అతడేఓంకార ప్రతిపాద్యుడగు మహా పురుషుడు. పృధివికంటె, ఉత్కృష్టమైన ఇతరలోకములయందు వాసము చేసెడివారగు దేవగణములు నియతముగా అతనిని ఆరాధనచేయుచున్నారు. మనమున్ను గొప్పయునుశ్రేష్ఠమునైన పదవియందుండఁ గోరితిమేని అప్పు డుమనము చేయఁదగినదిదే. అనఁగా దేవతలవలె దివ్యమంగళస్వరూపునికి, మి క్కిలిలోఁ బడినవారలమై, అనుసరించిన వారలమైయుండి, అతనివిషయమైన ప్రీతివృత్తినిపెఱుగఁజేసి ప్రకాశమునుపొంది అతనియొక్క ఉపాసనయందు ఆసక్తికలవారలమై యుండవలయును.

మూ॥ ఓమిత్యేవంధ్యాయథ ఆత్మానంస్వస్తివః పారాయతమ
సఃపరస్తాత్ । ఓంకారేణైవాయతనే నాన్వేతివిద్వాన్
యత్తచ్ఛాన్తమజరమ మృతమభయంపరఞ్చ. ॥౯౧॥

ప॥ ఓం - ఇతి - ఏవం - ధ్యాయథ - ఆత్మానం - స్వస్తి - వః - పారాయ - తమసః - పరస్తాత్ - ఓంకారేణ - ఏవ - ఆయతనేన - అన్వేతి - విద్వాన్ - యత్ - తత్ - శాన్తం - అజరం - అమృతం - అభయం - పరమ్ - చ.

ప్ర॥ ఓంఇతిఏవం=ఓంకారమే ఆలంబనముగా గలవారలై, ఆత్మానం=పరమాత్మను, ధ్యాయథ=ధ్యానముచేయుడీ! తమసః=అజ్ఞానాంధకారమునకంటె, పరస్తాత్=అవలనుండెడి, పారాయ=గట్టుకొఱకు (బ్రహ్మస్వరూపమును తెలిసికొనుటకొఱకు), వః=మీకు, స్వస్తి=మంగళము,(అస్తు= అగునుగాక)! ఓంకారేణఏవ ఆయతనేన = ఓంకార సాధనముచేతనే, విద్వాన్=జ్ఞాని, యత్=దేనిని, అన్వేతి=పొందుచున్నాడో, తత్=అది, శాన్తం=శాన్తస్వరూపమైన, అజరం=ముదిమిలేని, అమృతం=మరణములేని, అభయం=భయములేని, పరఞ్చ=నిరతిశయమయిన పరబ్రహ్మము.

దం॥ ఓంకారమే ఆలంబనముగాఁగలవారలయి పరమాత్మను ధ్యానించుడీ ! అజ్ఞానతిమిరమునకంటె అవలనుండెడి గట్టుఅగు బ్రహ్మస్వరూపమును తెలిసికొనుటకొఱకు మీకు మంగళమగునుగాక ! ఓంకారసాధనముచేతనే జ్ఞాని దేనినిపొందుచున్నాడో అది శాంతస్వరూపమయిన, ముదిమిలేని, మరణములేని, భయములేని, నిరతిశయమయిన పరబ్రహ్మము.

తా॥ విశుద్ధోజ్వల జ్ఞానముచేత ఓంకారప్రతిపాద్యుడగు ఆపరబ్రహ్మమును ధ్యానముచేయుడీ. అప్పుడు నిశ్చయముగా మీరు ఈ సంసారముయొక్క అజ్ఞానతిమిరమునువిడిచి గడిచినవారుఅగుదురు. మఱియు శాంతుడును అజరుడును అమరుడును అభయుడును నిరతిశయుడునైన పరబ్రహ్మమును పొందుదురు.

మూ॥ తత్సవితుర్వరేణియంభర్గో దేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్. ॥౯౨॥

ప॥ తత్సవితుః -వరేణియం -భర్గః-దేవస్య -ధీమహి -ధియః-యః-నః - ప్రచోదయాత్.

ప్ర॥ యః=ఎవ్వడు, నః = మనయొక్క, ధియః = బుద్ధివృత్తులను (జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను), ప్రచోదయాత్ =సత్కర్మానుష్ఠానములకై ప్రేరేపించుచున్నాడో, తత్సవితుః=అజగత్కారణునియొక్క, వరేణియం=ఉపాసించదగిన, భర్గః=తేజస్సును, (పరమాత్మస్వరూపమును=తేజజ్ఞానశక్తులను), ధీమహి=ధ్యానించుచున్నారము.

దం॥ మనకు సత్కర్మానుష్ఠానములకై బుద్ధివృత్తులను ప్రేరణచేసెడి జగత్కారణుఁడును, ఉపాసించఁదగినవాఁడును అయిన దేవునియొక్క తేజజ్ఞానశక్తులను ధ్యానముచేయుచున్నాము.

తా॥ ఎవ్వడు ఈజత్తును సృష్టించుచున్నాడో అతడు మాతృపితృలవలె ఈప్రపంచమును పాలించుచున్నాడు. అతని జ్ఞానము అచింత్యము. అతనిది మహాశక్తి. అతడు ప్రపంచమునందున్న అసంఖ్యాకములయిన సకలజీవులయొక్క సుఖ సాధనాతత్పరుడై యున్నాడు. అతడు మన ధర్మమార్గమునకు సహాయముగా బుద్ధివృత్తులనన్నిటిని పలుమారు ప్రేరణచేయుచున్నాడు.

మూ॥ మాహంబ్రహ్మనిరాకుర్యాం మామాబ్రహ్మ నిరాకరోదని
నిరాకరణమస్తు.

ప॥ మా - అహం - బ్రహ్మ - నిరాకుర్యాం - మా - మా - బ్రహ్మ - నిరాకరోత్ - అనిరాకరణం - అస్తు.

ప్ర॥ అహం=నేను, బ్రహ్మ=బ్రహ్మమును, మానిరాకుర్యామ్=విడువకపోవుదును గాక ! మా=(ఉపాసకుడనైన)నన్ను, బ్రహ్మ=బ్రహ్మము, మానిరాకరోత్=విడువకపోవును గాక ! (మత్కార్తృకం=నాచేతఁ జేయఁబడినది, బ్రహ్మణః = బ్రహ్మమునకు), అనిరాకరణం = తిరస్కారింపనిది, అస్తు = అగును గాక !

దం॥ నేను బ్రహ్మమును విడువకపోవుదును గాక ! నన్ను బ్రహ్మము విడువకపోవును గాక ! నాచేతఁజేయఁ బడినదంతయు పరబ్రహ్మమునకు తిరస్కారింపనిది అగును గాక !

తా॥ కరుణామయుడగు విశ్వపిత ఒక్కవిషయమునందును మనలను మఱచియుండలేదు. మనము ప్రతినిమిషమునందును అతని కృపాజలమును పొందుచున్నారము. మఱియు ఎల్లప్పుడును ఉచ్ఛ్వాస నిశ్వాసక్రియలయందు ఆతనిదయా మారుత సేవనము చేయుచున్నారము. అతడు మనలను ఒక్కవిషయమునందును అతనిస్మరణకు దూరము చేసి యుండలేదు. మఱియు నెక్కప్పుడును అతడు మనలను ఏమఱడు. అతడు నియతముగా మనలను ప్రేమదృష్టితో చూచుచున్నాడు. గనుక నేమనము అతని నిమఱువక కృతజ్ఞులమై నియతముగా నతని ప్రీతిసుధాపానము చేయుచు, అతనిచే దయ చేసి యియ్యఁబడిన సకలఅనుజ్ఞలనున్ను సంతోషచిత్తముతో చేయుటకు ప్రవర్తించవలయును.

మూ॥ తంవేద్యం పురుషంవేద యథామా వోమృత్యుః
పరివ్యథాః. ॥౬౪॥

ప॥ తం - వేద్యం - పురుషం - వేద - యథా - మా - వః - మృత్యుః - పరివ్యథాః.

ప్ర॥ మృత్యుః=మృత్యువు, వః=మిమ్మును, యథా= ఏప్రకారము, మాపరివ్యథాః=దుఃఖపెట్టడో, (తథా=ఆప్రకారము, యూయం=మీరు), వేద్యం=తెలిసికొనఁదగిన, తం=ఆ, పురుషం=పరిపూర్ణుడగు బ్రహ్మమును, వేద=తెలిసికొనుడీ !

దం॥ మృత్యువు మిమ్ము ఏప్రకారము దుఃఖపెట్టఁడో ఆప్రకారము మీరు తెలిసికొనఁదగిన ఆపరిపూర్ణుఁడగు బ్రహ్మమును తెలిసికొనుడీ! మీచేత పరిపూర్ణుడగు పరబ్రహ్మము తెలిసికొనఁబడకపోయెనేని మీరు మరణనిమిత్తకమైన దుఃఖమును పొందినవారలయి దుఃఖమును కలవారే అగుదురు. ఆకారణమువలన అది మీకు కలుగకపోవును గాక అని అభిప్రాయము.

తా॥ ఆయమృతపురుషుని తెలిసికొనుడీ. మఱియు నతనియందు అన్నిటికంటె నధిక ప్రీతియుంచుడీ. అందువలన మీకు మృత్యుసంబంధమైన పీడకలుగదు. ఎవ్వరు బ్రహ్మమును ఎఱిగెదరో, బ్రహ్మముతో నెవ్వరు నిత్యమువాసము చేసెదరో, వారు, ఇచ్చటనుండియు సంసారమును అతిక్రమించుచున్నారు. మఱియు మృత్యుపాశమునుండి రక్షింపబడుచున్నారు. వారియందు లేమి కలిమియగును. విపత్తే సంపత్తునకాధారమగును. మఱియు మృత్యువే అమృతపదవికి సోపానమగును.

మూ॥ యో దేవోఽగ్నౌ యోఽప్సు యో విశ్వంభువనమావివేశ।
యఓషధీషు యోవనస్పతిషు తస్మైదేవాయనమోనమః.

ప॥ యః-దేవః - అగ్నౌ - యః-అప్సు - యః - విశ్వం - భువనం-ఆవివేశ - యః - ఓషధీషు - యః - వనస్పతిషు - తస్మై - దేవాయ - నమః - నమః ॥౬౫॥

ప్ర॥ యః=ఏ, దేవః=దేవుడు, అగ్నౌ=అగ్నియందును, యః=ఎవ్వడు, అప్సు=జలమునందును, యః=ఎవ్వడు, ఓషధీషు=తరుగుల్మలతాదులయందును, యః=ఎవ్వడు, వనస్పతిషు=పుష్పింపక కాయలుకాయునట్టి వృక్షములయందును, యః=ఎవ్వడు, విశ్వంభువనం=సమస్తలోకమునందును, ఆవివేశ=ప్రవేశించియున్నాడో, తస్మైదేవాయ=ఆదేవునికొఱకు, నమోనమః=నమస్కారము, నమస్కారము.

దం॥ ఏదేవుడు అగ్నియందును, జలమందును, తరుగుల్మలతాదులయందును, పుష్పింపక కాయలుకాయునట్టి మఱ్ఱిమొదలగు వృక్షములయందును, సమస్తలోకమునందును వ్యాపించియున్నాడో, ఆదేవునికి నమస్కారము నమస్కారము.

తా॥ ఎవ్వడు, అగ్నిలోనుండియు అగ్నిని నియమమునందుంచుచున్నాడో, హద్దులేని సముద్రముయొక్క భయంకరమయిన తరంగములయందు విరాజమానుఁడైయున్నాడో, ఎవ్వనియొక్క కరుణ ఉష్ణకాలమునందును తృప్తికరమయిన జలధారలచే చెట్లను చల్లగానుంచుటచేత దేదీప్యమానమైయున్నయదో, ఎవ్వడు భూలోక ద్యులోక అంతరిక్షములగు సకలస్థానములయందును స్వప్రకాశుఁడై యుంచున్నాఁడో, ఆదేవునిగూర్చి పలుమాఱు నమస్కరించుచున్నారము.

ఏకాదశోఽధ్యాయః.

మూ॥ అశబ్దమస్పర్శమరూపమవ్యయం తథారసంనిత్యమగన్ధవచ్చయత్ । అనాద్యనన్తంమహతఃపరం ధ్రువంవిచాయ్యతంమృత్యుముఖాత్ ప్రముచ్యతే. ॥౧౬॥

ప॥ అశబ్దం - అస్పర్శం - అరూపం - అవ్యయం - తథా-అరసం-నిత్యం - అగన్ధవత్ - చ - యత్ - అనాది - అనన్తం - మహతః-పరం-ధ్రువం - విచాయ్య - తం - మృత్యుముఖాత్ - ప్రముచ్యతే.

ప్ర॥ యత్=ఏది, అశబ్దం=శబ్దములేనిదిన్ని, అస్పర్శం=స్పర్శములేనిదిన్ని, అరూపం=రూపరహితమైనదిన్ని, అవ్యయం=క్షయరహితమైనదిన్ని, తథా=అలాగే, అరసం=రసవర్జితమైనదిన్ని, అగన్ధవత్ చ=వాసనలేనిదిన్ని, అనాది=ఆదిలేనిదిన్ని, అనన్తం=అంతములేనిదిన్ని, మహతః=గొప్పదానికంటె, పరం=శ్రేష్ఠమైనదిన్ని, ధ్రువం=శాశ్వతమైనదియున్నైన, తం=దాన్ని (బ్రహ్మమును) విచాయ్య=తెలిసికొని, మృత్యుముఖాత్=మృత్యువు వాతనుండి, ప్రముచ్యతే=(జీవుడు) విడువఁబడుచున్నాడు.

దం॥ శబ్దస్పర్శ రూపరసగంధములు లేనివాఁడై అవ్యయుఁడై నిత్యుఁడై గొప్పయను పరిమాణమునకంటెమిక్కిలి అధికుఁడై కూటస్థుఁడైన బ్రహ్మమును తెలిసికొని జీవుడు మృత్యువు వాతనుండి విడువబడుచున్నాడు.

తా॥ సృష్టికి అతీతమైన జ్ఞానస్వరూపుడగు పరమేశ్వరుడు ఒకప్పుడును శబ్దస్పర్శాది యింద్రియములకు విషయుఁడు కాడు, అతడు నిరాకారుడు. నిర్వికారుడు. నిత్యుడు. గొప్పవాడు. అతనినిఎఱిఁగి రేనిలోకులుమృత్యువువాతనుండి ముక్తులై అనంతకాల పర్యంతము బ్రహ్మలోకమునందు ఉత్తమస్థితిని పొందియుందురు.

మూ॥ ఏషసర్వేషుభూతేషు గూఢోత్మానప్రకాశతే । దృశ్యతేత్వగ్ర్యయాబుధ్యా సూక్ష్మయాసూక్ష్మదర్శిభిః. ॥౧౭॥

ప॥ ఏషః - సర్వేషు - భూతేషు - గూఢః - ఆత్మా-న -ప్రకాశతే-దృశ్యతే - తు - అగ్ర్యయా - బుధ్యా - సూక్ష్మయా - సూక్ష్మదర్శిభిః.

ప్ర॥ సర్వభూతేషు=సర్వభూతములయందును, గూఢః=మఱుగు అయినవాఁడైయుండెడి, ఏషఃఆత్మ=ఈపరమాత్మ, నప్రకాశతే=కనుపడదు. సూక్ష్మదర్శిభిః=సూక్ష్మదృష్టిగలవారిచే, సూక్ష్మయా=సూక్ష్మవస్తువును కనిపెట్టుటయందు ఆసక్తమైన, అగ్ర్యయా=ఏకాగ్రతతోఁ గూడుకొన్న, బుధ్యాతు=బుద్ధిచేతనే, దృశ్యతే=దర్శనము చేయఁబడుచున్నాఁడు.

దం॥ సర్వభూతములయందును గూఢరూపియగు పరమాత్ముడు కనుపడడు. సూక్ష్మదృష్టిగల వారిచేత ఏకాగ్రముతోఁ గూడుకొన్న సూక్ష్మబుద్ధిచేతనే దర్శనచేయఁ బడుచున్నాడు.

తా॥ పరమాత్మ సర్వశక్తులయొక్క శక్తులయందును, సర్వప్రాణులయొక్క ప్రాణములందును, సర్వాత్మలయొక్క ఆత్మలయందును, ప్రచ్ఛన్నరూపముచేత ప్రవేశించియున్నాడు. ఆపరమాత్మ విషయమోహముచే మూఢుఁడైయుండెడివారివద్ద అతడుప్రకాశింపడు. సూక్ష్మదర్శులగుధీరులు ఏకనిష్ఠయందుఉంచఁబడి పరిశుద్ధమైనబుద్ధిద్వారా అజ్ఞానస్వరూపుడైన యీశ్వరుని, జ్ఞానదృక్కుచేత చూచుచున్నారు.

మూ॥ నాయమాత్మాప్రవచనే నలభ్యోనమేధయాన బహునా శ్రుతేన । యమేవైషవృణుతేతే నలభ్యస్తస్యైషఆత్మా వృణుతేతనూంస్వామ్. ॥౧౮॥

ప॥ న - అయం - ఆత్మా - ప్రవచనేన - లభ్యః - న - మేధయా - న - బహునా - శ్రుతేన - యం - ఏవ - ఏషః - వృణుతే - తేన - లభ్యః - తస్య - ఏషః - ఆత్మా - వృణుతే - తనూం - స్వామ్.

ప్ర॥ అయంఆత్మా= ఈపరమాత్మ, ప్రవచనేన= ఉత్తమ వచనముల చేత,నలభ్యః=తెలిసికొనబడడు. నమేధయా=గ్రంథార్థ ధారణాశక్తిచేతను న్ను కాడు. నబహునాశ్రుతేన=మిక్కిలి వినుట చేతనున్ను గాదు. యమేవ= ఏబ్రహ్మమునే, ఏషః= ఈసాధకుడు,వృణుతే=ప్రార్థించుచున్నాడో,(సః= ఆబ్రహ్మము), తేన=ఆసాధకుని చేత, లభ్యః=తెలిసికొనదగినవాడు. ఏషఃఆత్మా=ఈపరమాత్మ, తస్య=ఆముముక్షువునకు, స్వాంతనూం=తనస్వరూపమును, వృణుతే=ప్రకాశము చేయుచున్నాడు.

దం॥ ఉత్తమవచనములచేత గానీ, గ్రంథధారణాశక్తిచేత గాని, మిక్కిలివినికిచేత గాని, పరమాత్మపొందఁబడఁడు. పరమాత్మ కావలయుననువారికి లభించును. పరమాత్మముముక్షువునకు తనస్వరూపమును ప్రకాశముచేయును.

తా॥ అతనినిపొందునిమిత్తమై అనురాగమైనను యత్నమైనను లేక యుండి, ప్రబలమైన మేధావిత్వముండినను, మఱి బహుఉపదేశవాక్యముల యొక్క శ్రవణముండినను, కించిత్తైనను అతడు లభించడు. ఎవ్వరుదప్పికలిగినమార్గచారులవలె వ్యాకులులై యేకాంతమునందు అతనిని ప్రార్థనచేసెదరో వారియెడలనేపరమాత్మ తనస్వరూపమును ప్రకాశముచేయును. అప్పుడు ఆ ముముక్షువు అభీష్టసిద్ధికలవాడై పవిత్రుడై తృప్తిపొందిన వాడగుచున్నాడు.

మూ॥ ఉత్తిష్ఠత జాగ్రతప్రాప్య వరాన్ని బోధత । క్షురస్య
ధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్ కవ
యో వదన్తిః. ॥౯౯॥

ప॥ ఉత్తిష్ఠత - జాగ్రత - ప్రాప్య - వరాన్ - నిబోధత - క్షురస్య - ధారా - నిశితా - దురత్యయా - దుర్గం - పథః - తత్ - కవయః - వదన్తి.

ప్ర॥ ఉత్తిష్ఠత=(లోకులారా) లెండు. జాగ్రత=అజ్ఞాన నిద్రనుండి మేలుకొనుడు. వరాన్=బ్రహ్మనిష్ఠులైన ఆచార్యులను, ప్రాప్య=పొంది, నిబోధత=బ్రహ్మమును తెలిసికొనుడు. క్షురస్య=క్షవరకునికత్తియొక్క, నిశితా=తీక్షణముగాఁజేయఁబడిన, ధారా=పదును, (యథా=ఏప్రకారము), దురత్యయా=పొందనలవికానిదో, (తథా=ఆప్రకారము), కవయః=పండితులు, తత్=ఆప్రసిద్ధమైన, పథః=బ్రహ్మజ్ఞాన లక్షణమైనమార్గమును, వదన్తి=చెప్పుచున్నారు,

దం॥ లోకులారా! లెండు. అజ్ఞాననిద్రనుండి మేలుకొనుడు. బ్రహ్మనిష్ఠులైన ఆచార్యులనుపొంది బ్రహ్మమును తెలిసికొనుడు. బ్రహ్మజ్ఞానమార్గము క్షవరకుని సానపెట్టినకత్తి అంచు ఎట్లుపొంద నలవికానిదో అట్లు బ్రహ్మజ్ఞాన లక్షణమైన ఆమార్గము పొందనలవి కానిదని వివేకులు చెప్పుచున్నారు.

తా॥ ఓసకల జీవులారా! లెండు. అజ్ఞాననిద్రనుండి మేలుకొనుడు. ఇంక నెంతకాలము తిరస్కరింపఁబడినవారై దానియందుందురు. ఇకనెన్ని దినములు ఆ పర ధనమును మరచి ప్రవర్తించుదురు. కాలము గడుచుచున్నయది. మృత్యువు సమీపించుచున్నయది. జడత్వమునున్ను ఆలస్యమునున్ను పరిత్యాగము చేయుడీ. చక్కని జ్ఞానముగల ఆచార్యునిసమీపమునుపొంది బ్రహ్మమును తెలుసుకొనుడు. సహస్రగ్రంథ పఠనచేత నేదైతే పొందఁబడదో అది ఉత్తమ ఆచార్యుని యుపదేశముచేత కలుగును. ఈశ్వరుని మార్గమును అవలంబించవలయునని కోరికయుండె నేని బుద్ధిని పరిశుద్ధము చేయవలయును. ఇంద్రియములను వశీభూతము గావించవలయును. తితీక్షను (ఓర్పును) అభ్యాసముచేయవలయును. అన్ని ధర్మప్రవృత్తులనున్ను వృద్ధిపరచవలయును. మఱియు ఈశ్వరుని ప్రీతియందు మనసును ముంచవలయును. గనుకనే ఈమార్గము అతి దుర్గమమార్గము అని చెప్పఁబడుచున్నది. అయినను ఈశ్వర ప్రసాదముచేతను, సాధకుని అనురాగముచేతను, ఈదుర్గమమైన మార్గము సుగమమగుచున్నయది.

మూ॥ తదేతద్బ్రహ్మాపూర్వం ఏత తదమృతమభయం శాన్త
ఉపాసీత. ॥౧౦౦॥

ప॥ తత్ - ఏతత్ - బ్రహ్మ - అపూర్వం - ఏతత్ - అమృతం-అభయం - శాన్తః - ఉపాసీత.

ప్ర॥ అపూర్వం=తనకుముందు ఒకటిన్ని లేనిది. తత్=బ్రహ్మ - (ఆబ్రహ్మము), ఏతత్=ఇదియే. అమృతం=మృత్యువులేనిదిన్ని, అభయం=భయరహితమునైన్నన, ఏతత్=దీన్ని (బ్రహ్మమును), శాన్తస్సన్=శాంతుడై, ఉపాసీత=ఉపాసించవలయును

దం॥ అపూర్వమైన బ్రహ్మమిదియే. మృత్యురహితమున్ను భయవర్జితమున్నైన ఈబ్రహ్మమును శాంతుఁడై యుపాసించవలయును.

తా॥ ఎవ్వఁడు ఈవిశ్వకారణుఁడో అతనికి పూర్వకారణుఁడు లేఁడు. అతఁడు అనాద్యనంతుఁడు. అమృతుఁడు. పరిపూర్ణుఁడు. అయుభయుని శరణాపన్నులమైతిమేని వేరొక్క భయమున్నుండదు. శాంతుఁడై అతనియొక్క యుపాసనచేయఁదగినది. శాంతి ఈశ్వరప్రీతికి నివాసభూమి. ఎప్పుడు మనసు నిర్మలమున్ను స్థిరమున్నైన తటాకమువలె శాంతమైయుండునో, అప్పుడు, ఆత్మయందు ఈశ్వరస్వరూపము, ప్రకాశించును. అట్లుగాక ప్రబలమైనదారేషణ, పుత్రేషణ, ధనేషణ, మానేషణములచే చిత్తము కలతబడి, యింద్రియములు వాటియందులయించి, మనసు అశుచి అయ్యేనేని, పరమపవిత్రమైన బ్రహ్మానందమును అనుభవించు సామర్థ్యములేక పోవును. గనుకనే శాంతుఁడై అతనిని ఉపాసన చేయవలయును.

ద్వాదశోధ్యాయః

మూ॥ వృక్షఇవస్తబ్ధో దివితిష్ఠత్యేకః। తేనేదంపూర్ణంపురుషేణసర్వం. ॥౧౦౮॥

ప॥ వృక్షః-ఇవ - స్తబ్ధః-దివి - తిష్ఠతి - ఏకః - తేన-ఇదం - పూర్ణం - పురుషేణ - సర్వం.

ప్ర॥ ఏకః=అద్వితీయుఁడైన పరమాత్మ, వృక్షఇవ = వృక్షమువలె, స్తబ్ధః=చలనములేక, దివి=స్వప్రకాశమైన తనమహిమయందు, తిష్ఠతి=ఉన్నాఁడు. తేనపురుషేణ=ఆపూర్ణునిచే, ఇదంసర్వం = ఈజగత్సర్వమున్ను, పూర్ణం=పూరితమయియున్నది.

దం॥ అద్వితీయుఁడైన పరమాత్మవృక్షమువలె చలనములేక స్వప్రకాశమైన తనమహిమయందున్నాఁడు. ఆపూర్ణునిచే ఈజగత్సర్వమున్ను దట్టమై పూరితమైయున్నది.

తా॥ విశ్వపతియొక్క ఆశ్రయముచే ఈవిశ్వచక్రము, నిరంతరముగా చుట్టుచు, ఉత్తరోత్తరాభివృద్ధినిపొందుచు, అతని శుభాభిప్రాయములన్నియు నెరవేర్చుచున్నయది. అతఁడు సాక్షిస్వరూపముచేతనున్ను, నియంతృస్వరూపముచేతనున్ను, ఎల్లప్పుడు చలించనివాఁడై తనకిష్టమైన శుభమునుకలుగ చేయుటయందు భయములేనివాఁడై యున్నాఁడు. ప్రవాహబలముచే నదీతీరమునందుండెడి గ్రామనగరములు భగ్నములగుచున్నవి. నీటియందు మునుగుటచేత దేశము నాశనమగుచున్నది. ప్రళయప్రవాతము, భీషణమగు భూకంపము, అప్పుడప్పుడు సంభవించి లక్షలకొలది జీవశ్రేణులను, మృత్యుముఖమునందు పడవేయుచున్నది. అయినను సర్వజ్ఞుఁడును మంగళాలయుఁడునైన ఆపరమేశ్వరుఁడు ఎల్లప్పుడును దుఃఖజనక వ్యాపారమునుగల ఈసమస్తమును ఉత్తరకాలోన్నతి సాధనముకొఱకు, అనుకూలముగాఁజేయుచు, అవ్యాకులితుఁడై నిస్తబ్ధభావముతోనున్నాఁడు. అతిఘోరమైన రాతివానగురియుచున్న మేఘగర్జనలతోఁగూడి పలుమారు పిడుగులుపడుటచేత భూమండలమునకు ప్రళయావస్థకలిగినట్లు తోచుచున్నప్పుడును, అతిభయంకరమైన అగ్నిసంబంధమైన పర్వతమువలన అగ్న్యుత్పాతకముకలిగి నలుప్రక్కల యందుండెడి పశుపక్షిమనుష్యులతోఁజేరిన గ్రామనగరములను దగ్ధము చెయుచున్నప్పుడును, రాజులయొక్క ఉపద్రవమువలన సంకులమైన యుద్ధముకలిగి, మనుష్యులయొక్క కంఠమునందుండివచ్చెడి రక్తప్రవాహముచేత భూతలము ప్రవహింపబడునట్లు చేయుచుండునప్పుడును, అతఁడు స్వకీయమైనటువంటి బహుకాలాపేక్షితమైన అంత్యమమంగళమునుకలుగ చేయుటయందు చేయఁబడిననిశ్చయముకలవాఁడై ఏకస్వరూపముతోనే శాంతభావనతో నుంచున్నాఁడు. అతఁడు స్వకీయమున్ను స్వప్రకాశమున్నైన మహిమయందున్నాఁడు. ఇతరములైనవి అన్నియును అతనిని అవలంబించియున్నయవి. అతఁడుఒకటినిన్ని అవలంబించియుండలేఁడు. అతఁడు స్వకీయమైన మహిమయందు స్థితుఁడైయున్నాఁడు. పూర్ణపురుషుఁడైన అతనిచేతనే యీసమస్తజగత్తున్ను పూర్ణమైయున్నది.

మూ॥ యథాసౌమ్యవయాంసివాసోవృక్షంసంప్రతిష్ఠన్తే। ఏవంహవైతత్ సర్వం పరఆత్మనిసంప్రతిష్ఠతే. ॥౧౦౯॥

ప॥ యథా - సౌమ్య-వయాంసి - వాసోవృక్షం - సమ్ప్రతిష్ఠన్తే - ఏవం-హ - వై - తత్ - సర్వం - పరే - ఆత్మని - సమ్ప్రతిష్ఠతే.

ప్ర॥ సౌమ్య=ప్రియదర్శనుఁడా, యథా=ఏవిధముగా, వయాంసి=పక్షులు, వాసోవృక్షం=వాసార్థము వృక్షమునందు, సమ్ప్రతిష్ఠన్తే=ఉన్నయ

వౌ, ఏవంహవై=ఈప్రకారముగానే, తత్సర్వం=స్థావరజంగమాత్మకమైన జగత్తంతయున్ను, పరేఆత్మని=అక్షరస్వరూపుడైనపరమాత్మయందు, సంప్రతిష్ఠతే=ఉనికిని పొందియున్నది.

దం॥ ఓప్రియదర్శనుడా! పక్షులు వాసార్థముఎట్లు వృక్షమునందున్నే యవౌ, ఈప్రకారముగానే సమస్తమున్ను పరమాత్మయందునికి పొంది యున్నవి.

తా॥ సకల వస్తువులున్ను సర్వవ్యాపియగు సర్వాశ్రయుని ఆశ్రయించియున్నయవి. జడజగత్తుతో అతనికి ఏవిధమయిన సంబంధముకలిగియున్నదో దానికంటె మనతోటి సంబంధము అతనికి విశేషము. పుత్రులు తండ్రిని ఆశ్రయించురీతిని మనము ఆతనిని ఆశ్రయించియున్నాము.

మూ॥ ఏకోదేవఃసర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూ
తాన్తరాత్మా। కర్మాధ్యక్షఃసర్వభూతాధివాసః సాక్షీచే
తాకేవలోనిర్గుణశ్చ. ॥౧౦౩॥

ప॥ ఏకః - దేవః-సర్వభూతేషు - గూఢః - సర్వవ్యాపీ - సర్వభూతాన్తరాత్మా - కర్మాధ్యక్షః - సర్వభూతాధివాసః - సాక్షీ - చేతా - కేవలః - నిర్గుణః - చ.

ప్ర॥ దేవః=దేవుడు, ఏకః=ఒక్కడు. సర్వభూతేషు=సమస్తజీవులయందును, గూఢః = మఱుగుఅయియుండెడివాడు. సర్వవ్యాపీ=అంతట వ్యాపించియుండువాడు. సర్వభూతాంతరాత్మా=సమస్తభూతములకు అంతరాత్మ. కర్మాధ్యక్షః= సమస్తప్రాణులచేత చేయఁబడిన కృత్యములకధికారి. సర్వభూతాధివాసః=సమస్తభూతములకు ఆశ్రయుడు. సాక్షీ=సమస్తమునకును సాక్షిభూతుడు. చేతా=జీవరూపమయినవాడు. కేవలః=ఒకదానినిన్ని అంటనివాఁడు. నిర్గుణః=సత్వరజస్తమోగుణములు లేనివాఁడు.

దం॥ దేవుడొక్కఁడు. సమస్తజీవులయందును మఱుగుఅయియుండెడివాఁడు. అంతటను వ్యాపించియుండువాఁడు. సమస్తభూతముల అంతరాత్మ. క్రియాధికారి. సమస్తభూతములకు ఆశ్రయుడు. సమస్తమునకు సాక్షిభూతుడు. జ్ఞానస్వరూపి. సంగరహితుడు. సత్వరజస్తమో గుణములు లేనివాఁడు

తా॥ అతడు ఈభూలోకమునకు ఈశ్వరుడు. అతడు గ్రహచంద్రనక్షత్రములు మొదలయిన సకల లోకములకున్ను ఈశ్వరుడు. ఎవడు మనలను సృజనచేసెనో అతడు మనప్రభువు. అతడు అన్నిజగత్తులకున్ను సృష్టికర్త. మఱియు అన్నిటికిని ప్రభువు. అతడు ఒక్కడే దేవుడు. సర్వభూతములయందును గూఢరూపముగా మఱుగైయుండి, మితిలేని చరాచరములకు శాసనము చేయుచున్నాడు. అతడు సర్వవ్యాపి. మఱియు అన్నిటికిన్ని అంతరాత్మ. మన జీవాత్మలన్నిటిలో ప్రతిదానియందును అతడు పూర్ణరూపుడై యున్నాడు. అతడు అన్నిటికిని సాక్షి. కర్మాధ్యక్షుడు. అతడు అన్నిస్థానములయందుండి అన్నిటినిన్ని చూచుచున్నాడు. అతడు కేవలము సాక్షిమాత్రుడై మనలను నిరాపేక్షభావముగా చూచుచున్నాడనుటగాదు; మఱియేమనిన, కర్మాధ్యక్షుడై యథోచితయుక్తదండ పురస్కారములనుచేసి మనకు ఉత్తరోత్తరోన్నతిని సాధించుచున్నాడు. అతడు సర్వవ్యాపియును అందఱికిని ప్రభువయ్యును దేనియందును ఆసక్తుడుకాడు. అతడు సంగరహితుడు. సృష్టిపదార్థములయొక్క శారీరక మానసికధర్మములు మొదలయినవి కించిత్తైనను అతనియందులేవు. అతడు శుద్ధజ్ఞానస్వరూపి.

మూ॥ సర్వాదిశఊర్ధ్వమధశ్చతిర్యక్ ప్రకాశయన్భ్రాజతేయ
ద్వనడ్వాన్। ఏవంసదేవోభగవాన్వరేణ్యో యో
నిఃస్వభావానధితిష్ఠత్యేకః. ॥౧౦౪॥

ప॥ సర్వాదిశః - ఊర్ధ్వం - అధః - చ - తిర్యక్ -ప్రకాశయన్-భ్రాజతే - యత్ - ఉ - అనడ్వాన్ - ఏవం - సః - దేవః - భగవాన్-వరేణ్యః - యోనిః - స్వభావాన్ - అధితిష్ఠతి - ఏకః.

ప్ర॥ ఊర్ధ్వం=మీఁదుగానున్ను, అధశ్చ=క్రిందుగానున్ను, తిర్యక్=అడ్డముగానున్ను, సర్వాదిశః=సమస్తదిక్కులనున్ను, ప్రకాశయన్=ప్రకాశింపఁజేయుచు, అనడ్వాన్=సూర్యుడు, యత్=ఎట్లు, భ్రాజతే = ప్రకాశించుచున్నాడో, ఏవం=ఈతీరున, దేవః = ద్యోతన స్వభావముగలవాడును, భగవాన్=ఐశ్వర్యసమన్వితుడున్ను, వరేణ్యః=పూజనీయుడును, యోనిః =(జగత్తునకు) కారణుడును, ఏకః=అద్వితీయుఁడున్నైన, సః=

ఆపరమాత్మ, స్వభావాన్=స్వాభావికగుణములను, అధితిష్ఠతి=నియమించుచున్నాడు.

దం॥ సూర్యుడు ఊర్ధ్వాధ తిర్యక్స్థానములయందు ప్రకాశించుచు అన్ని దిశలను ఎట్లు వెలుగించుచున్నాడో అట్లు ద్యోతన స్వభావముగలవాడై ఐశ్వర్య సమన్వితుడై పూజనీయుడై జగత్కారణుడై అద్వితీయుడైన పరమాత్మ సమస్తభూతములకును వాటివాటి స్వాభావికగుణములను నియమించుచున్నాడు.

తా॥ సూర్యుడు అన్నిటినిన్ని ప్రకాశము చేయుచు తాను ఎట్లు ప్రకాశించుచున్నాడో, అద్వితీయుడైన యీశ్వరుడున్ను అదేతీరున యీ తన సృష్టియొక్క మధ్య ప్రకాశించుచున్నాడు. అతనిని ప్రకాశింపజేయగల ప్రకాశము ఒక్కటిన్ని లేదు. అతనికి సృష్టికర్త ఒక్కడున్ను లేడు. అతడు స్వయంభువు. స్వప్రకాశి. అతడు ఆకాశమునందు శబ్దమున్ను, వాయువునందు శబ్దస్పర్శములనున్ను, అగ్నియందు ఉష్ణమునున్ను, జలమునందు శైత్యమునున్ను, వజ్రమునందు బలమునున్ను, మార్గమునందు గతియున్ను, వృష్టియందు తృప్తియున్ను, నక్షత్రమునందు ప్రకాశమునున్ను, సకలభూతములయందును వాటివాటియొక్క స్వీయసకల స్వభావములనున్ను, నియోజనము చేసెను.

మూ॥ నైనమూర్ధ్వం న తిర్యఞ్చం న మధ్యే పరిజగ్రభత్ । న తస్య ప్రతిమా అస్తి యస్య నామ మహద్యశః. ॥౧౦౫॥

ప॥ న - ఏనం - ఊర్ధ్వం - న - తిర్యఞ్చం - న - మధ్యే - పరిజగ్రభత్ - న - తస్య - ప్రతిమా - అస్తి - యస్య - నామ - మహత్ - యశః.

ప్ర॥ ఏనం=దీనిని-బ్రహ్మమును, ఊర్ధ్వం=ఊర్ధ్వదిశయందుండెడివాడొకడున్ను, నపరిజగ్రభత్=ఎఱుగలేదు. నతిర్యఞ్చం=పార్శ్వమునందుండెడి యొకడున్ను ఎఱుగలేదు. నమధ్యే = మధ్యభాగమునందుండెడి ఎవనివలననున్ను తెలిసికొనబడదు. యస్య=ఎవనియొక్క (ఏబ్రహ్మముయొక్క), నామ=పేరు, మహద్యశః=గొప్పకీర్తియో, తస్య=ఆబ్రహ్మమునకు, ప్రతిమా=ఉపమానము, నాస్తి=లేదు.

దం॥ ఊర్ధ్వతిర్యఙ్మధ్యదేశములవారు బ్రహ్మమును ఎఱుగలేరు. బ్రహ్మముయొక్క నామము గొప్పకీర్తి. అతనికి సమానము లేదు.

తా॥ అత్యున్నతమైన మానసికవృత్తితో కూడిన శ్రేష్ఠులైన జీవులున్ను హద్దులేని జ్ఞానసముద్రుడైన, అమృతమయుడైన, ఆమంగళమయుని గాంభీర్యమును ఇంతయని చెప్పుటకు సమర్థులుగారు. అతనికి ప్రతిబింబము లేదు. అతనికి ఉపమలేదు. అతనివంటిరూపముగల పదార్థము ఒక్కటిన్ని లేదు. సూర్యుడు అతని జ్యోతిర్జ్వాలకు సమానముగా కూడా ప్రకాశముగా నేరడు. వజ్రము అతనిబలములో నొక్క అంశమును కూడా ఎప్పుడును ధరించదు. మాతృపితృలయొక్క నైసర్గికస్నేహము, మనసుకలసిన బంధువులయొక్క నిస్వార్థమైన ప్రీతి, పతివ్రతా సతులయొక్క పవిత్రప్రేమ, ఇవి అతని ప్రేమకు ఛాయామాత్రము. అతనికి శరీరము లేదు. అతడు శరీరముయొక్క నిర్మాత. అతనికి మనసు లేదు. అతడు మనస్సును సృష్టించువాడు. అతనియశము ఆకాశమువలెనే సర్వత్ర వ్యాప్తమైయున్నయది. అతనిమహిమ భూలోకద్యులోకములయొక్క ప్రత్యేకభాగములయందు దేదీప్యమానమై యున్నయది. గనుకనే, అతని నామము అధికమైనది.

మూ॥ న సన్దృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనం । హృదా మనీషా మనసాభిక్లృప్తో య ఏనమేవం విదురమృతాస్తే భవన్తి. ॥౧౦౬॥

ప॥ న - సన్దృశే - తిష్ఠతి - రూపం - అస్య - న - చక్షుషా - పశ్యతి - కః - చ - న - ఏనం - హృదా - మనీషా - మనసా - అభిక్లృప్తః - యే - ఏనం - ఏవం - విదుః - అమృతాః - తే - భవన్తి.

ప్ర॥ అస్య=ఈ ఈశ్వరునియొక్క, రూపం=స్వరూపమును, సన్దృశే=దర్శనవిషయమందు, నతిష్ఠతి=ఉండలేదు. ఏనం=ఇతనిని, కశ్చన=ఒక్కడున్ను, చక్షుషా=నేత్రముచేత, నపశ్యతి=చూడలేదు. హృదా=హృద్గతమైన, మనీషా=సందేహములేని (నిశ్చయ) బుద్ధిచేతను, మనసా=మననరూపముచేతను, అభిక్లృప్తః=అంతటా ప్రకాశించుచున్నవాడు, (భవతి=అగుచున్నాడు). యే=ఎవరు, ఏనం=ఇతనిని (బ్రహ్మమును), ఏవం = ఈ

విధముగా, విదుః=ఎఱిగినవారలో, తే=వారు, అమృతాః=మరణములేని వారలు, భవన్తి=అగుచున్నారు.

దం॥ ఈశ్వరుని స్వరూపము చక్షుగోచరము కానేరదు. గనుక ఎవ్వడును అతనిని నేత్రముతో చూడలేదు. హృద్గతసంశయ వివర్జితమైన మననముచే అతడు ఎఱుఁగఁబడుచున్నాడు. ఏవ్వరు ఎఱిగినవారలో వారు నిత్యపదవి గలవారలయ్యెదరు.

తా॥ ఈశ్వరుడు చక్షుగోచరుడు కాడు. అతడు కేవలము జ్ఞాననేత్రమునకు గోచరుడు. ఎవ్వరు అతనియొక్క అనురాగముచేత నేకాగ్రచిత్తులై (యుక్తిసాధనముచేత) తమబుద్ధిని పరిశుద్ధము చేసి, సంశయవర్జితముగా వించెదరో, వారు, అజ్ఞానగోచరుడగు సత్యసుందర మంగళపురుషుని, ప్రత్యక్షముగా చూచుచున్నారు. మఱియు అతనిని పొంది నిత్యులయ్యెదరు. అతని యొక్క నిత్యసహవాస జనితమయిన అక్షయ బ్రహ్మానందమును అనుభవించుచున్నారు.

మూ॥ శ్రవణాయాపిబహుభిర్యోనలభ్యఃశృణ్వన్తోపిబహవోయం
న్నవిద్యుః। ఆశ్చర్యోవక్తాకుశలోఽస్యలబ్ధా ఆశ్చర్యో
జ్ఞాతాకుశలానుశిష్టః. ॥౧౦౭॥

ప॥ శ్రవణాయ - అపి - బహుభిః - యః - న-లభ్యః - శృణ్వన్తః - అపి-బహవః - యం-న-విద్యుః - ఆశ్చర్యః - వక్తా - కుశలః - అస్య-లబ్ధా - ఆశ్చర్యః - జ్ఞాతా - కుశలానుశిష్టః.

ప్ర॥ యః=ఏపరమాత్మ, బహుభిః = అనేకులచేతను, శ్రవణాయాపి=వినుటకొఱకున్ను, నలభ్యః=పొందనలవి కాడో, బహవః = అనేకులు, యత్=ఏపరమాత్మను, శృణ్వన్తోపి=వినినవారయినను, నవిద్యుః=తెలిసికొనకపోయిరో, అస్య=ఈపరమాత్మనుగురించి, వక్తా=చెప్పఁగలవాఁడు, ఆశ్చర్యః=అరుదు. (అస్య=ఈపరమాత్మను), లబ్ధా=పొందినవాఁడు, కుశలః=సమర్థుఁడు. కుశల=నిపుణుఁడైన ఆచార్యునిచేత, అనుశిష్టః = శిక్షింపఁబడినవాఁడై, (అస్య=ఈపరమాత్మను), జ్ఞాతా=తెలిసికొనువాఁడు, ఆశ్చర్యః=అఱుదు.

దం॥ ఏపరమాత్మ అనేకులచేతను వినుటకొఱకున్ను పొందనలవి కాడో, అనేకులు ఏపరమాత్మను వినినవారయినను తెలిసికొనకపోయిరో, అట్టి ఈపరమాత్మనుగుఱించి చెప్పఁగలవాఁడు అరుదు. ఈపరమాత్మను పొందినవాఁడు సమర్థుఁడు. నిపుణుఁడయిన ఆచార్యునిచేత శిక్షింపఁబడినవాఁడై, ఈపరమాత్మను తెలిసికొనువాఁడు అఱుదు.

తా॥ అనేకులు పరమేశ్వరునియొక్క యథార్థస్వరూపము, నిశ్చయాభిప్రాయము, వీటి విషయమయిన ఉపదేశమును పొందనందుచేతనే, అతని జ్ఞానమును పొందుటకు సమర్థులుగాకైరి. అనేకులు అతనివిషయమై శ్రవణము చేసియు, ఉత్కృష్టమయిన బుద్ధి, సముచితమయిన శ్రద్ధ, వీటియొక్క అభావముచే, అతనిని ఎఱుఁగ అశక్తులయిరి. బుద్ధివృత్తి పరిశుద్ధముగాకున్న పరమేశ్వరుని స్వరూపాభిప్రాయములు చక్కఁగా బోధకానేరవు. ఈనిమిత్తముచేత పరమాత్మతత్వమును తెలిసిన జ్ఞానులు అన్నిదేశములయందును, అన్నిజాతులయందును, అత్యల్పసంఖ్యాకులును, సద్బుద్ధిశాలులును, శ్రద్ధావంతులును, అయిన వారుతక్క అన్యులు అతనిని ఎఱుఁగలేరు. మఱియు విశుద్ధచిత్తముగల, పరమాత్మవిషయమయిన జ్ఞానముగలవారు తప్ప, ఇతరులు, అతనివిషయమై ఉపదేశము చేయుటకు ఒక్కరున్ను సమర్థులుగారు. అతనివిషయమై చెప్పెడివారున్ను దుర్లభము. అతనిని గ్రహించెడివారున్ను దుర్లభము. గనుక పరమాత్మజ్ఞానము సాతిశయ యత్నసాధ్యము. అతనిని గ్రాహ్యము చేసికొను నిమిత్తమయి మనసునందు ఆసక్తియు, ఏకాంతయత్నమును, లేకపోయెనేని, అతనిని ఎఱుఁగఁజనదు. మఱియు అతని సమాధిసాధనమునందు వాడు సమర్థుడు కాడు.

మూ॥ పరాచఃకామానమయన్తిబాలాస్తే మృత్యోర్యన్తివితత
స్యపాశం। అథధీరాఅమృతత్వంవిదిత్వా ధ్రువమధ్రు
వేష్విహనప్రార్థయన్తే. ॥౧౦౮॥

ప॥ పరాచః - కామాన్ - అనుయన్తి - బాలాః - తే - మృత్యోః - యన్తి - వితతస్య - పాశం - అథ - ధీరాః - అమృతత్వం - విదిత్వా - ధ్రువం - అధ్రువేషు - ఇహ - న - ప్రార్థయన్తే.

ప్ర॥ బాలాః=బాల్యబుద్ధిగలవారలు, పరాచఃకామాన్ = బాహ్య విషయములను, అనుయంతి = పొందుచున్నారు. తే = వారు, (తేన= ఆకారణముచేత), వితతస్య=వ్యాపకుడైన, మృత్యోః=మృత్యువుయొక్క, పాశం=వలను, యన్తి=పొందుచున్నారు. అథ=మఱియు, ధీరాః=వివేకులు, అమృతత్వం=అమృతత్వమును, ధ్రువం=శాశ్వతమైనదానినిగా, విదిత్వా=తెలిసికొని, ఇహ=సంసారమునందు, అధ్రువేషు=అనిత్యపదార్థములలో, (కిఞ్చిదపి=కొంచెమైనను), న ప్రార్థయన్తే=కోరరు.

దం॥ బాల్యబుద్ధిగలవారు బాహ్యవిషయములను పొందుచున్నారు. వారు అంతటనువ్యాపకుడైన మృత్యువుయొక్క పాశమునందు పడుచున్నారు. వివేకులు. అమృతత్వమును నిత్యమును ఐనదానిని తెలిసికొని సంసారమునందుండు అనిత్యవస్తువులయందు కించిత్తైనను అపేక్ష ఉంచరు.

తా॥ ఎవ్వరు బహిర్విషయములనే చూచుచున్నారో, యెవ్వరు తమ ఆత్మనున్ను ఆత్మయొక్క అంతరాత్మనున్ను చూడరో, వారు బహిర్విషయములందు ఆసక్తులై తమప్రవర్తనకు దాసులై విస్తీర్ణమృత్యుపాశమునందు బద్ధులయ్యెదరు. ఈ కార్యకారణ (శరీరేంద్రియములనెడి) శృంఖలములతోఁ గూడుకొనిన ప్రకృతిసంబంధ నియమమే విస్తీర్ణ మృత్యుపాశము. ఈజగత్తు శరీరేంద్రియములనెడి సంకెళ్లతోఁగూడుకొనిన ప్రకృతి సంబంధమైననియమమనెడి మృత్యుపాశముచేత బద్ధమైయున్నయది. ఇట్టి ఉత్కృష్టమైన మానవజన్మమును పొందియు, ఎవ్వరు సంసారవిషయాసక్తులై స్వేచ్ఛాచారులగు బాలకులవలెనే వ్యవహారములను సలిపెదరో, వారు మృత్యుపాశముచే బద్ధులై స్వాధీనతనుండి భ్రష్టులై అంత్యమగతియైన, పరమపదమునకు బహుదూరస్థులగుచున్నారు. ధీరులయినవారు అమృతస్వరూపునితో ఆత్మయొక్క నిత్యసంబంధమును తెలిసికొని యీయనిత్యసంసారమునందు దేనినిన్ని కోరరు. వారు ధర్మముయొక్క నియమమును అనుసరించుటచేత, తమయొక్క ప్రవర్తనకు ఉపరిభాగమునందు పరమాత్మయొక్క కర్తృత్వమును స్థాపనచేసి, జగత్పితయొక్క మంగళాభిప్రాయమును నెరవేర్చుటకు శక్తులై సర్వతోభావముగా తృప్తినొందిన వారగుచున్నారు.

మూ॥ యేనాహంనామృతాస్యాంకిమహంతేనకుర్యాం। అసతో మాసద్గమయ తమసోమాజ్యోతిర్గమయ మృత్యోర్మామృతంగమయ। ఆవిరావీర్మఏధి।రుద్రయత్తేదక్షిణంముఖం తేనమాంపాహినిత్యం. ॥౧౦౯॥

ప॥ యేన - అహం - న - అమృతా - స్యాం - కిం - అహం - తేన - కుర్యాం - అసతః - మా - సద్గమయ - తమసః - మా - జ్యోతిః-గమయ - మృత్యోః - మా - అమృతఙ్గమయ - ఆవిః - ఆవీః - మే - ఏధి- రుద్ర - యత్ - తే - దక్షిణం - ముఖం - తేన - మాం - పాహి-నిత్యం.

ప్ర॥ యేన=దేనిచేత, అహం=నేను, నఅమృతాస్యాం=నిత్యపదవిగలవాననుకానో, తేన=దానిచేత, అహం = నేను, కిం=ఏమి, కుర్యాం=చేయుదును ? మా=నన్ను, అసతః=అసత్తునుండి, సద్గమయ=సత్తునుపొందింపుము. మా=నన్ను, తమసః=అంధకారమునుండి, జ్యోతిర్గమయ=వెలుఁగునుపొందింపుము. మృత్యోః=మృత్యువునుండి, మా=నన్ను, అమృతం=నిత్యపదవిని, గమయ=పొందింపుము. హేఆవిః=ఓస్వప్రకాశచైతన్యుడవగు ఓపరమాత్మా, మే=నాకొఱకు, ఆవీః=నీప్రకాశస్వరూపమును, ఏధి=ప్రకటింపుము. హేరుద్ర=ఓపరమేశ్వరుడా, తే=నీయొక్క, యత్=ఏ, దక్షిణంముఖం=ఉత్సాహజనకమైన ముఖమో, తేన=దానిచేత, మాం=(అశనాపిపాసాశోక మోహములతోనున్న) నన్ను, నిత్యం=సర్వదా, పాహి=రక్షింపుము.

దం॥ దేనిచే నేనునిత్యపదవినిపొందనో దానిచేతనాకేమికార్యము ? నన్నుఅసత్తునుండి సత్తునుపొందించుము. అజ్ఞానాంధకారమునుండి జ్ఞానజ్యోతినిపొందించుము. అనిత్యపదవినుండి నిత్యపదవినిపొందించుము. ఓస్వప్రకాశచైతన్యుడవగు ఓపరమాత్మా! నీస్వప్రకాశచైతన్యమును నాకుతెలుపుము. ఓపరమేశ్వరుడా, నీయుత్సాహ జనకమైన ముఖముచే నన్ను సర్వదా రక్షించుము.

తా॥ దేనిచే అమృతపురుషునితో సహవాసములభించక నేనునిత్యపదవినిపొందనోదానిని పొందినేనేమిచేయుదును? విషయవిభవములు, మానయశ

ములు, ఆమోదప్రమోదములు, ఇవియన్నియు, అనిత్యములు. ఇవినిత్యములైనప్పటికిన్ని ప్రియతముఁడైన ఈశ్వరునిసమీపమును పొందింపనేరని వీటినన్నిటిని నేనేమిచేయుదును ? గనుకనే, ఓపరమేశ్వరుఁడా ! ఏప్రకారముని న్నుపొందుటకు శక్యుఁడనగుదునో ఆప్రకారమునన్ను ఉపయుక్తమైనవానినిగాఁజేయుము. అసత్తైనసంసారమునుండి విడిపించి నన్ను ముక్తుడనుగావించినీయొక్క సత్తైనమార్గమునందు నన్ను ప్రవర్తింపచేయుము. అజ్ఞానాంధకారమునువినాశముచేసి నాయాత్మయందు నీజ్ఞానజ్యోతిని ప్రకాశింపఁజేయుము. మఱియు అమృతస్వరూపుఁడవగు నీవు నన్ను నీయందుపొందింపుము. ఓస్వప్రకాశా ! ఏవిపత్తునందైనను పడి నీరౌద్రముఖమునుచూచుటకు లేకపోవును. గనుకనాయొక్క సమీపమునందు నిత్యముగా ప్రకాశించుచుండుము. ఏహేతువువలన ఎప్పుడునేను నీప్రసన్నముఖమును చూడలేనో అప్పుడు నలుప్రక్కల అంధకారమునుచూచుదును. నీవునాకు అంధకారమునకు వెలుఁగువంటివాఁడవు. దప్పికిజలమువంటివాఁడవు. మఱియు అలసటతీర్చుకొనుటకు స్థలమువంటివాఁడవు.

త్రయోదశోధ్యాయము.

మూ॥ సత్యమేవజయతే నానృతం।సత్యేనలభ్యస్తపసాహ్యేష
ఆత్మా సమ్యక్ జ్ఞానేన।యేనాక్రమన్త్యృషయోహ్యా
ప్తకామాయత్ర తత్సత్యస్య పరమంనిధానం. ॥౧౧౦॥

ప॥ సత్యం - ఏవ - జయతే - న - అనృతం - సత్యేన - లభ్యః - తపసా - హి - ఏషః - ఆత్మా - సమ్యక్ - జ్ఞానేన - యేన - ఆక్రమన్తి - ఋషయః - హి - ఆప్తకామాః - యత్ర - తత్ - సత్యస్య - పరమం - నిధానమ్.

ప్ర॥ సత్యమేవ=సత్యమే, జయతే=జయించుచున్నది. అనృతం=అబద్ధము, న=జయించదు. సత్యేన=మృషావచనత్యాగముచేతను, తపసా=మనస్సుయొక్క ఏకాగ్రతచేతను, సమ్యక్ జ్ఞానేన=యథానుభూత బ్రహ్మదర్శనముచేతను, ఏషః = ఈ, ఆత్మా=బ్రహ్మాత్మ, లభ్యోహి =పొందఁదగినది కదా ? ఆప్తకామాః=విగతతృష్ణులయిన, ఋషయోహి = బ్రహ్మదర్శనముగల ఋషులున్ను, యేన=సత్యైకాగ్రజ్ఞానములనెడి యేసాధనములచేత, యత్ర=ఏబ్రహ్మమును, ఆక్రమన్తి = పొందుచున్నారో, తత్ =ఆబ్రహ్మము, సత్యస్య = సత్యమునకు, పరమం = శ్రేష్ఠమైన, నిధానం = ఆశ్రయము- (పరబ్రహ్మము).

దం॥ సత్యమేజయించుచున్నది. అబద్ధముజయించదు. అబద్ధమునుచెప్పకుండుటచేతను, మనస్సుయొక్క ఏకాగ్రతచేతను, అనుభవమునకు అతిక్రమించని బ్రహ్మదర్శనముచేతను, ఈ బ్రహ్మాత్మ పొందఁదగినదికదా ? ఆశలుతీఱిన, బ్రహ్మదర్శనముఁగల, ఋషులున్ను సత్యైకాగ్ర జ్ఞానములనెడి యేసాధనములచేత ఏబ్రహ్మమును పొందుచున్నారో ఆబ్రహ్మము సత్యమునకు శ్రేష్ఠమైన ఆశ్రయము (పరబ్రహ్మము).

తా॥ శాంతచిత్తులై సత్యమును తెలిసికొనుడు. మఱియు సత్యమును తెలిసికొని సత్యమైన మార్గమునందు నడువుడీ ! సత్యమునకు జయము కలుగునప్పుడు నీవును జయముకలవాఁడవగుదువు. పరమేశ్వరునిపొందఁగోరితి వేని సత్యమునకు శరణుజొచ్చి మిథ్యా, కపటతలను, పరిత్యాగముచేయుము. సత్యావలంబనము చేతనున్ను మనసుయొక్క యేకాగ్రతచేతనున్ను అనుభవము నతిక్రమించని బ్రహ్మదర్శనముచేతనున్ను, సత్యమునకు పరమనిధియగు ఆ పరబ్రహ్మము పొందఁదగినదగును. ఆప్తకాములున్ను నిర్దోషులున్నగు ఋషులు ఈసమస్తోపాయములనున్ను అవలంబించినందుచేతనే బ్రహ్మనుపొందినవారైరి.

మూ॥ దివ్యోహ్యమూర్తఃపురుషః సబాహ్యాభ్యన్తరోహ్యజో
।ప్రాణోహ్యమనాః। యంపశ్యన్తి యతయఃక్షీణదోషాః.॥౧౧౧॥

ప॥ దివ్యః - హి - అమూర్తః - పురుషః - సబాహ్యాభ్యన్తరః - హి - అజః - అప్రాణః - హి - అమనాః - యం - పశ్యన్తి - యతయః - క్షీణదోషాః.

ప్ర॥ దివ్యః=(అతఁడు) దివ్యస్వరూపి. అమూర్తోహి=సమస్తమూర్తైన స్వరూపములు లేనివాఁడు. పురుషః=పూర్ణుఁడు. సబాహ్యాభ్యన్తరః=బాహ్యాభ్యంతరములయందుండెడివాఁడు. అజోహి=జన్మరహితుఁడు. అప్రాణః=శారీరక ప్రాణములేనివాఁడు, అమనాహి=మనోకరణములేనివాఁడు, యం=ఎవ్వ

నిది, క్షీణదోషాః = పాపరహితులగు, యతయః = యతులు, పశ్యన్తి = చూచెదరో.

దం॥ అతడు దివ్యస్వరూపి. రూపములేనివాడు. పూర్ణుడు. బాహ్యాభ్యంతరములయందుండువాడు. జన్మరహితుడు. శారీరక ప్రాణములేనివాడు. మనోకరణవర్జితుడు. ఇతనిని పాపరహితులగు యతులు చూచెదరు.

తా॥ అతడు ప్రకాశవంతుడు. సర్వత్రప్రకాశించుచున్నాడు. ఈఅఖండితవిశ్వమునందలి ఒక్కొక్కపదార్థమున్ను అతనియొక్క అస్తిత్వమునకు ప్రమాణమిచ్చుచున్నయది. వీటియొక్క ప్రత్యేకశక్తి అమూలశక్తిని ప్రకాశముచేయుచున్నయది. అతనికి ఏయొక్క స్వరూపమును లేదు. అతడు పూర్ణస్వరూపుడు. అతడు సకలవస్తువులకున్ను వెలుపలనున్నాడు. మఱియు సకలవస్తువులకున్ను లోపలనున్నాడు. అతడు జన్మరహితుడు. సర్వకాలములయందుండెడివాడు. అవినశ్వరుడు. అతడు మనుష్యులు మొదలైనవానివలె ప్రాణవాయువును అవలంబించి జీవించుచుండ లేదు. అతడు తానే ప్రాణస్వరూపి. అతడు ప్రాణమునకు ప్రాణము. మనసు అతనిచే సృష్టితమైన పరిమిత పదార్థవిశేషము. గనుకనే అతనికి ఇట్టిమనసు ఉండుననుట సంభావితముకాదు. అతని సంబంధమగు జ్ఞానము మనసంబంధమైన జ్ఞానమువలెనే మనోధీనమైనదికాదు. అతనియొక్క జ్ఞానక్రియ స్వభావసిద్ధము. ఎవరు పాపాచరణనుండి విడివడి పవిత్రులయి అతనిని అన్వేషణము చేయుచున్నారో వారు అతనిని చూచుచున్నారు.

మూ॥ యోదేవానామధిపో యస్మిన్లోకాఅధిశ్రితాః । యఈ
శేఽస్యద్విపదశ్చతుష్పదఃసవాఏషమహానజఆత్మా ॥౧౧౨॥

ప॥ యః - దేవానాం - అధిపః - యస్మిన్ - లోకాః - అధిశ్రితాః - యః - ఈశే - అస్య - ద్విపదః - చతుష్పదః - సః - వై - ఏషః - మహాన్ - అజః - ఆత్మా.

ప్ర॥ యః=ఎవ్వడు, దేవానాం = దేవతలకు, అధిపః=అధిపుడో, యస్మిన్=ఎవ్వనియందు, లోకాః=లోకములు, అధిశ్రితాః=ఆశ్రితములై యున్నయవో, యః=ఎవ్వడు, అస్య=ఈ, ద్విపదః = మనుష్యునికిన్ని,

చతుష్పదః=గవాదిమృగములకున్ను, ఈశే = నియామకుడో, సవైఏషః= అతఁడగు ఇతడే, మహాన్= గొప్పవాడు. అజః=జన్మరహితుడు, ఆత్మా= పరమాత్మ.

దం॥ ఎవ్వడు దేవతలకు అధిపతియో, యెవ్వనియందు లోకములు ఆశ్రితములైయున్నయవో, ఎవ్వడు మనుష్యులకున్ను మృగములకున్ను నియామకుడో, ఆయితడే గొప్పవాడు. జన్మరహితుడు. పరమాత్మ.

తా॥ చక్షువునకు అగోచరమైన కీటాణువు మొదలు లోకాంతరవాసులగు దేవతలపర్యంతము అన్నిజీవులకును ఒక్కడే ఆశ్రయుడును అధిపతియునైనవాడును ఎవ్వడో, ఎవ్వని శాసనముచేత మనుష్యాదులు, పశ్వాదులు అన్నియును చిరకాలము రక్షింపఁబడుచున్నయవో, అతడే జన్మవిహీనుడు. మహాత్మ.

మూ॥ అదృష్టోద్రష్టాఽశ్రుతః శ్రోతాఽమతోమన్తాఽ విజ్ఞా
తోవిజ్ఞాతా. ॥౧౧౩॥

ప॥ అదృష్టః - ద్రష్టా - అశ్రుతః - శ్రోతా - అమతః - మన్తా - అవిజ్ఞాతః - విజ్ఞాతా.

ప్ర॥ అదృష్టః = (పరమాత్మయొరులచే) చూడఁబడని వాడయ్యును, ద్రష్టా= (తాను) చూచువాడు. అశ్రుతః=(పరులచే) వినఁబడనివాడయ్యును, శ్రోతా= (తాను) వినెడివాడు. అమతః=(పరుల) మనసునకు అగోచరుడయ్యును, మన్తా=(తాను) అన్ని మానసిక విషయములనున్ను గోచరము చేసికొనువాడు. అవిజ్ఞాతః=(పరులచే) ఎఱుగఁబడనివాడయ్యును, విజ్ఞాతా =(తాను) సర్వమున్ను ఎఱిగెడివాడు.

దం॥ ఈపరమాత్మపరులచే చూడఁబడనివాడయ్యును తానుచూచుచున్నాడు. పరులచే వినఁబడనివాడయ్యును తాను వినువాడు. పరులమనసునకు అగోచరుడయ్యును తాను అన్నిమానసికవిషయములనున్ను గోచరముచేసికొనువాడు. పరులచే నెఱుగఁబడనివాడయ్యును తాను సర్వమున్ను ఎఱిగెడివాడు.

తా॥ పూర్ణపురుషుడగు పరమేశ్వరునికి చక్షుః కర్ణాదులగు నెక్కయింద్రియమున్ను లేదు. ఐనను చక్షుః కర్ణాదియింద్రియములచే దేనినిమన

ము తెలిసికొన సమర్థులమో వాటినన్నిటిని స్వయంభువున్ను సర్వజ్ఞుడునైన అపురుషుడు తెలుసుకొనుచున్నాడు. మరియు దేన్ని మనము తెలునుకొనలేమో దానినిన్ని అతడు తెలుసుకొనుచున్నాడు. అయితే, అతడు శేషములేకుండా అన్నిటియొక్క భావములనున్ను తెలుసుకొనుచున్నాడు. పరుడైన అతనిస్వరూపమును ఒక్కడున్ను తెలుసుకొనలేదు.

మూ॥ సఏషనేతి నేత్యాత్మాఽగృహ్యోనహిగృహ్యతే. ॥౧౧౪॥

ప॥ సః - ఏషః - న - ఇతి - న - ఇతి - ఆత్మా - అగృహ్యః-న-హి-గృహ్యతే.

ప్ర॥ సఏషః ఆత్మా = అతడగు పరమాత్మ, నేతి=ఇది కాదు. నేతి= ఇది కాదు. అగృహ్యః=(అతడు) అగ్రాహ్యుడు. (గనుక), నహిగృహ్యతే= ఇంద్రియములు, మనను, వీటిచే గ్రహింపఁబడదు కదా?

దం॥ పరమాత్మ ఇంద్రియ మనోగోచరములయ్యేడి యీవస్తువులు గాడు. అతడు అగ్రాహ్యుడుగనుక, మనసు ఇంద్రియములు వీటిచేత గ్రహింపఁబడడు కదా!

తా॥ ఎవ్వడు సృష్టిస్థితి ప్రళయకర్తయగు యీశ్వరుడో అతడు సృష్టికి అతీతవస్తువు. ఇంతయే అతనివిషయమై చెప్పవచ్చును. నేత్రములచేత దేన్ని చూచెదమో, మనసుచేత దేన్ని చింతించగలమో, వాటి స్వరూపము అతడుకాడు. అతడు మనోయింద్రియములకు అగ్రాహ్యుడు. కేవలవిశుద్ధజ్ఞానముచేతనే ఆ సత్యపురుషుని దర్శనము చేయవచ్చును.

మూ॥ సఏషసర్వస్యేశానఃసర్వస్యాధిపతిః । సర్వమిదంప్రశాస్తి యదిదంకిఞ్చ. ॥౧౧౫॥

ప॥ సః - ఏషః - సర్వస్య - ఈశానః - సర్వస్య - అధిపతిః - సర్వం-ఇదం - ప్రశాస్తి - యత్ - ఇదం - కిఞ్చ.

ప్ర॥ సఏషః = ఈపరమాత్మ, సర్వస్య = అన్నిటికిని, ఈశానః= నియంత. సర్వస్య = అన్నిటికిని, అధిపతిః = ప్రభువు. యదిదంకిఞ్చ = ఏదియిదుగో యున్నయదో, సర్వమిదం = ఈసమస్తజగత్తును, ప్రశాస్తి= నియమనము చేయుచున్నాడు.

దం॥ దేవమనుష్యులు, పశుపక్షులు, సకలమున్ను అతనిశాసనమునందున్నయవి. ఎద్దియును అతనిశాసనమును అతిక్రమించ సమర్థమైనది కాదు.

మూ॥ ఋతంపిబన్తౌసుకృతస్యలోకే గుహాం ప్రవిష్టౌపరమేపరార్ధే । ఛాయాతపౌబ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యేచత్రిణాచికేతాః. ॥౧౧౬॥

ప॥ ఋతరి - పిబన్తౌ - సుకృతస్య - లోకే - గుహాం - ప్రవిష్టౌ - పరమే - పరార్ధే - ఛాయాతపౌ - బ్రహ్మవిదః - వదన్తి - పఞ్చాగ్నయః - యే - చ - త్రిణాచికేతాః.

ప్ర॥ లోకే=శరీరములో, గుహాం = బుద్ధియందు, పరమేపరార్ధే= ఉత్కృష్టమైన స్థానమునందు, (ఇద్దఱు జీవాత్మ పరమాత్మలు ఉన్నారు; వారిలో ఒకడైన జీవాత్మ) సుకృతస్య = తానుచే సెడికృత్యముయొక్క, ఋతం=ఫలమును, పిబన్తౌ = భుజించుచున్నాడు. (వారిని) బ్రహ్మవిదః = బ్రహ్మజ్ఞానులు, ఛాయాతపౌ=ఎండనీడలువలెనే, వదన్తి = చెప్పుచున్నారు. యేచ=ఎవరు, త్రిణాచికేతాః=మూడుమాఱులునచికేతాగ్నియజనముచేసిన, పఞ్చాగ్నయః=గృహస్థులో, (తే = వారున్ను, వదన్తి = ఇట్లు చెప్పుచున్నారు).

తా॥ జీవాత్ముడును వానికి ఆశ్రయుడగు సర్వవ్యాపియగు పరమాత్ముడును వీరిద్దఱును శరీరములోనున్నారు. మఱియు మనము ఈ యిద్దఱినిన్ని సంశయరహితమైన బుద్ధిచే తెలిసికొనుచున్నాము. ఛాయాతపములు ఎట్లు విలక్షణములున్ను పరస్పరభిన్నములో అదే తీరునజీవాత్మ పరమాత్మలు పరస్పర భిన్నపదార్థములు. ఎట్లు ఎండలేక నీడ యుండనేరదో అట్లే పరమాత్మయొక్క ఆశ్రయములేక జీవాత్మయొక్క అస్తిత్వము సంభవించదు. పరమాత్ముడు జీవులకు కర్మానురూపమైన ఫలములను ఇచ్చుచున్నాడు. జీవాత్మ ఆఫలము ననుభవించుచు, వృద్ధినొందుచున్నది. కేవలమతత్త్వదర్శులగు బ్రహ్మవిదులుమాత్రమే యీరెంటిని ఇట్లు విలక్షణస్వభావముగా చెప్పి నిశ్చయముచేసియున్నారనుట కాదు. అగ్నిహోత్ర కర్మముగలవారును ఇట్లాగే చెప్పియున్నారు.

చతుర్దశోఽధ్యాయము.

మూ॥ యోవై భూమా తత్ సుఖం నాల్పే సుఖమస్తి భూమైవ సుఖం భూమాత్వేవ విజిజ్ఞాసితవ్యః. ॥౧౧౭॥

ప॥ యః - వై - భూమా - తత్ - సుఖం - న - అల్పే - సుఖం - అస్తి - భూమా - ఏవ - సుఖం - భూమా - తు - ఏవ - విజిజ్ఞాసితవ్యః.

ప్ర॥ యోవై=ఎవ్వఁడు, భూమా=మహాత్తైనవాఁడో (బ్రహ్మమో), తత్=అది(అతఁడు), సుఖం=సుఖస్వరూపము. అల్పే=అల్పమగు (బ్రహ్మవ్యతిరేకమైన) ఏవస్తువునందును, సుఖం=సుఖము, నాస్తి=లేదు. భూమైవ=మహాత్తైన(ఈశ్వరుఁడే), సుఖం=సుఖస్వరూపి. (అతః=ఆకారణమువలన), భూమాత్వేవ=మహాత్తైన(ఈశ్వరుఁడే), విజిజ్ఞాసితవ్యః=విశేషముగాఁ దెలియఁగనిచ్ఛింపఁబడవలసినవాఁడు.

దం॥ ఎవ్వఁడుమహాత్తైనబ్రహ్మమో అతఁడుసుఖస్వరూపి. బ్రహ్మవ్యతిరేకమగుఅల్పమైనఏవస్తువునందును సుఖములేదు. మహాత్తైనయీశ్వరుఁడే సుఖరూపి. మహాత్తైనపరమేశ్వరుఁడే తెలిసికొనఁబడవలసినవాఁడు.

తా॥ మనుష్యులయొక్కమనస్సు, పరిమితక్షుద్రపదార్థమునందు ఒకప్పుడును సుఖమైయుండ నేరదు. మనకుఆమహాత్తైన పరమాత్మయందు కలిగెడిసౌఖ్యము అల్పవిషయములయందుండదు. విషయసుఖము మనఆత్మను తృప్తిచేయదు. విషయసుఖమంతయు క్షణభంగురము. అతిక్షుద్రము. అదియొకప్పుడుధర్మమునకు అనుకూలము. మఱియొకప్పుడు ధర్మమునకు ప్రతికూలము. ఒకప్పుడుసేవ్యము. మఱియొకప్పుడుత్యాజ్యము. ఆమహాత్తైనయీశ్వరుఁడే మనతృప్తికిస్థలము. మనపవిత్రశాంతికి నికేతనము. గనుక అతనినే అన్వేషణము చేయవలెను. అతనిని తెలిసికొనఁగల కోరికే ఇచ్ఛయించవలెను.

మూ॥ స భగవః కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి స్వే మహిమ్ని. ॥౧౧౮॥

ప॥ సః - భగవః - కస్మిన్ - ప్రతిష్ఠితః - ఇతి - స్వే - మహిమ్ని.

ప్ర॥ భగవః=ఓస్వామీ, సః - అతఁడు(ఈశ్వరుఁడు), కస్మిన్=ఎచ్చట, ప్రతిష్ఠతః=ఉన్నాఁడు ? ఇతి=అని(పలుకుచున్న శిష్యునిగూర్చి ఆచార్యుఁడు చెప్పుచున్నాఁడు), స్వేమహిమ్ని=ఆత్మసంబంధమైన మహిమయందు, (భూమా=పరబ్రహ్మము), ప్రతిష్ఠతః=ఉంచఁబడియున్నాఁడు.

దం॥ శిష్యుఁడు ఆచార్యునిఅడుగుచున్నాఁడు. ఓస్వామీ ! పరమేశ్వరుఁడెక్కడనున్నాఁడు ? ఆచార్యునివాక్యము:—తన మహిమయందున్నాఁడు.

తా॥ పరమేశ్వరుఁడు నిరాలంబుఁడు. స్వతంత్రుఁడు. ముక్తస్వభావుఁడు. అన్యమైన సకలవస్తువులున్ను, ఎట్లు అతనిని అవలంబించి అతని ఆధారమునందున్నయవో అట్లుఅతఁడు ఒకటినిన్ని అవలంబించియుండలేదు. ఈ విశ్వరూపశృంఖలము అతనియందు బద్ధమైయున్నది. అతఁడు ఒక్కఁడుసర్వరూపుఁడై, సమస్తమునున్ను ధారణముచేయుచున్నాఁడు. అతఁడు దేనిచేతనున్ను బద్ధమైయుండ లేదు. అతనిని ధరించువాఁడొకఁడున్ను లేఁడు. అతఁడు నిరవలంబుఁడు. పూర్ణపురుషుఁడు. స్వకీయ మహిమచేత నేయున్నాఁడు. ఎల్లప్పుడును తానుతనయందేయున్నాఁడు. అతనికి జనకుఁడుఎవఁడున్ను లేఁడు. మఱియు అతనికి ఆశ్రయుఁడు లేఁడు.

మూ॥ సఏవాధస్తాత్ సఉపరిష్టాత్ సపశ్చాత్ సపురస్తాత్ సదక్షిణతః సఉత్తరతః ఈశానో భూతభవ్యస్య సఏవాద్య సఉ శ్వః. ॥౧౧౯॥

ప॥ సః - ఏవ - అధస్తాత్ - సః - ఉపరిష్టాత్ - సః - పశ్చాత్ - సః - పురస్తాత్ - సః - దక్షిణతః - సః - ఉత్తరతః - ఈశానః - భూతభవ్యస్య - సః - ఏవ - అద్య - సః - ఉ - శ్వః.

ప్ర॥ సఏవఅధస్తాత్=అతఁడుదిగువనున్నాఁడు. సః=అతఁడు, ఉపరిష్టాత్=పైగానున్నాఁడు. సః=అతఁడు, పశ్చాత్=వెనుకనున్నాఁడు, సః=అతఁడు, పురస్తాత్=ముందునున్నాఁడు, సః=అతఁడు, దక్షిణతః=దక్షిణదిశయందున్నాఁడు, సః=అతఁడు, ఉత్తరతః=ఉత్తరదిశయందున్నాఁడు, భూతభవ్యస్య=కాలత్రయమునకు, ఈశానః=నియన్త. సఏవ=అతఁడే, అద్య=ఇప్పుడునున్నాఁడు. సఉ=అతఁడే, శ్వః=రేపున్ను ఉండఁగలఁడు.

దం॥ అతఁడుఅధోవర్తి. అతఁడుఊర్ధ్వవర్తి. అతఁడు వెనుకనున్ను ఉన్నాఁడు. ముందరనున్నుఉన్నాఁడు. అతఁడు భూతభవిష్యత్తులకు నియంత. అతఁడుఇప్పుడున్నాఁడు. రేపున్ను ఉండగలఁడు.

తా॥ ఊర్ధ్వాధోదిశలేమి! మునుపటి వెనుకటి స్థలములేమి! దక్షిణో త్తరములేమి! మనయొక్క చతుర్దిక్కులయందలి సకలస్థానముల యందును, అతడుదీవ్యమానుడై యున్నాడు. మనము పర్వతశిఖరారోహణము చేసినవైతే, అచ్చటనున్ను అతడువిరాజమానుడు. మనముగంభీరారావమైన సముద్ర గర్భమునందు ప్రవేశముచేసితిమేని, అచ్చోటనున్ను అతడువర్తమానుడు. దివాకరుని మధ్యాహ్న కాలకిరణములవలె అతడు స్వప్రకాశుడై యున్నాడు. తామసనిశియొక్క అంధత మతిమిరమునందును అతడు జాజ్వల్యమానుడైయు న్నాడు. ఈసమస్తమున్ను అతని సామ్రాజ్యము. సమస్తస్థానమున్ను అతనిచే సృష్టింపబడినది. అతడెట్లు సర్వదేశవ్యాపియో, అట్లు అతడు సర్వకాలవి ద్యమానుడు. అతడెట్లు ఈలోకమునకు నియంతయో అట్లే పరలోకము నందునునియంత. అతడు ఇప్పుడున్ను ఉన్నాడు. వెనుకనున్ను ఉండగలడు.

మూ॥ య ఏకోఽవర్ణో బహుధా శక్తి యోగాత్ వర్ణాననేకా
న్నిహితార్థోదధాతి। విచైతి చాన్తే విశ్వమాదౌ సదేవః
సనోబుధ్యా శుభయా సంయునక్తు. ॥౧౨౦॥

ప॥ యః - ఏకః - అవర్ణః - బహుధా - శక్తియోగాత్ - వర్ణాన్ - అనేకాన్ - నిహితార్థః - దధాతి - విచైతి - చ - అన్తే - విశ్వమ్ - ఆదౌ - సః - దేవః - సః - నః - బుధ్యా - శుభయా - సంయునక్తు.

ప్ర॥ యః=ఎవ్వడు, ఏకః=ఒక్కడో, అవర్ణః = వర్ణరహితుడో, నిహితార్థః=ప్రాణులకు ప్రయోజనమైన పదార్థములను తెలిసికొని, బహుధాశక్తియోగాత్ = బహుశక్తులయొక్క కూడికవలన, అనేకాన్ వర్ణాన్= ప్రయోజనమగు అనేకపదార్థములను, దధాతి=ఇచ్చుచున్నాడో, విశ్వం = జగత్తును, ఆదౌఅన్తేచ = ఆదిమధ్యాంతములయందును, విచైతి = ఎవ్వడు వ్యాపించియున్నాడో, సః=అతడు, దేవః = ప్రకాశస్వరూపుడు. సః= అతడు,నః=మనకు,శుభయాబుధ్యా=మంచిబుద్ధితో,సంయునక్తు=చేర్చుగాక.

దం॥ ఎవ్వడు ఒక్కడో, నిర్విశేషుడో, ఎవ్వడు ప్రాణులయొక్క ప్రయోజనములను తెలిసికొని ప్రయోజనమైన అనేక పదార్థములను బహు శక్తుల కలిమిచే నిచ్చుచున్నాడో బ్రహ్మాండముయొక్క ఆదిమధ్యాంతముల

యందును ఎవడు వ్యాపృతుడైయున్నాడో అతడు దేవుడు. అతడు మనకు చక్కని బుద్ధులను ఇచ్చునుగాక.

తా॥ అద్వితీయుడగు ఏపరమాత్మ నానావర్ణములకు సృజనకర్తనో అ తడు స్వయముగా వర్ణవిహీనుడైయుండియు పరిశుద్ధమైన మనస్సుగల జ్ఞాను లసమీపమున జాజ్వల్యమానుడై ప్రకాశించుచున్నాడు. వారు ఆసత్యపురు షుని ధర్మ,అర్థ,సుఖ,సౌభాగ్య ప్రదాయకునిగాం దెలిసికొని, అతిసమీపస్థులై చూచుచున్నారు. మఱియు, నిష్కాములై మానసిక ప్రీతిచే అతనిని ఉపాస నచేయుచున్నారు. వారలకు అతనిని పొందునిమిత్తమై చక్కని బుద్ధికావల యుననుట తప్ప అతని సాన్నిధ్యమున వారికి మఱియే ప్రార్థనయున్నులేదు.

మూ॥ సవృక్షకాలాకృతిభిఃపరోఽన్యోయస్మాత్ప్రపఞ్చః పరివర్త
తేఽయం। ధర్మావహంపాపనుదంభగేశం జ్ఞాత్వాత్మస్థ
మమృతం విశ్వధామ।విశ్వస్యైకం పరివేష్టితారంజ్ఞా
త్వాశివంశాన్తిమత్యన్తమేతి. ॥౧౨౧॥

ప॥ సః - వృక్షకాలాకృతిభిః - పరః - అన్యః - యస్మాత్ - ప్రప ఞ్చః - పరివర్తతే - అయం - ధర్మావహం - పాపనుదం - భగేశం - జ్ఞాత్వా - ఆత్మస్థం - అమృతం - విశ్వధామ - విశ్వస్య - ఏకం - పరివేష్టితా రం - జ్ఞాత్వా - శివం - శాన్తిం - అత్యన్తం - ఏతి.

ప్ర॥ యస్మాత్=ఎవ్వరివలన, అయంప్రపఞ్చః=ఈప్రపంచము, పరివ ర్తతే=నడుచుచున్నయదో, సః=అతడు (ఆపరమాత్మ), వృక్షకాలాకృతి భిః=వృక్ష=సంసారవృక్షమునకంటె, కాల=కాలమునకంటె, ఆకృతిభిః= ఆకారములకంటె, పరః=శ్రేష్ఠుడును, అన్యః=భిన్నుడును, ధర్మావహం=ధ ర్మమునకుచెలమవంటివాడును, పాపనుదం=పాపవిమోచనుడును, భగేశం= ఐశ్వర్యమునకు నాయకుడును, ఆత్మస్థం = ఆత్మయందుండువాడును, అమృ తం=మరణధర్మములేనివాడును, విశ్వధామ=విశ్వమునకు ఆధారమైనవాడు నైనవాని, జ్ఞాత్వా = తెలిసికొని, విశ్వస్య=ప్రపంచమునకు, ఏకం=ఒ క్కడైన, పరివేష్టితారం=చుట్టుకొనియుండువాడును, శివం=మంగళస్వరూ పియునైనవానిని, జ్ఞాత్వా=ఎఱిగి, అత్యంతశాన్తిం=విశేషశాంతిని, ఏతి= (జీవుడు) పొందుచున్నాడు.

దం॥ ఎవరివలన నీప్రపంచము పరివర్తితమగుచున్నయదో అతడు ప్రపంచ(సంసారము) కాలాకార వస్తువులకంటె శ్రేష్ఠుడు. మఱియుభిన్నుడు. ధర్మావహుడు, పాపవిమోచనుడును, ఐశ్వర్యమునకు నాయకుడును, ఆత్మయందుండువాడును, నిత్యుడును, ఐశ్వర్యమునకు ఆధారభూతుడును, ఒక్కడైవిశ్వముచుట్టుకొని యుండువాడును, మంగళస్వరూపియున్నైన వానిని తెలుసుకొని జీవుడువిశేషశాంతిని పొందుచున్నాడు.

తా॥ ఈజగత్తునందు ఏయేసృష్టివస్తువులున్నయవో వాటివలె అతడు కించిత్తైనను కాడు. అతడు బాహ్యవస్తువులవంటి వాడున్ను కాడు. అంతర్వర్తియగు మనసువంటివాడున్ను కాడు. అతడు సత్యస్వరూపుడు. అనంతస్వరూపుడు. అన్నిటికిని సృష్టికర్త. అన్నిటికంటె అతడుశ్రేష్ఠుడు. అన్నిటికంటె అతడుభిన్నుడు. అతడుసత్యస్వరూపుడు. జ్ఞానస్వరూపుడు. అతని స్వరూపమునకు అంతములేదు. అతనికి ఒక్కటిన్ని సామ్యముకానేరదు. అతడు ఎట్లు యీ ఆకాశమునందు నియామక స్వరూపముతోనుండి యీ సముదయజడజగత్తునున్ను పశుపక్ష్యాదికమునున్ను నియమమునందుంచుచున్నాడో అదేతీరున అతడు మనుష్యులఆత్మలయందు ధర్మావహ రూపుడైయుండి యప్పుడెప్పుడు ధర్మబుద్ధిని ప్రేరణచేయుచున్నాడు. జడజగత్తును పశుపక్షులునునియమమును తెలియకయే, నియమబలముచేతబద్ధమై, స్వకార్యములను చేయుచున్నయవి. జీవుడుకర్తవ్య జ్ఞానప్రకాశముచేత ధర్మముయొక్క నియమమును తెలుసుకొని స్వాధీనభావముతో ధర్మకార్యములను సాధించుచున్నాడు. ఎప్పుడుజీవుడు మానసికప్రవృత్తికి వశీభూతుడై మఱి ధర్మనియమముయొక్కయు కర్తవ్యజ్ఞానముయొక్కయు ఆజ్ఞలనుతిరస్కారముచేసి పాపముచే ఆక్రాంతుడగుచున్నాడో అప్పుడు వాడు తన నిజస్వాధీనతనువిడిచి భ్రష్టుడై మృత్యుపాశముచేత బద్ధుడగును. మఱియు ఆంతరిక దుస్సహమైనపీడను అనుభవించుచున్నాడు. పాపవిమోచనుడగు యీశ్వరునికంటె వానికి వేఱు గతిలేదు. ఎప్పుడు ఆపాపాక్రాంతమైన జీవుడు అకృత్రిమానుతాపముచేత దగ్ధుడైయిట్లు యింకను చేయనని చెప్పి ఆతనికి శరణాపన్నుడగుచున్నాడో అప్పుడే ఆపురుషుడు జీవునిపాపమునుండి విముక్తిని గావించి మరి యతనినత్తైన మార్గమునందు ఉన్నతి గావించును. ఇది అతనిమహిమ. ఇది అతనికరుణ. ఈ పాపమయమును దుఃఖరూపమున్నైన సంసారమునందు జీవుడు, ఒక్కడైన శుద్ధుడైన అపాపవిద్ధుడైన అమృతుడైన ఆపరమేశ్వరుని తమఆత్మలో పొంది, మఱియు, అతనిని పాపమోచనుడనిన్ని, క్షయములేని ముక్తినిచ్చువాడనిన్ని, తెలిసికొని, అత్యంతశాంతిని పొందుచున్నాడు.

మూ॥ సవిశ్వకృద్విశ్వవిదాత్మ యోనిర్జ్ఞఃకాలకాలో గుణీసర్వవి
ద్యః । ప్రధానక్షేత్రజ్ఞ పతిర్గుణేశః సంసార మోక్ష
స్థితి బన్ధహేతుః. ॥౧౨॥

ప॥ సః - విశ్వకృత్ - విశ్వవిత్ - ఆత్మయోనిః - జ్ఞః - కాలకాలః - గుణీ - సర్వవిత్ - యః - ప్రధానక్షేత్రజ్ఞపతిః - గుణేశః - సంసారమోక్షస్థితి బన్ధహేతుః.

ప్ర॥ యః=ఏపరమేశ్వడు, ప్రధానక్షేత్రజ్ఞపతిః=ప్రధాన=ప్రపంచమునకు, క్షేత్రజ్ఞ=జీవాత్మకు, పతిః=పాలకుడును, గుణేశః = గుణములకు ఈశ్వరుడును, సంసారమోక్షస్థితి బన్ధహేతుః=సంసార=సంసారమునకు, మోక్ష=మోక్షమునకు, స్థితి=సంరక్షణకు, బన్ధ=కట్లకు, హేతుః = కారణుడును, (భవతి=అగుచున్నాడో) సః=ఆపరమేశ్వరుడు, విశ్వకృత్=ప్రపంచమునకుకర్త. విశ్వవిత్=సమస్తమును తెలిసినవాడు. ఆత్మయోనిః=జీవులకు కారణుడు. జ్ఞః=తెలిసికొనుచున్నవాడు. కాలకాలః=కాలమునకుకర్త. గుణీ=విచిత్రశక్తిగలవాడు. సర్వవిత్=సర్వజ్ఞుడు.

దం॥ ఎవ్వడు ప్రపంచమునకు జీవాత్మకుడును, గుణములకు ఈశ్వరుడును, సంసారమునకు మోక్షమునకు సంరక్షణకు కట్లకుకారణుడును (అగుచున్నాడో), ఆతడు ప్రపంచమునకుకర్త. ప్రపంచమును తెలిసినవాడు. జీవులకు కారణుడు. సమస్తమును తెలిసికొనుచున్నాడు. కాలమునకుకర్త. విచిత్రశక్తిగలవాడు. సర్వజ్ఞుడు.

తా॥ అతడుఅన్నిటికిని సృష్టికర్త. అన్నిటికినిరక్షకర్త. అన్నిటికిన్ని మిత్రుడు. అన్నిటికిన్ని ప్రభువు. ఒక్కవస్తువున్ను అతని శాసనమును అతిక్రమించనేరదు. అతని నియమముచేతనే జీవుడు శరీరమునందు బద్ధమై జ్ఞానధ

స్తములచేత స్వాధీనముపొంది భోగమునకు అధికారియగుచున్నాడు. మఱియును అంతమందు ఆపరమేశ్వరుని అనుగ్రహమునుపొంది సంసారబంధమువలన ముక్తుడగుచున్నాడు.

మూ॥ సతన్మయోహ్యమృత ఈశసంస్థో జ్ఞః సర్వగో భువనస్యాస్యగోప్తా। య ఈశేఽస్య జగతో నిత్యమేవ నాన్యోహేతుర్విద్యత ఈశనాయ। తగ్ హ దేవమాత్మబుద్ధి ప్రకాశం ముముక్షుర్వై శరణమహంప్రపద్యే. ॥౧౨౩॥

ప॥ సః - తన్మయః - హి - అమృతః - ఈశసంస్థః - జ్ఞః - సర్వగః - భువనస్య - అస్య - గోప్తా - యః - ఈశే - అస్య - జగతః - నిత్యం - ఏవ - న - అన్యః - హేతుః - విద్యతే - ఈశనాయ - తం - హ-దేవం - ఆత్మబుద్ధిప్రకాశం - ముముక్షుః-వై - అహం - శరణం - ప్రపద్యే.

ప్ర॥ సః=అతడు, తన్మయోహి = చైతన్యజ్యోతిర్మయుడు. అమృతః=మరణధర్మములేనివాడు. ఈశసంస్థః = ప్రభువును, మంచిస్థితిగలవాడును; జ్ఞః=ఎఱుకగలవాడు. సర్వగః=అంతటనుపొందువాడు. అస్యభువనస్య=ఈలోకమునకు, గోప్తా=రక్షకుడు. యః=ఎవ్వడు, అస్యజగతః=ఈజగత్తును, నిత్యమేవ=ఎల్లప్పుడునియమముగా, ఈశే = పరిపాలించుచున్నాడో, ఈశనాయ=శాసనముకొఱకు, అన్యః=మఱియొక, హేతుః=కారణము, నవిద్యతే=లేదు. ఆత్మబుద్ధిప్రకాశం=ఆత్మ=ఆత్మయందున్న, బుద్ధిం=బుద్ధిని, ప్రకాశం=ప్రకాశింపజేయుచున్న, దేవం = పరమేశ్వరుడగు, తంహ=అతనినే, అహం=నేను, ముముక్షుర్వై = మోక్షాసక్తిగలవాడనై, శరణంప్రపద్యే=శరణుజొచ్చుచున్నాను.

దం॥ అతడుచైతన్య జ్యోతిర్మయుడు. మరణధర్మరహితుడు. ప్రభువును మంచిస్థితిగలవాడును. ప్రజ్ఞావంతుడు. సర్వగామి. మఱియునీ జగద్రక్షకుడు. ఈజగత్తును ఎల్లప్పుడును నియమముగా పరిపాలించుచున్నాడు. నియమముచేయుటకు అతడుతక్కవేరు కారణభూతుడులేడు. నేనుమోక్షాసక్తుడనైఆత్మబుద్ధి ప్రకాశకునిశరణు జొచ్చుచున్నాను.

తా॥ అతడు మనఆత్మలయందు మనము చేయఁదగినదాని నతిక్రమించకుండ జ్ఞానమును ధర్మమును బుద్ధిని ప్రకాశము చేయుచున్నాడు. రాజుయొక్క ప్రజలనుస్వాధీనముగా విడిచి వానినిమిత్తము సకలరాజనియమములనున్ను ప్రచురముచేయుచున్నాడో అలాగున ధర్మావహుడైన పరమేశ్వరుడు మనుష్యాత్మలను స్వాధీనపఱచుకొని వాటియందు సకలధర్మ నియములనున్ను ప్రకాశముచేయుచున్నాడు. మనము పరిశుద్ధబుద్ధియొక్క ఆలోచనచేతను, కర్తవ్యజ్ఞానమనియెడి ప్రకాశముచేతను, ఆత్మపటమునందు, చిరకాలముగా ముద్రితమైయుండెడి సకలధర్మ నియమములనున్ను పఠనము చేయుచున్నారము. మఱియుతదనుసారముగా, ఆచరణచేసి మంచివారలమయ్యెదము. సాధువులమయ్యెదము. వినయముగలవారమయ్యెదము. సుశీలురమయ్యెదము. ఈశ్వరప్రియులమయ్యెదము. ధర్మానుష్ఠానముచేతను, పుణ్యమనెడిజ్యోతిచేతను, ఆత్మపవిత్రంబయ్యేనేని మనము సునిర్మలమైన ఆత్మప్రసాదమును పొందుదుము. మఱియు ఆయాత్మప్రసాదమువలన మనసుయొక్క సకలదుఃఖములున్ను నశించును. మనముధర్మమును అనుసరించుటచేత మానసికప్రవృత్తికిన్ని, హృదయమునందలి కోరికకున్ను ఎంతమాత్రము విరోధముగానడచి ఉన్నతులమగుదుమో, ఎట్లెట్లు పవిత్రులమగుదుమో, అంతమ అపవిత్రస్వరూపునియందు మనకు అనురాగముకలుగును. మఱియు అతనిని పొందుటనిమిత్తమై సంసారమనెడు మృత్యుపాశమునువిడిచి ముక్తిపొందవలయునను ఇచ్ఛకలవారలమై అతనిశరణాపన్నుల మగుదుము.

మూ॥ తస్యహవాఏతస్య బ్రహ్మణోనామసత్యం నిష్కలం నిష్క్రియంశాన్తం నిరవద్యం నిరఞ్జనం అమృతస్యపరంసేతుం దగ్ధేన్ధనమివానలమ్. ॥౧౨౪॥

ప॥ తస్య - హ - వై - ఏతస్య - బ్రహ్మణః - నామ - సత్యం - నిష్కలం - నిష్క్రియం - శాన్తం - నిరవద్యం - నిరంజనం - అమృతస్య - పరం - సేతుం - దగ్ధేన్ధనం - ఇవ - అనలమ్.

ప్ర॥ తస్యహవాఏతస్యబ్రహ్మణః=ఆ యీబ్రహ్మముయొక్క, నామ=నామము, సత్యం=సత్యస్వరూపమైనది. (బ్రహ్మణఃరూపందర్శయతి=బ్రహ్మయొక్కరూపమును చూపించుచున్నాడు). నిష్కలం=అతడు నిరవయవుడు. నిష్క్రియం=వ్యాపారములేనివాడు. శాంతః=శాంతుడు. నిరవద్యం=అనిం

దనీయుడు. నిరంజనం=నిర్దోషి. అమృతస్య=నిత్యపదవికి (మోక్షప్రాప్తికి). పరంసేతుం=సేతువైన పరబ్రహ్మస్వరూపము, దగ్ధేన్ధనం, దగ్ధ=దహింపఁజేయఁబడిన,ఇంధనం=కట్టెలుగల, అనలమివ=అగ్నివలెనే ప్రకాశించుచున్నది.

దం॥ బ్రహ్మముయొక్క పేరు సత్యస్వరూపము. అతడునిరవయవుడు. నిష్క్రియుడు, శాంతుడు. అనిందనీయుడు. నిర్దోషి. సంసారమహోదధిని తరించుటకు సేతువైనవాడు. దహింపఁజేయఁబడిన కట్టెలయొక్క అగ్నివలెనే దేదీప్యమానుడు.

తా॥ అతిదూరస్థుడును, సమీపస్థుడును, సర్వవ్యాపియునగు బ్రహ్మమునకునామము, సత్యము. ఈ హేతువువలన అతడుసత్యస్వరూపి. ఆసత్యస్వరూపునిఅవలంబించి యీజగత్సర్వమున్ను సత్యమైనది. అతడు సత్యమునకు సత్యము. ప్రాణమునకుప్రాణము. చేతనునకు చేతనము. ఆత్మకు ఆత్మ. అతడు ఒక్కడే ప్రజ్ఞానఘనుడు. అతనికి అవయవములులేవు. అతనికి ఆకారములేదు. అతనికి ఏపరిమాణమున్నులేదు. అతడు అపరివర్తనీయమైన మంగళోద్దేశ్య నియమములను స్థాపనచేసి విశ్వరాజ్యమును పాలనచేయుచున్నాడు. ఆసర్వశక్తిమంతుడైన సర్వజ్ఞుడు ఈసంసారమును వహించుటకెవనికొఱకు ఏ కర్తృభారమునుఇచ్చెనో వాడు ఆ కర్తృభారమును ప్రాణాంతమువరకు జరుపుచున్నాడు. అతడుసకలమునకున్ను అధిపతియై నియన్తృరూపుడై సర్వత్ర ప్రకాశించుచున్నాడు. అతనియొక్క ప్రాకృతికనియమముచేత కాలమునతిక్రమించకుండ సూర్యుడు ఉదయమగుచున్నాడు. మేఘము వర్షించుచున్నయది. వృక్షము ఫలవంతమగుచున్నయది. మఱియు అతని ధర్మనియమముయొక్క శాసనముచే మనుష్యులుస్వాధీనులై వేఱుమార్గమునుపొందినవారలైరేని ధర్మదండనమున్ను, పాపగ్లానినిన్ని, సహించుచున్నారు. అతనికిశరణాపన్నులైన పాపమునుండి రక్షింపబడెదరు. పుణ్యానుష్ఠానముచేసిరేని ధర్మమునకుఫలముగా, ఆత్మప్రసాదముచే పవిత్రులయ్యెదరు. పవిత్రులై ఆపవిత్రస్వరూపునిపొంది సంసారబంధమువిడిచి ముక్తులై ఉన్నతపదవినిపొందెదరు. అతడుస్వయముగా ఒక్కకార్యమున్ను చేయడములేదు. అతనికిఅలసటలేదు. అతడునిష్క్రియుడు, శాంతుడు. అతని యిచ్ఛామాత్రముచేత నేజగత్సర్వమున్ను ఉత్పన్నమాయెను.మఱియునుఅతనియొక్క ముఖ్య

మైనయిచ్ఛాప్రకాశముచేతనే అతనినిచేరి కొన్ని కట్టుబడియు, కొన్నిస్వాధీనముయ్యును,అతని కార్యములను నెరవేర్చుచున్నయవి. అతడుసంసారమునకు కర్త. సంసారమునకంటె అతీతి. అతడు స్వయముగా సంసారసంబంధమయినట్టియేకార్యములయందును చేరినవాడుకాడు. అతడు నిరంజనుడు. నిర్లిప్తుడు. అతడుపూర్ణస్వరూపి. అతనిస్వరూపమునందు ఏమాలిన్యమున్నులేదు. అతడు నిరవద్యుడు. అనిందనీయుడు. ఆయమృతుని శరణాపన్నులై అతనిని పొందినవెనుక మృత్యుభయముండదు. అతడు మోక్షమునకు పరమసేతువు. ఎవరు అతనిని జ్ఞానచక్షువుచే దర్శనముచేసెదరో వారు జ్వలించెడి అగ్నివలె సర్వత్ర ప్రకాశించుచున్న అతనిని చూచుచున్నారు.

మూ॥ ససేతు ర్విధృతిరేషాం లోకానామ సమ్భేదాయ।
నైనంసేతు మహోరాత్రే తరతః నజరా నమృత్యు
ర్నశోకః॥ ॥౧౨౫॥

ప॥ సః - సేతుః - విధృతిః - ఏషాం - లోకానాం - అసమ్భేదాయ - న - ఏనం - సేతుం - అహోరాత్రే - తరతః - న - జరా - న - మృత్యుః - న - శోకః.

ప్ర॥ సః=అతడు, ఏషాంలోకానాం=ఈ లోకములయొక్క, అసమ్భేదాయ=భంగనివారణార్థముకొఱకు, సేతుర్విధృతిః=సేతురూపుడైధారణము చేయుచున్నాడు. ఏనంసేతుం= సేతుస్వరూపుడైనయితనిని, అహోరాత్రే=అహోరాత్రములు, నతరతః=గడియనేరవు. నజరా=ముసలితనమున్ను గడువదు. నమృత్యుః=మరణమున్ను అతిక్రమించనేరదు. నశోకః=దుఃఖమున్ను అతిక్రమించదు.

దం॥ అతడు ఈలోకముల భంగనివారణార్థమై వీటికిసేతురూపుడై ధరించెడివాడు. సేతుస్వరూపుడైన యీబ్రహ్మము, అహోరాత్రాదుల కాలపరిచ్ఛేద్యుడు కాడు. జరామరణశోకములు అతనిని అధికారముచేయనేరవు.

తా॥ ఈలోకములన్నియు చూర్ణమైపోక ఉండునిమిత్తమై అతడు వీనినన్నిటినిన్ని ధారణము చేయుచున్నాడు. అతడునిత్యవస్తువు. అతడు ఏదివసమునందునుండును. ఈదినమునందున్నాడు. ఈదినములెంతపట్టుకు ఉంచు

న్నవో అంతమున్నట్టుకు అతడుండగలడు. ఈప్రకారము అహోరాత్రులు అతనినిపరిమాణముచేయుటకు శక్యముకావు. అతడునిర్వికారుడు. గనుకనే, అతనిని అధికారముచేయుటకు జరాశోకములకలవిగాదు. ఎవ్వడుకాలముయొక్క సృష్టికర్తయో, ఆశ్రయుడో, నియంతయో, అతనినికాలము ఎట్లు అతిక్రమించును ? ఎవనిశరణాపన్నులమైతిమేని జరామృత్యుశోకములనుండి మనము రక్షింపఁబడుదుమో ఆయమృతస్వరూపుని జరామృత్యువులు ఎట్లు అధికారము చేయుగలవు ?

మూ॥ య ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసః సత్యకామః సత్యసఙ్కల్పః సోఽన్వేష్టవ్యః స విజిజ్ఞాసితవ్యః । స సర్వాంశ్చ లోకానాప్నోతి సర్వాంశ్చ కామాన్ యస్తమాత్మానమనువిద్య విజానాతి.

ప॥ యః - ఆత్మా - అపహతపాప్మా - విజరః - విమృత్యుః - విశోకః - విజిఘత్సః - అపిపాసః - సత్యకామః - సత్యసంకల్పః - సః - అన్వేష్టవ్యః - సః - విజిజ్ఞాసితవ్యః - సః - సర్వాన్ - చ - లోకాన్ - ఆప్నోతి - సర్వాన్ - చ - కామాన్ - యః - తం - ఆత్మానం - అనువిద్య - విజానాతి. ॥౧౨౬॥

ప్ర॥ యః=ఎవ్వడు, ఆత్మా=పరమాత్ముడో, అపహతపాప్మా=పాపరహితుడో, విజరః=ముసలితనములేని వాడో, విమృత్యుః=మరణములేనివాడో, విశోకః=దుఃఖములేనివాడో, విజిఘత్సః=భుజించుటకుఇచ్ఛలేనివాడో, అపిపాసః=దప్పిలేనివాడో, సత్యకామః=కోరినంతటనే కోరినది జరగతగ్గ శక్తిగలవాడో, సత్యసంకల్పః=సంకల్పముచేసినంతటనే సంకల్పముచేసినది జరగతగ్గశక్తిగలవాడో, సః=అతడు, అన్వేష్టవ్యః = వెతకఁబడవలసినవాడు. సః=అతడు విజిజ్ఞాసితవ్యః=చక్కగా తెలిసికొన కోరఁబడవలసినవాడు. యః=ఎవడు, తంఆత్మానం=ఆపరమాత్ముని, అనువిద్య=వెదకి, విజానాతి=తెలిసికొనుచున్నాడో, సః=వాడు, సర్వాంశ్చలోకాన్ = అన్నిలోకములనున్ను, సర్వాంశ్చకామాన్=అన్ని అభీష్టములనున్ను, ఆప్నోతి=పొందుచున్నాడు.

దం॥ ఎవ్వడు పరమాత్ముడో పాపరహితుడో జరామరణశోకములు లేనివాడో క్షుత్పిపాసావర్జితుడో అతడు వెదుకఁబడవలసినవాడు. చక్కగా తెలిసికొన కోరఁబడవలసినవాడు. ఎవడు ఆపరమాత్ముని వెదకి తెలిసికొనునో, వాడు అన్ని లోకములనున్ను అన్ని అభీష్టములనున్ను పొందును.

తా॥ మనము పూర్ణమైన భ్రాంతికలిగి పాపాక్రాంతులైన జీవులయ్యును, పాపశూన్యుడును, పరిశుద్ధుడును, పరిపూర్ణుడును, సత్యస్వరూపుడును, క్షయరహితుడునైన ఆపురుషుని ఎఱిగితిమేని, అదిమనకు సామాన్యమైన భాగ్యముకాదు. గనుక అతనిని తెలిసికొనుటకు మనకు ఇచ్ఛయున్ను, ఏకాంతచిత్తతయున్ను, యత్నమున్ను, కార్యమున్ను, అవశ్యము కావలయును. దప్పిగల మృగములు జలములనెట్లు వెదకుచున్నయవో, ఆతీరుననే ధ్రువుడును, సత్యస్వరూపుడును, సృష్టింపఁబడనివాడును, అమృతుడునైనవానిని ప్రార్థించినవారమై అనుసంధానముచేయవలయును. మఱియు నే ప్రకారము కరతలన్యస్తఫలము ప్రత్యక్షమైయుండునో ఆప్రకారము అతనిని విశుద్ధజ్ఞానముచేత నిస్సంశయముగా అతి సమీపస్థునిగాఁ జేసికొని తెలిసికొనకోరవలయును. జితేంద్రియులై బహువిధపరిశీలనానంతరము అతనిని తమనిర్మలమగు జ్యోతిర్మయమగు ఆత్మయొక్క లోప్రదేశమందు, అతనిని ఆత్మకు ఆత్మగానున్ను, ప్రాణమునకు ప్రాణముగానున్ను, సర్వమునకున్ను కారణముగానున్ను, సకలాశ్రయ స్వరూపముగానున్ను ఉండెడి అతనిని సాక్షాత్తుగా తెలిసికొనిరేని, వారు, దప్పిగల మృగము, జలము దొరకగానే యెట్లుతృప్తి పొందునో ఆతీరుననే పరితృప్తులగుదురు. వారికి సర్వాభీష్టములున్ను సిద్ధియగును. భూలోకాది సకలలోకములయొక్క సుఖములున్ను పొందుదురు. వారికి బ్రహ్మానందము లభించును. వారు సకల ఆనందములను అనుభవింతురు.

మూ॥ ఆకాశో వై నామ నామరూపయోర్నిర్వహితా । తే యదన్తరా తద్బ్రహ్మ తదమృతం. ॥౧౨౭॥

ప॥ ఆకాశః - వై - నామ - నామరూపయోః - నిర్వహితా - తే - యదన్తరా - తత్ - బ్రహ్మ - తత్ - అమృతం.

ప్ర॥ ఆకాశోవై = ఆకాశమే, (బ్రహ్మణః=బ్రహ్మముయొక్క), నామ=పేరు. నామరూపయోః=నామరూపములనుగల పదార్థములను, నిర్వహితా=వహించువాడు. తే=ఆనామరూపములు, యదన్తరా=ఎవనికివేఱు అయినవో, తత్=అది, బ్రహ్మ=బ్రహ్మము. తత్=అది, అమృతమ్= మోక్షస్వరూపము.

దం॥ ఆకాశమే బ్రహ్మముయొక్క పేరు. ఆపరమాత్మ ఆకాశమువలెనే శరీరములేనివాడును సూక్ష్మస్వరూపుడును అగుటవలన ఆకాశమను పేరుఁగాగలవాడుఅని చెప్పఁబడెను. నామరూపపదార్థములను వహించువాఁడు. ఆనామరూపములు ఎవనికి వేఱు అగుచున్నవో ఆతడు బ్రహ్మము. ఆతడు మోక్షస్వరూపి.

తా॥ ఎప్పుడు మనసు బ్రహ్మముయొక్క అంత్యములేని స్వరూపమును తెలిసికొనుచున్నయదో అప్పుడు వాక్కు దాన్ని చెప్పటకుపోయి అతనికి ఆకాశమని పేరుపెట్టుచున్నయది. వాస్తవముగా అతనికి ఒక్క నామరూపమున్ను లేదు. నామరూప విశిష్టములయిన యావత్పదార్థములును అతనివలన సృష్టియై అతని ఆశ్రయమునందు పాలింపఁబడుచున్నయవి.

మూ॥ నైవవాచానమసా ప్రాప్తుంశక్యోనచక్షుషా । అస్తీతి
బ్రువతోఽన్యత్ర కథంతదు పలభ్యతే. ॥౧౨౭॥

ప॥ న - ఏవ-వాచా - న-మనసా - ప్రాప్తుం - శక్యః-న- చక్షుషా- అస్తి - ఇతి - బ్రువతః-అన్యత్ర - కథం - తత్ - ఉపలభ్యతే.

ప్ర॥ తత్=ఆపరమాత్మ, వాచా=వాక్కుచేతను, ప్రాప్తుం=పొందుటకొఱకు, నైవశక్యః=శక్యుఁడుకాఁడు. మనసా=మనసుచేతనున్ను, న = శక్యుడుకాడు. చక్షుషా = నేత్రముచేతనున్ను, న=శక్యుడుకాడు. అస్తీతి=పరమాత్మ ఉన్నాడని, బ్రువతః=పలికెడువానికంటె, అన్యత్ర=ఇతరుడగు నాస్తికునికి, తత్=ఆపరబ్రహ్మము, కథం=ఎట్లుగా, ఉపలభ్యతే = పొందఁబడును ?

దం॥ పరమాత్ముడు వాక్కు మనోనేత్రములచే పొందఁబడడు. పరమాత్ముడు ఉన్నాడని నిశ్చయముగా చెప్పెడివారు తక్క అన్యులకెట్లు అతడు ప్రాప్తుడగును ?

తా॥ ఈశ్వరుని స్వరూపము అదృశ్యము. అనిర్వచనీయము. అచింత్యము. అతనిని చక్షువుచేతగాని వాక్కుచేతగాని అథవా మనస్సుచేతగాని పొందలేము. కేవలము అతనిని ఒక్క ఆత్మజ్ఞానముచేతనే పొందనగును. మనము మనలను అపూర్ణులనియు, పరతంత్రులనియు, నెట్లు నమ్ముచున్నారమో, ఆనమ్మికకు అంతర్భూతముగానే పూర్ణమున్ను స్వతంత్రమున్నైన పదార్థము యొక్కటియున్నది యనెడి నమ్మికయుంచున్నది. ఆ హేతువువలన పూర్ణమును స్వతంత్రమున్నైన పదార్థమొక్కటి లేకుండెనేని మనలను అపూర్ణులనియు పరతంత్రులనియు నమ్ముటకు చోటులేకపోవును. పరతంత్రమున్ను అపూర్ణమున్నైన ఒక్క పదార్థముయొక్క ఆస్తిత్వమును తెలిసికొనుచున్నారము. ఈ విశ్వాసము స్వతస్సిద్ధము. గనుక దీన్ని పరిశీలించవలసిన అపేక్షలేదు. పరతంత్రమున్ను అపూర్ణమున్నైన పదార్థములయొక్క సృష్టికర్తయగు స్వతంత్రుడైన ఒక పూర్ణపురుషుడున్నాడని అందఱి ఆత్మలయందును ఈస్వాభావికమైన ఆత్మప్రత్యయమున్నయది. పిమ్మట ఎప్పుడు ఈవిషయమునందు సంశయము కలుగుచున్నయదో అప్పుడుయుక్తియును విచారణయును కలుగుచున్నయది. అయినను ఆవిచారాంతరము వాక్కు, మనసులకు అతీతియును, జ్ఞానగోచరుడును, స్వతంత్రుడున్నైన పూర్ణపురుషుడు ఒక్కడున్నాడనియెడి సిద్ధాంతమేకలుగుచున్నయది. ఈ హేతువుచేతమనయొక్క నిర్మలజ్ఞానమునందు సత్యసుందర మంగళపురుషుడు ప్రకాశించుటచేతనే ఆత్మ ప్రత్యయము, అతని అస్తిత్వమునందు విశ్వాసమును, స్థాపన చేయుచున్నది. ఈఆత్మ ప్రత్యయవిషయమై సంశయము చేయఁబోతిమేని యుక్తియొక్క వేఱుతెగి పోవుచున్నయది. మఱియు మహాభ్రామికమైన భ్రాంతికలుగుచున్నయది. అట్లయ్యేనేని తమ అస్తిత్వమునందును, బాహ్యవస్తువులయొక్క అస్తిత్వమునందును, మఱియు కార్యకారణములయొక్క అస్తిత్వమునందును, సంశయము జన్మించి బుద్ధి ఒకేతూరిగా వినాశమగుచున్నయది. ఎవరు ఆత్మప్రత్యయముపైన భారమునుంచరో వారు ఒకప్పుడున్ను జ్ఞానగోచరుడును, నిత్యసత్య మంగళస్వరూపుడును, సర్వవ్యాపి,సర్వాశ్రయు, సర్వశక్తివంతుడున్నైన పూర్ణపురుషుని నిస్సంశయముగా విశ్వాసము చేయలేరు. వారు ఆయా తర్కతరంగములయందు అస్థిరులయియుండి మఱియును

ఈశ్వరసహవాస జనితమయిన సునిర్మలమగు శాంతిని ఒకప్పుడున్ను పొందనేరరు. ఆత్మ ప్రత్యయమునందు నమ్మికనుంచి అతడున్నాడని యెవరు చెప్పెదరో వారుతప్ప అన్యులచే అతడొకప్పుడును పొందఁబడడు.

మూ॥ యదైతమనుపశ్యత్యాత్మానందేవమఞ్జసా। ఈశానంభూతభవ్యస్యనతతోవిజుగుప్సతే. ॥౧౨౯॥

ప॥ యదా - ఏతం - అనుపశ్యతి - ఆత్మానం - దేవం - అఞ్జసా - ఈశానం - భూతభవ్యస్య - న - తతః - విజుగుప్సతే.

ప్ర॥ యదా=ఎప్పుడు, దేవం=దేవుడును, భూతభవ్యస్య = భూతభవిష్యత్తులు మొదలైన కాలత్రయములకు, ఈశానం = నాయకుడున్నైన, ఏతంఆత్మానం=ఈపరమాత్ముని, అఞ్జసా=సాక్షాత్తుగా, అనుపశ్యతి = (ఎవరు) దర్శనముచేసెదరో (వారు), తతః=పిమ్మట, నవిజుగుప్సతే= పరమాత్మయందునుండి తమ్మును మఱుగుచేసికొనకోరరు.

దం॥ కాలత్రయమునకు నాయకుడైన దేవుడగు యీ పరమాత్ముని, సాక్షాత్తుగాదర్శించెడివారు, పిమ్మట నెకప్పుడును జుగుప్సపడరు.

తా॥ ఎవరు పాపకర్మములచేత పూయఁబడియున్నారో వారు, తమ్మును మఱుగుచేసికొన ఇచ్ఛయింతురు. అయినను తమ్మును అన్యులవద్ద విశేషముగా మఱుగుచేసికొనవచ్చును. అందఱికిని అంతరాత్మయై సర్వదర్శియగు పురుషునివద్ద ఒకప్పుడును మరుగుచేసికొన శక్యముగాదు. ఎవ్వడు ప్రకాశవంతుడును, భూతభవిష్యత్తులకు నాయకుడునగు పరమాత్మను, కరతలన్యస్తామలక ఫలమువలె సహజముగా సాక్షాద్దర్శనముచేయునో వాడు ఒక్కదోషమునందును జేరుటకు ఇచ్ఛయించడు. గనుకనే, వాడు ఒకప్పుడును పరమాత్మునివద్దనుండి తమ్మును మఱుగుచేసికొన యిచ్ఛయించడు. మోహవశముచేత వాడు ఒకానొకప్పుడు ఒకానొక దోషముచేత పూయఁబడినవాడు అయినయెడల అప్పుడు ఆదోషమునుండి ఉద్ధారణము కావడమునకై సరళహృదయముతో సంతాపితచిత్తముతో పరమాత్ముని సన్నిధానమున ప్రార్థన చేయును. మఱియు అతడు వానిని దానినుండి ముక్తునిగావించును.

పఞ్చదశోఽధ్యాయము.

మూ॥ నావిరతోదుశ్చరితాన్నాశాన్తోనాసమాహితః। నాశాన్తమానసోవాపి ప్రజ్ఞానేనైనమాప్నుయాత్. ॥౧౩౦॥

ప॥ న - అవిరతః - దుశ్చరితాత్ - న - అశాన్తః - న - అసమాహితః - న - అశాంతమానసః - వా - అపి - ప్రజ్ఞానేన - ఏనం - ఆప్నుయాత్.

ప్ర॥ దుశ్చరితాత్=పాపకర్మమునుండి, నావిరతః=విరక్తినిపొందనివాడు కాకపోయినను, నాశాన్తః=ఇంద్రియచలనమువలన శాంతినిపొందనివాడుకాకపోయినను, నాసమాహితః = ఏకాగ్రచిత్తములేనివాడు కాకపోయినను, నాశాన్తమానసోవాపి = కర్మఫలాపేక్షవలన శాంతినిపొందని మనస్సుగలవాడు కాకపోయినను, ప్రజ్ఞానేన = కేవలము జ్ఞానముచేతనే, ఏనం = ఈ పరమాత్మను, ఆప్నుయాత్=పొందును.

దం॥ పాపకర్మమునుండి విరక్తినిపొందనివాడు కాకపోయినను, ఇంద్రియచలనమువలన శాంతినిపొందనివాడు కాకపోయినను, ఏకాగ్రచిత్తములేనివాడు కాకపోయినను, కర్మఫలాపేక్షవలన శాంతినిపొందనిమనస్సుకలవాడుకాకపోయినను, కేవలజ్ఞానముచేతనే ఈపరమాత్మను పొందును. ఎవడు పాపకర్మమువలన విరక్తుడయి, ఇంద్రియచలనములేక, ఏకాగ్రచిత్తముకలిగి, కర్మఫలమునుండి శాంతినిపొందిన మనస్సుకలవాడై పూజ్యుడగునో వాడు ప్రజ్ఞానముచేత పరబ్రహ్మమును పొందుచున్నాడు.

తా॥ ప్రియతముడైన పరమాత్మను తెలిసికొని అతనియందు మనోధ్యానమును ఒకప్పుడును చేయకపోతిమి. మఱియు అధ్యాత్మయోగముయొక్క విమలానందమును ఒకప్పుడైనను ఆస్వాదముచేయకపోతిమి. అతనిని గొప్పవాడనియు, పరిశుద్ధుడనియు తెలిసికొనియును అతని సహవాసముచేత మననడతను గొప్పయు, పరిశుద్ధమున్ను చేసి, అతనిని పొందుటకు తగినవారముకాకపోతిమి. ఆతడు మనమనోరథికుడనియు, సృష్టికర్తయనియు, తెలిసికొని, అతనిచే చూపింపఁబడ్డ పుణ్యమార్గమునందు ఒకప్పుడున్ను నడవకపోతిమి. కేవలము స్వార్థపరులమైజన్మదారభ్యప్రొద్దుపుచ్చుచున్నారము. అప్పుడు అతనిని పొందుటకు వేఱేమితలంపుయున్నయది?

మూ॥ శ్రేయశ్చప్రేయశ్చ మనుష్యమేతస్తౌ సమ్పరీత్య వివినక్తి
ధీరః । తయోః శ్రేయ ఆదదానస్యసాధుభవతిహీయతే
ర్థాత్ యఉప్రేయోవృణీతే. ॥౧౩౧॥

ప॥ శ్రేయః - చ - ప్రేయః - చ - మనుష్యం - ఏతః - తౌ - సమ్పరీత్య - వివినక్తి - ధీరః - తయోః - శ్రేయః - ఆదదానస్య - సాధు - భవతి - హీయతే - అర్థాత్ - యః - ఉ - ప్రేయః - వృణీతే.

ప్ర॥ శ్రేయశ్చ = శ్రేయమున్ను, (ఆశ్రయించవలసినది). ప్రేయః= ప్రేయమున్ను, (ప్రీతివిషయమైనది). మనుష్యం=మనుష్యుని, ఏతః=పొందుచున్నవి. తౌ = ఆరెంటినిన్ని, ధీరః=వివేకి, సంపరీత్య = చక్కగ ఆలోచించి, వివినక్తి=విభజనచేయుచున్నాడు. తయోః = వాటిలో, శ్రేయః= శ్రేయమును, ఆదదానస్య=గ్రహించినవానికి, సాధు= సత్ఫదవి, భవతి= కలుగుచున్నయది. యఉ=ఎవ్వడు, ప్రేయః = ప్రేయమును, వృణీతే= గ్రహించునోవాడు, అర్థాత్ = పరమార్థమునువిడిచి, హీయతే = వేఱగుచున్నాడు.

ద॥ శ్రేయప్రేయములు మనుష్యునిపొందుచున్నయవి. వివేకిఆరెంటినిన్నిచక్కగా ఆలోచనచేసి విభజనచేయుచున్నాడు. వీటిలోశ్రేయమునుగ్రహించువానికి సత్పదవికలుగును. ప్రేయమునుగ్రహించువాడు పరమార్థమును విడిచి భ్రష్టుడగుచున్నాడు.

తా॥ ఈశ్వరునిమార్గమును అవలంబనముచేయుట శ్రేయము. సంసారసుఖమునందు మునుగుటప్రేయము. ఒకప్పుడు ఈశ్వరునిమార్గమును అవలంబనముచేయుటకు ఇచ్ఛకలుగుచున్నయది. మఱియొకప్పుడు సాంసారికసుఖము మనసును ఆకర్షణచేయుచున్నది. వీటిమధ్య నెవ్వరు ఈశ్వరునిమార్గమునుఅనుసరణచేసెదరో వారికి పరమమంగళము కలుగును. ఎవరుసాంసారిక సుఖమునందుమునిగెదరో వారుఒకప్పుడును ఆపరమపవిత్రమైన బ్రహ్మానందమును పొందుటకు తగినవారుకానేరరు. ఎవ్వరుఈశ్వరుని ప్రీతిచేసెదరో వారు ఆపరమప్రేమాస్పదుడు చిత్తగించినకార్యమని సాంసారికకార్యములను నిర్వహింతురు. మఱియునెవ్వరుసంసారమునందు ఆసక్తులైయున్నారో వారు సంసారసుఖ

మును ఉద్దేశించి పరమమంగళాలయుడగు ఈశ్వరుని ఉపాసనచేయుదురు. సంసారాసక్తులై స్వార్థపరులైనమనుజులు తమమనసుతో ఒకప్పుడును, ఓపరమాత్ముడా! నీయాజ్ఞానుసారముగా లోకులహితమునకైయు, నీప్రీతినిమిత్తమైయు, సంసారయాత్రా నిర్వాహార్థము ప్రవేశించెదను అనెడు ఈవాక్యమును చెప్పలేరు. ఎప్పుడు ఉత్సాహపూర్వముగా నీవాక్యము నుచెప్పగలరో, యెప్పుడు మీ యావత్కార్యములకును ఇదఒక్కటే లక్ష్యమగునో, అప్పుడుమీ శ్రేయముల్లను చక్కగాఅవలంబనము చేయదగినదని తెలిసికొందురు.

మూ॥ యథాకారీయథాచారీ తథాభవతి। సాధుకారీ సాధు
ర్భవతి । పాపకారీపాపోభవతి । పుణ్యఃపుణ్యేనకర్మణా
భవతి । పాపఃపాపేన. ॥౧౩౨॥

ప॥ యథాకారీ - యథాచారీ - తథా - భవతి - సాధుకారీ - సాధుః - భవతి - పాపకారీ - పాపః - భవతి - పుణ్యః - పుణ్యేన - కర్మణా - భవతి - పాపః - పాపేన.

ప్ర యథాకారీ=ఏలాగుచేసెడివాడో, యథాచారీ = ఏలాగునడిచెడువాడో, తథాభవతి=ఆలాగేఅగుచున్నాడు. సాధుకారీ=సత్కార్యముచేసెడివాడు, సాధుభవతి=సత్పురుషుడగుచున్నాడు. పాపకారీ=పాపకృత్యముచేసెడివాడు, పాపః=పాపాత్ముడు, భవతి=అగుచున్నాడు. పుణ్యేనకర్మణా=పుణ్యకార్యముచేత, పుణ్యఃభవతి=పుణ్యాత్ముడగుచున్నాడు ; (ఆత్మపవిత్రమగుచున్నయది). పాపేన, పాపకృత్యముచేత = పాపః=పాపాత్ముడగుచున్నాడు ; (ఆత్మపాపమయమగుచున్నయది).

దం॥ ఎట్లుచేసెడివాడో యెట్లునడచెడివాడో ఆలాగున వాడుఅగుచున్నాడు. సత్కార్యముచేసెడివాడు సాధువుఅగుచున్నాడు. పాపకృత్యముచేసెడివాడు పాపిఅగుచున్నాడు. పుణ్యకార్యముచేత ఆత్మపవిత్రమగుచున్నయది. పాపకృత్యముచేత ఆత్మపాపమయ మగుచున్నయది.

తా॥ పాపకర్మపరిత్యాగముచేతను, పుణ్యకర్మానుష్ఠానముచేతను, ఆత్మనుపవిత్రముచేసి, యీశ్వరుని సహవాసమును పొందుడీ.

మూ॥ యస్త్వవిజ్ఞానవాన్భవత్యయుక్తేనమనసాసదా।తస్యేంద్రియాణ్యవశ్యాని దుష్టాశ్వాఇవసారథేః. ॥౧౩౩॥

ప॥ యః - తు - అవిజ్ఞానవాన్ - భవతి - అయుక్తేన - మనసా - సదా - తస్య - ఇంద్రియాణి - అవశ్యాని - దుష్టాశ్వాః - ఇవ - సారథేః.

ప్ర॥ యస్తు=ఎవ్వడు, అవిజ్ఞానవాన్=అవివేకియును, సదా=ఎల్లప్పుడును, అయుక్తేనమనసా=వశీభూతముగాని మనస్సుతోఁ గూడుకొనినవాఁడును, భవతి=అగుచున్నాఁడో, తస్య=అతనియొక్క, ఇంద్రియాణి=ఇంద్రియములు, సారథేః=రథికునియొక్క, దుష్టాశ్వాఇవ=దుష్టాశ్వములకు తుల్యముగా, అవశ్యాని=వశపడనివి, (భవన్తి=అగుచున్నది).

దం॥ ఏమనుజుడు అవివేకియును, స్వాధీనపడని మనస్సుగలవాఁడున్నగుచున్నాఁడో, వానియింద్రియములు, సారథియొక్క దుష్టఅశ్వములవలె, వశముకానేరవు.

తా॥ మనసును తనవశమునందు నిలుపలేని అవిరాగ్యపురుషుని ఆమనసు ధర్మమార్గమునుండి తొలగింపఁజేసి ముడ్లుగల పాపారణ్యమునందు పడఁద్రోసి, అంతములేని వేదనాగ్రస్తునిగాఁ జేయును. గనుక మనసునున్ను ఇంద్రియములనున్ను బుద్ధివృత్తికి వశపఱుచుము. ధర్మశాసనమును దాటనివ్వకుము.

మూ॥ యస్తువిజ్ఞానవాన్భవతి యుక్తేనమనసాసదా । తస్యేన్ద్రి
యాణివశ్యాని సదశ్వాఇవసారథేః. ॥౧౩౪॥

ప॥ యః - తు - విజ్ఞానవాన్ - భవతి - యుక్తేన - మనసా - సదా - తస్య - ఇన్ద్రియాణి - వశ్యాని - సదశ్వాః - ఇవ - సారథేః.

ప్ర॥ యస్తు=ఎవ్వడు, విజ్ఞానవాన్=వివేకియున్ను, సదా=ఎల్లప్పుడును, యుక్తేనమనసా=వశీభూతమైన మనస్సుతోఁగూడుకొనినవాడును, భవతి=అగుచున్నాఁడో, తస్య=అతనియొక్క, ఇంద్రియాణి=ఇంద్రియములు, సారథేః=రథికునియొక్క, సదశ్వాః=మంచిగుఱ్ఱములవలె, వశ్యాని=స్వాధీనమగునవి, (భవన్తి=అగుచున్నవి).

దం॥ ఎవ్వడు వివేకియును సదావశీభూతమైన మనస్సుగలవాడును అగుచున్నాఁడో సారథియొక్క మంచి అశ్వములవలె వానికి సర్వేంద్రియములును వశమగుచున్నవి.

తా॥ ఎవరియొక్క కోరికలును సకలేంద్రియములును బుద్ధివృత్తికి అధీనమౌ, ఎవరియొక్క బుద్ధిస్వవశమౌ, అవి, వారిని ఈశ్వర ప్రతిష్ఠితమైన ధర్మమార్గమునకు తీసికొనిపోయి, వారికి విశేష శుభసాధనమును చేయును.

మూ॥ యస్త్వవిజ్ఞానవాన్భవత్య మనస్కఃసదాశుచిః । నసత
త్పదమాప్నోతి సంసారఞ్చాధిగచ్ఛతి. ॥౧౩౫॥

ప॥ యః-తు - అవిజ్ఞానవాన్-భవతి - అమనస్కః - సదా-అశుచిః-న-సః-తత్-పదం-ఆప్నోతి-సంసారం-చ-అధిగచ్ఛతి.

ప్ర॥ యస్తు=ఎవ్వడు, అవిజ్ఞానవాన్=అజ్ఞుడును, అమనస్కః=అవశచిత్తుడును, సదా=సర్వదా, అశుచిః=అపరిశుద్ధుడును, భవతి=అగుచున్నాఁడో, సః=వాడు, తత్పదం=ఆబ్రహ్మపదమును, నాప్నోతి=పొందడు సంసారఞ్చ=సంసారమును, అధిగచ్ఛతి=పొందుచున్నాడు.

దం॥ ఎవ్వడు అజ్ఞుడును అమనస్కుడును సదా అపరిశుద్ధుడున్నైయున్నాఁడో, వాడు బ్రహ్మపదమును పొందడు. సంసారమునే పొందును.

తా॥ ఎవ్వడు ఈశ్వరునియొక్క విశుద్ధస్వరూపమును తెలిసికొనలేడో, యెవడు తనమనసును తనవశమునందుంచలేడో, యెవ్వడు పాపచింత, పాపాలాపనము, పాపానుష్ఠానము, వీటిచేత సర్వదా అపవిత్రుడైయున్నాఁడో, వాడు సంసారముయొక్క కుటిలమార్గమునందు తిరుగును. సంసారమునకు పిదప అభయమగు బ్రహ్మపదమును వాడు పొందనేరడు.

మూ॥ యస్తువిజ్ఞానవాన్భవతి సమనస్కఃసదాశుచిః । సతుతత్
పదమాప్నోతి యస్మాద్భూయో నజాయతే. ॥౧౩౬॥

ప॥ యః - తు - విజ్ఞానవాన్ - భవతి - సమనస్కః - సదా - శుచిః-సః - తు - తత్ - పదం - ఆప్నోతి - యస్మాత్ -భూయః - న - జాయతే.

ప్ర॥ యస్తు=ఎవడు, విజ్ఞానవాన్=వివేకియును, సమనస్కః=వశచిత్తుడును, సదా=సర్వదా, శుచిః=పరిశుద్ధుడును, భవతి=అగుచున్నాఁడో, సతు=వాడు, యస్మాత్=ఏబ్రహ్మపదమునుండి, భూయః=తిరిగి, నజాయతే=పుట్టడో, తత్పదం=ఆబ్రహ్మస్థానమును, ఆప్నోతి=పొందుచున్నాడు.

దం॥ ఎవ్వఁడు జ్ఞానవంతుఁడో సర్వదాస్వవశమయినపరిశుద్ధ చిత్తము గలవాఁడో, అతఁడు ఏబ్రహ్మపదమునుండి తిరుగ పుట్టఁడో, అట్టి బ్రహ్మపదమును పొందుచున్నాఁడు.

తా॥ ఎవ్వఁడు ధర్మమును ఆశ్రయించి పరిశుద్ధ చిత్తుఁడగుచున్నాఁడో, ధర్మము వానికి పరమబంధువై, వానిని బ్రహ్మరూపమగు నికేతనమునకు తోడ్కొనిపోవును. అచ్చటనుండి మరల వానికి ప్రచ్యుతికలిగి అధోగతి పొందఁడు. మఱియు అంత్యములేని ఉన్నతపదవిని పొందును.

మూ॥ విజ్ఞానసారథిర్యస్తు మనఃప్రగ్రహవాన్నరః। సోఽధ్వనః
పారమాప్నోతితద్విష్ణోః పరమంపదం. ॥౧౩౭॥

ప॥ విజ్ఞానసారథిః - యః - తు - మనః - ప్రగ్రహవాన్ - నరః - సః - అధ్వనః - పారం - అప్నోతి . తత్ - విష్ణోః - పరమం - పదం.

ప్ర॥ యస్తు=ఎవఁడు, విజ్ఞానసారథిః = జ్ఞానమునే సారథిగాఁగలవాఁడును, మనఃప్రగ్రహవాన్=వశీభూతమైన మనసుఁగలవాఁడునైనన, నరః= మనుష్యుఁడో, సః = వాఁడు, అధ్వనః = సంసారగతికి, పారం=ఆగట్టగు, తత్ విష్ణోః = ఆసర్వవ్యాపియైన పరబ్రహ్మముయొక్క, పరమంపదం=శ్రేష్ఠమైనస్థానమును, అప్నోతి=పొందుచున్నాఁడు.

దం॥ జ్ఞానమును సారథిగానున్న మనసును కళ్ళెముగానున్నగల మనుష్యుఁడెవఁడో వాఁడు సంసారపారమగు సర్వవ్యాపియైన పరబ్రహ్మముయొక్క పరమపదమును పొందుచున్నాఁడు.

తా॥ ఎవరు తమమనసునుజ్ఞాన ధర్మమునకు వశీభూతముచేసెదరో వారు సంసారముయొక్క దుర్జయమైన మోహమునువదలి ముక్తులై సర్వవ్యాపియైన పరబ్రహ్మమును పొందుచున్నారు.

మూ॥ అనన్దానామతేలోకా అన్ధేనతమసావృతాః। తాంస్తే
ప్రేత్యాభిగచ్ఛన్తి అవిద్వాంసోఽబుధోజనాః. ॥౧౩౮॥

ప॥ అనన్దాః-నామ-తే-లోకాః-అన్ధేన-తమసా-ఆవృతాః-తాన్-తే-ప్రేత్య-అభిగచ్ఛన్తి-అవిద్వాంసః-అబుధః-జనాః.

ప్ర॥ అనన్దాః=ఆనందములేని, నామ=ప్రసిద్ధములైన, తేలోకాః= ఆలోకములు, అన్ధేన=గ్రుడ్డికితియైన, తమసా=చీఁకటిచేత, ఆవృతాః=చుట్టఁబడియున్నవి. (యే=ఎవరు), అవిద్వాంసః=బ్రహ్మజ్ఞానములేనివారును, అబుధః=దుర్బుద్ధిఁగలవారునుఅగు, జనాః=జనులో, తే=వారు, ప్రేత్య = మరణముపొంది, తాన్=ఆలోకములను, అభిగచ్ఛన్తి=పొందుచున్నారు.

దం॥ ఆనందములేని ప్రసిద్ధములైన ఆలోకములు కటికిచీఁకటిచేతచుట్టఁబడియున్నవి. ఎవరు బ్రహ్మజ్ఞానములేనివారును, దుర్బుద్ధిఁగలవారును అగు జనులో, వారు మరణమునుపొంది ఆలోకమును పొందుచున్నారు.

తా॥ ఎవరుఈభూలోకమునందు జ్ఞానధర్మోపార్జనచేయుటయందు లక్ష్యపెట్టక, పవిత్రబ్రహ్మానందమునుఅనుభవించలేదో, వారు, మరణానంతరము, బ్రహ్మానందమునుపొందుటకు అధికారులుకారు. ఇచ్చటజ్ఞానధర్మములతో ఏయే విధముగా, బ్రహ్మానందానుభవమునుపొందెదరో ఆయావిధముగానే ఉత్కృష్టగతినిపొందుదురు. గనుక ఇచ్చటనుండఁగానే, మనసునువశముఁజేసి, పవిత్రుఁడుఅయి, యీశ్వరసంబంధమును నిబద్ధముచేయువలయును. ఉత్కృష్టగతిప్రాప్తికి ఇంతకంటె వేఱే యుపాయమేదియును లేదు.

షోడశోఽధ్యాయము.

మూ॥ శాన్తో దాన్త ఉపరత స్తితిక్షుః సమాహితో భూత్వా ఆ
త్మన్యేవాత్మానంపశ్యతి. ॥౧౩౯॥

ప॥ శాన్తః-దాన్తః - ఉపరతః-తితిక్షుః-సమాహితః - భూత్వా-ఆత్మని-ఏవ - ఆత్మానం-పశ్యతి.

ప్ర॥ (బ్రహ్మవేత్త) శాన్తః=ఇంద్రియచాంచల్యము లేనివాఁడుగాను, దాన్తః=జితేంద్రియుఁడుగాను, ఉపరతః=ఈశ్వరాన్య వస్తువునందు ఆసక్తి లేనివాఁడుగాను, తితీక్షుః=ఓర్పుఁగలవాఁడుగాను, సమాహితః=ఈశ్వరధ్యానముఁగలవాఁడుగాను, భూత్వా=అయి, ఆత్మన్యేవ=తనఆత్మయందే, ఆత్మానం= పరమాత్మను, పశ్యతి=దర్శించుచున్నాఁడు.

దం॥ బ్రహ్మవేత్త శాంతుఁడు, దాంతుఁడు, ఉపరతుఁడు, తితిక్షువు, సమాహితుఁడు, ఐయు, తనఆత్మయందే పరమాత్ముని దర్శనము చేయుచున్నాఁడు.

తా॥ ఒక్కటిక్కున సంసారసుఖాసక్తి, వేఱొక్కదిక్కున ఈశ్వరునిపొందుటకుకోరిక. ఎంతకుసంసార సుఖాభిలాష తగ్గుచున్నయదో అంతకు ఈశ్వరుని పొందుకోరిక హెచ్చి ప్రకాశించుచున్నయది. ఈశ్వరునియందు హెచ్చు ప్రకాశించునేని బుద్ధి అతనిని వెదకు (అనుసంధానముచేయు) చున్నయది. అనుసంధానముచేసి అపవిత్రాజ్ఞస్వరూపుని కనిపెట్టినపుడు అతనిని సర్వత్రపరిపూర్ణునిగా దర్శనము చేయుచున్నది. బ్రహ్మవిదులైనవారు జ్ఞానప్రసాదముచేత విశుద్ధులై సత్యమునకు సత్యమును, ప్రాణమునకుఁ బ్రాణమును, జ్ఞానమునకు జ్ఞానమును, అయిన ఆమంగళస్వరూపుని తమలో తమఆత్మయందు దర్శించి కృతార్థులై పరమపవిత్రమయిన బ్రహ్మానందమును అనుభవించుచున్నారు. ఆపూర్ణపురుషుఁడు మనలో నెవ్వరికిని దూరముగా నుండలేదు. ఎచ్చట మనజీవాత్మ యున్నయదో అచ్చటనే అతఁడును కూర్చుండియున్నాఁడు. సకలభూతములు, సకలలోకములు, సకలజీవులు, అతనియొక్క వక్షస్థలమునే ఆశ్రయించియున్నయవి. ఎన్నిదినములు జ్ఞాననేత్రము తెఱువఁబడకయున్నయదో అన్నిదినములు లోకులు అతనిని అతిదూరస్థుడని తలఁతురు. అయినను ఎవరికి జ్ఞాననేత్రము ప్రకాశమగుచున్నయదో వారు శాంతులై, దాంతులై, ఉపరతులయి, తితిక్షువులై, సమాహితులై, తమ ఆత్మలయందు అతనిని దర్శనము చేయఁగలరు.

మూ॥ నైనంపాప్మాతరతి సర్వంపాప్మానంతరతి। నైనంపాప్మా
తపతి సర్వంపాప్మానంతపతి।విపాపో విరజోఽ విచికిత్సో
బ్రాహ్మణోభవతి. ॥౧౪౦॥

ప॥ న-ఏనం - పాప్మా-తరతి - సర్వం-పాప్మానం - తరతి - న - ఏనం - పాప్మా - తపతి - సర్వం - పాప్మానం - తపతి-విపాపః - విరాజః - అవిచికిత్సః - బ్రాహ్మణః - భవతి.

ప్ర॥ ఏనం=ఇతనిని (ముముక్షువును), పాప్మా=పాపము, నతరతి=పొందనేరదు. (ఇతఁడో) సర్వంపాప్మానం=అన్నిపాపములనున్ను, తరతి=గడుచుచున్నాఁడు. ఏనం=ఇతనిని, పాప్మా=పాపము, నతపతి=దహించనేరదు. (ఇతఁడో) సర్వంపాప్మానం=సమస్తపాపములనున్ను, తపతి=దహించుచున్నాఁడు. (ఇతఁడు) విపాపః=నిష్పాపియును, విరజః=నిర్మలచిత్తుఁడును, అవిచికిత్సః=కరతలామలకమువలెనే పరబ్రహ్మముయొక్క అస్తిత్వమునందు నిశ్చయబుద్ధిఁ గలవాఁడునై, బ్రాహ్మణః=బ్రహ్మోపాసకుఁడు, భవతి=అగుచున్నాఁడు.

దం॥ ముముక్షువును పాపముపొందదు. అతఁడు పాపమునుగడుచుచున్నాఁడు. పాపము అతనిని తపింపనేరదు. పాపమును అతఁడు తపింపఁజేయును. అతఁడు నిష్పాపియును, నిర్మలచిత్తుఁడును, అరచేతిలోనియుసిరికపండువలె పరబ్రహ్మముయొక్క అస్తిత్వమునందు నిశ్చయబుద్ధిఁగలవాఁడునై బ్రహ్మోపాసకుఁడగుచున్నాఁడు.

తా॥ ఎవ్వరు జ్ఞాననేత్రమును, బ్రహ్మయే ముఖ్యముగాఁగలిగిన లక్ష్యమునందు, ఒకేమనసుతోనుంచి, ధర్మమార్గమునందు నడిచెదరో, వారిని, పాపము ఆశ్రయించనేరదు. వారు పాపతాపములనుండి విముక్తులై బ్రహ్మోపాసకులయ్యెదరు.

మూ॥ సమోదతేమోదనీయగ్ హిలబ్ధ్వా। తరతిశోకం తరతి
పాప్మానంగుహాగ్రన్థిభ్యోవిముక్తోఽమృతోభవతి. ॥౧౪౧॥

ప॥ సః - మోదతే - మోదనీయం - హి-లబ్ధ్వా - తరతి - శోకం - తరతి - పాప్మానం - గుహాగ్రన్థిభ్యః - విముక్తః - అమృతః - భవతి.

ప్ర॥ సః=ఆవిద్వాంసుఁడు, మోదనీయంహి=హర్షాస్పదుఁడగు (బ్రహ్మమును), లబ్ధ్వా=పొంది, మోదతే=ఆనందించుచున్నాఁడు. శోకం=మానసికదుఃఖమును, తరతి=గడుచుచున్నాఁడు. పాప్మానం=పాపమును, తరతి=అతిక్రమించుచున్నాఁడు. గుహాగ్రన్థిభ్యః=హృదయమునందలి అజ్ఞానమోహములనెడి బంధములనుండి, విముక్తః=విడువఁబడినవాఁడై, అమృతః=నిత్యపదవిఁగలవాఁడు, భవతి=అగుచున్నాఁడు.

దం॥ ఆవిద్వాంసుఁడు హర్షాస్పదుఁడగు పరబ్రహ్మమును పొంది ఆనందము నొందుచున్నాఁడు. అతఁడు మానసిక శోకమును గడుచుచున్నాఁడు. పా

పమును అతిక్రమించుచున్నాడు. హృదయమునందలి అజ్ఞానమోహములనెడి ముడులనుండి విడువఁబడినవాఁడై నిత్యపదవిఁగల వాఁడగుచున్నాఁడు.

తా॥ అన్నిటికిని శ్రేష్ఠమును, మనసునకు తృప్తిసాధనమును, ఒక్కఁడే పదార్థమున్నైన పరబ్రహ్మమునుపొంది, అతనియందు ప్రాణమునుంచిన బ్రహ్మజ్ఞులగు మనుజులు అనిర్వచనీయమగు సుఖమును అనుభవించుచున్నారు. ఎవ్వరు పరబ్రహ్మమును పొందిరో వారు అతని యిచ్ఛానుసారముగా సాంసారికకృత్యములను నిర్వాహముచేయుచున్నారు. ఫలాకాంక్షలేనివారై అతనిచే ప్రతిష్ఠితంబయిన ధర్మమార్గమునందే నడుచుచుండుదురు. మఱియు స్వార్థపరతను విసర్జించి అతని ప్రియకార్యములను సాధించుటకు యత్నశీలురగుచున్నారు. ఆకారణమువలన పాపమునుండి గడచి సంసార మోహపాశమునుండి ముక్తులయి చిరంతనుడగు పరబ్రహ్మమునందు సదాయుంచున్నారు.

మూ॥ సత్యాన్నప్రమదితవ్యం ధర్మాన్నప్రమదితవ్యం కుశలాన్నప్రమదితవ్యం. ॥౧౪౨॥

ప॥ సత్యాత్ - న - ప్రమదితవ్యం - ధర్మాత్ - న - ప్రమదితవ్యం - కుశలాత్ - న - ప్రమదితవ్యం.

ప్ర॥ సత్యాత్=సత్యమునుండి, నప్రమదితవ్యం=విడిఁబడవద్దు. ధర్మాత్=ధర్మమునుండి, నప్రమదితవ్యం=విడిఁబడవద్దు. కుశలాత్=ఆత్మరక్షణార్థమయిన శుభకర్మమునుండి, నప్రమదితవ్యం=విడిఁబడవద్దు.

దం॥ సత్యమునుండి విడిఁబడవద్దు. కల్లలాడవద్దు. ధర్మమునుండివిడిఁబడవద్దు. ఆత్మరక్షణార్థమయిన శుభకర్మమునుండి విడిఁబడవద్దు.

తా॥ సత్యవచనము, సత్యమయిననడత, బ్రాహ్మధర్మమునకు ప్రాణము. ఎవరు సత్యస్వరూపుడయిన పరబ్రహ్మమును పొందవలయునని కోరెదరో వారు ఒకప్పుడును సత్యమునుండి విడిఁబడరు. పరబ్రహ్మపరాయణులును బ్రహ్మనిష్ఠులును,సాధుభావముతోడ సర్వదా ఆ ధర్మావహుడగు మంగళాలయునిచే ప్రతిష్ఠితంబైన ధర్మానుష్ఠానపరులై యుందురు. ధర్మానుష్ఠానము లేక హృదయము పవిత్రముకానేరదు. ఈశ్వరప్రసాదమునున్ను పొందదు. బ్రహ్మజ్ఞానమున్ను ప్రకాశముకాదు. గనుకనే,ముముక్షువులైన వారలు ఎప్పు

డును ధర్మమునుండి విడిఁబడరు. ఈశ్వరుని మంగళకరమయిన యిచ్ఛతో తమ సాధుత్వమయిన యిచ్ఛనుచేర్చి అతనిచే ఆజ్ఞాపితమయిన సంసారము యొక్క హితసాధన కార్యములయందు ప్రవర్తించక పోయిరేని,అతనిమంగళభావమును గ్రహించుటకు శక్తులుకారు. గనుకనే అట్టివారు శుభకర్మమునుండి విడిఁబడరు.

మూ॥ సత్యంవద।సమూలోవా ఏషపరిశుష్యతి యోఽనృతమభివదతి. ॥౧౪౩॥

ప॥ సత్యం - వద - సమూలః - వై - ఏషః - పరిశుష్యతి - యః - అనృతం - అభివదతి.

ప్ర॥ సత్యం = సత్యవచనమును, వద=వచింపుము. యః = ఎవ్వడు, అనృతం=అసత్యవచనమును, అభివదతి=పలుకుచున్నాడో, ఏషః = వీడు, సమూలోవై = వేలుతోఁగూడనే, పరిశుష్యతి = ఎండిపోవును. అనఁగా నశించును.

దం॥ సత్యవచనము పలుకుము. ఎవరు అసత్యవచనమును పలికెదరో వారు వేలుతోఁగూడ నాశనమయి పోవుదురు.

తా॥ సత్యమే బ్రహ్మము. సత్యమే ధర్మమునకు మూలము. గనుకనే బ్రహ్మపరాయణులగు సాధుజనులు, సత్యవ్రతులయి సత్యమయిన పలుకులు పలుకవలయును. సత్యమయిన నడతను నడువవలయును.

మూ॥ ధర్మంచర । ధర్మాత్పరంనాస్తి । ధర్మఃసర్వేషాం భూతానాంమధు. ॥౧౪౪॥

ప॥ ధర్మం - చర-ధర్మాత్ - పరం - న-అస్తి - ధర్మః - సర్వేషాం - భూతానాం - మధు.

ప్ర॥ ధర్మం=ధర్మమును, చర=ఆచరించుము. ధర్మాత్ = ధర్మమునకంటె, పరం=శ్రేష్ఠమయినది, నాస్తి=ఒక్కటిన్నిలేదు. ధర్మః=ధర్మము, సర్వేషాంభూతానాం=సర్వ భూతములకును, మధు = ఉపకారమగుటచేత మధువువంటిది.

దం॥ ధర్మమును ఆచరించుము. ధర్మమునకంటె విశేషమయినదిలేదు. ధర్మము సర్వభూతములకును ఉపకారమగుటచేత మధువువంటిది.

తా॥ కర్తవ్యసాధనమే ధర్మలక్షణము. తమవిషయమై చేసికోవలసిన కృత్యములు, మాతృపితృల విషయమై చేయవలసిన కృత్యములు, భార్యా పుత్రులవిషయమై చేయవలసిన కృత్యములు, అన్యులవిషయమయ్యును, బంధువుల విషయమయ్యును, చేయవలసిన కృత్యములు, యజమానుని విషయమయి చేయవలసిన కృత్యములు, దీన దరిద్ర నిరాశ్రయుల విషయమయి చేయవలసిన కృత్యములు, స్వదేశవిషయమయి చేయవలసిన కృత్యములు, ఈశ్వరునివిషయమై చేయవలసిన కృత్యములు, ఈసకల కర్తవ్య సాధనముల కర్మయే, ధర్మము అనఁబడును. ఏదేశమునందు, ఏకాలమునందు, ఏయవస్థయందు, ఏకర్మము మనము చేయవలయునో, ఆదేశమునందు, ఆకాలమందు, ఆదశయందు, ఆకర్మమును చేయవలయుననెడి ఆజ్ఞను అతడు ప్రతిక్షణమునందు మనబుద్ధియందు ప్రేరణచేయుచున్నాడు. మనము అతని సకలఆజ్ఞలకును మిక్కిలి స్వాధీనులమై, సత్యమార్గమునందును, ధర్మమార్గమునందును, పదవిక్షేపము చేయుచు, జరిగితిమేని, శిరములు తెగినను, ప్రాణమును ఆయమృత నికేతనమునుఁగూర్చి తీసికొనిపోయి చేర్పఁగలము.

మూ॥ శ్రద్ధయా దేయం । అశ్రద్ధయా అదేయం. ॥౧౪౫॥

ప॥ శ్రద్ధయా - దేయం - అశ్రద్ధయా - అదేయం.

ప్ర॥ శ్రద్ధయా = శ్రద్ధతో, దేయం = దానముచేయఁదగ్గవి. అశ్రద్ధయా=అశ్రద్ధతో, అదేయం=దానము చేయఁదగదు.

దం॥ శ్రద్ధతో దానముచేయవలసినది. అశ్రద్ధతో దానముచేయఁగూడదు.

తా॥ శోకావిష్టులై దానముచేయఁ దగదు. గనుక శ్రద్ధతో దానము చేయవలయును.

మూ॥ మాతృదేవో భవ పితృదేవో భవ ఆచార్యదేవో భవ. ॥౧౪౬॥

ప॥ మాతృదేవః - భవ - పితృదేవః - భవ - ఆచార్యదేవః - భవ.

ప్ర॥ (త్వం=నీవు), మాతృదేవః=తల్లిని దేవుడుగాఁగలవాఁడవు, భవ=కమ్ము. పితృదేవః=తండ్రిని దేవుడుగాఁగలవాడవు, భవ=కమ్ము. ఆచార్యదేవః=ఆచార్యుడు దేవుడుగాఁగలవాడవు, భవ=కమ్ము.

దం॥ తల్లి దేవతుల్యురాలనియు, తండ్రి దేవతుల్యుడనియు, ఆచార్యుడు దేవతుల్యుడనియు తెలిసికొనుము.

తా॥ ఈశ్వరునియొక్క మంగళస్వరూపమునకు ప్రతిరూపులున్ను అతనికి ప్రతినిధి స్వరూపులున్నైన్న, యేతల్లిదండ్రులు, మనలను పృథివియందు రక్షించెదరో, పాలనచేసెదరో, మఱియు ఏసద్గురువుయొక్క ఉపదేశముచేత మనము అజ్ఞానాంధకారమునుండి ముక్తులై జరామరణ భయరహితుడగు పరబ్రహ్మమును పొందెదమో, వారియందు కృతజ్ఞులమయి శ్రద్ధాభక్తులఁ గలవారలమై సేవించవలయును.

మూ॥ యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని నో ఇతరాణి. ॥౧౪౭॥

ప॥ యాని-అనవద్యాని-కర్మాణి-తాని-సేవితవ్యాని-నో-ఇతరాణి.

ప్ర॥ (త్వయా=నీచేత), యానికర్మాణి=ఏకర్మములు, అనవద్యాని=నిందితములుగావో, తాని=అవి, సేవితవ్యాని=ఆచరింపఁబడవలసినవి. నోఇతరాణి=ఇతరములయిన నిందిత కార్యములు కూడవు.

దం॥ నిందకు పాత్రముగాని కృత్యములు ఆచరింపవలసినది. ఇతరములుగావు.

తా॥ సకలమంగళాలయుడగు పరమేశ్వరుని శుభాభిప్రాయమును లక్ష్యమునందుంచికొని శుభాకాంక్షులై శుభకర్మానుష్ఠానములను చేయుడీ, అశుభకర్మానుష్ఠానము చేయకుండుడీ.

మూ॥ యాన్యస్మాకగ్ం సుచరితాని తానిత్వయోపాస్యాని నో ఇతరాణి. ॥౧౪౮॥

ప॥ యాని - అస్మాకం - సుచరితాని - తాని - త్వయా - ఉపాస్యాని - నో - ఇతరాణి.

ప్ర॥ యాని=ఏవి, అస్మాకం=మనయొక్క, సుచరితాని=సదాచారములో, తాని=అవి, త్వయా=నీచేత, ఉపాస్యాని=అనుష్ఠింపఁబడవలసినవి. నోఇతరాణి=ఇతరములుకావు.

దం॥ ఏవిమనసదాచారకృత్యములో, అవి, నీచేత అనుష్ఠింపఁబడవలసినవి. ఇతరములుకావు.

తా॥ మేము ఏసకల సదుపదేశములు చేసితిమో, మఱియును, ఏసకల సదాచారములను అనుష్ఠించెదమో, వాటికి నీవు, అనువర్తి కావలయును. అసాధువులయొక్క యుపమానములచేత అసత్కర్మములయందు ప్రవర్తించవద్దు అని బ్రహ్మవిదుడగు ఆచార్యుడు ఉపదేశము చేయుచున్నాడు.

మూ॥ ఏతైరుపాయైర్యతతే యస్తువిద్వాన్ తస్యైష ఆత్మా విశతే బ్రహ్మధామ. ॥౧౪౯॥

ప॥ ఏతైః - ఉపాయైః - యతతే - యః - తు - విద్వాన్ - తస్య - ఏషః - ఆత్మా - విశతే - బ్రహ్మధామ.

ప్ర॥ యస్తువిద్వాన్ = ఏబ్రహ్మవిదుడు, ఏతైఃఉపాయైః = ఈపూర్వమందుఁ చెప్పఁబడిన యుపాయములచేత, యతతే = యత్నముచేయుచున్నాడో, తస్య = అతనియొక్క, ఏషః ఆత్మా = ఈజీవుడు, బ్రహ్మధామ = బ్రహ్మముగుమందిరమును, విశతే = ప్రవేశించుచున్నాడు.

దం॥ ఏబ్రహ్మవేత్త ఈపూర్వమందు చెప్పఁబడిన యుపాయములచేత యత్నముచేయుచున్నాడో అతని యాత్మ బ్రహ్మాశ్రయమును ప్రవేశించుచున్నయది.

తా॥ ఏబ్రహ్మవిదులు సత్యమును అవలంబనముచేసి ధర్మానుగతులై శుభకర్మానుష్ఠానములుచేయుచు, తల్లిదండ్రులు, ఆచార్యులు, వీరలభక్తిచేయుచు, బ్రహ్మమునుపొందు యత్నముచేసెదరో, వారి ఆత్మ పరబ్రహ్మరూపమగు స్థానమందు ప్రవేశమగుచున్నది. వారు బ్రహ్మమునుపొంది అతని నిత్యసహవాసజనితమైన పరమానందమును అనుభవించెదరు.

మూ॥ శృణ్వన్తు విశ్వేఽమృతస్య పుత్రా ఆ యే ధామాని దివ్యాని తస్థుః. ॥౧౫౦॥

ప॥ శృణ్వన్తు - విశ్వే - అమృతస్య - పుత్రాః - ఆ - యే - ధామాని - దివ్యాని - తస్థుః.

ప్ర॥ అమృతస్య = అమృతునియొక్క, పుత్రాః = పుత్రులగు, యే = ఎవరు, దివ్యాని = ప్రకాశకములైన, ధామాని = స్థానములను, ఆతస్థుః = పొందియుండిరో, విశ్వే = సమస్తమైనవారందఱును, శృణ్వన్తు = విందురుగాక

దం॥ అమృతునియొక్క పుత్రులగు ఎవరుప్రకాశకములైన స్థానములను పొందియుండిరో ఆసమస్తమైనవారందఱును విందురుగాక !

తా॥ బ్రహ్మవాదులు, ప్రాతఃకాలమునయొక్క సూర్యప్రకాశ తుల్యముగా అకృతుడును అమృతుడునైనట్టి బ్రహ్మమును, తమలోఁ కనుగొని, నూతనోత్సాహపూర్ణులై చెప్పెదరు:—ఓయమృతపురుని పుత్రులారా ! ద్యులోక భూలోకవాసులు అగు దేవమనుష్యులారా ! వినుఁడు. మేముతిమిరాతీతమైన జ్యోతిర్మయుఁడగు మహాపురుషుని కనుఁగొంటిమి.

మూ॥ వేదాహమేతం పురుషం మహాన్తమాదిత్యవర్ణం తమసః పరస్తాత్ । తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ. ॥౧౫౧॥

ప॥ వేద - అహం - ఏతం - పురుషం - మహాన్తం - ఆదిత్యవర్ణం - తమసః - పరస్తాత్ - తం - ఏవ - విదిత్వా - అతి - మృత్యుం - ఏతి - న - అన్యః - పన్థాః - విద్యతే - అయనాయ.

ప్ర॥ అహం = నేను, పురుషం = పూర్ణుడును. మహాన్తం = గొప్పవాడును, ఆదిత్యవర్ణం = ప్రకాశస్వరూపుడును, తమసః = అజ్ఞానమునకంటె, పరస్తాత్ = అవలగట్టునైన, ఏతం = ఇతనిని (బ్రహ్మమును), వేద = తెలిసికొనుచున్నాడను. తమేవవిదిత్వా = అతనిని ఎఱిగినట్టయితే, మృత్యుం = మృత్యువును, అత్యేతి = అతిక్రమించుచున్నాడు. అయనాయ = పరమపదప్రాప్తికి (మోక్షమునకు), అన్యఃపన్థాః = వేఱుమార్గము, న విద్యతే = లేదు.

దం॥ పూర్ణుడును, గొప్పవాడును, ప్రకాశస్వరూపుడును, అజ్ఞానమునకు అవలిగట్టునైన పరబ్రహ్మమును నేను తెలిసికొనుచున్నాడను. అతనిని ఎఱిగినట్టయితే మృత్యువును అతిక్రమించుచున్నాడు. పరమపదప్రాప్తికి వేఱుమార్గములేదు.

తా॥ ఈతిమిరాతీతుడైన జ్యోతిర్మయుడగు మహాపురుషుని తెలిసికొని సాధకుడు మృత్యువును అతిక్రమించుచున్నాడు. అతడు అనంతకాలము ఆ జ్ఞానమయ ప్రేమమయుడగు పురుషునికి సహచరానుచరుడై పరమానందమును అనుభవించుచున్నాడు. అతని శరణాపన్నులగుట తప్ప ముక్తిని పొందుటకు వేఱు ఇతర వుపాయములేదు.

మూ॥ ఏతత్ జ్ఞేయం నిత్య మేవాత్మ సంస్థం నాతః పరం వేదిత
వ్యంహి కిఞ్చిత్. ॥౧౫౨॥

ప॥ ఏతత్ - జ్ఞేయం - నిత్యం - ఏవ - ఆత్మసంస్థం - న - అతః - పరం - వేదితవ్యం హి - కిఞ్చిత్.

ప్ర॥ నిత్యమేవ=ఎల్లప్పుడును, ఆత్మసంస్థం = మనఆత్మలోనుండెడి, ఏతత్=ఇది (బ్రహ్మమును), జ్ఞేయం=ఎఱుఁగతగ్గది. అతఃపరం=దానికంటె వేఱుగా, వేదితవ్యం=ఎఱుఁగవలసినది, కిఞ్చిత్=కొంచెమును, నాస్తిహి=లేదుకదా ?

దం॥ ఏకారణమువలన బ్రహ్మజ్ఞానానంతరము పరమపురుషార్థసిద్ధి ఎగుచున్నదో ఆకారణమువలన ఎల్లప్పుడును మనలోనుండెడి బ్రహ్మమునుయెఱుఁగతగ్గది. దానికంటె వేఱుగా ఎఱుఁగవలసినది కించిత్తైనను లేదు.

తా॥ ఎవ్వడు సర్వజనులకు ఆశ్రయుఁడో, అతడు చిరకాలముగా మనలో స్థితుఁడైయున్నాఁడు. అతనిని అనుసంధానము చేయవలయును. అతనినివెదకి మఱి అతనినే తెలిసికొనవలయును. అతడు తెలిసికొనఁబడుచుండగా సర్వమున్ను తెలియఁబడుచున్నది. అతనికికంటె నెఱుఁగవలసిన వస్తువు వేరొక్కటిన్ని లేదు.

మూ॥ సంప్రాప్యైన మృషయోజ్ఞానతృప్తాః కృతాత్మానోవీత
తరాగాఃప్రశాన్తాః। తేసర్వగం సర్వతః ప్రాప్య ధీరా
యుక్తాత్మానః సర్వమేవావిశన్తి. ॥౧౫౩॥

ప॥ సంప్రాప్య - ఏనం - ఋషయః - జ్ఞానతృప్తాః - కృతాత్మానః - వీతరాగాః - ప్రశాన్తాః - తే - సర్వగం - సర్వతః - ప్రాప్య - ధీరాః - యుక్తాత్మానః - సర్వం - ఏవ - ఆవిశన్తి.

ప్ర॥ ఋషయః=సూక్ష్మదృష్టిఁగలవారలు, ఏనం= ఈపరమేశ్వరుని, సంప్రాప్య=చక్కఁగాఁగనుఁగొని, జ్ఞానతృప్తాః=జ్ఞానముచేత తృప్తిపొందినవారును, కృతాత్మానః=పరిశుద్ధమైన ఆత్మఁగలవారును, వీతరాగాః = విడిచినరాగాది దోషములుగలవారును, ప్రశాన్తాః = ఇంద్రియచాంచల్యము లేనివారును, (భవన్తి=అగుచున్నారు), తే=ఆ, ధీరాఃఏవ=జ్ఞానులే,సర్వగం=సర్వవ్యాపియైన పరమేశ్వరుని, సర్వత్ర=అంతట, ప్రాప్య=పొంది, యుక్తాత్మానః=సమాహితస్వభావము కలవారలై, (జ్ఞానేన=జ్ఞానముచేత), సర్వమేవ=సమస్తమును, ఆవిశన్తి=ప్రవేశించుచున్నారు.

దం॥ సూక్ష్మదృష్టిగలవారలు ఈపరమేశ్వరుని చక్కఁగాఁగనుఁగొని జ్ఞానముచేత తృప్తిపొందినవారును, పరిశుద్ధమైన ఆత్మఁగలవారును, విడిచినరాగాదిదోషములుగలవారును,ఇంద్రియచాంచల్యము లేనివారును అగుచున్నారు. ఆజ్ఞానులే సర్వవ్యాపియైన పరమేశ్వరుని అంతటనుపొంది సమాహితస్వభావముకలవారలై జ్ఞానముచేత సమస్తమును ప్రవేశించుచున్నారు.

తా॥ ఏవివేకులుజ్ఞానముచేత ఆసత్యపురుషుని తెలిసికొని, ప్రీతిచేత అతనిమంగళస్వరూపమును అర్చనచేయుచు, అతనిమంగళకరమైన యిచ్ఛతో తమమంచికోరికలనుచేర్చి సమాహితచిత్తులయ్యెదరో వారిజ్ఞానము సర్వగతుఁడైనసకలమంగళాలయుని సహవాసముపొంది, అన్నిటియందును, ప్రవేశించును. అనఁగా అన్నిటియందును అప్రేమమయుఁడును,అమృతమయుఁడునైనవానిని దర్శించును.

మూ॥ విజ్ఞానాత్మాసహదేవైశ్చ సర్వైఃప్రాణాభూతాని సమ్ప్రతి
ష్ఠన్తియత్ర। తదక్షరం వేదయతేయస్తు సౌమ్యససర్వ
జ్ఞఃసర్వమే వావివేశ॥ ॥౧౫౪॥

ప॥ విజ్ఞానాత్మా - సహ - దేవైః - చ - సర్వైః - ప్రాణాః - భూతాని - సంప్రతిష్ఠన్తి - యత్ర - తత్ - అక్షరం - వేదయతే - యః - తు - సౌమ్య - సః - సర్వజ్ఞః - సర్వం - ఏవ - ఆవివేశ.

ప్ర॥ సౌమ్య=ఓప్రియదర్శనుఁడా, సర్వైఃదేవైశ్చసహ = సకలఇంద్రియములతోఁగూడిన,విజ్ఞానాత్మా=జ్ఞానముగల జీవాత్మయును, ప్రాణాః=ప్రాణములును, భూతాని=భూతములును, యత్ర=ఏ అక్షరస్వరూపమగు పరబ్రహ్మమునందు, సమ్ప్రతిష్ఠన్తి=ఉన్నయవో, తత్ అక్షరం=ఆక్షయరహితుఁడైన పరబ్రహ్మమును, యస్తు=ఎవఁడైతే, వేదయతే = తెలిసికొనుచున్నాఁడో, సఃసర్వజ్ఞః=ఆసమస్తమును తెలిసినవాఁడు, (జ్ఞానేన=జ్ఞానముచేత), సర్వమేవ=అన్నిటినిన్ని, ఆవివేశ=ప్రవేశించుచున్నాఁడు.

దం॥ ఓ ప్రియదర్శనుడా! ఇంద్రియములతోఁగూడిన జీవుడును, ప్రాణములును, భూతములును, ఎచ్చటనున్నయవో, ఆ క్షయరహితుని ఎవడు తెలిసికొనెడివాడో, సర్వజ్ఞుడగు వాడు, సర్వమునందును జ్ఞానముచేత ప్రవేశించుచున్నాడు. సర్వమున్ను తెలిసికొనుచున్నాడు.

తా॥ జీవుడు ఇంద్రియములు ప్రాణములు మొదలైన సకలవస్తువులు ఎవనియొక్క యిచ్ఛచే నుత్పన్నములాయెనో, మఱియు నెవనియిచ్ఛచే రక్షింపఁబడియున్నయవో, ఆయవినాశియగు పురుషుని తెలిసికొన్నవారికి, సకల సంశయములు తెగిపోవుచున్నవి. మఱియు అన్నిటియందును ప్రవేశించి మంగళస్వరూపుడగు అమృతపురుషుని దర్శనము చేయుచున్నాడు.

మూ॥ యశ్చాయమస్మిన్నాకాశే తేజోమయోఽమృతమయః
పురుషః సర్వానుభూః। యశ్చాయమస్మిన్నాత్మని తేజో
మయోఽమృతమయః పురుషస్సర్వానుభూః। తమేవ
విదిత్వాతి మృత్యుమేతినాన్యః పన్థావిద్యతేఽయనాయ.

ప॥ యః - చ - అయం - అస్మిన్ - ఆకాశే-తేజోమయః - అమృతమయః - పురుషః - సర్వానుభూః - యః - చ - అయం - అస్మిన్ - ఆత్మని - తేజోమయః - అమృతమయః - పురుషః - సర్వానుభూః - తం - ఏవ - విదిత్వా - అతి - మృత్యుం - ఏతి-న - అన్యః - పన్థాః - విద్యతే - అయనాయ॥౧౫౫॥

ప్ర॥ అస్మిన్నాకాశే=ఈ ఆకాశమునందు (బ్రహ్మాండము నందంతట వ్యాపించియుండెడి మహాకాశమునందు), తేజోమయః=ప్రకాశస్వరూపుడైనటువంటిన్ని, అమృతమయః = మరణధర్మము లేనటువంటిన్ని, యశ్చాయం=ఏయీ, పురుషః=పూర్ణుడు, సర్వానుభూః=సర్వము అనుభవించుచుండెనో, అస్మిన్నాత్మని=ఈయాత్మయందు (దేహమందలి బుద్ధ్యాకాశమునందు), తేజోమయః=ప్రకాశస్వరూపుడును, అమృతమయః=మరణధర్మము లేనివాడును అగు, యశ్చాయం=ఏయీ, పురుషః=పూర్ణుడు, సర్వానుభూః=సర్వమును అనుభవించుచుండెనో, తమేవ=ఆపూర్ణునే, విదిత్వా=తెలిసికొని,

మృత్యుం=మరణమును, అత్యేతి=అతిక్రమించుచున్నాడు. అయనాయ=మోక్షముకొఱకు, అన్యఃపన్థాః=ఇతరమార్గము, నవిద్యతే=లేదు.

దం॥ ఈమహదాకాశమునందు ప్రకాశస్వరూపుడై నటువంటిన్ని మరణధర్మము లేనటువంటిన్ని ఏయీపూర్ణుడు సర్వము ననుభవించుచుండెనో ఈయాత్మయందు ప్రకాశస్వరూపుడును మరణధర్మము లేనివాడును అగు ఏయీ పూర్ణపురుషుడు సర్వము ననుభవించుచుండెనో ఆపూర్ణునే జనుడు తెలిసికొని మరణము నతిక్రమించుచున్నాడు. మోక్షముకొఱకు ఇతర మార్గములేదు.

తా॥ ఈఆకాశము శూన్యముకాదు. ఏమనగా, జ్ఞానమయ అమృతమయ పురుషునిచే పూర్ణమైయున్నది. ఈఆత్మయందును అతడు నిండియుండుచున్నాడు. అతడు అంతర్బాహ్యములయందంతట నిండియుండి అన్నిటినిన్ని ఎఱుఁగుచున్నాడు. ఎవడు అమృతమయుడైన పురుషుని తెలిసికొని, అతని ప్రేమచేత పూరితుడై, అతని మంగళకరమైనయిచ్ఛతో తనమంచికోరికను చేర్చి అతనిహస్తమునందు తనప్రాణమును సమర్పించునో వాడు ఆ యమృతపురుషునిపొంది, మృత్యువును, అతిక్రమించుచున్నాడు.

మూ॥ ఏషఆదేశ ఏషఉపదేశ ఏతదనుశాసనం ఏవముపాసితవ్య
మేవ ముపాసితవ్యమ్. ॥౧౫౬॥

ప॥ ఏషః - ఆదేశః - ఏషః - ఉపదేశః - ఏతత్ - అనుశాసనం -ఏవం - ఉపాసితవ్యం - ఏవం - ఉపాసితవ్యమ్.

ప్ర॥ (యస్మాత్=ఏకారణమువలన, మనుష్యేభ్యః = మనుష్యులకొఱకు), ఏషః=ఇది, ఆదేశః=ఉపాసనావిధి. ఏషః=ఇది, ఉపదేశః=ఉపదేశము. ఏతత్=ఇది, అనుశాసనమ్=ప్రమాణవచనము, (భవతి = అగుచున్నదో, తస్మాత్=ఆకారణమువలన), ఏవం=ఈపూర్వమందు చెప్పినప్రకారముగా, ఉపాసితవ్యం=ఉపాసన చేయఁదగినది ; ఏవం=ఈ ముందుచెప్పిన ప్రకారము, ఉపాసితవ్యం=ఉపాసన చేయఁదగినది. పునర్వచనం సమాప్త్యర్థమ్=పునర్వచనమ్=రెండుమాఱులు చెప్పుట, సమాప్త్యర్థమ్ = ముగింపుకొఱకు అని తెలియవలయును.

దం॥ ఏకారణమువలన మనుష్యులకొఱకు ఇదియుపాసనవిధి, ఇదియుప దేశము, ఇదిప్రమాణవచనము, అగుచున్నదో ఆకారణమువలన ఈముందుచెప్పినప్రకారము ఉపాసనచేయఁదగినది. ఈ ముందుచెప్పినప్రకారము ఉపాసనచేయఁదగినది. రెండుమాఱులు సమాప్తికొఱకు చెప్పఁబడెను.

తా॥ సమస్త ఉపాసనలలోనును ఇందుఁ జెప్పఁబడిన విధము అతి శ్రేష్ఠమైనది. పరమేశ్వరునియందు ప్రీతిని, అతనియొక్క ప్రియకార్యసాధనమును, చేయవలయును. ఇదియే సమస్తఉపదేశసారము.

ఇతి ఓమ్ శాంతిః శాంతిః శాంతిః హరిః ఓమ్.

బ్రాహ్మధర్మః. ప్రథమఖండః. సమాప్తః.

భారతవర్ష బ్రాహ్మసమాజానాం ప్రధానాచార్యైర్మహర్షి దేవేన్ద్రనాథశర్మభిస్సర్వేషామ్పరమార్థ తత్త్వజ్ఞానోదయేన సర్వేశ్వర ప్రత్యక్షదర్శనప్రాప్తి సంఘటనాయ సమ్యగ్విరచిత శ్రుతి స్మృతి సంగ్రహ సారభూతే బ్రాహ్మధర్మ గ్రన్థే ప్రథమః ఖణ్డోఽయం సమాప్తః.

భారతవర్ష బ్రాహ్మసమాజములకు
ప్రధానాచార్యులవారగు
మహర్షి దేవేంద్రనాథ ఠాకురుగారిచేత,
సర్వజనులకును పరమార్థతత్త్వజ్ఞానోదయముచేత
సర్వేశ్వరునియొక్క ప్రత్యక్ష దర్శనప్రాప్తి సంఘటిల్లుటకొఱకు,
రచియింపఁబడిన
శ్రుతిస్మృతి సంగ్రహ సారమైన బ్రాహ్మధర్మ గ్రంథమునందు
ప్రథమఖండము సమాప్తము.
ఇది, శ్రీమాన్-చెంబేటి-శ్రీధరులు నాయడుగారిచేత
తెనిఁగింపఁబడి,
శ్రీ-మన్నవ-బుచ్చయ్య పంతులుగారిచేత సరిచూచి సవరింపఁబడి,
ప్రచురింపఁబడెను.

బ్రాహ్మధర్మము.

ద్వితీయఖణ్డము.

ప్రథమోధ్యాయము.

మూ॥ ఓమాచార్యోఽన్తేవాసినమనుశాస్తి. ॥౧॥

ప॥ ఓమ్ - ఆచార్యః - అన్తేవాసినం - అనుశాస్తి.

ప్ర॥ ఓం = ఓం. ఆచార్యః = ఆచార్యుడు, అన్తేవాసినం = శిష్యుని గూర్చి, అనుశాస్తి = కర్తవ్యధర్మములను గ్రహింపఁజేయుచున్నాడు.

దం॥ ఆచార్యుడు శిష్యునికి కర్తవ్య ధర్మోపదేశమునుచేయుచున్నాడు

తా॥ జ్ఞాననేత్రముచేత పరమేశ్వరునిచూచి, అతనియందు ప్రీతినివహించినవాడై, అతని ప్రియకార్యములను సాధించవలయును. అతనికి ప్రియమైనది ధర్మము. అతనికి అప్రియమైనది అధర్మము. గనుక మానవులకు చేయఁదగినదియును గ్రహింప అర్హమైనదియును ధర్మము. చేయఁదగనిదియును విడువఁదగినదియును అధర్మము. ధర్మము అనుష్ఠానముక్రిందికి తేనంతమట్టుకు బ్రహ్మజ్ఞానమునిష్ఫలమగును. అధర్మమును అనుసరించుటచేత ఆత్మమలినమై అధోగతినిపొందును. ఆపరమేశ్వరుడు ధర్మాధర్మవివేచనకొఱకు మనుష్యులకు ఏశక్తినిచ్చెనో అదియే ధర్మజ్ఞానమనఁబడును. మనుష్యుడు ఆధర్మజ్ఞానముచేత ధర్మాధర్మములను రెంటిని వేఱుపఱచి అధర్మాచరణమును పరిహరించుచు, నిష్పాపుడై ధర్మకార్యానుష్ఠానముచేత, పవిత్రుడైనయెడల, పరిశుద్ధరూపుడైన పరమేశ్వరుని సన్నిధానమునుపొందును. ఆచార్యుడు శిష్యునకు ఆధర్మజ్ఞానమునే స్ఫుటముగాబోధించి శాస్త్రవిహితమైన కర్మమును, నిషిద్ధకర్మమును, విభజించి, చేయుటకొఱకు; ఏదివిహితమైనది, ఏదినిషిద్ధమైనదియని, ఇఁకను, చూపుచున్నాడు.

మూ॥ బ్రహ్మనిష్ఠోగృహస్థః స్యాత్తత్త్వజ్ఞానపరాయణః । యద్య
త్కర్మప్రకుర్వీత తద్బ్రహ్మణిసమర్పయేత్. ॥౨॥

ప॥ బ్రహ్మనిష్ఠః - గృహస్థః - స్యాత్-తత్త్వజ్ఞాన పరాయణః-యత్-యత్-కర్మ-ప్రకుర్వీత - తత్ - బ్రహ్మణి - సమర్పయేత్ ॥.

ప్ర॥ గృహస్థః = గృహస్థాశ్రమముఁ గలవాఁడు, బ్రహ్మనిష్ఠః = బ్రహ్మయందు నిష్ఠఁగలవాఁడును, తత్త్వజ్ఞాన పరాయణః = తత్త్వజ్ఞానమునందు ఆసక్తిఁగలవాఁడును, స్యాత్ = అగును. యద్యత్ = లోకవిహితమైన యేయే ధర్మమును, కర్మ = కర్మమును, ప్రకుర్వీత = అనుష్ఠించునో (తస్యతస్య = దానిదానియొక్క, ఫలాభిసంధిం = ఫలమునందలి ఆశను, పరిహాయ = విడిచి), తత్ = ఆకర్మమును, బ్రహ్మణి = పరబ్రహ్మమునందు = (పరమమంగళాస్పదుఁడును పరిపూర్ణుఁడునగు పరమేశ్వరునియందు), సమర్పయేత్ = సమర్పించవలయును.

దం॥ గృహస్థాశ్రమముఁగలవాఁడు బ్రహ్మమునందు నిష్ఠగలవాఁడును, తత్త్వజ్ఞానమునందు ఆసక్తిఁగలవాఁడును అగును. లోకవిహితమైన యేయేధర్మమును, ఏయే కర్మమును చేయుచున్నాఁడో, దానిదాని ఫలమునందలి ఆశనువిడిచి, ఆకర్మమును పరబ్రహ్మమునందు సమర్పించవలయును.

తా॥ తల్లి, తండ్రి, సహోదరుఁడు, సహోదరి, భార్య, పుత్రుఁడు మొదలైన పరివారజనులయొక్క సంబంధమును విడిచి సన్యాసిగాఁ గాఁకూడదు. ఈసంబంధము మంగళస్వరూపుఁడగు పరమేశ్వరునివలననే ఘటింపఁబడినది. దీన్ని నాశనము చేయఁగూడదు. గృహస్థుఁడై ఈసంబంధమును రక్షించుకొనవలయును. మఱియును, ఎవఁడు ఈశుభావహ సంబంధమును గూర్చువాఁడో ఆతనిని మఱచి మోహపాశముచేత బద్ధుఁడు కాఁగూడదు. ఆతనియందే చేర్పఁబడిన చిత్తముఁగలవాఁడై సంసారధర్మమును అనుష్ఠింపవలయును. సంపత్తునందును ఆతనినే అనుసరించువాఁడు కావలయును. ఆపదయందును ఆతనిని శరణుచొరవలయును. శరీరము భూమియందు సంచరించగలదు. శ్రేష్ఠమగు ఆత్మ పరమాత్మయందు ఉండగలదు. కార్యముచేయు కాలమునందు ఆత్మ ఆపరమేశ్వరునియందేయున్నదై కార్యమును చేయవలయును. విశ్రమించు కాలమునందును ఆపరమేశ్వరుని యందేయున్నదై విశ్రమించవలయును. అంతరింద్రియములు ఆత్మాధీనములు కాఁగలవు. బహిరింద్రియములును ఆత్మాధీనములు కాఁగలవు. ఆత్మ పరమాత్మకు అధీనమై ఆయింద్రియములను వాటివాటికర్మలయందు నియోగించును. ఎవఁడు ఆతనియొక్క ఆజ్ఞయని ఇట్లు చేయుటను తెలిసికొనుచున్నాఁడో ఆతనిని ప్రాణాంతమువఱకు పరమాత్మ(దుఃఖములనుండి) పరిపాలించును. ఎవఁడు దీనిని ఆపరమాత్మయొక్క ఇచ్ఛకు విరుద్ధమైనదని తెలిసికొనునో వానిని పరమాత్మ విషమువలెనే విడుచును. ఈ ప్రకారము బ్రహ్మనిష్ఠుఁడై సంసారమునందు ప్రవేశించినవాఁడునుఅయి ఉండవలయును. వస్తువుల స్వరూపమును తెలిసికొనుట తత్త్వజ్ఞానము. సృజింపఁబడిన వస్తువులయందు ఇతఁడు సృజించినవాఁడని భ్రమయెట్లుపుట్టకపోవునో, సత్యాసత్యములను మంగళామంగళములను ధర్మాధర్మములను వేఱువేఱుగా తెలిసికొనుటకొఱకు ఎట్లు సమర్థమగునో, అట్లు తత్త్వజ్ఞానమును ఆలోచించి తెలిసికొనవలయును. మఱియును ఆజ్ఞానానుసారముగా కర్మననుష్ఠింపవలయును. ఫలమునుగూర్చి అపేక్షలేనివాఁడై ప్రేమాస్పదుఁడగు పరమేశ్వరుని యొక్కయే ప్రీతినికోరుటచేత ఆతనియొక్క ప్రియకార్యానుష్ఠానమును చేయవలయును. సుఖమయినను, దుఃఖమైనను, సంపదైనను, విపత్తైనను, సమ్మానమైనను, అవమానమైనను సంభవించునుగాక! ఆపరమేశ్వరునియొక్క ఆజ్ఞాప్రతిపాలన మొకటియే సాధకునకు లక్ష్యముగా నుండవలయును. నేను ఆకర్మచేయుటకొఱకు ఆజ్ఞాపింపఁబడినవాఁడను గనుక ఇదియే నాకు పరమలాభము. పరమేశ్వరుని యొక్క ఆజ్ఞను పరిపాలించుటయందు చేయఁబడినకార్యముఁ గలవాఁడనైతినేని అప్పుడే నాకుపరమలాభము. నేను ఆపరమేశ్వరుని ఆజ్ఞనుచేయువాఁడను. ఆతని ఆజ్ఞనుచేయుటయే నాధర్మము. సుఖముఅయ్యెనేని సుఖముఅగును గాక! దుఃఖమయ్యెనేని దుఃఖమగునుగాక! దాన్నియోచింపక ఆపరమధర్మమునందే యున్నవాఁడనగుదును. ఈప్రకారమనుకొని ఫలమునందలియాశను వదలి పెట్టవలయును. దేనినిచేయునో దానిని పరబ్రహ్మమునందు సమర్పింపవలయును.

మూ॥ మాతరం పితరఞ్చైవ సాక్షాత్ప్రత్యక్షదేవతాం ।
మత్వాగృహీనిషేవేత సదాసర్వ ప్రయత్నతః. ॥3॥

ప॥ మాతరం - పితరం - చ - ఏవ - సాక్షాత్ - ప్రత్యక్షదేవతాం-మత్వా-గృహీ - నిషేవేత - సదా - సర్వప్రయత్నతః.

ప్ర॥ గృహీ=గృహస్థాశ్రమమునందుండువాడు, మాతరం=తల్లినిన్ని, పితరంచయేవ = తండ్రినిన్ని, సాక్షాత్ = సాక్షాత్తైన, ప్రత్యక్షదేవతాం = ప్రత్యక్ష దేవతనుగా, మత్వా=తలంచి, సదా=సర్వదా, సర్వప్రయత్నతః= అన్ని యత్నములచేతను, నిషేవేత = సేవచేయవలయును.

దం॥ గృహస్థాశ్రమమునందుండువాడు తల్లినిన్ని తండ్రినిన్ని సాక్షాత్తైన ప్రత్యక్షదేవతనుగా తలఁచి సదాసేవచేయవలయును.

తా॥ బ్రహ్మోపాసకుడు తల్లిని, తండ్రిని, స్నేహ ప్రతిపాలనముల యందు ఈశ్వరప్రతినిధిగా తలంచవలయును. మఱియును ఆంతర్యసంబంధమైనసన్మానమునే ఆతల్లిదండ్రులయొక్క సేవయందు చూపవలయును. ఎప్పుడున్ను వారివిషయమైన ప్రయత్నమునందు భంగముచేయఁగూడదు. తల్లిదండ్రులసేవచేత జనుడుపుణ్యమును పొందుచున్నాడు. సేవచేయనియెడల ప్రత్యవాయ (శాస్త్రవిధ్యుక్తమై చేయఁదగినపనిని చేయకపోవుటయందు కలిగెడి దోషము ప్రత్యవాయమనఁబడును) మనుదోషము పుట్టుచున్నది. విశ్వపితయైఅఖిలమాతయైన పరమేశ్వరుడు తల్లిదండ్రులద్వారా తనకుపితృ మాతృభావములను కనుపఱచుచున్నాడు. ఈ మనుష్యునకు ఆ యీపితృమాతృసేవయే మిక్కిలిఅధికమైన పవిత్రమగుకర్మ. శరీరమునుఇచ్చుటచేత ఆతల్లితండ్రులకు సేవచేయవలయును. మనస్సుచేతను, వాక్కుచేతను, తానార్జించిన సర్వధనములచేతను, ఆతల్లిదండ్రులయొక్క సేవనే చేయవలయును.

మూ॥ శ్రావయేన్మృదులాంవాణీం సర్వదాప్రియమాచరేత్।
పిత్రోరాజ్ఞానుసారీస్యాత్ సత్పుత్రః కులపావనః. ॥౪॥

ప॥ శ్రావయేత్ - మృదులాం - వాణీం - సర్వదా - ప్రియం - ఆచరేత్ - పిత్రోః - ఆజ్ఞానుసారీ - స్యాత్ - సత్పుత్రః - కులపావనః.

ప్ర॥ కులపావనః = వంశమును పవిత్రముచేసెడి, సత్పుత్రః = యోగ్యుడైన కొమారుడు, పిత్రోః = తల్లిదండ్రులకు, మృదులాం = కోమలమైన, వాణీం=వచనమును, శ్రావయేత్=వినుపించును. సర్వదా=సదా, ప్రియం=హితమును, ఆచరేత్=చేయును. ఆజ్ఞానుసారీ = వారల ఆజ్ఞను అనుసరించినవాడును, స్యాత్=అగును.

దం॥ కులపావనుడగు సత్పుత్రుడు తల్లిదండ్రులతో మనోహరముగా మాట్లాడవలయును. సదావారలకు హితమైన కార్యములను చేయవలయును. వారల ఆజ్ఞానువర్తియును అగును.

తా॥ తల్లిదండ్రులనుగూర్చి ఎప్పుడును కఠినవాక్కులు రానియ్యరాదు. మృదువాక్యములను పలుకవలయును. వారియెదుట అడఁకువమొదలైన సద్గుణములతో నుండవలయును. భక్తితోనిండిన నేత్రములచేత వారిని చూడవలయును. మఱియును ఆనందముతోగూడుకొని వారియాజ్ఞా వాక్యమునుగూర్చి నిరీక్షింపవలయును. ప్రతిదినమువారికి శుభమైనధ్యానమును, హితానుష్ఠానమును, చేయవలయును. వారిద్దఱు ఏకార్యమునుచేయుటకు ఆజ్ఞాపింతురో అది కష్టమైనదైనను అంగీకరించి చేయవలయును. వారియొక్క ఆజ్ఞ న్యాయ విరుద్ధమైనదిగాఁ దెలియఁబడెనేని, అప్పుడు,దాన్ని అంగీకరించని సమయమునందు, మిక్కిలి అధికమైన నమ్రతను, వినయమును, సన్మానమును, చూపవలయును. తనసుఖభోగములయందలి కోరికనుస్వల్పముగాఁ జేసికొనినైనను, తనతల్లిదండ్రులను సుఖముఁగలవారినిగాను, తృప్తిఁబొందినవారినిగాను, చేయుటకొఱకుప్రయత్నింపవలయును. ఇదియేయోగ్యుడగు పుత్రునిలక్షణము. ఇట్లునడుచువాడే పుత్రుడు. ఇట్టిపుత్రుడే పరమపితయైన పరమేశ్వరునికి సత్పుత్రుడగుచున్నాడు. ఇతనివలననే కులమునకు పవిత్రత కలుగుచున్నది.

మూ॥ గురూణాం చైవసర్వేషాం మాతా పరమకో గురుః
మాతా గురుతరాభూమేః ఖాత్పితోచ్చతరస్తథా ॥౫॥

ప॥ గురూణాం - చ - ఏవ - సర్వేషాం - మాతా - పరమకః - గురుః - మాతా - గురుతరా - భూమేః - ఖాత్ - పితా - ఉచ్చతరః - తథా.

ప్ర॥ సర్వేషాంచ గురూణాం=గౌరవనీయులైన అందఱిలోపలను, మాతైవ=తల్లియే, పరమకః=శ్రేష్ఠమైన, గురుః=గౌరవనీయురాలు. మాతా= తల్లి, భూమేః=భూమికంటె, గురుతరా=అధిక గురుత్వముకలది. తథా= అలాగే, పితా = తండ్రి, ఖాత్ = ఆకసమునకంటె, ఉచ్చతరః = మిగుల హెచ్చైనవాడు, (స్యాత్=అగును).

దం॥ గౌరవనీయులైన అందరిలోనను తల్లి విశేష గౌరవనీయురాలు. తల్లి భూమికంటె గురుత్వముగలది. అలాగే తండ్రియును ఆకసముకంటె మిగుల హెచ్చైనవాడు అగుచున్నాడు.

తా॥ సమస్తమైన మనుష్యులలోనను తల్లిని, తండ్రిని, శ్రేష్ఠులైనవారినిగా నిశ్చయింపవలెను. వారియిద్దరికంటెను విద్యాంసులును ఓర్పుగలవారును అనేకులుకలరు. అయినను, మిక్కిలిన్ని ఇట్టిగురుతరమైన, పూజింపదగిన, సంబంధము ఎవనితోనున్నలేదు. పుత్రుడువిద్యచేతను ధనముచేతను ఓర్పుచేతను వారిద్దరికంటెను శ్రేష్ఠుడైనను, జన్యజనకభావముగల సంబంధము వీనికన్నిటికంటెను సర్వశ్రేష్ఠమైనది. అందువలన, ఆతల్లిదండ్రులిద్దరును పరమశ్రేష్ఠులునై బహుకాలము మిక్కిలిపూజింపదగినవారును అగుచున్నారు. విద్యామదముచేతనైనను ధనమదముచేతనైనను తల్లిదండ్రులను అవమానింపగూడదు.

మూ॥ యం మాతా పితరౌ క్లేశం సహేతే సమ్భవే నృణాం।
నతస్య నిష్కృతిః శక్యా కర్తుంవర్షశతైరపి. ॥౬॥

ప॥ యం - మాతాపితరౌ - క్లేశం - సహేతే - సమ్భవే - నృణాం - న - తస్య - నిష్కృతిః - శక్యా - కర్తుం - వర్షశతైః - అపి.

ప్ర॥ మాతాపితరౌ=తల్లిదండ్రులు, నృణాం=నరులయొక్క (సంతానముల), సమ్భవే = కలుగుచుండగా, యంక్లేశం=ఏకష్టమును, సహేతే=సహించుచున్నారో, తస్య = ఆకష్టముయొక్క, నిష్కృతిః = పరిహారము, కర్తుం = చేయుటకు, వర్షశతైరపి = నూఱు సంవత్సరముల చేతనైనను, నశక్యా=సమర్థమైనదికాదు.

దం॥ సంతానము కలుగుటకు తల్లిదండ్రులు సహించెడి క్లేశమును పరిహారముచేయుటకు పుత్రులకు సంవత్సరశతమువనైనను శక్యముకాదు.

తా॥ తల్లిదండ్రులు సంతానముకొఱకు శరీరసంబంధమైన కష్టమును, మానసిక సంబంధమైన దుఃఖమును, అనుభవించుచున్నారు. పుత్రుడు ఉపయుక్తమైనవాడై మనోవాక్కాయములచేత మరణపర్యంతము ఆతల్లిదండ్రులకు సేవనుచేయును గాక! అట్లుచేసియును ఆకష్టమును పరిశోధించుట

యందుసమర్థుడుకాడు. గనుక సమస్త ప్రయత్నములచేతను ఆతల్లిదండ్రులను సేవచేసియు, నేను వారియిష్టప్రకారము నడచితినని ఒకప్పుడును తలంపగూడదు. విచారింపగా, ఆతల్లిదండ్రులయొక్క కపటములేని స్నేహమును, చలింపని ఓర్పును, స్మరించి యెల్లప్పుడును, కృతజ్ఞుడై యుండవలయును. మరణపర్యంతము ఆతల్లిదండ్రులయొక్క ప్రియకార్యపాలనము చేయవలయును. మఱియు పరలోకగతులైన ఆతల్లిదండ్రులకు, ఇష్టమైనకోరిక లన్నిటిని పరిపూర్తిగొందించుటకు ప్రయత్నశీలుడు కావలయును.

మూ॥ భ్రాతా జ్యేష్ఠః సమః పిత్రా భార్యా పుత్రః స్వకాతనుః।
ఛాయా స్వదాసవర్గశ్చ దుహితా కృపణం పరం। తస్మా
దేతై రధిక్షిప్తః సహేతా సంజ్వరః సదా. ॥౭॥

ప॥ భ్రాతా - జ్యేష్ఠః - సమః - పిత్రా - భార్యా - పుత్రః - స్వకాతనుః - ఛాయా - స్వ దాసవర్గః - చ - దుహితా - కృపణం - పరం - తస్మాత్ - ఏతైః - అధిక్షిప్తః - సహేత - అసంజ్వరః - సదా.

ప్ర॥ జ్యేష్ఠః=అగ్రజుడగు, భ్రాతా=సహోదరుడు, పిత్రా=తండ్రితో, సమః=సమానుడు. భార్యా=భార్యయును, పుత్రః = పుత్రుడును, స్వకాతనుః = స్వశరీరమే. స్వదాసవర్గశ్చ = తనభృత్యసమూహమున్ను, ఛాయా = (తోడనేయుండుటచే) నీడవంటిది. దుహితా=కూతురు, పరం కృపణం=విశేషకృపాపాత్రురాలు. తస్మాత్=అందువలన, ఏతైః= వీరలచే, సదా=సర్వదా. అధిక్షిప్తః = తొందరచేయఁబడినప్పటికిని, అసంజ్వరః= సంతాపము లేనివాడై, సహేత=సహించవలయును.

దం॥ అగ్రజుడగు సహోదరుడు పితృతుల్యుడు. భార్యయును పుత్రుడును తన శరీరమే. తనభృత్యసముదాయము తన నీడవంటిది. అందువలన వీరలచే సర్వదా తొందర చేయఁబడినప్పటికిని సంతాపము లేనివాడై సహించవలయును.

తా॥ పరమప్రేమాస్పదుడగు పరమేశ్వరునియొక్క ప్రీతిని కోరుట చేత పరివారసమూహమును పరిపాలింపవలయును. సమస్త పరివారమును ఆపరమేశ్వరునియొక్క పరివారమునుగానే తెలిసికొనవలయును. గనుక

సహోదరునితోఁగాని సహోదరితోఁగాని భార్యతోఁగాని పుత్రునితోఁగాని పుత్రికతోఁగాని దాసునితోఁగాని దాసితోఁగాని క్రోధమునకును విరాగమునకును తగిన ఏదైనకారణము సంభవించినప్పుడు శాంతగుణమునుపొంది యెవనితో ఏలాటిసంబంధమున్నదో ఆసంబంధమునకు అర్హముగ సాధువుగ నడుచుకొనవలయును. జ్యేష్ఠభ్రాతను తండ్రితో సమానునిగాఁ జూడవలయును. కనిష్ఠభ్రాతనుగూర్చియు పుత్రునివలెనే స్నేహమును చేయవలెను. భార్యను, సంతానాదికమును, తన అవయవమును వలెనే తెలిసికొనవలెను. ఈప్రకారముగా, దాసదాస్యాదికమునుగూర్చియు సర్వవిధములచేత దయను ప్రకాశింపఁజేయవలెను. ఎవని విషయములోనును దోషమునందు క్రోధాంధుఁడై కఠినతను చూపఁగూడదు. విచారింపఁగా క్షమాశీలుఁడై సమస్తమును బాగా శోధింపవలయును. ఈశ్వరుఁడు అసదృశమైన ఏస్నేహముచేత ఈసమస్తమును పరిపాలించుచున్నాఁడో దాని ననుసరించి పరివార జనులయొక్క భరణమును,పోషణాదికమును, శారీరకమైన, మానసికమయిన, ఆధ్యాత్మికమైన,కళ్యాణమును, సాధింపవలయును.

మూ॥ అతివాదాంస్తితిక్షేత నావమన్యేతకఞ్చన। నచేమందేహమాశ్రిత్య వైరంకుర్వీతకేనచిత్. ॥౮॥

ప॥ అతివాదాన్ - తితిక్షేత - న - అవమన్యేత - కఞ్చన - న - చ - ఇమం దేహం - ఆశ్రిత్య - వైరం - కుర్వీత - కేనచిత్.

ప్ర॥ అతివాదాన్=అతివాదమును, తితిక్షేత=సహించుడీ. కఞ్చన=ఒక్కరినిన్ని, న అవమన్యేత=అవమానించకుడీ. ఇమందేహం=ఈదేహమును, ఆశ్రిత్య=పడసి, కేనచిత్=ఒక్కరితోనున్ను, వైరంచ=విరోధమును, నకుర్వీత=చేయకుడీ.

దం॥ అతివాదమును ఓర్చవలయును. ఒక్కరినిన్ని అవమానించకుము. ఈమానవశరీరమును పడసి ఒక్కరితోనున్ను విరోధము చేయఁగూడదు.

తా॥ సహిష్ణుత్వమునువహించిఅన్యునిచేతఁ జేయఁబడిన అతిక్రమవాదమునుపరాజయమునుపొందింపవలయును. అత్యుక్తినిమార్చుటకుఅత్యుక్తినే ప్రయోగించఁగూడదుఏహేతువువలనధర్మసాధనమేజీవనోద్దేశ్యమో,ఏదుహేవు

వలన విరోధమును చేయుట జీవనోద్దేశ్యముకాదో, అకారణమువలన ఎవనిని అవమానింపఁగూడదు. ఈశ్వరుడు ఏమనుష్యునిని అవమానితుఁడై యుండుటకొఱకు సృష్టింపలేదు. వీరందఱు ఆపరమేశ్వరునికి స్నేహాస్పదులు. గనుక అందఱిని బాగుగ ఆదరింపవలయును. క్షణభంగురమయిన ఈ మనుష్యదేహమును ధరించి గర్వితుఁడై ఎవనితోనును శత్రుత్వమును ఆచరింపఁగూడదు. విచారింపగా ఏవి ఎంతపర్యంతము భూమియందుండునో అంతపర్యంతము అన్నిటికిని హితమును చేయుటయందు నియుక్తుఁడు కావలయును. ఈశ్వరుడు అందఱికిను తండ్రి. మనుష్యులు పరస్పరము సహోదరులు. పరస్పరశత్రుత్వముచేత ఈపవిత్రమయిన సంబంధమును అతిక్రమింపఁగూడదు.

ద్వితీయోఽధ్యాయము.

మూ॥ యావన్నవిన్దతేజాయాం తావదర్ధోభవేత్పుమాన్। యన్నబాలైఃపరివృతం శ్మశానమివతద్గృహమ్. ॥౯॥

ప॥ యావత్ - న - విందతే - జాయాం - తావత్ - అర్ధః - భవేత్ - పుమాన్ - యత్ - న - బాలైః - పరివృతం - శ్మశానం - ఇవ - తత్ - గృహం.

ప్ర॥ యావత్=ఎంతవఱకు, పుమాన్=పురుషుడు, జాయాం=భార్యను, నవిందతే=పొందఁడో, తావత్=అంతవఱకు, అర్ధః=అసంపూర్ణుడు, భవేత్=అగుచున్నాడు. యత్=ఏ, గృహమ్=ఇల్లు, బాలైః=బాలురచే, నపరివృతం=చుట్టఁబడియుండదో, తత్=ఆయిల్లు, శ్మశానమివ=శ్మశానమువంటిది, (భవేత్=అగును).

దం॥ ఎంతవఱకు పురుషుడు భార్యనుపొందఁడో అంతవరకు అసంపూర్ణుఁడు అగుచున్నాడు. ఏయిల్లు బాలురచే చుట్టఁబడదో ఆయిల్లు శ్మశానతుల్యము అగును.

తా॥ ప్రజాకాముడగు పరమేశ్వరుడు స్త్రీలను పురుషులను సృజించెను. ఆపరమేశ్వర సంబంధమగు శుభసంకల్పమునుచూచి, పవిత్రమైన వివాహమనెడి బంధముచే పరస్పరము కలిసికొనిన వారలయిరి. ఇది ఆపరమేశ్వరునకు ఇష్టముకానిదిగా నిశ్చయింపఁబడదు. తల్లివలన, తండ్రివలన, బాలి

కాబోలురకు కలిగెడి హృదయానందము గృహము[illegible]ను. వివా
హబంధమునకు ఇదియే పవిత్రమయిన పురస్కారము[illegible].

మూ॥ ప్రజనార్థంమహాభాగాః పూజార్హా[illegible]ప్తయః। స్త్రి
యః శ్రియశ్చ గేహేషు నవిశేషో[illegible]న. ॥౧౦॥

ప॥ ప్రజనార్థం - మహాభాగాః - పూజార్హాః - గృహదీప్తయః - స్త్రియః - శ్రియః - చ - గేహేషు - న - విశేషః - అస్తి - కః-చ-న.

ప్ర॥ ప్రజనార్థం=సంతానము కొఱకు, (ఏతాః=ఈ, స్త్రియః=స్త్రీలు), మహాభాగాః=మహాకళ్యాణమునకు పాత్రులును, పూజార్హాః=సమ్మానార్హులును, గృహదీప్తయః=గృహశోభలను చేయువారలును, (భవేయుః=అగుచున్నారు). స్త్రియః=స్త్రీలును, శ్రియశ్చ=శోభలును, గృహేషు=గృహములయందు, (తుల్యరూపాః=సమానరూపములుగలవి). (అనయోః=ఈస్త్రీ శోభలకు), కశ్చనవిశేషః=ఏవిశేషమున్ను, నాస్తి=లేదు.

దం॥ సంతానముకొఱకు ఈస్త్రీలు మహాకళ్యాణమునకు పాత్రులును సమ్మానార్హులును గృహశోభలను చేయువారలును అగుచున్నారు. స్త్రీలును శోభలును గృహములయందు సమానరూపములుగలవి. ఈస్త్రీ శోభలకు ఏవిశేషమును లేదు. అనగా ఏప్రకారము సంపదలేని యిల్లు ప్రకాశింపదో ఆప్రకారమే స్త్రీలేని యిల్లును ప్రకాశింపదు.

తా॥ స్త్రీపురుషులిద్దఱును సరమపితయగు పరమేశ్వరునియొక్క స్నేహాశీర్వాదములను పొందుటయందు సమానులు. శ్రేష్టమగు ఈసంసారమునుపొంది ఎవనిచేత ఏప్రకారము కార్యభారము వహింపఁదగినదో ఆప్రకారముగానే సర్వదర్శియైన మంగళస్వరూపుడగు ఆపరమేశ్వరుడు వానినిగూర్చి శరీరమును, మనస్సును, జ్ఞానమును, అభిప్రాయమును, ధర్మమును, అలంకారమును, ఇచ్చెను. స్త్రీలు గర్భధారణమును, శిశుపోషణాదికములను, చేయఁగలరు. గనుక సర్వమాతయగు ఆపరమేశ్వరునిచేత స్వకీయమయిన మిక్కిలి కోమలమగు మాతృభావములచేత ఆస్త్రీలు సృష్టింపఁబడి గృహశ్రీ స్వరూపులుగా ఏర్పఱుపఁబడిరి. గనుక ఆస్త్రీలనుగూర్చి యత్నమును, మిక్కిలి ఆదరణమును, సంతోషమును, సరమేశ్వరుఁడుచూపించును.

మూ॥ సర్వావయవసమ్పూర్ణాం సువృత్తాముద్వహేన్నరః।
క్రయక్రీతాచయాకన్యా పత్నీసానవిధీయతే. ॥౧౧॥

ప॥ సర్వావయవసమ్పూర్ణాం - సువృత్తాం - ఉద్వహేత్ - నరః - క్రయక్రీతా - చ - యా - కన్యా - పత్నీ - సా - న - విధీయతే.

ప్ర॥ సర్వావయవ సమ్పూర్ణాం=సమస్త అవయవములు కొఱతలేక యుండునదియును, సువృత్తాం=మంచిననడతకలదియునైన,(కన్యాం=కన్యకను), నరః=పురుషుడు, ఉద్వహేత్ = వివాహముచేసి కొనవలయును. యాకన్యా=ఏకన్య, క్రయక్రీతాచ=మూల్యముచేత కొనఁబడుచున్నయదో,సా=ఆకన్యక,పత్నీ=భార్యగా, నవిధీయతే=విధికి సమ్మతమైనదికాదు.

దం॥ సమస్త అవయవములకొఱత లేక యుండునదియును, సచ్చరిత్రము కలదియునైన స్త్రీని, వివాహము చేసికొనవలయును. ఏకన్యద్రవ్యమిచ్చికొనఁబడుచున్నయదో ఆకన్యకభార్యగా విధిసమ్మతము అయినదికాదు.

తా॥ సర్వావయవ సంపత్తు కలిగినట్టియు మంచిస్వభావము గలిగినట్టియును, ఐన స్త్రీనే వివాహముచేసికొనవలయును. రోగముకలిగినట్టియును, అంగవిహీనురాలయినటువంటియును, దుశ్చరిత్రముఁగలట్టియును, స్త్రీయొక్క పాణిగ్రహణమును, చేయఁగూడదు. ఏపురుషులు ఏస్త్రీలు బహుకాలరోగులుగాను, వికలాంగులుగాను, ఉండిరో, వారు ఆపరమమంగళ స్వరూపుడైన పరబ్రహ్మముయొక్క సంతానవృద్ధియందు తమ్మును అధికారములేనివారినిగాఁ దలిసికొందురు. మఱియును ఆపరమేశ్వరునకు అన్యమైన సహస్రప్రకారమయినప్రియకార్యముకలదు. దాన్ని అనుష్టించినవారలయి ధర్మసాధనమునందు నియోగింపఁబడినవారలు అగుదురు. ఈసంసారమునందు కూడుకొనని వారలై రోగశోకాదికమును విస్తరింపఁజేయరు. స్త్రీలయందును పురుషులయందును ఒకానొక మంచిచరిత లేకపోవుచుండగా సమస్తములయిన అమంగళములును పుట్టుచున్నవి. గనుక అన్యోన్యమును మంచిస్వభావముండుటను తెలిసికొని వివాహబంధముతోఁ గూర్పఁబడినవారు కావలయును. ఏకారణమువలన మూల్యముచేత పత్నిని కొనుట ధర్మముచేత అంగీకరింపఁబడినది కాదో ఆకారణమువలననే మూల్యముచేత పురుషులు భార్యలను కొనఁగూడదు.

మూ॥ అన్యోన్యస్యావ్యభిచారో భవేదామరణాన్తికం । ఏషధర్మః సమాసేనజ్ఞేయః స్త్రీపుంసయోఃపరః. ॥౧౨॥

ప॥ అన్యోన్యస్య - అవ్యభిచారః-భవేత్ - ఆమరణాన్తికం-ఏషః-ధర్మః - సమాసేన - జ్ఞేయః - స్త్రీపుంసయోః-పరః.

ప్ర॥ అన్యోన్యస్య = (భార్యాభర్తలలో) పరస్పరము, ఆమరణాన్తికం=మరణాంతమువరకును, (ధర్మార్థకామములయందు), అవ్యభిచారః=వ్యభిచారములేనివారలై, భవేత్=ఉండవలయును. ఏషః=ఇది, స్త్రీపుంసయోః=స్త్రీపురుషులిద్దఱకును, పరః=శ్రేష్ఠమగు, ధర్మః=ధర్మమని, సమాసేన = సంక్షేపముగా, జ్ఞేయః=ఎఱుఁగఁదగ్గది.

దం॥ పరస్పరము మరణాంతమువరకు ధర్మార్థకామములయందు వ్యభిచారములేనివారలై యుండవలయును. ఇది స్త్రీపురుషులిద్దఱకును శ్రేష్ఠమైన ధర్మమని సంక్షేపముగా తెలిసికొనవలయును.

తా॥ భార్యాభర్తలు ధర్మములయిన సాంసారిక కార్యములయందును, భోగములయందును, పరస్పరము అతిక్రమించఁగూడదు. భార్య, భర్తకు సహధర్మిణియును, సహకర్మిణియును, సహభోగినియును, కావలయును. ధర్మకార్యమందు అన్యోన్య పృథగ్భావమే, ధర్మవిషయకమయిన వ్యభిచారముగాఁ జెప్పఁబడుచున్నది. సంసారసంబంధమయిన కార్యమునందు అన్యోన్యము వేఱయిన అభీష్టము అర్థవిషయకమయిన వ్యభిచారము. దానిచేత అనేకములయిన అనిష్టఘటనలు కలుగుచున్నవి. భర్త అన్యస్త్రీయందును, భార్య అన్యపురుషుని యందును, ఆసక్తికలది అయ్యేనేని, అప్పుడు వారిద్దఱు భోగవిషయక వ్యభిచారముగలవారగుచున్నారు. భోగవిషయకమయిన వ్యభిచారమే సమస్తముకంటె నధికముగ దూషింపఁదగినది. దీనివలననే పాపమును, అపవిత్రతయును, పుట్టి వ్యభిచారముగలవానిని ధర్మమువలన భ్రష్టునిగాఁ జేయుచున్నది. పురుషుడు అన్యస్త్రీనిన్ని, స్త్రీ అన్యపురుషునిన్ని ఆసక్తచిత్తముతోఁ జూచి తలంచిరేని అప్పుడు వారిద్దఱును మానసిక వ్యభిచారదోషముచేత దూషితులగుచున్నారు. గనుక స్త్రీనిగూర్చి, పురుషునిగూర్చి, సంగ్రహముగాఁ జెప్పఁబడిన ఈయుపదేశము ధర్మార్థకామ విషయమందు పరస్పరము అతిక్రమించ

కఉండవలయును. కాయ మనోవాక్కులతో నెల్లప్పుడు అన్నివిధములచేత దాంపత్య సంబంధమును ముఖ్యముగ ప్రతిపాలించుకొనవలయును.

మూ॥ తథానిత్యం యతేయాతాం స్త్రీపుంసౌతు కృతక్రియౌ। యథానాభిచరేతాంతౌ వియుక్తావితరేతరం. ॥౧౩॥

ప॥ తథా - నిత్యం - యతేయాతాం - స్త్రీపుంసౌ - తు - కృతక్రియౌ - యథా - న - అభిచరేతాం - తౌ - వియుక్తౌ - ఇతరేతరం.

ప్ర॥ కృతక్రియౌ=చేయఁబడినవివాహితులగు, తౌ=ఆప్రసిద్ధులగు, స్త్రీపుంసౌతు=స్త్రీపురుషులు, ఇతరేతరం = పరస్పరము, వియుక్తౌ=వియోగముగలవారై, యథా=ఏరీతిచే, నాభిచరేతాం=వ్యభిచారము చేయకయుందురో, తథా = ఆరీతిన, నిత్యం = సర్వదా, యతేయాతాం=యత్నముచేయవలయును.

దం॥ వివాహితులయిన స్త్రీపురుషులిద్దఱును పరస్పరవియోగముగలవారై ఎట్లు పరస్పరము వ్యభిచారము లేకయుందురో ఆరీతిన సర్వదా యత్నముచేయవలయును.

తా॥ భార్యాభర్తలిద్దఱును వ్యభిచారమువలన తమ్ము నతిప్రయత్నముతో రక్షించుకొనవలయును. పరమేశ్వరుడు ఏశుభమును అపేక్షించి అన్యోన్యము ఏ అధికమయిన సంబంధముచేతఁగూర్చెనో దాన్ని ప్రతిక్షణమును అంతరమందు జాగ్రతగా నుంచవలయును. దంపతులకు పరిశుద్ధమయిన ప్రేమయుండుట పరమేశ్వరునకు ఇష్టము. సమస్తజగత్తునకును ఇష్టము. ఈప్రకారమైనయెడల, అది, దంపతులకు కళ్యాణకరమయినది. వంశమునకు కళ్యాణకరమయినది. సమస్తజగత్తులకు కళ్యాకరమయినది. గనుక దంపతులు పరస్పరము యత్నముగలవారలై దాన్నియెల్లప్పుడు వృద్ధిఁబొందింపవలయును. మనస్సునందును దానికి విరోధము తలంచకూడదు. ఇద్దఱకును మనస్సు, లక్ష్యము, సుఖము, దుఃఖము, ఒకటిగానే యుండవలయును. మఱియు నీరెండాత్మలును పరమేశ్వరునియొక్క మిళితములగు దాసదాస్యములను వివేచించి సర్వాంతఃకరణముచేత ఆయీశ్వరసంబంధమగు ఆజ్ఞను పరిపాలించుటకొఱకు బహుకాలవ్రతముతోఁగూడుకొనినవారై యుండవలయును. ఇంద్రియసుఖము తుచ్ఛమయినదిగాఁ దెలిసికొనవలయును, స్వల్పమయిన మాటలను

విడువవలయును. ఏప్రకారముగా ఇహపరలోకసంబంధమైన మంగళము గునో ఆప్రకారమును యోచింపవలయును. కార్యాధీనమువలన ఒకానొక్కపుడు అన్యోన్యము వియోగమునుపొంది దేశాంతరముననుండు భార్యాభర్తలిద్దఱును ప్రయత్నముచేత ఈపవిత్రమైన దాంపత్య వ్రతమును పరిపాలించుకొనవలయును.

మూ॥ సన్తుష్టోభార్యయా భర్తా భర్త్రా భార్యాతథైవచ।యస్మి
న్నేవకులేనిత్యం కల్యాణంతత్ర వైధ్రువం. ॥౧౪॥

ప॥ సన్తుష్టః - భార్యయా - భర్తా - భర్త్రా - భార్యా - తథా - ఏవ-చ-యస్మిన్ - ఏవ - కులే - నిత్యం - కల్యాణం - తత్ర-వై-ధ్రువమ్.

ప్ర॥ యస్మిన్నేవకులే = ఏకులమునందైతే, భార్యయా=భార్యతో, భర్తా = పెనిమిటియును, తథైవచ = ఆలాగే, భర్త్రా = పెనిమిటితోడ, భార్యా=భార్యయును, సంతుష్టః = సంతోషముగానున్నారో, తత్ర=అచ్చట, ధ్రువంవై = నిశ్చయముగానే, కల్యాణం = మంగళము, భవతి= అగుచున్నది.

దం॥ ఏవంశమునందు భార్యతో పెనిమిటియును, ఆలాగే పెనిమిటితోభార్యయును, సంతోషముగానున్నారో, అచ్చట నిశ్చయముగా మంగళముఅగుచున్నది.

తా॥ భార్యా భర్తలిద్దఱును పరస్పరము కలిసికొనిన సంతోషమును దృఢపఱచుటకొఱకును, అన్యోన్యము ప్రీతికలవారలై ప్రసన్నులై యుండుటకొఱకును, యత్నశీలురు కావలయును. ఏప్రకారముండిన అన్యోన్యము దూషించుకొనుటయును,అన్యోన్యము విరక్తియును,సంభవింపదో, ఆప్రకారమునందు ప్రయత్నము కలవారు కావలయును. అన్యోన్యము ఉగ్రత్వమును చూపింపఁగూడదు. ఒకరు మఱియొకరిని హీనులనుగా తలఁచఁగూడదు. ఒకరు మఱియొకరిని హింసపెట్టఁగూడదు. అన్యోన్యము ప్రేమను ఉపయోగించవలెను. అన్యోన్యము హితము ననుష్ఠింపవలయును. అన్యోన్యము ఓర్పును అవలంబింపవలయును. ఇద్దఱును కలిసికొని యే సంసారమునకు హితచింతను, ఉన్నతసాధనమును, చేయవలయును. ఒకరికి ఒకరు తల్లిగాను తండ్రిగాను, ఇద్దఱును తల్లిదండ్రులుగాను, తలంచవలయును. ఒకరికిఒకరు

సహోదరుడుగాను సహోదరిగాను, ఇద్దఱును భ్రాతృత్వముగా భగినీత్వముగాను, స్నేహింపవలయును. ఒండొరులయొక్కయు సుఖమును, దుఃఖమును, సంపదను, విపత్తును, ఇద్దఱును వృద్ధిబొందించి పొందవలయును. మఱియును ఇద్దఱునుపవిత్రతయొక్క, శాంతియొక్క, శుభబుద్ధియొక్క, ధర్మముయొక్క, బలముయొక్క ప్రాప్తికొఱకు, ఆమంగళస్వరూపుడగు పరబ్రహ్మమును శరణుజొచ్చినవారై యుండవలయును. ఎక్కడ ఏపరివారమునందిట్టి దంపతులుందురో అక్కడ, సుఖము, శాంతి,కళ్యాణము, ప్రసిద్ధముగా వర్షించును.

మూ॥ సాభార్యాయయా పతిప్రాణా సా భార్యాయయా ప్రజావతీ।
మనోవాక్కర్మభిఃశుద్ధా పతిదేశానువర్తినీ. ॥౧౫॥

ప॥ సా - భార్యా - యా-పతిప్రాణా - సా-భార్యా - యా-ప్రజావతీ - మనోవాక్కర్మభిః - శుద్ధా - పతిదేశానువర్తినీ.

ప్ర॥ యా=ఏస్త్రీ, పతిప్రాణా = పెనిమిటికి ప్రాణరూపురాలో, సా=ఆమె, భార్యా=భార్య. యా=ఏఅంగన, ప్రజావతీ=సంతానముఁగలదియో, మనోవాక్కర్మభిః=మనసు వాక్కు నడత వీటిచేత, శుద్ధా=పరిశుద్ధురాలై, పతిదేశానువర్తినీ=పతిఆజ్ఞచొప్పున నడచునదియో, సా=ఆమె, భార్యా=భార్య.

దం॥ ఏస్త్రీపెనిమిటికి ప్రాణరూపమై యున్నదో ఆమెభార్య. సంతానముకలదై మనోవాక్కాయ కర్మములచేత పరిశుద్ధురాలై యే యంగన పెనిమిటి ఆజ్ఞానువర్తియైయున్నదో, ఆమెయే భార్య.

తా॥ స్త్రీ భర్తను ప్రాణతుల్యునిగాఁ జూడవలయును. వంశముయొక్క నిలకడకొఱకు సంతానమును కోరవలయును. మనస్సుచేత పవిత్రురాలు కావలయును. పరిశుద్ధమగు కర్మలను అనుష్ఠింపవలయును. ప్రభువైన భర్త ఏమైన చెప్పెనేని దానిని ప్రేమతోను, సంతోషమైన ముఖముతోను, ప్రతిపాలించవలయును.

మూ॥ ఛాయేవానుగతాస్వచ్ఛా సఖీవ హితకర్మసు । సదా
ప్రహృష్టయాభావ్యం గృహకార్యేషు దక్షయా. ॥౧౬॥

ప॥ ఛాయా - ఇవ - అనుగతా - స్వచ్ఛా - సఖీ - ఇవ-హితకర్మసు - సదా - ప్రహృష్టయా - భావ్యం - గృహకార్యేషు - దక్షయా.

ప్ర॥ (స్త్రీ=ఆడుది), ఛాయేవ = నీడవలెనే, అనుగతా=అనుసరించి పొందునదిగాను, హితకర్మసు = హితకార్యములయందు, స్వచ్ఛా= పరిశుద్ధురాలగు, సఖీవ = చెలికత్తియగాను, (స్యాత్ = ఉండవలయును.) సదా=ఎల్లప్పుడు, ప్రహృష్టయా = మిక్కిలి సంతోషముతోఁ గూడుకొన్నటువంటిన్ని, గృహకార్యేషు=ఇంటిపనులయందు, దక్షయా = సమర్థురాలగు, (స్త్రియా=స్త్రీచేత), భావ్యం=కాఁదగినది.

దం॥ ఆడుది నీడవలెనే పురుషుని అనుసరించి పొందునదిగాను, హితకార్యములయందు పరిశుద్ధురాలగు చెలికత్తియగాను, ఉండవలయును. ఎల్లప్పుడును మిక్కిలి సంతోషముతోఁ గూడుకొన్నటువంటిన్ని ఇంటిపనులయందు సమర్థురాలయినటువంటిన్ని స్త్రీగా, కాఁదగినది.

తా॥ స్త్రీ ధర్మార్థ భోగవిషయమందు ప్రభువైన తనని యామకుని గూర్చి ప్రతికృతి నీడవలెనే అనుసరించి నడచునది కావలయును. ఆప్రకారముగా ఆస్త్రీయొక్క కోమలమైన స్వభావము విపత్తులవలన రక్షించుకొనునది కావలయును. గనుక ఆస్త్రీ భర్తఅను ఆశ్రయింపఁబడిన వృక్షమును ఆశ్రయించిన తీగగా తెలిసికొనవలయును. మఱియును భర్తకు భ్రమ ప్రమాదములచేత అంధురాలై కాలమును గడుపఁగూడదు. ఏ కారణమువలన ఈశ్వరుడు ఆస్త్రీకొఱకును యథేష్టమైన విమర్శనబుద్ధిని ఇచ్చెనో ఆ కారణమువలన తనయొక్క భర్తకు హితమును చేయునదై అహితవిషయమునుండి మఱలునది కావలయును. మఱియును సత్కర్మసాధనమునందు మంత్రిగా కావలయును. మఱియు ఆభర్తయొక్క శరీరమును, మనస్సును, సుఖముగా రక్షించుటకొఱకు యత్నముకలది కావలయును. తానును శరీరాచ్ఛాదనములచేతను, అంతఃకరణముచేతను, నిర్మలురాలు కావలయును. వికసించిన హృదయముఁగలదై గృహకర్మలను జరపుటయందు వ్యాప్తిఁగలదిగా నుండవలయును. మఱియును దానియందు నేర్పుగలదై యుండుటకు యత్నించుచుండవలయును.

మూ॥ నకేనచిద్వివదేచ్చ అప్రలాపవిలాపినీ । నచాతివ్యయశీ
లాస్యాత్ నధర్మార్థ విరోధినీ. ॥౧౭॥

ప॥ న - కేనచిత్ - వివదేత్-చ - అప్రలాపవిలాపినీ - న - చ - అతివ్యయశీలా-స్యాత్ - న - ధర్మార్థవిరోధినీ.

ప్ర॥ (స్త్రీ), కేనచిత్=ఒకరితోనున్ను, నవివదేత్=జగడమాడకూడదు. అప్రలాపవిలాపినీ = అనర్థమైన మాటలాడునదియున్ను, అతివ్యయశీలా = అధికకర్చును చేయునదియును, నస్యాత్ = కాఁగూడదు. ధర్మార్థవిరోధినీ=ధర్మార్థములకు విరోధమయినదిగానున్ను, నభవేత్ = కాఁగూడదు.

దం॥ స్త్రీ ఒక్కరితోనున్ను వివాదము చేయఁగూడదు. అనర్థవచనములు పలుకునదియును, మిగుల కర్చుచేయునదియును, ధర్మార్థములకు విరోధమయినదియును, కాఁగూడదు.

తా॥ ఏపరివారమునందు ద్వేషము, ఈర్ష్య, విషాదము మొదలైనవి ప్రవేశించుచున్నవో అందు సుఖసంతోషాదులు తొలగుచున్నవి. మఱియును ఆపరివారము శీఘ్రముగానే సంపదనుండి భ్రష్టమగుచున్నది. గనుక దానియందు గృహిణి ఊహకలదై యుండవలయును. ఏప్రకారము పరివార వర్గములయందు శాంతికలుగునో ఆయుపాయములను చేయుచుండవలయును. అందఱితోఁగూడ న్యాయానుగతముగా వ్యవహరించవలయును. మఱియును అందఱికిని శుభమును కోరవలయును. శ్రేష్ఠముకాని మాటలను చెప్పకొనుటను విడిచిపెట్టి మితభాషిణి కావలయును. ఏయేవాక్యముచేత లజ్జగాని నిందగాని జనించునో, దేనిద్వారా అన్యులనుగూర్చితిట్టునట్టు తోచఁబడునో, ఈ మూడువిధములైన అమంగళ వాక్యములను విడిచిపెట్టవలయును. శ్రేష్ఠమైన మధురవాక్యములతో అందఱినుగూర్చి పలుకవలయును. ఎక్కడనున్ను అనావశ్యకమైన కర్చును చేయఁగూడదు. మఱియు నావశ్యకమునందు కర్చు తగులుబడియందు సంకోచము పడఁగూడదు. ఏప్రకారము ధర్మమైన సంసారసంబంధకార్యమునకుహాని కలుగుచున్నదో అటువంటి ఆచరణమునందు, సంతోషానందములనుగూర్చి ఆసక్తురాలు కాఁగూడదు.

మూ॥ పతిప్రియ హితేయుక్తా స్వాచారా సంయతేన్ద్రియా।
ఇహకీర్తి మవాప్నోతి ప్రేత్యచానుపమంసుఖమ్. ॥౧౮॥

ప॥ పతిప్రియహితే - యుక్తా - స్వాచారా - సంయతేన్ద్రియా - ఇహ - కీర్తిం - అవాప్నోతి - ప్రేత్య - చ-అనుపమం - సుఖమ్.

ప్ర॥ పతిప్రియహితే=పెనిమిటికి హితమైన ప్రియమైన దానియందు యుక్తా=నియుక్తురాలయ్యును, స్వాచారా = శోభనాచారము కలిగినది

యును, నియతేన్ద్రియాచ=నియతేంద్రియురాలైన, సతీ=స్త్రీ, ఇహ=ఈలోకమునందు, కీర్తిం=కీర్తిని, అవాప్నోతి=పొందుచున్నయది. ప్రేత్య=మరణమునుపొంది, (పరలోకమందు), అనుపమం=సామ్యములేని, సుఖం=సుఖమును, అప్నోతి=పొందుచున్నది.

దం॥ పతియొక్క ప్రియహితకార్యములయందు నియుక్తురాలై శోభనాచారముగలదై నియతేంద్రియురాలైయుండెడి స్త్రీ ఐహికమునందు యశమును, దీనివిడిచి గడిచియును పరమునందు సామ్యములేనిసౌఖ్యమునున్ను పొందుచున్నయది.

తా॥ భర్తకు హితమును ప్రియమును చేయుచున్నట్టియు, సదాచారముకలిగి నట్టియు, జితేంద్రియురాలునునైన స్త్రీనిగూర్చి ఏప్రకారము మనుష్యులు సంతోషముకలవారగుదురో, సర్వదర్శియైన ఈశ్వరుడును ఆప్రకారమే ప్రసన్నుడగుచున్నాడు. ఆస్త్రీ ఐహిక సంబంధమైన, పారత్రికము సంబంధమైన, మంగళమునుపొంది, కృతార్థురాలగుచున్నది. మఱియు దాని సంబంధమైన సమస్తకీర్తియును భూమియందుండు ఇతర స్త్రీలకొఱకును, సాధుకర్మలకొఱకును, ఉత్సాహమును, ఇచ్చుచున్నది.

మూ॥ స్త్రీభిర్భర్తృవచఃకార్యం ఏషధర్మః పరఃస్త్రియాః ।
సద్వృత్తచారిణీం పత్నీం త్యక్త్వా పతతి ధర్మతః. ॥౧౯॥

ప॥ స్త్రీభిః - భర్తృవచః - కార్యం - ఏషః - ధర్మః - పరః - స్త్రియాః - సద్వృత్తచారిణీం - పత్నీం - త్యక్త్వా - పతతి - ధర్మతః.

ప్ర॥ స్త్రీభిః=స్త్రీలచే, భర్తృవచః=పతివాక్యము, కార్యం=చేయఁదగ్గది. స్త్రియాః=స్త్రీకి, ఏషః=ఇది, పరః=శ్రేష్ఠమైన, ధర్మః=ధర్మము. సద్వృత్తచారిణీం=సదాచారపరురాలైన, పత్నీం=భార్యను, త్యక్త్వా=విడిచిపెట్టి, ధర్మతః=ధర్మమునుండి, పతతి=భ్రష్టుడగుచున్నాడు.

దం॥ స్త్రీలచే పతివాక్యము పాలనచేయఁబడవలయును. ఇది స్త్రీలకు శ్రేష్ఠమైనధర్మము. సదాచారురాలగు పత్నిని త్యజించెడిపురుషుడు ధర్మమును విడిచి భ్రష్టుడగుచున్నాడు.

తా॥ భార్యపతివాక్యమును ప్రతిపాలించవలయును. పెనిమిటి స్త్రీని గూర్చి ఆమె స్వభావసిద్ధమైన మృదుత్వమును అపేక్షింపక కఠినముగునట్టు

నిర్బంధపెట్టఁగూడదు. ఆస్త్రీయొక్క శరీరసంబంధమైన, మనస్సంబంధమైన, ఆధ్యాత్మిక సంబంధమైన, శుభమును సాధించుటకొఱకు యత్నముఁగలవాడు కావలయును. ఆస్త్రీనిగూర్చి మంచి యుపదేశములను వినుపించుచుండవలయును. మంచిదృష్టాంతములను చూపించుచుండవలయును. ప్రేమతో మిక్కిలి ఆదరణచేత ఆస్త్రీని పరిపాలింపవలయును. మఱియును తన సంబంధములగు ధర్మార్థభోగములయొక్క విషయమందు, కూడా పొందుదానిని (సహభాగిని)గాఁ జేయవలయును. ఎవడుపతివ్రతయైన స్త్రీని కోరుచున్నాడో వాడు తాను సత్పతిత్వమును పొందుటకొఱకు యత్నించవలయును. పతివ్రతయైన స్త్రీని విడిచిపెట్టియుండుట ధర్మోల్లంఘనము చేయఁబడినట్టగును. గనుక పురుషుడు పతివ్రతయైన స్త్రీని విడువఁగూడదు.

మూ॥ సూక్ష్మేభ్యోఽపిప్రసఙ్గేభ్యః స్త్రియోరక్ష్యా విశేషతః।
ద్వయోర్హి కులయోఃశోక మావహేయు రరక్షితాః.॥

ప॥ సూక్ష్మేభ్యః - అపి - ప్రసఙ్గేభ్యః - స్త్రియః - రక్ష్యాః - విశేషతః-ద్వయోః - హి-కులయోః-శోకం-ఆవహేయుః - అరక్షితాః. ॥౨౦॥

ప్ర॥ సూక్ష్మేభ్యోపి=అత్యల్పమైనను, ప్రసఙ్గేభ్యః=దుస్సంగమములవలనను, స్త్రియః=స్త్రీలు, విశేషతః=విశేషముగా, రక్ష్యాః=రక్షింపఁబడవలసినవారలు. హి=ఏకారణమువలన, అరక్షితాః=(అట్లు) రక్షింపఁబడనివారలు, ద్వయోఃకులయోః=అత్తగారిఅమ్మగారి వంశములకురెంటికిని, శోకం=దుఃఖమును, ఆవహేయుః=కలుగచేయుదురో.

దం॥ స్త్రీలనుఅల్పమైన దుస్సంగమమును లేక విశేషముగా రక్షింపవలయును. అట్లు రక్షింపఁబడని స్త్రీలు అత్తగారియొక్కయు అమ్మగారియొక్కయు వంశములకు రెంటికిని దుఃఖము కలుగఁజేతురు.

తా॥ ఎక్కడ అయోగ్యుని దర్శనమో, ఎక్కడ అయోగ్యవిషయశ్రవణముచేత మనస్సుకు అసాధుత్వము కల్గుగునో, ఏ సంతోషానందములచేత ధర్మభావము మాలిన్యమును పొందునో, ఎక్కడ పాప లోభనములు మనస్సును చలింపఁజేయునో, అక్కడ నివాసము చేయఁగూడదు. అపవిత్రత ఎవరినిగూర్చి సంతోషపెట్టునో, ఎవరు అపవిత్రతయందు మగ్నులైయుందురో, వారి సహవాసము విషమువలెనే విడువఁదగినది. పాతివ్రత్య

ధర్మమునందు ఏస్త్రీలకు అనురాగములేదో ఆస్త్రీలయొక్క స్వభావము మిక్కిలి భయములోఁగూడుకొన్నట్టిది. ఆకారణమువలన ఈమొదలైన దుష్టస్థానములనుండి, దుస్సంగమములనుండి, స్త్రీలను ప్రయత్నముచేత రక్షింపవలయును. పాపముయొక్క కూడికవలన పాపమందా సక్తి పుట్టుచున్నది.

మూ॥ అరక్షితా గృహేరుద్ధాః పురుషై రాప్తకారిభిః । ఆ
త్మానమాత్మ నాయాస్తు రక్షేయుస్తాః సురక్షితాః ॥౨౧॥

ప॥ అరక్షితాః - గృహే - రుద్ధాః పురుషైః - ఆప్తకారిభిః - ఆత్మానం - ఆత్మనా - యాః - తు - రక్షేయుః - తాః - సురక్షితాః.

ప్ర॥ గృహే=ఇంటియందు, ఆప్తకారిభిః పురుషైః=ఆజ్ఞచేయుచున్న పురుషులచేత,రుద్ధాఅపి=కట్టునందుంచఁబడియును,అరక్షితాః=రక్షింపఁబడనివారు, (భవంతి=అగుచున్నారు). యాస్తు=ఏస్త్రీలయితే, ఆత్మనా=తమచేత, ఆత్మానం=తమ్మును, రక్షేయుః = రక్షించుకొనియెదరో, తాఏవ = ఆస్త్రీలే. సురక్షితాః = చక్కగా రక్షింపఁబడినవారలు, (భవన్తి=అగుచున్నారు.)

దం॥ ఆజ్ఞాకారులగు పురుషులచేత నింటియందు కావలిలోనుంచఁబడెడు స్త్రీలు రక్షింపఁబడెడివారలుగారు. ఎవ్వరు తమ్మును తాముకాచుకొనియెదరో వారే చక్కగా రక్షింపఁబడెడివారలు అగుచున్నారు.

తా॥ అంతఃకరణమునందే,పాపముయొక్క మొలకపుట్టుచున్నది. అందువలన క్రమముగా పాపమయమైన కార్యమును కలుగుచున్నది. పవిత్రమయిన అంతఃకరణమునకిదు పవిత్రమయిన కార్యము కలుగునుకదా! గనుక స్త్రీలకొఱకు ధర్మోపదేశమును ఇచ్చి ధర్మమందే ఆస్త్రీలకు అనురాగము వృద్ధిఁబొందింపవలయును. అట్లు చేసినయెడల స్త్రీలయొక్క మనస్సులు ధర్మస్వరూపమయిన దుర్గములయందుండి పాపములవలన తమ్ము రక్షించుకొనుటకు సమర్థములగుచున్నవి. ఎవరు తమ్ము స్వకీయముగా రక్షించుకొనుటకు సమర్థులో వారేరక్షింపఁబడిన వారలగుచున్నారు.

మూ॥ భ్రాతుర్జ్యేష్ఠస్యభార్యాయా గురుపత్న్యనుజస్యసా । యవీ
యసస్తు యాభార్యాస్నుషా జ్యేష్ఠ స్యసాస్మృతా॥ ॥౨౨॥

ప॥ భ్రాతుః-జ్యేష్ఠస్య-భార్యా-యా-గురుపత్నీ-అనుజస్య-సా-యవీయసః-తు-యా-భార్యా-స్నుషా-జ్యేష్ఠస్య-సా-స్మృతా.

ప్ర॥ యా=ఏస్త్రీ, జ్యేష్ఠస్యభ్రాతుః=అగ్రజుఁడగు సహోదరునియొక్క, భార్యా=భార్యయో, సా=ఆమె, అనుజస్య=తమ్మునికి, గురుపత్నీ=గురునిభార్యవంటిది, (భవతి=అగుచున్నది). యా=ఏస్త్రీ, యవీయసస్తు=కనిష్ఠభ్రాతయొక్కయున్ను, భార్యా = భార్యయో, సా=ఆమె, జ్యేష్ఠస్య=అగ్రజునికి,స్నుషా=కోడలువంటిదని,(మునిభిః=మునులచేత), స్మృతా=చెప్పఁబడుచున్నది.

దం॥ జ్యేష్ఠభ్రాతయొక్క భార్య కనిష్ఠ భ్రాతకు గురు పత్నివంటిది అగుచున్నది. కనిష్ఠ భ్రాతయొక్క భార్య జ్యేష్ఠ భ్రాతకు కోడలువంటిదని ఋషులచేత చెప్పఁబడుచున్నది.

తా॥ ఏప్రకారముగా నైతే జ్యేష్ఠభ్రాతను తండ్రి సమానునిగాఁ జూచునో,ఆప్రకారముగానే జ్యేష్ఠభ్రాతృ సంబంధురాలగుభార్యనును తల్లినివలెనే సమ్మానింపవలయును. మఱియును ఏప్రకారము కనిష్ఠభ్రాతను పుత్రసమానునిగాఁ జూచునో ఆప్రకారముగానే కనిష్ఠభ్రాతృ సంబంధురాలగు భార్యనును పుత్రునియొక్క భార్యనువలెనే స్నేహించవలయును. ఎవరితోనెట్లు సంబంధమో వారి సంబంధమగు భార్యనుగూర్చియు తదను రూపమైన మంచి అభిప్రాయమునే అగుపఱచుచుండవలయును.

తృతీయోధ్యాయము.

మూ॥ గృహస్థఃపాలయేద్దారాన్ విద్యామభ్యాసయేత్సుతాన్ ।
గోపయేత్స్వజనాన్బన్ధూన్ నేషధర్మఃసనాతనః. ॥౨౩॥

ప॥ గృహస్థః - పాలయేత్ - దారాన్ - విద్యాం-అభ్యాసయేత్-సుతాన్- గోపయేత్ - స్వజనాన్ - బన్ధూన్ - ఏషః - ధర్మః -సనాతనః.

ప్ర॥ గృహస్థః=సంసారి, దారాన్=భార్యను, పాలయేత్=పాలనచేయవలయును. సుతాన్=పుత్రులనుగూర్చి, విద్యాం = విద్యను, అభ్యాసయేత్=అభ్యసింపఁజేయవలయును. స్వజనాన్=తనవారినిని, బన్ధూన్=బం

ధువులను, గోపయేత్=రక్షించవలయును. ఏషధర్మః= ఈధర్మము, తనః=ప్రాచీనమైనది.

దం॥ సంసారియైనవాడు, భార్యను పోషించవలయును. పుత్రులను వి ద్యాభ్యాసము చేయించవలయును. తనవారిని, బంధువులను, గోపితము చేయవలయును. ఇది సనాతనమైన ధర్మము.

తా॥ భార్యను ప్రతిపాలించుటయును, కొమాళ్లను శిక్షఁజెప్పించుట యును,బంధువులకు అనుకూలము చేయుటయును, అను ఈమూఁటిని గృహస్థు నిత్యకర్మమునుగాఁ దెలిసికొనవలయును. సంతానములకొఱకు అన్నదానము చేతను, వస్త్రదానముచేతను, తల్లిదండ్రులకు కర్తవ్య శేషత్వముపోదు. ఏ ప్రకారమా సంతానములు సద్భావముచేత నీశ్వరునిగూర్చియు, సమస్తజనుల నుగురించియు, వ్యవహరించుచు నిక్కడ జీవనయాత్రను గడపుటకొఱకును, పరలోకమునందు సద్గతిని పొందుటకొఱకును, సమర్థులగుదురో, ఆప్రకార మే తల్లిదండ్రులు ఆసంతానములను శిక్షింపవలయును. గృహస్థు స్వజనుల కును స్నేహితులకును తనకు సాధ్యమైనంతమట్టుకు సహాయము చేయవల యును. ఇతరులకు హితసాధనము చేయుటయందు ఎప్పుడును పరాఙ్ముఖు డుకాఁగూడదు.

మూ॥ కన్యాప్యేవం పాలనీయా శిక్షణీయాతియత్నతః । దేయా
వరాయవిదుషే ధనరత్నసమన్వితా. ॥౨౪॥

ప॥ కన్యా - అపి - ఏవం - పాలనీయా - శిక్షణీయా - అతియ త్నతః - దేయా - వరాయ - విదుషే - ధనరత్నసమన్వితా.

ప్ర॥ కన్యాఅపి =కన్యయున్ను, ఏవం = ఈవిధముగానే, పాలనీ యా=పోషింపవలసినది. అతియత్నతః=విశేషయత్నముతో, శిక్షణీయా = విద్యచెప్పింపఁదగినది. ధనరత్నసమన్వితా=ధనరత్నములతోఁగూడిన,(సా= ఆకన్యక), విదుషే=విద్యావంతుఁడైనవరాయ=వరునికి,దేయా=ఇయ్యఁదగినది.

దం॥ కన్యయున్ను ఈవిధముగానే పోషింపఁబడవలసినది. అతియ త్నముతో విద్యచెప్పింపఁదగినది. ధనరత్నములతోఁగూడిన ఆకన్యకనువిద్యా వంతుడైన వరునికి ఇయ్యఁదగినది.

తా॥ కన్యయున్ను పుత్రునివలెనే పరిపాలించవలయును. జ్ఞానమును ధర్మమునుచెప్పించవలయును. కన్యక,భర్త వంశమునందున్నప్పుడుఏసమస్తమైన గురుతరభారమును గ్రహింపవలయునో దానినే,తండ్రియొక్క యుపదేశముచే తను, తల్లియొక్క వ్యవహారానుకరణము చేతను, విశేషముగాముందు దెలిసికొను చుండవలయును. గనుక తల్లిదండ్రులు ప్రయత్నముచేతకన్యకకు అశిక్షనుసంపా దింపవలయును. ఏవిద్యలయొక్క శిక్ష చేత ఈశ్వర జ్ఞానము, ఈశ్వరభక్తి,ప్రకా శించునో, మహానుభావత్వమున్ను కలుగునో, పుత్రికాపుత్రులకునమానముగా ఆవిద్యలను బాగుగఁ జెప్పించవలయును. అనంతరము వయసునుపొందిన ఆక న్యకను యోగ్యుడైన వరునికొఱకు ఈయవలయును.

మూ॥ యాదృగ్గుణేనభర్త్రాస్త్రీ సంయుజ్యేతయథావిధి । తా
దృగ్గుణాసాభవతి సముద్రేణేవనిమ్నగా. ॥౨౫॥

ప॥ యాదృగ్గుణేన - భర్త్రా - స్త్రీ - సంయుజ్యేత - యథావిధి - తాదృగ్గుణా - సా - భవతి - సముద్రేణ - ఇవ - నిమ్నగా.

ప్ర॥ యాదృగ్గుణేన=ఎటువంటిగుణములుగల, భర్త్రా= పెనిమిటితో, స్త్రీ=కన్యక, యథావిధి=శాస్త్రోక్తప్రకారము, సంయుజ్యేత=చేర్పఁబడి యున్నదో, సా=ఆస్త్రీ, సముద్రేణ=సముద్రముతోఁజేరిన, నిమ్నగా ఇవ= నదివలెనే, తాదృగ్గుణా=అట్టిగుణముఁగలదియే, భవతి=అగుచున్నయది.

దం॥ సముద్రముతోఁజేరిన నదివలె స్త్రీ యెట్టిగుణముగల పెనిమిటితో వివాహ నియమప్రకారము చేర్పఁబడుచున్నయదో ఆమె అట్టిగుణముకలదే యగుచున్నది.

తా॥ భర్తయొక్కగుణముచేత భార్యయున్ను గుణవంతురాలగుచున్నది. మఱియును భర్తయొక్క దోషముచేత భార్యయున్ను దోషముకలుగుటకొఱకు సమర్థమగుచున్నది. గనుక కన్యకకొఱకు గుణవంతుడగు వరుడు వెదుకఁదగిన వాడు అగును. ఎవడు జ్ఞానవంతుడో, ఎవడు ఈశ్వరుని యందానక్తిఁగల వాడో, ఆచార వ్యవహారములయందు యోగ్యుడో, ఎవనికి కులము, స్వభావ ము, కన్యకకంటె తగ్గినవికావో, ఎవనినిగూర్చి కన్యకకు విరాగమున్ను మిక్కి

లి ద్వేషమున్న ఉండదో, అటువంటి సత్పాత్రుడగు వరునికొఱకే కన్యకను ఇయ్యవలయును.

మూ॥ అజ్ఞాత పతి మర్యాదా మజ్ఞాత పతి సేవనాం। నోద్వా
హయేత్పి తా బాలా మజ్ఞాత ధర్మశాసనామ్. ॥౨౬॥

ప॥ అజ్ఞాతపతిమర్యాదాం - అజ్ఞాతపతిసేవనాం - న - ఉద్వాహయేత్ - పితా - బాలాం - అజ్ఞాతధర్మశాసనాం.

ప్ర॥ అజ్ఞాతపతిమర్యాదాం=పెనిమిటి మర్యాద తెలియనిదియును, అజ్ఞాతపతిసేవనాం = పెనిమిటికిచేయు శుశ్రూష నెఱుగనదియును, అజ్ఞాతధర్మశాసనాం = ధర్మనియమములను ఎఱుకలేనిదియునైనన, బాలాం = కన్యకను, పితా=తండ్రి, నోద్వాహయేత్=వివాహము చేయఁగూడదు.

దం॥ పెనిమిటియందుంచవలసిన మర్యాదను తెలియనిదియును, పెనిమిటికిచేయు శుశ్రూషను ఎఱుగనిదియును, ధర్మనియమముల యెఱుకలేనిదియునైనన బాలికను తండ్రివివాహము చేయఁగూడదు.

తా॥ దాంపత్య వ్రతము ఎటువంటి అధికభారముకలది? పెనిమిటితోఁగూడ అనుసరించి పొందఁదగిన సంబంధము ఎటువంటిది? ప్రయత్నముచేత పరిపాలింపఁదగిన ధర్మమెట్టిది? కన్యక ఎంతవయసుగలదియై యీ సమస్తమును హృదయమును పొందించుటకొఱకు సమర్థురాలుగాక యుండునో అంతవయసుగల ఆకన్యకను ఇవ్వగూడదు.

మూ॥ నకన్యాయాః పితావిద్వాన్ గృహ్ణీయా చ్ఛుల్కమణ్వపి।
గృహ్ణన్ శుల్కంహిలోభేనస్యాన్నరోఽపత్యవిక్రయీ.

ప॥ న - కన్యాయాః - పితా - విద్వాన్ - గృహ్ణీయాత్ - శుల్కం- అణు - అపి - గృహ్ణన్ - శుల్కం - హి - లోభేన - స్యాత్ - నరః - అపత్య విక్రయీ. ॥౨౭॥

ప్ర॥ హి=ఏకారణమువలన, నరః=మనుష్యుడు, లోభేన = ఆశచేత, శుల్కం=ధనమును, గృహ్ణన్=గ్రహించినవాడై, అపత్యవిక్రయీ=సంతానమును అమ్మువాడు, స్యాత్=అగునో, (తత్=ఆ కారణమువలన), విద్వాన్=తెలిసినవాడగు, పితా=తండ్రి, కన్యాయాః=కన్యకకు, శుల్కం=ధనమును, అణ్వపి=కొంచెమైనను, నగృహ్ణీయాత్=పుచ్చుకొనఁగూడదు.

దం॥ ఏకారణమువలన మనుష్యుడు ఆశచేత ధనమును గ్రహించినవాడై సంతానమును అమ్మువాడు అగునో ఆకారణమువలన తెలిసినవాడగు తండ్రి కన్యకకు ధనమును కొంచెమును పుచ్చుకొనఁగూడదు.

తా॥ కన్యకను ప్రతిపాలించుటయును శిక్షించుటయును సత్పాత్రునియందుంచుటయును తల్లిదండ్రులకు ముఖ్యముగఁజేయఁదగినది అగును. తల్లిదండ్రులు ఈ మూటిని బాగుగ నిర్వహించియే కృతార్థంమన్యమానులగుదురు. కన్యనుఇచ్చి దానికి మూల్యముగానుండెడి పణ్యమునకు పర్యాయమగు దేనిని బదులుగా తీసికొనఁగూడదు. పణ్యము తీసికొనినయెడల అది దానముకాదు. మఱియేమనిన, అది విక్రయించుటే అగును. ఏయేతండ్రి, ఏయేతల్లి, లోభముతోఁగూడిన మనస్సుతో కన్యను విక్రయించుచున్నారో వారు నరాధములలో నెన్నఁదగినవారలైయుందురు. మనుష్యవిక్రయము ధర్మవిరుద్ధమైన వ్యవహారము.

చతుర్థాధ్యాయము.

మూ॥ నతేన వృద్ధోభవతి యేనాస్య పలితంశిరః। యోవై
యువాప్యధీయానస్తందేవా స్థవిరంవిదుః. ॥౨౮॥

ప॥ న - తేన - వృద్ధః - భవతి - యేన - అస్య - పలితం - శిరః - యః - వై - యువా - అపి - అధీయానః - తం - దేవాః - స్థవిరం - విదుః.

ప్ర॥ యేన = ఏహేతువుచేత, అస్య = ఈ మనుష్యునియొక్క శిరః=తల, పలితం=నెఱయుచున్నయదో, తేన=ఆహేతువుచేత, వృద్ధః=ముసలివాడు, నభవతి=కాడు. యః=ఎవడు, యువాఅపి = పడుచువాడైనను, అధీయానః=విద్వాంసుడో, తంవై=వానినే, దేవాః = దేవతలు, స్థవిరం=వృద్ధునిగా, విదుః=తెలిసికొనుచున్నారు.

దం॥ తలనెఱసినవాడు వృద్ధుడుకాడు. పడుచువాడైనను ఎవ్వడు విద్వాంసుడో వానినే వృద్ధుడని దేవతలు ఎఱుఁగుచున్నారు.

తా॥ ప్రయత్నమువలన విద్యను అభ్యసింపవలయును. దానిని నిందచేయఁగూడదు. విద్యచేత జ్ఞాననేత్రము, తెఱువఁబడుచున్నది. ఏభ్రమ ఈలోక

సంబంధమైన, పరలోకసంబంధమైన, మంగళలాభమునకు విఘ్నముచేయుచున్నదో, ఏభ్రమసత్యమును అసత్యముగాను, అసత్యమును సత్యముగాను ప్రకాశింపఁజేయుచున్నదో, ఏభ్రమకార్యమును అకార్యముగాను, అకార్యమును కార్యముగాను, ప్రతిపాదనఁజేయుచున్నదో, దానివలన ముక్తినిపొందుటకొఱకు జ్ఞానముతప్ప మనకు ఇతరమగు ఏయుపాయమునులేదు. గనుక విద్యచేత జ్ఞానమును ప్రకాశింపఁజేయవలయును. భౌతికవిద్యను అభ్యసింపవలయును. అందువలన ఇక్కడ భూతసంబంధమయిన జగత్తునందు భూతాధిపతియైన పరమేశ్వరునియొక్క జ్ఞానమును శక్తియు మంగళభావమును ఆశ్చర్యమహిమయు ప్రకాశించుచున్నయది. ఆ వీటినిచూచి ఆ ఈశ్వరునిగూర్చి శ్రద్ధయు భక్తియు వృద్ధి పొందింపవలయును. మఱియు నందఱికిని కళ్యాణకరమైన కార్యమును అనుష్ఠించుటయందు విస్తారమైన సామర్థ్యము కలుగును. ఈ ప్రకారమాత్మవిద్యను నేర్చుకొనవలయును. ఈయాత్మ ఆసత్యసుందర మంగళపురుషునియొక్క సాదృశ్యమును ధరించుచున్నది. ఆత్మస్వరూపము తెలియఁబడుచుండగా ఆపరమేశ్వరునియొక్క అదృశ్య అనిర్వచనీయ అచింత్య అనంతరూపముయొక్క ఆభాసము (ప్రకాశము) పొందఁబడుచున్నది. మఱియును స్వీయమైన జీవనోద్దేశ్య సాధనమందు ప్రచురమైన యుపాయము తెలిసికొనఁబడుచున్నది. ఈప్రకారమీ రెండువిద్యలచేతనున్న సర్వవిద్యలకు స్థానమయిన బ్రహ్మవిద్యనుపొంది బ్రహ్మమును కలవాఁడగును. మఱియును ఆపరమేశ్వరునియొక్క ప్రియకార్యమును అనుష్ఠించుటచేత ఐహికాముష్మిక మంగళములనుపొంది కృతకృత్యుఁడగును.

మూ॥ మౌనాన్న సమునిర్భవతి నారణ్యవసనాన్మునిః। స్వలక్షణన్తు యో వేద స మునిః శ్రేష్ఠ ఉచ్యతే. ॥౨౯॥

ప॥ మౌనాత్-న-సః-మునిః-భవతి-న-అరణ్యవసనాత్ - మునిః-స్వలక్షణమ్ - తు - యః - వేద - సః - మునిః - శ్రేష్ఠ - ఉచ్యతే.

ప్ర॥ సః=అతఁడు (మానవుడు), మౌనాత్=మాట్లాడకుండుటవలన, మునిః=ఋషి, నభవతి=కానేరడు, అరణ్యవసనాత్ = అడవియందు వాసముచేయుటవలన, నమునిః=ఋషికాఁడు, యః = ఎవ్వఁడు, స్వలక్షణంతు =

ఆత్మస్వరూపమునైతే, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = వాఁడు, శ్రేష్ఠః = శ్రేష్ఠుఁడగు, మునిః = మననశీలుఁడుగా, ఉచ్యతే=చెప్పఁబడుచున్నాఁడు.

దం॥ మౌనియైయుండుటవలన ఋషికాఁడు. అరణ్యవాసమువలన ఋషికాఁడు. ఎవఁడు ఆత్మస్వరూపమును తెలిసికొనుచున్నాఁడో వాఁడు శ్రేష్ఠమైన మననశీలుఁడని చెప్పఁబడుచున్నాఁడు.

తా॥ అడవియందుండుటయున్ను మాట్లాడుటను వదలుటయున్ను మునియొక్క లక్షణముకాదు. నిశ్చలుఁడై స్వకీయమైన విషయమును ఆలోచింపవలయును. అది ఎట్లంటేని:—నేనెవఁడను? ఈశరీరముతో నాకేమిసంబంధము? ఏస్థానమునుండివచ్చితిని? ఎవఁడునన్ను తీసికొనివచ్చెను? ఎవనికొఱకు నేనిక్కడనుంచున్నాను? ఎక్కడికి వెళ్లుచున్నాను? ఒకప్పుడు సుఖమున్నుమఱియొకప్పుడు దుఃఖమున్న ఒకప్పుడు సంపదయునుమఱియొకప్పుడు విపత్తును, ఒకప్పుడు సంతోషమును మఱియొకప్పుడు ఏడ్పున్న, నాయందేల ఉంచున్నవి? ఆవీటియొక్క యుద్దేశ్యమేమి? ఈశరీరమున్న ఈయింద్రియ సముదాయమున్న ఈప్రవర్తనయున్న ఈవాసనయున్న ఏనాకొఱకు ఇయ్యఁబడెను? నాలుగుదిక్కులయందును సుఖమును గూర్చునట్టి విసిద్ధములై యున్నవి. చిరంతనములయినవి ఎట్టుగా తృప్తినిచేయవు? సమస్తకోరికలను భేదించి యేది అమృతత్వముపొందు కోరికవలన పుట్టినది యగుచున్నదో అది ఎక్కడ పరిపూర్ణమైనదికాఁగలదు? ఎవఁడు ప్రకృతమందుఁ జెప్పఁబడిన మునియో వాఁడు ఆత్మనుపొంది ఈసమస్తమును మననమందు పొందెడు. మఱియు నీశ్వరానుగ్రహమువలన ఏచూపును పొందునో దానిచేత తానుపొందఁదగిన మార్గమును చూచుచున్నవాఁడై తృప్తిపొందిన వాఁడగుచున్నాఁడు.

మూ॥ నాత్మానమవమన్యేత పూర్వాభిరసమృద్ధిభిః। ఆమృత్యోః శ్రియమన్విచ్ఛేన్నైనాం మన్యేత దుర్లభామ్. ॥౩౦॥

ప॥ న - ఆత్మానం - అవమన్యేత - పూర్వాభిః - అసమృద్ధిభిః - ఆమృత్యోః - శ్రియం - అన్విచ్ఛేత్ - న - ఏనాం - మన్యేత - దుర్లభాం.

ప్ర॥ పూర్వాభిః=పూర్వకాలమందైన, అసమృద్ధిభిః = అసంపత్తుల

చేత, ఆత్మానం=ఆత్మను, నావమన్యేత = తక్కువగాఁదలపవలదు. ఆమృత్యోః=మరణపర్యంతము, శ్రియం అన్విచ్ఛేత్=సంపత్తునిమిత్తమైకోరవలెను. ఏనాం=ఈసంపత్తును, దుర్లభాం=దుర్లభమైనదిగా,నావమన్యేత=తలంపవద్దు.

దం॥ పూర్వకాలమందైన అసంపత్తులచేత ఆత్మను తక్కువగాఁదంలపవద్దు. సంపత్తునిమిత్తమై మరణపర్యంతము కోరవలయును. సంపత్తు దుర్లభమని తలంపవద్దు.

తా॥ త్రిభువన పాలకుడైన పరమేశ్వరుఁడు మనుష్యులకొఱకు ఆశ్చర్యశక్తినిచ్చి జీవనముయొక్క స్థితికొఱకు యథేష్టమైన యుపాయమునుచేసెను. గనుక పూర్వమందు రక్షింపఁబడిన పూర్వోపార్జితమైన ధనాదికములేదని విచారించి తన్ను దౌర్భాగ్యునిగా తలవఁగూడదు. మఱియును గడిచిపోయినదివలెనే తిరిగిపుట్టుట దుర్ఘటమను బుద్ధిచేత ప్రయత్నములేనివాడు కాఁగూడదు. దారిద్ర్యదుఃఖమునందు పడినవాడైనను తన్ను అవమానాస్పదునిగాఁ దలంపఁగూడదు. న్యాయమార్గమునందున్నవాడై కష్టము చేయవలయును. తన్ను బ్రతికియున్నంతకాలము ధనోపార్జనాధికారినిగాఁ దెలిసికొనవలయును. భూమిలోనుండి దారిద్ర్యదుఃఖమును దూరముగాఁ జేయుట ఆనందరూపుడైన పరమేశ్వరునికి ప్రియకార్యమే అని నిశ్చయింపవలయును.

మూ॥ సర్వంపరవశందుఃఖం సర్వమాత్మవశంసుఖం । ఏతద్వి
ద్యాత్సమాసేన లక్షణంసుఖదుఃఖయోః. ॥౩౧॥

ప॥ సర్వం - పరవశం - దుఃఖం - సర్వం - ఆత్మవశం - సుఖం - ఏతత్ - విద్యాత్ - సమాసేన - లక్షణం - సుఖదుఃఖయోః.

ప్ర॥ పరవశం=పరాధీనమైన, సర్వం=సమస్తము, దుఃఖం=దుఃఖహేతువైనది. ఆత్మవశం=తన అధీనమైన, సర్వం=సమస్తమును, సుఖం=సుఖహేతువైనది. ఏతత్=ఇది, సమాసేన=సంక్షేపముగా,సుఖదుఃఖయోః=సుఖదుఃఖములయొక్క, లక్షణం=లక్షణముగా, విద్యాత్ = తెలిసికొనవలయును.

దం॥ పరాధీనమైన సమస్తము దుఃఖహేతువైనది. తన అధీనమైన సమస్తమును సుఖహేతువైనది. ఇది సంక్షేపముగా సుఖదుఃఖములయొక్క లక్షణముగాఁ దెలిసికొనవలయును.

తా॥ ఈశ్వరునిదయచేత మనుష్యులకొఱకు ఏశక్తులను ఇచ్చెనో మనుష్యులు ఆశక్తులను అవలంబించి అంతరింద్రియ బాహ్యేంద్రియాదులను స్వాధీన పఱచుకొనవలయును. ఆత్మచింతను ఆత్మనిశ్చలమును అభ్యసింపవలయును. శక్తికొలది తనకార్యమును తానే చేసికొనవలయును. బంధువులయొక్క పరామర్శను ప్రయత్నమువలన గ్రహింపవలయును. హితాహితములను వివేచించుటయందు తాము మిక్కిలి ఆసక్తులైయుండవలయును. కృతజ్ఞతా బుద్ధితో అన్యులచేతఁ జేయఁబడిన సహాయమును గ్రహింపవలయును. మిక్కిలిగా తాము నిశ్చేష్టులైయుండకూడదు. అపాయముకలుగుచుండగా అన్యులయొక్క కంఠమును పట్టువాడు కాఁగూడదు. మఱియు భిక్షావృత్తినాశ్రయింపఁగూడదు.

మూ॥ నోచ్ఛిన్ద్యాదాత్మనోమూలం పరేషాంచాతితృష్ణయా ।
ఉచ్ఛిన్దన్హ్యాత్మనోమూల మాత్మానంతాంశ్చపీడయేత్ ॥

ప॥ న - ఉచ్ఛిన్ద్యాత్ - ఆత్మనః - మూలం - పరేషాం - చ - అతితృష్ణయా - ఉచ్ఛిన్దన్ - హి - ఆత్మనః - మూలం-ఆత్మానం - తాన్- చ - పీడయేత్. ॥౩౨॥

ప్ర॥ హి=ఏకారణమువలన, ఆత్మనః = తనయొక్కయున్ను, పరేషాంచ=ఇతరులయొక్కయున్ను, మూలం=ధనాదికమును, ఉచ్ఛిన్దన్=నశింపఁజేయుచున్నవాడై, ఆత్మానం=తన్నును, తాంశ్చ=ఆమనుష్యులనును, పీడయేత్=దుఃఖపెట్టునో, (తత్=ఆకారణమువలన) అతి తృష్ణయా=మిక్కిలి ఆశచేత, ఆత్మనః=తనయొక్కయును, పరేషాంచ=ఇతరులయొక్కయును, మూలం=ధనాదికమును, నోచ్ఛిన్ద్యాత్=నశింపఁజేయఁగూడదు.

దం॥ ఏకారణమువలన తనయొక్కయున్ను ఇతరులయొక్కయున్ను ధనాదికమును నశింపఁజేయుచున్నవాడై తన్నును ఆమనుష్యులనును దుఃఖపెట్టునో (ఆకారణమువలన) మిక్కిలి ఆశచేత తనయొక్కయున్ను ఇతరులయొక్కయును ధనాదికమును నశింపఁజేయఁగూడదు.

తా॥ అతి లోభముచేత పరధనమే నశించుచున్నదని దానియందు తనమనస్సును ఉంచుట మంచిదికాదు. గనుక మితమైన ఖర్చును అభ్యసించి అతిలోభమును విడిచిపెట్టవలయును. మితవ్యయముచేత తనయొక్క పరిజన

సమూహముల క్షేమమును చూచుకొనవలయును. కార్పణ్యదోషముతో నెప్పుడును గూడియుండఁగూడదు.

మూ॥ యువైవధర్మశీలస్స్యాత్ అనిత్యంఖలుజీవితం । కోహిజా
నాతికస్యాద్య మృత్యుకాలోభవిష్యతి. ॥౩౩॥

ప॥ యువా - ఏవ - ధర్మశీలః - స్యాత్ - అనిత్యం - ఖలు - జీవితం - కః - హి - జానాతి - కస్య - అద్య - మృత్యుకాలః - భవిష్యతి.

ప్ర॥ యువైవ = యౌవనవయస్కుఁడైనప్పటికిన్ని, ధర్మశీలః=ధర్మశీలుఁడు, స్యాత్=కావలయును. జీవితం=బ్రతుకు, ఖలు = నిశ్చయముగా, అనిత్యం=అనిత్యము. అద్య=నేఁడు, కస్య=ఎవనికి, మృత్యుకాలః=మరణకాలము, భవిష్యతి=కలుగునని, కోహి=ఎవఁడు, జానాతి=ఎఱుఁగును?

దం॥ యవ్వనవంతులైనను ధర్మశీలురుకావలయును. బ్రతుకునిశ్చయముగా అనిత్యము. నేఁడెవరికి మరణకాలము సంభవించునని యెవఁడెఱుఁగును!

తా॥ యవ్వనము సుఖభోగముకొఱకును, వార్ధక్యము ధర్మానుష్ఠానముకొఱకును, అనిచెప్పెడిది అవివేకివాక్యము. అధర్మము, ముసలివానిని, యవ్వనవంతునిని, కలుషముఁగలవారినిఁగాఁ జేయుచున్నది. యవ్వనమునందు కొంచెమైనను శుభాశుభఫలము అభ్యసింపఁబడినది యగునేని అదితఱుచుగ బహుకాల మనుభవించుటకొఱ కుపయోగించును. యవ్వనమునందే పాపసంచాళ, తీవ్రవేగముచేత, మనుష్యుని ఆక్రమించుచున్నది. మృత్యువు వయోవంతునిని భూలోకమునందుండి తొలగించుచున్నది. దీనిని మఱువ గూడదు. గనుక యవ్వన కాలమునుండి యే ఈశ్వరుని శరణుజొచ్చినవాఁడై యుం డవలయును. సదాచరణమును అభ్యసింపవలయును. పాపనివృత్తుఁడై యుండుటకొఱకు యత్నశీలుఁడు కావలయును. అయోగ్యులయొక్కయు, కుత్సితులయొక్కయు, సహవాసమును విడిచిపెట్టి, సాధువులయొక్క సాంగత్యమును పొందవలయును. మఱియును వాఁడు కఠినముతో ప్రతిదినమును తన్ను తాను పరీక్షించుకొనవలయును.

మూ॥ సువృత్తః శీలసమ్పన్నః ప్రసన్నాత్మాత్మవిద్బుధః । ప్రా
ప్యేహలోకే సన్మానం సుగతిం ప్రేత్యగచ్ఛతి. ॥౩౪॥

ప॥ సువృత్తః-శీలసమ్పన్నః-ప్రసన్నాత్మా-ఆత్మవిత్-బుధః - ప్రాప్య-ఇహలోకే - సన్మానం - సుగతిం - ప్రేత్య - గచ్ఛతి.

ప్ర॥ సువృత్తః=మంచి నడవడికఁగలవాఁడును, శీలసమ్పన్నః = సద్గుణసంపన్నుఁడును, ప్రసన్నాత్మా = మంచిచిత్తముఁగలవాఁడును, ఆత్మవిత్=బ్రహ్మజ్ఞాని యున్నైన బుధః=పండితుఁడు, ఇహలోకే=ఈలోకమునందు, సన్మానం=పూజను, ప్రాప్య = పొంది, ప్రేత్య = ఈలోకమును విడిచిపెట్టి, సుగతిం=మంచిగతిని, గచ్ఛతి=పొందుచున్నాఁడు.

దం॥ బుద్ధిమంతుఁడును, సచ్చరిత్రుఁడును, సుగుణసంపన్నుఁడును, మంచిచిత్తముగలవాఁడునైన బ్రహ్మజ్ఞాని, ఇహలోకమునందు గౌరవమునుపొంది యీ లోకమును విడిచిపెట్టియును సద్గతిని చెందును.

తా॥ సదసత్తులను వివేచన చేయుటకొఱకు బుద్ధిని పరిశుద్ధ పఱుపవలయును. పరిశుద్ధపఱుపఁబడిన శుభబుద్ధియొక్క ఆదేశమునకు అనురూపముగా కర్మనుచేసి సచ్చరిత్రుఁడును సుశీలుఁడును కావలయును. సచ్చరిత్రుఁడును, సుశీలుఁడును అయి ప్రసన్నమైన మనస్సును రక్షించుకొనవలయును. మఱియును బ్రహ్మజ్ఞానమునుపొంది బ్రహ్మమందాసక్తిఁగలవాఁడు కావలయును. ఈలోకమునందు సన్మానమును పరలోకమందు సద్గతియును వీనికిముందఱ నుం చున్నవి.

మూ॥ యస్యవాఙ్మనసీస్యాతాం సమ్యక్ప్రణిహితేసదా । తప
స్త్యాగశ్చసత్య ఇశ్చసవైపరమవాప్నుయాత్. ॥౩౫॥

ప॥ యస్య - వాఙ్మనసీ - స్యాతాం - సమ్యక్ - ప్రణిహితే-సదా-తపః - త్యాగః - చ - సత్యం - చ - సః-వై - పరం-అవాప్నుయాత్.

ప్ర॥ యస్య = ఏజనునియొక్క, వాఙ్మనసీ = వాక్కును మనస్సును, సదా=ఎల్లప్పుడు, సమ్యక్ = బాగుగా, ప్రణిహితే = అధికమైన అవధానముతోఁ గూడుకొనినవి, స్యాతాం=అగునో, (తస్య=వానికి), తపః=తపస్సును, త్యాగః=దానమును, సత్యంచ = సత్యమును, (స్యాత్ = అగును). సవై=వాఁడే, పరం=పరమపదమును, అవాప్నుయాత్=పొందుచున్నాఁడు.

దం॥ ఏ జనునియొక్క వాక్కును మనస్సును ఎల్లప్పుడు బాగుగా

అధికమైన అవధానముతోఁ గూడుకొనినవి అగునో (వానికి) తపస్సును, దానమును, సత్యమును అగును. వాఁడే పరమపదమును పొందుచున్నాడు.

తా॥ మనుష్యులు అన్యోన్యము వాక్కును మనస్సును నియమించుకొనక పోవుటచేత అనృతము, ప్రలాపము అనెడిరెండు మహాదోషములయందు పడుచున్నారు. మనస్సు దేనిని తెలిసికొనుచున్నదో వాక్కుచేత దానిని అన్యథాగా చెప్పుట మిథ్యయనఁబడును. ఈప్రకారముగా వాక్కుచేత దేనిని చెప్పుచున్నాడో దానిని మనస్సు అనుసరించునది కాకపోయెనేని అసంబంధ ప్రలాపము జనించుచున్నది. గనుక వాక్కును, మనస్సును, నియమించి, ఈశ్వరునియందు ధ్యాన ధారణాత్మకమైన తపస్సునున్ను, సత్పురుషులకొఱకు దానమున్ను, సత్యవ్యవహారమున్ను, చేయవలయును.

మూ॥ ధర్మనిత్యః ప్రశాన్తాత్మా కార్యయోగవహఃసదా । నాధర్మే కురుతేబుద్ధిం నచపాపే ప్రవర్తతే. ॥౩౬॥

ప॥ ధర్మనిత్యః - ప్రశాన్తాత్మా - కార్యయోగవహః - సదా - న - అధర్మే - కురుతే - బుద్ధిం - న - చ - పాపే - ప్రవర్తతే.

ప్ర॥ ధర్మనిత్యః=ధర్మమునందు మిక్కిలి ఆసక్తుడైన, సదా = ఎల్లప్పుడు, కార్యయోగవహః = కార్యోపాయ తత్పరుడైన, ప్రశాన్తాత్మా = సమాహిత చిత్తముగలజనుడు, బుద్ధిం = బుద్ధిని, అధర్మే= అధర్మమునందు, నకురుతే=చేయడు. పాపేచ=పాపమునందు, నప్రవర్తతే = ప్రవర్తింపఁడు.

దం॥ ధర్మమునందు మిక్కిలి ఆసక్తుడై సదాసత్కార్యోపాయ తత్పరుడై సమాహిత చిత్తముఁగల జనుడు బుద్ధిని అధర్మాలోచనయందు ప్రవేశింపనియ్యఁడు. పాపమునందు బుద్ధిని ప్రవర్తింపఁజేయడు.

తా॥ శాంతచిత్తుడైన జనుడు ధర్మానుగతుడై సత్కర్మానుష్ఠానమునందును, ఆ కర్మోపాయ చింతనమునందును, జాగరూకుడై యుండవలయును. ఎవడు మందుడుగాను సత్కర్మమును చేయనివాడుగాను అగుచున్నాడో వానియొక్క మనస్సు పాపాలోచనయందు ప్రవర్తించును. ఆ కారణమువలన కర్మమును పాపరూపమైనదగును. ఆలస్యము సమస్తమాపణములకునుస్థానము.

మూ॥ ధర్మార్థౌయఃపరిత్యజ్య స్యాదిన్ద్రియవశానుగః । శ్రీప్రాణధనదారేభ్యః క్షిప్రంసపరిహీయతే. ॥౩౭॥

ప॥ ధర్మార్థౌ - యః - పరిత్యజ్య - స్యాత్ - ఇన్ద్రియ వశానుగః - శ్రీప్రాణ ధనదారేభ్యః - క్షిప్రం - సః - పరిహీయతే.

ప్ర॥ యః=ఎవ్వడు, ధర్మార్థౌ=ధర్మార్థములను, పరిత్యజ్య=త్యజించి, ఇన్ద్రియవశానుగః=ఇన్ద్రియాధీనుడు, స్యాత్=అగుచున్నాడో, సః=వాడు, శ్రీప్రాణధనదారేభ్యః=సంపత్తుప్రాణము ధనము భార్యవీటినుండి, క్షిప్రం=శీఘ్రముగానే, పరిహీయతే=విడువఁబడుచున్నాడు.

దం॥ ఎవ్వడు ధర్మార్థములను పరిత్యజించి ఇంద్రియాధీనుడగుచున్నాడో, వాడు శీఘ్రముగానే సంపత్ప్రాణ ధనదారలనుండి విడువఁబడుచున్నాడు.

తా॥ మనుష్యుడు ఈశ్వరారాధనను, సాంసారిక కార్యమును, విడిచి, ఇంద్రియములకు తృప్తికరమైన సంతోషమందు ఆసక్తుడు కాఁగూడదు. విషయసుఖము మనుష్యులకొఱకు సృష్టింపఁబడినది. మనుష్యుడు విషయసుఖములకొఱకైన వాఁడు కాఁడు. మనుష్యునియొక్క జీవనోద్దేశ్యము మిక్కిలిగొప్పది. ఎవడు మూఢత్వాధీనముచేత ఈశ్వరుని తెలిసికొనక ఇంద్రియములకు దాసుడై విషయసుఖముల యందాసక్తుడుగా నుంచున్నాడో వానిని మంగళస్వరూపుడైన పరమేశ్వరుడు జీవింపఁజేయుటకొఱకు తగునటుల శిక్షించుచున్నాడు. వాడు శ్రీప్రాణధనదారలవలన శీఘ్రముగా నాశనమును పొందినవాడగుచున్నాడు.

మూ॥ బన్ధురాత్మాత్మనస్తస్య యేనైవాత్మాత్మనాజితః । సఏవనియతోబన్ధుః సఏవనియతోరిపుః. ॥౩౮॥

ప॥ బన్ధుః - ఆత్మా - ఆత్మనః - తస్య - యేన - ఏవ - ఆత్మా-ఆత్మనా-జితః - సః - ఏవ - నియతః - బన్ధుః - సః - ఏవ - నియతః - రిపుః.

ప్ర॥ యేనఆత్మనా=ఏఆత్మచేత, ఆత్మా=ఆత్మ, జితః=వశపఱుపఁబడుచున్నయదో, తస్యఆత్మనః=ఆయాత్మకు, ఆత్మైవ = ఆత్మయే, బన్ధుః = మిత్రుడు. (ఈ ప్రకారము) సఏవ=వాడే (జీవుడే), నియతబన్ధుః =నియతమైన బంధువు. సఏవ=వాడే (జీవుడే), నియతరిపుః=నియతశత్రువు.

దం॥ ఏ ఆత్మచే ఆత్మవశము చేయఁబడుచున్నదో ఆయాత్మకు ఆత్మయే బన్ధువు. ఈలాగున ఆత్మయే నియతబంధువు. ఆత్మయే నియతశత్రువు.

తా॥ ఆత్మయందు నానావిధములైన ప్రవృత్తులు కలవు. ఆప్రవృత్తులే తనుతమ విషయమునందు ఆత్మను పొందించుటకొఱకు ఆకర్షించుచున్నవి. ఆత్మ ప్రవర్తనములనెడి ప్రవాహములయందు, మునిఁగినదాయెనేని, అప్పుడు, ఆయాత్మయొక్క దుర్దశకుహద్దులేదు. గనుకనే, ఈశ్వరుడు ఆఆత్మకొఱకు కర్తృత్వశక్తినిఇచ్చెను. ఏశక్తిచేత ఆత్మతనయొక్క ప్రవృత్తులను స్వాధీనము చేసికొనినదై కళ్యాణరూపమైన మార్గమునందు ముందుగాపోవునది అగుటకొఱకు యుక్తమగుచున్నదో ఈప్రకారముగానే మనుష్యుడు తన్నుశిక్షింపఁజేసికొనుటకు సమర్థుడు కాకపోయెనేని తానేతనకు అయిష్టమును ఎట్లుచేసికొనునో అట్లుఇతరుడును చేయుటకొఱకు సమర్థుడు కాడు. మఱియును తానేతనకు అధిపతియై ఎట్లుతనకు హితమును సాధించుకొనునో అట్లుఅన్యుడెవడును ఏమాత్రముపకారమును చేయుటకును సమర్థుడు కాడు. గనుక ఆత్మయొక్కశాసనమునందు ఆత్మనురక్షించుకొని ఆత్మకు మంగళమును చేసికొనుచు ఆత్మతో సుహృదత్వమును సంపాదించుకొనవలయును. ఆత్మయే ఆత్మకుశత్రువు కాఁగూడదు. ఆత్మయే ఆత్మకుప్రభువై నటించవలయును. మంగళమార్గమునందు బలాత్కారముగా ఆత్మను చరింపఁజేయవలయును. ఒకానొక అంతరకశత్రుడు ప్రబలుఁడాయెనేని ఆమంగళమార్గమునకు విఘ్నమును కలుగఁజేయును. బలముతో శత్రువును అతిక్రమింపవలయును. ఆత్మశాసనమందు అలస్యమున్ను ఉదాసీనతయున్ను చేసి ఆత్మను స్వేచ్ఛగా నటించునట్లు చేయుట ఎప్పుడును మంచిదికాదు. సమస్తాంతఃకరణముల చేతను ఈశ్వరుని అనుసరించి పొందినవాడై ప్రవర్తించుచునే ఆత్మతో సుహృదత్వము ప్రాప్తమైనదిగా తలంచవలయును.

మూ॥ ప్రాప్యచాప్యుత్తమంజన్మ లబ్ధ్వాచేన్ద్రియసౌష్ఠవం । న
వేత్త్యాత్మహితంయస్తు సభవేదాత్మఘాతకః. ॥౩౯॥

ప॥ ప్రాప్య - చ - అపి - ఉత్తమం - జన్మ - లబ్ధ్వా - చ - ఇన్ద్రియసౌష్ఠవం - న - వేత్తి - ఆత్మహితం - యః - తు - సః - భవేత్ - ఆత్మఘాతకః.

ప్ర॥ యస్తు=ఎవ్వడైతే, ఉత్తమంజన్మ=శ్రేష్ఠమైన మానవజన్మమును, ప్రాప్యచాపి=పొందియును, ఇన్ద్రియసౌష్ఠవం=ఇంద్రియములయొక్క మంచి స్థితిని, లబ్ధ్వాచ=పొందియును, ఆత్మహితం=తనకు హితమైనకార్యమును, నవేత్తి=తెలిసికొనడో, సః=వాడు, ఆత్మఘాతకః=ఆత్మను హింసచేయువాడు, భవేత్=అగును.

దం॥ శ్రేష్ఠమైన మానవజన్మమెత్తియును, ఇంద్రియ సౌష్ఠవమునుపొందియును, తనకు హితమైనకార్యమును ఎవ్వడు తెలిసికొనలేడో వాడు ఆత్మఘాతకుడగును.

తా॥ ఎప్పుడును ఆత్మకుహితమునే చింతించవలయును. ఎట్లు ఆత్మకు జ్ఞానమును ధర్మోన్నతియు కాఁగలదు? ఎట్లు ఆత్మకు ఈశ్వరప్రేమయు పవిత్రతయు వృద్ధిపొందఁగలదు? ఎట్లు ఆత్మ ఈశ్వరునితోఁగలిసికొని మోక్షమునుపొందుటకొఱకు సమర్థమగును? వీనికియుపాయములను అనుసంధానముచేయవలయును. అనంతమైన జీవనముఁగలఆత్మకు పరిమితిలేని విస్తారతనుస్మరించి ఆయీశ్వరునియందు మాత్సర్యభావమును హరించవలయును. క్షుద్రత్వమునందును మలినత్వమునందును ఆసక్తిని విడువవలయును. ఏది కొంచెమైనను, ఆత్మకు అనంతకాలము హితకరమయ్యెడుకొఱకు, యుక్తమగునో, దానినే గ్రహింపవలయును. పాపము చేయఁబడెనేని ఆత్మకు అనిష్టము చేయఁబడినదగును. గనుక తానుతనకు అయిష్టమునుచేయుచు తన్నునాశనము చేసికొనఁగూడదు. ఇటువంటి యుత్కృష్టమైన మానవజన్మమును పాపాచరణముచేత మాలిన్యము కలదానినిగాఁ జేయఁగూడదు.

మూ॥ పూర్వేవయసితత్కుర్యాత్ యేనవృద్ధఃసుఖంవసేత్ ।
యావజ్జీవేనతత్కుర్యాత్ యేనాముత్రసుఖంవసేత్.

ప॥ పూర్వే - వయసి - తత్ - కుర్యాత్ - యేన - వృద్ధః - సుఖం - వసేత్ - యావత్ - జీవేన - తత్ - కుర్యాత్ - యేన - అముత్ర - సుఖం - వసేత్. ॥౪౦॥

ప్ర॥ యేన=ఏకర్మచేతను, వృద్ధస్సన్=ముసలివాడై, సుఖం=సుఖము, (యథా=ఏప్రకారము, స్యాత్=అగునో, తథా=ఆప్రకారము),

వసేత్ = ఉండవలయును. తత్ = ఆకర్మ, పూర్వేవయసి = పూర్వవయసునందు, కుర్యాత్ = చేయవలయును. యేన = దేనిచేత, అముత్ర = పరలోకమునందు, సుఖం = సుఖముగా, వసేత్ = ఉండునో, తత్ = అది, యావజ్జీవేన = జీవితకాలమంతటిచేతను, కుర్యాత్ = చేయవలయును.

దం॥ ఏకర్మచేత ముసలివాడై సుఖము ఏప్రకారము ఆగునో ఆప్రకారము ఉండవలయును. ఆకర్మను పూర్వవయసునందు చేయవలయును. దేనిచేత పరలోకమునందు సుఖముగా ఉండునో అది జీవితకాల మంతటిచేతను చేయవలయును.

తా॥ వర్తమాన సుఖమునందే మూఢుఁడును మత్తుఁడును అయి కలుగఁబోయెడి చింతను విడువఁగూడదు. ఏసుఖమిప్పుడు మిక్కిలి భోగ్యమైనదో దాని ననుసరించుటచేత బహుకాలముండెడి మంగళమును నిందింపఁగూడదు. ఆటను, ఉత్సాహమును, అవలంబించి బాల్యమును యవ్వనమును గడుపఁగూడదు. ధర్మశిక్షయు జ్ఞానశిక్షయు పరిశ్రమాభ్యాసము మొదలైన ఈకార్యజాతమును బాల్య యౌవనములయందలి ప్రయత్నముచేత అనుష్ఠించవలయును. అట్లనుష్ఠింపఁడేని వార్ధక్యము దుఃఖమునకును విరక్తికిని ఆధారమగును. క్షణస్థాయియైన సుఖముకొఱకు ప్రథమవయసును గడపెనేని అప్పుడు ఇది చింతకొఱకు అగుచున్నది. ఎప్పుడు వార్ధక్యము సంప్రాప్తమగుచున్నదో, ఎప్పుడు ఈశరీరము దుర్బలమును పొందుచున్నదో, ఎప్పుడీ ఇంద్రియములు జీర్ణమును పొందుచున్నవో, అప్పుడు శాంతికిని, భయములేక పోవుటకును, ఏఆశంకయును ఉండదు. ఇప్పుడిది ఆలోచింపుము. పార్థివసౌఖ్యము శ్రేయస్సని విచారించి నిర్విచారచిత్తముచేత జీవితకాలమంతయు దానిసేవయందే ఆసక్తుఁడవై యుండినయెడల, జ్ఞానమును, ధర్మమును, పవిత్రతను, వృద్ధిఁబొందించుటకు సమర్థుఁడవు కానియెడల, ఎప్పుడు ఈభూమిని విడిచి ఇటువంటి స్థలమునకు రాఁగలవో, ఏస్థలమునకు పృథివీసంబంధమైన ఏవస్తువునున్ను కూడా తెచ్చుటకొఱకు సమర్థుఁడవు కావో, అప్పుడు, ఏబంధము కలుగును? ఏకారణమువలన అక్కడ ఏది అవశ్యకమైనదో అదియేవియును నీసామీప్యమున లేదు.

మూ॥ నాభినన్దేత మరణం నాభినన్దేత జీవితం। కాలమేవ ప్రతీక్షేత నిర్దేశం భృతకో యథా. ॥౪౧॥

ప॥ న - అభినన్దేత - మరణం - న - అభినన్దేత - జీవితం - కాలం - ఏవ. ప్రతీక్షేత - నిర్దేశం - భృతకః - యథా.

ప్ర॥ మరణం = మరణమును, నాభినన్దేత = కోరకూడదు, జీవితం = జీవించియుండుటను, నాభినన్దేత = కోరకూడదు. నిర్దేశం = కూలినిగూర్చి, భృతకః = కూలివాడు, యథా = ఏప్రకారమో, (తథా=ఆప్రకారము,) కాలమేవ = కాలమునే, ప్రతీక్షేత = నిరీక్షించవలయును.

దం॥ మరణమును కోరఁగూడదు. జీవించియుండుటను కోరఁగూడదు. కూలినిగూర్చి కూలివాడు ఏప్రకారమో ఆప్రకారము కాలమునే నిరీక్షించవలయును.

తా॥ తనయొక్క అనిత్యమైన జీవనమును మఱచి పృథివీసంబంధమైన విషయమునందు మూఢుడై యుండఁగూడదు. మఱియును పరలోకమునందు మిక్కిలిగా నుంచఁబడిన మనస్సుఁగలవాడై ఇహసంబంధమైన జీవనమును ఉపేక్షించవలయును. ఈశ్వరుడు మనసమస్తజీవనమునకు ప్రభువు. ఆయీశ్వరుడు ఎంతమట్టుకు మనలనీలోకమున రక్షించుచున్నాడో అంతమట్టుకు సంతోషమును ఆయనఆజ్ఞను పొందుచున్నాము. ఆయీశ్వరుడెప్పుడు లోకాంతరమును పొందించుటకొఱకు మృత్యువును ప్రేరణ చేయుచున్నాడో అప్పుడు దుఃఖములేనివారలమై ఆయాజ్ఞచేతను సంతుష్టులము కాఁగలము. మనయొక్క ఆశను భూలోకమందు చేర్పఁబడినదిగాఁ జేయఁగూడదు. ద్యులోకమునందును చేర్పఁబడినదిగాఁ జేయఁగూడదు. పరమేశ్వరునియందే స్థాపించవలయును.

పఞ్చమోధ్యాయము.

మూ॥ సంతోషంపరమాస్థాయ సుఖార్థీసంయతోభవేత్ । సన్తోషమూలంహిసుఖం దుఃఖమూలంవిపర్యయః. ॥౪౨॥

ప॥ సంతోషం - పరం - ఆస్థాయ - సుఖార్థీ - సంయతః - భవేత్ - సంతోషమూలం - హి - సుఖం - దుఃఖమూలం - విపర్యయః.

ప్ర॥ సుఖార్థీ = సౌఖ్యమును గోరెడివాఁడు, పరం = శ్రేష్ఠమైన, సంతోషం = సంతోషమును, ఆస్థాయ = అవలంబించి, సంయతః=జితేంద్రియుఁడు, భవేత్ = కావలయును. హి = ఏకారణమువలన, సుఖం = సుఖము, సంతోషమూలం = సంతోషమునకు కారణమైనదో, విపర్యయః = సంతోషములేకపోవుట, దుఃఖమూలం = దుఃఖమునకు కారణమైనదో.

భా॥ సౌఖ్యమును గోరెడివాఁడు శ్రేష్ఠమైన సంతోషమునవలంబించి జితేంద్రియుఁడు కావలయును. ఏకారణమువలన సుఖము సంతోషమునకు కారణమైనదో; సంతోషము లేకపోవుట దుఃఖమునకు కారణమైనదో.

తా॥ ఎవఁడు ఏప్రకారము యోగ్యుఁడో ఈశ్వరుఁడు ఆయోగ్యతానుసారముగానే వానికిసుఖమును ఇచ్చుచున్నాఁడు. గనుక తనయోగ్యత కనురూపమైన సుఖమునుపొంది మిక్కిలి తృప్తుఁడుకావలయును. ఎవఁడుయోగ్యతకు అధికమైనసుఖమును కోరుచున్నాఁడో అదియే దురాశయని చెప్పఁబడుచున్నది. దురాశకుస్వాధీనుఁడై అసంతుష్టుఁడు కాఁగూడదు. మఱియొకవిధముగ నేదికోరఁబడుచున్నయదో దానివలన అనర్థమును అతికష్టమును పొందఁబడును. సంప్రాప్తమైన సుఖానుభవమున్ను పొందఁబడదు. గనుక సుఖమునుఇచ్చిన పరమేశ్వరుఁడు, ఎప్పుడు, నీకుసాధ్యమైన వ్యాపారమునకుతగిన ఏసుఖమును ఇచ్చుచున్నాఁడో, దానినే కృతజ్ఞతఁగల చిత్తముతో గ్రహించి సంతుష్టుఁడవు కావలయును. ధనముకొఱకును మానముకొఱకును పదార్థముకొఱకును మఱ్యాదకొఱకును దేనికొఱకును దురాశ కూడదు.

మూ॥ అసంతోషపరా మూఢాః సంతోషం యాంతి పండితాః।
అంతో నాస్తి పిపాసాయాః సన్తోషః పరమం సుఖమ్. ॥౪౩॥

ప॥ అసన్తోషపరాః - మూఢాః - సంతోషం - యాన్తి - పండితాః - అన్తః - న - అస్తి - పిపాసాయాః - సంతోషః - పరమం - సుఖమ్.

ప్ర॥ అసంతోషపరాః = అసంతోషపరులు, మూఢాః = మూఢులు, పండితాః = ఎఱుకఁగల్గువారలు, సంతోషం = సంతోషమును, యాంతి = పొందెదరు. పిపాసాయాః= (విషయేచ్ఛయనెడి) దప్పికి, అంతః=అంతము, నాస్తి = లేదు. సంతోషం = సంతోషము, పరమంసుఖం = శ్రేష్ఠమైన సుఖము.

భా॥ అసంతోషపరులు మూఢులు. పండితులు సంతోషమును పొందుచున్నారు. విషయములయందిచ్ఛయనెడిదప్పికి అంతములేదు. సంతోషము పరమసుఖము.

తా॥ ఏఏప్రకారము విషయములను అనుభవించుచున్నాఁడో ఆయాప్రకారము విషయములయందలి ఆశవృద్ధిఁబొందుచున్నయది. ఒకవిషయము హస్తగతమగుచుండగా మనస్సుతిరిగినదై, మఱియొకవిషయమునకు పరుగెత్తినదగుచున్నది. మఱియొకదానిని పొందుచుండగా, మరల, మఱియొకదానిని పొందుటకొఱకు, చలనముకలది యగుచున్నది. పండితులు ఇట్టివిషయతృష్ణకు ప్రతికృతిని తెలిసికొని, సంతోషము నవలంబించి సుఖముఁగలవారలగుచున్నారు. మఱియును ప్రకృతమైన తృప్తిస్థానము సంసారాతీతమైనదని తెలిసికొని సంసారాసక్తిని విడుచుచున్నారు. స్థూలమును చూచెడువారలు దానిని తెలిసికొనక పోవుటచేత బాహ్యాడంబరమునే సుఖకారణమని నిశ్చయించి యెక్కడనెంతమట్టుకుఅధికమైన బాహ్యవిషయములను చూచెదరో అక్కడ అంతమట్టుకు అధికసుఖముకలదని తలంచుచున్నారు. వారు శ్రేష్ఠమైన దీనినిగుర్తెఱుఁగరు. ఏకారణమువలన బాహ్యవిషయములయొక్క న్యూనాతిరేకమునందు సుఖదుఃఖభోగపరిమాణము అంతటను సమానమో ఆకారణమువలననే వారు సుఖరత్నముయొక్క స్వచ్ఛమణిస్వరూపమైన సంతోషమును పొందుటకొఱకు అసమర్థులై యెల్లప్పుడు సుఖములేనివారై యుంచున్నారు. గనుక విషయతృష్ణను జయించి సంతోషముతోనుండుటను అభ్యసింపవలయును.

మూ॥ సుఖం దుఃఖం హి పురుషః పర్యాయేణోపసేవతే। సుఖమాపతితం సేవేత్ దుఃఖమాపతితం వహేత్. ॥౪౪॥

ప॥ సుఖదుఃఖం - హి - పురుషః - పర్యాయేణ - ఉపసేవతే - సుఖం - ఆపతితం - సేవేత్ - దుఃఖం - ఆపతితం - వహేత్.

ప్ర॥ హి = ఏకారణమువలన, పురుషః = పురుషుఁడు, సుఖదుఃఖం = సుఖదుఃఖములను, పర్యాయేణ = ఒకటివెంబడి నొకటిగా, ఉపసేవతే = అనుభవించుచున్నాఁడో, (తస్మాత్ = ఆకారణమువలన), ఆపతితం = వచ్చినటువంటి, సుఖం = సుఖమును, సేవేత్ = అనుభవించవలయును. ఆపతితం = పొందఁబడిన, దుఃఖం = దుఃఖమును, వహేత్ = వహించవలయును.

దం॥ ఏ కారణమువలన మనుష్యుడు సుఖములను ఒకటి వెంబడి నొకటి ననుభవించుచున్నాడో ఆ కారణమువలన వచ్చిన సుఖమును అనుభవించవలయును. పొందఁబడిన దుఃఖమును వహించవలయును.

తా॥ మంగళస్వరూపుడైన ఈశ్వరుడు మనకెల్లప్పుడు శుభములను కలుగఁజేయుచున్నాడు. ఏయుపాయముచేత మనకు మంగళము ప్రాప్తమగునో ఆయుపాయమునే అతడుచేయుచున్నాడు. ఎప్పుడుమనము ఆయీశ్వరసంబంధమగు మంగళరూపమైన మార్గమునందు పోవుచున్నామో అప్పుడు అతడుమనకొఱకు సుఖమును, ఆత్మప్రసాదమును, బ్రహ్మానందమును, మందరనుండు దానినిగానొనర్చి ఇచ్చుచున్నాడు. ఎప్పుడైతే ఆయనసంబంధమైన మంగళరూపమైన ఆజ్ఞనుగ్రహించక, కుత్సితమార్గమునందు పాదమునుకుంచుచున్నామో, అప్పుడు, అతడుతిరుగా మనలను సన్మార్గమును పొందించుటకొఱకు, సుఖసంపత్తినుండి వియోగమును పొందించుచున్నాడు. అప్పుడు మనము దుఃఖమును, ఆయాసమును, అనుభవించి, జ్ఞానమును పొందుచున్నాము. సుఖము, దుఃఖము, ఈరెండును ఆయీశ్వర మంగళాభిప్రాయసాధనముకొఱకు క్రమముగా తిరుగుచున్నవి. దుర్బలుడైన మనుష్యునకు ఈరెండే అనుభవింపఁదగినవి. గనుక సుఖము సంప్రాప్తమైనప్పుడు కృతజ్ఞతఁగలచిత్తముతో అతనియనుగ్రహమని దానిననుభవింపవలయును. మఱియును దుఃఖము సంప్రాప్తమైనప్పుడు అదియును మంగళముకొఱకు వచ్చినదని శాంతచిత్తములో సహింపవలయును. ఎల్లప్పుడును ఆకళ్యాణమయునియొక్క ఆజ్ఞ ననుసరింప వలయును.

మూ॥ ననిత్యం లభతేదుఃఖం ననిత్యం లభతేసుఖం। శరీరమే
వాయతనం దుఃఖస్యచ సుఖస్యచ. ॥౪౫॥

ప॥ న - నిత్యం - లభతే - దుఃఖం - న - నిత్యం - లభతే-సుఖం-శరీరం - ఏవ - ఆయతనం - దుఃఖస్య - చ - సుఖస్య - చ.

ప్ర॥ నిత్యం = సదా, దుఃఖం - దుఃఖము, నలభతే = పొందడములేదు. నిత్యం=సర్వదా, సుఖం=సుఖము, నలభతే = పొందఁబడుటలేదు. శరీరమేవ = శరీరమే, దుఃఖస్యచ = దుఃఖమునకును, సుఖస్యచ=సుఖమునకును, ఆయతనం = ఆశ్రయము.

దం॥ సదాదుఃఖము పొందడములేదు. సదాసుఖము పొందడములేదు. శరీరమే సుఖదుఃఖములకు ఆశ్రయము.

తా॥ సుఖము చిరకాలముండునదికాదు. దుఃఖమున్ను చిరకాలముండునదికాదు. ఒకటియైన మంగళమే చిరకాలమ్ముండునది. ఎప్పుడు సుఖసంపత్తులచేత మనకుమంగళము కాఁదగినదో అప్పుడు అపరమేశ్వరుడు దానిని ప్రేరణచేయుచున్నాడు. ఎప్పుడు దుఃఖవిపత్తులచేత మనకుమంగళము కాఁదగినదో అప్పుడు అపరమేశ్వరుడు దానిని ప్రేరణచేయుచున్నాడు. సుఖదుఃఖములురెండే అపూర్ణ ప్రకృతిమనుష్యుని మంగళరాజ్యమునకు సన్నిహితునిగాఁజేయుచున్నవి. గనుక సుఖము దుఃఖము అపేక్షింపక ఏమాత్రమైనను మంగళమునే లక్ష్యముచేసికొని యిక్కడ ప్రవర్తించవలయును. ఒకానొకప్పుడును అపరమేశ్వర సంబంధమైన మంగళాభిప్రాయ సంపాదనముకొఱకు స్వేచ్ఛచేతనే సుఖసంపత్తును ముఖ్యముగా విడువఁదగినది. దుఃఖము విపత్తు ముఖ్యముగా ఆలింగనము చేసికొనఁదగినవి. అప్పుడు దుఃఖవిపత్తులే మనకు పరమసంపదలు.

మూ॥ సుఖం వాయది వాదుఃఖం ప్రియంవా యదివాప్రియం।
ప్రాప్తం ప్రాప్తముపాసీత హృదయేనాపరాజితా॥౪౬॥

ప॥ సుఖం - వా - యది - వా - దుఃఖం - ప్రియం - వా - యది- వా - అప్రియం - ప్రాప్తం - ప్రాప్తం - ఉపాసీత-హృదయేన-అపరాజితా.

ప్ర॥ సుఖంవాయది=సుఖమైనను, దుఃఖంవాయది= దుఃఖమైనను, ప్రియంవాయది=ప్రియమైనను, అప్రియంవాయది=ప్రియములేనిదైనను, ప్రాప్తంప్రాప్తం = మిక్కిలి పొందఁబడినదానిని, (తత్సర్వం = ఆ సమస్తమును), అపరాజితా = తిరస్కరింపఁబడని, హృదయేన = మనసుచేత, ఉపాసీత = అనుభవింపవలయును.

దం॥ సుఖముకలిగినను దుఃఖముకలిగినను ప్రియముకలిగినను అప్రియముకలిగినను ఘటించెడువాటిని అపరాజితచిత్తములో అనుభవింపవలయును.

తా॥ ఘటింపఁబడువాటిలో సుఖమే కలుగునుగాక! దుఃఖమే కలుగునుగాక! ప్రియమే కలుగునుగాక! అప్రియమే కలుగునుగాక! ఏప్రకా

రము గానును దానియందు మనస్సు అతిప్రయత్నముచేతనున్న తిరస్కరింపఁబడినది కాఁ గూడదని యెల్లప్పుడును దీనినే లక్ష్యమునందుంచవలయును. హృదయము తిరస్కరింపఁబడెనని చేయఁదగిన దేమున్నది ? మూఢుడు అవస్థయనెడు ప్రవాహమునందు మునిఁగినవాఁడై నానావిధమైన అనిష్టమునున్న అనుభవించును. అందువలన ఈశ్వరునియొక్క మంగళస్వరూపమునందు శ్రద్ధతో ఏకాంతమైన నిశ్చలత్వమును కలుగఁజేసికొని సుఖమును దుఃఖమును సంపదను విపత్తును పరాజయము పొందించవలయును. సర్వదర్శియును సర్వశక్తుడును పూర్ణుఁడును మంగళస్వరూపుడును అగు పరమేశ్వరుడు జీవితమునందును జాగ్రతయందును మనకు సమీపించియుండువాడని నిశ్చయమును తెలిసికొనవలయును. విస్తారమైన సుఖసంపత్తిఁగల సమయమునందును ఆ పరమేశ్వరుని మఱువఁగూడదు. భయంకరమైన విపత్తు తటస్థించిన సమయమునందును ఆ పరమేశ్వరుని మఱువఁగూడదు. సుఖదుఃఖ సంపద్విపత్తులన్నిటిలోపలను ఆ పరమేశ్వరుడు అంతర్యుఁడై ప్రకాశించుచున్నాఁడని తెలిసికొనవలయును. ఆ యీసమస్తమును వేఱుపఱచి పరమేశ్వరుని చూచుటకొఱకు అభ్యాసము చేయవలయును. ఇట్లాయెనేని హృదయమును పరాజయము పొందించుటకొఱకు ఎవఁడును సమర్థుడు కాఁడు.

మూ॥ ప్రియేనాతిభృశంహృష్యే దప్రియేనచసంజ్వరేత్। నము
హ్యేదర్థకృచ్ఛ్రేషు నచధర్మంపరిత్యజేత్. ॥౪౭॥

ప॥ ప్రియే - న - అతిభృశం - హృష్యేత్ - అప్రియే - న - చ - సంజ్వరేత్ - న - ముహ్యేత్ - అర్థకృచ్ఛ్రేషు - న - చ - ధర్మం - పరిత్యజేత్.

ప్ర॥ ప్రియే=ప్రియకార్యలాభమునందు, అతిభృశం = విశేషముగా, నహృష్యేత్ = సంతోషింపఁగూడదు. అప్రియేచ=ప్రియములేని కార్యలాభమునందు, నసంజ్వరేత్=వ్యసనపడఁగూడదు. అర్థకృచ్ఛ్రేషు=ద్రవ్యాభావ కష్టములయందు, నముహ్యేత్=కలతఁజెందఁగూడదు. ధర్మంచ=ధర్మమును, నపరిత్యజేత్=విడువఁగూడదు.

తా॥ ప్రియకార్యలాభమునందు విశేషముగా సంతోషింపఁగూడదు. ప్రియములేని కార్యఘటనయందును వ్యసనముఁజెందఁగూడదు. ద్రవ్యాభావకాలమునందు కలతఁజెందఁగూడదు. ధర్మమును విడువఁగూడదు.

తా॥ ప్రియఘటనయందు ఆహ్లాదము కలవాఁడు కాఁగూడదు. అప్రియఘటనయందును దుఃఖ నిమగ్నుడు కాఁగూడదు. మిక్కిలి సంతోషము మిక్కిలి దుఃఖము ఈరెండును వివేకశక్తిని అపహరించుచున్నవి. అవివేకియైన మనుష్యుడు కార్యాకార్యములయందు మిక్కిలి మూఢుడై నానావిధములైన అనర్థములయందు పడుచున్నాడు. ఈశ్వరుడు అన్నిటికిని మూలాధారుడని వివేచించి సంపదయందు నమ్రుడైయుండవలయును. విపత్తునందు ధర్మముయొక్క అంతర్గతుడై దానికి ప్రతీకారము చేయవలయును. అప్రియములైనవేవి అప్రతివిధేయములో వాటిని ధైర్యావలంబనముచేత నతిక్రమించవలయును. దీనిని వివేచించి చూడవలయును. మనము దేనిని ప్రియముగాఁ దెలిసికొని సంతోషించుచున్నామో అది యథార్థముగా అహితమును చేయునది కావచ్చును. మనము దేనిని అప్రియమని తెలిసికొని భయపడినవారలమగుచున్నామో అది నిజముగా హితమును చేయునది కావచ్చును. దారిద్ర్య దుఃఖమునందుపడిన దుర్బల హృదయముఁగల మనుష్యుడు న్యాయమార్గము నతిక్రమించి జీవికను పొందుటకొఱకు యత్నమును చేయుచున్నాడు. దీనిని మిక్కిలి మఱచుచున్నాడు. ఎవడు ఇప్పుడు మనస్సునందలి దుఃఖమువలన ఉపాయముచేత రక్షింపఁబడినవాఁడై ప్రకాశించుచున్నాడో వాడే గాఢదుఃఖమును పొందినవాఁడు కాఁగలడు. గనుక దుఃఖభారముచేత క్షణభంగురమైన ఈశరీరము సంతప్తమైనను, ధర్మమునువిడిచి ఆత్మను అపవిత్రముగాఁజేయఁగూడదు..

మూ॥ సంతాపాద్భ్రశ్యతేరూపం సంతాపాద్భ్రశ్యతేబలమ్।
సంతాపాద్భ్రశ్యతేజ్ఞానం సంతాపాద్వ్యాధిమృచ్ఛతి.

ప॥ సన్తాపాత్ - భ్రశ్యతే - రూపం - సంతాపాత్ - భ్రశ్యతే - బలం - సన్తాపాత్ - భ్రశ్యతే - జ్ఞానం - సంతాపాత్ - వ్యాధిం - ఋచ్ఛతి. ॥౪౮॥

ప్ర॥ సన్తాపాత్=వ్యసనమువలన, రూపం=రూపము, భ్రశ్యతే=నశించుచున్నయది. సన్తాపాత్=వ్యసనమువలన, బలం=బలము, భ్రశ్యతే = నశించుచున్నది. సన్తాపాత్=వ్యసనమువలన, జ్ఞానం=జ్ఞానము, భ్రశ్యతే

=నశించుచున్నది. వస్త్రాపాత్=వ్యసనమువలన, వ్యాధిం=వ్యాధిని, ఋచ్ఛతి=పొందుచున్నాడు.

దం॥ వ్యసనమువలన రూపము నశించును. వ్యసనమువలన బలము చెడును. వ్యసనమువలన జ్ఞానము నశించును. వ్యసనమువలన వ్యాధి కలుగును.

తా॥ ఏప్రకారము మనస్సుతాపమును, హృదయవేదనను, అనుభవింపకుండ చెడికొలుకగునో ఇటువంటి ఘటన సంసారమునందు నిశ్చితముగా పొందఁబడినదగుచున్నది. స్వల్పచిత్తముగల మనుష్యులు అట్టి ఘటనచేతనే మనస్తాపములలో తిరస్కరింపఁబడినవారలై శ్రీభ్రష్టులును, బలభ్రష్టులును, బుద్ధిభ్రష్టులును, రోగాక్రాంతులునై అతిక్లేశములను అనుభవించుచున్నారు. గనుక మనస్సునందు మిక్కిలియైన సంతాపమే ప్రకారముగాపుట్టిదో ఆ ప్రకారమును యత్నము చేయవలయును. సంతాపకారణము సమీపించుచుండగా ధైర్యముచేతను వివేకముచేతను ఆత్మను రక్షించుకొనవలయును. అన్నిఘటనలు ఒకటియైన ఏవిషయమునందు మనలను శిక్షించుచున్నయవో ఆ కారణమువలన మనస్తాపముచేత అధీనుడై మంగళమును కలుగఁజేయుచున్న ఆ శిక్షను పొందుటకొఱకు వంచింపఁబడినవాడు కాఁగూడదు. అనేకవస్తు సంతాపములు స్వదోషమువలననే పుట్టుచున్నవి. గనుక దానియందు పరచేతనుడు గాక స్వదోషసంశోధనమందు యత్నముకలవాడు కావలయును. హృదయ మందిరమునందు ఎల్లప్పుడును ప్రకాశించుచున్న ఆనందమయుడగు పరమేశ్వరునితోఁగూడుకొనియుండుట సర్వప్రకార సంతాపమునకును మహత్తైన ఔషధమని తెలిసికొనవలయును. అతనిని ధ్యానించి, అతని ఏర్పాటువలన కలిగిన స్వదుఃఖమును తెలియపఱచి, శాంతిని ప్రార్థించి, సమస్తహృదయ జ్వాలను చల్లార్చవలయును. మఱియు నెల్లప్పుడు సంసారమునందు విశ్వాసముఁగలవాడై యుండవలయును.

షష్ఠాధ్యాయము.

మూ॥ స్వీయంయశఃపౌరుషఞ్చ గుప్తయేకథితఞ్చయత్ । కృ
తంయదుపకారాయ ధర్మజ్ఞోనప్రకాశయేత్. ॥౪౯॥

ప॥ స్వీయం - యశః - పౌరుషం - చ - గుప్తయే - కథితం - చ - యత్ - కృతం - యత్ - ఉపకారాయ - ధర్మజ్ఞః - న - ప్రకాశయేత్.

ప్ర॥ స్వీయం=తనసంబంధమైన, యశః=కీర్తియును, పౌరుషంచ=పురుషకారమును, గుప్తయే=దాచుటకు, యత్=ఏది, కథితంచ=చెప్పఁబడినదియో,(పరేషాం=పరులయొక్క), ఉపకారాయ=ఉపకారార్థమై,యత్=ఏది, కృతం=చేయఁబడినదియో, ధర్మజ్ఞః=ధర్మము తెలిసినవాడు, (తంసర్వం=ఆసమస్తమును), నప్రకాశయేత్=ప్రకాశింపఁజేయఁడు.

దం॥ తనకీర్తియును, పురుషకారమును మఱుగుచేయుటకై ఏది చెప్పఁబడినదో, పరులయొక్క ఉపకారార్థమై ఏది చేయఁబడినదో, ధర్మజ్ఞుడైనవాడు, ఆసమస్తమును బైటపెట్టడు.

తా॥ కీర్తిలాభమునే లక్ష్యముచేసికొని ప్రవర్తింపఁగూడదు. కీర్తియొక్క స్పృహను అణచి ధర్మమునేలక్ష్యముచేసి వ్యవహరింపవలయును. అట్లగుచుండగా జనులు కీర్తిని చెప్పుకొనిరేని ఆమాటలనువిని ఉబ్బి గర్వితుడు కాఁగూడదు. విచారింపగా వినయమును నమ్రతను చూపించవలయును. తానే తన కీర్తిని ఎప్పుడును చెప్పుకొనఁగూడదు. యోగ్యమైన ఖ్యాతికి పాత్రునిగా తన్ను తెలిసికొనెనేని లోకమునుగూర్చి ఆప్రకారము ముఖమువలన తోషింపఁ జేయఁగూడదు. దానియందు ఆశ్చర్యమును పొందినవాడు కాఁగూడదు. చంచలుడై తన కీర్తిని తానే గానము చేయుటకొఱకు ఉద్యుక్తుడు కాఁగూడదు. చేయఁదగిన అన్నికార్యములయందును స్వకీయమైన ధర్మజ్ఞానము తృప్తిపొందినదగుచుండగా, తాను, పరితుష్టుడై యుండవలయును. ఎక్కడ తనఖ్యాతి తనచేతనే చెప్పఁబడినదగునో అక్కడ అది ఎంతపరిమాణము కలదగునో అంతే ప్రయోజనముకలదిగాఁ జెప్పఁదగినది. అంతకంటె అతిశయించినది కాదు. పరమేశ్వరుడు ఎవనికొఱకు ఎంతశక్తిని ఇచ్చెనో వానిచేత అంతమటుకే ఆ యీశ్వరసంబంధమైన ప్రియకార్యము అనుష్ఠింపఁదగినది. అట్లు చేయువాడు తన్ను శ్లాఘించుకొనఁగూడదు. మూఢుడే, పౌరుషమునకంటె అధికముగా ఆత్మశ్లాఘనమును చేసికొనుటకొఱకు ఇచ్ఛయించుచున్నాడు. ధీరులైతే మౌనమునవలంబించి తమయొక్క సమస్తసామర్థ్యములను ఈశ్వర

నికొఱకు విడుచుచున్నారు. గోపనముచేత రక్షించుకొనఁదగినవని ఏకైనను ఎవనిచేతఁ జెప్పఁబడినదో అది ఎప్పుడును ప్రకాశపఱుపఁగూడనిది అగును. అది ప్రకాశపఱుపఁబడెనేని విశ్వాసఘాతుకత్వము ప్రసక్తమగును. ఇది గోప్యమయినదాయెనేని వీడు గోపనముచేతనే రక్షించుచున్నాడను బుద్ధిచేత స్నేహసముదమున ఎవడు ఎవనినిగూర్చి కొంచెము చెప్పెనో అనంతరము స్నేహవిచ్ఛేదమయినప్పటికిని గుప్తమయినదానిని అతిప్రయత్నముచేత దాచి పెట్టవలయును. తనచేతఁ జేయఁబడిన పరోపకారమును తన వాక్కుచేత ప్రకటనము చేయఁగూడదు. ఆ ప్రకారము ప్రకటన చేసెనేని దానియొక్క గౌరవమును మహత్త్వమును లోపించును. చెప్పఁబడిన పరోపకారము నిర్మలస్వరూపమును అవలంబించుటకొఱకు అసమర్థమగును.

మూ॥ సత్యంమృదుప్రియంవాక్యం ధీరోహితకరంవదేత్ । ఆ
త్మోత్కర్షంతథానిన్దాం పరేషాం పరివర్జయేత్. ॥౫౦॥

ప॥ సత్యం - మృదు - ప్రియం - వాక్యం - ధీరః - హితకరం - వదేత్ - ఆత్మోత్కర్షం - తథా - నిన్దాం - పరేషాం - పరివర్జయేత్.

ప్ర॥ ధీరః=వివేకి, సత్యం=యథార్థమైన, మృదు=కోమలమైన, ప్రియం = ప్రియకరమైన, హితకరం=హితకరమునైన, వాక్యం=వాక్యమును, సర్వేభ్యః=అందఱికొఱకు, వదేత్=పలుకవలయును. ఆత్మోత్కర్షం= ఆత్మస్తుతిని, తథా = ఆలాగే, పరేషాంనిందాం = పరులయొక్క నిందను, పరివర్జయేత్=విడిచిపెట్టవలయును.

దం॥ వివేకి యథార్థమయిన కోమలమయిన ప్రియమయిన హితకరమునైన మాటలాడవలయును. ఆత్మస్తుతిని పరనిందను విడువవలయును.

తా॥ మనస్సు దేనిని తెలిసికొనుచున్నదో వాక్కుచేత దానిని మఱియొక విధముగాఁ జేయఁగూడదు. ఏప్రకారము జనులు వారిసంబంధమైన మనోగతమైన అర్థమును గ్రహించుటకొఱకు అసమర్థులై సంశయమును పొందుదురో అటువంటి జటిలమైన వాక్యమును ప్రయోగించఁగూడదు. మఱియును జనులు తమలోపలనుండెడి తాత్పర్యమును తెలిసికొనక మఱియొకవిధముగా అభిప్రాయమును కల్పింతురు. ఈ అభిప్రాయముచేతనే కొంచెమును మా

ట్లాడఁగూడదు. ఏది సత్యమని స్థిరముగా తెలిసికొనునో దానినే చెప్పెడి సమయమునందు తిరిగి పొందింపవలయును. కఠిన వాక్యముచేత హృదయ వేదనను కలిగించు సంభాషణ సంప్రాప్తమగుచున్నది. కోమలభావముచేత మనోహరమైన సంభాషణ కలుగుచున్నది. క్షుద్రహృదయులెవరో వారే కఠినవాక్యములను పలుకుచున్నారు. అట్లు చేయఁగూడదు. క్షుద్రత్వమును కఠోరవాక్యమును విడిచి మంచి హృదయముఁగలవాడై కోమల వాక్యముల చేతలోకులతో మాట్లాడవలయును. ఎవనికిని హృదయమునకు కష్టమును కలిగించుటకు ప్రియమైన వాక్యమును పలుకఁగూడదు. అందఱికిని హితము సేలత్యమునందుంచి హితమునే పలుకవలయును. ఆత్మశ్లాఘనమును చేయఁ గూడదు. మఱియును ఆత్మశ్లాఘనమును లక్ష్యమునందుంచుకొని తనయొక్క సచ్చరిత్రమును విస్తరింపఁజేసి పలుకఁగూడదు. పరులనిందను చేయఁగూడదు. అన్యాయముచేత ఒకానొకనియొక్క ధనసంపత్తి గ్రహణమును, అన్యాయముచేత ఒకానొకనియొక్క సుఖ్యాతిసంపత్తి నాశనమును, అను ఈ రెండును సమానములే. ఒకానొకనియొక్క స్వభావమును శోధించుట కొఱకును, జగత్తునకు హితమును సాధించుటకొఱకును, ఒకానొకనియొక్క దోషప్రకటనము మిక్కిలి ఆవశ్యకమాయెనేని అప్పుడు సదయహృదయము చేత దానిని చెప్పవలయును.

మూ॥ సత్యమేవవ్రతంయస్య దయాదీనేషుసర్వదా। కామక్రోధా
వశేయస్య తేనలోకత్రయం జితం. ॥౫౧॥

ప॥ సత్యం - ఏవ - వ్రతం - యస్య - దయా - దీనేషు - సర్వదా - కామక్రోధౌ - వశే - యస్య - తేన - లోకత్రయం - జితం.

ప్ర॥ యస్య=ఎవనికి, సత్యమేవ=సత్యమే, వ్రతం=వ్రతమో, (ఎవనికి) దీనేషు=దీనులయందు, సర్వదా=ఎల్లప్పుడు, దయా=కృపయో, యస్య=ఎవనికి, కామక్రోధౌ=కామక్రోధములు, వశే=స్వాధీనమందు, (వర్తేతే=ఉంచున్నవో,) తేన=వానిచేత, లోకత్రయం=మూడులోకములును, జితం=జయింపఁబడినవి.

దం॥ ఎవనికి సత్యమే వ్రతమో, దీనులయందు ఎవనికి సదావయదయో, ఎవ్వనికి కామక్రోధములు స్వాధీనమందుచున్నవో, వానిచే మూడులోకములున్ను జయింపఁబడినవి.

తా॥ ఎల్లప్పుడును సత్యవ్రతము గాఁగలవాఁడై యుండవలయును. మనస్సును సత్యమును అనుసరించిపొందుదానినిగాఁ జేయవలయును. వాక్యము సత్యమును అనుసరించుదానినిగాఁ జేయవలయును. ఆచరణమును సత్యానుగతముగాఁ జేయవలయును. దీనులయం దెప్పుడును దయకలవాఁడై యుండవలయును. ఎవఁడు ధర్మదీనుఁడో వానికొఱకు ధర్మోపదేశముఁ జేయవలయును. ఎవఁడు జ్ఞానదీనుఁడో వానికొఱకు జ్ఞానోపదేశముఁ జేయవలయును. ఎవఁడు ధనదీనుఁడో వానికొఱకు ధనమును ఇయ్యవలయును. కామమును క్రోధమును స్వాధీనము చేసికొనవలయును. ఈ శత్రుద్వయము ప్రబలుచుండగా మనుష్యుఁడు అనేకవిధములైన పాపాచరణములయందు ప్రవర్తించువాఁడగును. కామమును జయించుటకొఱకు కామవిషయమయిన చిత్తమును విడువవలయును. క్రోధమును జయించుటకొఱకు క్షమను అభ్యసింపవలయును.

మూ॥ విరక్తః పరదారేషు నిస్పృహః పరవస్తుషు। దమ్భమాత్స
ర్యహీనో యస్తేన లోకత్రయం జితమ్. ॥౫౨॥

ప॥ విరక్తః-పరదారేషు-నిస్పృహః-పరవస్తుషు-దమ్భమాత్సర్యహీనః-యః - తేన - లోకత్రయం - జితం.

ప్ర॥ యః=ఎవ్వఁడు, పరదారేషు=అన్యులస్త్రీలయందు, విరక్తః=ఇచ్ఛలేనివాఁడో, పరవస్తుషు=ఇతరులపదార్థములయందు, నిస్పృహః=ఆసక్తిలేనివాఁడో, దమ్భమాత్సర్యహీనః=గర్వమును మత్సరమును లేనివాఁడో, తేన=వానిచేత, లోకత్రయం=మూఁడులోకములును, జితం=జయింపఁబడినవి.

దం॥ ఎవ్వఁడు పరస్త్రీలయం దిచ్ఛలేనివాఁడో పరుల పదార్థములయందలి ఆపేక్షలేనివాఁడో, గర్వమత్సరరహితుఁడో వానిచే మూఁడులోకములును జయింపఁబడినవి.

తా॥ ఆసక్తచిత్తముచేత అన్యులస్త్రీని చూడఁగూడదు. తలంచఁగూడదు. స్పృశింపఁగూడదు. పరకీయమయిన వస్తుమాత్రములయందు స్పృహలేనివాఁడై న్యాయోపార్జితమయిన ఆత్మవిభవమందే తృప్తిగలవాఁడై యుండవలయును. కపటమును మాత్సర్యమును విడువవలయును. కపటపూర్వకమయిన ధర్మాచరణమే దంభము అనఁబడును. అన్యుల మంగళమునందలి ద్వేషమే మాత్సర్యమనఁబడును. లోకులను మోసపుచ్చుటయందలి కోరికను విడిచి సర్వధర్మియైన ఈశ్వరునియొక్క దృష్టిచేత ధార్మికుఁడు కావలయును. ఈశ్వరునియందువలెనే సర్వత్ర ప్రీతినుంచుటకొఱకు అభ్యసింపవలయును. ఆప్రకారముగానే మనస్సు తగ్గుటచేతను త్పన్నమయిన మాత్సర్యము తనలోపల అణచినదికావలయును.

మూ॥ నబిభేతి రణాద్యో వై సంగ్రామేఽప్యపరాఙ్ముఖః। ధర్మ
యుద్ధే మృతో వాపి తేన లోకత్రయం జితం. ॥౫౩॥

ప॥ న - బిభేతి - రణాత్ - యః-వై - సంగ్రామే - అపి - అపరాఙ్ముఖః-ధర్మయుద్ధే - మృతః - వా - అపి - తేన - లోకత్రయం - జితం.

ప్ర॥ యో వై=ఎవ్వఁడు, రణాత్=యుద్ధమువలన, నబిభేతి=భీతిచెందలేదో, సంగ్రామే అపి=యుద్ధమునందును, అపరాఙ్ముఖః=పలాయనబహిర్ముఖుఁడు కానివాఁడో, ధర్మయుద్ధే=న్యాయమయిన యుద్ధమునందు, మృతో వాపి=మరణమునైనను పొందినవాఁడో, తేన=వానిచేత, లోకత్రయం=మూఁడులోకములును, జితం=జయింపఁబడినవి.

దం॥ ఎవ్వఁడు యుద్ధమువలన భీతిఁజెందఁడో యుద్ధమునందైనను ఎవఁడు పరాఙ్ముఖము కానివాఁడో, ధర్మయుద్ధమునందు చనిపోయినవాఁ డెవఁడోఁ వానిచేత మూఁడులోకములు జయింపఁబడినవి.

తా॥ యుద్ధము రెండువిధములగును. దేనియందు తన స్వత్వములేదో దానిని గ్రహించుటకొఱకు దురాత్ములు అన్యాయముగా యుద్ధము చేయుచున్నారు. ఇది న్యాయస్వరూపుఁడైన పరమేశ్వరునికి విరోధమయిన కార్యమగును. గనుక ఇది ధర్మయుద్ధము కాదు. అన్యాయాచరణమును పరిహరించుచు న్యాయసింహాసనమును ప్రతిష్ఠించుటకొఱకు ఏయుద్ధ మనుష్ఠింపఁబడినదగునో అది ప్రతీకారయుద్ధమనియు, ధర్మయుద్ధమనియుఁ జెప్పఁబడును. దీనిచేత అన్యాయమునకు ప్రతీకారమును, న్యాయమునకు రక్షణమును, చేసినట్టగుచున్నది. మఱియును నేమనగా నిది ప్రేమస్వరూప ఈశ్వరరాజ్యమునందు సామాన్యముగాఁ జింతించఁదగినది కాదు. ఏయే మనుష్యులు పరస్పరాలింగ

నము చేసికొనఁదగినవారో వారందఱు ఒకడైన మంగళస్వరూపునియొక్క సమానస్నేహముచేత పాలింపఁబడినవారగుచున్నారు. వారే తమతమ హస్తములను అన్యాయ్య రక్తములచేత దూషితములైన వాటినిగాఁ జేయుచున్నారు. ఒక సహోదరుడు మఱియొక సహోదరునికి శరీరమందు సమూహ సంబంధమును చేయుచున్నాడు. ఈ మనస్సుపోయినదయ్యోనేని, హృదయము సమస్తశోక దుఃఖములచేతను కప్పఁబడినది కాదు. గనుక శాంతిచేతను ఓర్పుచేతను న్యాయము రక్షింపఁబడుచుండగా ఎప్పుడును యుద్ధమునందు ప్రవర్తించువాడు కాఁగూడదు. మఱియును ధర్మయుద్ధభావముచేత అత్యంత భరిత్వమును గూర్చి తృప్తిపొందఁగూడదు. మఱియు అశుభముయొక్క నివారణము కొఱకు యుద్ధమునందు ప్రవర్తించెనేని, అప్పుడు దానియందు భయపడినవాఁడును, పరాఙ్ముఖుడును, కాఁ గూడదు.

మూ॥ సత్యంబ్రూయాత్ ప్రియంబ్రూయాత్ నబ్రూయాత్
సత్యమప్రియం। ప్రియఞ్చనానృతంబ్రూయా దేషధర్మః
సనాతనః. ॥౫౪॥

ప॥ సత్యం - బ్రూయాత్ - ప్రియం - బ్రూయాత్ - న - బ్రూయాత్ - సత్యం - అప్రియం - ప్రియం - చ - న - అనృతం - బ్రూయాత్ - ఏషః - ధర్మః - సనాతనః.

ప్ర॥ సత్యం=యథార్థమును, బ్రూయాత్=మాట్లాడవలయును. ప్రియం=ప్రియమైనవాటిని, బ్రూయాత్=మాట్లాడవలయును. అప్రియంసత్యం=ప్రియకరము గాని సత్యమును, నబ్రూయాత్=మాట్లాడవద్దు. ప్రియంచ=ప్రియకరమైన, అనృతం=మిధ్యను, నబ్రూయాత్=మాట్లాడవద్దు. ఏషధర్మః=ఈధర్మము, సనాతనః=నిత్యమైనది.

దం॥ యథార్థమును మాట్లాడవలయును. ప్రియకరమైనదాన్ని మాట్లాడవలయును. ప్రియకరముగాని సత్యమును మాట్లాడవద్దు. ప్రియకరమైనను మిథ్యను మాట్లాడవద్దు. ఇది సనాతనధర్మము.

తా॥ ఏప్రకారము సత్యము కప్పఁబడినది కాదో, లోకమునకు ప్రీతికరమగునో, ఆ ప్రకారము మాట్లాడవలయును. మఱియును అటువంటి వాక్యముచే ప్రయోగించుటకొఱకు ప్రయత్నమువలన సాధన చేయవలయును. ఏ సత్యము అట్లు చెప్పఁబడుచుండగా ఎవనియొక్క హృదయము దెబ్బతగిలినదిగ అగునో దానిని మఱుగుచేసి రక్షింపవలయును; అనగా పలుకఁగూడదు. ఏకాంతమావశ్యకమయిన విషయమును దయతోఁగూడ చెప్పవలయును. మిక్కిలిగా దాని ననుమోదించి ఆహ్లాదమును పొందఁగూడదు. మనస్సును ఆనందింపఁజేయఁగూడదు. ఏది ప్రియమైనను అబద్ధమయినదైనయెడల దానిని ఎప్పుడును విడిచిపెట్టవలయును. ఈ ప్రకారముగా వాఙ్నిరోధము చేయుట నిత్యకర్మము అని తెలిసికొనవలయును.

మూ॥ అద్భిర్గాత్రాణిశుధ్యన్తి మనఃసత్యేనశుధ్యతి । విద్యాత
పోభ్యాంభూతాత్మా బుద్ధిర్జ్ఞానేనశుధ్యతి. ॥౫౫॥

ప॥ అద్భిః - గాత్రాణి - శుధ్యన్తి - మనః - సత్యేన - శుధ్యతి - విద్యాతపోభ్యాం - భూతాత్మా - బుద్ధిః - జ్ఞానేన - శుధ్యతి.

ప్ర॥ అద్భిః=జలముచే, గాత్రాణి=శరీరములు, శుధ్యన్తి=శుద్ధియగుచున్నవి. మనః=మనస్సు, సత్యేన=సత్యమును చెప్పుటచేత, శుధ్యతి=శుద్ధియగుచున్నయది. విద్యాతపోభ్యాం=బ్రహ్మవిద్యాతపస్సులచేత, భూతాత్మా=జీవాత్మయును; జ్ఞానేన=యథార్థజ్ఞానముచేత, బుద్ధిః=విపర్యయజ్ఞానోపహతమైన బుద్ధియును, శుధ్యతి=పరిశుద్ధమగుచున్నయది.

దం॥ జలముచే శరీరములు శుద్ధమగుచున్నవి. సత్యమును చెప్పుటచేత మనసు శుద్ధియగుచున్నది. బ్రహ్మవిద్యాతపస్సులచేత జీవాత్మయును; యథార్థజ్ఞానముచేత విపర్యయజ్ఞానోపహతమైన బుద్ధియును; పరిశుద్ధమగుచున్నయది.

తా॥ మాటలాడుటయందు సత్యమును చెప్పువాడు కావలయును. వ్యవహారమునందు సత్యమందాసక్తిఁగలవాఁడు కావలయును. ఆ ప్రకారముగా అంతరింద్రియమును నిర్మలతను చెందించి పరిశుద్ధతను పొందవలయును. బ్రహ్మవిద్యచేత బ్రహ్మజ్ఞానమును ప్రకాశింపఁ జేయవలయును. మఱియు నీశ్వరునిచేతఁ ఆజ్ఞాపింపఁబడిన ధర్మానుష్ఠాన తపస్సునందు మనస్సును నియోజించవలయును. ఆ ప్రకారముగా ఆత్మమోహమువలనను, పాపతాపము వలనను,

విడువఁబడి పరిశుద్ధతను పొందును. మఱియును జ్ఞానము ననుసరించు స్వభావముచేత భ్రమ ప్రమాదములనుండి విడబడి బుద్ధిని పరిశుద్ధతను పొందించవలయును. ఆత్మను సర్వవిధములచేతను శుద్ధాంతఃకరణముగలదానినిగాఁ జేసి పరిశుద్ధుఁడైనట్టియు, పాపవిద్ధుఁడు కానట్టియు, పరమేశ్వరునికి సమీపించినవాఁడగుట కుపక్రమింపవలయును.

మూ॥ యోఽన్యథాసన్తమాత్మానమన్యథా ప్రతిపద్యతే। కింతేన నకృతంపాపం చోరేణాత్మాపహారిణా. ॥౫౬॥

ప॥ యః - అన్యథా - సన్తం - ఆత్మానం - అన్యథా - ప్రతిపద్యతే - కిం - తేన - న - కృతం - పాపం - చోరేణ - ఆత్మాపహారిణా.

ప్ర॥ యః=ఎవఁడు, అన్యథా=ఒకవిధముగా, సన్తం=ఉండెడి, ఆత్మానం=తన్ను, అన్యథా=మఱొక్కవిధముగా, ప్రతిపద్యతే=తెలుపుచున్నాఁడో, ఆత్మాపహారిణా=ఆత్మాపహారియగు, తేన చోరేణ=ఆచోరునిచేత, కింపాపం=ఏమిపాపము, నకృతం = చేయఁబడదు ?

దం॥ ఒకవిధముగానుండెడి తన్ను మఱియొకవిధముగా నెవ్వఁడు తెలుపుచున్నాఁడో ఆత్మాపహారియగు ఆచోరునిచేత నేమిపాపము చేయఁబడదు ?

తా॥ ఎల్లప్పుడును కపటము లేకుండవలయును. తానులోపల ఒకవిధముగానుండి మఱియొకవిధముగా లోకమునకు అగుపడఁగూడదు. ఏది అయోగ్యమయినదిగాఁ దెలిసికొనఁబడినదో దానిని లజ్జితుఁడై అంతటను విడువవలయును. ఇది సాధువుఅని దేనిని తెలిసికొనునో దానినే వాక్కుచేతను కర్మచేతను చూపించవలయును.

మూ॥ నాస్తిసత్యసమోధర్మః నసత్యాద్విద్యతేపరం। నహితీవ్రతరంకిఞ్చిదనృతాదిహవిద్యతే. ॥౫౭॥

ప॥ న - అస్తి - సత్యసమః - ధర్మః - న - సత్యాత్ - విద్యతే - పరం - న - హి - తీవ్రతరం - కిఞ్చిత్ - అనృతాత్ - ఇహ - విద్యతే.

ప్ర॥ సత్యసమః=సత్యముతో సమానమైన, ధర్మః=ధర్మము, నాస్తి=లేదు. సత్యాత్=సత్యమునకంటె, పరం=శ్రేష్ఠమయినది, నవిద్యతే=లేదు. ఇహ=ఐహికమునందు, అనృతాత్ = మిథ్యకంటె, తీవ్రతరం=అతివేడిమి అయిన పదార్థము, కిఞ్చిత్=కించిత్తైనను, నహివిద్యతే=లేదుకదా !

దం॥ సత్యమునకు సమానమయిన ధర్మములేదు. సత్యమునకంటె శ్రేష్ఠమయినది లేదు. ఐహికమునందు అనృతమునకంటె అతివేడిమిగలయట్టి పదార్థము కించిత్తైనను లేదుగదా ?

తా॥ సత్యమే ఈశ్వరస్వరూపము. దానియందే ధర్మము ప్రతిష్ఠితమైయున్నది. గనుక జ్ఞానముచేత సత్యమును ఆర్జించవలయును. సత్యమును గూర్చి శ్రద్ధధానుఁడు కావలయును. ఆచరణమునందును సత్యపరాయణుఁడు కావలయును. సర్వతోభావముచేత అబద్ధమును విడిచిపెట్టవలయును. మిథ్యకంటె నధికమయిన అసహ్యమును, కఠోరమును, నిందాకరమును, అయినది మఱొకటి యేదియునులేదు. మిథ్యచేత జ్ఞానము మోహమును పొందుచున్నయది. వాక్పవిచారమును అపవిత్రతను పొందుచున్నయది.

మూ॥ ప్రియోభవతి దానేన ప్రియవాదేన చాపరః। అప్రియస్య చపథ్యస్య వక్తా శ్రోతా చదుర్లభః. ॥౫౮॥

ప॥ ప్రియః - భవతి - దానేన - ప్రియవాదేన - చ - అపరః - అప్రియస్య - చ - పథ్యస్య - వక్తా - శ్రోతా - చ - దుర్లభః.

ప్ర॥ దానేన=ఈవిచేత, ప్రియఃభవతి=ఒక్కఁడు ప్రియుఁడగుచున్నాఁడు. అపరః=వేఱొకఁడు, ప్రియవాదేనచ=మంచిమాటలచేత ప్రియుఁడగుచున్నాఁడు. పథ్యస్య=హితమయినదయ్యైనను, అప్రియస్యచ=ప్రియముగాని దానియొక్క, వక్తా=చెప్పెడివాఁడున్ను, శ్రోతా=వినెడివాఁడున్ను, దుర్లభః=దుర్లభము.

దం॥ ఒక్కఁడు ఈవిచేత ప్రియుఁడగుచున్నాఁడు. మఱియొక్కఁడు మంచిమాటలచేత ప్రియుఁడగుచున్నాఁడు. హితకరములైనను ప్రియముగానియెడల దానిని చెప్పువాఁడును వినువాఁడును అరుదు.

తా॥ హితకరమయిన వాక్యము ఎల్లప్పుడును ప్రీతికరమయినదికాదు. ప్రియమయిన వాక్యము ఒక క్షణమందు హితకరమయిన దగును. ఎవఁడు మిక్కిలిన్ని వినువానికి అసంతోషకరమయినదను భయముచేత హితమును పలుకఁడో, వాఁడు, ప్రకృతమునందు హితమును కోరువాఁడుకాఁడు. మఱియును ఎవఁడు ప్రియముకానిదని హితమును వినఁడో, వాఁడు, దుఃఖమును

పొందుచుండవలసినవాఁడు. గనుక అందఱికిని హితమును గోరువాఁడై హితమునే చెప్పవలయును. మఱియును ఎవనిచేతనైనను అప్రియమయినదైనను హితము ఉపదేశింపఁబడెనేని శాంతుఁడై దానిని గ్రహింపవలయును.

సప్తమోధ్యాయము.

మూ॥ సమక్షదర్శనాత్ సాక్ష్యం శ్రవణాచ్చైవసిధ్యతి । తత్రస
త్యంబ్రువన్ సాక్షీ ధర్మార్థాభ్యాంనహీయతే. ॥౫౯॥

ప॥ సమక్షదర్శనాత్ - సాక్ష్యం - శ్రవణాత్ - చ - ఏవ - సిధ్యతి. - తత్ర - సత్యం - బ్రువన్ - సాక్షీ - ధర్మార్థాభ్యాం - న - హీయతే.

ప్ర॥ సమక్షదర్శనాత్=ప్రత్యక్ష దర్శనమువలనను, శ్రవణాత్ చైవ =వినికివలననును, సాక్ష్యం=సాక్ష్యము, సిధ్యతి=సిద్ధించుచున్నయది. తత్ర (చూచిన విన్న) దానియందు, సత్యం= యథార్థమును, బ్రువన్=చెప్పెడి, సాక్షీ=సాక్షి, ధర్మార్థాభ్యాం=ధర్మార్థములనుండి, నహీయతే=విడఁబడఁడు.

దం॥ ప్రత్యక్షదర్శనమువల్లనున్ను శ్రవణమువల్లనున్ను, సాక్ష్యముసిద్ధించుచున్నయది. చూచి విన్నవాటియందు, యథార్థమును చెప్ప సాక్షి ధర్మార్థములనుండి విడఁబడఁడు.

తా॥ ఈశ్వరునియొక్క అభిప్రాయమిది. న్యాయము, సత్యము, జయమును పొందును. సాధువులకును ఇదియే కోరిక. న్యాయమునకును సత్యమునకును జయము అగును. మిక్కిలిన్ని అసాధువులైన మనుష్యులు ఈశ్వరాభిప్రాయమునుల్లంఘించి ఇతరునిగూర్చి అన్యాయమును చేయుచున్నారు. దానిని, నివారింప కృషిచేయనియెడల, లోకస్థితికి అత్యంతహాని కలుగును. గనుకనే, విచారణాధిపతి న్యాయాన్యాయములను విమర్శించుటచేత జయమును ఇచ్చుచున్నాఁడు. ఈ ప్రకారమైనధర్మము మిక్కిలి రక్షింపఁబడినదగుచున్నది. సాక్షితాను చూచినదానిని, వినినదానిని అతిక్రమించకుండ, వివాదాస్పదవిషయమును విచారణాధిపతినిగుఱించి తెలిపి ధర్మరక్షణకు సహకారి అగుచున్నాఁడు. గనుక ధర్మాధికరణమునందు సాక్ష్యమునిచ్చుట ధర్మార్థవిరోధముగ తలఁచింపఁగూడదు.

మూ॥ యథాశ్రుతంయథాదృష్టం సర్వమేవాఞ్జసావద । సత్యే
నపూయతేసాక్షీ ధర్మఃసత్యేనవర్ధతే. ॥౬౦॥

ప॥ యథా శ్రుతం - యథా దృష్టం - సర్వం - ఏవ - అంజసా-వద- సత్యేన - పూయతే - సాక్షీ - ధర్మః - సత్యేన - వర్ధతే.

ప్ర॥ యథా శ్రుతం=వినఁబడినది వినఁబడినట్టు, యథాదృష్టం=చూడఁబడినది చూడఁబడినట్టు, సర్వమేవ=అన్నిటిని, అంజసైవ = యథార్థముగానే, వద = చెప్పుము. (యస్మాత్ = ఎవనివలన), సత్యేన = సత్యమును చెప్పుటచేత, సాక్షీ = ఋజువుచెప్పెడివాఁడు, పూయతే=పాపమునుండి విడఁబడుచున్నాఁడు. (పవిత్రుఁడగుచున్నాఁడు.) ధర్మః = ధర్మము, (అన్య = ఇతనియొక్క), సత్యేన = సత్యముచేత, వర్ధతే = వృద్ధిఁబొందుచున్నది.

దం॥ వినఁబడినది వినఁబడినట్టు, చూడఁబడినది చూడఁబడినట్టు, సర్వమున్ను యథార్థముగా చెప్పుము. (ఎవనివలన) సత్యమును చెప్పుటచేత సాక్షి పవిత్రుఁడగుచున్నాఁడో ధర్మమును ఇతనియొక్క సత్యముచేత వృద్ధిఁబొందుచున్నది.

తా॥ సాక్షిచూచినది చూచినట్టు, వినినది వినినట్టు, సమస్తమును ఉన్నదాని నతిక్రమించకుండ చెప్పవలయును. తెలియఁబడినది అతిక్రమింపక లోపములేకుండ ప్రకాశింపఁజేయవలెనని అభిప్రాయము. ఎవఁడుతన నేత్రముచేత చూచెనో వాఁడే ప్రకృతసాక్షి. ఇతరునియొక్క సన్నిధానమున ఏది వినఁబడినదో అది అబద్ధమగుటకు శక్యమయినది. గనుక సాక్ష్యమునిచ్చెడి సమయమునందు వినఁబడిన విషయమును ప్రత్యేకపఱచి చెప్పవలయును. సత్యమైన సాక్ష్యమును చెప్పుటచేత పుణ్యమును పొందుచున్నాఁడు. ఏకారణమువలన ధర్మము ఆప్రకారము రక్షింపఁబడినదగుచున్నదో అబద్ధసాక్ష్యము నిచ్చుటచేత నరకము పుట్టుచున్నది.

మూ॥ యస్యవిద్వాన్హివదతః క్షేత్రజ్ఞోనాభిశఙ్కతే । తస్మా
న్నదేవాఃశ్రేయాంసం లోకేఽన్యంపురుషంవిదుః. ॥౬౧॥

ప॥ యస్య - విద్వాన్ - హి - వదతః - క్షేత్రజ్ఞః - న - అభిశఙ్కతే - తస్మాత్ - న - దేవాః - శ్రేయాంసం - లోకే - అన్యం - పురుషం - విదుః.

ప్ర॥ వదతః = సాక్ష్యమును చెప్పుచున్న, యస్యహి = ఎవనికైతే, విద్వాన్ = చైతన్యముఁగల, క్షేత్రజ్ఞః = జీవాత్మ, (అయం = వీఁడు, సత్యం = సత్యమును, వదతికిం = చెప్పుచున్నాఁడా; అన్పృతమితి = అబద్ధమును చెప్పుచున్నాఁడా అని), నాభిశంకతే = శంకించఁడో, (కింతు = మఱియేమనిన, అయం = వీఁడు, సత్యమేవ = సత్యమునే, వదతీతి = చెప్పుచున్నాఁడని, నిర్విశంకః = శంకలేనివాఁడుగా, సంపద్యతే = అగుచున్నాఁడో). లోకే = లోకమునందు, తస్మాత్ = ఆపురుషునికంటె, అన్యం = ఇతరుని, శ్రేయాంసం = మిక్కిలి శాంతుఁడగు, పురుషం = పురుషుని, దేవాః = దేవతలు, నవిదుః = ఎఱుఁగరు.

దం॥ సాక్ష్యమును చెప్పుచున్న ఎవనికైతే ఎఱుకఁగలవాఁడైన జీవాత్మ శంకించఁడో లోకమునందు ఆపురుషునికంటె ఇతరుని మిక్కిలి శాంతికలవానిని దేవతలును ఎఱుఁగరు.

తా॥ మనస్సునకు గోచరముగాని పాపములేదు. గనుక ఏసాక్షిసాక్ష్యము నిచ్చెడి సమయమునందు నేను దేనిని చెప్పుచున్నానో అది అబద్ధముకాదని తనలోపల తనకు స్పష్టముగ తెలిసినదానినే నమ్మియుండవలయును. వాఁడే సత్యమును చెప్పెడిసాక్షి. సర్వదర్శియైన ఈశ్వరుఁడు వానిని గూర్చి ప్రసన్నుఁడగుచున్నాఁడు.

మూ॥ ఏకోహమస్మీత్యాత్మానం యత్త్వం కల్యాణమన్యసే। నిత్యం
స్థితస్తేహృద్యేష పుణ్యపాపేక్షితాముని॥ ॥౬౨॥

ప॥ ఏకః - అహం - అస్మి - ఇతి - ఆత్మానం - యత్ - త్వం - కల్యాణ - మన్యసే - నిత్యం - స్థితః - తే - హృది - ఏషః - పుణ్యపాపేక్షితా - మునిః.

ప్ర॥ హేకల్యాణ = ఓమంగళుఁడా! ఏకఏవ = ఒక్కఁడవైనన, అహం = నేను, అస్మీతి = ఉన్నానని, యత్ = ఏకారణమువలన, త్వం = నీవు, ఆత్మానం = నిన్ను, మన్యసే = తెలిసికొనుచున్నావో, (ఏవం = ఈప్రకారముగా, మామంస్థాః = తెలిసికొనవద్దు). యస్మాత్ = ఎందువలన ననఁగా, ఏషః = ఈ, పుణ్యపాపేక్షితా = పుణ్యపాపములకు ద్రష్టయగు, మునిః = సర్వజ్ఞుఁడగు పరమాత్మ, తే = నీయొక్క, హృది = హృదయమునందు, నిత్యం = ఎల్లప్పుడును, స్థితః = ఉంచున్నాఁడు.

దం॥ ఓమంగళుఁడా! ఒక్కఁడవైనన నేను ఉన్నానని ఏకారణమువలన నీవు నిన్ను తెలిసికొనుచున్నావో ఈప్రకారముగాఁ దెలిసికొనవద్దు. ఎందువలన ననఁగా ఈపుణ్యపాపములకు ద్రష్టయగు సర్వజ్ఞుఁడగు పరమాత్మ నీయొక్క హృదయమునందు ఎల్లప్పుడును ఉంచున్నాఁడు.

తా॥ ఓసాక్షీ! నీవు బైట నేప్రకారము ఏకాకివికావో ఆప్రకారముగానే నీ లోపలను నీవు ఏకాకివికావు. పుణ్యపాపములను చూచుచుండెడి సర్వజ్ఞుఁడగు పురుషుఁడు నీ హృదయమునందు ఎల్లప్పుడు నుంచున్నాఁడు. అతఁడే పుణ్యమును ముందఱికిఁ దెచ్చువాఁడు. పాపమును శిక్షించువాఁడు. ఓ సత్పురుషుఁడా! దీనిని విచారించి సాక్ష్యమునిమ్ము. అబద్ధపు సాక్ష్యమునిచ్చి నీ శిరస్సుమీఁదికి పరమేశ్వర సంబంధమైన వజ్రాయుధము యొక్క ఆకర్షణము చేయకుము.

అష్టమోధ్యాయము.

మూ॥ యత్కల్యాణమభిధ్యాయేత్ తత్రాత్మానం నియోజయేత్। నపాపేప్రతిపాపఃస్యాత్ సాధురేవసదాభవేత్.

ప॥ యత్ - కల్యాణం - అభిధ్యాయేత్ - తత్ర - ఆత్మానం - నియోజయేత్ - న - పాపే - ప్రతిపాపః - స్యాత్ - సాధుః - ఏవ - సదా - భవేత్. ॥౬౩॥

ప్ర॥ యత్ = దేనియందు, కల్యాణం = సౌఖ్యము, అభిధ్యాయేత్ = ఉన్నదని తోచుచున్నయదో, తత్ర = దానియందు, ఆత్మానం = ఆత్మను, నియోజయేత్ = నియోగింపవలయును. పాపే = పాపాత్ముఁడగు జనునియందు, ప్రతిపాపః = పాపప్రతీకారము చేయువాఁడై, నస్యాత్ = ఉండవద్దు. సాధురేవ = సాధువుగానే, సదా = సర్వదా, భవేత్ = ఉండవలయును.

దం॥ దేనియందు సౌఖ్యమున్నదియని తోచుచున్నయదో దానియందు ఆత్మను నియోగించవలయును. పాపాత్ముఁడగు జనుని విషయమయ్యును ప్రతిపాపము చేయువాఁడవై యుండవలదు. సదా సాధువుగానే యుండవలయును.

తా॥ ఏప్రకారము మంగళము కలుగునో ఆప్రకారముగానే వ్యవహారము చేయవలయును. ఈశ్వరుడు మంగళస్వరూపుడు. మంగళమే ఆయనయొక్క యుద్దేశ్యము. ఒకనికి మంగళము గాను, మఱియొకనికి అమంగళము గాను, పొందఁబడునదేదైనను అది వాస్తవికమైన మంగళము గాదు. ఇప్పుడు మంగళముగాఁదోఁచి రేపు అమంగళముగాఁ దోఁచునది ఏదైనను వాస్తవికమైన మంగళముకాదు. అందఱకును ఏదేది అనంతకాలముకొఱకగునో దానియందే ఆత్మను నియోగించవలయును. పాపము చేయువానిఁగూర్చి ప్రతిపాపమును చేయఁగూడదు. ఒకానొకనిచేత అన్యాయము చేయఁబడినను దానికిని ప్రతీకారము చేయఁగూడదు. ఎల్లప్పుడును సాధువై యుండవలయును. సాధువుయొక్క ఉపాయముల నవలంబించి అసాధుత్వమును విడువవలయును. న్యాయమార్గమునందుండి అన్యాయాచారమునకు ప్రతివిధానము చేయవలయును. తనయొక్క క్రోధమునకుమాత్రమే శాంతిని చేయుట అసాధుకార్యము. మిక్కిలియు అసత్పురుషుడగువానిని సాధుత్వముచేతనే శిక్షించి జగత్తునందు శాంతిని విస్తరింపఁజేయుట సాధులక్ష్యము.

మూ॥ అక్రోధేనజయేత్క్రోధ మసాధుంసాధునాజయేత్ ।
జయేత్కదర్యందానేనజయేత్ సత్యేనచానృతమ్. ॥౬౪॥

ప॥ అక్రోధేన - జయేత్ - క్రోధం - అసాధుం-సాధునా-జయేత్-జయేత్ - కదర్యం-దానేన - జయేత్-సత్యేన - చ - అనృతమ్.

ప్ర॥ అక్రోధేన=క్రోధములేక పోవుటచేత, క్రోధం=క్రోధమును, జయేత్=జయించవలయును. అసాధుం=అయోగ్యమైన పనినిగాని భావమునుగాని, సాధునా = సాధుభావముచేతగాని సాధు వ్యవహారముచేతగాని, జయేత్=జయించవలయును. కదర్యం=నీచుని, దానేన=దానముచేత, జయేత్=జయించవలయును. అనృతం=అబద్ధమును, సత్యేన = సత్యముచేత, జయేత్=జయించవలయును.

దం॥ కోపము లేకపోవుటచేత కోపమును జయించవలయును. అయోగ్యమయిన పనినిగాని భావమునుగాని సాధుభావముచేతగాని సాధువ్యవహారముచేతగాని జయించవలయును. నీచుని దానముచేత జయించవలయును. అబద్ధమును సత్యముచేత జయించవలయును.

తా॥ అక్రోధుడై క్రోధమును జయింపవలయును. క్రోధమునకు స్వాధీనుడు కాఁగూడదు. మఱియును క్రోధాంధుని వివిధోపాయములచేత ప్రకృతియందుండువానినిగాఁ జేయువలయును. ఏయేకారణముచేత అన్యునికి క్రోధోద్దీపకమగునో దానిని దూరమగునట్లు చేయవలయును. అసాధువును సాధుత్వముచే జయించవలయును. ఒకానొకనిచేత అయోగ్యముగా వ్యవహరింపఁబడినవాడైనను వానిఁగూర్చి సాధువుగా వ్యవహరింపవలయును. ఒకానొకనిచేత అసద్భావము చూపింపఁబడినను వానినిగూర్చి సద్భావమును చూపింపవలయును. ఎవడు అహితమును చేయుచున్నాడో వానికిని హితమును చేయుట కాలోచింపవలయును. అసత్యమును సత్యముచేత పరాజయమును పొందించవలయును. ప్రాణాంతముపఱకును సత్యమునే అవలంబించి యుండవలయును. సత్యమే జయము అగును.

మూ॥ కుశలఃసుఖదుఃఖేషు సాధూంశ్చాప్యుపసేవతే।సత్యసాధు
సమారమ్భాత్ బుద్ధిర్ధర్మేషురాజతే. ॥౬౫॥

ప॥ కుశలః - సుఖదుఃఖేషు - సాధూన్ - చ - అపి - ఉపసేవతే - సత్యసాధుసమారమ్భాత్ - బుద్ధిః - ధర్మేషు - రాజతే.

ప్ర॥ సుఖదుఃఖేషు = (ఎవ్వడు) సుఖదుఃఖములయందు, కుశలః=నేర్పుగలవాడై,సాధూంశ్చాపి=సజ్జనులను, ఉపసేవతే=సేవఁజేసెడువాడో, బుద్ధిః = (వాని) బుద్ధి, సత్యసాధుసమారమ్భాత్ = సత్యసాధులక్షణములుగల కర్మానుష్ఠానమువలన, ధర్మేషు = ధర్మములయందు, రాజతే=ప్రకాశించుచున్నది.

దం॥ సుఖదుఃఖములయందు నేర్పుగలవాడై ఎవ్వడు సాధుసేవచేయునో వానిబుద్ధి సత్యసాధులక్షణములుగల కర్మానుష్ఠానముచేత ధర్మమునందు ప్రకాశించును.

తా॥ సుఖము దుఃఖము అను రెండును చిత్తచాంచల్యమును పుట్టించుటకొఱకు సమర్థములగును. దుఃఖకాలమునందే ప్రకారము చాంచల్యము పొందఁబడునో సుఖసమయమునందును ఆప్రకారముగానే మఱియొకవిధచాంచల్యము పుట్టుచున్నది. ఒకానొకప్పుడు దుఃఖభోగమునందలి ఉత్కం

తాపేక్షచేత సుఖభోగసంబంధమగు శుశ్రూషయును, ధర్మసాధనమునకు మిక్కిలి అధికమైన విఘ్నమును పుట్టుచున్నది. గనుక అచలచిత్తుడై సుఖదుఃఖములయొక్క అవస్థయందే కుశలమును పొందుటకొఱకు యత్నించవలయును. యత్నముచేత సాధుసాంగత్యము చేయవలయును. సంసారమునందలి నానావిధ అవస్థలయందును పడుచున్నాడు. అది అంతఃకరణమును నానావిధత్వమును, చాంచల్యమును, పొందించుటకొఱకును, యత్నముకలదగును. ధర్మభావము చెడును. పవిత్రోత్సాహము నశించును. సాధువైన ఆశనిరాశభావమువలన పరిణమించుటకొఱకు సమర్థమగును. మోహముపుట్టి జీవనమును మలినము చేయఁగలుగును. ఇట్టి యవస్థయందు సాధుసంసర్గము మనస్సును మరలప్రకృతిని పొందినదానినిగాఁజేయును. సాధుసంగ ప్రభావముచేత చావనిచ్ఛగలవాని ఆత్మ, జీవమును పొందుచున్నది. హతాశుడైన మనుజుడును ఆశను పొందుచున్నాడు. ఉత్సాహరహితచిత్తుడును సముత్సాహితుడగును. ఏప్రకారము సూర్యునియొక్క వెలుతురు రూపములేని దానినిన్ని రూపముగలదానినిగాఁజేయునో ఆ ప్రకారముగానే సాధువుల సాధుత్వము, అసాధువులకుజీవనమును పవిత్రమును పుణ్యస్వభావమునుకలుగఁజేయును. సాధుసాంగత్యమునకు ఇదిగొప్పగుణము. దేనిచేత అసాధుభావము సాధుత్వమును పొందునో దానిచేతనే ధర్మమును కోరువారు సాధుసంగ సేవనునిందించరు. ఏయనుష్ఠానముచేత జ్ఞానము, హృదయము, తృప్తికలదగునో దానినే సత్కర్మనుగాఁ దెలిసికొనవలయును, అట్టి కర్మానుష్ఠానముచేతనే ధర్మబుద్ధి దీప్తిని పొందుచున్నది. ఎవరు జ్ఞానవిరుద్ధములైన కర్మలను చేయుచున్నారో వారికి ధర్మసముదాయము క్రమముగా దౌర్బల్యము పొందుచున్నది. అంతమందువారు ధర్మాధర్మ వివేకశూన్యులై ధర్మమునుండి పడినవారలై అధోగతిని పొందుచున్నారు.

మూ॥ మోహజాలస్యయోనిర్హి మూఢైరేవసమాగమః। అహ
న్యహనిధర్మస్య యోనిఃసాధుసమాగమః. ॥౬౬॥

ప॥ మోహజాలస్య - యోనిః-హి - మూఢైః - ఏవ - సమాగమః - అహని - అహని - ధర్మస్య - యోనిః - సాధు సమాగమః.

ప్ర॥ మూఢైరేవ=మూఢులతోనే, సమాగమః=చేరుట, మోహజాలస్య=మోహజాలమునకు, యోనిః=ఉత్పత్తిస్థలము. అహన్యహని =ప్రతిదినమందును, సాధుసమాగమః=సాధుసంగతి, ధర్మస్య=ధర్మమునకు, యోనిః=కారణము.

దం॥ మూఢుల సాంగత్యమే మోహజాలమునకు పుట్టుక స్థలము. ప్రతిదినమును సాధుసంగతి ధర్మమునకు కారణము. గనుక ధర్మమందిచ్ఛగల వారిచేత అసాధుసంగతిని భేదించి ఎల్లప్పుడును సత్పురుషులతోటి సాంగత్యమునే చేయవలయును.

తా॥ సాధుసంగమమువలన ధర్మము కలుగుచున్నది. అసాధుసంగమమువలన మోహముమాత్రము పుట్టుచున్నది. సాధుసంగమము ఉన్నతికి కారణము. అసాధుసంగమము అధఃపతనమునకుకారణము. సాధుసంగమముచేత జీవనము పొందఁబడును. అసాధుసంగమము మృత్యుముఖమునందు పడవేయుచున్నది. సాధుసంగమము కలిగనేని ఈశ్వరునియందు భక్తియును శ్రద్ధయును వృద్ధిఁబొందుచున్నది. అసాధు సమాగమమందున్నను సంశయము, అవిశ్వాసముపుట్టి మనుష్యుని ఈశ్వరునివలన దూరముగాఁ జేయుచున్నది. అసాధువులయొక్క మాటయే ధర్మబంధమును శిథిలముగా వించుచున్నది. అసాధు సంసర్గముచేత పాపమునందు నిందయు, ధర్మమునందు శ్రద్ధయు, మందమగుచున్నది. గనుక ధర్మార్థియైన జనుడు అసాధు సాంగత్యమును పరిహరించి ప్రతిదినమునను సాధుసంగమమునే సేవించవలయును. దేని సాంగత్యమువలన నీచకామనయును, నీచభావనయును పుట్టుచున్నయదో, దానివలన ఆత్మను రక్షించుకొనవలయును. మఱియు నెవని నెప్పుడును దూషింపఁగూడదు. సాధుత్వము ఆత్మయందు నిర్మలము చేసికొనఁదగినది. సెలయేటి రూపుడైన ఆమంగళమయపురుషునితోఁ గూడుకొనియుండి ఆయన సంబంధమైన శుభాభిప్రాయములను సాధించుటకొఱకు సర్వత్ర సంచరించవలయును.

మూ॥ యస్తునిశ్శ్రేయసంవాక్యం మోహాన్నప్రతిపద్యతే। సదీ
ర్ఘసూత్రోహీనార్థః పశ్చాత్తాపేనయుజ్యతే. ॥౬౭॥

ప॥ యః - తు - నిఃశ్రేయసం - వాక్యం - మోహాత్ - న - ప్రతిపద్యతే - సః - దీర్ఘసూత్రః - హీనార్థః - పశ్చాత్ - తాపేన - యుజ్యతే.

ప్ర॥ యస్తు=ఎవ్వడు, నిఃశ్రేయసం=శ్రేయస్కరమయిన, వాక్యం=వాక్యమును, మోహాత్ =అవివేకమువలన, నప్రతిపద్యతే = గ్రహింపడో, దీర్ఘసూత్రః=ఆలస్యుడును, హీనార్థః=పురుషార్థహీనుడునైన, సః = వాడు, పశ్చాత్=వెనుక, తాపేన=దుఃఖముతో, యుజ్యతే=యోగ్యుడగుచున్నాడు.

దం॥ ఎవ్వడు శ్రేయస్కరమయిన వాక్యమును అవివేకమువలన గ్రహింపడో ఆ ఆలస్యుడును పురుషార్థహీనుడునైన వాడు వెనుక వ్యసనమునుపొంది యోగ్యుడగుచున్నాడు.

తా॥ ఎవనిముఖమువలనైనను కళ్యాణకరమైన వాక్యమును వినడముతోడనే గ్రహింపవలయును. అభిమానాధీనమువలన దానిని అగ్రాహ్యముగాఁ జేయఁగూడదు. ఏది చేయఁదగినదో దానిని శీఘ్రముగా చేయవలయును. మందుడై ఆలస్యముచేయుచు కాలవిడంబనము చేయఁగూడదు. హితమయిన వాక్యమును తిరస్కరించుటయును, చేయఁదగినపనియందు దీర్ఘసూత్రతయును, అనుతాపమాత్రమునకు కారణము.

మూ॥ సతాంమతమతిక్రమ్య యోఽసతాంవర్తతేమతే। శోచన్తేవ్యసనేతస్య సుహృదోనచిరాదివ. ॥౬౮॥

ప॥ సతాం - మతం - అతిక్రమ్య - యః - అసతాం - వర్తతే - మతే - శోచన్తే - వ్యసనే - తస్య - సుహృదః - న - చిరాత్ - ఇవ.

ప్ర॥ సతాంమతం=సత్పురుషులయొక్క అభిప్రాయమును, అతిక్రమ్య=అతిక్రమించి, యః=ఎవ్వడు, అసతాంమతే= అసత్పురుషులయొక్క అభిప్రాయమందు, వర్తతే=ప్రవర్తించుచున్నాడో. సుహృదః = (వాని) మిత్రులు, నచిరాదివ=శీఘ్రకాలములోనే, తస్యవ్యసనే= వానివిపత్తునందు, శోచన్తే=దుఃఖించుచున్నాడు.

దం॥ సత్పురుషుల అభిప్రాయమును అతిక్రమించి యెవ్వడు అసత్పురుషుల మతానువర్తియగుచున్నాడో వానిమిత్రులు శీఘ్రకాలములోనే విపదస్థుడైయుండఁజూచి దుఃఖింతురు.

తా॥ సాధువులయొక్క వాక్యమును గ్రహించవలయును. అసాధువులయొక్క వాక్యమును పరిత్యజించవలయును. ఎవరియొక్క వాక్యమునందును కార్యమునందును కపట ధర్మనిష్ఠతోచదో వారేసాధువులు. సాధువులయొక్క యుపదేశమును అవమానించి విపత్తుఁగలవాడై స్నేహితులను శోకముచేత వ్యాకులమైనవారినిగాఁజేయఁగూడదు ఎవరు నీవుదుఃఖించుచుండగా మిక్కిలియు దుఃఖమునేకలవారు అగుటయేకాక, మఱియు నిన్నుసుఖవంతునిగాఁజూచి సుఖవంతులుగా అగుదురో వారే నీస్నేహితులు. వారలకు దుఃఖమునుకలిగింపవలదు.

మూ॥ అవిసంవాదకోదక్షః కృతజ్ఞోమతిమానృజుః। కీర్తిఞ్చలభతేలోకేనచానర్థేనయుజ్యతే. ॥౬౯॥

ప॥ అవిసంవాదకః - దక్షః - కృతజ్ఞః - మతిమాన్ - ఋజుః - కీర్తిం - చ - లభతే - లోకే - న - చ - అనర్థేన - యుజ్యతే.

ప్ర॥ యస్తు=ఎవడు, అవిసంవాదకః=వివాదముచేయనివాడును, దక్షః=సమర్థుఁడును, కృతజ్ఞః=కృతజ్ఞతగలవాడును, మతిమాన్=బుద్ధిమంతుడును, ఋజుః=సరళత్వముగలవాడును, భవతి=అగుచున్నాడో, సః=వాడు, లోకే=భూలోకమునందు, కీర్తించ=యశస్సును, లభతే=పొందుచున్నాడు. అనర్థేన = అనర్థముకలిగెడు కార్యములతోడ, నచయుజ్యతే = చేర్చఁబడడు.

దం॥ వివాదము చేయనివాడును సమర్థుడును కృతజ్ఞుడును బుద్ధిమంతుడును సరళత్వముగలవాడునైన వాడు ఈలోకమునందు కీర్తిని పొందుచున్నాడు. అనర్థములైన కార్యములతో చేరఁడు.

తా॥ ఎవనితోడనను వివాదముచేయఁగూడదు. ఈశ్వరునియొక్క మంగళభావమనెడి అద్దమును ప్రధానముగాఁజేసికొని క్రోధమును పోఁగొట్టవలయును. అన్యునితోడి స్నేహము వ్యవహారమునను నియామకమగును, ఎప్పుడేకార్యమునఁ బ్రవర్తించువాఁడగునో అప్పుడాకార్యమును నేర్పుతోఁ జేయవలయును. మఱియును సమస్తకార్యములయందును నేర్పుతీతనమును నేర్చుకొనవలయును. ఆప్రకారము చేయుటచేత కార్యోత్కర్షమును, స్వకీయమయినట్టి యున్నతియును, కలుగఁగలదు. ఆ ప్రకారము చేయు

వానియందు కృతజ్ఞుడు కావలయును. ఎవనిచేతనైన నెంత సామాన్యమయిన యుపకారముఁజేయఁబడినను దానినిని మఱువఁగూడదు. ఈశ్వరుఁడు కార్యముయొక్క పరిమాణమును చేయఁడు. మఱియు మంచికోరికకు పరిమాణానుసారముగా పురస్కారమును ఒసగుచున్నాడు. గనుక నీహితసాధనముకొఱకు ఇతరునియొక్క ఇచ్ఛామాత్రమును చూచుటచేతనే కృతజ్ఞుఁడవుకమ్ము. బుద్ధిని పరిశుభ్రము చేయవలయును. వాక్య వ్యవహారమందును సరళత్వమును ఒనర్చవలయును.

మూ॥ కుతఃకృతఘ్నస్యయశః కుతఃస్థానంకుతఃసుఖం।అశ్రద్ధేయః
కృతఘ్నోహికృతఘ్నేనాస్తినిష్కృతిః. ॥౭౦॥

ప॥ కుతః - కృతఘ్నస్య - యశః - కుతః - స్థానం - కుతః - సుఖం - అశ్రద్ధేయః - కృతఘ్నః - హి - కృతఘ్నే - న - అస్తి-నిష్కృతిః.

ప్ర॥ కృతఘ్నస్య=కృతజ్ఞతలేనివానికి, యశః = యశము, కుతః = ఎచ్చట ? స్థానం = ఉనికి, కుతః = ఎచ్చట ? సుఖం = సౌఖ్యము, కుతః= ఎచ్చట? కృతఘ్నోహి = కృతఘ్నుడు ప్రసిద్ధముగా,అశ్రద్ధేయః= మర్యాదకు అర్హుడుకాడు. కృతఘ్నే=కృతఘ్నునందు, నిష్కృతిః = ప్రాయశ్చిత్తము, (దానిని పోఁగొట్టునట్టి యుపాయము), నాస్తి = లేదు.

దం॥ కృతఘ్నునికి యశస్సెక్కడిది ? స్థానమెక్కడిది? సుఖమెక్కడిది ? ప్రసిద్ధముగా, కృతఘ్నుడు మర్యాదకు అర్హుడుకాడు. కృతఘ్నునికి మోక్షములేదు.

తా॥ కృతజ్ఞతకు విపరీతము కృతఘ్నత. ఎవడు, అన్యునిచేత చేయఁబడినయుపకారమును పొందియును దాని నిమిత్తమై తనహృదయమునందుకృతజ్ఞతను అనుభవించడో, ఎవడుఉపకృతుఁడయ్యుఁనుదానిని మనసునందైనను తలంపడో, అన్యునిచేతఁజేయఁబడిన గొప్పయుపకారమును అల్పముగాఁదలంచునో, మఱియు నుపకారికి అభివృద్ధిభావమును మఱచి, అపకారమును కోరునో, వానిని,సాధువులు నరాధమునిగాను, పామరునిగాను, ఎన్నుచున్నారు.

నవమోధ్యాయము.

మూ॥ సంవిభక్తాచదాతాచ భోగవాన్ సుఖవాన్నరః । భవ
త్యహింసకశ్చైవ పరమారోగ్యమశ్నుతే. ॥౭౧॥

ప॥ సంవిభక్తా - చ - దాతా - చ - భోగవాన్ - సుఖవాన్ - నరః - భవతి - అహింసకః - చ - ఏవ - పరం - ఆరోగ్యం - అశ్నుతే.

ప్ర॥ సంవిభక్తాచ = భక్ష్యపేయపదార్థములుఅన్యులకు విభజించియిచ్చి తానును వారితోడ సాపాడుచేసెడువాడును, దాతాచ = దాతృత్వముగలవాడును, భోగవాన్ = అనుభవించెడి వాడును, సుఖవాన్ = సుఖవంతుడును అగు, యః = ఏ, నరః = మనుజుడు, అహింసక ఏవచ = హింసచేయనివాడుగాను, భవతి=అగుచున్నాడో, సః=వాడు, పరంఆరోగ్యం=విశేషమైన ఆరోగ్యమును, అశ్నుతే=అనుభవించుచున్నాడు.

దం॥ భక్ష్యపేయపదార్థములను అన్యులకు విభజించియిచ్చి తానును వారితో సాపడెడివాడును, దాతయును, అనుభవించెడివాడును, సుఖవంతుడునుఅగు ఏమనుజుఁడు హింసచేయనివాడుగా అగుచున్నాడో వాడువిశేష ఆరోగ్యమునను భవించుచున్నాడు.

తా॥ సర్వమునకు ప్రతిపాలకుడగు పరమేశ్వరుడు భక్ష్యపేయాదికమును, ఏయే యితరభోగ్య వస్తువులను, ఇయ్యఁగలఁడో, ఆభోగ్యవస్తువులను పితృ, మాతృ, భాతృ, భగినీ, పుత్ర, కళత్ర, బంధు, బాంధవ, దాస, దాసీజనము మొదలుగాఁగల వారినిగూర్చి మోసముచేయక యథాయోగ్యముగా విభజించి వారందఱితోఁ గలిసికొని భుజింపవలయును. భోగ్యమగు అశనవసనము మొదలగు దేనియందును ఆత్మంభరి కాఁగూడదు. సమస్తమును స్వభోగ్యముకొఱకే పొందితినని ఆలోచింపఁగూడదు. విచారింపగా ముఖ్యముగా పోషింపఁదగిన ఆశ్రితులయొక్క భావమును పూర్తిచేసి, దుఃఖభావముచే ఆక్రమింపఁబడిన దీనులకొఱకు దానమును ఇయ్యవలయును. తన్నుతాను భోగసౌఖ్యమునుండి వంచించుకొనఁగూడదు. కృపణతను, విలాసతను, విడిచి, ధర్మసాధనము నుద్దేశించి, తనశరీరమును, మనస్సును, ధర్మముచేత అనుమోదింపఁబడిన భోగసుఖములు మొదలయినవాటితో పోషింపవలయును. ఎవనిని ద్వేషింపఁగూడదు.

మూ॥ పాత్రస్యహివిశేషేణశ్రద్ధదానతయైవచ।అల్పంవాబహు
వాప్రేత్య దానస్యావాప్యతేఫలం. ॥౭౨॥

ప॥ పాత్రస్య - హి - విశేషేణ - శ్రద్ధదానతయా - ఏవ - చ - అల్పం - వా - బహు-వా - ప్రేత్య - దానస్య - అవాప్యతే - ఫలం.

ప్ర॥ పాత్రస్య హివిశేషేణ=దానము తీసికొనెడి వారియోగ్యతా విశేషమునుబట్టి, శ్రద్ధదానతయా=దానము చేసెడివారి శ్రద్ధకుతగ్గట్టు, అల్పంవా=దానమల్పమైనను, బహువా=దానమధికమైనదైనను, ప్రేత్య = ఈలోకమునుండి గతించి, దానస్యఫలం=దానమునకు ఫలమును, అవాప్యతే=పొందఁబడుచున్నది.

దం॥ దాతలు తమశ్రద్ధానుసారముగానున్న దానముచేసెడి పాత్రముయొక్క యోగ్యతానుసారముగానున్న దానము అల్పమయ్యును బహువుఅయి లోకాంతరమునందు బహుఫలమును పొందెదరు.

తా॥ అల్పమైనను అధికమయినను ఏది ఇచ్చుటకు శక్యమగునో దానిని పాత్రమెఱిగి శ్రద్ధతో ఇయ్యవలయును. దాతయొక్క శ్రద్ధను, పాత్రముయొక్క యోగ్యతను, అనుసరించి, దానజనిత పుణ్యమునకు తారతమ్యము కలుగుచున్నది. యాచకులు నిందించుదురను బుద్ధిచేత విరక్తుడై యేమియిచ్చునో దానిచేత యాచక నిందవలన ముక్తుడగుచున్నాడు. అది ధర్మమని యెన్నఁబడదు. ఎవ్వనికొఱకు ఇచ్చుటయందు ఆలస్యమగు అసత్కర్మయిందైనను ఉత్సాహదానము కలుగునో వానికి ఇచ్చినదానము ధర్మానుమోదితము కాదు. ఎవ్వడైతే సత్యముగానే దరిద్రముచేత పీడింపఁబడినవాడో, ఎవనికైతే దాతలయొక్క అనుగ్రహమే రక్షకమో, వాఁడే, ధానమునకుయోగ్యుఁడయిన పాత్రుఁడు. అటువంటి సత్పాత్రునికి తనకు సాధ్యమయినమట్టుకు శ్రద్ధతో దానము చేయఁదగినది.

మూ॥ దానాన్నదుష్కరంతాత.పృథివ్యామస్తికిఞ్చన । అర్థే
చమహతీతృష్ణా సచదుఃఖేనలభ్యతే. ౭౩॥

ప॥ దానాత్ - న - దుష్కరం - తాత - పృథివ్యాం - అస్తి-కిఞ్చన - అర్థే - చ - మహతీ - తృష్ణా - సః - చ - దుఃఖేన - లభ్యతే.

ప్ర॥ హేతాత=ఓతండ్రీ, పృథివ్యాం=భూతలమునందు, దానాత్=ఈవికంటె, దుష్కరం = అరుదైనది, కిఞ్చన = కించిత్తైనను, నాస్తి = లేదు. అర్థేచ = ధనమునందు, మహతీతృష్ణా = అత్యాశ. సచ = ఆ అర్థమును, దుఃఖేన=కష్టముచేత, లభ్యతే=ఆర్జింపఁబడుచున్నయది.

దం॥ ఓతండ్రీ! దానమునకంటె దుష్కరమైన పదార్థము భూమియందు కించిత్తైననులేదు. ధనమునందత్యాశ. కలుగుచున్నది. ఆధనమును కష్టముచేత ఆర్జింపఁబడుచున్నది.

తా॥ ఈభూమియందు తిరుగుచుగా జనులందఱు ధనాశచేత వ్యాకులురై సంచరించుచున్నారు. ధనమును అనేకవిధములైన ఆయాసములచేత పొందఁదగినది. బహు ఆయాసముచేతను, బహు క్లేశముచేతను, ధనము సంపాదింపఁబడినదగును. ఎవనియందు అతి ప్రయత్నముచేత బాధ్యతయును, ఏ స్వప్రయోజనమునులేదో, వానియందెవ్వడు అర్థదానమును గూర్చి ధర్మమాత్రమును కోరుచున్నాడో, వాని నతిక్రమించువాడై ఎవడును దానము చేయుటకొఱకు సమర్థుఁడుకాఁడు. గనుకనే, దానము దుష్కరమయిన కర్మముఅని చెప్పఁబడుచున్నయది. ఎవడుపరమ బంధువైన పరమేశ్వరునియొక్క ప్రియకార్య సాధనోద్దేశ్యముచేత అర్థమును ఆర్జించుచున్నాడో, ఎవడు కేవలము అర్థముకొఱకే అర్థమునందు ప్రేమను చేర్చడో, వాడే, దరిద్రులకొఱకు దానధర్మము చేయువాడై, కృతపుణ్యుడగును.

మూ॥ అన్యాయాత్సముపాత్తేన దానధర్మో ధనేనయః।క్రియతే
నసకర్తారం త్రాయతే మహతోభయాత్. ॥౭౪॥

ప॥ అన్యాయాత్ - సముపాత్తేన - దానధర్మః-ధనేన- యః-క్రియతే-న-సః-కర్తారం-త్రాయతే-మహతః - భయాత్.

...త్=అన్యాయమువలన, సముపాత్తేన = సంగ్రహిం
...నధర్మః=ఏదానధర్మము, క్రియతే=చేయఁ
= చేయువానిని, మహతఃభయాత్ =
...ండి, నత్రాయతే=రక్షింపదు.
...చే ఏ దానధర్మము చేయఁబడు

చున్నయదో, అది దాన్ని చేసెడివానిని పాపమువల్ల కలిగెడి మహద్భయమునుండి రక్షించనేరదు.

తా॥ దానముకొఱకు అన్యాయముగా ధనము నార్జింపఁగూడదు. అటువంటి దానముచేత పుణ్యము పొందఁబడదు. విచారింపగా అట్లుచేయఁబడిన అన్యాయార్జితమువలన పుట్టిన పాపసమూహమున పడినవాఁడై, నరకయంత్రమును పొందుచున్నాఁడు. గనుక ధనమును ఇచ్చుటయందు సామర్థ్యము లేనివాఁడయ్యెనేని అపుడు అనేకములగు అన్యాన్యోపాయములచేతను దుఃఖవంతులయొక్క దుఃఖమును పోఁగొట్టుటయందు ప్రవర్తించినవాఁడై యుండవలయును. అన్యాయముచేత నెప్పుడును ధనమును హరింపఁగూడదు. ఆర్జింపఁగూడదు.

మూ॥ న్యాయోపార్జితవిత్తేన కర్తవ్యం జ్ఞానరక్షణం । అన్యాయేన తుయోజీవేత్ సర్వధర్మబహిష్కృతః. ॥౭౫॥

ప॥ న్యాయోపార్జితవిత్తేన - కర్తవ్యం - జ్ఞానరక్షణం-అన్యాయేన-తు-యః - జీవేత్ - సర్వధర్మబహిష్కృతః.

ప్ర॥ న్యాయోపార్జితవిత్తేన = న్యాయముగా ఆర్జించినధనముచేత, జ్ఞానరక్షణం=జ్ఞానరక్షణము, కర్తవ్యం= చేయఁదగ్గది. యః=ఎవ్వఁడు, అన్యాయేన = అన్యాయముచేత, జీవేత్ = జీవించుచున్నాఁడో, సర్వధర్మబహిష్కృతః = వాఁడు అన్నిధర్మములనువిడిచి భ్రష్టుఁడగును.

దం॥ న్యాయోపార్జిత ధనముచే జ్ఞానరక్షణమును చేయవలయును. అన్యాయముచే జీవించువాఁడు సర్వధర్మములనువిడిచి భ్రష్టుఁడగుచున్నాఁడు.

తా॥ తనబ్రతుకును నిర్వహించుటకొఱకును, అవశ్యము పోషింపఁదగిన పరివారజన సమూహమును పరిపాలించుటకొఱకును, అన్యాయముచేత ధనము నార్జింపఁగూడదు. న్యాయాన్యాయవివేకముకొఱకు ఈశ్వరుఁడు ఏధర్మజ్ఞానమును ఇచ్చెనో ఆయీశ్వర సంబంధమయిన
ఈక్షణ భంగురమయిన జీవనరక్షణము
ముచేత జీవనము నిర్వహింపఁదగినదా
ముగా మృత్యువువంటిది. మఱి
మృత్యువే పొందఁబడెనేని అ

మూ॥ శక్త్యాన్నదానంసతతం తితిక్షా ధర్మనిత్యతా । యథార్థాం ప్రతిపూజాంచసర్వభూతేషు వైసదా. ॥౭౬॥

ప॥ శక్త్యా-అన్నదానం - సతతం- తితిక్షా-ధర్మనిత్యతా-యథార్థాం-ప్రతిపూజాం - చ - సర్వభూతేషు - వై - సదా.

ప్ర॥ శక్త్యా = శక్త్యానుసారముగా, సతతం = ఎల్లప్పుడు, అన్నదానం = అన్నదానమునను, తితిక్షా = సుఖదుఃఖముల నోర్చుటయును, ధర్మనిత్యతా = నిత్యము ధర్మము నాచరించుటయును, యథార్థాంవై=తగునట్లుగానే, సదా = ఎల్లప్పుడు, సర్వభూతేషు = అన్నిభూతములయందును, ప్రతిపూజాంచ = ఆదరణమును చేయుటయును అనుష్ఠింపవలెను. ఈసమస్తమును ఎల్లప్పుడును చేయఁదగినది.

దం॥ శక్త్యానుసారముగా సతతము అన్నదానము చేయవలయును. సుఖదుఃఖములను ఓర్చవలయును. నిత్యము ధర్మము నాచరింపవలయును. తగినట్లు అన్నిభూతములయందును సదా ఆదరణ నుంచవలయును.

తా॥ క్షుద్బాధచేత మనుష్యుఁడు శీఘ్రముగా అసహిష్ణువగుచున్నాఁడు. మనుష్యుఁడు సాంసారిక వివిధబాధలను సహించియు జీవించుచున్నాఁడు. జనుఁడు మిక్కిలిగ అన్నములేకపోవుటయందు మృత్యుముఖమున పడుచున్నాఁడు. గనుక ముందుగా ఆకలిచేత పీడితులగు వారికొఱకు అన్నమునుపెట్టవలెను. ఈశ్వరుఁడు ఎవరినుద్దేశించి అన్యోన్య విరుద్ధమైన శీతగ్రీష్మాదికమును సృజించెనో వారినుద్దేశించియే సుఖదుఃఖాదికమును ప్రేరణచేసెను. గనుక తితీక్షను అభ్యసింపవలయును. తితీక్షాభ్యాసము కలుగుచుండఁగా, ఏది సేవింపఁదగినదో, ఏదివిడువఁదగినదో, అది పృథగ్భావముచేత నిశ్చయించుటకొఱకు సమర్థమగును. ఏది తిరస్కరింపఁదగినదో దానిని తిరస్కరించుటయందు సామర్థ్యము కలుగుచున్నది. ఏది విడువఁదగినది కాదో దానినిగురించి శ్రమయును కలుగదు. ప్రతిదినము ఈశ్వరుని ఆరాధింపవలయును. కళ్యాణకరమైన ధర్మమును ఎప్పుడును బాగుగ చేయవలయును. గురుజనుల విషయమున స్నేహవినిమయముచేత భక్తిని చేయవలయును. బంధువులయందు ప్రీతి వినిమయముచేత ప్రేమను చూపవలయును. స్నేహాస్పదు

లయందు భక్తి వినయములచేత స్నేహము నుపయోగింపవలయును. శత్రు నినైనను, తనవానినైనను, ఎల్లరను, యోగ్యముగునట్టు పూజింపవలయును.

మూ॥ దేయమార్తస్యశయనం పరిశ్రాన్తస్యచాసనం। తృషి
తస్యచపానీయం క్షుధితస్యచభోజనమ్. ॥౭౭॥

ప॥ దేయం - ఆర్తస్య - శయనం - పరిశ్రాన్తస్య - చ - ఆసనం- తృషితస్య - చ - పానీయం, క్షుధితస్య - చ - భోజనం.

ప్ర॥ ఆర్తస్య = పీడితునికి, శయనం = పడకను, పరిశ్రాన్తస్య = బడలికం జెందినవానికి, ఆసనం = అసనమును, తృషితస్య = దప్పిఁగొనినవానికిని, పానీయంచ = జలమును, క్షుధితస్య = ఆకలిగొనినవానికి, భోజనంచ = భోజనమును, దేయం = ఇయ్యఁదగ్గది.

దం॥ రోగికిపడకను, అలసటపొందినవానికి ఆసనమును, దప్పిఁగలవారికి దాహమును, ఆకలిగొన్నవారికిభోజనమును, ఇయ్యఁదగ్గది.

తా॥ ఎవనికేది ప్రయోజనమగునో వానికొఱకదే ఇయ్యఁదగినది. దాని నీ ప్రకారముగా సమయోచిత దానముచేత ప్రతి గ్రహించువాడును ప్రకృతోపకారమును పొందుచున్నాడు. దాతయును ద్విగుణఫలమును పొందుచున్నాడు, గనుక ఎవని కేదిలేదో వానికొఱకదే ఇయ్యవలయును. ఈశ్వరుడుం మనకీప్రకారముగానే ఇచ్చుచున్నాడు.

మూ॥ అన్నదఃసుఖమాప్నోతి సుతృప్తఃసర్వవస్తుషు। భూమి
దానాత్పరంనాస్తి విద్యాదానంతతోధికం. ॥౭౮॥

ప॥ అన్నదః - సుఖం - ఆప్నోతి - సుతృప్తః - సర్వవస్తుషు - భూమిదానాత్ - పరం - న-అస్తి - విద్యాదానం - తతః - అధికం.

ప్ర॥ సర్వవస్తుషు = అన్నివస్తువులమధ్య, అన్నదః=అన్నదానముచేసెడివాడు, సుతృప్తస్సన్=మంచితృప్తికలిగినవాడై, సుఖం = సౌఖ్యమును, ఆప్నోతి = పొందుచున్నాడు. భూమిదానాత్ = భూమిదానముకంటె, పరం=శ్రేష్ఠమైనది, నాస్తి = లేదు. విద్యాదానం=విద్యాదానము, తతః= దానికంటె, అధికం = ఎక్కువయినదగును.

దం॥ అన్నివస్తువులకంటె అన్నదానముచేసెడివాడు తృప్తికలవాడై సుఖమునుపొందుచున్నాడు. భూదానముకంటె శ్రేష్ఠమైనదిలేదు, విద్యాదానము దానికంటె నెక్కువయినదగును.

తా॥ ధనమే దానమునకు వస్తువు అనిమాత్రము తెలిసికొనఁగూడదు. అన్నదాన మాక్షణమందే మిక్కిలి తృప్తిని కలిగించుచున్నది. ఏ హేతువువలన భూదానము బహుకాలమునకు నశించనదగునో ఆ కారణమువలననే భూదానము మిక్కిలి గొప్పదగుచున్నది. విద్యాదానము అన్నిటికంటెను శ్రేష్ఠమైనది. అదియెట్లనగా:—విద్యను గ్రహించువానికి ఇహలోక పరలోక సంబంధములగు మంగళములు కలుగుచున్నవి.

మూ॥ ఔషధంపథ్యమాహారంస్నేహాభ్యఙ్గంప్రతిశ్రయం। దానా
న్యేతానిదేయాని హ్యన్యానిచవిశేషతః। దీనాన్ధకృపణా
దిభ్యః శ్రేయస్కామేనధీమతా. ॥౭౯॥

ప॥ ఔషధం - పథ్యం - ఆహారం - స్నేహాభ్యఙ్గం - ప్రతిశ్రయం - దానాని - ఏతాని - దేయాని - హి - అన్యాని - చ - విశేషతః - దీనాంధకృపణాదిభ్యః - శ్రేయస్కామేన - ధీమతా.

ప్ర॥ శ్రేయస్కామేన = శ్రేయస్సును కోరెడి, ధీమతా = బుద్ధిమంతునిచేత, ఔషధం = ఔషధము, పథ్యం = పథ్యము, ఆహారం = ఆహారము, స్నేహాభ్యఙ్గం = తైలాభ్యంగము, ప్రతిశ్రయం = గృహము, ఏతానిదానానిచ = ఈదానములను, విశేషతోహి = విశేషముగా, అన్యానిచ = ఇతరదానములను, దీనాంధకృపణాదిభ్యః=దీనాంధకృపణాదులకొఱకును, దేయాని = ఇయ్యఁదగ్గది.

దం॥ యశముకోరెడి బుద్ధిమంతులచే ఔషధము, పథ్యము, ఆహారము, తైలాభ్యంగము, ఆశ్రయము, ఈదానములును, విశేషించిన యితరదానములును, దీనాంధకృపణాదులకొఱకు ఇయ్యఁదగ్గది.

తా॥ అనర్హునకు దానము నియ్యఁగూడదు. ఎవరు దానమును పుచ్చుకొని అసత్కార్యమందు ఖర్చుచేయుదురో వారికొఱకును ఏమియు నియ్యఁగూడదు. ఎవరు కష్టపడలేనివారో, ఎవనికి దానమును గ్రహించుటకంటె అన్యమగు ఉపాయములేదో, ఎవరు స్వశక్తిచేత కుటుంబపోషణమును చేసికొనుటకు సమర్థులుకారో, [illegible]కొఱకు యథా యోగ్యముగ దానము నిచ్చి దానమునకు సార్థకతను కలిగింపవలయును.

మూ॥ శక్తః పరజనే దాతా స్వజనే దుఃఖజీవిని । మధ్వాపాతో
విషాస్వాదః స ధర్మప్రతిరూపకః. ॥౨౦॥

ప॥ శక్తః-పరజనే - దాతా-స్వజనే - దుఃఖజీవిని - మధ్వాపాతః-విషాస్వాదః - సః - ధర్మప్రతిరూపకః.

ప్ర॥ స్వజనే = అవశ్యము పోషింపవలసిన పితృమాత్రాది జనము, దుఃఖజీవిని సతి = కష్టజీవులగుచుండగా, శక్తః = దానముచేయ శక్తిగల, (యః=ఏజనుడు), పరజనే=సంబంధులు కాని ఇతరజనమునందు, దాతా=దాతయైయుండునో, (తస్య=వానియొక్క, సః=ఆదానవిశేషము), ధర్మప్రతిరూపకః=ధర్మముయొక్క మాఱువేషము అగుచున్నది. (నతుధర్మ ఏవ=ధర్మమే కాదు). యతః=ఏకారణమువలన, మధ్వాపాతః = మధురోపక్రమముఁగలదియును, విషాస్వాదః =విషమే ఉత్తరఫలముగాఁగలదో, (తస్మాత్= ఆకారణమువలన, ఏతత్ =ఇది, న కార్యమ్=చేయఁగూడదు.)

దం॥ అవశ్యము పోషింపవలసిన పితృమాత్రాది జనము దుఃఖజీవులగుచుండగా దానముచేయ శక్తిఁగల ఎజనుడు తన సంబంధులుకాని ఇతర జనమునందు దాతయైయుండునో (వానియొక్క ఆదానవిశేషము) ధర్మముయొక్కమాఱువేషమగుచున్నది. అది ధర్మమే కాదు. ఏకారణమువలన యశస్కరమగుటచే మధురోపక్రమముఁగలదియును, విషమే ఉత్తరఫలముగాఁ గలదియునో, (ఆకారణమువలన ఇది చేయఁగూడదు.)

తా॥ వృద్ధపితృ మాతృపుత్రకళత్రాద్యవశ్యపోష్యవర్గముయొక్క లేమిడి దుఃఖమును ముందు తొలగించవలయును. ఎవడు వారిని దుఃఖపెట్టిగాని, దుఃఖమునుండి విడిపింపకగాని, అన్యులకిచ్చుటకొఱకు ఉద్యుక్తుడగునో, వానికది సిద్ధమైనధర్మము నాచరించుటకాదు.

అష్టమోధ్యాయము.

మూ॥ ప్రజ్ఞయా మానసం దుఃఖం హన్యాత్ శారీరమౌషధైః ।
న శోచన్తి కృతప్రజ్ఞాః పశ్యన్తః పరమాం గతిమ్. ॥౨౧॥

ప॥ ప్రజ్ఞయా - మానసం - దుః[illegible] - హన్యాత్ - శారీరం - ఔషధైః - న-శోచన్తి - కృతప్రజ్ఞాః - పశ్యన్తః - పరమాం - గతిమ్.

ప్ర॥ ప్రజ్ఞయా=జ్ఞానముచేత, మానసం దుఃఖం =మనోదుఃఖమును న్ను, ఔషధైః=ఔషధములచేత, శారీరం=శరీరదుఃఖమునున్ను, హన్యాత్ =హతముచేయవలయును. కృతప్రజ్ఞాః=కృతబుద్ధిగలవారలు, పరమాం గతిం=పరమగతిని, పశ్యంతః=చూచుచున్నవారలై (అనుభవించుచున్న వారలయి), న శోచంతి =దుఃఖింపరు.

దం॥ ప్రజ్ఞచేత మనోదుఃఖమునున్ను ఔషధములచేత శారీరిక దుఃఖమునున్ను హతముచేయవలయును. కృతబుద్ధిగలవారలు పరమగతిని చూచుచు, అనుభవించుచు, దుఃఖింపరు.

తా॥ ఏప్రకారము శరీరసంబంధమగు రోగము కలిగినప్పుడు ఔషధములచేత దానికి ప్రతీకారముచేయుట యుక్తమైనదో, ఆ ప్రకారముగానే మానసికదుఃఖము కలిగినప్పుడును పరమగతి నిస్మరించుటచేత దానికి ప్రతిక్రియ చేయవలయును. ఎల్లప్పుడును వివేకముతోఁ గూడుకొనినవాడై పరమార్థవస్తు విచారమునందు ప్రవర్తించవలెను. పరివర్తనశీలమైన ఈ యవస్థయందు సుఖదుఃఖములయొక్క ఆశ దృఢముగా రక్షించుకొనఁగూడదు. ఈ భూమి మనకు శిక్షాస్థానము. నిత్య సుఖభోగమునకు స్థానముకాదు. ఒక్కడైన పరమేశ్వరుడే నిత్యసుఖమునకు, నిత్యశాంతికి, స్థానమైనవాఁడు. అతడే మనకు శ్రేష్ఠమైన లోకము. అతడే మనకు శ్రేష్ఠమైన గతి. అతడు మనయొక్క సమీపమునందుండి మనసర్వావస్థలను చూచుచున్నాడు. మనకు మంగళమగును గాక! అను ఇట్టి ఒక్క కోరికయే, ఆతని సంబంధమైనది. ఏ యుపాయముచేత మనకు సద్గతికలుగఁగలదో ఆయనదానిని తెలిసికొనియున్నాడు. మనయొక్క కళ్యాణముకొఱకు ఆతడు దేనిని చేయుచున్నాడో అది మఱొక విధముగ అగునట్టుచేయుట కెవ్వడును సమర్థుడుకాదు. పుత్రులను దుఃఖభారాక్రాంతులనుగాఁజూచి తండ్రి ఉదాసీనుడైయుండునా యేమి? ఈ వర్తమానావస్థమనమీద పడుచున్నప్పుడు అతనికి తెలియదా యేమి? అతని సంబంధములగు అపరివర్తనీయములైన మంగళకామనలు స్తబ్ధములైయుండునా యేమి? ఎప్పుడును అట్లుకావు. మోహాక్రాంతులమై మనము శోకాద్యభిభూతులమగుచున్నారము. గనుక ఈ వర్తమానావస్థయందే సమస్త దృష్టినిని ఉంచకూడదు. ఆ పరమగతినే ఆలోచించి మానసికదుఃఖమును నశింపఁజేయవలయును.

మూ॥ మానంహిత్వాప్రియోభవతి క్రోధంహిత్వానశోచతి ।
కామంహిత్వాఽర్థవాన్భవతి లోభంహిత్వా సుఖీ
భవేత్. ॥౮౨॥

ప॥ మానం - హిత్వా - ప్రియః - భవతి - క్రోధం - హిత్వా - న - శోచతి - కామం - హిత్వా - అర్థవాన్ - భవతి - లోభం - హిత్వా - సుఖీ - భవేత్.

ప్ర॥ మానం=స్వాభిమానమును, హిత్వా=త్యజించి, ప్రియః=అందఱికిని ప్రియుఁడు, భవతి=అగుచున్నాఁడు. క్రోధం=క్రోధమును, హిత్వా=విడిచి, నశోచతి=దుఃఖించఁడు. కామం=కోరికను, హిత్వా=విడిచి, అర్థవాన్=ధనవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు. లోభం=లోభత్వమును, హిత్వా=విడిచి, సుఖీ=సుఖముకలవాఁడు, భవేత్=అగును.

దం॥ స్వాభిమానము విడిచి అందఱికిని ప్రియుఁడు కావలయును. క్రోధము విడిచి దుఃఖశూన్యుఁడు కావలయును. ధనాకాంక్ష విడిచి ధనవంతుఁడు కావలయును. లోభగుణమును విడిచి సుఖపడవలయును.

తా॥ అహంకారమును విడువవలయును. ధనమానసౌందర్యాది జన్యమైనట్టియు, జ్ఞానధర్మాది హేతుకమైనట్టియు, గర్వమును లోకమునందు ప్రకాశింపఁజేయఁగూడదు. మనస్సునను గర్వముఁగలవానినిగాఁ జేయఁగూడదు. గర్వమాక్రమింపఁబడుచుండగా తనయొక్క పతనము మిక్కిలి సమీపమైనదని తెలిసికొని, ఈశ్వర శరణ్యమును పొందవలయును. మంగళమయుఁడైన యీశ్వరుఁడు గర్వితుఁడైన పుత్రుని నీతికలవానినిగాఁ జేయుటకొఱకు అహంకారమును నశింపఁజేయుచున్నాఁడు. మనుష్యులును దానిని నిందించుచున్నారు. క్రోధముచేత అధీనుఁడు అయి, అన్యులకు ప్రతిహింస చేయుటయందు ప్రవర్తించుచుండగా, పశ్చాత్ (అనంతరమున అనుసరించిన) దుఃఖముచేత దహింపఁబడుచున్నాఁడు. గనుక క్రోధమునువిడిచి దుఃఖశూన్యుఁడు కావలయును. ఏయేవిధముగ వాసన (కోరిక) వృద్ధిఁబొందుచున్నదో ఆయా విధముగనే మనకు లేమిడి ప్రకాశించుచున్నది. ఎవఁడు అర్థోపార్జనముయొక్క యుద్దేశ్యమును మఱచి ధనస్పృహామాత్రమును తృప్తిని పొందించు

టకొఱకు ధనోపార్జనమందు ప్రవర్తించినవాఁడగునో అట్టివాఁడు చిరకాలము దుఃఖవంతుఁడును, బహుకాలము దరిద్రుఁడును అగును. గనుక ఎవఁడు వాసనను నిగ్రహించుటకు సమర్థుఁడగునో వాఁడే ఐశ్వర్యవంతుఁడు. ఎవఁడు లోభమును విడుచుటకొఱకు శక్తుఁడగునో వాఁడే సుఖవంతుఁడు.

మూ॥ క్రోధఃసుదుర్జయశ్శత్రు ర్లోభోవ్యాధిరనన్తకః । సర్వ
భూతహితఃసాధు రసాధుర్నిర్దయస్స్మృతః. ॥౮౩॥

ప॥ క్రోధః - సుదుర్జయః - శత్రుః - లోభః - వ్యాధిః - అనంతకః - సర్వభూతహితః - సాధుః - అసాధుః - నిర్దయః - స్మృతః.

ప్ర॥ క్రోధః=క్రోధము, సుదుర్జయః=జయించుటకు అతిదుర్లభమైన, శత్రుః=శత్రువు. లోభః=లోభము, అనంతకః=అంతములేని, వ్యాధిః=వ్యాధి. సర్వభూతహితః=సమస్తభూతములకును హితుఁడైనవాఁడు, సాధుః=సాధువు. నిర్దయః=దయాశూన్యుఁడు, అసాధుః=సాధువుగాఁడని, స్మృతః=స్మృతికర్తలచేతఁ జెప్పఁబడుచున్నది.

దం॥ క్రోధముజయించుటకు అతిదుర్లభమైన శత్రువు. లోభము అంతములేనివ్యాధి. సర్వభూతములకు హితుఁడైనవాఁడు సాధువు. దయాశూన్యుఁడు సాధువుకాఁడని స్మృతికర్తలచేత చెప్పఁబడుచున్నది.

తా॥ క్రోధమునకు సమానమైన అనిష్టమును చేయఁగలశత్రు వెవఁడును లేఁడు. లోభమువలెనే బంధనమును ఇచ్చెడివ్యాధి యేదియును లేదు. క్రోధమునకంటె లోభమువలన కఠినత పుట్టుచున్నది. ఆకఠినత మనుష్యుని సాధుత్వమునుండి భ్రష్టుని చేయుచున్నది. క్రోధమున్ను అన్యునికి బంధమును కలిగించుట కుత్సాహముకలవానినిగాఁ జేయుచున్నది. లోభమున్ను ఆత్మంభరియొక్క సమీపమునందు సంపదగలవానినిగూర్చి సాధుగుణమును బలిని ఇచ్చెడికొఱకు చెప్పుచున్నది. నరహత్యాదికమున్ను పాపకర్మ సముదాయమున్ను క్రోధలోభములచేతనే అనుష్ఠింపఁబడినదగును. గనుక క్రోధమును లోభమును విడిచిపెట్టవలయును. మఱియును అందఱియందును దయకలవాఁడై యుండవలయును.

మూ॥ దాన్తఃశమపరశ్శశ్వ త్పరిక్లేశంనవిన్దతి । నచతప్యతిదా
న్తాత్మా దృష్ట్వాపరగతాంశ్రియం. ॥౮౪॥

ప॥ దాన్తః - శమపరః - శశ్వత్ - పరిక్లేశం - న-విన్దతి - న-చ-తప్యతి - దాన్తాత్మా - దృష్ట్వా - పరగతాం - శ్రియం.

ప్ర॥ యోహి=ఎవడు, దాంతః = జితేంద్రియుడును, శమపరః = వశమైన మనసుగలవాడును, (భవతి=అగుచున్నాడో, సః=వాడు,) శశ్వత్ = మరలమరల, పరిక్లేశం=వ్యసనమును, నవిన్దతి = పొందడు. దాంతాత్మా = వశీకృతాంతఃకరణముఁగలవాఁడు, పరగతాంశ్రియం=అన్యులకు వచ్చియుండెడి సంపత్తును, దృష్ట్వా = చూచి, నచతప్యతి=తపింపడు.

దం॥ శాంత దాంత సమన్వితులయినవారు మరలమరల వ్యసనము పొందరు. దాంతస్వభావముగల ఆత్ములు పరులకువచ్చిన సంపత్తునుచూచి తపింపరు.

తా॥ ప్రతిదినమునందును ఆత్మను శిక్షించుకొనవలయును. ఆత్మను శోషించుకొనవలయును. ఆత్మను ధర్మమందా సక్తిగలదానినిగాఁ జేయవలయును. ఎవడు తనయొక్క ఇంద్రియములను, అంతఃకరణమును, స్వాధీనము చేసికొనుటకు సమర్థుడగునో వానికి దుఃఖకారణమైనదేదియునులేదు. ఎవడు మనస్సును అణచుటకు సమర్థుడుకాడో వానికి నాలుగుదిక్కులయందును బంధనముకలుగును. వాడు కేవలము తనయొక్కవిపత్తుచేతనే ఆర్తుడుకాడు. మఱియును అన్యుల సంబంధమగు సౌభాగ్యమున్న ఆతని హృదయమును వ్యథపెట్టుచున్నయది.

మూ॥ యఈర్ష్యుః పరవిత్తేషు రూపేవీర్యేకులాన్వయే । సుఖసౌ
భాగ్యసత్కారే తస్యవ్యాధిరనన్తకః. ॥౮౫॥

ప॥ యః - ఈర్ష్యుః - పరవిత్తేషు - రూపే - వీర్యే - కులాన్వయే - సుఖసౌభాగ్య సత్కారే - తస్య - వ్యాధిః - అనన్తకః.

ప్ర॥ పరవిత్తేషు=పరులధనమునందును, రూపే = రూపమునందును, వీర్యే=శౌర్యమునందును, కులాన్వయే=శ్రేష్ఠవంశపరంపరయందును, సుఖసౌభాగ్యే=సుఖసౌభాగ్యములయందును, సత్కారే=సత్కార్యమునందును, యః=ఎవ్వడు, ఈర్ష్యః=ఓర్వలేనివాడైయున్నాడో, తస్యవ్యాధిః = వానివ్యాధి, అనన్తకః = అంతములేనిది.

దం॥ పరుల ధనరూపశౌర్యములయందును, పరులశ్రేష్ఠవంశసంతతియందును, వారిసుఖసౌభాగ్య సత్కారములయందును, ఎవడు ఓర్వలేనివాడై యున్నాడో, వాని వ్యాధి అంతములేనిది.

తా॥ ఇతరుల సంపదనుగూర్చిన వ్యసనముతో సమానమగు అన్యమైన వ్యాధి యేదియునులేదు. అన్యులయొక్క మంగళమునుగూర్చి ఎవనికి ద్వేషము కలుగునో వానియొక్క మనస్సునందు స్వచ్ఛందముండదు. వానికి శాంతియొక్కవార్త ఎక్కడిది? ఈ సంసారమునం దెవడు ఎంత ఉన్నతిఁగలవాడై శుభఫలము ననుభవించునో వాడు అజ్ఞానమువలన ఈర్ష్యనుచేయుచున్న వానిహృదయ మందిరమునందు అంతమట్టుకు దెబ్బను ఉంచుచున్నాడు. ఎంత ఉన్నతిగల మనుష్యుడు శత్రుపార్శ్వములనుగూర్చి ప్రకాశించునో అంతమట్టుకు విశుద్ధమైన ప్రీతిచేత మహానుభావత్వమును పరించి ఈర్ష్యను జయించవలయును. అందఱియొక్క మంగళములయందును తన మంగళము ప్రవేశించియున్నదని తెలిసికొని క్షుద్రత్వమును విడువవలయును.

మూ॥ మిత్రధ్రుక్ దుష్టభావశ్చ నాస్తికోథాన్నృజుశ్శఠః । గుణ
వన్తఞ్చయోద్వేష్టి తమాహుఃపురుషాధమమ్. ॥౮౬॥

ప॥ మిత్రధ్రుక్ - దుష్టభావః - చ - నాస్తికః - అథ - అనృజుః-శఠః - గుణవన్తం - చ - యః - ద్వేష్టి - తం - ఆహుః - పురుషాధమం.

ప్ర॥ మిత్రధ్రుక్=మిత్రద్రోహియును, దుష్టభావః=దుష్టస్వభావముగలవాడును, నాస్తికశ్చ=నాస్తికుడును, (జగత్తుకుమూలమైన ఆత్మయే లేదనియు, పరలోకము లేదనియుఁ జెప్పువాఁడు), అథ = మఱియు, అనృజుః =కుటిలుడు, శఠః=మూర్ఖుడగు, యః=ఎవ్వడు, గుణవన్తం=గుణముగలవానిని, ద్వేష్టి=ద్వేషించుచున్నాడో, తం=వానిని, (పండితాః=పండితులు) పురుషాధమం=పురుషాధముడని, ఆహుః=చెప్పెదరు.

దం॥ ఎవ్వడు మిత్రద్రోహియో, దుష్టస్వభావముగలవాడో, నాస్తికుడో, మఱియు కుటిలుడో, మూర్ఖుడో, గుణవంతులను ద్వేషించెడివాడో, వానిని పురుషాధముడని పండితులు చెప్పుదురు.

తా॥ మిత్రునియొక్క ముక్త హృదయమునందు ప్రవేశించి తనయొక్క దుష్టాభిప్రాయమునున్ను, సాధనమునున్ను, ప్రత్యక్షముగాఁగాని, పరంపరగాఁగాని, వానికి అనిష్టమునుగాఁ బ్రవర్తింపఁజేయుట మిత్రద్రోహ మనఁబడును. మిత్రద్రోహరూపమహాపాతకమునకు దూరమున ఎల్లప్పుడు నుండవలయును. ఏ అయోగ్యమైన అభిప్రాయము తనయందున్నదగునో అప్పుడు అదే దుష్టభావము. దుష్టస్వభావమువలననున్ను అయోగ్యమైన ఇచ్ఛవలననున్ను ఎప్పుడును సదనుష్ఠానము కలుగదు. ఈశ్వరునిగూర్చి ఎప్పుడును శ్రద్ధలేనివాఁడు కాఁగూడదు. ఆ యీశ్వరునియందు విశ్వాసము లేకపోవుటయున్ను సందేహమున్ను మహా పాపమునకంటె భయంకరమైనది. ఎవఁడు పాపపుణ్యాను సారమువలన దండపురస్కారములను చేయుచు ముక్తిమార్గమునందు ఆత్మను పొందించుచున్నాఁడో వానినిగూర్చి ముక్తినిచెందుటకు పూర్వము సంశయమున్ను, అశ్రద్ధయున్ను,సాంసారిక సంబంధమైరోగము కలిగినప్పుడు, వినయముగలవాఁడై గురువులయొక్కయు సాధువులయొక్కయు సాహాయ్యముచేత ఈ రోగమునుండి నిష్కృతినిపొందుటకొఱకు ప్రయత్నింపవలయును. ఎల్లప్పుడును సరళుఁడై యుండవలయును. సరళత్వమే అసామాన్యమైన సాధుత్వము. అనేకములైన సాధుగుణములు సరళత్వమునకు నిత్యసహచరములైనట్టివి. సరళత్వము సురక్షితమైనప్పుడు అవియన్నియు సురక్షితములగుచున్నవి. ఆ సరళత్వము నశించినప్పుడు అవి యన్నియు నశించుచున్నవి. ఎవఁడు సమక్షమున ప్రియములు పలుకుచు, రహస్యమున మిక్కిలి అనిష్టమును చేయుటలో ప్రవర్తించుచున్నాఁడో, వాఁడు, శఠుఁడనఁబడును. అంతటను శఠత్వమునువిడిచి, ఎల్లప్పుడు నందఱకును హితానుష్ఠానమును శుభానుష్ఠానమును చేయవలయును. ఈశ్వరునియొక్క పరిపూర్ణ మంగళభావమువలన సమస్త సద్గుణములు పుట్టినవి. సద్గుణములయందు ద్వేషము కలుగుటయే ఈశ్వర ద్వేషముచేయఁబడినట్టగును. ఎవరు సద్గుణసంపన్నులై జగదుపకారమునుచేయుచున్నారో వారి నాదరింపవలయును. మఱియును గుణవిహీనుఁడగు మనుజునిన్ని ద్వేషింపఁగూడదు. వానికొఱకు దుఃఖింపవలెను. జాలిపడవలెను.

మూ॥ అనర్థమర్థతఃపశ్య న్నర్థఞ్చైవాప్యనర్థతః। ఇన్ద్రియైరజితైర్బాలః సుదుఃఖంమన్యతేసుఖమ్. ॥౫౮॥

ప॥ అనర్థం - అర్థతః - పశ్యన్ - అర్థం - చ - ఏవ - అపి - అనర్థతః - ఇన్ద్రియైః - అజితైః - బాలః - సుదుఃఖం - మన్యతే - సుఖమ్.

ప్ర॥ బాలః=అల్పప్రజ్ఞగలవాఁడు, అజితైః=జయింపఁబడని, ఇంద్రియైః=ఇంద్రియములచేత, అనర్థం = అకార్యమును, అర్థతః = కార్యమునుగాను, అర్థంచైవాపి=కార్యమును, అనర్థతః=అకార్యమునుగాను, పశ్యన్=చూచుచు, సుదుఃఖం=మిక్కిలిదుఃఖమును, సుఖం = సుఖమునుగా, మన్యతే=తలంచుచున్నాఁడు.

ప॥ అల్పప్రజ్ఞఁగలవాఁడు జయింపఁబడని ఇంద్రియములచేత అకార్యమును కార్యమునుగాను, కార్యమును అకార్యమునుగాను, చూచుచు, మిక్కిలి దుఃఖమును సుఖమునుగాఁదలంచుచున్నాఁడు.

తా॥ ఏప్రకారము శిశువులు అతివిషముగలదైనను కాలసర్పమును ఎత్తి ధరించుటకొఱకు వ్యగ్రులగుచున్నారో ఆ ప్రకారముగానే అజితేంద్రియులగు అల్పప్రజ్ఞఁగలజనులు విపత్తును సంపదనుగా తెలిసికొనుచున్నారు. వారు దానియొక్క పరిణామమును చూడడములేదు. వారలకు సద్యస్తృప్తికరమైన దేదియో దానియందే సర్వాంతఃకరణములతోఁగూడ ఆసక్తులగుచున్నారు. గనుక ఎల్లప్పుడు జితేంద్రియులును కృతప్రజ్ఞులును ఐ పరిణామమును చూడవలయును. మన జీవనమునకు శేషములేదు. అనంతకాలము ఈశ్వరునితోఁ గూడిక పొందఁదగినది. ఆ యీ చిరకాలముండునట్టి జీవనమును ఎల్లప్పుడును లక్ష్యముచేసికొని ఆచరింపవలయును.

ఏకాదశోధ్యాయము.

మూ॥ ధృతిఃక్షమాదమోఽస్తేయం శౌచమిన్ద్రియనిగ్రహః। ధీర్విద్యాసత్యమక్రోధో దశకంధర్మలక్షణమ్. ॥౫౫॥

ప॥ ధృతిః - క్షమా - దమః - అస్తేయం - శౌచం - ఇన్ద్రియనిగ్రహః - ధీః - విద్యా-సత్యం - అక్రోధః - దశకం - ధర్మలక్షణం.

ప్ర॥ ధృతిః=ధైర్యమును, క్షమా=క్షమించెడి గుణమును (పరుని చేత అపకారము చేయఁబడినను ప్రత్యపకారము చేయకయుండుట.) దమః=నిశ్చలబుద్ధిన్ని (వికారమునకు కారణమైన విషయముయొక్క సామీప్యమునందున్ను మనస్సునకు వికారము లేకయుండుట), అస్తేయం=అచౌర్యమును, (అన్యాయముగా పరధనాదికమును తీసికొనకపోవుట), శౌచం=శారీరకమానసిక శుద్ధిన్ని, (మృజ్జలములచేత దేహపరిశుద్ధియును, జ్ఞానతపస్సులచేతనంతఃకరణ పరిశుద్ధియును, ఈప్రకారము శౌచముద్వివిధమైనది.) ఇంద్రియ నిగ్రహః=ఇంద్రియములను నియమించుటయును, ధీః=శాస్త్రాది తత్త్వజ్ఞానమును, విద్యా=పరమాత్మజ్ఞానమును, సత్యం=యథార్థమును చెప్పుటను, అక్రోధః=క్రోధములేక పోవుటయును, (క్రోధకారణము ఉన్నను క్రోధముపుట్టక పోవుట.) దశకం=ఈపదియును, ధర్మలక్షణం=ధర్మమునకు లక్షణము.

దం॥ ధైర్యము, క్షమము, దమము, అచౌర్యము, శారీరకమానసిక పరిశుద్ధము, ఇంద్రియ నిగ్రహము, శాస్త్రజ్ఞానము, బ్రహ్మజ్ఞానము, సత్యము, క్రోధము అను యీపదియును ధర్మమునకు లక్షణము.

తా॥ సంపత్తునందును విపత్తునందును ధైర్యమును అవలంబింపవలయును. ఎవఁడు మనస్సుచేత క్షమను కోరుచున్నాఁడో వాఁడు బహు అపరాధములుకలవాఁడైనను వానిని క్షమింపవలయును. వికారమును పుట్టించు వాటియందాశలచేత అంతఃకరణము చుట్టఁబడినదైనను ఏ విధముగా వికారమును పొందినది కాదో ఆ విధముగా దానిని స్వాధీనము చేసికొనవలయును. ద్రవ్యస్వామికి తెలియకుండ మోసముచేతగాని బలముచేతగాని అన్యుల ద్రవ్యమును గ్రహింపఁగూడదు. కాయిక, మానసిక, దోషములను సర్వత్ర ప్రక్షాళనము చేసి, పరిశుద్ధుఁడు కావలయును. ఇంద్రియములను శిక్షింపవలయును. బుద్ధిని మార్జనము చేయవలయును. జ్ఞానము నభ్యసింపవలయును. సత్యమును పలుకవలయును. క్రోధమును చంపవలయును.

మూ॥ హ్రీమాన్ హి పాపం ప్రద్వేష్టి తస్య శ్రీరభివర్ధతే । హ్రీ
ర్హతా బాధతే ధర్మం ధర్మో హన్తి హతశ్శ్రియం. ॥౮౯॥

ప॥ హ్రీమాన్ - హి - పాపం - ప్రద్వేష్టి - తస్య - శ్రీః - అభివర్ధతే - హ్రీః - హతా - బాధతే - ధర్మం - ధర్మః - హన్తి - హతః - శ్రియం.

ప్ర॥ హ్రీమాన్ హి=లజ్జగలవాఁడే, పాపం=పాపమును, ప్రద్వేష్టి=మిక్కిలి ద్వేషించుచున్నాఁడు. తస్య=ఆలజ్జఁగలవానికి, శ్రీః=సంపద, అభివర్ధతే=వృద్ధినొందుచున్నయది. హ్రీః=లజ్జ, హతా=నశించినదై, ధర్మం=ధర్మమును, బాధతే=పీడించుచున్నది. ధర్మః=ధర్మము, హతస్సన్=నశింపఁబడినదై, శ్రియం=సంపత్తును, హన్తి=నశింపఁజేయుచున్నది.

దం॥ లజ్జకలవాఁడే పాపమును ద్వేషించెడివాఁడు. వానిసంపత్తు వృద్ధిపొందును. లజ్జనశించెనేని ధర్మమునశించును. ధర్మమునశించెనేని సంపత్తు నశించును.

తా॥ అన్యసంబంధమైన ముఖమువలన ఒకానొక అమంగళవాక్యము వినఁబడుచుండఁగా ఎవనికి లజ్జకలుగునో వాఁడే లజ్జకలవాఁడు. లజ్జావంతుఁడు పాపమునందతి జుగుప్సఁగలవాఁడగును. దానివలన స్వభావముగానే వానిసంపదసమీపించినదై వృద్ధిఁబొందును. ఎవనికి లజ్జలేక పోవుచున్నదో వానికి నిందవలన పాపమార్గము పొందఁబడుచున్నది. మఱియును కళ్యాణకరమైన ధర్మమార్గమునందు వానికి బాధకలుగుచున్నది. అధర్మమునందు పడినవాఁడై సంపదలేనివాఁడును మాలిన్యముకలవాఁడును అగును. గనుక వాక్యమందును, భావమందును, వేశవిన్యాసమునందును, అతిప్రయత్నముచేత లజ్జారక్షణము చేసికొనఁదగినదగును.

మూ॥ అనసూయుః కృతజ్ఞశ్చ కల్యాణానిచ సేవతే । సుఖానిధ
ర్మమర్థఞ్చ స్వర్గఞ్చ లభతే నరః. ॥౯౦॥

ప॥ అనసూయుః - కృతజ్ఞః - చ - కల్యాణాని - చ - సేవతే - సుఖాని - ధర్మం - అర్థం - చ - స్వర్గం - చ - లభతే - నరః.

ప్ర॥ అనసూయుః=ఈర్ష్యలేనివాఁడును, (గుణవంతునియందు దోషములను ప్రకటనచేయువాఁడు అసూయుఁడు; అట్లు కానివాఁడు అనసూయుఁడు.) కృతజ్ఞశ్చ=కృతోపకారస్మరణధర్ముఁడునుఅగు, (యః=ఎవ్వఁడు), కళ్యా

కానిచ=శ్రేయస్కరములగు కర్మలను, సేవతే=అనుష్ఠానము చేయుచున్నాడో, (సః=అ), నరః=మనుష్యుడు, సుఖాని = సుఖములను, ధర్మం=ధర్మమును, అర్థంచ = ద్రవ్యమును, స్వర్గంచ = స్వర్గమును, లభతే = పొందుచున్నాడు.

దం॥ అసూయలేనివాడును, కృతజ్ఞుడును, అగు (ఎవ్వడు) శుభకర్మానుష్ఠానములను చేసెడివాడో (అ) నరుడు, సుఖధర్మార్థ స్వర్గములను పొందుచున్నాడు.

తా॥ ఎవనియొక్క గుణములయందును దోషము నారోపింపఁగూడదు. ఉపకారముచేత సమీపమునందు ఆంతరిక కృతజ్ఞుడు అగును. శుభకర్మానుష్ఠానమునం దెల్లప్పుడు మనుష్యుఁడు కావలయును. మఱియొకవిధముగ ధర్మభావము వృద్ధిఁబొందదు. హృదయము పవిత్రముకాదు. ఈశ్వరుని పొందుటకొఱకును సమర్థుడుకాడు. మనోసుఖము, సంసారోన్నతి, ఆత్మధర్మము, బహుకాలము స్థిరమగుసద్గతి, అను ఈ చతుర్వర్గము మనుష్యునిచేతఁ బ్రార్థింపఁదగిన పురుషార్థము.

మూ॥ సర్వోదణ్డజితోలోకో దుర్లభోహిశుచిర్నరః । దణ్డస్య
హిభయాత్సర్వం జగద్భోగాయకల్పతే. ॥౯౧॥

ప॥ సర్వః - దణ్డజితః - లోకః - దుర్లభః - హి - శుచిః - నరః - దణ్డస్య - హి - భయాత్ - సర్వం - జగత్ - భోగాయ - కల్పతే.

ప్ర॥ సర్వలోకః=సమస్తలోకము, దణ్డజితః=దండముచేత నియమింపఁబడుచున్నదై, (సద్వర్గని =మంచిమార్గమందు, వర్తతే= ఉంచున్నది). శుచిర్నరః=పరిశుద్ధుడైననరుడు, దుర్లభః=దుర్లభము. దణ్డస్యహిభయాత్ = దండభయమువలననే, సర్వంజగత్ = సకలభువనమును, భోగాయకల్పతే =భోగార్థము సమర్థమగుచున్నది.

దం॥ సర్వలోకమున్ను దండముచేతనే నియమింపఁ బడుచున్నదై మంచిమార్గమునందుచున్నది. పరిశుద్ధమైన మనుజుడు దుర్లభము. దండభయమువలననే సకలభువనము భోగార్థము సమర్థమగుచున్నది.

తా॥ ఎప్పుడయితే అందఱును దండభయముచేతనే మాత్రముగాక ఆంతరిక ప్రేమవలన కలిగిన సాధుభావముచేతనును, ధర్మముయొక్క యుప

దేశము వలనను, ఈశ్వరుని యందలి ప్రేమోద్దేశముచేతను, సమస్త సంసారకార్యములను చేయఁగలరో, అప్పుడు ఈ భూమియందు మానవుడు మిక్కిలి ఉన్నతుడై శ్రేష్ఠమైన స్థితిని పొందఁగలడు. ఇప్పటికి అటువంటిదినము వచ్చుటకు చాలా ఆలస్యమున్నట్టగుపడుచున్నది. ఇప్పుడును సాధువులకంటె అసాధువులసంఖ్య మిక్కిలి అధికముగ చూడఁబడుచున్నది. అసాధువ్యవహారమే విస్తారము. గనుక ఇప్పుడు ప్రజలందఱును రాజదండశాసనములచేతనే ఈ భూమియందు అతిప్రయత్నముగా ధర్మార్థసుఖమును అనుభవించుటయందు సమర్థులగుచున్నారు.

మూ॥ అధర్మదణ్డనంలోకే యశోఘ్నంకీర్తినాశనం । అస్వర్గ్య
ఞ్చపరత్రాపి తస్మాత్తత్ పరివర్జయేత్. ॥౯౨॥

ప॥ అధర్మదణ్డనం - లోకే - యశోఘ్నం - కీర్తినాశనం - అస్వర్గ్యం - చ - పరత్ర - అపి - తస్మాత్ - తత్ - పరివర్జయేత్.

ప్ర॥ (యస్మాత్=ఏకారణము వలన), లోకే=లోకమునందు, అధర్మదణ్డనం=న్యాయములేక దండించుట, యశోఘ్నం=యశస్సును పోఁగొట్టునట్టిదియును, (బ్రతికియున్నవాని ఖ్యాతి యశస్సు అనఁబడును.) కీర్తినాశనం=కీర్తినాశముచేయునదియును, (చచ్చినవానిఖ్యాతి కీర్తిఅనఁబడును.) పరత్రాపిపి=పరలోకమునందును, అస్వర్గ్యంచ=స్వర్గప్రతిబంధకము కలుగచేయునదిగానగునో, తస్మాత్ =ఆకారణమువలన, తత్ =దాన్ని, పరివర్జయేత్ =నివర్తిచేయవలయును.

దం॥ ఏకారణమువలన లోకమునందు అధర్మమైన దండన బ్రతికియున్నవాని యశస్సును పోఁగొట్టునట్టిదియును, చచ్చినవాని కీర్తికిహాని తెచ్చునదియును, పరలోకమునందు స్వర్గప్రతిబంధకముగానును, అగునో ఆకారణమువలన దాన్ని వర్జింపవలయును.

తా॥ అన్యాయముగా దండించఁగూడదు. మంగళస్వరూపుడైన యీశ్వరునివలెనే, రాజ్యవిస్తారమును చేయుట దండధారణమున కుద్దేశ్యము. క్రోధాదీనులై దానికి వేఱుగా ఆచరింపఁగూడదు.

మూ॥ క్షమావశీకృతిర్లోకే క్షమాహిపరమంధనం । క్షమాగు
ణోహ్యశక్తానాం శక్తానాంభూషణంక్షమా. ॥౯౩॥

ప॥ క్షమా - వశీకృతిః - లోకే - క్షమా - హి - పరమం - ధనం-క్షమా - గుణః - హి - అశక్తానాం - శక్తానాం - భూషణం-క్షమా.

ప్ర॥ క్షమా—ఓరిమి, లోకే=లోకమునందు, వశీకృతిః=వశీకరణము. క్షమాహి=క్షమయే, పరమంధనం= శ్రేష్ఠమయినధనము. అశక్తానాం=శక్తిలేనివారికి, క్షమాహి=క్షమయే, గుణః=గుణము. శక్తానాం = శక్తిగలవారికి, క్షమా=క్షమ, భూషణం=ఆభరణము.

దం॥ క్షమలోకమునందు వశీకరణము. క్షమయే పరమధనము. క్షమ శక్తిలేనివారికి సద్గుణము. శక్తిఁగలవారికి క్షమే భూషణము.

తా॥ ఎల్లప్పుడునుక్షమతోఁ గూడుకొన్నవాడు కావలయును. వైరనిర్యాతన (పగసాధించుట) సంకల్పమును ఎప్పుడును విడిచిపెట్టవలయును. ప్రత్యపకారమును చేయుటకు సామర్థ్యమున్నప్పటికిని, అన్యునిచేతఁ జేయఁబడిన యపకారము విషయమున, ఓర్పును అవలంబించుట యే ప్రకృతమందలి క్షమ; దానిని అనుష్ఠింపఁదగినది. నాకు అపకారముకలిగిన కలుగనిమ్ము! నావలన అన్యునకపకారము కలుగకపోవును గాక! అనెడి కోరికస్వర్గసంబంధమైన క్షమాగుణమువలనఁ బుట్టినదగును.

మూ॥ యథైవాత్మాపరస్తద్వత్ ద్రష్టవ్యఃశుభమిచ్ఛతా । సుఖ
దుఃఖానితుల్యాని యథాత్మని తథాపరే. ॥౯౪॥

ప॥ యథా - ఏవ - ఆత్మా - పరః - తద్వత్ - ద్రష్టవ్యః - శుభం - ఇచ్ఛతా - సుఖదుఃఖాని - తుల్యాని - యథా - ఆత్మని - తథా-పరే.

ప్ర॥ శుభమిచ్ఛతా = శుభమునుకోరెడి జనునిచేత, ఆత్మా = తాను, యథైవ=ఎట్లో, తద్వత్=అదేతీరున, పరః=ఇతరుడు, ద్రష్టవ్యః = చూడఁదగినవాడు. ఆత్మని=తనయందు, యథా=ఎట్లో, తథా=అదేతీరున, పరే=ఇతరునియందును, సుఖదుఃఖానిచ = సుఖదుఃఖములు, తుల్యాని=సమానములు.

దం॥ శుభముకోరెడి జనునిచేత తాను ఎట్లో అట్లుపరుడు చూడఁదగినవాడగును. తనయందెట్లో అట్లు పరునియందును సుఖదుఃఖములు సమానములు.

తా॥ ఏప్రకారము సుఖదుఃఖములు అనుకూల ప్రతికూలములచేత తనయందనుభవింపఁబడునో పరునియందు నాప్రకారముగానే అగును. గనుక తాను దేనినికోరునో దానిని అన్యునివిషయమున హరింపఁగూడదు. మఱియును దేనిని తనవలననుండి దూరముచేయ నిచ్ఛయించునో దానిని అన్యునికి పాసగునట్లు చేయఁగూడదు. ఏప్రకారము నిన్ను అన్యులప్రీతికి పాత్రునిగాఁజేసికొని సుఖవంతుడవగుదువో ఆప్రకారముగా నితరునిన్ని ప్రేమించి సుఖమును కలుగఁజేయుము. ఏప్రకారము నీవు అన్యకృత విద్వేషముచేత కష్టపెట్టఁబడిన వాడవగుదువో ఆప్రకారముగానే అన్యుడును అగునని తెలిసికొని కొంచెమును ద్వేషింపఁగూడదు. ఈప్రకారముగానే అంతటను నీతో అన్యుని సమానునిగాఁ దలంచుకొని ప్రవర్తించవలయును. ఏకారణమువలన సుఖదుఃఖములు నీయందు అనుకూల ప్రతికూలములుగాఁ దెలిసికొనఁబడునో ఆప్రకారముగానే అన్యునియందును చెప్పఁబడి యున్నవి. ఈప్రకారమాచరించుట కళ్యాణప్రాప్తికి సాధనమగును.

మూ॥ మాతృవత్పరదారాంశ్చ పరద్రవ్యాణిలోష్టవత్ । ఆ
త్మవత్సర్వభూతాని యఃపశ్యతిసపశ్యతి. ॥౯౫॥

ప॥ మాతృవత్ - పరదారాన్ - చ - పరద్రవ్యాణి - లోష్టవత్ - ఆత్మవత్ - సర్వభూతాని - యః - పశ్యతి - సః - పశ్యతి.

ప్ర॥ పరదారాంశ్చ=అన్యునిభార్యను, మాతృవత్=తల్లివలెనున్ను, పరద్రవ్యాణి=ఇతరులధనమును, లోష్టవత్=మట్టిగడ్డవలెనున్ను, సర్వభూతాని=సమస్తభూతములను, ఆత్మవత్ = తనవలెనున్ను, యః = ఎవ్వడు, పశ్యతి = చూచుచున్నాడో, సఏవ = వాడే, పశ్యతి =వాస్తవముగాఁ జూచుచున్నాడు.

దం॥ పరస్త్రీని తల్లివలెనున్ను, పరద్రవ్యములను మట్టిగడ్డవలెనున్ను, సర్వభూతములను తనవలెనున్ను, ఎవ్వడు చూచునో వాఁడే యథార్థముగాఁజూచువాఁడు అగును.

తా॥ పరునిభార్యను తల్లివలెచూడవలెను. మఱియును ధనహీనమ్ములై నమ్పత్పిండములయందు ఎట్లుచిత్తము లోభములేనిదై యుండునో ఆప్రకారముగానే పరద్రవ్యమునందు నుండవలయును. తన్ను ఏప్రకారము ప్రియపూర్వకమైన నేత్రములతోఁ జూచుకొనునో ఆప్రకారముగానే సర్వమునున్ను జూడవలయును.

ద్వాదశోధ్యాయము.

మూ॥ అన్యాన్పరివదన్సాధు ర్యథాహిపరితప్యతే । తథాపరివ
దన్నన్యాం స్తుష్టోభవతిదుర్జనః. ॥౯౬॥

ప॥ అన్యాన్ - పరివదన్ - సాధుః - యథా - హి - పరితప్యతే - తథా - పరివదన్ - అన్యాన్ - తుష్టః - భవతి - దుర్జనః.

ప్ర॥ అన్యాన్=ఇతరులను, పరివదన్=నిందచేయుటకు, సాధుః=సజ్జనులు, యథా=ఎంతకు, పరితప్యతే=తపించెదరో, తథా=అంతకు, దుర్జనః=దుర్జనుడు, అన్యాన్=అన్యులను, పరివదన్ = నిందించుటయందు, తుష్టః=సంతోషముఁగలవాడు, భవతి=అగుచున్నాడు.

దం॥ అన్యులను నిందించుటకు సాధువులు ఎంతతపించెదరో అంతకు అన్యులనునిందించుటయందుదుర్జనుడు సంతోషముఁగలవాడైయుంచున్నాడు.

తా॥ ఎవడు ఈశ్వరునియందు భక్తిని, మనుష్యులయందు ప్రేమను, చేయుచున్నాడో, వాడేసాధువు. వాడు ఎప్పుడునుమనుష్యాపవాదముచేసి ఆనందించువాడు కాఁడు. ఏహేతువువలన మనుష్యుడు వానికి ప్రియుఁడో, మఱియు సెవనియొక్కయు దోషమునుచూచి దుఃఖించువాడు అగునో, ఆకారణమువలన ప్రేమతోఁగూడ దానిని సంశోధింపఁజేయుటకొఱకు ప్రవర్తించును. వాడు మనుష్యుని మనుష్యుడే అని సంతోషపెట్టుచున్నాడు. గనుకనే, ఎవనియొక్కయు సద్గుణముచూడఁబడు చుండఁగా సంతోషమును పొందినవాఁడగును. విపరీతమందైతే విపరీతుఁడునగును. వాని సంబంధములయిన సుఖదుఃఖములు రెండును ప్రేమనుండియే పుట్టుచున్నవి. వాడు మిక్కిలియు సెవనియొక్కయు దోషమును సంతోషముచేతఁ బ్రకటనచేయుటకు శక్యుడుకాడు. ఏప్రకారము తల్లిదండ్రులు పుత్రుని పుత్రుడేఅని ప్రేమాస్పదునిగాఁజేయుదురో, ఈహేతువునుండి యే పుత్రునియొక్క గుణము చూడఁబడుచుండగా సుఖమనుభవించుచున్నారు. దోషము చూచుటచేత హృదయమునందు శ్రమనుపొందుచున్నారు. ఆప్రకారము మనుష్యుని మనుష్యుడేయని ప్రీత్యాస్పదునిగా జేయుటకొఱకు శక్షించుకొనవలయును. ఇట్లగుచుండగా, పరాపవాదముచేత పునఃహృదయానందము పుట్టదు. ఎవడైతే అన్యునియొక్క దోషమును చూచియును, ఘోషించియును, హృదయమును ఆనందముచేత తడుపఁబడినదానినిగాఁ జేయుచున్నాడో, వాని సంబంధమైన హృదయము మిక్కిలిగ నీచమయినది. అటువంటి క్షుద్రత్వమును మిక్కిలిగ శోధించుటకొఱకు ప్రయత్నపడవలయును.

మూ॥ విపత్తిష్వవ్యథోదక్షో నిత్యముత్థానవాన్నరః । అప్ర
మత్తోవినీతాత్మా నిత్యంభద్రాణిపశ్యతి. ॥౯౭॥

ప॥ విపత్తిషు - అవ్యథః - దక్షః - నిత్యం - ఉత్థానవాన్ - నరః - అప్రమత్తః - వినీతాత్మా - నిత్యం - భద్రాణి - పశ్యతి.

ప్ర॥ (యః=ఎవడు), విపత్తిషు=ఆపత్తులందును, అవ్యథః=దుఃఖములేనివాడును, దక్షః=నేర్పరియును, నిత్యం=ప్రతిదినమును, ఉత్థానవాన్=ఉద్యోగియున్నైన, నరః=నరుడో, అప్రమత్తః = ఏమఱుపాటులేనివాడైన, వినీతాత్మా=వినయముగలఆత్మయు, (భవతి=అగునో, సః=వాడు,) నిత్యం=సర్వదా, భద్రాణి=శుభములను, పశ్యతి=చూచున్నాడు.

దం॥ ఎవడు విపత్తునందు దుఃఖములేమియును, పనులయందు నేర్పును, సదాఉద్యోగియును, ఏమఱుపాటు లేనివాడును, వినీత స్వభావముగల నరుడో, వాడు సదాశుభములనుచూచుచున్నాడు.

తా॥ ఎవనికి ధైర్యమును సహిష్ణుతయును లేదో వాడే విపత్తునంభవించినప్పుడు మిక్కిలిగ వ్యథనుపొందినవాడగును. గనుక ఏప్రకారముగా, అతిసంకటముచేత సంకులమైన యుద్ధభూమియందు వ్యాకులముగాని మనస్సుతో దండాయమానులై యుండుటకొఱకు యుద్ధముచేసెడివారలు ముందుగానే శిక్షను పొందుచున్నారో ఆప్రకారముగా అటువంటిధైర్యమును,

సహిష్ణుతను, మంచుగ, అభ్యసింపవలయును. అట్లుఅభ్యసించినవాఁడు, ఎంత మట్టుకు విపత్తునందున్నవాడగునో అంత మట్టుకు ఒకప్పుడును హతమైనబుద్ధిఁగలవాడు కాడు. ఈశ్వరునిచేత ఏశక్తి ఇయ్యఁబడినదో దానిని ప్రతి దినమునందును వృద్ధిపొందించి సామర్థ్యాధిక్యము నార్జింపవలయును. ఆలస్యమును పరిత్యజించి నియతమైన ప్రయత్న స్వభావముకలవాడు కావలయును. అంతటను అన్యమనస్కత్వమును విడిచి ప్రవేశముఁగల చిత్తముతో లక్ష్యమును సాధించుటయందు ప్రవర్తించినవాడై యుండవలయును. ఇది ఎల్లప్పుడును స్మరింపవలయును. ఈశ్వరానుగ్రహము లేకుండ ఒక అడుగుదాటుటకు నెవడును సమర్థుడు కాడు. శరీరము, మనస్సు, ఆత్మ, బలము, బుద్ధి, సమస్తమున్ను ఆ యీశ్వరానుగ్రహమును విస్తరింపఁజేయుచున్నది. గనుక సమస్తమునకు ఈశ్వరానుగ్రహము మూలమైనదని తెలిసికొని అహంకారమును, ఔద్ధత్యమును, విడిచి, వినయముఁగలవాఁడు కావలయును.

మూ॥ బహవోఽవినయాన్నష్టా రాజానఃసపరిచ్ఛదాః । వనస్థా
అపి రాజ్యాని వినయాత్ప్రతిపేదిరే. ॥౯౮॥

ప॥ బహవః - అవినయాత్ - నష్టాః - రాజానః - సపరిచ్ఛదాః - వనస్థాః - అపి - రాజ్యాని - వినయాత్ - ప్రతిపేదిరే.

ప్ర॥ అవినయాత్=వినయములేమింజేసి, బహవః రాజానః=బహుమంది రాజులు, సపరిచ్ఛదాః=పరివారముతోఁ గూడినవారయ్యును, నష్టాః=నష్టమైరి. వినయాత్=వినయమువలన, వనస్థాఅపి=(ఏకాకులై) వనమునందుండువారయ్యును, రాజ్యాని=(పరివారముతోఁగూడిన) రాజ్యములను, ప్రతిపేదిరే=అనేకులు పొందిరి.

దం॥ వినయములేమింజేసి బహురాజులు పరివారములతోఁగూడినవారయ్యు నష్టమైరి. అనేకులు ఏకాకులై వనమునందుండు వారయ్యును వినయమువలన రాజ్యములను పొందిరి.

తా॥ వినయవంతుడైన జనుడే ధర్మలాభమందు సమర్థుడగుచున్నాడు. మఱియును వాడే సాంసారికోన్నతిని పొందుటకొఱకు సమర్థుడగుచున్నాడు. వినయములేనివాడు అందఱితోడను విరోధించినవాడగుచున్నాడు. సంపత్తు ఉండెనేని వినయముగలవాడై దానిశోభను వృద్ధిఁబొందింప వలయును. విపత్తుపొందఁబడెనేని వినయగుణముచేత దానినుండి విడిపింపఁబడినవాడగును. గనుక ఈశ్వరుడు అంతరమునందు ఏసమస్త సద్గుణమును ఇచ్చెనో, బైటనెంతమట్టుకు సౌభాగ్యమును చేయునో, ఒకదినమున నున్న దాని నిమిత్తకమైన అహంకారమును చేయఁగూడదు.

మూ॥ యత్కర్మకుర్వతోఽస్యస్యాత్ పరితోషోఽన్తరాత్మనః।
తత్ప్రయత్నేనకుర్వీత విపరీతన్తువర్జయేత్. ॥౯౯॥

ప॥ యత్ - కర్మ - కుర్వతః - అస్య - స్యాత్ - పరితోషః - అన్తరాత్మనః - తత్ - ప్రయత్నేన - కుర్వీత - విపరీతం - తు - వర్జయేత్.

ప్ర॥ యత్కర్మకుర్వతః=ఏకర్మను చేయుటవలన, అస్య=ఈ, అంతరాత్మనః=క్షేత్రజ్ఞునకు, పరితోషః=సంతోషము, స్యాత్=అగునో, తత్=దాన్ని, ప్రయత్నేన=ప్రయత్నముచేత, కుర్వీత=చేయవలయును. విపరీతంతు=దానికి వ్యతిరేకమైనదానినన్ననో, వర్జయేత్=విడిచిపెట్టవలయును.

దం॥ ఏకర్మనుచేయుటవలన ఈక్షేత్రజ్ఞునకు సంతోషమగునో ఆకర్మమును అతియత్నపూర్వకముగా చేయవలయును. దానికి వ్యతిరేకమైనవాటిని వర్జింపవలయును.

తా॥ అంతరాత్మయొక్క సంతోషమే ఆత్మప్రసాదమును, ధర్మానుష్ఠానఫలమునుఅగును. ఆత్మప్రసాదముచేతనే ఈశ్వరప్రసాదము అనుభూతమగును. ఆత్మప్రసన్నమగుచుండగా సమస్తదుఃఖమును నాశనముపొందుచున్నది. ధర్మానుష్ఠానములేక ఆత్మసంతోషమును పొందదు. విషయసుఖము మనస్సునకు బాధకలుగఁజేయుటకొఱకు సమర్థముఁగలదగును. మనస్సునందు మిక్కిలిగ బాధఉండెనేని అప్పుడు గుంపుగాఁజేయఁబడిన విషయసుఖము వ్యర్థమగును. గనుక ధర్మానుష్ఠానముచేత ఆత్మను సంతోషపెట్టవలయును. మఱియును దేనిచేత ఆత్మప్రసాదమునకు హానికలుగునో దానిని విడిచిపెట్టవలయును.

మూ॥ ధర్మకార్యంయతన్శక్త్యా నోచేత్ప్రాప్నోతిమానవః।ప్రా
ప్నోభవతితత్పుణ్యా మత్రమేనాస్తిసంశయః. ॥౧౦౦॥

ప॥ ధర్మకార్యం-యతన్- శక్త్యా-నో-చేత్ - ప్రాప్నోతి - మానవః-
ప్రాప్తః-భవతి-తత్-పుణ్యం-అత్ర-మే-న-అస్తి-సంశయః.

ప్ర॥ మానవః-మనుష్యుడు,ధర్మకార్యం=ధర్మకార్యమునుగుఱించి,శక్త్యా=శక్తికొలది, యతన్=యత్నముచేసినవాఁడై, నప్రాప్నోతిచేత్=కార్యసిద్ధిని పొందకపోయినను, తత్ పుణ్యం=ఆపుణ్యఫలమును, ప్రాప్తఃభవతి=పొందినవాఁడగుచున్నాఁడు. అత్ర = ఇచ్చట, మే=నాకు, సంశయః=సందేహము, నాస్తి=లేదు.

దం॥ మానవుడు ధర్మకార్యమునుగుఱించి తనశక్తికొలది యత్నముచేసినవాఁడై, కార్యసిద్ధిని పొందకపోయినను ఆపుణ్యఫలమును పొందినవాఁడగుచున్నాఁడు. ఆవిషయమునందు నాకు సంశయములేదు.

తా॥ ధర్మకార్యముయొక్క అనుష్ఠానముకొఱకు సాధ్యమైనంతవఱకు యత్నముచేయవలయును. సమస్తశక్తిని నియోగించియును కృతకార్యుఁడు కాకపోయెనేని పుణ్యలాభము ఎవనిచేత వారింపఁబడును ? సమస్తకార్యములు ఈశ్వరసంబంధములయినవి. ఎవడు ఎన్నిటిని పొందునో ఈశ్వరుడు వాటిని లెక్కపెట్టడు. ప్రభువు ఎవనికొఱకు ఏశక్తిని ఇచ్చెనో వాఁడు దానిని కపటములేకపోవుటచేత వినియోగపఱుపవలయును. ఇదే ఆతని అభిప్రాయము. ఇట్లాయెనేని ఆయీశ్వరుడు వానిని కృతకృత్యునిగాఁ జేయుచున్నాఁడు.

త్రయోదశోధ్యాయము.

మూ॥ ఇన్ద్రియాణాంవిచరతాం విషయేష్వపహారిషు । సంయ
మేయత్నమాతిష్ఠేత్ విద్వాన్యన్తేవవాజినాం. ॥౧౦౧॥

ప॥ ఇన్ద్రియాణాం - విచరతాం - విషయేషు-అపహారిషు-సంయమే-యత్నం-ఆతిష్ఠేత్-విద్వాన్-యన్తా-ఇవ-వాజినాం.

ప్ర॥ అపహారిషు = అపహరణశీలములగు, విషయేషు=విషయములయందు, విచరతాం=సంచరించుచున్న, ఇంద్రియాణాం=ఇంద్రియములయొక్క, సంయమే = నియమించుటయందు, విద్వాన్ = విద్వాంసుడు, వాజి

నాం=గుఱ్ఱములయొక్క, యన్తేవ=సారథివలెనే, యత్నం = ప్రయత్నమును, ఆతిష్ఠేత్=చేయవలయును.

దం॥ అపహరణశీలములగు విషయములయందు సంచరించుచున్న ఇంద్రియములయొక్క నియమించుటయందు విద్వాంసుడు గుఱ్ఱములయొక్క సారథివలెనే ప్రయత్నమును చేయవలయును.

తా॥ ఏవిషయములయితే ఇంద్రియసన్నిధానవర్తులై అంతఃకరణమునందు అసద్భావమును పుట్టించుచున్నవో అటువంటి అపవిత్రవిషయములయందు ఇంద్రియములను చేర్పఁగూడదు. పవిత్రవిషయములయొక్క ఉపభోగముచేత ఇంద్రియములను తృప్తిఁబొందించి, ప్రతిదినము జీవనోద్దేశ్యసాధనమునందు ప్రవర్తింపవలయును.

మూ॥ ఇన్ద్రియాణాంహిచరతాం యన్మనోనువిధీయతే। తద
స్యహరతిప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి. ॥౧౦౨॥

ప॥ ఇన్ద్రియాణాం-హి-చరతాం-యత్-మనః-అనువిధీయతే - తత్ - అస్య-హరతి-ప్రజ్ఞాం-వాయుః-నావం-ఇవ-అమ్భసి.

ప్ర॥ చరతాం = విషయములయందు సంచరించుచున్న, ఇంద్రియాణాంహి=ఇంద్రియములకే, యత్ = ఏ, మనః=మనస్సు, అనువిధీయతే=అనుసరించినదగునో, తత్ = ఆమనస్సు, అస్య = ఈపురుషునియొక్క, ప్రజ్ఞాం=జ్ఞానమును, వాయుః = వాయువు, అంభసి=ఉదకమునందు, నావమివ=ఓడనువలెనే, హరతి=నష్టముచేయుచున్నది.

దం॥ విషయములయందు సంచరించుచున్న ఇంద్రియములకే ఏమనస్సు అనుసరించినదగునో ఆమనస్సు ఈపురుషునియొక్క జ్ఞానమును వాయువు ఉదకమునందు ఓడనువలె నష్టముచేయుచున్నది.

తా॥ ఎప్పుడు ఏవృత్తికలుగునో ఆవృత్తియందే ఇంద్రియములను సంచరింపనియ్యఁగూడదు. మఱియును ఆధ్యాత్మికధర్మముయొక్క ఆదేశముచేత మనస్సును మిక్కిలి శిక్షితమైన దాసినిగాను, స్వాధీనమైనదానినిగాను, చేసి, ఇంద్రియసముదాయమును నిగ్రహింపవలయును. మనస్సుస్వాధీనమాయెనేని అప్పుడు విషయములు ఇంద్రియపథమునందున్నవైనను, మను

ష్యుని పవిత్రస్థానమునుండి పడఁద్రోయుటకు సమర్థములైనవికావు. లోభము చేత సంకులమైన సంసారమునందుండియే ధర్మము సాధింపఁదగినదికదా? ఇట్లాయెనేని, అపుడు, మనస్సును నిగ్రహించుటకు అశక్తుఁడగువానికి ప్రతి సమయమందును ఆపత్తు కలుగుచున్నది. ఇంద్రియగుణములను అనుకూలముగాఁ గలిగిన మనస్సునందు మనుష్యుఁడు హతజ్ఞానుఁడై పాపమోహములయందు మునుఁగును,

మూ॥ నజాతుకామఃకామానా ముపభోగేనశామ్యతి ।హవిషా
కృష్ణవర్త్మేవ భూయఏవాభివర్ధతే. ॥౧౦౩॥

ప॥ న-జాతు - కామః - కామానాం-ఉపభోగేన - శామ్యతి - హవిషా - కృష్ణవర్త్మా - ఇవ - భూయః - ఏవ - అభివర్ధతే.

ప్ర॥ కామానాం=విషయములయొక్క, ఉపభోగేన=అనుభవముచేత, కామః=కోరిక, జాతు=ఒకానొకప్పుడును, నశామ్యతి = శమనముచేయఁబడదు. హవిషా=ఘృతముచే, కృష్ణవర్త్మేవ=అగ్నివలెనే, భూయఏవ = మరలమరల, అభివర్ధతే=వృద్ధియగుచున్నయది.

దం॥ కామ్యవస్తువులయొక్క అనుభవముచే కామము ఒకప్పుడును శమనముచేయఁబడదు. నేతిచే అగ్నివలెనే మరలమరల వృద్ధిఁబొందును.

తా॥ విషయభోగముచేత పరితృప్తములయిన యింద్రియములు స్వకీయముగానే సన్మతములయినవి కాఁగలవు. గనుక ప్రయత్నముచేత వాటిని నియమించుటవలన ప్రయోజనములేదని విచారింపఁగూడదు. మనస్సు ఏయే ప్రకారము విషయములను పొందునో, ఆయావిధముగానే, ఆయాభోగకామనవృద్ధిఁబొందును. ఆయావిధముగానే అంతఃకరణమును నిగ్రహించుటకలవిగాని దగును. గనుక ఇంద్రియ నిగ్రహమునందును, మనోనియమమునందును, ఎప్పుడును అంతఃకరణమును శైథిల్యమును చేయఁగూడదు.

మూ॥ ఇన్ద్రియాణాన్తుసర్వేషాం యద్యేకంక్షరతీన్ద్రియం। తే
నాస్యక్షరతిప్రజ్ఞా దృతేఃపాత్రాదివోదకం. ॥౧౦౪॥

ప॥ ఇన్ద్రియాణాం - తు - సర్వేషాం-యది - ఏకం-క్షరతి-ఇన్ద్రియం - తేన - అస్య - క్షరతి - ప్రజ్ఞా-దృతేః - పాత్రాత్- ఇవ-ఉదకమ్.

ప్ర॥ సర్వేషాంఇంద్రియాణాం=సకలేంద్రియములలోపల,ఏకం ఇంద్రియం=ఒక్క ఇంద్రియము, యదిక్షరతి= స్ఖలనమైనట్టయితే (విషయాసక్తమయినదాయెనేని), తేన=దానిచేత, అస్య=అట్టివానియొక్క, ప్రజ్ఞా=బుద్ధి, దృతేఃపాత్రాత్=ఛిద్రముగల చర్మపాత్రమునుండి వచ్చెడి, ఉదకమివ=ఉదకమువలె, క్షరతి = స్ఖలనమగుచున్నది. (ఇంద్రియాంతరములలోఁ గూడుకొనియుండదు.)

దం॥ సకలేంద్రియముల మధ్య ఒక్క ఇంద్రియము స్ఖలనమయినట్టయితే, ఛిద్రచర్మపాత్రమునందుండి నిస్సృతమయ్యెడిజలమువలె అట్టివానిబుద్ధి భ్రంశమగును.

తా॥ ఏప్రకారము ఒకప్రదేశమునందుండెడి రంధ్రముచేత సమస్తమును జారిపోవునో, ఆప్రకారముగానే ఒక్కొక ఇంద్రియమునకు విషయములైన శబ్దస్పర్శరూపాదులలో ఏఇంద్రియము ఏవిషయమందాసక్తమగునో ఆవిషయమనెడి రంధ్రముచేత సమస్తమైన హృదయమనెడి పాత్రమందుండెడి జ్ఞానామృతము జారిపోవుచున్నది.

మూ॥ నతథైతానిశక్యన్తే సంనియన్తుమసేవయా । విషయేషు
ప్రజుష్టానియథాజ్ఞానేన నిత్యశః. ॥౧౦౫॥

ప॥ న-తథా-ఏతాని - శక్యన్తే- సంనియన్తుం - అసేవయా - విషయేషు - ప్రజుష్టాని - యథా - జ్ఞానేన - నిత్యశః,

ప్ర॥ యథా=ఎట్లు, జ్ఞానేన=జ్ఞానముచేతనగునో, తథా=అట్లు,విషయేషు=విషయములయందు, ప్రజుష్టాని=ప్రవర్తించియుండెడి, ఏతాని=వీటిని (ఇంద్రియములను), నిత్యశః=సర్వదా, అసేవయా=నితాంతవిషయసేవనములేకపోవుటచేత, సంనియన్తుం=వశపఱుచుటకు, నశక్యన్తే=శక్యములుకావు.

దం॥ ఎట్లు జ్ఞానముచేతనగునో అట్లు విషయములయందుండెడి యింద్రియములను సర్వదానితాంతవిషయసేవనము లేకపోవుటచేత వశపఱుచుటకు శక్యములుకావు.

తా॥ విషయ సుఖాస్వాదనము ఒకసారి విడువఁబడుటచేతనే ఇంద్రియములుస్వాధీనములుకావు.వివేకమనుసహాయము గాఁగలవాఁడై హేయోపా

దేయములను వేఱుపఱచి, హేయవిషయములను విడిచిపెట్టి, ఉపాదేయవిషయములను పరిగ్రహించి, క్రమముగా జ్ఞానసిద్ధిని పొందవలయును.

మూ॥ అవిద్వాంసమలంలోకే విద్వాంసమపివాపునః । ప్రమ
దాహ్యుత్పథం నేతుం కామక్రోధవశానుగమ్. ॥౧౦౬॥

ప॥ అవిద్వాంసం - అలం-లోకే - విద్వాంసం - అపి - వా - పునః - ప్రమదాః - హి - ఉత్పథం - నేతుం - కామక్రోధవశానుగం.

ప్ర॥ లోకే=లోకమునందు, అవిద్వాంసం=ఎఱుకలేనివానినైనను, పునః=మఱియును, విద్వాంసంఅపివా=ఎఱుకకలిగినవానినైనను, కామక్రోధవశానుగమ్=కామక్రోధములకు స్వాధీనుడైన పురుషుని, ప్రమదాః=స్త్రీలు, ఉత్పథం=విషమమార్గమును, నేతుం=పొందించుటకు, అలం=సమర్థులు.

దం॥ లోకమునందు ఎఱుకలేనివానినైనను, మఱియెఱుకగలవానినైనను, కామక్రోధవశానుగతుడై యుండువానిని విషమమార్గమును పొందించుటకు స్త్రీలు సమర్థులు.

తా॥ విద్యయున్నంతమాత్రమున జితేంద్రియుడు కాడు. ఎవడు కామక్రోధాది శత్రువుల కధీనుడో వాడు విద్వాంసుడైనను మూర్ఖుడయినను ధర్మమార్గముననుండి పరిభ్రష్టుడే అగుచున్నాడు. గనుక ఆంతరిక శత్రువులను స్వాధీనపఱచుకొను విషయమున సర్వదా సర్వప్రయత్నముఁ జేయవలయును.

మూ॥ వశేకృత్వేన్ద్రియగ్రామం సంయమ్యచమనస్తథా । స
ర్వాన్ సంసాధయేదర్థానక్షిణ్వన్ యోగతస్తనుమ్. ॥౧౦౭॥

ప॥ వశే - కృత్వా - ఇన్ద్రియగ్రామం - సంయమ్య - చ-మనః - తథా - సర్వాన్ - సంసాధయేత్ - అర్థాన్ - అక్షిణ్వన్ - యోగతః - తనుమ్.

ప్ర॥ ఇంద్రియగ్రామం=బహిరింద్రియగణమును, వశేకృత్వా=వశమునందు చేసికొని, తథా=అలాగున, మనః=మనస్సు, సంయమ్యచ=నియమించి, తనుం=శరీరమును, అక్షిణ్వన్=పీడించక, యోగతః=ఉపాయమువలన, సర్వాన్ అర్థాన్ = సకల పురుషార్థములను, సంసాధయేత్ = సాధించవలయును.

దం॥ బహిరింద్రియములను వశమునందుఁజేసికొని, మనసును నియమించి, శరీరమును పీడించక, యుపాయముచేత సకలపురుషార్థములను సాధించవలయును.

తా॥ ఉపవాసము మొదలయినవానిచేత శరీరమునకు క్షీణతను కలుగఁజేయుట పురుషార్థ సాధనమునకు ప్రకృతోపాయము కాదు. శరీరశోషణాద్యుపాయముండగా నెట్లు మనుజుడు తేజోవిహీనుడై పాపాచరణమునుండి మరలుచున్నాడో ఆప్రకారముగానే వీడు పుణ్యాచరణమందును అసమర్థుడగుచున్నాడు. గనుక మనస్సు, ఇంద్రియ సముదాయము, అపవిత్రవిషయభోగమునం దుత్సాహముఁగలది కాఁగూడదు. ఈప్రకారముగానే ఇంద్రియమనస్సులను స్వాధీనము చేసికొన్నవాడై తగిన ఉపాయముచేత పురుషార్థ సాధనమునందు ప్రవర్తించినవాడు కావలయును. చక్షుః శ్రోత్రాది జ్ఞానేంద్రియములచేత జ్ఞానమును ఆర్జించి, హస్తపాదాది కర్మేంద్రియములచేత కర్మానుష్ఠానముచేసి, ఒక లోకమునుండి మఱియొక లోకమును పొందువాడు ఆత్మయొక్క అజ్ఞానముచేతనయిన ధర్మముచేతను, ఉన్నతుడగును. గనుకనే పరమేశ్వరుడు ద్వివిధములయిన ఇంద్రియములనిచ్చెను. ఆపరమేశ్వని కరుణ ఇటువంటిది. జ్ఞానోపార్జన కర్మానుష్ఠానములతోఁగూడ, విషయసుఖము ననుభవించి, తృప్తిపొందుటకొఱకు, యోచింపవలయును. ఎవడు మిక్కిలిగ ఇంద్రియలాభమునకు ప్రధానోద్దేశ్యమును మఱచి, ఆ ఇంద్రియములకు హటాత్తుగాఁగలిగెడి ఫలరూపమైన విషయ సుఖభోగమందే మునుగునో, వాడే, తగ్గినవాడగును.

చతుర్దశోధ్యాయము.

మూ॥ యదానకురుతేపాపం సర్వభూతేషుకర్హిచిత్ । కర్మ
ణామనసావాచా బ్రహ్మాసమ్పద్యతే తదా. ॥౧౦౮॥

ప॥ యదా - న - కురుతే - పాపం - సర్వభూతేషు - కర్హిచిత్ - కర్మణా - మనసా - వాచా - బ్రహ్మ - సమ్పద్యతే - తదా.

ప్ర॥ యదా=ఏకాలమునందు, (మనుష్యః=మనుష్యుడు), కర్హిచిత్=ఒకప్పుడైనను, కర్మణా=నడతచేత, మనసా=మనసుచేత, వాచా = వా

క్కచేత, సర్వభూతేషు=అన్ని భూతములయందును, న పాపంకురుతే=పాపమును చేయఁడో, తదా=ఆ కాలమునందు, బ్రహ్మ=బ్రహ్మమును, సమ్పద్యతే=పొందుచున్నాఁడు.

దం॥ ఏ కాలమునందు (మనుష్యుఁడు) అన్నిభూతములయందును ఒకప్పుడైనను మనో వాక్కృత్యములచేతను పాపమును చేయఁడో ఆ కాలమునందు బ్రహ్మమును పొందుచున్నాఁడు.

తా॥ ఎవనికిని అనిష్టమును చేయఁగూడదు. మఱియు తలంచఁగూడదు. ఇతర సంబంధమయిన అనిష్టాచరణవాక్కునున్ను విడిచిపెట్టవలయును. ఇతరునిగూర్చి పాపమనుసరింపఁబడెనని తన్నే పాపపంకమునందు ముంచఁబడినవానినిగా అది చేయును. గనుక కాయమనోవాక్కులచేత పరిశుద్ధుఁడై అందఱినిగూర్చి సాధుభావమును ప్రకాశింపఁజేయవలయును. అట్లు చేయుటచేత సుకృతముఁగలవాఁడై పవిత్రస్వరూపుఁడైన ఈశ్వరునిపొందుటకొఱకు సమర్థుఁడగును.

మూ॥ పుణ్యంకుర్వన్పుణ్యకీర్తిః పుణ్యస్థానంస్మగచ్ఛతి। పు
ణ్యంప్రాణాన్ధారయతిపుణ్యంప్రాణదముచ్యతే.॥౧౦౯॥

ప॥ పుణ్యం - కుర్వన్ - పుణ్యకీర్తిః - పుణ్యస్థానం - స్మ - గచ్ఛతి - పుణ్యం - ప్రాణాన్ - ధారయతి - పుణ్యం - ప్రాణదం - ఉచ్యతే.

ప్ర॥ పుణ్యంకుర్వన్=పుణ్యముచేయువాఁడై, పుణ్యకీర్తిస్సన్ = పవిత్రమైన కీర్తిగలవాఁడై, (సః=వాఁడు), పుణ్యస్థానం=పుణ్యలోకమును, గచ్ఛతిస్మ=పొందుచున్నాఁడుకదా! (యతః=ఏ కారణమువలన), పుణ్యం=పుణ్యము, ప్రాణాన్=ప్రాణములను, ధారయతి=ధరింపఁజేయుచున్నయది. (అతః=ఆ కారణమువలన), పుణ్యం=పుణ్యము, (లోకానాం = లోకులకు), ప్రాణదం=ప్రాణమిచ్చునదియని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది.

దం॥ పుణ్యముచేయువాఁడై పవిత్రమైన కీర్తినిఁగలవాఁడై మనుష్యుఁడు పుణ్యలోకమును పొందుచున్నాఁడుకదా! ఏ కారణమువలన పుణ్యము ప్రాణములను ధరించున్నయది. ఆ కారణమువలన పుణ్యము లోకులకు ప్రాణదాతయని చెప్పఁబడుచున్నది.

తా॥ అశనమును పానమును ఏప్రకారము దేహసంబంధమయిన జీవనమును పోషించుచున్నవో ఆప్రకారముగానే పుణ్యముచేత ఆత్మజీవనము రక్షింపఁబడినదగుచున్నది. గనుక ఏకర్మముచేత పుణ్యము పొందఁబడునో దాని ననుష్ఠించుట కెల్లప్పుడు ప్రయత్నముఁ జేయవలయును. ఏప్రకారము నిషిద్ధ కర్మత్యాగముచేత నిష్పాపుఁడగునో ఆప్రకారముగానే విహిత కర్మమునమష్ఠించి పుణ్యమునార్జింపవలయును. పుణ్యవంతుఁడు ఈలోకమునందు పవిత్రమైన కీర్తిని పొందుచున్నాఁడు. పరలోకమునందున్నత పదవియందుచున్నాఁడు.

మూ॥ పాపంచిన్తయతే చైవబ్రవీతిచకరోతిచ। తస్యాధర్మేప్ర
విష్టస్య గుణానశ్యన్తిసాధవః. ॥౧౧౦॥

ప॥ పాపం - చింతయతే - చ - ఏవ - బ్రవీతి - చ - కరోతి - చ - తస్య - అధర్మే - ప్రవిష్టస్య - గుణాః - నశ్యన్తి - సాధవః.

ప్ర॥ (యోహి=ఎవఁడైతే), పాపమేవ=పాపమునే, చింతయతేచ = తలంచుచున్నాఁడో, బ్రవీతిచ=వచించుచున్నాఁడో, కరోతిచ = చేయుచున్నాఁడో, అధర్మేప్రవిష్టస్య=అధర్మమునందు ప్రవేశించిన, తస్య=అతనియొక్క, సాధవః=యోగ్యములైన, గుణాః = గుణములు, నశ్యన్తి = నశించుచున్నవి.

దం॥ ఎవఁడు పాపచింత, పాపాలాపము, పాపకృత్యము, చేయుచున్నాఁడో ఆ యధర్మ ప్రవర్తకులయొక్క సద్గుణములు నశించుచున్నవి.

తా॥ చింతయనెడి ప్రవాహము ఏవిషయమునందును ప్రవహించక ఆధారములేనిదిగానుండదు. మనుష్యుఁడు ఎప్పుడు సద్విషయ చింతయందు ప్రవర్తించునో అప్పుడు అతని సంబంధములైన సద్భావములన్నియు స్ఫూర్తిఁగలవై సత్కర్మ సాధనమునందు అతనికి ప్రవృత్తిని పుట్టించుచున్నవి. ఎప్పుడైతే ఆమనుష్యుఁడు అసాధువిషయములను చింతించుచున్నాఁడో అప్పుడు అతని సంబంధములైన అసద్భావములన్నియు ప్రకాశములైనవై ఆ మనుజుని. పాపాలాపమునందును, పాపకర్మమునందును, ఉత్సాహముఁగలవానిని గాఁ జేయుచున్నవి. గనుక పాపచింత పుట్టినయెడల దానిని వెడలి వేయవలయును, పాపచింతయొక్క ప్రాబల్యము కలిగినయెడల మనుజుఁడు ధైర్యా

వలంబనమునందుఅసమర్థుడైపాపమును చేయుటకొఱకు ప్రవర్తించుచున్నాడు. ఈప్రకారము క్రమముగా పాపమునందు మునిగినవాడగుచున్నాడు. ఎవడు చిరకాలము పాపాచరణముఁజేసి పాపమందు పడినవాడగుచున్నాడో వానికి ఇతరమయిన సాధుగుణ సమూహము కప్పఁబడినదగును. గనుక ఎల్లప్పుడును సాధువిషయమునందే చింతను గూర్చవలయును. మఱియును పాపాలాపమును, పాపకర్మమును, సర్వవిధములను విడిచిపెట్టవలయును.

మూ॥ యేపాపానినకుర్వన్తి మనోవాక్కర్మబుద్ధిభిః । తేతప
న్తిమహాత్మానో నశరీరస్యశోషణం. ॥౧౧౧॥

ప॥యే-పాపాని - న - కుర్వన్తి-మనోవాక్కర్మబుద్ధిభిః - తే- తపన్తి - మహాత్మానః - న - శరీరస్య - శోషణం.

ప్ర॥ యే=ఎవ్వరు, మనోవాక్కర్మబుద్ధిభిః=మనోవాక్కృత్యబుద్ధులచేతను, పాపాని = పాపములను, నకుర్వన్తి = చేయరో, తేమహాత్మానః = ఆమహాత్ములు, తపన్తి=తపముఁజేయుచున్నారు. శరీరస్యశోషణం=శరీరముయొక్క కృశింపును జేయువారు, న=తపముచేయువారుకారు.

దం॥ మనోవాక్కృత్య బుద్ధులచేతను ఎవ్వరు పాపములను చేయరో ఆమహాత్ములు తపముచేయుచున్నారు. శరీరశోషణము చేసెడివారు తపము చేయువారుకారు.

తా॥ తపస్సంబంధమైన కోరికను, తపస్సంబంధమైన బుద్ధిని, తపస్సంబంధమయిన వాక్యమును, కర్మను, పరిత్యజించవలయును. అన్నివిధములచేతను (మనోవాక్కర్మములయందును) పాపములేనివాడై యుండెడికొఱకు సర్వ ప్రయత్నమును, వ్యాపారమును, చేయుటయే, తపస్సుఅనఁబడును. ఉపవాసాదులచేత శరీరమును శోషింపఁజేయుట తపస్సుకాదు. మనస్సును పరమేశ్వరుని చిత్తానువర్తిగాఁజేయుటయందొనర్చు అభ్యాసమే తపస్సుఅనఁబడును.

మూ॥ ప్రాజ్ఞోధర్మేణరమతే ధర్మంచైవోపజీవతి।ధర్మాత్మాభవ
తిహ్యేవం చిత్తఞ్చాస్యప్రసీదతి. ॥౧౧౨॥

ప॥ ప్రాజ్ఞః - ధర్మేణ - రమతే - ధర్మం - చ - ఏవ - ఉపజీవతి- ధర్మాత్మా - భవతి - హి - ఏవం - చిత్తం - చ - అస్య - ప్రసీదతి.

ప్ర॥ ప్రాజ్ఞః=ప్రజ్ఞావంతుడు, ధర్మేణసహ=ధర్మముతోఁగూడ; రమతే=విహరించుచున్నాడు. ధర్మంచైవ ఉపజీవతి = ధర్మమైన కార్యము చేసియే జీవించుచున్నాడు. ఏవంహి=ఈప్రకారముగానే, ధర్మాత్మా=ధర్మాత్ముడు, భవతి=అగుచున్నాడు. అస్య=వీనియొక్క, చిత్తం=చిత్తము, ప్రసీదతి=ప్రసన్నమగుచున్నయది. (నిర్మలమగుచున్నది).

దం॥ ప్రాజ్ఞుడు ధర్మముతోఁగూడ విహరించుచున్నాడు. ధర్మమైన కృత్యముచేసియే జీవించుచున్నాడు. ఈప్రకారముగానే ధర్మాత్ముడగుచున్నాడు. వీనియొక్కచిత్తము నిర్మలమగుచున్నది.

తా॥ ప్రజ్ఞావంతుడగు జనుడు వివేకముయొక్క సహాయముచేత పాపముయొక్క మాలిన్యమును, ధర్మముయొక్క సౌందర్యమును, చూచి, పాపమునువిడిచినవాడై, ధర్మము నాచరించుటకొఱకు ప్రవర్తించుచున్నాడు. మఱియు, ధర్మమార్గమునందే యున్నవాడై తనయొక్క జీవనమును గడుపుకొనుచున్నాడు. వాడేపాపాచరణమువలనఁ గలిగిన పరిణామక్లేశ జనకమైన క్షణభంగుర సుఖమునువిడిచి అమూల్యమైన ఆత్మప్రసాదమును అనుభవించుచున్నాడు. గనుక ధర్మానుష్ఠానమందంతట అతి ప్రయత్నముచేత కష్టమును పొందవలయును. అట్లు చేయఁబడెనేని నిర్భయుడై దానినుండి పరాఙ్ముఖుడు కాడు. మఱియు నంతటను పాపాచరణమునందు సుఖలాభసంభావనమును చూచి ఆశఁగలవాడై దానియందు ప్రవర్తించడు. మఱి విచారింపగా ప్రజ్ఞా సాహాయ్యము చేత పాపపుణ్యములయొక్క భవిష్యత్ఫలాఫలమును ఆలోచించును.

మూ॥ యస్యాత్మావిరతఃపాపాత్కల్యాణేచనివేశితః। తేనసర్వ
మిదంబుద్ధం ప్రకృతిర్వికృతిశ్చయా. ॥౧౧౩॥

ప॥ యస్య - ఆత్మా - విరతః - పాపాత్ - కల్యాణే - చ - నివేశితః - తేన - సర్వం - ఇదం - బుద్ధం - ప్రకృతిః - వికృతిః - చ - యా.

ప్ర॥ యస్యఆత్మా=ఎవ్వనిఆత్మ, పాపాత్=పాపమునువిడిచి, విరతః=నివృత్తిఅయియున్నదో, కల్యాణేచ = శుభకార్యమునందు, నివేశితః = ప్రవేశించియున్నయదో, తేన=ఆవివేకిచేత, యా=ఏది, ప్రకృతిః=స్వభావ

సిద్ధమో, వికృతిః=స్వభావవిరుద్ధమో, సర్వమిదం=ఈసమస్తము, బుద్ధం=ఎఱుఁగఁబడుచున్నది.

ధం॥ ఎవని ఆత్మ పాపమునుండి నివృత్తియై మంచికార్యములయందు ప్రవర్తించియున్నయదో ఆవివేకిచే, ఏదిస్వభావసిద్ధమయినదో, ఏదిస్వభావవిరుద్ధమైనదో, ఈసమస్తము వానిచే ఎఱుఁగఁబడుచున్నది.

తా॥ ఎంతమట్టుకు ఆత్మ పాపమునందు ప్రవర్తించుచుండునో అంతమట్టుకును వానిబుద్ధి విపరీతమును చూచుచున్నది. అప్పుడు పాపమునుచేయుటయే సుఖలాభమునకు హేతువని తెలిసికొనఁబడుచున్నది. ధర్మముయొక్క మధురమయిన రుచి చేదుగా అనుభవింపఁబడుచున్నది. పాపాచారమును వృద్ధిఁబొందించునట్టి అసాధువులే ప్రణయమును (ప్రీతి) పొందినవారగుచున్నారు. సాధు సంసర్గమందు విరక్తి పుట్టుచున్నది. ఈశ్వరుడు ఛాయవలెను, ధర్మము శూన్యమువలెను, తోఁచుచున్నది. వర్తమానసుఖమే వ్యాప్తమైనదిగాఁ దెలిసికొనుచున్నాడు. అనంతమయిన జీవనమునుగూర్చి స్వల్పదృష్టి పుట్టుచున్నది. ఈప్రకార మాత్మ విపరీత గ్రస్తమయినయెడల ఏది స్వభావసిద్ధమయినదియు, ఏది స్వభావవిరుద్ధమయినదియు, వివక్షించి హృదయమును పొందించుటకొఱకు అసమర్థుడై, దుఃఖార్హావస్థను పొందుచున్నాడు. గనుక పాపమువలన నివృత్తుడై ఆత్మను శుభమునందు నియోగించవలయును. ఆప్రకారమాయెనేని ప్రజ్ఞాస్ఫూర్తిని పొంది సత్పథమును, అసత్పథమును, అనాయాసముగా కనుఁగొనుచున్నాఁడు.

మూ॥ ప్రజ్ఞాచక్షుర్నరఇహదోషాన్నైవానురుధ్యతే। విరజ్య
తేయథాకామం నచధర్మంవిముఞ్చతి. ॥౧౧౪॥

ప॥ ప్రజ్ఞాచక్షుః - నరః - ఇహ - దోషాత్ - న - ఏవ - అనురుధ్యతే - విరజ్యతే - యథా - కామం - న - చ - ధర్మం - విముఞ్చతి.

ప్ర॥ ప్రజ్ఞాచక్షుః=జ్ఞాననేత్రములుగల, నరః=నరుడు, ఇహ=ఐహికమునందు, దోషాత్=పాపములను, నైవానురుధ్యతే = అనుసరించడు. యథాకామం=కామాతిక్రమణములేక, విరజ్యతే = రాగమును పరిత్యాగము చేయుచున్నాడు. (ఆశలువిడిచిన వాడగుచున్నాడు). ధర్మంచ=ధర్మమునున్ను, నవిముఞ్చతి=విడువడు.

దం॥ జ్ఞాననేత్రములుగల నరుడు ఈలోకమునందు పాపములోబద్ధుడుకాడు. కామాతిక్రమణము కలుగకుండ, రాగమును పరిత్యాగము చేయుచున్నాడు. ధర్మమునున్ను విడువడు.

తా॥ అధర్మమునందు వైరాగ్యమును, ధర్మమునందు అను, రాగమును కళ్యాణలాభమున కుపాయములు. ఎవడు జ్ఞాననేత్రమును పొందునో వాడే ధర్మాధర్మములకు ప్రకృతి పరిణామమును తగునట్లు పొంది, ధర్మమునందు జనించిన అనురాగము కలవాడును, అధర్మమునందు పోయిన అనురాగము కలవాడును అగుచున్నాడు. మిక్కిలియు వాడు ఏదోషమునందును బంధింపఁబడినవాడుకాడు. గనుక జ్ఞానముచేత పాప విరాగమును, ధర్మానురాగమును, వృద్ధిఁబొందించవలయును. ధర్మాధర్మములను విచారించుచున్న జ్ఞానవంతుడగు జనుడు ధర్మానుమోదితముగాని విషయరాగమును, అట్టి విషయసేవను, అట్టి ఇచ్ఛతోఁగూడానే పరిత్యాగముఁజేయుచున్నాడు. మఱియుధర్మానురాగమును, ధర్మానుష్ఠానమును, ఎప్పుడును, విడువడు.

మూ॥ వార్యమాణోపిపాపేభ్యః పాపాత్మాపాపమిచ్ఛతి। చో
ద్యమానోపిపాపేన శుభాత్మాశుభమిచ్ఛతి. ॥౧౧౫॥

ప॥ వార్యమాణః - అపి - పాపేభ్యః - పాపాత్మా - పాపం - ఇచ్ఛతి - చోద్యమానః - అపి - పాపేన - శుభాత్మా - శుభం - ఇచ్ఛతి.

ప్ర॥ పాపాత్మా=పాపాత్ముడు, పాపేభ్యః = పాపకృత్యములనుండి, వార్యమాణోపి=నివారింపఁబడినవాడైనను, పాపం =పాపమును, ఇచ్ఛతి=(చేయ) కోరుచున్నాడు. శుభాత్మా=మంచిఆత్మ, పాపేన=పాపముచేత, చోద్యమానోపి= ప్రేరేపింపఁబడినవాడయ్యును, శుభమిచ్ఛతి=మంచినిచేయఁగోరుచున్నాడు.

దం॥ పాపాత్ముడు పాపకృత్యములనుండినివారింపఁబడినవాడైయుండియు పాపమును చేయఁగోరుచున్నాడు. మంచిఆత్మ పాపముచే ప్రేరేపింపఁబడిన వాఁడయ్యును మంచిని చేయఁగోరుచున్నాఁడు.

తా॥ పాపాచరణ మభ్యసింపఁబడినయెడల దానినుండి మరలుట బహుప్రయాససాధ్యమయినది. మఱియు నెవనికి పుణ్యాచరణాభ్యాసము కలుగుచున్నదో వానికి అంతసులభముగ పాపమందు ప్రవృత్తిపుట్టదు. గను

క ప్రతిక్షణము ధర్మానుష్ఠానాభ్యాసము చేయుటయే ధర్మమార్గమునందు అగ్రేసరుడగుటకు అధికమయిన యుపాయము. ఇది ప్రప్రథమమున కష్టముగాఁ దోచినను దానిని సహించుకొని ధర్మాచరణమును అభ్యసింపవలయును. క్రమక్రమముగ నదే మిక్కిలి సరళమయిన కార్యముగా కాఁగలదు.

మూ॥ ధర్మఏవహతోహన్తి ధర్మోరక్షతిరక్షితః। తస్మాద్ధర్మోనహన్తవ్యో మానోధర్మోహతోవధీత్. ॥౧౧౬॥

ప॥ ధర్మః - ఏవ - హతః - హన్తి - ధర్మః - రక్షతి - రక్షితః - తస్మాత్ - ధర్మః - న - హన్తవ్యః - మా - నః - ధర్మః - హతః - వధీత్.

ప్ర॥ ధర్మః=ధర్మము, హతః=హతముచేయబడినదై, హన్తి=(హతముచేసెడివారిని) హతముచేయుచున్నది. ధర్మః=ధర్మము, రక్షితః=రక్షింపఁబడ్డదై, (రక్షించెడివారిని), రక్షతి=రక్షించుచున్నది. తస్మాత్ = అందువలన, ధర్మః=ధర్మము, నహన్తవ్యః=హతముచేయఁగూడదు. ధర్మః=ధర్మము, హతః = హతముచేయఁబడ్డదై, నః= మమ్మును, మావధీత్= హతముచేయకుండు గాక!

దం॥ ధర్మమును నష్టముచేసెడి వారిని ధర్మము నష్టముచేయుచున్నయది. ధర్మమును రక్షించెడివారిని ధర్మము రక్షించుచున్నయది. గనుక ధర్మమును రక్షించవలయును. ధర్మము నష్టమై మమ్మును నష్టపఱుపకుండు గాక!

తా॥ ఎవడు ధర్మము నుల్లంఘనము చేయుచున్నాడో వాడు దుర్గతిని పొందుచున్నాడు. మఱియు నెవడు ధర్మమును పాలించుచున్నాడో వానిచేతనే ఉన్నతి పొందఁబడుచున్నది. మనకు కళ్యాణముకొఱకు ఈశ్వరుడు ఇటువంటి నియమమును స్థాపించెను. గనుక ఆయీశ్వరునియొక్క శుభాభిప్రాయమయిన అపరిహార్య నియమమునందు శ్రద్ధను చేయుచు ప్రాణాంతమునఱకు ధర్మమును పాలించుచు, ఆయీశ్వరుని కిష్టమయిన కళ్యాణమార్గమునందు ముందు నడుచువాడు కావలయును. అధోగతిని పొందుటకు ధర్మోల్లంఘనము చేయఁగూడదు.

మూ॥ ఏకఏవసుహృద్ధర్మోనిధనేప్యనుయాతియః। శరీరేణసమంనాశం సర్వమన్యద్ధిగచ్ఛతి ॥౧౧౭॥

ప॥ ఏకః - ఏవ - సుహృత్ -ధర్మః - నిధనే - అపి - అనుయాతి- యః - శరీరేణ - సమం - నాశం - సర్వం - అన్యత్ - హి - గచ్ఛతి.

ప్ర॥ ధర్మఏవఏకః సుహృత్=ధర్మము ఒక్కటియే మిత్రుడు. యః =ఏది (ధర్మము), నిధనే అపి=మరణమునందును, అనుయాతి=వెంబడించుచున్నయది. శరీరేణసమం = శరీరముతో, అన్యత్సర్వం=ఇతరమైన సమస్తమున్ను, (భార్యాపుత్రుడు మొదలైన సమస్తమును), హి=ప్రసిద్ధముగా, నాశంగచ్ఛతి=నాశమును పొందుచున్నది.

దం॥ కేవలం ధర్మమే మిత్రుడు. అదిమరణమునందును వెంబడించును. ఇతరములన్నియు శరీరముతో నశించిపోవును.

తా॥ మృత్యువుకంటె ననంతరమునందు ఏవిషయసమూహములతో నశించుచున్నాడో దానియందు మిక్కిలి ఆసక్తుడు కాఁగూడదు. మఱియు ధర్మానుసరణమువలన ఆ సమస్తమును విడిచిపెట్టుటకు కుంఠితుడు కాఁగూడదు. ఈలోకములోని దేదియు వెంబడించి రాఁజాలదు. పుణ్యపాపములు రెండే మనలను వెంటనంటి వచ్చునట్టివి. పుణ్యము సుహృదుని వలెనే సహాయమై, యున్నతిని పొందించుచున్నది. పాపము శత్రునివలెనే భయంకరమైనదై దుఃఖమనెడి అగ్నియందు దహింపఁజేయుచున్నయది. గనుక చిరజీవనమైన ధర్మమును ఆశ్రయింపవలయును. మఱియు నంతట నన్నివిధముల చేత ధర్మమునందు మిక్కిలి అనురక్తుడై యుండవలయును.

మూ॥ నధర్మోఽస్తీతిమన్వానాః శుచీనవహసన్తియే। అశ్రద్ధధానాధర్మస్య తేనశ్యన్తినసంశయః. ॥౧౧౮॥

ప॥ న - ధర్మః - అస్తి - ఇతి - మన్వానాః - శుచీన్ - అవహసన్తి - యే - అశ్రద్ధధానాః - ధర్మస్య - తే - నశ్యన్తి - న - సంశయః.

ప్ర॥ యే=ఎవ్వరు, ధర్మః=ధర్మము, నాస్తిఇతి=లేదని, మన్వానాః=తలఁచినవారై, శుచీన్=పరిశుద్ధాత్మలను, అవహసన్తి = హేళనము చేయుచున్నారో, ధర్మస్య=ధర్మములో, అశ్రద్ధధానాః=శ్రద్ధావంతులుగాక యున్నారో, తే = వారు, నశ్యన్తి = నశించుచున్నారు. నసంశయః = సంశయములేదు.

దం॥ ఎవరు ధర్మములేదని తలంచి పరిశుద్ధాత్ములను హేళనముచేయుచున్నారో, ధర్మము చేయుటలో శ్రద్ధావంతులు గాకయున్నారో, వారు సందేహములేక నశించెదరు.

తా॥ ధర్మములేదని మనస్సునం దెప్పుడును తలంచఁగూడదు. మఱియును ధార్మికులను పరిహాసింపఁగూడదు. ఎప్పుడు ధర్మమునందు విశ్వాసాభావముపుట్టునో అప్పుడు తన్ను స్వభావమువలన భ్రష్టునిగాను, విపత్సన్నిహితునిగాను, తెలిసికొని, సావధానుఁడు కావలయును. ఏప్రకార మీజడమైనరాజ్యమునందు ప్రాకృతికమైన నియమము బాగా ప్రతిష్ఠింపఁబడినదై యుండునో ఆప్రకారముగా ధర్మరాజ్యమునందు ధర్మనియమము ప్రతిష్ఠితమైయుండును. ఈవిషయముననే సంశయమును లేదు. ఈశ్వరుడే ప్రకారము ప్రకృతికి నియామకుడగుచున్నాడో ఆప్రకారముగానే తన్ను గూర్చియును అగుచున్నాడు. ఈ యీశ్వరుని కెక్కడను అరాజకత్వములేదు. పాపజన మవశ్యము దండనమును పొందఁగలదు. సుకృతులు నవశ్యము పురస్కృతులుకాఁగలరు.

మూ॥ సుఖంహ్యావమతః శేతే సుఖఞ్చప్రతిబుధ్యతే । సుఖంచ
రతిలోకేఽస్మిన్న వమన్తావినశ్యతి. ॥౧౧౯॥

ప॥ సుఖం - హి - అవమతః - శేతే - సుఖం - చ - ప్రతిబుధ్యతే - సుఖం - చరతి - లోకే - అస్మిన్ - అవమన్తా - వినశ్యతి.

ప్ర॥ అవమతః=అవమానింపఁబడినవాడు, సుఖంహి=సౌఖ్యముగానే, శేతే=నిద్రించుచున్నాడు. సుఖంచ=సుఖముగానే, ప్రతిబుధ్యతే = జాగరూకుడైయుంచున్నాడు. అస్మిన్లోకే=ఈలోకమునందు, సుఖం=సౌఖ్యముగా, చరతి=సంచరించుచున్నాడు. అవమన్తా=అవమానించెడివాడు, వినశ్యతి=నశించుచున్నాడు.

దం॥ అవమానించఁబడినవాడు సుఖముగా నిద్రపోవుచున్నాడు. సౌఖ్యముగా జాగరూకుడై యుంచున్నాడు. ఈలోకమునందు సుఖముగా సంచరించుచున్నాడు. అవమానించెడివాడు నశించుచున్నాడు.

తా॥ ఎవనినిన్ని అవమానింపఁగూడదు. ఎవడు అవమానింపఁబడుచున్నాడో వానికి యథార్థముగానే అనిష్టము కలుగదు. విచారింపగానెవడవమానమును చేయుచున్నాడో వాడే అపరాధియని చెప్పఁబడుచున్నాడు.

మూ॥ పాపంకుర్వన్పాపకీర్తిః పాపమేవాశ్నుతేఫలం । పు
ణ్యంకుర్వన్పుణ్యకీర్తిః పుణ్యమత్యన్తమశ్నుతే.॥౧౨౦॥

ప॥ పాపం - కుర్వన్ - పాపకీర్తిః - పాపం - ఏవ - అశ్నుతే - ఫలం - పుణ్యం - కుర్వన్ - పుణ్యకీర్తిః - పుణ్యం - అత్యన్తం - అశ్నుతే.

ప్ర॥ పాపంకుర్వన్=పాపము చేసినట్టయితే, పాపకీర్తిః = పాపియను కీర్తివడసి, పాపమేవ=పాపమునే, ఫలం=ఫలముగా, అశ్నుతే=అనుభవించుచున్నాడు. పుణ్యంకుర్వన్=పుణ్యము చేసినట్టయితే, పుణ్యకీర్తిః=పుణ్యాత్ముడని కీర్తివడసి, అత్యన్తం=విశేషముగా, పుణ్యం= పుణ్యమును, అశ్నుతే=అనుభవించుచున్నాడు.

దం॥ పాపము చేసెడివాడు పాపియని కీర్తివడసి పాపఫలమునే అనుభవించుచున్నాడు. పుణ్యము చేసెడివాడు పుణ్యాత్ముడను కీర్తివడసి విశేషపుణ్యమును అనుభవించుచున్నాడు.

తా॥ పాపకర్మము చేయఁబడినయెడల మనుష్యులు సంతోషములేనివారలై పాపము చేయు వారలయొక్క అపకీర్తిని ఘోషింపఁజేయుచున్నారు. సర్వసాక్షియైన యీశ్వరుడును వారలను శిక్షించుచున్నాడు. అనుష్యులే, పుణ్యము నాచరించినయెడల సంతోషము కలవారలై యీలోకమునందు పవిత్రమయిన కీర్తిని వ్యాపింపఁజేయుచున్నారు. ఈశ్వరుడు వారలను పురస్కృతులనుగనున్ను చేసికొనుచున్నాడు. గనుక ఈవిషయమయి మనస్సునందు వ్యథపడవద్దు. ఏపాపమును చేయుచు భూమియందు సుఖము ననుభవించుటకు సమర్థుడవగుదువో, ధర్మమార్గమనుష్ఠింపఁబడినయెడల ఏకష్టముపభోగ్యమయిన దగునో, దాని నేప్రకారముగనున్ను మనస్సునందు తలంపవలదు. ఈశ్వరుడెల్లప్పుడును అధర్మమునకు ప్రతికూలుడుగాను, ధర్మమునకనుకూలుడుగాను,ఉంచున్నాడు. మఱియునాయీశ్వరుడే మానవజాతిని పాపమునకు విరోధులుగాను, పుణ్యమునకు స్నేహితులుగాను, నియమించి సృజించెను. ఏపాపము చేయఁబడుచుండగా, ఈశ్వరుడు, వానిని, లోపలనున్నవాడై, శిక్షించుచున్నాడో, బాహ్యమందుండెడి మనుజులును వానినిగురించి, నిశ్చయముగా దుఃఖముకలవారలగుచున్నారు. ఈప్రకారమే పుణ్యమాచరిం

పఁబడుచుండగా, ఈశ్వరుడు, వానిని, లోపలనున్నవాఁడై, పురస్కృతుఁడగునో, వెలుపలనున్నట్టి మనుష్యులును వానిగురించి సంతోషముఁగలవారలగుచున్నారు. మనుష్యులకు విచారదోషమువలన నెప్పుడును ఎక్కడను ఇది అతిక్రమింపఁబడినదై చూడఁబడదు. మఱియు న్యాయస్వరూపుఁడైన ఈశ్వరునియొక్క కారుణ్యప్రభావమువలన ఉత్తరక్షణమందే పుణ్యకర్మ, ద్విగుణమయిన తేజస్సుచేత, ప్రకాశించుచున్నది. పాపమును, ద్విగుణమైన నింపతోఁగూడి, పదతలమునందు చీల్పఁబడినదగుచున్నది. వృక్షము, సూర్యకిరణమునఁగూర్చి ఎంతకాలమునకు పచనము చేయఁబడుటకు సమర్థమగును? గనుక పాపమును పరిత్యజించి పుణ్యము ననుష్టించి ఉభయలోకములయందు నెల్లప్పుడును ప్రకాశింపవలయును.

మూ॥ తస్మాత్పాపం న కుర్వీత పురుషః సంశితవ్రతః। పాపం ప్రజ్ఞాం నాశయతి క్రియమాణం పునః పునః. ॥౧౨౧॥

ప॥ తస్మాత్ - పాపం - న - కుర్వీత - పురుషః - సంశితవ్రతః-పాపం - ప్రజ్ఞాం - నాశయతి - క్రియమాణం - పునః - పునః.

ప్ర॥ తస్మాత్=ఆకారణమువలన, పురుషః=పురుషుఁడు, సంశితవ్రతః=ప్రతిజ్ఞచేసికొన్నవాఁడై, పాపం=పాపమును, నకుర్వీత=చేయకుండునుగాక! పాపం=పాపము, పునః పునః=మరలమరల, క్రియమాణం=చేయఁబడినదేని, ప్రజ్ఞాం=బుద్ధిని, నాశయతి=నాశముచేయుచున్నది.

దం॥ ఆకారణమువలన పురుషుడు దృఢవ్రతుఁడై పాపముచేయకుండునుగాక! పాపము మరల మరలచేయఁబడినదేని బుద్ధిని నాశముఁజేయును. బుద్ధి నాశమువలన పాపాత్ముఁడు నశించుచున్నాఁడు. గనుక శ్రేయస్సును కోరెడివారలచేత పాపసంబంధమును విడిచి ధర్మాచరణమే చేయఁదగినదగును.

తా॥ దృఢప్రతిజ్ఞఁగలవాఁడై పాపాచరణమును, నశింపఁజేయవలయును. ప్రతిజ్ఞకు దృఢత్వముయొక్క అభావమునందు, పాపమువలన జయమునుపొందుట దుర్లభమయినది. పాపముయొక్క మోహినీశక్తి, శీఘ్రముగా మనుష్యుని మిక్కిలి మోహముఁగలవానినిగాఁ జేయుచున్నది. పాపత్యాగమునకు కఠోరమయినదైనను ప్రతిజ్ఞను శిథిలముచేయుచున్నది. మఱియును మనుష్యుని హృదయమును బలాత్కారముగా నాకర్షించుచున్నది. హృదయమునందు పాపాగ్ని మండుచుండగా, బుద్ధి వివేకాదికమంతయు దహింపఁబడుచున్నది. గనుక ఈశ్వరుని హృదయమునందు సంస్థాపనచేసి దృఢవ్రతుడు కావలయును. అట్లుకానియెడల పాపత్యాగప్రతిజ్ఞ అతి ప్రయత్నముచేతను పరిపూర్ణమైనది కాదు.

పఞ్చదశోఽధ్యాయము.

మూ॥ నిషేవతే ప్రశస్తాని నిన్దితాని న సేవతే। అనాస్తికః శ్రద్ధధాన ఏతత్పండితలక్షణమ్. ॥౧౨౨॥

ప॥ నిషేవతే - ప్రశస్తాని - నిన్దితాని - న - సేవతే - అనాస్తికః-శ్రద్ధధానః - ఏతత్ - పణ్డితలక్షణమ్.

ప్ర॥ (యోహి=ఎవఁడైతే), ప్రశస్తాని=స్తుతియోగ్యములైన శుభకర్మలను, నిషేవతే=చేయుచున్నాఁడో, నిన్దితాని=నిందనీయములయిన వాటిని, నసేవతే=చేయఁడో, అనాస్తికః=నాస్తికుఁడుకాఁడో, శ్రద్ధధానః=శ్రద్ధావంతుఁడో, (తస్య=వానికి), ఏతత్=ఇది, పండితలక్షణం=ఎఱుకఁగలవానియంగము.

దం॥ ఎవఁడు ప్రశస్తములయి స్తుతి యోగ్యములైన కార్యములను చేయుచున్నాఁడో, నిందనీయములైన వాటినిచేయఁడో, నాస్తికుఁడు కాఁడో, శ్రద్ధావంతుఁడో, వానికి ఇది ఎఱుకగలవాని యంగము.

తా॥ విజ్ఞాన మభ్యసింపఁబడినయెడల హృదయము ప్రశస్తమయినదగునో, సత్కర్మయం దిచ్ఛయును, అసత్కర్మయందు నిందయును, ధర్మమందాస్థయును, ఈశ్వరునియందు శ్రద్ధాభక్తియును, కలుగుచున్నయదో, అజ్ఞానమునే యార్జించి జ్ఞాని కావలయును.

మూ॥ ఏకో ధర్మః పరం శ్రేయః క్షమైకా శాన్తిరుత్తమా। విద్యైకా పరమా తృప్తి రహింసైకా సుఖావహా. ॥౧౨౩॥

ప॥ ఏకః - ధర్మః - పరం - శ్రేయః - క్షమా - ఏకా - శాన్తిః - ఉత్తమా - విద్యా - ఏకా - పరమా - తృప్తిః - అహింసా - ఏకా - సుఖావహా.

ప్ర॥ ఏకోధర్మః=ధర్మమొక్కటే, పరం=శ్రేష్ఠమయిన, శ్రేయః=శ్రేయస్కరము. క్షమైకా=క్షమ ఒక్కటే,ఉత్తమాశాన్తిః=ఉత్తమమైనశాంతి. విద్యైకా=విద్య ఒక్కటే, పరమాతృప్తిః=విశేషతృప్తి. అహింసైకా=హింసచేయమి ఒక్కటే, సుఖావహా=సుఖమును పొందించునది.

దం॥ ధర్మము ఒకటే పరమశ్రేయము. క్షమ ఒక్కటియే ఉత్తమశాంతి. విద్యయొక్కటే విశేషతృప్తి. హింసచేయమి ఒక్కటియే సుఖమును కలిగించునది.

తా॥ కళ్యాణలాభమునకు ధర్మమునకంటె నన్యమయిన యేయుపాయమునులేదు. గనుక ధర్మమునందాసక్తికలవాఁడు కావలయును. క్షమను, సహిష్ణుతను, అభ్యసించి, శాంతిని పొందవలయును. విద్యయందను రక్తుఁడై, తృప్తి, సుఖము, అనుభవింపవలయును. ఎవనికిని హింసనుచేయక సుఖవంతుఁడు కావలయును.

మూ॥ శుభాశుభఫలం కర్మ మనోవాగ్దేహసమ్భవం । కర్మజా
గతయోనౄణాముత్తమాధమ మధ్యమాః. ॥౧౨౪॥

ప॥ శుభాశుభఫలం - కర్మ - మనోవాగ్దేహసమ్భవం - కర్మజాః - గతయః - నౄణాం - ఉత్తమాధమ మధ్యమాః.

ప్ర॥ శుభాశుభఫలం = సుఖదుఃఖఫలకమైన, మనోవాగ్దేహసమ్భవం కర్మ=మనోవాక్కాయ సంభవమైన కార్యము, నౄణాం =మనుష్యులకు, ఉత్తమాధమమధ్యమాః=ఉత్తమాధమమధ్యమములయిన, గతయః = గతులు, కర్మజాః=కృత్యమునుబట్టి కలిగినవి, (భవన్తి=అగుచున్నవి).

దం॥ సుఖదుఃఖఫలకమైనమనోవాక్కాయసంభవమయిన కార్యము, మనుష్యులయొక్క యుత్తమాధమ మధ్యమము లయినగతులు, కృత్యములను బట్టి కలిగినవే అగుచున్నవి.

తా॥ చింత మొదలయిన మానసిక వ్యాపారము, వాక్యోచ్చారణము, శరీరసాధకములయిన వివిధకర్మములు,అను ఈమూటివలననే శుభఫలము, అశుభఫలము, జనించుచున్నయది. మనుష్యుడు మనస్సుచేతనుగాని, వాక్కుచేతనుగాని, శరీరముచేతనుగాని, దేనిని చేయుచున్నాడో, వాటిలో నొక

దానియందును విఫలమయినవాఁడుకాదు. ఒకటియైన చింతయును విఫలమైనదికాదు. ఒకటియైన వాక్యోచ్చారణమును వ్యర్థమయినదికాదు. ఒకటియైన కర్మమును వైకల్యమయినదికాదు. సమస్తమువలనను శుభముగాని అశుభముగాని జనించి ఆత్మయందు ప్రవేశించుచున్నయది. ఆత్మదానిననుసరించిఉత్తమగతినిగాని,మధ్యమగతినిగాని,అధమగతిగాని పొందుచున్నయది. చింతచేతను,వాక్యముచేతను, కర్మముచేతను, ఎంత పరిమితిగల పుణ్యమాచరింపఁబడినదగునో, అంతపరిమితిగల పవిత్రత ఆత్మయందు కూర్చఁబడినదగును. ఎంతపరిమితిగల పాపమాచరింపఁబడినదగునో అంత పరిమితిగల మాలిన్యమును పుట్టుచున్నయది. గనుక కాయమనోవాక్కులచేత శుభకర్మపరాయణుఁడయ్యే యుండవలయును.

మూ॥ పరద్రవ్యేష్వభిధ్యానం మనసానిష్టచిన్తనమ్ । వితథాభి
నివేశశ్చ త్రివిధంకర్మమానసం. ॥౧౨౫॥

ప॥ పరద్రవ్యేషు - అభిధ్యానం - మనసా - అనిష్టచిన్తనమ్-వితథాభినివేశః - చ - త్రివిధం - కర్మ - మానసం.

ప్ర॥ పరద్రవ్యేషు = పరధనములయందు, అభిధ్యానం=తలంపు; (ఎట్లు పరధనమును అన్యాయముచేత గ్రహించుదునని సంకల్పముచేయుట.) మనసా=మనస్సుచేతను, (లోకానాం= మనుష్యులకు),అనిష్టచిన్తనమ్ = ఇష్టముకాని వాటిని పొందించుటకు యోచించుట ; వితథాభినివేశశ్చ= వితథ=వ్యర్థమయిన,అభినివేశశ్చ=అభిప్రాయమును; (నాస్తిపరలోకో నాస్తి జగతోమూలమాత్మా ఏవమనస్మనసమ్ = పరలోకములేదనియును, జగత్తునకు మూలమయిన ఆత్మలేదనియును, ఈప్రకారమయిన అయోగ్యాభిప్రాయమును). (ఏతత్ = ఈచెప్పఁబడిన),త్రివిధం=మూడువిధములయిన,మానసం=మనస్సువలనఁబుట్టిన, కర్మ = కర్మము, (అశుభఫలం=శుభఫలముకానిదగుచున్నది.)

దం॥ పరధనములయందు ఎట్లు అన్యాయముచేత పరధనములను గ్రహించుదునని తలంచుటయును, మనస్సుచేత మనుష్యులకు ఇష్టముకానివాటిని పొందించుటకు యోచించుటయును, పరలోకము లేదనియునుజగత్తునకు

మూలమయిన ఆత్మ లేదనియును, ఈప్రకారము అయోగ్యాభిప్రాయము కలిగి యుండుటయును, ఈ చెప్పఁబడిన మూఁడువిధములయిన మనస్సువలన పుట్టిన కర్మ, శుభఫలము కానిదగుచున్నది.

తా॥ ఎవఁడు పరద్రవ్యమును అపహరించుటకు సంకల్పించునో, పరుల కనిష్టమును చింతించునో, ఈశ్వరుఁడు లేఁడు! పరలోకము లేదు! ధర్మము లేదు! అని తలంచునో, వాఁడు మనస్సువలన పుట్టిన పాపమును చేయుచున్నాఁడు. మనస్సునందు పాపముయొక్క సంకల్పమున్ను ఆలోచనయు న్ను మానసికమయిన కుకర్మయని యెన్నఁబడును. ఎందువల్లననఁగా:—అది కార్యమువలన ప్రకటన చేయఁబడినది గాక పోయినను, ఆత్మను కలుషితముగఁ జేయుచున్నయది. ఎవఁడు పాపమునకు దండనను ఇచ్చువాఁడో వాఁడు బాహ్యమున చేసిన కార్యములను, అంతఃకృతాభిప్రాయమునున్ను, చూచుచున్నాఁడు.

మూ॥ పారుష్యమనృతఞ్చైవ పైశున్యఞ్చాపిసర్వశః । అసం
బద్ధప్రలాపశ్చ వాఙ్మయంస్యాచ్చతుర్విధమ్. ॥౧౨౬॥

ప॥ పారుష్యం - అనృతం - చ - ఏవ - పైశున్యం - చ - అపి - సర్వశః - అసంబద్ధప్రలాపః - చ - వాఙ్మయం - స్యాత్ - చతుర్విధం.

ప్ర॥ పారుష్యం=కఠోరవచనము (అప్రియమయినదానిని చెప్పుట), అనృతమేవచ=మిథ్యావచనము, పైశున్యంచాఅపి=పరోక్షమునందు పరదూషణను చేయుటయును, అసమ్బద్ధప్రలాపశ్చ=నిష్ప్రయోజనమయిన ప్రలాపమును, సర్వశః=ఇవిఅన్నియును, చతుర్విధం=నాలుగు తెఱఁగులయిన, వాఙ్మయం=వాక్కుతోఁ జేరిన అశుభఫలకమైన కర్మము, (స్యాత్=అగును.)

దం॥ పరుషవచనము, అనృతమాడుట, పరోక్షమునందు పరదూషణ, నిష్ప్రయోజనమయిన ఆలాపము, ఇవిఅన్నియు నలు తెఱఁగులయిన వాచకముగు అశుభఫలకములైన కర్మములగును.

తా॥ మానసిక దోషమువలననున్ను వివిధములయిన అనిష్టములు కలుగుచున్నయవి. అది మనుష్యునియొక్క ఆత్మయందు సంక్రమించినదగుచున్నది.

మూ॥ అదత్తానాముపాదానం హింసాచైవావిధానతః । పర
దారోపసేవాచ శారీరంత్రివిధంస్మృతమ్. ॥౧౨౭॥

ప॥ అదత్తానాం - ఉపాదానం - హింసా - చ - ఏవ - అవిధానతః - పరదారోపసేవా - చ - శారీరం - త్రివిధం - స్మృతం.

ప్ర॥ అదత్తానాం=దత్తము చేయఁబడని, ఉపాదానం=ధనగ్రహణము; (అన్యాయముగా పరధనమును గ్రహించుట). అవిధానతః=అవిహితమయిన, హింసాచైవ=హింసయును; పరదారోపసేవాచ=పరునిభార్యతో గమనమును; శారీరం=శరీరసంబంధమగు, త్రివిధం=మూఁడువిధములయిన అశుభకర్మములని, స్మృతం=స్మృతికర్తలచేఁ జెప్పఁబడుచున్నది.

దం॥ అదత్తధనగ్రహణము, అవిహితహింస, పరస్త్రీగమనము, ఈ మూఁడును శారీరక అశుభకర్మములని స్మృతికర్తలచేఁ జెప్పఁబడుచున్నది.

తా॥ శారీరకములయిన కుకర్మములు అంతటను అధికములయిన అనిష్టములను కలిగించుచున్నవి. మానసికకుకర్మదానిని చేయు కర్తకు మాత్రమే బంధమునకు బీజమగుచున్నది. శారీరకమన్ననో అన్యోన్యమునకును మహత్తైన అపకారముఁ బుట్టించుచున్నది.

మూ॥ త్రిదణ్డమేతన్నిక్షిప్య సర్వభూతేషుమానవః । కామక్రో
ధౌతుసంయమ్య తతస్సిద్ధింనియచ్ఛతి. ॥౧౨౮॥

ప॥ త్రిదణ్డం - ఏతత్ - నిక్షిప్య - సర్వభూతేషు - మానవః - కామక్రోధౌ - తు - సంయమ్య - తతః - సిద్ధిం - నియచ్ఛతి.

ప్ర॥ మానవః=మనుష్యుఁడు, సర్వభూతేషు=అన్నిభూతములయందును, ఏతత్ త్రిదండం=ఈమనోవాక్కాయములయొక్క నియమమును, నిక్షిప్య=చేసి, కామక్రోధౌతు=కామక్రోధములను, సంయమ్య=జయించి, తతః=పిమ్మట, సిద్ధిం=మోక్షప్రాప్తిలక్షణమును, నియచ్ఛతి=పొందుచున్నాఁడు.

దం॥ సర్వభూతముల హితార్థము మనుష్యుఁడు ఈమనోవాక్కాయములుమూఁటియొక్క నియమనము చేసి కామక్రోధములను జయించి సిద్ధిని పొందుచున్నాఁడు.

తా॥ మనస్సునందు పాపతలంపుపుట్టకుండ మనస్సును అణఁచి ఉంచవలయును. ఏచింతచేతను, ఏకల్పనచేతను, ఏకామనచేతను, మనఃకాలుష్యము పుట్టునో, అదిపుట్టుటయందే ఈశ్వరచింతనము, సాధుసంగమము, మొదలైనయుపాయములను అతిప్రయత్నముచేత నవలంబించి, దానిని పెఱికివేయవలయును. వాగ్దోషముకలుగకుండ వాక్కును అణఁచిమాట్లాడుటయందు అభ్యాసముచేయవలయును. హస్తాదిఅంగములకొఱకును మనస్సుసంబంధమైన సాధుభావమును ఇయ్యవలయును.

మూ॥ కృత్వాపాపంహిసన్తప్య తస్మాత్ పాపాత్ ప్రముచ్యతే ।
నైవంకుర్యాంపునరితి నివృత్త్యాపూయతేతుసః. ॥౧౨౯॥

ప॥ కృత్వా - పాపం - హి - సన్తప్య - తస్మాత్ - పాపాత్ - ప్రముచ్యతే - న - ఏవం - కుర్యాత్ - పునః - ఇతి - నివృత్త్యా - పూయతే - తు - సః.

ప్ర॥ పాపంహి=పాపమును, కృత్వా=చేసి, సన్తప్య=దుఃఖించి, తస్మాత్=ఆ, పాపాత్=పాపమునుండి, ప్రముచ్యతే=నివర్తియగుచున్నాడు. సః=వాఁడు, ఏవం=ఈప్రకారము, (అహం=నేను), పునః కుర్యామితి=మరలచేయనని, నివృత్త్యాతు=నివృత్తియగుటచేతను, పూయతే=పవిత్రుఁడగుచున్నాడు.

సం॥ పాపమునుచేసి పశ్చాత్తాపము పొందుటచేత పాపమునుండి విడఁబడెదరు. ఇట్లు ఇఁక చేయనని నివర్తియగుటచేత వారు పవిత్రులయ్యెదరు.

తా॥ మనుష్యుడు పాపమునందు క్రమముగా మునిగినవాఁడై నాశమునుపొందఁగూడదని కరుణామయుఁడైన పరమేశ్వరుఁడు పాపముతోఁగూడ బంధనమును గూర్చెను. ఏప్రకారము శరీరమునందు రోగముపుట్టినయెడల శారీరక బంధము కలుగుచున్నయదో ఆప్రకారముగానే ఆత్మయందు పాపముపుట్టుటతోడనే ఆత్మయొక్క ఆనందము, శాంతి, తిరోహితమగు (కప్పఁబడినదగు)చున్నది. మఱియు అలసటయు, శాంత్యభావమును, ఆత్మనుగూర్చి క్షతవిక్షతమును (మిక్కిలి నాశమును) చేయుచున్నది. ఇదియే పాపానుష్ఠానమునకు దండన. మనుష్యుఁడీవిధమయిన యాంతరిక దండనను అనుభవించి,

దాని ననుసరించి, దుఃఖమును పొందుచున్నాడు. పాపమువలన విడఁబడినవాఁడై పుణ్యమార్గమునందు ప్రవర్తించుట కుత్సాహముఁగలవాఁడగుచున్నాడు. పాపకారియైన జనుడు ఏప్రకార మాత్మయొక్క వికృతావస్థను తెలిసికొనునో ఆప్రకారమే యీశ్వరుడును చైతన్య జననము నిమిత్తము దండనను ఒసఁగుచున్నాడు. శిక్షయొక్క బలముచేత చైతన్యము పుట్టుచుండగా అనుశోచన (అనుసరించి దుఃఖించుట) పొందఁబడుచున్నది. ఆప్రకారము పశ్చాత్తప్తుఁడాయెనేని వానివిషయమై శిక్షాదానముయొక్క యుద్దేశ్యముసిద్ధించినదిగాఁ జూచుచున్న పరమేశ్వరుడు వాని పూర్వాపరాధమును క్షమించుచున్నాడు. అప్పుడు మనుష్యుడు తిరుగా పాపముచేయక పోయెనేని సత్పథము నవలంబించును. ఆసమయమున తిరుగా ఆత్మయందు పవిత్రతయు, శాంతియు, వర్ధించును. అను శోచనవలన, పాపమువలన, నివృత్తియగుట, పుణ్యమార్గమునందు చరించుట, ఈరెండును ప్రాయశ్చిత్తాంగ రూపమైనవి. అనుశోచన ఈశ్వర నియమము ననుసరించి పొందఁబడుచున్నయది. రెండవఅంగమైన పుణ్యమార్గమునందు చరించుట మనుష్యుని యత్నముచేత సంపాదింపఁదగినదగుచున్నది. ఎల్లప్పుడును తన్నుతాను పరీక్షించుకొనవలయును. పాపమునుండి నివృత్తుడు కావలయును. మఱియును పాపమనస్సును కలవాడు, ఆత్మకు ఏయనిష్టము పుట్టుచున్నదో దానిని, పుణ్యకర్మానుష్ఠానము చేత పోఁగొట్టుకొనవలయును.

షోడశోధ్యాయము.

మూ॥ అధార్మికోనరోయోహి యస్యచాప్యనృతంధనం ।హిం
సారతశ్చయోనిత్యం నేహాసౌసుఖమేధతే. ॥౧౩౦॥

ప॥ అధార్మికః - నరః - యః - హి - యస్య - చ - అపి - అనృతం - ధనం - హింసారతః - చ - యః - నిత్యం - న - ఇహ - అసౌ - సుఖం - ఏధతే.

ప్ర॥ యోహినరః=ఏనరుడు, అధార్మికః=అధార్మికుడో, యస్యాపి చ=ఎవనికి, అనృతంధనం=మిథ్యధనమో, యశ్చ=ఎవ్వడు, నిత్యం=సర్వ

దా, హింసారతః = పరులహింసను కోరెడివాఁడో, అసౌ=వీఁడు, ఇహ= ఐహికమునందు, సుఖం=సుఖమును, నైధతే=పొందఁడు.

దం॥ ఎవ్వఁడు ధార్మికుఁడు కాఁడో, ఎవ్వనికి మిథ్యధనమో, ఎవ్వఁడు సదాపరులను హింసచేయఁగోరుచున్నాఁడో, ఇట్టివాఁడు, ఐహికమునందును సుఖముపొందఁడు.

తా॥ అధర్మముచేత ఇహలోకసంబంధమయిన సుఖస్వచ్ఛందతను పొందుటకొఱకు కోరఁగూడదు. అధర్మమును చేయుచు నీలోకమున నెవఁడును బహుకాలము సుఖవంతుఁడు కాఁడు. ఈలోకమున్ను ఈశ్వరునియొక్క రాజ్యము. ఆయీశ్వరునియొక్క న్యాయమును, దండనయును, ఈలోకమందును ఉంచున్నవి.

మూ॥ నసీదన్నపిధర్మేణ మనోధర్మేనివేశయేత్। అధార్మికాణాం
పాపానా మాశుపశ్యన్విపర్యయం. ॥౧౩౧॥

ప॥ న - సీదన్ - అపి - ధర్మేణ - మనః - అధర్మే - నివేశయేత్ - అధార్మికాణాం - పాపానాం - ఆశు - పశ్యన్ - విపర్యయం.

ప్ర॥ ధర్మేణ=ధర్మముచేత, సీదన్నపి=అవసన్నుఁడయ్యును, (దుఃఖించినవాఁడయ్యును), అధార్మికాణాం=ధార్మికులుగాని, పాపానాం=పాపులయొక్క, ఆశువిపర్యయం=శీఘ్రమయినవి పర్యయమును, పశ్యన్= చూచుచు, మనః=మనస్సును, అధర్మే=అధర్మమునందు, ననివేశయేత్=ప్రవేశింపచేయవద్దు.

దం॥ ధర్మమార్గమున కవసన్నుఁడై యుండియు ధార్మికులుగాని పాపులయొక్క శీఘ్రమైనవ్యత్యాసమును చూచి అధర్మమునందు మనసును ప్రవేశింపఁ జేయవద్దు.

తా॥ ధర్మమార్గమునం దున్నయెడల అతికష్టముచేత కాలయాపన మగుచున్నయది. శరీరమును మనస్సును దుఃఖమును పొందుచున్నయది. మఱియును పాపకారియగు జనుఁడు శీఘ్రముగా సుఖసంపత్తులచేత బలిసినవాఁడగుచున్నాఁడు. దీనినిచూచి యెప్పుడును ధర్మము నిష్ఫలమైనదానినిగా వివేచించకూడదు. అధర్మాచరణమునందు ప్రవర్తించినవాఁడు కాఁగూడదు.

ధార్మికునకు దీనావస్థాంతరమున అమృతఫలమును; పాపకారికి సుఖసంపత్తు బలుపుయొక్క ఆవస్థాంతరమున సాంఘాతికమైన అగ్నియును; కప్పఁబడినదగుచున్నది. కాలము సంప్రాప్తమైనప్పుడు ధర్మపరాయణుఁడు ఆనందోదకమునం దభిషిక్తుఁడు కాఁగలఁడు. పాపాత్ముఁడు హాహా రవమును చేయఁగలఁడు. గనుక ప్రాణాంతమువరకును ప్రతిజ్ఞను చేసికొని ధర్మమార్గమునందు దండాయమానుఁడై యుండవలయును. ఒకఅడుగైనను అధర్మమార్గమునందు పోవువాఁడు కాఁగూడదు.

మూ॥ అధర్మేణైధతేతావ త్తతోభద్రాణిపశ్యతి। తతఃసపత్నా
న్జయతి సమూలస్తువినశ్యతి. ॥౧౩౨॥

ప॥ అధర్మేణ - ఏధతే - తావత్ - తతః - భద్రాణి - పశ్యతి - తతః - సపత్నాన్ - జయతి - సమూలః - తు - వినశ్యతి.

ప్ర॥ అధర్మేణ=అధర్మముచేత (పరద్రోహములచేతను), తావత్= అప్పుడు, (గ్రామధనాదికముతో) ఏధతే=వర్ధిల్లుచున్నాఁడు. తతః=ఆధనాదికముచేతనే, భద్రాణి=క్షేమకరములయిన వాటిని (అనేకములయిన భృత్యగవాశ్వాదులను), పశ్యతి=పొందుచున్నాఁడు. తతః=పిదప, సపత్నాన్= శత్రువులను, జయతి = జయించుచున్నాఁడు. (పశ్చాత్ = అనంతరమందు, కొంతకాలమునకు అధర్మపరిపాకవశమువలన), సమూలః=వేఱుఅయిన ధనాదికములతోఁగూడినవాఁడై, వినశ్యతి=నాశమగుచున్నాఁడు.

దం॥ అధర్మముచేత ఒక్కని సంపద వృద్ధిపొందుచున్నది. ఆధనాదికములచేత క్షేమకరములయిన భృత్యగవాశ్వాదులను పొందుచున్నాఁడు. పిమ్మట శత్రువులను జయించుచున్నాఁడు. తుదకు వేఱుతో నాశనమగుచున్నాఁడు.

తా॥ పాపాత్మునిచేత అవశ్యముగా ఒకానొకదినమున పాపఫలము అనుభవింపఁబడినదగును. పాపముచేత నెంత ఔన్నత్యము మానవులచేతఁ బొందఁబడునో అంతకు తగినదుర్గతియు అనుభవింపఁబడును. వారు ఎంత ఉచ్చమునకు లేచుచున్నారో అంతకుతగిన దెబ్బను పొందుచున్నారు. ఏప్రకారము స్థానవిశేష సంబంధముఁగలవాయువు ఎప్పుడు సూర్యతాపముచేతఁ దపింపఁబడినదై ఊర్ధ్వముగాఁ జలించుచున్నదో అప్పుడు నాలుగుదిక్కుల

యుండియుండెడి వాయువులును చలించినవై యాస్థానమును నిండించుటకు వచ్చుచున్నవి. ఆప్రకారముగానే ఈయీశ్వర ధర్మరాజ్యము శృంఖలాబద్ధమైయున్నది. ఏదేని చేతనైనను, ఏప్రదేశమందైనను, కొంచెమైనను, ఎవనియందైనను, అతిక్రమము చేయఁబడినయెడల, నాలుగు దిక్కులును కదలింపఁబడినవై దానినే తిరుగా చేయుటకు ప్రవర్తించుచున్నవి. గనుక పాపాత్ముఁడు పాపమునుచేయుచు బహుకాలము జయమునుపొందుటకొఱకు సమర్థుడుకాఁడు. అంతటను అతనికి ఎంత సంపదవృద్ధిఁబొందునో అదిఅంతయు ఒకసమయమునందే సమూలముతో నాశనమును పొందుచున్నయది. మఱియు నాయైశ్వర్యమే కాలసర్పమై వానిని కఱచుచున్నయది. గనుక ఎప్పుడును సాంసారిక సుఖలోభమువలన పాపమార్గము నాశ్రయించఁగూడదు. పరిపూర్ణుడును, న్యాయస్వరూపుడునగు ఈశ్వరుని అతిశయునిగనెంచి వానిచేతఁ బ్రతిష్ఠితమైన ధర్మమును ప్రతిపాలించవలయును.

మూ॥ ధర్మంశనైస్సఞ్చినుయాత్ వల్మీకమివపుత్తికాః । పర
లోకసహాయార్థం సర్వభూతాన్యపీడయన్. ॥౧౩౩॥

ప॥ ధర్మం-శనైః - సఞ్చినుయాత్ - వల్మీకం - ఇవ - పుత్తికాః - పరలోకసహాయార్థం - సర్వభూతాని - అపీడయన్.

ప్ర॥ పుత్తికాః=చెదుళ్లు, వల్మీకమివ = పుట్టనువలెనే, ధర్మం=ధర్మమును, శనైః=మెల్లగా, సర్వభూతాని=సమస్తభూతములనున్న, పరలోకసహాయార్థం = పరలోకసహాయార్థము, అపీడయన్ =పీడించక, సంచినుయాత్ =సంపాదించవలయును.

దం॥ ఏప్రాణినిన్ని పీడించక పరలోకసహాయార్థమై పుణ్యమును చెదుళ్లు పుట్టను కలుగఁజేసెడులాగున మెల్లగా సంపాదింపవలయును.

తా॥ చెదుళ్ల సమూహమువలెనే క్రమక్రమముగా ధర్మమును గూర్పవలయును. చెదుళ్లు అల్పప్రాణులయినను మెల్లమెల్లగా నెంతో ఆశ్చర్యకరమయిన వల్మీకమును ఎట్లునిర్మించుచున్నవో ఆప్రకారముగానే కొద్దికొద్దిగా ధర్మమునుచేసి పుణ్యమునార్జించి పరలోకసంబళమును చేర్చిపెట్టఁగొనవలయును.

మూ॥ నాముత్రహిసహాయార్థం పితామాతాచతిష్ఠతః ।నపుత్ర
దారంనజ్ఞాతి ధర్మస్తిష్ఠతి కేవలః. ॥౧౩౪॥

ప॥ న - అముత్ర - హి - సహాయార్థం - పితా - మాతా - చ - తిష్ఠతః - న - పుత్రదారం - న - జ్ఞాతిః - ధర్మః - తిష్ఠతి- కేవలః.

ప్ర॥ హి=ఏకారణమువలన, అముత్ర=పరలోకమునందు, సహాయార్థం=సహాయకార్యసిద్ధికొఱకు, పితామాతాచ=తల్లిదండ్రులు, నతిష్ఠతః=ఉండరో, (తథా=ఆప్రకారముగానే,)నపుత్రదారం = దారపుత్రులులేరు. నజ్ఞాతిః=జ్ఞాతులులేరు. కేవలధర్మః=ధర్మమొక్కటియే,తిష్ఠతి=ఉంచున్నది.

దం॥ పరలోకమునందు సహాయార్థమై తల్లిదండ్రులుండరు. దారపుత్రాదులులేరు. జ్ఞాతులులేరు. ధర్మమొక్కటియే ఉంచున్నది. గనుక ఆ ధర్మమును వృద్ధిఁబొందించుటయందు గొప్పయత్నము చేయవలయును.

తా॥ ఎప్పుడు మృత్యువుపొంది ఆత్మను శరీరమునుండి వేఱుచేయునో అప్పుడు వేఱగు ఏబంధువుడును ఏసహాయమునుగాని చేయుటకు సమర్థుడుకాఁడు. అప్పుడు ధర్మమే సాంత్వనము (ఓదార్పు) వలన ఆరామమార్గమును చూపించుచున్నది. గనుక తండ్రిమొదలగు సమస్తమైనతనజనులకంటెను ధర్మమే అధికమయినదని తెలిసికొనవలయును.

మూ॥ ఏకఃప్రజాయతేజన్తు రేకఏవప్రలీయతే । ఏకోనుభుఙ్క్తే
సుకృత మేకఏవతుదుష్కృతమ్. ॥౧౩౫॥

ప॥ ఏకః - ప్రజాయతే - జన్తుః - ఏకః - ఏవ - ప్రలీయతే-ఏకః - అనుభుఙ్క్తే - సుకృతం - ఏకః - ఏవ - తు - దుష్కృతమ్.

ప్ర॥ అపిచ=మఱియును, జన్తుః=జీవుడు, ఏకఏవ=ఒక్కఁడే, ప్రజాయతే=పుట్టుచున్నాఁడు. (నబాన్ధవైస్సహ =బంధువులతోఁగూడ పుట్టుటలేదు). ఏకఏవతు=ఒక్కఁడయ్యే, ప్రలీయతే = మృతిఁబొందుచున్నాఁడు. ఏకః=ఒక్కఁడే, సుకృతం = పుణ్యఫలమును, అనుభుఙ్క్తే=అనుభవించుచున్నాఁడు. నకేనాపిసహ = ఎవనితోకూడను చేర అనుభవించుటలేదు. ఏకఏవతు =ఒక్కఁడే, దుష్కృతం=పాపమును, భుఙ్క్తే = అనుభవించుచున్నాఁడు.

దం॥ జీవుడు ఒక్కడయ్యే పుట్టుచున్నాడు. జీవుడు ఒక్కడయ్యే మృతిపొందుచున్నాడు. జీవుడు పాపపుణ్యముల ఫలములను ఒక్కడయ్యే యనుభవించుచున్నాడు. అందువలన ధర్మజ్ఞునిచేత ఏహేతువునుబట్టియైనను ధర్మము విడువఁదగినది కాదు.

తా॥ ఏ ప్రతిబంధకమువలననున్ను ధర్మమును విడువఁగూడదు. ఏ కారణమువలననున్ను పాపమును చేయఁగూడదు. సర్వమును పరిత్యజించి ధర్మము రక్షింపఁబడినదాయెనేని అప్పుడది శ్రేయస్కరమగును. ఏ కారణమువలన ధర్మహీనుడు మృతుడగుచుండగా ఏనరకబంధము అనుభవింపఁబడినదగునో దానినుండి ఉద్ధరించుటకు ఎప్పుడును ఉండడు. మఱియును దానిని కూడియుండి అనుభవించువాడు నెవడునుండడు. పాపపుణ్యముల ఫలములను మనుష్యుడేకాకియయ్యే యనుభవించుచున్నాడు.

మూ॥ మృతంశరీరముత్సృజ్య కాష్ఠలోష్ఠసమంక్షితౌ । విముఖాబాన్ధవాయాన్తి ధర్మస్తమనుగచ్ఛతి. ॥౧౩౮॥

ప॥ మృతం - శరీరం - ఉత్సృజ్య - కాష్ఠలోష్ఠసమం - క్షితౌ - విముఖాః - బాన్ధవాః - యాంతి - ధర్మః - తం - అనుగచ్ఛతి.

ప్ర॥ మృతం=ప్రాణాది రహితమైన, శరీరం = దేహమును, క్షితౌ= భూమియందు, కాష్ఠలోష్ఠసమం = కాష్ఠలోష్ఠ సమానముగా, ఉత్సృజ్య= వదలి. విముఖాః = పరాఙ్ముఖులై, బాంధవాః = బంధువులు, యాన్తి = గృహమును గూర్చిపోవుచున్నారు. ధర్మః = ధర్మము, తం = వానిని (మృతిపొందిన ధార్మికుని), అనుగచ్ఛతి = వెంబడించుచున్నది.

దం॥ ప్రాణాది రహితమైన శరీరమును కాష్ఠలోష్ఠములకు సమానముగా భూమియందువదలి బంధువులు పరాఙ్ముఖులై పొయ్యెదరు. ధర్మము ధార్మికులవెంబడే పోవుచున్నయది.

తా॥ ధర్మముతో సదృశుడైన బంధువు అన్యుడెవడునులేడు. మరణానంతరము బంధువులందఱును మృతశరీరమును శ్మశానమున పరిత్యజించి మరలిపోవుచున్నారు. ఆత్మ ఏకాకియై లోకాంతరమునుగూర్చి జీవించునదిగాను సంచితధర్మబలముచేత సద్గతిని పొందుచున్నది. ఇటువంటి బంధువును విడువఁగూడదు.

మూ॥ తస్మాద్ధర్మంసహాయార్థం నిత్యంసఞ్చినుయాచ్ఛనైః । ధర్మేణహిసహాయేన తమస్తరతిదుస్తరమ్. ॥౧౩౯॥

ప॥ తస్మాత్ - ధర్మం - సహాయార్థం - నిత్యం - సఞ్చినుయాత్ శనైః-ధర్మేణ - హి-సహాయేన - తమః - తరతి - దుస్తరమ్.

ప్ర॥ తస్మాత్ = అందువలన, సహాయార్థం=ఆత్మకు సహాయముకొఱకు, నిత్యం = ప్రతిదినమున్ను, ధర్మం = ధర్మము, శనైః = మెల్లగా, సఞ్చినుయాత్=సంపాదించవలెను. ధర్మేణహిసహాయేన = ధర్మసహాయముచేతనే, దుస్తరంతమః=దాటుటకు శక్యముగాని సంసారరూపమైన అజ్ఞానమును, తరతి=(జీవుడు) గడుచుచున్నాడు.

దం॥ గనుక ఆత్మకుసహాయమునకై దినదినము క్రమక్రమముగా ధర్మము సంపాదింపవలయును. ధర్మసహాయముచేతనే, దుస్తరమైన సంసారాంధకారమును జీవుడు గడుచుచున్నాడు. అతిక్రమించి దానినుండి అభయమును, అమృతమును, అశోకమును, అనంతమును, నిత్యశుద్ధబుద్ధముక్తస్వరూపమును, పరమానందమునైన పరబ్రహ్మమును పొందుచున్నాడు.

తా॥ ఈలోకమునందు ధర్మములేకుండ ఎవడు సుఖవంతుడగుటకు సమర్థుడగుచున్నాడు ? పరలోకమునందును జీవుడు ధర్మములేకుండ ఎట్లు ఓదార్పును పొందువాడగుచున్నాడు ? ధర్మములేకుండ మనుష్యులకు మనుష్యత్వమెట్లు సంపాదింపఁబడినదగును ? ఎట్లుగా దేవతలకు దేవత్వము రక్షింపఁబడినదగును ? గనుక ధర్మమే ధార్మికులకుబలము. ధర్మమే పురుషులకు పౌరుషము. ధర్మమే స్త్రీలకు అలంకారము. ధర్మమే ప్రకృత శుభలాభమునకుపాయము. ధర్మమే ఆత్మప్రసాదములకుస్థానము. ధర్మమే బ్రహ్మానందలాభమునకు హేతువు. మనుష్యుడు ఒక్కడైన ధర్మముయొక్క సహాయముచేతనే అంధకార సముదాయము నతిక్రమించినవాడై శుద్ధబుద్ధ ముక్తస్వభావుడును పరమానంద స్వరూపుడునగు పరబ్రహ్మముయొక్క సామీప్యమును పొందుచుచున్నాడు.

మూ॥ ఏషఆదేశ ఏషఉపదేశ ఏతదనుశాసనం । ఏవముపాసిత
వ్య మేవము పాసితవ్యమ్. ॥౧౩౮॥

ప॥ ఏషః - ఆదేశః - ఏషః - ఉపదేశః - ఏతత్ - అనుశాసనమ్- ఏవం - ఉపాసితవ్యం - ఏవం - ఉపాసితవ్యమ్.

ప్ర॥ ఏషఆదేశః=ఇదియేకర్తవ్య విధి. ఏషః ఉపదేశః=ఇదేమనుష్యులకొఱకు ఉపదేశము, ఏతత్ అనుశాసనమ్=ఇదియేమనుష్యులకొఱకు ప్రమాణవచనము. ఏవముపాసితవ్యం=ఈ చెప్పినప్రకారమనుష్ఠింపవలయును. ఏవముపాసితవ్యం=ఈ చెప్పినప్రకారమనుష్ఠింపవలయును. (పునర్వచనంసమాప్త్యర్థమ్=తిరుగాతిరుగాఁజెప్పుట గ్రంథసమాప్తికొఱకు అని తెలిసికొనవలయును.)

దం॥ ఇదియేవిధి. ఇదియేఉపదేశము. ఇదియేప్రమాణవచనము. ఇట్లు అనుష్ఠించవలయును. ఇట్లు అనుష్ఠించవలయును.

తా॥ పరమేశ్వరుని, మనస్సుతో ప్రేమింపవలయును. మఱియును సంసారమునందున్నవాఁడై ఆపరమేశ్వరునకు ప్రియమును సాధించవలయును. ఇదియే (ప్రియసాధనమే) అతనికి అర్చన (పూజ). ఇది యే మనుష్యులు కృతార్థులగుటకుపాయము. దీనిచేతనే పరలోకమంగళమును ఇహలోకమంగళమును పొందుచున్నాఁడు. ఇదియే బ్రాహ్మధర్మానుజ్ఞ. ఇదియే బ్రాహ్మధర్మముయొక్క శిక్షణము. ఇదియే బ్రాహ్మధర్మ ప్రమాణము. ఆపరమేశ్వరుని యందు ప్రియమునుంచుటయును, అతనికి ప్రియమయినకార్యములను సాధించుటయును, వినాగా, జీవునికి గత్యంతరములేదు.

ఓమ్ శాంతిః శాంతిః శాంతిః । హరిః ఓమ్.

ద్వితీయఖణ్డము సంపూర్ణము.

సమాప్తశ్చాయం బ్రాహ్మధర్మః.

బ్రా హ్మ ధ ర్మ ము

సమాప్తము.

భారతవర్ష బ్రాహ్మసమాజానాం ప్రధానాచార్యైర్మహర్షి దేవేన్ద్రనాథశర్మభిస్సర్వేషామ్పరమార్థ తత్త్వజ్ఞానోదయేన సర్వేశ్వర ప్రత్యక్షదర్శనప్రాప్తి సంఘటనాయ సమ్యగ్విరచిత శ్రుతి స్మృతి సంగ్రహ సారభూతే బ్రాహ్మధర్మ గ్రన్థే ద్వితీయ ఖణ్డోఽయం సమాప్తః.

భారతవర్ష బ్రాహ్మసమాజములకు
ప్రధానాచార్యులవారలగు
మహర్షి దేవేంద్రనాథ ఠాకురుగారిచేత,
సర్వేశ్వరునియొక్క ప్రత్యక్ష దర్శనప్రాప్తి సంఘటిల్లుటకొఱకు,
రచియింపఁబడిన
శ్రుతిస్మృతి సంగ్రహ సారమైన బ్రాహ్మధర్మ గ్రంథమునందు
ద్వితీయఖండము సమాప్తము.
శ్రీమాన్ - చెంబేటి శ్రీధరులు నాయఁడుగారిచేత
వ్రాయఁబడిన ఇందలి పదవిభాగ, ప్రతిపదార్థ, దండాన్వయములు,
శ్రీ మన్నవ - బుచ్చయ్య పంతులు గారి చేత
మూలగ్రంథమునకు సరిగా సరిచూచి సవరింపఁబడి,
తాత్పర్యమును తెలిఁగింపఁబడి,
ప్రచురింపఁబడెను.

ప్రాతః స్మర్తవ్యమ్.

ప్రాతఃకాలమున స్మరింపఁదగినది.

శ్లో॥ లోకేశ చైతన్యమయాధిదేవ మాఙ్గల్య విష్ణో భవదాజ్ఞయైవ । హితాయ లోకస్య తవప్రియార్థం సంసారయాత్రామనువర్తయిష్యే.

ప॥ లోకేశ - చైతన్యమయ - అధిదేవ - మాఙ్గల్య - విష్ణో - భవదాజ్ఞయా - ఏవ - హితాయ - లోకస్య - తవ - ప్రియార్థం - సంసారయాత్రాం - అనువర్తయిష్యే.

ప్ర॥ లోకేశ = లోకములకు నియామకుఁడవగు ఓపరమేశ్వరుఁడా! చైతన్యమయ = జ్ఞానస్వరూపుఁడవగు ఓసర్వేశ్వరుఁడా! అధిదేవ = సర్వమును పొంది ప్రకాశించువాఁడవగు ఓజగదీశ్వరుఁడా! మాఙ్గల్య = మంగళభావముఁగల ఓస్వామీ! విష్ణో = వ్యాపకుఁడవగు ఓస్వామీ! భవదాజ్ఞయైవ = నీశాసనముచేతనే, లోకస్య = ప్రపంచముయొక్క, హితాయ = హితముకొఱకు, తవ = నీయొక్క, ప్రియార్థం = ప్రియముకొఱకు, సంసారయాత్రాం = సంసారముయొక్క గమనమును, అనువర్తయిష్యే = అనుసరించి ప్రవర్తించుచున్నాను.

దం॥ లోకములకు నియామకుఁడవగు ఓపరమేశ్వరుఁడా! జ్ఞానస్వరూపుఁడవగు ఓసర్వేశ్వరుఁడా! సర్వమునుపొంది ప్రకాశించువాఁడవగు ఓజగదీశ్వరుఁడా! మంగళభావముగల ఓస్వామీ! వ్యాపకుఁడవగు ఓపరమేశా! నీయాజ్ఞచేతనే ప్రపంచ హితముకొఱకును, నీప్రియముకొఱకును, జనన మరణ రూపమైన దేహయాత్రను అనుసరించుచున్నాను.

తా॥ ఓపరమేశ్వరుఁడా! నీయాజ్ఞచేతనే నేను ఈలోకహితముకొఱకు, నీ ఇష్టముకొఱకు, ఈ జనన మరణ రూపమైన దేహమును సంసారమును అనుసరించుచున్నాను.

బ్రాహ్మమతాంతర్గత సార సూచి.

బ్రాహ్మమతమునందలి సారమును తెలియఁజేయునది.

శ్లో॥ సువిశాలమిదంవిశ్వం పవిత్రంబ్రహ్మమన్దిరం,
చేతస్సునిర్మలంతీర్థం సత్యంశాస్త్రమనశ్వరం,
విశ్వాసోధర్మమూలం హి ప్రీతిఃపరమసాధనం,
స్వార్థనాశస్తువైరాగ్యం బ్రాహ్మైరేవంప్రకీర్త్యతే.

ప॥ సువిశాలం - ఇదం - విశ్వం - పవిత్రం - బ్రహ్మమన్దిరం - చేతః - సునిర్మలం - తీర్థం - సత్యం - శాస్త్రం - అనశ్వరం - విశ్వాసః - ధర్మమూలం - హి - ప్రీతిః - పరమసాధనం - స్వార్థనాశః - తు - వైరాగ్యం - బ్రాహ్మైః - ఏవం - ప్రకీర్త్యతే.

ప్ర॥ సువిశాలం = మిక్కిలి విశాలమైన, ఇదం = ఈ, విశ్వం = ప్రపంచము, పవిత్రం = పరిశుద్ధమైన, బ్రహ్మమన్దిరం = బ్రహ్మముయొక్క గుడి. చేతః = చిత్తము, సునిర్మలం = మిక్కిలి స్వచ్ఛమైన, తీర్థం = ఉదకము. సత్యం = నిజము, అనశ్వరం = నశించని, శాస్త్రం = శాస్త్రము. విశ్వాసః = నమ్మకము, ధర్మమూలంహి = ధర్మమునకు కారణము. ప్రీతిః = ప్రేమ, పరమసాధనం = శ్రేష్ఠమైన ఉపకరణము. స్వార్థనాశస్తు = తనసంబంధమైనదనెడి అర్థముయొక్క నాశమే, వైరాగ్యం = విరాగత. బ్రాహ్మైః = బ్రహ్మసంబంధులగు వారిచేత, ఏవం = ఈప్రకారము, ప్రకీర్త్యతే = చెప్పఁబడుచున్నది.

దం॥ మిక్కిలి విశాలమైన ఈప్రపంచము బ్రహ్మయొక్క పరిశుద్ధమైన ఆలయము. చిత్తము మిక్కిలి స్వచ్ఛమైన ఉదకము. సత్యము నశించని శాస్త్రము. నమ్మకము ధర్మమునకు కారణము. ప్రేమ శ్రేష్ఠమైన ఉపకరణము. తన సంబంధమైనదనెడి అభిప్రాయముయొక్క నాశమే వైరాగ్యము. ఈప్రకారముగా బ్రహ్మసంబంధులగు వారిచేత చెప్పఁబడుచున్నది.

మూలవాక్యవివరణముల పట్టీ.

బ్రాహ్మధర్మము.

లేక

శ్రుతిస్మృతి సంగ్రహసారము.

ప్రథమ ఖణ్డము.

ప్రథమోధ్యాయము.

౧. ఛాన్దోగ్యము. ౨-వ ప్రపాఠకము. ౨౪-వ ఖండము ౧-వ వాక్యము.
౨. తైత్తిరీయము. భృగువల్లి. ౧-వ అనువాకము.
౩. డిటో డిటో ౬-వ అనువాకము.
౪. డిటో ఆనందవల్లి ౯-వ అనువాకము. ౧-వ వాక్యము.
౫. డిటో డిటో ౭-వ అనువాకము. ౧-వ వాక్యము.
౬. డిటో డిటో డిటో డిటో
౭. డిటో డిటో డిటో ౨-వది
౮. డిటో డిటో ౪-వది ౧-ది.
౯. బృహదారణ్యకము. ౬-వ అధ్యాయము. { ౩-వబ్రాహ్మణములో ౩౨-వ వాక్యము.

ద్వితీయోధ్యాయము.

౧౦. * ఛాన్దోగ్యము. ౬-వ ప్రపాఠకము. ౨ వ ఖణ్డము. ౧-వ వా.
* ఈనంబరు పూర్ణముగా దొరకలేదు.
౧౧. తైత్తిరీయము. ఆనందవల్లి ౬-వఅనువాకము. ౨-వవాక్యము.
౧౨. ముణ్డకోపనిషత్తు. ౨-వ ముణ్డకము. ౧-వ ఖణ్డము. ౩-వ వాక్యము.
౧౩. కఠము. ౬-వ వల్లి ౩-వ వాక్యము.

తృతీయోధ్యాయము.

౧౪. ముణ్డకోపనిషత్. ౧-వ ముండకము. ౨-వ ఖణ్డము. ౧౨-౧౩ వాక్యములు.
౧౫. డిటో డిటో ౧-వఖణ్డము ౫-వా.
౧౬. డిటో డిటో డిటో ౬-వవా.

౧౭. బృహదారణ్యకము. ౫-వ అధ్యాయము. ౮-వబ్రాహ్మణము. ౮-వవాక్యము.
౧౮. డిటో డిటో ౯-వ వాక్యము.
౧౯. డిటో డిటో డిటో
౨౦. డిటో డిటో డిటో
౨౧. డిటో డిటో డిటో
౨౨. డిటో డిటో ౧౦-వ వాక్యము
౨౩. డిటో డిటో డిటో
౨౪. డిటో డిటో ౧౧-వ వాక్యము
౨౫. తైత్తిరీయము. ఆనందవల్లి. ౮-వ అనువాకము. ౧-వ వాక్యము.
౨౬. కఠము. ౬-వ వల్లి. ౨-వ వాక్యము

చతుర్థోధ్యాయము.

౨౭. కేనము. ౧-వ ఖణ్డము. ౨-వ వాక్యము.
౨౮. డిటో డిటో ౩,౪- వాక్యములు.
౨౯. డిటో డిటో ౫-వ వాక్యము.
౩౦. డిటో డిటో ౬-వ వాక్యము.
౩౧. కేనము. ౨-వ ఖణ్డము. ౧-వ వాక్యము.
౩౨. డిటో డిటో ౨-వ వాక్యము.
౩౩. డిటో డిటో ౩-వ వాక్యము.
౩౪. డిటో డిటో ౫-వ వాక్యము.

పంచమోధ్యాయము.

౩౫. ఈశావాస్యము. ౧-వ వాక్యము.
౩౬. డిటో ౪-వ వాక్యము.
౩౭. డిటో ౫-వ వాక్యము.
౩౮. డిటో ౬-వ వాక్యము.
౩౯. డిటో ౮-వ వాక్యము.

షష్ఠోధ్యాయము.

౪౦ { తైత్తిరీయము. ఆనందవల్లి. ౧-వ అనువాకము.
డిటో భృగువల్లి ౨-వ అనువాకము.

౪౧. డిటో ఆనందవల్లి. ౧-వ అనువాకము. ౧-వ వాక్యము.

౪౨. ముణ్డకోపనిషత్. ౨-వ ముణ్డకము. ౨-వ ఖణ్డము. ౭-౮-వ వాక్యములు.

౪౩. డిటో డిటో డిటో ౧౦-వ వాక్యము.

౪౪. { కఠము. ౫-వ వల్లి. ౧౫-వ వాక్యము.
శ్వేతాశ్వతరము. ౬-వ అధ్యాయము. ౧౪-వ వాక్యము.
ముండకోపనిషత్. ౨ వ ముండకము ౨-వ ఖణ్డము. ౧౧-వ వా.

౪౫. డిటో ౩-వ ౧-వ ౪-వ వాక్యము.

౪౬. డిటో డిటో డిటో ౭-వ వాక్యము.

౪౭. డిటో ౩-వ ముండకము. ౧-వ ఖణ్డము. ౮-వ వాక్యము.

సప్తమోధ్యాయము.

౪౮. శ్వేతాశ్వతరము. ౬-వ అధ్యాయము. ౭-వ వాక్యము.

౪౯. డిటో డిటో ౮-వ వాక్యము.

౫౦. డిటో డిటో ౯-వ వాక్యము.

౫౧. డిటో ౪-వ డిటో ౧౭-వ వాక్యము.

౫౨. కఠము. ౨-వ వల్లి. ౧౨-వ వాక్యము.

౫౩. బృహదారణ్యకము. ౬-వ అధ్యాయము. ౪-వ బ్రాహ్మణము. ౧౮-వ వా.

౫౪. డిటో డిటో డిటో ౨౦-వ వా.

౫౫. డిటో డిటో డిటో ౧౬-వ వా.

౫౬. డిటో డిటో డిటో ౨౨-వ వా.

౫౭. డిటో డిటో డిటో ౨౨-వవా.

౫౮. ముండకోపనిషత్. ౨-వ ముండకము. ౨-వ ఖణ్డము. ౫-వ వాక్యము.

౫౯. కఠము. ౨-వ వల్లి. ౧౮-వ వాక్యము.

౬౦. ముండకోపనిషత్. ౨-వ ముండకము. ౨-వ ఖణ్డము. ౨-వ వాక్యము.

౬౧. డిటో డిటో డిటో ౪-వ వాక్యము.

౬౨. శ్వేతాశ్వతరము. ౨-వ అధ్యాయము. ౧౫-వ వాక్యము.

౬౩. డిటో డిటో డిటో ౮-వ వాక్యము.

అష్టమోధ్యాయము,

౬౪. { నారాయణము. ౧-వ అనువాకము. ౧౨-వ వాక్యము.
శ్వేతాశ్వతరము. ౩-వ అధ్యాయము. ౩-వ వాక్యము.

౬౫. డిటో డిటో ౧౬-వ వాక్యము.

౬౬. డిటో డిటో ౧౧-వ వాక్యము.

౬౭. డిటో డిటో ౧౯- వాక్యము.

౬౮. కఠము. ౫-వ వల్లి. ౮-వ వాక్యము.

౬౯ { డిటో ౨-వ వల్లి ౨౦-వ వా.
నారాయణము. ౧౦ వ అనువాకము. ౧-వ వాక్యము.
శ్వేతాశ్వతరము. ౩-వ అధ్యాయము. ౨౦-వ వాక్యము.

౭౦. కఠము. ౫-వ వల్లి. ౧౨-వ వాక్యము.

౭౧ { డిటో డిటో ౧౩-వ వాక్యము.
శ్వేతాశ్వతరము. ౬ వ అధ్యాయము. ౧౩-వ వాక్యము.

౭౨. కఠము. ౬-వ వల్లి. ౧౫-వ వాక్యము.

నవమోధ్యాయము.

౭౩. { ముండకోపనిషత్. ౩-వ ముండకము. ౧-వ ఖణ్డము. ౧-వ వాక్యము.
శ్వేతాశ్వతరము. ౪-వ అధ్యాయము. ౬-వ వాక్యము.

౭౪. { డిటో డిటో ౭-వ వాక్యము.
ముండకోపనిషత్. ౩-వ ముండకము. ౧-వ ఖణ్డము. ౨-వ వా.

౭౫. { డిటో డిటో డిటో ౩-వ వా.
కఠము. ౪-వ వల్లి. ౪-వ వాక్యము.

౭౬. * బృహదారణ్యకము ౬-వ అధ్యాయము. * ఇది సరిగా దొరకలేదు.

౭౭. మాండూక్యము. ౨-వ ఖణ్డము. ౧౪-వ వాక్యము.

౭౮. బృహదారణ్యకము. ౩-వ అధ్యాయము. ౪-వ బ్రాహ్మణము. ౮-వవా.

౭౯. డిటో డిటో డిటో డిటో

౮౦. డిటో డిటో డిటో డిటో

౮౧. డిటో ౬-వ అధ్యాయము. ౫-వ బ్రాహ్మణము. ౬-వ వా.

౮౨. డిటో ౪-వ ౫-వ ౧౫-వ వాక్య.

౮౩. డిటో డిటో డిటో డిటో

౮౪. * శ్వేతాశ్వేతరము. * ఇది వివరముగా దొరకలేదు.

౮౫. బృహదారణ్యకము. ౬-వ అధ్యాయము. ౪-వ బ్రాహ్మణము. ౧౪-వవా.

౮౬. శ్వేతాశ్వతరము. ౬-వ అధ్యాయము. ౧౮-వ వాక్య.

౮౭. శ్వేతాశ్వతరము. ౩-వ అధ్యాయము. ౭-వ వాక్యము.

౮౮. డిటో డిటో ౧౭-వ వాక్యము.

౮౯. డిటో డిటో ౧౨-వ వాక్యము.

దశమోధ్యాయము.

౯౦. తైత్తిరీయము. శిక్షావల్లి. ఈ వాక్యము బాగుగా దొరకలేదు.

౯౧. *ముండకోపనిషత్. ౨-వ ముండకము. ౨-వ ఖణ్డము. ౬-వ వాక్యము.

* ఈ సంఖ్యలో కొన్ని భాగములు దొరకలేదు.

౯౨. నారాయణము. ౨౭-వ అనువాకము.

౯౩. ఛాన్దోగ్యము. ౮-వ ప్రపాఠకము. ౧౫-వ ఖణ్డము. ౨-వ వాక్యము.

౯౪. ప్రశ్నోపనిషత్. ౬-వ ప్రశ్నము. ౬-వ వాక్యము.

౯౫. శ్వేతాశ్వతరము. ౨-వ అధ్యాయము. ౧౭-వ వాక్యము.

ఏకాదశోధ్యాయము.

౯౬. కఠము. ౩-వ వల్లి. ౧౫-వ వాక్యము.

౯౭. డిటో డిటో ౧౨-వ వాక్యము.

౯౮. { డిటో ౨-వ డిటో ౨౩-వ వాక్యము.
ముండకోపనిషత్. ౩-వ ముండకము. ౨-వ ఖణ్డము ౩-వ వాక్యము. }

౯౯. కఠము. ౩-వ వల్లి. ౧౪-వ వాక్యము.

౧౦౦. * బృహదారణ్యకము. * ఇదియు వివరముగా దొరకలేదు.

ద్వాదశోధ్యాయము.

౧౦౧. { ముండకోపనిషత్. ౧-వ ముండకము. ౧-వ ఖణ్డము. ౭-వ వా.
నారాయణము. ౧౦-వ అను వాకము. ౨౦-వ వాక్యము.
శ్వేతాశ్వతరము. ౩-వ అధ్యాయము. ౯-వ వాక్యము. }

౧౦౨. ప్రశ్నోపనిషత్. ౪-వ ప్రశ్నము. ౭-వ వాక్యము.

౧౦౩. శ్వేతాశ్వతరము. ౬-వ అధ్యాయము. ౧౧-వ వాక్యము.

౧౦౪. డిటో ౫-వ డిటో ౪-వ వాక్యము.

౧౦౫. { డిటో ౪-వ ౧౯-వ వాక్యము.
నారాయణము. ౧-వ అనువాకము. ౯-వ వాక్యము. }

౧౦౬. { నారాయణము. ౧-వ అనువాకము. ౧౦-వ వాక్యము.
కఠము. ౬-వ వల్లి. ౯-వ వాక్యము.
శ్వేతాశ్వతరము. ౪-వ అధ్యాయము. ౨౦-వ వాక్యము. }

౧౦౭. కఠము. ౨-వ వల్లి. ౭-వాక్యము.

౧౦౮. డిటో ౪-వ ,, ౨-వ వాక్యము.

౧౦౯. *బృహదారణ్యకము ౩-వ అధ్యాయము. ౩-వ బ్రాహ్మణము. ౨౮-వా.

* ఇది సమాప్తముగా దొరకలేదు.

త్రయోదశోధ్యాయము.

౧౧౦. ముండకోపనిషత్, ౩-వ ముండకము. ౧-ఖణ్డము. ౫,౬-వ వాక్య.

౧౧౧. డిటో ౨-వ ౧-వ ౨-వ వాక్య.

౧౧౨.*శ్వేతాశ్వతరము. ౪-వ అధ్యాయము. ౧౩-వ వాక్యము.

* ఇది చివరవఱకు వివరముగా దొరకలేదు.

౧౧౩. *బృహదారణ్యకము. * ఇది బాగుగ దొరకలేదు.

౧౧౪. బృహదారణ్యకము. ౬-వ అధ్యాయము. ౪-వ బ్రాహ్మణము. ౨౨-వవా.

౧౧౫. డిటో ౭-వ డిటో ౬-వ ౧-వ వా.

౧౧౬. కఠము. ౩-వ వల్లి. ౧-వ వాక్యము.

చతుర్దశోధ్యాయము.

౧౧౭. ఛాన్దోగ్యము. ౭-వ ప్రపాఠకము. ౨౩-వ ఖణ్డము. ౧-వ వాక్య.

౧౧౮. ఛాన్దోగ్యము. ౭-వ ప్రపాఠకము. ౨౪-వ ఖణ్డము. ౧-వ వాక్య.

౧౧౯. { ఛాన్దోగ్యము. ౭-వ ప్రపాఠకము. ౨౫-వ ఖణ్డము. ౧-వ వాక్య.
కఠము. ౪-వ వల్లి. ౫-వ వాక్యము. }

౧౨౦. శ్వేతాశ్వతరము. ౪-వ అధ్యాయము. ౧-వ వాక్యము.

౧౨౧. { డిటో ౬-వ ౬-వ వాక్యము.
డిటో ౪-వ ౧౬-వ వాక్యము. }

౧౨౨. శ్వేతాశ్వతరము, ౬-వ అధ్యాయము. ౧౬-వ వాక్యము.

౧౨౩.* డిటో డిటో ౧౭-వ వాక్యము. * ఇది అంత్యమువఱకు దొరకలేదు.

౧౨౪. * ఛాన్దోగ్యము. ౮-వ ప్రపాఠకము. ౩-వ ఖణ్డము. ౪-వ వాక్యము.

* ఇదియు సమాప్తముగా దొరకలేదు.

౧౨౫. ఛాన్దోగ్యము. ౮-వ ప్రపాఠకము. ౪-వ ఖణ్డము. ౧-వ వాక్యము.
౧౨౬. డిటో డిటో ౭-వ ౩-వ వాక్యము.
౧౨౭. డిటో డిటో ౧౪-వ ౧-వ వాక్యము.
౧౨౮. కఠము. ౬-వ వల్లి. ౧౨-వ వాక్యము.
౧౨౯. బృహదారణ్యకము. ౬-వ అధ్యాయము. ౪-వ బ్రాహ్మణము, ౧౫-వవా

పంచమోధ్యాయము.

౧౩౦. కఠము. ౨-వ వల్లి. ౨౪-వ వాక్యము.
౧౩౧. డిటో డిటో ౨-వ వాక్యము.
డిటో డిటో ౧-వ వాక్యము వెనుకఅర్థ.
౧౩౨. బృహదారణ్యకము. ౬-వ అధ్యాయము. ౪-వ బ్రాహ్మణము ౫-వ వా.
౧౩౩. కఠము. ౩-వ వల్లి. ౫-వ వాక్యము.
౧౩౪. డిటో డిటో ౬-వ వాక్యము.
౧౩౫. డిటో డిటో ౭-వ వాక్యము.
౧౩౬. డిటో డిటో ౮-వ వాక్యము.
౧౩౭. డిటో డిటో ౯-వ వాక్యము.
౧౩౮. బృహదారణ్యకము. ౬-వ అధ్యాయము. ౪-వ బ్రాహ్మణము. ౧౧-వవా

షోడశోఽధ్యాయము.

౧౩౯. డిటో డిటో డిటో ౨౩-వవా.
౧౪౦. డిటో డిటో డిటో డిటో
౧౪౧. * ముండకోపనిషత్. ౩-వ ముండకము. ౨-వ ఖణ్డము. ౯-వ వా.
* ఈసంఖ్యలో మొదటిభాగము సరిగా దొరకలేదు.
౧౪౨. తైత్తిరీయము. శిక్షావల్లి. ౧౧-వ అనువాకము. ౧-వ వాక్యము.
౧౪౩. { డిటో డిటో డిటో ౩ డిటో
ప్రశ్నోపనిషత్. ౬-వ ప్రశ్నము. ౧-వ వాక్యము. }
౧౪౪. * తైత్తిరీయము. శీక్షావల్లి. ౧౧-వ అనువాకము. ౧-వ వాక్యము.
* ఈ వాక్యము అంత్యమువఱకు సరిగాదొరకలేదు.
౧౪౫. తైత్తిరీయము. శిక్షావల్లి. ౧౧-వ అనువాకము. ౩-వవాక్యము.

౧౪౬. డిటో డిటో డిటో ౨-వ వాక్యము.
౧౪౭. డిటో డిటో డిటో డిటో
౧౪౮. డిటో డిటో డిటో డిటో
౧౪౯. ముణ్డకోపనిషత్. ౩-వ ముణ్డకము. ౨-వ ఖణ్డము. ౪-వ వాక్యము.
౧౫౦. శ్వేతాశ్వతరము. ౨-వ అధ్యాయము. ౫-వ వాక్యము.
౧౫౧. డిటో ౩-వ ౮-వ వాక్యము.
౧౫౨. డిటో ౧-వ ౧౨-వ వాక్యము.
౧౫౩. ముండకోపనిషత్. ౩-వ ముండకము. ౨-వ ఖణ్డము. ౫-వ వాక్యము
౧౫౪. ప్రశ్నోపనిషత్. ౪-వ ప్రశ్నము. ౧౧-వ వాక్యము.
౧౫౫.
౧౫౬. తైత్తిరీయము. శీక్షావల్లి. ౧౧-వ అనువాకము. ౫-వ వాక్యము.

ప్రథమ ఖణ్డము ముగిసెను.

బ్రాహ్మధర్మము

ద్వితీయఖణ్డము.

ప్రథమోధ్యాయము.

౧.
౨. మహానిర్వాణము. ౮-వ అధ్యాయము, ౨౨-వ వాక్యము.
౩. డిటో డిటో ౨౪-వ వాక్యము.
౪. డిటో డిటో ౨౮-వ వాక్యము.
౫.
౬. మనుస్మృతి. ౨-వ అధ్యాయము. ౨౨౭-వ వాక్యము.
౭.
౮. మనుస్మృతి. ౬-వ అధ్యాయము. ౪౭-వ వాక్యము.

ద్వితీయోధ్యాయము.

౯.
౧౦.

౧౧.
౧౨.
౧౩.
౧౪.
౧౫.
౧౬.
౧౭.
౧౮.
౧౯.
౨౦.
౨౧. మనుస్మృతి. ౬-వ అధ్యాయము. ౧౨-వ వాక్యము.
౨౨.

తృతీయోధ్యాయము.

౨౩. మహానిర్వాణము. ౮-వ అధ్యాయము. ౩౪-వ వాక్యము.
౨౪. మహానిర్వాణము. ౮-వ అధ్యాయము. ౪౬-వ వాక్యము.
౨౫.
౨౬. మహానిర్వాణము. ౮-వ అధ్యాయము. ౧౦౩-వ వాక్యము.
౨౭.

చతుర్థోధ్యాయము.

౨౮.
౨౯. మహాభారతము ఉద్యోగపర్వము. ౪౨-వ అధ్యాయము ౬౮౧-వ వా.
౩౦.
౩౧. మనుస్మృతి. ౪-వ అధ్యాయము. ౧౬౦-వ వాక్యము.
౩౨.
౩౩. మహాభారతము. శాంతిపర్వము. ౧౭౫-వ అధ్యాయము, ౬౫౩౭-వ వా.
౩౪.
౩౫.
౩౬.
౩౭.
౩౮.
౩౯.
౪౦. మహాభారతము. ఉద్యోగపర్వము.
౪౧. మహాభారతము. శాంతిపర్వము. ౨౪౫-వఅధ్యాయము. ౮౯౨౯-వ వా.

పంచమోధ్యాయము.

౪౨. మనుస్మృతి. ౪-వ అధ్యాయము. ౧౨-వ వాక్యము.
౪౩.
౪౪.
౪౫. మహాభారతము. శాంతిపర్వము. ౧౭౪-వ అధ్యాయము. ౫౪౭౭-వ వా.
౪౬. డిటో డిటో ౨౫-వ ౭౫౭-వ వాక్యము
౪౭.
౪౮. మహాభారతము. ఉద్యోగపర్వము. ౩౫-వ అధ్యాయము. ౩౩-వ వాక్య.

షష్ఠోధ్యాయము.

౪౯. మహానిర్వాణము.
౫౦.
౫౧. మహానిర్వాణము. ౮-వ అధ్యాయము. ౬౭-వ వాక్యము.
౫౨.
౫౩. మహానిర్వాణము. ౮-వ అధ్యాయము. ౬౫-వ వాక్యము
౫౪.
౫౫. మనుస్మృతి. ౫-వ అధ్యాయము. ౧౦౯-వ వాక్యము.
౫౬. మహాభారతము. ఆదిపర్వము. ౭౪-వ అధ్యాయము. ౩౬౧౪-వ వా.
౫౭. డిటో డిటో డిటో ౩౦౯౭-వ వాక్యము.
౫౮.

సప్తమోధ్యాయము.

౫౯. మనుస్మృతి. ౮-వ అధ్యాయము. ౩౪-వ వాక్యము.

౬౦.

౬౧. మనుస్మృతి. ౮-వ అధ్యాయము. ౯౬-వ వాక్యము.

౬౨. డిటో డిటో ౯౧-వ వాక్యము.

అష్టమోధ్యాయము,

౬౩. మహాభారతము. వనపర్వము. ౨౦౬-వ అధ్యాయము. ౧౩౭౫౮-వ వా.

౬౪. డిటో ఉద్యోగపర్వము. ౩౮-వ అధ్యాయము. ౫౧౪-వాక్యము.

౬౫.

౬౬. మహాభారతము. వనపర్వము. ౧-వ అధ్యాయము. ౨౫-వ వాక్యము.

౬౭.

౬౮.

౬౯.

౭౦.

నవమోధ్యాయము.

౭౧.

౭౨. మనుస్మృతి. ౭-వ అధ్యాయము. ౮౬-వ వాక్యము.

౭౩.

౭౪. మహాభారతము. వనపర్వము. ౨౫౮-వ అధ్యాయము. ౧౫౪౦౨-వ వా.

౭౫.

౭౬.

౭౭. మహాభారతము. వనపర్వము. ౪౯-వ అధ్యాయము. ౩౬౨౮-వా.

౭౮.

౭౯.

౮౦.

దశమోధ్యాయము.

౮౧.

౮౨.

౮౩.

౮౪. మహాభారతము. వనపర్వము. ౨౫౮-వ అధ్యాయము. ౧౫౩౧౧-వ వా.

౮౫.

౮౬.

౮౭.

ఏకాదశోధ్యాయము.

౮౮. మనుస్మృతి. ౪-వ అధ్యాయము. ౨౫౮-వ వాక్యము.

౮౯.

౯౦.

౯౧.

౯౨.

౯౩. మహాభారతము. ఉద్యోగపర్వము. ౩౨-వ అధ్యాయము. ౧౦౨౦-వ వా.

౯౪.

౯౫.

ద్వాదశోధ్యాయము

౯౬. మహాభారతము. ఆదిపర్వము. ౭౪-వ అధ్యాయము. ౩౦౭౯-వ వా.

౯౭.

౯౮. మనుస్మృతి. ౭-వ అధ్యాయము. ౪౦-వ వాక్యము.

౯౯. డిటో

౧౦౦.

త్రయోదశోధ్యాయము.

౧౦౧.

౧౦౨. భగవద్గీత. ౨-వ అధ్యాయము. ౬౭-వ వాక్యము.

౧౦౩. మనుస్మృతి. ౨-వ అధ్యాయము. ౯౪-వ వాక్యము.

౧౦౪. డిటో డిటో ౯౯-వ వాక్యము.

౧౦౫. డిటో డిటో ౯౬-వ వాక్యము.

౧౦౬. డిటో డిటో ౧౦౦-వ వాక్యము.

౧౦౭. మహాభారతము. ఆదిపర్వము. ౭౯-వ అధ్యాయము. ౩౩౨౨-వ వా.

చతుర్దశోధ్యాయము.

౧౦౭. డిటో వనపర్వము. ౨౪౯-వ అధ్యాయి. ౨౩౯-౦౬-వ శా.

౧౦౮. డిడో డిటో

౧౧౦.

౧౧౧.

౧౧౨.

౧౧౩. మనుస్మృతి. ౭-వ అధ్యాయము. ౧౫-వ వాక్యము.

౧౧౪. డిటో డిటో ౧౬-వ వాక్యము.

౧౧౫.

౧౧౬. మహాభారతము. ఉద్యోగపర్వము. ౩౪-వ అధ్యా. ౧౨౪౧-వ వా.

౧౧౭. డిటో డిటో డిటో ౧౨౪౨-వ వాక్యా

౧౧౮.

౧౧౯. మహాభారతము. ఉద్యోగపర్వము. ౩౨-వ అధ్యాయము. ౧౦౨౨-శ

౧౨౦. మనుస్మృతి. ౧౨-వ అధ్యాయము. ౫-వాక్యము.

౧౨౧. డిటో డిటో ౬-వ వాక్యము.

పంచదశోధ్యాయము.

౧౨౨. డిటో డిటో ౮-వ వాక్యము.

౧౨౩. డిటో డిటో ౧౧-వ వాక్యము.

౧౨౪. డిటో ౧౧-వ అధ్యాయము. ౨౩౦-వ వాక్యము.

౧౨౫. డిటో ౪ ,, ౨౩౭-వ వాక్యము.

౧౨౬. డిటో డిటో ౨౩౯-వ వాక్యము.

౧౨౭. డిటో డిటో ౨౪౦-వ వాక్యము.

౧౨౮. డిటో డిటో ౨౪౧-వ వాక్యము

౧౨౯. డిటో డిటో ౨౪౨-వ వాక్యము

షోడశోధ్యాయము

౧౩౦.

౧౩౧.

END OF
TITLE